UNIVERSAL
LIBRARY
OU_206141
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 349.5 R 46 V Accession No. T 3731

Author వీరేశలింగం పంతులు, కందుకూరి

Title రామాయణ కల్పవృక్షము. బాలకాండ.

This book should be returned on or before the date last marked below.

సర్వ స్వామ్యములు
గ్రంథకర్తవి

ద్వితీయ ముద్రణము – ప్రతులు: ౧౦౦౦
వెల రు ౪–౦–౦

పరలక్ష్మి ముద్రాశాల
– విజయవాడ –

శ్రీ మద్రామాయణ కల్పవృక్షము

అవతారిక

శా. శ్రీమంజూషిక భక్తగాఢ్యకళికాశ్రీచుంచు వానందవ
ల్లీమంజుప్రసవంబు జిహ్వగనప్రాలేయాంశువున్ మోతుల
మ్మీమాణిక్యవినూత్నమేఖల కటాక్షీభూతనీహారకున్
శ్రీమంతంబయి పొల్చు వెల్గు నొకఁ డే సేవింతు విశ్వేశ్వరా!

శా. కైలాసాచలసానువాసము వృషస్కంధాగ్రసంస్థాయి త
త్రాల్పలేయాచలకన్యకాకుచతటీపర్యంకసద్రాగతం
బాలోలాగ్నిజటాతటీఘటితనాకౌకస్సరిత్కుంబు దే
హాలంకారితలేలిహానము వెలుం గర్చింతు విశ్వేశ్వరా!

సీ. పంచభూతములు దివాకరుండును నిశా
కరుఁడు నీ తనుసప్తకంబ యేని
యీ శరీరంబు నీదే! కన్ను విప్పుటఁ
గన్నుమూయుట నీవు కలుగ వెట్లు?
ఏతదధిష్ఠాత యెవ్వఁడో యజమానుఁ
డనిన నీ యష్టమతనువు వాఁడు
కొరలి న న్నేమి మిగిల్చితి నా సామి!
బిట్టు నే నన్న దభిజ్ఞగాక!

స్వామి! నీదు పాగమ్యంబుఁ బడయఁజాల
దఖిలవిశ్వంబుఁ దానుసీ వయ్యుఁగూడ
హరిహరబ్రహ్మమయు మయి యర్ధచంద్ర
చూడము వెలుంగును నొసంటఁ జూడలేక

ఉ. పావనమౌగు బ్రహ్మ నగపాలనుమాత మెఱుంగుఁ బార్వతీ
దేవియు నీ వెఱుంగుదువు తెల్లము రామమహత్తు కృత్తి మా
దేవున కేను నీ యనుమతింబడి సంకిత మిత్తు జానకీ
దేవినినోహరుండు రిఘుదేవుని సాధునథాప్రపంచమున్

సీ. మఱుల ని డేల రామాయణం బన్న దో
నీ ప్రపంచక మెల్ల నెల్ల వేళఁ
దినుచున్నయన్న మే లితుచున్న దిన్నాళ్లు
తనకుఁ బ్రబుకులు తనవి గాన
చేసిన సంసారమే సేయుచున్నది
తనదైన యనుభూతి తనదిగాన
తలఁచిన రామునే తుఁచెద నేనును
నా భక్తిరచనలు నావిగాన

కవి ప్రతిభలోన నుంచును గావ్యగత శే
తాంశములయంచుఁ దొంబదిదైన పాళ్ళు
ప్రాగ్వాసనశ్చిస్మృతింబున రసము వేయి
రెట్లు గొప్పఁ బనకథాకృతిని మించి

ఉ. జాగ్రదవస్థ నేను యన స్వప్నసుషుప్తులఁ గూడ రామ నా
మగ్రహణంబె నా నయిన మానసజిహ్వాలు సేయుఁదత్కథా
ప్రగ్రహణాకృష్టసంశ్లేషసుధారసశైత్య చను మన్నలోఽశ్వ మో
యుగ్రుఁడ! నీవ సాధిన! యూనుము పగ్గములఁ గంబులఁ

ఉ. వ్రాసిన రామచంద్రుకథ వ్రాసితివం చనిపించుకో వృథా
యాసముగాక కట్టుకథ లైహికమూ? ప్రమాం? యటంచుఁ దా
జేసిన తండ్రియాజ్ఞయును జీవుని వేదన రెండు నేమై
నా సకలోహవైభవసనాథము నాథకథ గచించెదన్

శా. ఆ నాతండ్రి యనన్ దధీచి శిబి కర్ణాదుల్ పునారూపసం
స్థానం బందిన కర్మయోగి సితచంద్రప్రౌఢకాంతిచ్ఛటా
స్నానం బాడిన స్వచ్ఛలింగమయు నిన్ సాధించి మానందమూ
ర్తినన్ నిల్పిన భక్తరాజు సుజనశ్లోకుం బుదారుం డొగిన్

సీ. నగనకలాడునట్టి కడుపులఁ వచ్చి
త్రేఁచుచుఁ బోయెడు తెరువరులును
చిన్నిఁగిన గుడ్డలఁ జనుదెంచి నూతన
పరిధానములఁ దాల్చి యగుగు జనులు
పరిదీనవదనులై యగుదెంచి.యుత్సాహ
కృతమందహసులై యేగువారు
సందేహ భాజనాస్యములతోవచ్చి యా
శ్చర్యసూచిముఖాలఁ జనెడువారుఁ
బొలుతు రన్నాతురులు యాచకులును నిత్య
కలితబహుళకార్యాంతరాగతులు విశ్వ
నాథవంశాబ్ధిశశి శోభనాద్రియింట
నిరుఁగు వదలి వెల్లురులు గొం చేగునట్లు

శా. తప్తుల్ యజ్వలరూపమై యమర భుక్తిప్లవసోముంబలెఁ
సప్తాశ్వద్యుతి శోభనాద్రి: వినయాంచద్వంశపారంపరీ
ప్రాప్తంబై చను ఱేఁత మర్థిజనలిప్సాపూర్తి వెచ్చించి ని
ర్లిప్తుండుంబలెఁ బొల్చె యాచకముఖాలీఢార్తినిర్యాతనఁ

ఉ. దూసిన స్పర్ధినై మిగులు దోవతి యొక్కఁడుఁ దాల్చి పోవఁగా
గోసఁగి పూర్వ మాశ్రితుఁడు గోచి యొకండు ధరించి వచ్చి సా
మీ! సారమోయి కప్పికొన నేనియు లేదన; శోభనాద్రి ని
స్త్రాసకుఁ డంగనస్త్రముఁ దాలిచి దోవతి నిచ్చె నెట్టిఁడో!

గీ. అట్టి తండ్రికిఁ బరమభక్తాగ్రగణ్యుఁ
డైన పుత్త్రుఁడ నేను రామాయణంబు
నికుఁ దండ్రికి భేదంబు లేక యున్న
పగమునిశ్చలబుద్ధి నర్పణముసేతు

గీ. సప్తసంతానములలోఁ బ్రశస్తిఁ గాంచి
ఖిలము గాకుండునది ధాత్రిఁ గృతి యటన్న
నట్టి కృతిశేతనిర్మాతనై న బిడ్డఁ
బడసె నా తండ్రి కృతిలోకపారిషమఁడు

గీ. అతని యాస్తిక్య మింతని యనఁగఁ గలదె?
లేదనిన యూహ పుట్టని సాదునకును
నట్టి తండ్రికిఁ బుత్త్రుల మైనయట్టి
మువ్వురము సర్వథా తండ్రిమూర్తి మేము

ఉ. తమ్ములు రామచంద్రునకుఁ దమ్ములు నూఁతఁ దెఱిఁగిచేయఁగాఁ
దమ్ములు ధర్మరాజునకుఁ దమ్ములు చెప్పినయట్లు సేయ నా
తమ్ములు నట్టిగంకుఁ జనకమ్మునిఁడు సన్మతి రామమూర్తి చి
త్తమ్మున నేను వాని కొకదైవముగాఁ గనిపింతు నెంతయున్

ఉ. పండితకీర్తనీయుఁ డిరుబాసల గిట్ట రసజ్ఞమౌళి మా
రెండవవాఁడు సన్మతిధురీణకవిత్వకళాప్రగాల్భికే
యుండును వేంకటేశ్వరు లహాహా! మతి నా కనవం బిచ్చెఁ గా
శ్రీండుఁడు తత్పదీక్షఁ బడి సంకునఁ బోసిన తీర్థమై చనున్

క. గణనాథుడు గురునాథుఁడు
మునికిని యజ్ఞకును బోలె మొగి నాకును నా
యనుజుం డగు నాతని వా
సినవాల్ కొమ్మిత్తియముల శిల్పముసేతల్

చ. తిరుపతివేంకటేశ్వరులు దేశముఁ గైతయు గ్రుచ్చియొత్త బం
దరుపుర మాంగ్లపుం జనువునం జని వారలలోన వేంకటే
శ్వరగురురాజమౌళి పదసంజసనత్రితివాప్తగాసుధా
ధురములు మున్కలాడు ఫలసంగతి సత్కవినై మెలంగుచున్

చ. తన యెద యెల్ల మెత్తన కృతప్రతిపద్యము సంసకంటు మె
త్తన తనశిష్యులన్న నెడదం గల ప్రేముడి చెప్పలేని మె
త్తని యయి శత్రుపర్వతశతారము సత్కవి చెళ్ళపిల్ల వేం
కన గురువంచుఁ జెప్పికొనఁగా నది గొప్ప తెలుంగునాఁడునన్

సీ. శిష్యవాత్సల్యంబు చెలువుదీర్చిన మూర్తి
కాకపికంఠంబు కత్తికోఁత
యెడఁద మెత్తదనంబు విడ్డిచేసిన చోటు
స్మృతివాదములకు నగిపిడుగు

భాషానుభవసరీపాకస్వరూపంబు
సిరసవాగ్వనస్నిటిముంపు
పగసునిర్భీకుండు పరమసత్వావతా
చాసుంపనుఁ సత్వసంగరుఁ

నసుభిగమ్యుత్వ మప్రధృష్యత్వ మొప్పు
నఱులు నట్టి చెళ్ళపిళాన్వయశేఖరీ
బరమ సుస్మాసుస్థమా భవ్యస్ఫుట్టిఁ
బేర్చు ప్రథమమూర్తికిని జోదిథ్థు పెట్టి

ము. అల సన్నయ్యకు లేదు తిక్కనకు లే దా భోగ మస్మాదృశుం
డలఘుస్వాదుగసానతారధిషణాహంకారసంభారదో
హాలబ్రాహ్మ్యమయమూర్తి శిష్యుఁడయి నాఁ డన్నట్టి దావ్యోమపే
శలచాంద్రీమృసుకీర్తి చెళ్ళపిళవంశస్వామి కున్నట్లుగఁ

చ. తన మృగుజిహ్వపై గసలు దాల్చిన నూఁగు నిగారపుం జిగుల్
చను కవితాసతీ విడచి సాధుమహాహావశీలుఁడో పుహా
త్మున యసిలేసినఁ బడి పోయెఁడువాని గొడాలి యాంజనే
యుని మును నాకు జంటకవియుఁ బ్రియమిత్రుఁడు సంస్మరించుచుఁ

క. అతఁడు నేనే కా దిది
మా తిగ్గడులుకూడఁ జెలులు మాకి యాతనితో
నాతో సాఁగిన కావ్యము
గీతి యదుండొడిసి మధురుగ్భ్రమరితుఁడఁ

ఉ. అతఁడొ యోపు కలిసినగచ్చముగాఁ గలకండ లచ్చులుం
బోఁతలుపోసి యుండెనము పోతనగారి విధాన; దీపితా
లాతెముపోలె సుంతయు విలంబన మొప్పవు నిత్యనేగి నా
చేతము శబ్ద మీరుటకుఁ బిన్నము సిల్వగు భావశ్రీతఁ

సీ. కరిన స్తనోపరిగై వేయమణికాంతి
కర్ణతాటంకిం బు గాడిసఱుప
క్రమనితంబాగ్రకాంచికింకిణులతో
గరికంకణధ్వనుల్ కలఁతఁ బూన

మౌళిక ప్రశేశాంకమాలాతపములపై
ఫాలస్థలీజ్యోతి పాఱువెట్టఁ
దత్కాలవిచలితాధగహనసమూధుర్య
మాత్మప్రసన్నత నగపుఁబఱుప

పాలితానోన్యాలంఘనస్థితులును
జ్ఞాలితానోన్యసౌందర్యసమములును
నైన పలుకుల కూర్మిక యనఁగ నొప్పు
శాందామూర్తి నా యెదఁ జాలు గాక

క. నన్నయ్యయుఁ దిక్కన్నయు
స న్నా వేశించిరి పరిణాహమనస్సం
ఛన్నత వాగలు పోయిన
పెన్నుస మెఱుఁగులను దీర్చిదిద్దుచుఁ బోగుఁ

ఉ. అంతయొ యింతయో తెలిసినట్టి విమర్శకులైన తాన్యసి
ద్ధాంతులు గొత్తిడింబ్రి మహాకవి నాఁగటిచాలు దీర్చుఁ గా
లాంతరకీర్తిసృష్టిగతమై చను లాభము నెంచుచుఁ లలా
టంతపమూర్ఖచింతిననటన్నధుభారతిసస్యధారణిఁ

వ. ఈదృశంబుగ మహాకావ్యరచనాప్రసూతనవబంధరాయమాణచిత్తుం
డనై సర్వధర్మమూలబీజంబుగ నవిచ్ఛిన్నసంప్రదాయార్థినై

సీ. ఋషివంటి నన్నయ్య వెండన వాల్మీకి
తిక్కన్న శిల్పుఁ బెనుఁగుతోఁట
యెఱ్ఱన్న సర్వమార్గేచ్ఛావిధాతృండు
పోతన్న పెఱుఁగుల పుణ్యపేటి
శ్రీనాథుఁడు రసపర్వసిద్ధరాధుని
కృష్ణరాయఁ డనన్యకృతిపరిబంధ
పెద్దన్న పడభోత పెట్టి నిత్యరసంబు
రామకృష్ణుఁడు సురారామగజము

ఒకఁడు నాచనసోమన్న యుక్కఁవుండు
చెఱిపి పదిసార్లు తిరుగ వ్రాసినను మొక్క-
వోని యీ యాంధ్రకవితోకమూగ్రహణుల
మద్గురుస్థానములుగ నమస్క-రించి

ఆ. భాసశాళిదాస భవభూతి దిజ్నాగు
లకుఁ బ్రభ స్తవాగ్విలక్షణుఁడు ము
రారిభట్టసకును రామకథాభాష్య
కారులకును మోఁచ్పకై ఘటించి

ఆ. అచ్చమైన యమృత మమరులు త్రావినా
గ్గోయి! దాని కే నసూయపడను
పరమమూనియైన నల్మీకికవ్పతరాము
నకు నానుధారసంబు వ్రాపి

ఆ. సగ్గకావ్యవాకు- జనియించె నే మూని
నదనసీమనుండి వానిఁదెలుతు
సగ్గశిల్పభూమి సర్వలక్షణలక్ష్మి
నవపితృభూతు నాకుజాతు

శా. ఈ సంసార ని దెన్నిజన్మలకు నేనీ మూనివాల్మీకి భా
షాసంకాంతఋణంబుఁ దీర్చఁగలదా! సతా-వ్యనిర్మాణరే
ఖాసామ్రగి ఋణంబుఁ దీర్చఁగలదా? కాకుత్థ్సుఁడా స్వామిగా
ధాసంపన్నము భక్తిఁదీర్చినను ద్వైతాద్వైసమార్గంబులన్

గీ. ఒక్క- వాల్మీకి కాక వేఱొక్క- డెవఁడు
సుకవిశబ్దవాచ్యుఁ డిం గుకవినింద
యాప్రశస్తపథంబుగా నవుటఁ జేసి
మునిఋణముఁ దీర్ప నీ కావ్యమును రచింతు

వ. బాలకాండమ్ము పూర్తిజేసి యయోధ్య మొదలుపెట్టి గ్రంథ
ప్రకటనగతవిఘ్న చేతస్కుఁడనై యలసుండనై యుండ

సీ. చిఱునవ్వు నవ్వెనా! చిన్నారి ముత్యాలు
ప్రోవులు పోవులు పోసినట్లు
కనులెత్తి చూచెనా! కప్రంపుఁజఱుపొడు
లుప్పని తీఁగగా నూఁదినట్లు
ఒకయింత నడచెనా! యెగిరి ధిల్లిభోగాల
కాశి లాభము కొలపోసినట్లు
పన్నెత్తి యాడెనా! ప్రభుత విస్మృతిపడ్డ
సాధుభావము భారసాచినట్లు
మంజులవినీత వేషుఁడు మధుగమూర్తి
యార్ద్రిభావుఁడు కుదిమట్ల మైన బొమ్మ
బాలరాఘవుఁ బవలెఁబితృవాక్యపాల
నానినీపాపసీపానతానుఁడు

వ. అయిన శ్రీ వాసిరెడ్డి రాజారామగోపాలకృష్ణమహేశ్వరప్రసా
దుఁడు ముక్కాలయునరాజు వైవస్వతమన్వంతరమున నీ కలి
యుగంబైదు వేల నలుబదినాల్గు గడచిన స్వభాను విజయదశమి
నాఁడు నన్నుఁ బిలిపించి తన యుద్యోగులచేత నా 'నవ్యనవాల'
యాడించి సత్కరించి

గీ ఎవఁడు బుద్ధికుఁ సారస్వతేష్టియందు
దనకుఁ జిఱుమామిళాభిచంద్రమునిచేత
సాధు శివరామకృష్ణప్రసాదుచేతఁ
బితకు నడిగిన నిద్ధియంకితము నేయ

క. రామాయణమ్ము నాయు న
సామాన్యపుఁగవనశక్తి సమకూరునొ లే
దో మత్పుత్త్రిన కవియెడు
నే మాత్రపుశంకలేక యెపుడో నేర్పఁ

గీ. పద్యములు గిలుకఁ వేళ నర్పణముచేసె
నీ మహాకృతి నా తండ్రి యీశ్వరునకు
నంటి; మచ్చిమ్మఁ డాతఁ డెట్లచ్చుపడుట
యిది యనియె నాదు సామంత మెఱిఁగియుంట

వ. వైశంపాయనుండు భారతంబు జనమేజయునకుఁ జెప్పినట్లు చెప్ప వచ్చు వారి కోర్కియుఁ దీరు నన, సరేయంటి, నంత మీ రేమి కోరెద రని యడుగ

క. నేను మనస్సన్న్యాసిని
నే నిది యిమ్మంచు నడుగ నెవ్వరి నెపుడుఁ
దా నెదియేనియుఁ బాప్తి
మ్మైనఁ వలదంచుఁజెప్ప సంతియగాకఁ

వ. మీ రేడుకాండమ్ము లచ్చువేయించి యిచ్చెడిపొత్తమ్ములు నీ కాలమ్మున సొత్తే యని

క. కృతిచే సమాప్తమగుఁ గీ
రితి స్వర్గద మంతె; నే వరింపను స్వర్గం
బతిరూక్షచింతనాగ్ని
స్థితతేజము శివుఁడు నన్నుఁ జెందెడుగాతఁక

ఆ. ఏను గోరనట్టి యీ స్వర్గఫల మింత
పారుపోవ నేల? వాసిరెడ్డి
వెంకనృపతిమణికి ఫలియించుఁ గావుత
ప్రాభవంబు స్వర్గఫలమటంచు

సీ. యువరాజు నచ్చి రాజ్యాదంతములు చెప్ప
నూఁకొట్టు మాత్రమే యుర్వినేత
దీక్ష సద్గ్రంథకాలక్షేప మొనరించు
నింత మాత్రిమె లోకవృత్తశీలి
చరణంబు కనుపని సౌధైక దేశభా
గనివాసమాత్రిమే గాముకాసి
తనవేగఁ గొడుకుచేత నొనర్పఁబడు పుణ్య
కర్మలు వినుమాత్రి కార్యకారి
యగుచు రాజర్షియైన ముక్తాల నృపుఁడ
రాజు శ్రీచంద్రిమాళీశ్వర ప్రసాద
పర్యంకస్థితసౌధాగ్రభాగ మేగి
తద్ధరాపతి యభివాంఛితంబుగాఁగ

వ. వారి వంశంబు వక్కాణించెద

సీ. పాజ్యాధిరాజ్యేంద్రరాపీరనారాయ
ణుండు వేమారెడ్డి నిండుసభను
దొరవాసిరెడ్డియ్య బిరుదవైభవ మందె
దళవాయి యొకడు సదాశివాఖ్యుఁ
డా వాసిరెడ్డి సంశాభిఖ్య యయ్యెఁ దా
నంపు శ్రీగిరిమల్లి కార్జునాఖ్యుఁ
డగు బాలుఁ డొకక్ బాహ్మణిచేత నక్షింపఁ
బడె నరికృతనిశానభమునందుఁ

జెలఁగి నూతకిఁ లోన వేఁచేసియున్న
స్వామి ముక్తీశ్వరుని దయావర్థితుం డ
తండు తన వంశ మెల్ల నస్తంగతంబ
యయ్యుఁ జిలసిలు పలనలై యతిశయిం చె

గీ. పైని వీరపనీఁ డన్న సభుపు నంది
గామ తనరాజధానిగా ఘనతఁగాంచె
మూఁడుశాఖలకును దాన మూలపురుషుఁ
డయ్యె వీరపనీఁడు మహాపురుషుఁడు

వ. ఆంధ్రరాజానికిరాఘవరామచంద్రమౌళిభూపతులుముగురుపుత్త్రులు; రాఘవభూపతి మాగల్లురాజు, రామభూపతి రాఘవపురాధిపతి; చంద్రమౌళి చింతలపాటినేత; చంద్రమౌళిభూపతి ముక్త్యాల తొండ్లకు మొదలిరాజు

ఆ. ముగురు పుత్త్రులకును ప్రముఖరాజ్యమ్ములు
చేసి యిచ్చె నెంత చేనగలఁడో
వీరపనితెకీ ర్తి వీరపనీ డన
వాసిరెడ్డికంటె వాసిరెడ్డి

ఉ. వీరపనీని ధర్మ్మసతిపేరు భవాని; భవానిరాణిగ
ర్భోరుపదంబు నెంతచలువో? పులువోయిన యచ్చవెల్లులై
తీరిచి పంచపంచసితదిగ్వలఁ జిక్కని రత్నకాంతిమా
లాసుచిరప్రభాళిను లిలాపతు లెందఱొ ధర్మ్మ మూనఁగన్

వ. ఆ భానసీవీరపనీంద్ర సంతానమున రెండవవాఁడైన రామభూపతికి వీరపనీఁడు రాఘవయ్య చినపద్మనాభయ్య చంద్రమౌళి రామలింగన్న నరసన్న యని యార్వురు పుత్త్రులు, వారిలో జ్యేష్ఠుఁడైన వీరపనీనికి నూరన్నయు, నూరన్నకుఁ జిననరసన్న, చినరామలింగన్నయుఁ బుత్త్రకులు. వీరందఱు కొలఁదికాలము రాజ్యపాలనము జేసి దినంగతులైరి. ఆ రామధాత్రీవరుని తక్కినపుత్త్రులు నిష్పుత్త్రికులు, వారిలో మూఁడవవాఁడైన చినపద్మనాభయ్య

ఆ. ఏనుఁగంతపులిని నెగిరెగుదానిని
గ త్తిఁగోడ రెండుగాఁగ నఱకె
శౌర్యమునకుఁ బాదుషా లోభపడి మది
నతని నధికవిభవయుతునిఁ జేసి

వ. ఢంకానగారాలు డోలతు లులుగోజజోడుమషాళ్ళు సురియపిళ్ళు బిరుదు లిచ్చి పెనుగంచిసోలు, బేతవోలు, తిప్పసంతరావూరు, కూచిపూడి, రాయపూడి పరగణాలమీఁద రాచరికంబు జెల్లింప నాజ్ఞ యిడి పంపె

ఆ. చింతపల్లికోట చినపద్మనాభ భూ
జానికిచ్చె నోలి శౌర్యమాలి
యతనిపేరు వినినయంతన శాత్రవ
పతతి చెడియెఁ దూలి బైసి మాలి

వ. అయన మూలపురుషుఁడైన వీరపనీని పెద్దసంతానమునరాఘవయ్య రెండవమనుమని బుచ్చిరాఘవయ్యను దత్తతగొనియెఁ. అయనకుఁ బుత్త్రులు లేరు. ఈరాజ్యమును రాఘవభూజాని మూఁడవ మనుమఁడు వాగన్నయు చంద్రమౌళి భూపతి రెండవ మనుమఁడు లక్ష్మీసహోదరనామముఁ డచ్చన్నయుఁ జెఱిసగము పంచుకొనిరి.

గీ. మూలపురుషునకుఁ జ్యేష్ఠపుత్త్రకుండు
కడఁగి మాగల్లురాజు రాఘవన్నపుండు
రాజ్యపాలన మాతండ్రి ప్రాజ్యరాజ్య
లక్ష్మి పులకింపఁజేసి యిలఁ ద్యజించె

ఉ. శ్రీపతికిఁ దనూభవుఁ డశేషజగత్ప్రభవుండు బ్రహ్మయ
ట్లా పెదపద్మనాభనృపుఁ డయ్యెను బుత్త్రుఁడు రాఘవాఖ్యధా
త్రీపతిమౌళి కా కొడుకు తేఁకువ నిగ్వదిరెండువత్సరాల్
ప్రాపితశాంతియై చన ధరాసతి యేలె బలారి వోలికన్

వ. ఆ పెదపద్మనాభనృపతి కార్గురు కొడుకులు, పెద్దవాఁడు చందీ
మౌళి చిననాఁడె స్వర్గతుండయ్యె. రెండవవాఁడు బుచ్చిరాఘు
వయ్య, రాఘవపురరాజ్యవంశీయుడు చినపద్మనాభనృపతికి దత్తు
పోయె. నాల్గవకొడుకు రామభూపతి. ఈయనకుఁ బద్మభూపతి, వీర
భూపతి యను నిద్దఱు కుమారులు; అయిదవపుత్త్రుఁడు లక్ష్మీపతికి
వెంకటరామన పద్మన రామలింగయ్య రాజలింగయ్య లను నల్గురు
కుమారులు; వీరిలోవేంకటరామన్నకుఁ గోదండరామన. యచ్చన
యని ముద్దఱు తనూభవులు, రామలింగయ్యకు బుచ్చిరాఘవయ్య
నరసయ్య రామయ్య లను ముగ్గురు కులదీపకులు. ఈ బుచ్చిరాఘు
వయ్యకుఁ గోదండరామలింగయ్య, జగ్గయ్యలు పుత్త్రకులు. రాజ
లింగధాత్రీపతికిఁ బద్మన్న పాపన్న చల్లన్నలు కుమారులు;
వీరిలోఁ బాపన్నకుఁ గోటయ్య సంతానము. ఆఱవవాఁడైన
బుచ్చన్న సంతులేని వాఁడాయెను

ఉ. మూఁడనమాఁడు నాగనవిభుండు ప్రభూతవిభూతిశాలియై
యూఁకినమాటకున్ గొణిదెడ్డెనను దాటక వేఁటకైనకున్
గూడిన ప్రాణిహింస నొనఁగూర్చక తేర్చకయుండ కుండఁగా
వేడిన యాచకాలిఁ బృథివీపరిపాలన మాచరించుచున్

క. కొని రాఘవపుగనుంగున
తన సగపా లతఁడు సమ్మతస్వాకాంతా
వినతితనీడా వాదన
పనితయశోరేఖుఁ డగుచుఁ బ్రజఁ బాలించెన్

వ. ఈయన సంతానము ముగ్గురు. పెద్దవాఁడు రామన్న రాజయ్య,
ఆయన తమ్ములు జగ్గభూపతియు నాయుడమ్మ యను వేంకటాద్రియు.

శా. ఆ జగ్గయ్య పరాక్రమంబున దిగంతానేకపాభీలుఁడై
యాజానేయముపైని ఢిల్లీ జని శౌర్యప్రజ్వలుండైప్రజల్
జేజేవెట్టగఁ బాదుపా ప్రియపడక జేకొంచు సహ్యాసికా
భ్రాజన్మన్నబుదారి కీర్తినికపాభ్రసోగసీపద్మునిడై

ఆ. సవ్యసాచి గగ్గజాతుని సౌమిత్రి
రామచంద్రుమోలె రామన్నపుని
జగ్గశౌరి సేన సలుపుచుఁ దగెఁ బ్రీజ
కనుయందుఁ బచ్చకప్పురముగ

క. ఈతఁ డకాలమృతిం గన
నేతాదృశశౌర్యశూలి యిది శూలంబై
భ్రాతృస్నేహపయోనిధి
చేతోగతి రామన్నపతి చింతావశుఁడై

వ. పందొమ్మి దేండ్లు రాజ్యమ్ముచేసి దివంగతుఁడయ్యెఁ; నీరాజునకు పాపయ్య యనియెడి నాగన్న కొడుకు; ఈరామధాత్రీపతి రెండవ తమ్ముఁడు నాయుడమ్మకుఁ జంద్రమౌళి యను రాజపుత్త్రకుండు. వీరిద్దఱుఁ జిన్న వాండ్రగుట జగ్గశౌరికచ్చుమాంబాదేవివలనఁగలిగిన సంతానము వేంకటాద్రినాయఁడు రాజ్యమ్మునొదానుగ్రహించి వారు పెద్దవారైన తరువాతఁగూడ వారి కీయక తానే పాలించె

ము. ఇది యన్యాయ్యముగాఁ గనంబడునుగానీ వేంకటాద్రీశ్వరుం
డుదయాస్థాచలసేతుశీతనగముధ్వోర్వీలసత్కీర్తియై
యదిరా! ముప్పదినాలుగేం డ్లవనిఁ గళ్యాణ్రిగాఁ జేసెఁ దా
ద్రిదశేశుండయి హేమకుండలులు ధాత్రీదేవతల్ వేల్పులై

వ. అయన మన్నెసుల్తాను నెలకు మూఁడువేల మన్నబుదారు, మణికిరీట ధారి, యమరాసాత్రీప్రభువు

సీ. ఒకటి తక్కువ వేయి యుండ్లకుఁ బ్రభునవ్ నాం
ధ్రాపనీనానాగ్రహారదాత
యష్టోత్తరశతశివాలయాశ్చర్యప్ర
తిష్ఠాతి బహుయజ్ఞ తీవ్రకారి

పోడశదానభాసుకీర్తి సప్తసం
తానార్థినిత్యనిత్యప్రీణేత
నిరతాన్నదాత మండితజయస్తంభని
ర్మాత:త్రొమ్మాత్రొమసర్మథనకీర్తి

ఆ మహాప్రభుభోగసౌభాగ్యములు లక్ష
లైన సాధుపరిబంధమ్ములై త్రిలింగ
దేశమునఁ బ్రోవులఁ విడఁదీయరాని
తెల్లకీర్తి పటుముల యల్లికపడె

క. అల కృష్ణరాయభోజులు
తొలివా రాధునికులందు దొరలీయన యీ
పల ధర్మప్పారా వా
వల నాహిమసేతుకీర్తి పాఱినవారల్

వ. ఈ యపగదేవేంద్రునికిద్దఱు భార్యలు. వెఱ్ఱెమ్మయుఁ బాగ్యాంబయు; వీ పాపయ్యకు గానుభూజాని కొడుకునకు రాజ్యమీయకవేఁకటాద్రి నాయఁ డేలుకొనెనో, ఆ పాపయ్య పెద్దబిడ్డకుఁ గానుయ్యను గాక రెండవవానినిరామనాథబాబును న్యాయముగా వెఱ్ఱెమ్మగారు పెంచుకొని యీయనకు రాజ్యమిచ్చిరి. రెండవభార్య పార్వతి జగన్నాథ బాబును పెంచుకొనెను. ఈయన వెకటాద్రినాయని తండ్రి జగ్గ శెట్టి తిరువాలివాఁ డైన నాయుడమ్మకు రెండవమనుమఁడు. ఈనాయుడమ్మకుఁ జంద్రమౌళి కొడుకు. ఆ చంద్రమౌళికిఁ బద్మ నాభరామన్నయు నీ జగన్నాథబాబును కుమారులు

ఆ. తమకుఁ దమకుఁగోరి ధారణి నిచ్చలు
దత్తపుత్త్రికులును దగవు తెగక
కోర్టు లెక్కి పోరుకొనిరి తొమ్మిదయేండ్లు
నేండ్లు పట్టు నచటఁ బూండ్లు పట్టు

వ. రామనాథబాబు పెద్దవంశములోనివాఁడయ్యు, వయసుచేఁ బెద్ద వాఁడై జగన్నాథబాబే రాజ్యము చేసె

చ. ఇరువది తొమ్మిదేండ్లకు నీ యాయన స్వర్గతిఁ బొందె నా ధరా
వరునకు భార్య లిద్దఱు శుభంబుగ వచ్చిరి రంగమాంబయుఁ
బరువడి భర్త యూ సగిది స్వర్గతి నందెను రాజ్యమెల్ల ని
గ్భరముగ వ్యాజ్యమంకుఁ బడఁ బాపము వారలదుఃఖ మెట్టిదో?

వ. అందు రంగమాంబ లక్ష్మీపతి యను కుఱ్ఱవానిని దెచ్చి దత్తుచేసి కొని సవతియైన యచ్చమాంబతో మఱఁదియైన రామనాథబాబు తో వ్యాజ్య మాడుచుండఁగా

గీ. తనుకుఁ దమకసి యూరకే తమకప్రభుత్వ
యూళ్ల యజమాయిషీయు వసూళ్లు లేవు
కప్పముం గట్ట రనిసట్టి కారణమున
నాంగిలేయులు రాజ్యమ్ము నాచిరి

వ. ఆ దత్తపుత్రుఁడులక్ష్మీపతికి వేంకటలక్ష్మియందు నరసింహరాయం డుదయమయ్యె; జగన్నాథబాబు నన్నగారు పద్మనాభరామన్నకు నాయుడమ్మ కొడుకు. ఆయనకు ముగ్గురుభార్యలు. ఆ రామనాథ బాబునకుఁ బార్వతియందు దాశరథినాయుడు శివప్రసాదునని యిద్దఱు కొడుకులు; శివప్రసాదునిభార్య జ్ఞానప్రసూనాంబ; దాశ రథినాయనికి లక్ష్మీదేవమ్మ బంగారమ్మ యను నిద్దఱుభార్యలు; వారిలో లక్ష్మీదేవమ్మకు రామనాథబాబు కలిగె; ఈరామనాథ బాబునకు బాలచంద్రశేఖరువరప్రసాదుండు గలిగె

గీ. తమ జమీ పోయినది భృతిదారులైరి
కాని యొకొక్కదొరయు మొగంబులందుఁ
బట్టపగలింటి సూర్యులపగిది నుండు
వెలి సిరి హరింపఁబడు నెత్తువెలుఁగు పోదు

క. ఆ కోవ రాజ్యలక్ష్మీ
ప్రాకామ్యము మఱలఁగలిగి భాసిలుగాక
శ్రీకలుగఁ బుణ్యకార్యా
నేకంబులు సేయువారి కేల గలుగదో!

వ. ఇంక మూలపురుషుఁడు వీరప్రసన్ని మూఁడవకుమారుఁడు చింతల పాటిజేఁడు ముక్త్యాలరాజులకు మొదటివాఁడును వారినుండి యీ

వఱకువచ్చిన యీవంశసంభవ దాయనయే మఱల జన్మించి
నట్లున్న మతాగ్న్యగ్ర్య భూపాశీలియైన యీయనయు

చ. ఇకువురు చంద్రమౌళులె యహీనగుణావృతులే సురాగ్రణు
షడ్రకృతిక్రకృత్రిమాగులె నికామము శ్రేత్రసమూహితార్థులే
యరయఁగఁ జంద్రమౌళియు మన్వయముఁ బొనరించువట్టియీ
దొరలను మూలభూతుఁ డగు తొల్తటిభూపతి చంద్రమౌళియున్

క. ఆ రాజే డెండ్లెలెను
గౌరీసతి మఱలఁ దనకుఁగామిసిగాఁగన్
తీరక రాఘవభూపతి
తారకము ఫలించినట్లు తనయుఁ డయ్యెన్

గీ. అతఁడు దక్షిణాపథమున కవతరించె
నీతఁ డుత్తరభారత మేగె నతఁడు
రావణు జయించె నీతఁ డౌరంగజేబు
మెప్పుదలఁ గాంచెఁ దుదకు లక్ష్మిన్ గ్రహింప

ఆ. రమణి వేంకమాంబ రాఘవ్రనిల్లాలు
శాకమూరివంశచంద్రరేఖ
కొడుకు లిద్దరైరి కుశలవులంబలె
నల్లరాజమౌళి యచ్చయయును

మ. చిరుమామిళ్ళకులమ్ముకొమ్మగహియించెఁ బాపమాంబన్ నవా
బుపహాత్మిన్ బతి రాజమౌళి ధరణీపుణ్యావతారంబుగా
విరిసెంబో మునయేటికాలువయుఁద్రవ్వించెఁ బ్రజల్ జొన్నకూ
ళ్ళురలన్ బంగరుగుజ లాట్రగడముల్ భోగంబులై మించఁగన్

ఆ. పేర్మిమీఱఁ దండ్రి పేర్వెట్టె నీరాజ
మౌళి, కొడుకు చంద్రమౌళిగాఁగ
తాతభార్య గారి తనభార్యపార్వతి
యతఁడు నీరుగొండ యల్లుఁ డాఁడు

గీ. రామలింగయ్య పెద్ద, వీరన్న చిన్న
చంద్రమౌళికుమారులు, చంద్రమౌళి
పినతండ్రి లక్ష్మీపతిపేరి యచ్చ
నానృపతి తాను రాజ్యమ్ము జేసె

ఆ. రాజచూళి తాను రాజ్యమ్ముచేసిన
యెనిమిదేండ్లు పైన నెల్ల నేల
యన్నకొమకుఁ జాల పిన్నవాఁ డౌటచే
నచ్చనయె భరించె నాత్మశీలి

వ. నిస్సంతానకమైన రాఘవపురరాజ్యమును చెఱిసగముగా మాగల్లు మూలభూతుఁడైన రాఘవనృపతి మూఁడవమనుమఁడు నాగన్న తోపాటు పంచుకొన్న దీ యచ్చనయే. ఈయన నలుఁబదియెన్మిదేండ్లు తన వంతును చింతలపాటివంతున బాలించిపోఁగాఁ జంద్రమౌళి కొడుకు వీరన నష్టరాజ్య మ్మవలంబించె; నంత రామలింగయ్య పెద్దవాఁడై చిఱుమామిళ్ళ వేంకటాంబ, పుదుంబాక పద్మాక్షమ్మ యీ యిద్దఱ భార్యలుగా గ్రహించి యిఱువది యొక్క వత్సరమ్ములు రాజ్యమ్ము చేసె; ఈ రామలింగయ్య

సీ. అల్లు వేదాద్రియు నిల్లు భరద్వాజ
నాశ్రిమంబును గాచినట్టిచోట
దాఁ గృష్ణవేణి యుత్తరవాహిని పవిత్ర
యై మఱ్ఱు తిరిగిన యట్టిచోట
వారాణసియుఁబోలెఁ బ్రళయకాలంబునం
దైన విపత్తి లేనట్టిచోట
ఒకకృష్ణపాయ తా నొగిఁజుట్టి వచ్చి యు
త్తమ జలదుర్గభూతమగుచోట

నొక్కసితరాజహంసమ్ము నొడ్డునందు
నొక్కముదుచుక కూర్చున్న ఫక్కి తోపఁ
గట్ట ముక్తాలకోటను గట్ట స్వర్గ
సీమకును రతనాల నిచ్చెనలకుఁ

వ. ఈయనకు రాజమౌళి లక్ష్మీపతి రాఘవుఁడు చంద్రమౌళి వేంకయ్య యను వేంకటాద్రియు నీ యాఁగురు కొడుకులు.

ఉ. మిక్కిలిఁ బాపుపాకశ నమేయగజాశ్వగతిప్రభేదముల్
చొక్కపు ఖడ్గవిద్యయును జూపి ప్రశస్తినిగాంచి గొనసు
బెక్కిన రాజమౌళి యొక యేఁడు ధరిత్రి ఫరించి వేల్పునీ
డెక్కిన రామలింగనృపుఁ డెంతో విషాదము పొందియుండఁగన్

క. తన తమ్ముఁడైన వీరన
కను రాఘవపురధరిత్రిఁ గైకొనియెను జ
గ్గన వేంకటాద్రినాయని
జనకుఁడు నాగన్న కొడుకు సత్త్వాధికుఁడై

గీ. ఇరువదొక్కేండ్లు రాజ్యము నేలి రామ
లింగభూపతి చనెఁ బైని లీల రెండు
వత్సరములు లక్ష్మీపతి వసుధ నేలె
నెన్మిదేడులు రాఘవుఁ డేలె నృపతి

శా. ఆపై రాజసు చంద్రమౌళిపతి ప్రాపై సతక్షిశేణికిన్
దాపై దానపరంపరాకళకుఁ జందశ్చోత్స్నకున్ గీర్తిచే
రాపై సస్యపరీమళోన్మిషితమశ్యాదాత్మకుఁ ధాత్రికిఁ
గాపై యుండఁగ వేంకటాద్రి ధరణిఁ గైకొన్న హృద్దీనతఁ

గీ. తాఁ బుత్తుంబాక పద్మాక్షీ ధర్మపత్ని
క్షితికి మించియ రాజుగాఁజేసి యతని
నాత్మజు నొసంగెఁ జినవేంకటాద్రిఁ గార్య
పాటవమున భగీరథునంటివాని

వ. ఈ చినవేంకటాద్రికిఁ బినతండ్రియైన వేంకటాద్రికి రామలింగయ్య రాఘవయ్య లక్ష్మీపతు లను ముగ్గురు కుమారులు. రామలింగయ్యకు వెంకయ్య రాజమౌళులును లక్ష్మీపతికి రామలింగన వేంకటాద్రి నృసింహులును బుత్త్రులు. వీరిలోరామలింగన సేతువమ్మ వలన సాంబశివప్రసాదు వేంకటాద్రినాయఁడను ముద్దుర సుతులఁ గనియె. సాంబశివప్రసాదుని భార్య భారతమ్మ. వెంకటాద్రినాయనికిఁ బిచ్చమాంబవలన ముగ్గురు పుత్త్రులుకలిగిరి

గీ. చంద్రమౌళి యేడేండ్లు రాజ్యంబు మఱలఁ
దేను యత్నంబుచేసి గతించె మును గి
లీపకాశ్యపీభర్తృవోలిక, భగీర
థుండు చినవేంకటాద్రినాథుండు తోఁచె

గీ. ప్రబలుఁడో వేంకటాద్రితోఁ బ్రీతిఘటించి
పెరిగి తనధాత్రిఁ గొనెఁ జనవేంకటాద్రి
పెద్దచిన్నల వార్ల్పిపెట్టు మఱుల
వేంకటాద్రికి సరిగోడు వేంకటాద్రి

సీ. ముక్తీశ్వరునకు గోపురము ప్రాకారముల్
నిర్మించె, వేదాద్రి నృహరిఁ జేర్చ
సోపానములు చేసె, సుకృతి కృష్ణానదీ
మాహాత్మ్యకృతి నండె, మహితసప్త
సంతానములు నిల్పెఁ దంత్రమంత్రసభ
క్ష్మాభ్రదేకనిధి వేంకటాద్రిక్షితీ
యా వేంకటాద్రికి నీ వేంకటాద్రికి
భేదంబు చేయక పృథ్వీజనము
లొకరొకరి పుణ్యదీధితి యొకరొకరికిఁ
గట్టిపెట్టినయట్లుగాఁ గానిపించు
నాంధ్రదేశరోద్దోఽంతరవ్యాప్తమైన
వేంకటాద్రినామకమహోపద్ధతులు

క. పాపమ పెంకచ్చమ్మయు
నాపతికిం బత్నులైరి యీ పాపమ కాం
తాపాళిశిరోమండన
మై హరిచిత్ హరికి లక్ష్మియట్లు లలనయై

గీ. పాపమాంబికయును గాలిగోపురంబు
నెంచి కట్టించె స్వామిముక్తీశునకును
నెంచిన ఫలంబుగా ముగ్గు రేసఁగినారు
సుతులు ముక్తీశు గోపురోన్నతులు తాము

వ. వారు భవానీముక్తీశ్వర ప్రసాదనాయఁడు, చంద్రికాళిభూపతి, సదాశివప్రసాదు. చంద్రికాళికిఁ భాగ్యవతి లలన, సదాశివునకు వెంకాయమ్మ భార్యయు, సూర్యభానుప్రసాదు కొడుకును. భవానీ ముక్తీశ్వర ప్రసాదనాయని దేవేరి సౌభాగ్యవతి

క. అరేండ్లు రాజ్యమేలెన
భోరతయశుఁడై భవానిముక్తీశ్వర భూ
దారుం డాంగ్లేయవిభుల్
మ్రొక్కారాజ్యము నాచికొనిరి కప్పము వేసన్

గీ. మఱిలఁ దనరాజ్యమెల్ల సంపాదనంబు
సేయ మదరాసునకును వేంచేసె భర్త
రాణి సౌభాగ్యవతి దుర్ధరక్షణంబు
పాలనము సర్వమును దనపైఁ నిఁబడఁగ

సీ. పొండుపొండని త్రోసిపుచ్చునా! దాస దా
సీజనంబు తరాలసేవనంబు
విడిపోయి తాఁ బాడువెట్టునా! తనకోల
తమ భాగ్యలక్ష్మి ముత్యాలపేట
చేయలేక పరిత్యజించునా! వంశ గౌ
రవము రూపైన మర్యాద లెల్ల
నెత్తుపడ్డామని యెగచునా! త్రపమాలి
యౌచిత్య మెఱుఁగని యాచకాలి
రాజ్య మది పోయి రాజ్యము రాని నడుమ
నా మహాదేవి తన నగ లమ్మి మాట
విలువఁ దాకట్టువెట్టి పస్తులు పరుండి
పట్టితేజతో రాజ్యము పట్టితెచ్చె

గీ. నాటనుండియు ముక్త్యాలకోటలోన
నఖిలరక్షణి బామ్మగారైన రాణి
గారు సౌభ్యావతిదేవిపేరు లక్ష్మి
కవచముంబోలె మన్నించఁగలుగు టొప్పు

/

ము. తన శౌర్యంబున వాగ్మితన్ బ్రతిభచేతన్ బుద్ధిసంపత్తిచే
తను నాంధ్రేయుల మెచ్చఁజేసి మహిలన్ దాఁదెచ్చి త్రొక్కొల్తి యా
యన ముక్కోశ్వరసుప్రసాదబహుదన్ ప్రారంభసంరంభరే
ఖ నొగిన్ విఘ్ననిహన్యమానుఁ డతిలోకప్రౌఢతేజస్కుఁడై

వ. ఈ రాజుచేసిన పుణ్యకార్యంబు లననుమేయంబు లపరిమితంబులు; శ్రీరంగనాయకుడుతిరుపతి వేంకటేశ్వరుడు కంచికామాక్షీవేదాద్రి నృసింహుఁడు ముక్త్యాలముక్తేశుఁడు సీధరాజానికి ఋణగ్రస్తులు. వారిసైభవంబు లీ రాజుబలన నెన్ని సాఁగె? ఇదిగాక సూర్యగ్రహణవేళ నుభయతోముఖగోదానములు షష్టిపూర్తివేళ నిచ్చిన భూదానములును నఖండములు; ఈయన నిత్యపార్థివలింగార్చనాపరుఁడు. ఆ చేసి యీ యఖండపుణ్యఫలమంతయుఁ జిఱుమామిళ్ల యన్నపూర్ణావేంకటరామయ్యల గర్భమై తన్నుఁ జేరిన సౌభాగ్యవతి యందును, ఆమె కడుపు ఫలించిన యుమామహేశ్వర వేంకటాద్రులయందును గనిపించె

క. ఆ కాంత యోర్మియందున
భూకాంత నసు స్రసుగుణపుంజముగానై
యా కొడుకు లపరమఘులు
భూకాంతులు ధాత్రిపంటపొలములుగానై

శా. తా మున్నాడిన సర్వతీర్థఫలముల్ తా మొగి వచ్చెఁ భవా
నీముక్తీశ్వరరాజచంద్రునకఁ నిర్వ్యాజలోకోపకా
రామేయాత్మ్ములుమామహేశ్వరధరాద్వేంకటాద్రుల్ సుతుల్
శ్రీమంతుల్ ప్రభవించి రంచితగుణశ్రేయోనిధానాత్ములై

గీ. జనకుతోడ నుమామహేశ్వరనృపుండు
తనకుఁ జిననాఁడె సర్వతీర్థముల కేగి
కంచి మొదలుగ దర్శించెఁ గాన నెల్ల
దేశముల తెల్వితో ధరిత్రిని వహించె

గీ. రామలింగయ్య మొదలు ధరామఘులు
వీరు ముక్త్యాలలో నుండి సీరి పూర్వ

రాజధాని చింతలపాడు తేజుచూడ
రను నప్రపళదీర్ఘ నీ రాజమౌళి

వ. చింతలపాటిలో శివాలయమ్ము నిర్మించె, ముక్త్యాలలో హరిహరాలయములకు ధ్వజస్తంభములెత్తించె, ముక్తేశ్వరస్వామికిగుడిశిఖరమెత్తించె. ఈయన కిద్దఱుభార్యలు, పెద్దయూమె పద్మాక్షి, రెండవయామె వెంకమ్మ. ఈమె భానమూరివారి యాడపడుచు.

క. ఆ రాజనకును దుహితలు
చారులు నల్వురు ఘటిల్లి తనయులులేమిన్
బేరిమిఁ దమ్మని కొడుకున్
గోరికలు ఫలింప దత్తుఁగొనిరెం నుదారున్

వ. ఈ మతాక్షవ్యగుణాభిశాలియైన నందివేతాళేశ్వరప్రసాదుఁడే యీ దత్తపుత్రికుండు; ఆ కూతుండుఁ రాజ్యలక్ష్మమ్మ పార్వతీదేవి భవానీదేవి పద్మాక్షమ్మలు శ్రీచిఱుమామిళ్ళ విజయసారథియుఁ జిఱుమామిళ్ళ శివరామకృష్ణప్రసాదును నా యుమామహేశ్వరధాత్రీపతిదౌహిత్రులు; వీరిలో విజయసారథి

క. ముప్పాళ బాబు వినయము
కుప్ప మటిన్ గుప్తదాతి కోమలమతి తాఁ
జెప్పిన కవనపుఁ దేనియ
తెప్ప యతం డొకడు నేను దీర్చని ఋణమున్

చ. వలసినయప్పు డిచ్చె నది వచ్చిన దక్కఁ ఆ కిప్పుడైన నడుగన్
వలదన నిచ్చు నేమియనఁ జిచ్చును తెప్పను పుచ్చికోను వి
శ్చలరసబుద్ధి యీ విజయసారథి యీ కవిజన్మమెత్తి పి
హ్వాలమతి నౌదు వంశ మది యంతయు చాలులు చూడ నేనిదిన్

వ. ఆ యుమామహేశ్వరనృపాలుని యింకొక కూఁతురు బిడ్డయైన రామకృష్ణప్రసాదు

చే. తనమాటగాఁగ ముక్త్యాలసంస్థానమ
ర్యాద లన్నియు సాగునట్టివాఁడు
తన యుపజ్ఞయుఁగ ముక్త్యాలపూర్వరాజ
కవితారసజ్ఞతి కలుగువాఁడు

తనదైనయట్టి సంధానమ్మునాఁగ ము
క్త్యాలదాఁక్షిణాత్యుఁ దాఁచువాఁడు
తననీతిగాఁగ ముక్త్యాలబంధుత్వంబు
దాఁటిన చెలిమిగాఁ దనరువాఁడు

సత్కవి రసజ్ఞుఁడును విమర్శకుఁడు నాకు
నొకట శిష్యుఁ డాజానుబాహుఁడును మధుర
హాసుఁడును బచ్చదబ్బపండైనమేని
వాఁడు ముక్త్యాల సిరి కోరువాఁడు సతము

వ. ఆ యుమామహేశ్వరధాత్రీశ్వరునితమ్ముఁడు వేంకటాద్రి, రంగమ్మ సార్వభౌమ్ము పుణ్యనూంబ లక్ష్మీదేవమాంబ త్రిపురాంబ యను నైదుగురు భార్యలతో చంద్రమౌళీశ్వరప్రసాదు సదాశివ ప్రసాదు మూర్తిసదాశివప్రసాదు గౌరీపర్వతమహాదేవశాస్త్రులను నలుగురు పుత్రులతో నైదింద్రియములు నాల్గుపురుషార్థ ములతోడి యుత్తమజీవునినలెఁ బ్రకాశించె

క. అయన రెండవకామిని
శ్రీయుతనుతి పార్వతమ్మ సేవించిన భ
ర్తీయత్తభక్తిభావ
వ్యాయతిఁ దా ముక్తినేల కధిపతిఁ గనియెన్

వ. ఆ వెంకటాద్రిసలుగురు పుత్త్రులలోఁ జంద్రమౌళీశ్వర సదాశివ ప్రసాదు లామె కడుపుపంట

శా. భోగుల్ నడ్డ తపస్సులై నెగడగా ముక్త్యాలలక్ష్మీపరీ
భోగార్హ్యండగు చంద్రమౌళినృపతిఁ బుణ్యాకృతిం గాంచెఁ గ
ల్పాగశ్రీనుతి పార్వతమ్మ బహుజన్మానేకపుణ్యైకరే
ఖాగంధంబు బహిర్గతం బయిన రేఖఁ హేమభూత్రాకృతిఁ

క. ఇది పుట్టిలు చిఱుమామిళ
కుదురు చలువొ! తా జనింపఁ గుదురై పుణ్యా
స్పద మైనది సత్తెనపలి
గదిసినచో నెసఁగు నోర్వగలుపురి చలువో?

వ. ఇట్లు ముక్త్యాల రాజ్యలక్ష్మీమహేశ్వరుని శ్రీచంద్రిమూళినృపతిని
గన్న యుమామహేశ్వర వేంకటాద్రినృపతులలో నీ

శా. అన్నాదమ్ములలోన నే రధికులం చాడంగ భాగ్యోన్నతం
పన్నన్ వారల మైత్రికిం బొరుపు గన్పట్టంగఁ బో దట్టులై
యున్నన్ వారల నేత్రముల్ సుతులుగా నొప్పారిరో నాఁగ ను
త్పన్నుల్ నల్వురు జ్యేష్ఠపుత్రుఁడు ముక్త్యాలాపురం బేలఁగన్

వ. ఈ చంద్రిమూళిభూపతి కిద్దఱు భార్యలు; మొదటిభార్య శ్రీ యేర్ల
గడ్డ మల్లికార్జున పృసాదధాతీశ్వరుని కుమార్తె వేంకట
దుర్గాంబాదేవి

క. ఈ వేంకట దుర్గాంబిక
శైవశరీరార్ధమైన జననవిధానన్
సేవించెఁ జంద్రిమూళి ధ
రావల్లభుఁ జంద్రిమూళి పాణిముగాఁగన్

వ. రెండవభార్య ముత్తినపల్లి నివాసి శ్రీ శాకమూరి వేంకటాద్రి
నాయని ప్రథమతనూజ కనకవల్లీదేవి

శా. లీలాదేవకిమైన యీ కనకవల్లీదేవియే నవ్వ ము
త్యాలుం బోవ్రులు పోసినట్లనిన సంతానంబు శ్రీరామగో
పాలాఖ్యున్ యువరాజుగాంచె నతఁడే పాలించు నినాటి ము
క్త్యాలాలక్ష్మిని తండ్రిచే సుకృతిసంతానంబు నేలించుచున్

గీ. రమ్యమూర్తియు మతియును రమ్యగుణుఁడు
రమ్యహసుఁడు రమ్యమర్యాదుఁడైన
రామగోపాలకృష్ణుని రాజబాల
కైరవాప్తుని గనినట్టి కనకవల్లి

సీ. ఈ యమ్మ యెఱిగిన వెన్నవిద్యలెంతొ
యమర నిత్యోద్యాపనములు సేయు
నీమె తమ్ములవారి యెంతలోఁతో సేవ
కావళి యట్లడు గందలేరు
ఈ రాణి దగు చేయి యెంత చల్వో! సిరి
యు నామె కనుపడినంతమేర

నీమి దయాగుణ మెంతటి మన్నణమో
సేవకుల్ బంధుల చెయువుగాంచఁ
గెలనఁ బ్రవహించుచున్నట్టి కృష్ణవేణి
యొక్క వర్ష ర్తువున మాత్ర మొప్పఁగాని
యాఱుఋతువులయందున నార్ద్రహృదయ
నిండి కనకనల్లీ దేవి నిండుకుండ

వ. ఈ కనకనల్లీ చంద్రమౌళీశ్వర ప్రసాదరాజదంపతుల గర్భంబు
పండిన శ్రీ రాజరామ గోపాలకృష్ణమహేశ్వర ప్రసాదు నర్ధాంగి
యైన రాజ్యలక్ష్మీదేవి

గీ. చల్లపల్లి ప్రభువు సతీకర్త నీయుండు
నంకినిడ్డ్రిసాను నాత్మజాత
యేర్గడ్డవాడి యిల్లామెపుట్టిల్లు
పొలతి సుగుణములకుఁ బుట్టినిల్లు

సీ. పెద్దరాణి యదెంత ప్రియముగా మాటాడు
పిన్నరాణి యదెంత ప్రియముఁబలుకు
పెద్దరాణి యొసంగుఁ బేర్మి నే మడిగిన
పిన్నరాణి యొసంగు బేర్మి నడుగ
పెద్దరాణికి మేము బిడ్డల మ్లుంగుము
పిన్నరాణికి మేము బిడ్డలమును
పెద్దరాణి తనంతఁ బిలచిపెట్టును మాకుఁ
బిన్నరాణి తనంతఁ బిలచిపెట్టు
కోరి యే రాణి కా రాణిఁ గూర్చిచెప్పు
చుందు రా యత్తకోడండ్ర యురుగుణాళి
మాటమాటకు ముక్త్యాల కోటలోన
బరమసంతుష్ట మైనట్టి పరిజనంబు

ఆ. యువరాజ్ఞీ యువరాజు లిద్దఱును బూలో పూలు లేనవ్వులై
యువరాజ్ఞీ యువరాజు లిద్దఱును దావో తావి ప్రొంబేమయై
ప్రనహత్సంసృతి రుక్మిణీయదుకులస్వామిల్ రతీమన్మథుల్
శివులై ముక్తిపురేందిరాప్రకటరాశీభూతపుణ్యాకృతుల్

గీ. పృథుతరశ్రీసమూహము పేరుచేత
రాణవెలయుటయేకాదు రాజ్యలక్ష్మి
పృథుతరశ్రీసమూహము పెద్దబుద్ధి
బ్బిబలు టన యీమె ముక్కాల రాజ్యలక్ష్మి

క. తను సత్తగాసు మెచ్చును
దను మెచ్చును మాసుగాపు గద్దుణసంప
ద్ఘని రాజ్యలక్ష్మి కోడ
ళ్ళన నిట్లుండవలె నని యుదాహరణముగా

మ. అది చిత్రంబగు రాజ్యలక్ష్మి గుణసౌర్యాదాక్షిణ్యంబులన్
సదయంబైన హృదంతరంబు మధురస్వాగత్రియవ్యాహృతుల్
పదికిఁ ముప్పది యీవి యివ్వి సహజ బా? లేక భర్తృమనో
ల్యదళత్సద్గుణరాజియా? సుపరిషద్వ్యాఖ్యారహస్యంబులై

వ. ఈ చిన్నారి దంపతులకు ముద్దెన కంటె ముద్దొలికిడ్డ చూడాసందరామగోపాలకృష్ణచంద్రమూర్తిప్రసాదుండు కలిగె. ఈ చిట్టిదొర

గీ. ఇపుడె తండ్రిబోలు సి చిట్టిదొర తాను
విరియుఁ బుట్టగానె పరిమళించు
నిపుడె తాతఁ బోలు సీ చిట్టిదొర తాను
గనిఁ గలడ్డె మణియుఁ గాంతిఁ జిమ్ము

ఉ. ఈ కుదురెల్ల రామకథ నెంతయుఁ బేర్మిని విన్న పుణ్యగా
రాకమనీయమజ్జనసుఖంబులు నైహికభోగభాగ్యముల్
నాకనిరంతభోగము లనంతములం గనుచుంద్రుగాక గా
థాకృతి రామభారతకథల్ వినఁజాలిన చంద్రమౌళియున్

గీ. తన గుడికి గోపురమ్ము సంధానపఱచె
మఱియు గుడిమీఁద శిఖర మ్మమర్చిపెట్టె
నిచ్చో బైడి మైమఱువు, మఱేమి తీపొ
సాకక త్రియోగిరిసృష్టి చంద్రమౌళి

వ. ఈచంద్రమౌళీశ్వరప్రసాదఫాత్రీశ్వరుని తమ్ముండు శ్రీవేంకటాది తనూజులు దుర్గాసదాశివప్రసాదును గౌరీపార్వతమహాదేవ శాస్త్రులును. అందు దుర్గాసదాశివప్రసాదు

క. పోపూరున కధిపతియును
దీపితజాతీయవాది ధృత్యుత్సాహా
ప్రాపితగైర్వాణాంత్రీ
శ్రీపాయుఁ డశేషనిశితశేముషి తలఁపన్

క. నిండైనమునిసి భాషా
పాండితి కలవాఁడు పెద్దపాయానససుఁ
దండిగఁ గృష్ణాజిల్లా
నిండిన గౌరవముగల మనీషియు పొలుచున్

న. మఱియు గౌరీపర్వత మహాదేవతాకూరు

గీ. కపట మెఱుఁగనట్టి కందనగాయయు
కంగు టెఱుఁగనట్టి కంటిమూపు
నెట్టివేళనైన యింత కన్నొనుముడి
యెఱుఁగనట్టి మోమునెసఁగువాఁడు

ఆ. తగ జయంతిపురము తన యేలుబడిగాఁగ
గ్రమ్ముముఖత తెలుపఁ గమ్మదనము
పోలి యున్నకొడుకు ముక్కాలయువరాజు
కూడియుండు నీడుజోడుగాఁగ

వ. ఈవంశమును జెప్పుచు వడలిపెట్లరాని దొర శ్రీ చల్లపల్లి ప్రభువు యార్లగడ్డ శివరామకృష్ణప్రసాదు బహదూరుజమీందారుగారు ఉమామహేశ్వరప్రసాదుగారి సురిమొక దోహిత్రుఁడు

గీ. కమ్మకులమునకును గన్నాఁడు మంచిత
నమ్మకూరుగొన్న నవ్యమూర్తి
రాజనీతివేత్త ప్రథిత కృష్ణాబోర్డు
నధిపుఁ డీతఁడె యొన్నియైనసార్లు

క. మా యూరిలోపలను మా
మా! యన్నా! యంచు వరుసలై యుందుము మే
మా యచటి కమ్మవారును
మా యవియును గమ్మటూరు మఱిమఱి తలఁపన్

క. కొల్లిపగ సూరయాఖ్యుఁడు
హల్లీనుఁడు కమ్మవార యీ మత్కవితా
వల్లీప్రథమదశాసం
పల్లీలాపోషకుండు పరమసఖుఁడుఁ

గీ. మఱియుఁ గమ్మనంశ మహినేత వినుకలి
దారిగా నిడి బ్రచార మబ్బి
నాదుకావ్యమునకు నవబాలచంద్రమ
శ్చాడథ క్తి భావసుభగముసకు

మ. కలిలో దైవము లేఁడు భూసురు లనంగా ద్వేషమైపోయె నీ
తెలుఁగున్ నాట మటే విచిత్రమయి పొందెఁ బూని ముక్త్యాలఁ
డులు బద్దాదరులైరి నాఁడు మఱి నేఁడుఁ సంప్రదాయంపుఁబో
కలకున్ వారికి నిచ్చి రామకథ యీ శాలుస్యముం ద్రోచెదన్

వ. ఇట్లు మచ్ఛంశసంభూతుఁడైన యీ చంద్రమౌళీశ్వరవరప్రసాద
ప్రాప్తిపతి శోభిల్లఁగా మచ్చిత్తగతవేదాంతవాసనాపారిజాతప్రసూన
ములు దక్షిణదేశస్థకుర్తాళ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు జగద్గురు శ్రీ
విమలానంద భారతీస్వామియుఁ గర్ణపరీ నివాసులు శ్రీ శృంగేరీ
విరూపాక్షపీఠాధిపతులు జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ
మాంతాచార్యులవారును సాక్షాద్బ్రహ్మములుగా భావించి

ద. శ్రీనందమూరు నిలయా!
ప్రాణాంతర్దీపికా! కృపాపరతంత్రా!
నానానిగమశిఖాగ్ర
జ్ఞానాకృతి! భక్తజనవశా! విశ్వేశా!

బాలకాండము

ఇష్టిఖండము

కథాప్రారంభము

సీ. ఆత్మ నిత్యమ్మకాలా ద్యవచ్ఛిన్నమ్ము
సచ్చిదానందసంపచ్చయమ్ము
అద్వితీయ మ్మేక మపరిణామప్రాప్త
మపరిమేయ మ్మది యచ్చ తెలివి
అట్టి జ్ఞానముతోడ నైకకాలికముగా
నాదిమునుల్ గల రా ప్రభువులు
యోగనిద్రాముద్ర నూని తామే యదై
యదియు తామై యుందు రమృతకళలు
ఆత్మతో నాదిమును లెట్లు లవనితోడ
నాదినృపు లైక కాలికులై చరింత్రు
ఆనృపులయందు నిక్ష్వాకు వంబుజాప్త
మనుమఁ డొప్పు వైవస్వతమనువుకొడుకు

తే. అయోధ్యాకులు కోసలంబులఁ బయోధ్యాపట్టణస్థానిగా
భూయోధర్మ వివర్ధమాన విభవస్ఫూర్తి గృతత్రేతలక్
ష్మ్యాయోపానవ కంఠహార తరళస్థానియులై యేలి రా
గ్నేయంబైన మహాస్రుతో శ్రుతివిధానీతధర్మంబుతో

క. ఆ రాజు లొక్క రొక్కరు
నారాయణమూర్తు లుగ్రనారాచపథ
స్వారాజ్యస్థాపన
వీరకళాకేళి ధర్మవితరణపటువుల్

సీ. అందఱి తండ్రులు నలధర్మకాములు
తనతండ్రి యొకకాంతారతుండు
అందఱి తల్లులు నవనిరాట్కన్యలు
తనతల్లి యప్సరోజనవతంస
మందఱి బిడ్డలు నధికధర్మాత్ములు
తనబిడ్డ ప్రత్యక్షనరజనేత్రుఁ
డందఱి భాగ్యమ్ము లతినాకములు తన
దగు భాగ్య మఖిలలోకాతిశాయి
తనకడుపు విష్ణుఁ బండించుకొనుటచేత
మునిజగన్నేత కశ్యపు మొదలియుద్ధి
దశరథుం డొప్పు నైక్ష్వాకుధరణిపతుల
లోనఁ దన పూర్వ లందఱిలోన మిగిలి

ఉ. ఆయు నెందఱేని కల రాయున కంగన లంకు సూరు రి
చారిన ప్రేయసుల్ గుణగణాఢ్యులు కోసలరాజపుత్రి దే
వేరి సుమిత్ర శాంతగుణవేటికి కేకయరాజకన్య సో
లారతి డాగురేకుల తళత్తళ కాటుక రాజకంటికిన్

సీ. కౌసల్య ముక్తికాంతాసమానాకార
నలి సుమిత్ర యుపాసనాస్వరూప
నిజయరనూకారి వినయాంబుధి సుమిత్ర
కైకేయి మధుసామగానమూర్తి
కౌసల్య నవశరత్కాల మందాకిని
సితపుండరీకంబు శీసుమిత్రి
మందారపుష్పంబు మహిళామణి సుమిత్ర
కైకేయి ననునల్లకల్వపూవు
ధర్మకామంబు లీ రెంట దశరథుండు
మగురు భార్యలందును రసమూర్తులందు
నమ్మతసౌఖ్యానుభూతి, నధ్యయనసుఖము
తీర్థభోగసుఖమ్ము సిద్ధింపఁగనియె

చ. ధరణిని న్యాయమార్గమునఁ దన్పుచు వత్సిసహస్రవర్షముల్
పరమసుఖంబులంది నరపాలుఁడు ధర్మ గృహీతకామినీ
పరమసుఖంబులంది నరపాలుఁడు శత్రునిబర్హణక్రియా
పరమసుఖంబులంది నరపాలుఁడు తృప్తిని గాంచఁ డింతయున్

చ. సితతరకాంత్యుషఃప్రభల చేరువఁ జీరఁగ నల్లచిర్నగిల్
గతి వికసత్సితాంబుజముఖంబున శైవలవల్లి పోలికన్
సతుల మొగంబులం దొక విషాదపురేఖను గాంచి ధారణీ
పతి యివియేమియుం చడుగఁ బట్టఁడు తానును దీనవక్త్రుఁడై

ఉ. వాలుఁగుకంధులన్ నడుమ వాటిన స్త్రీయజయప్రభావతా
కాలలితంపుఁ జాలనము మ్రొగ్గపతి గుండియకున్ సుఖంబుతోఁ
జాలదు వేదసీత్యుపనిషత్సికలాగమసారవేది భూ
పాలుని గుండియన్ నిలువఁబట్ట దతృప్తిమొకండు దట్టమై

ఉ. అసివాళ్ళేగుచు ధారణీపతి యయోధ్యాపీఠి నేవర్ణపున్
శిశువైనం గనిపించినన్ నిలచి వీక్షించుఁ హసించుఁ గృపా
వశుఁడై వానిని దీసి యెత్తికొని యే భక్ష్యమ్ములో తెచ్చి యి
చ్చు సమాశ్వాసన సేయు నంతటన పుచ్చున్ దీర్ఘనిశ్వాసమున్

సీ. అంగళ్ళలోనఁ గర్ణ్యంబులై యుండిన శి
ల్పశ్రేణి యాటనస్తువులు చూచి
ఏరైనఁగొని యింటి కేగుచో దారిలోఁ
దోఁటెంచు నయ్యెలతోట్లు గాంచి
చిత్రపటంబునన్ జిన్నిపిల్లలు నవ్వు
చున్నట్లు వాసిన మొఱిహా లరసి
ఎందైనఁ బసిపిల్ల లేడ్చుచున్నట్లు వి
న్పించినఁ జెవియొగ్గి విని చలించి

తనమనోవాంఛ యెల్ల సంతానమయము
గాఁగ నజధారణిపతికన్నకొడుకు
అవని రాజ్యకార్యముల మధ్యమునఁగూడఁ
దన్ను విస్మృతిఁ గని పరధ్యాన మందు ౧౧

గీ. రాజపూరుషామాత్యతనూజు లెన్న
రైన దండ్రులతో సభ కరుదెంచి
నపుడు పతి రాజకార్యము లశ్శుపెట్టి
వారితోఁగూడి కాలయాపనముచేయు

ఉ. భూపతి కోర్కి వ్యక్తమయి పొల్చినయప్పటినుండి రాణులం
లోపలి వాంఛలం బలుకఁగా వెలయింతురు స్నాన్నగల్ బృ
థ్వీపతి వారిపైఁగలుగు ప్రేమము పుత్త్రసమీహాఁ జేసి వే
యై పదివేలునై యమితమయ్యె నుదాత్తకీర్తిగల్గుమై

చ. మహిపతి పుత్త్రివాంఛయుఁ గ్రమక్రమ వర్ధిష్ణుమై సమస్త భూ
వహనము మంత్రులం దిడి సభాముఖమే కనసాన్న వారలం
దహహతనా యొంది సర్వవసుధాపతి సౌఖ్యముసండఁజేయు స
న్నహనము వీర్చి తా రొకదినంబున గూడిరి యోజసేయఁగన్

వ. దృష్టి జయంతుఁడు విజయుఁడు సిద్ధార్థుఁడర్థసాధకుఁ డశోకుఁడు
మంత్రపాలుఁడు సుమంత్రుఁ డను నెనమంద్రుగు మంత్రులు
గూడి తమలోఁ దాము రాజుదైన్యంబు వాపు తెన్నుఁగానక యది
యెల్ల తమ దోష మని భావించుచుండ వారిలో సుమంత్రుఁ
డిట్లనియె

సీ. మీరు మంత్రజ్ఞులు మీ రింగితజ్ఞులు
ప్రియహితరతులు ధాత్రిపతి కెపుడు
మీరు యశస్వులు మీ రనురక్తులు
రాజకృత్యములందుఁ దేజకలరు
మీరు పండితులును ప్రీరమ్యులు కుశలు
లనురక్తు లొకరియం దొకళ్లు
నీతిమంతులు సుహృన్నియతేంద్రియులు బహు
శ్రుతులు శ్రీమంతులు శుద్ధమతులు
మీరలు మహాత్ములరు త్రయీపారవేదు
లన్నమాటకు వెనుకాడ రమితవికృ
మాన్వితులును తేజఃప్రమాయశములు కల
రసృతమాడరు క్రోధకామార్థ లగుచు

వ. ఇట్టి మీయందొకండు దోసంబు కల్గునే? మీగుణగ్రామంబులు
గణనసేయఁ బెక్కులు కలవు

ఉ నవ్వుచుఁగాని పల్కఁగ మనంబుల నీసునుబెంప రెంత దొ
డవ్వుల వాగయి సుదితింబగు మీయెడఁ జారచక్రవుల్
చివ్వల త్రెన్ని కీగు గుడిచేతులు సాష్టృదవాగ్ధు లెంతగాఁ
ద్రవ్విన సంతగా వెలికిరావొ భవద్గుణరత్నసంతతుల్

చ. బలమును గోశమున్ జెడక పట్టును రెంతయుఁ బ్రాప్తకాలదం
డులు రిపురాజ్ఞ నిష్కలుషు నొవ్వఁగఁజేయరు శౌచవంతులన్
దలసయు బెట్టుకొండ్రు వసుధాధిపన్నరపాలవంశ్యులన్
గలపక కోశవృద్ధికరు కార్యములన్ నిపుణుల్ ప్రియంవదుల్

వ. ఏతాదృశగుణగణాన్వితులరైన మీరు పాలించుటంజేసి యుత్తర
కోసలమ్మ్లేచ్ఛసుభిక్షమ్మ్లై యున్నయవి. జేనికిఁబుత్రిసంతానంబు
లేమి మీదోసంబగునే యనిన వారలు నతనితో నిట్లనిరి

చ ప్రథితయశుల్ జలేజహితవంశపు జోడ్డకు నీవు నచ్చు సా
ధధిప నృపుండు నిన్ననుజురాణను జూచు సనుస్తశాస్త్రి నీ
రధివి భవద్బలంబునన రాజు బెడందలు వాప నెంచు ధీ
రధిషణపొల్చు మా కిపుడు రా! యొక త్రోవను జూపవే యిఁకన్

క. నిను సుమంత్రుండను వే
శే కలిగె సుమంత్రధీర్ఘుకీజన్యగిరీ !
నీ కెఱుఁగరాని తోర్పులు
మా కెఱుఁగఁగరావు చూడుమా మంత్రిహరీ!

వ. రాజశ్రోకం బార్చుట నీపని నీచూచురాజ్యకార్యంబులు చూచుట
మాలో నర్థసాధకునిపని యని ప్రియవాదాజ్ఞాపూర్వకంబుగఁ
దక్కినయమాత్యులు పలికిన

స్రుతవిలంబితము

మదిసుమంత్రుఁడు మంత్రులమాట కొ
ప్పుదల పూనునొ పూనఁడొ యన్నటుల్
వదనమింతగ వంచి యనంతరం
బిదియ మీదగు నిష్టము యైనచో ౨౮

ఆశ్వగతి

పోయెదనంచు వచించి విభుంగన నగ్నేముపై
బోయె సుమంత్రుఁడు మంత్రులు పొందిరి సంతసముఁ
శ్రేయుతవర్జనుహృశ్మగరిన్నసుసౌధముపై
తొయ్యలి సీతసుమనోహరు గాంచె సుమంత్రుఁ డొగిఁ

మ. తనరాకఁ దెలియంగరాకయ పగ్యాసంబుగా నున్న రా
జును వేఁజేతులు కట్టుకొం చెరుగుగాఁజూపై సమీపించి ని
ల్చిన భూమిపతి కొంతసేపటికిఁ జూచెఁ;జూచుచుఁ నిన్ సుమం
త్రునిగా నెంతు సుమంత్రు డే యనితిలంతున్ నివునిక్కంబుగాన్

వ. ఈ యర్ధరాత్రంబున నేలవచ్చితివన సుమంత్రుం డిట్లనియె

చ. రఘువులనాటనుండియు సరఃప్రభవాప్తుని వంశభూపతుల్
మఘవుని యుద్ధముల్ సనఁగ మా రథమెక్కి బాహుదర్పసా
రఘనులు మీకహితో తరతరంబుల బంటులమేము మీరు దా
నఘనులు నేది కావసినఁ జనుదెంతుము మిమ్మునుజూడఁగన్

క. అని మంత్రివలుక భూపతి
యును నికొక్కండు నాయనో యది యనుచున్
నను వలెనో? నీ వలసిన
దనుక నెదురు చూడఁదమిక స్వతంత్రతలేదే?

క. నీ కేది వలయునో యది
కైకొమ్మన నాకు నేమి కావలయును మీ
రీకరణి దిగులు పొందుచు
మాకు దిగులు కలుగఁ జేత మాన్పఁగవలయున్

శా. నిద్రాహారములెల్ల మాని యిదిగో నీ మంత్రులున్ గాధసు
క్షద్రూసంభవదస్రులై మెలికలుంగాఁజుట్టుకొంచుండ్రు నన్
భద్రా! బొమ్మని పంచి రీయెడకు నన్ బాలింపవే నీవొ య
క్తుద్రాత్ముండవు యాజ్ఞకుండవు నిదా శోకంబు నీబోటికిన్

వ. అనిపలికిన విని యోడాసనంబున మసలి మరలవంగి కూర్చుండి కపో
లమ్ము కేలనూది యుస్సురని నేత్రంబుల బాష్పంబులురలి మంతీ!
యని పిలిచి

సీ. ఇడి పొత్తుకల భార్య నడికట్టుతో నచ్చి
యందీయఁ బసిపాప నంకుకొనఁగ
చిటికతోఁ బలుకరించినఁ దొట్రుగోబిడ్డ
బోసినవ్వులచిట్టిపాసు మటుగ
రా బాబు నీ విట్లురా యని నవ్వుమఁ
జేసాచ మార్నవ్వు శీలకుబుక
గృహముఁ జేరినయంతనే కాళ్ళకడ్డమ్ము
వచ్చి మోకాళ్ళులఁ బ్రాక నుబ్బ

తనసుకృతమేమిచేయు దంపతులు భ్రాంతి
నోచుకొందురొ నే నింత నోచలేదు
అల్ల కౌసల్య నోచలే దా సుమిత్ర
నోచలేదు కైకేయియు నోచలేదు.

ఉ. పువ్వులు దిండ్లు మంచములు పుత్తడిబొమ్మలు నింద్రనీలముల్
గ్రువ్విన పడ్యములఁ జిలుకకొయ్యలు మారకతంబు లన్నియఁ
నివ్వటిలుఁ నిరంత మవినిందితభోగము లింటిలోపలఁ
దివ్వియలే దివే మనుమతించెదు చీఁకటి ముద్ద లన్నియఁ

ఉ. ఓగఁ బుణ్యాలోకము లటుండఁ బ్రజార్థముకానియట్టి భా
ర్యారతి చూడఁ బౌశవము కన్నను హీనము సంతులేని సం
పాము నేఁత ధర్మపరిసంగతి మాలిన రాజ్యపాలనం
భారియ ద్రవ్యకామమలినాత్ములు సేయుము రిట్టి పాపముల్

ఉ. నా మున్ను చన్నజోడ్లు నలిఁ ప్రియబాంధుని కోస దీపమా
లానుహితోజ్జ్వలచ్చలదిలాపతిసంతతి వెల్గజేసి రే
నో! ముదుసళ్ళ యందఱి తిలోదకహారిని నన్నుఁ జూడుమా
నా మొగమందు ప్రేలెడిని నాపితృదేవత లాస్యదైన్యముల్

సీ. ఆత్మజుఁ డన్న తీయదనం బెఱుంగని
చిత్తంబు హారూపు చేదుకళ్ళు
ప్రియసుతుఁ డన్న జాబిల్లిఁ జూడని కన్ను
లవి యప్రసన్నతాంధ్యంపు గూళ్ళు

కొడుకన్న చిన్నారి పడవ చేసని వాని
బ్రబుకు ఝుంఝూమరుత్పరిభయవీధి
కొమరుడఁ పుణ్యకర్మము గాంచనేరని
కట్టడి పుస్నగకంపు క్రోవ
తనయుఁ డన్న సూక్ష్మతత్వం బెఱుంగని
జీవి నూయలూఁగ జిక్కకొన్న
యనఁదపుష్ప వాని కైహికాముష్మికం
బులు నశించు వాని వెలుఁగులేక

వ. అని యనుచున్న రాజునకు సుమంత్రుండు

గీ. జనపతి! సుహృత్తులో బంధుజనులో యిద్ది
చేతిలోఁ దీసి వేసెడు సిగిరాదు
దైవ మనుకూలమైఁ పుణ్యమునుఁగూడఁ
గొమరు గలుగుచు నే నెఱుంగుదును దీని

ఉ. ధాత్రిని యెల్లయుం దిరుగుఁ దాను సతారము సూర్యుండ లా
ధాత్రముగాఁగ జక్రధరి సకుండలమూర్తి జ్యోతియై
సూరుఁడు వోలు నక్షీపురుషుండు తదంతరవర్తి మీ కులా
ధార మతండు సూర్యకులధామము వెల్లుగు లేక మ్రగ్గునే!

సీ. ఐహ్వాకున్యపులు త్రేయ్యర్థ నిర్ణయవిధా
మీమాంసలకును నాప్రమేడితములు
కాకుత్స్థరాజు లాగను మహావిజ్ఞా
శక్తి కథ్యాహారసమునయములు
రాఘవుల్ ధర్మచరణ చారణ వివేక
నిధికిఁ బౌనఃపుస్య నియతనుతులు
మాంధాతృసంశభూమండలేశులు పరం
జ్యోతిరంతర్భావశుద్ధమతులు
తమకతంబునఁ ద్రేతె కృతంబువోలె
నూత్నఖట్వంబు దీధితి నూలుకొల్పు
ద్వాపరము కొంత తడచునప్పటి కథాళి
త్రవ్వేద వి దేల దశరథ రాజమౌళి

చ. పుడమిని ధర్మపుం గొఱఁత పుట్టని యన్నిదినాలు మీఁదు వం
గడమునఁ జేటులేదు, మొలకల్ గలుగున్ బెనునృష్టి రాజి య
య్యెడు ఘనశాఖకాంచలగృహీతదిశాంతములై ద్విజాళి గూ
ర్ల్లిడుకొని గొంతులెత్తి వెలయించు నుపోమధురార్ద్రగానముల్

శా. నీ రాజ్యంబున ధర్మపుంగొఱఁతఁగానీ యో వ్యథాశోకి! పృ
థ్వీరాజ్యక్రియకేఁ! వేయి దిగిటిల్ వేయించి లేదు నీ
దోర్మగ్నస్థితచాపదండ మటులే తూణీర మల్లే సుషు
ప్తారంభంబును బొందుచుండ నిటు ధర్మారంభముల్ పొల్పెడున్

క. నాతో రా! చేప యదో
థ్యాణీగ్ధము సేసివత్త మట ధర్మి! భవ
చ్ఛ్రేణము చేసిన పున్నెము
గోతమ్ముల నెత్తికోనగున్ నరపాలా!

క. తొలిచెంగల్ల యేలుబడిఁ గో
సలములు మీ యేలుబడిని జను నొఱపులతో
వెలసినవో? నాకు మాత్రము
నలువుగ మున్నిట్లు లుండెనా? యనిపించున్

వ. అన్న మంత్రిమాటలకు రాజు కించిదధరవిస్తారమాత్రగోచరంబైన చిఱునవ్వుతోఁ జాలు చాలు నోయి సుమంత్ర! మంత్రులే తమ పాలనంబ తామ పొగడికో లెత్తుకొందు రిట్లైన నెల్లి యయథార్థ్య చూచివత్త మని యతనిని వీడ్కొలిపి తానును సుఖ నిద్రం గనియె. సుమంత్రుఁడును హృదయాహ్లాదసూచివదనార విందవికాసుఁడై తన యింటి కరిగి సుఖనిద్రం బొంది మఱునాఁడు ఘ్రాద్దసాడుపువేళకు రథ మ్మాయితంబుసేసి రాజద్వారంబున నిలిపి లోనికిం జని

గీ. అవనిపతిఁ జూచి క్రమొక్కి తే రాయితంబు
చేసి తెచ్చితి నన మందహాస మొకఁడు
విని యనుమతించినట్టి సూచనగఁజేసి
వెడలెఁ బౌరదర్శనయోగ్యవేషుఁ డగుచు ౪౭

వ. ఇట్లరదమెక్కి పండ్రెండుయోజనంబుల పొడవును మూడు యోజనంబుల వెడల్పునుం గల యయోధ్యాపీఠ మేగునపుడు

సీ. అసలు చక్కఁగఁ దీర్చి రాపీఠ మవనిపుం
డగుదెంచె నని యుబ్బి విరిసెనొక్కొ
అసలట్లె యుండునా యాతోవ కలయంపి
చల్లి పూల్మ్రోముల్ నల్లి రొక్కొ
రాచబాటలను దోరణకవాటములట్లె
మెలఁగునా క్రొత్త నిర్మించి రొక్కొ
అటునిటను సౌధమ్ము లసలున్నతంబులా
పృథ్వీశుఁ గని యట్లె పెరిగెనొక్కొ
మున్నెఱిఁగి నట్టినియుఁ గ్రొత్తవన్నె లొప్ప
నవనిపతి గుండె కచ్చెరు వావహింపఁ
బలి ముదంపడె నిట్లు మా పగిది నుంటఁ
దెలిసి తనరాక ప్రజలకుఁ దెలియరామి

సీ. ముందుఁ జూచిన యంత్రములు నాయుధంబులు
గొని యేగుచున్న శిల్పినికరములు
కుడిప్రక్కఁజూచినఁ గడఁగు మాగధ సూత
వందిజనమ్ములై వారములును
నెడమప్రక్కను జూడ నింగకళాతనూ
స్పృహ వారాంగనా గీతికలును
వెనుకఁ జూచినఁ గన్నులను గొట్టు నట్టిలు
కధ్వజాగ్రశతఘ్ని కాచయములు
ప్రక్కఁ జేయకుండ పరితిమేడ పరిక్రలందుఁ
బ్రసవితోద్యానములు వామ్రవణము లొప్ప
నొడయనికి శాంతిపులకై యయోధ్యగాక
యోధ్యపఁ పురిశోభ కయోధ్యయయ్యె

రథోద్ధతము.

తేని సంతస మెఱింగి సూతుఁడున్
దోన వాజులను దూఁకఁజేయఁగన్

బూనికన్ ఖదను పోనఁగా రథా
స్థాని రాజు మెయిసాఁగ నూగుచున్

ఉ. అంతట నింక నొక్క పథమై రథ మేగ నమస్కరించు సా
మంతులు రాజసంఘములు మచ్చుల సావడులున్ మహానగ
భ్రాంతులు కూర్చు రత్నములరాసులయంగడు లన్యభాషలన్
వింతగఁబల్కు వస్తువులు వేలకువే ల్గనిపించి రచ్చటన్

సీ. అతిథ క్తి బలికర్మ లాచరింతు రొకంట
ధృతి రచ్చసావళ్ళఁ దీర్తు రొకఁట
ఖాలితండులముల మేలిమందు రొకంట
నిత్యున్నగ్నిఁబు లంటిత్తు రొకఁట
నొకఁట మహారథప్రకరమ్ము విహరింతు
రొక్కంట యోధుల నుత్సహింతు
ఒకఁట సంగుభిమృదంగకములు మ్రోగింతు
రొకఁట వీణానాద మొలుకుచుందు
ఎవనిఁ జూచిన నారాజ్యమెల్లఁ దనది
యన్నటుల నుత్సహింతు రంమన్న ప్రజలు
దూరమున రాజుఁజూచినతోఁ గరములు
కట్టుకొని వంచి తల భక్తి నెట్టుచుండ్రు

చ. రథము పురీబహిఃపరిధి రాఁగను దోలె సుమంత్రుఁ డచ్చట
బృథులవియత్పచుంబిశిఖరి బటుదుర్గపుగోడఁ జూచి నీ
రథివలెనొ సగర్వగని రాజభటుల్ బురుజుల్ గమించి బా
ణథులును యంత్రములొనిరణస్థులుగా నిలుచునిఁజూచుచున్

వ. ఱేఁ డున్నతాటి సుమంత్రుండు

సీ. స్వర్గమ ర్గోవు వెఁ బను త్పురీపృష
గళమున వేలాడు గంగడోలు
ప్రళయకాలమున వైవస్వతమనువు చే
మిగిలిన తొలిచోఅమానుములు
మనువంశ్యపతులధర్మపు స్వాతీచిను కైన
ముక్తకయోధ్యకు శక్తి డిప్ప

ప్రతేతగా జాతెడు కృతపుణ్యుండు కాల్
నిలువఁ దొక్కిన మిట్టనేలకొడుపు
ఊర్ధ్వలోకపుఁ బ్రాదూల మెఱుఁగకుండ
గట్టికాకంబుగ నిల్పినట్టి పోటి
పార్థివేంద్ర! యయోధ్యవ పంపుగోడ
యీ పురీజయలక్ష్మికినుపతోడుగు

సీ. సరయూనదీకన్య సతీర్థమను భక్తి
భూప్రదక్షిణముగాఁ బోయె నిచట
గాధేయవృష్టసుంతాధీనతంజేసి
వరుణుఁడు తొలిపేమ పంగె నిచట
నా భగీరథుని రాజ్యపునేల యని జాలి
మందాకినీదేవి మలఁగె నిచట
సాగరుల్ దివ్య రసాతలవాహినుల్
బుగ్గలు బుగ్గలై పొడిచె నిచట
నట్టి యీ వారి రిపులతోఁ బుట్టు పరిభ
వైన దుష్కీర్తి శతుల్లతోన దుంచు
నీ పరితాపంబుపేర్మి మన్నించుకొంచుఁ
గడఁగి నీ రాజధానిని గాగిలించె

వ. అని వచింప నతని ధర్మానుబంధ్యద్భుతోత్పేక్షలకు రాజు సంతోషించుచున్నంత

మ. కమలశ్రీ తన దిమ్మటొడ్డు లలమంగా సూర్యుఁమ్మల్ వికా
సముఁబొందెఁ వెనుదిప్పి రేకుగమి యాహ్వాపాలు కోటఁ హుజా
రమునఁ దుందుభినిస్వనంబు పటహారావంబు వీణాధ్వనుల్
క్రమమొప్పఁ వినుపింప నంతిపురిఁ జేరఁ లదోలి శ్వంబులఁ

క. మిగిలిన దినమెల్లను జే
డు గనఁగ సంతోసమునఁ గడుం గల మొగ మొ
ప్పఁగ నన్నృజూచి మంత్రులు
పొగడిరి బళియని సుమంత్రు బుద్ధిశలతఁ ౬౦

వ. ఆ మనువునాఁడు సుమంత్రుండు తేరెక్కించి రాజును మఱిల
బయలు దేరఁదీసి

చ. మతి యరదంబు బ్రాహ్మణుల మాడువు లుండిన రథ్యఁబోవ నం
దఱు నటు ప్రస్వల్ మకుటధారులు కుండలులుల్ ముదాసనుల్
పెఱతలఁవేది కర్మకృతిఁ బేర్చెదువారలు వేదపాఠకుల్
గుఱిచెడకుండ నేత్రములకుఁ నడుమఁ దిలకించు వారలుఁ

చ. కసఁబడి రంతటఁ రథము ఋత్రియు లుండినపేట నేగుచో
ధనువులు చేతి బూని ముఖతామరసంబుల వేదఘోష లిం
పొనఁగ ఋత్విక్బ్రాహ్మణమహోనిధు లొప్పఁగ దోఁచిరందఱుఁ
గనఁ గన నొక్కఁడొక్కఁడును గాననలుండును నింద్రుఁడుఁ బలెఁ

వ. అంత సూతుఁడు

క. గణగణ మని కేతన కిం
కిణు లులియఁగ రథము దో లెఁ గేళీపఁచల
ద్వినమితకంధరగుంజ -
ద్వనజా ప్తకుంగవజ్జనంబుల మారులఁ

వ. తోలి యేన్గొట్టంబులం దరిసి చూపి

గజపలసిలేము.

చీఁకటు లివ్వికావు జిలుఁగు తళుకు జిగి
దంతాకృతి గానరాద యసలు నలుపుటిరుల్
గాక నగాళికావు కదలవ్ర మెదలవు
ముం దీ కరిరాజి లేద యిటు గునగున కదుపఁ

సీ. దిగిభముల్ సకుటుంబముగ నిందు వచ్చెనో
వసుధ మీ మోయుట భార ముడిగి
అరులదుర్యశము లిం దరిగెనో మీ ఖడ్గ
ముదఁ దంతవ్యాజమున వహించి
మీ కంటిబొమ్మల్లు సాకారముగ వచ్చి
కదుములు గట్టి యీ కరణిఁ జనునో
న్యాస ముంచెనో యింద్రుఁ డసురుల భయముచే
మీ పురిఁ దన మణుల్ రూపుమాఁచి

యనఁగ ధరణీవరాహా! నీ దైనబలము
రథము లందున్నమాట యోర్వకయ ఘీంకృ
తిప్రచండతిరస్కృతిక్షీప్రగమన
రేఖఁ బొల్చెను మత్తకరిప్రతతులు

వ. అని మావటీండ్రిను నేనికలు కట్టినేయు దద్దడంబుఁయు, వానికి వేళకు మేపు నాహారంబులయు, నా యా మత్తేభముల యల వాట్లు పాలించుటలయు వర్తమానంబులు పరీక్షించి

ఆ. తొలఁగి రథము ముఱలఁ దోలె హేషానుభు
ద్ధైవతస్వరంబు తవ్వులఁ జెవికి
గళము లెత్తి తాము గంధర్వ నిచయమ్ము
లాలపింతురా యటన్న యెడకు

అశ్వవిలసితము.

శరనిధిఫేనరమ్యములు కొన్ని చైత్రవనబాలపల్లవరుచిభా
స్వరతనునైగనిగ్యములు కొన్ని చాంద్రమసబాలరేఖఁగ ముఖా
గ్రరుచిరచిహ్నము ల్గలిగి కొన్ని కంధరలు పైకి నెత్తి పృథివీ
శ్వరగురుదర్పి మేఁచునవి కొన్ని జాతిహయోత్తము ల్గనఁబడెఁ

వ. వానినిగూడఁ బరామర్శించి రాజును మంత్రియు నిండ్లకేగుచుండ రా జిట్లనియె

చ. ఉతీయవు నాకుఁ బైపయిని యొప్పులు చూపి సమస్తనాతియం
దొఅలుట లేమి చెప్పెద వహహా! జను లెంతగ నున్న నంతలో
నొఅపులు సేసికొందు రిన నున్నదొ లేదొ మఅప్పు నప్పులో
కఅవులొ కష్టమో తెలియఁగావలె నీ పయిచూపు లేటికిఁ

క. అనినంత నవ్వెసఁగ నా
ననమున నుఅకుండి మఅుదినంబున జేసిం
గనుగొని భామలు లేములు
వినిపింపఁగ జనుల భేరివేయించె నొగిఁ

సీ. ఎవఁ డహృష్టుఁడొ వాఁడు నెవఁ డతుష్టుఁడొ వాఁడు
నేరు తుష్టాదనుల్ కారొ వారు
ధనములు కూడఁబెట్టనివారు సకుంటుంబు
లర్థంబు సిద్ధింపఁబట్టివారు

గోవులు ధాన్యములు గుఱ్ఱములు లేనివా
రధికకాములు నపేతాభరణులు
దీనులు వ్యాధిబాధితులును శీఘ్రచి
త్తులు నకాలమృతబంధువులు నైన
జనులు దశరథభూపాలసన్నిధి కరు
దెంచిరేని భూపతి స్వేగిదీర్ఘంగలఁడు
రండు రండోయి జనులు రారాపు లొఱుగ
నిట్టి రండని భేరివేయించె మంత్రి

సీ. ఎవఁడు నృశంసుఁడో యెవఁ డవిద్వాంసుఁడో
యెవఁడు నాస్తికుఁడో హ్రీహీనుఁ డెవఁడో
యెవ్వఁడు లోభియో యెవ్వఁడు క్షుద్రుఁడో
సంకరుఁ డెవఁడో తస్కరుఁ డెవండో
బ్రాహ్మణులను వేదపాఠకాఁ డెవ్వఁడో
ధర్మకాఁడెవ్వఁ డదాత యెవఁడో
యెవఁ డాహితాగ్నికాఁ డెవ్వఁడు యజ్వకాఁ
డెవఁడు షడంగవేదీతరుండో

తమ కులాచారరీతులు తప్పినట్టి
వార లెవ్వరో వారిని వారిఁబట్టి
జేసి యెదుటికిఁ బిలిపించితే నిగూఢ
ముగను చారుల కెల్లను ముదలవెట్టి

వ. అంత బహుదినంబులు చనియుఁ దనకిది లేదని జేసి యెఱుఁగ
కొక్కఁడురాడు.వీఁడుదురాచారుఁడని రాజధిటులొక్కనిబ్యాజ
మఱుపరు. దినములతోఁబాటు రాజు చింతయు వృద్ధిసొందుచుండె

చ. మఱల నమాత్యు లెల్లరు సుమంత్రునిజూచి ధరాధినేత కీ
యఱిమఱి పాయనే? శుభములంకురుమే? యలదైవ మింత సి
గ్గటి సొసరించుచున్న కడగండ్లనుదీఱునె? నీవు పోయి రీ
చ్చఱ నొకతెన్నఁ జూడవలె జాగొనరింపకు మయ్య ధీనిధీ!

వ. అని వేగిరపెట్టి తోలినఁ దాను బయలుదేరి వేళ లగ్నముకట్టి శుభ
గ్రహంబు లుచ్చస్థితినుంటఁజూచి చింతావివశుండైన రాజుతో ౭౯

క. తొల్లగవు ధర్మమునను నో
సలములు నీవును దొలంగఁజన వీ ధర్మం
బుల బలముచేసి మతి పు
త్త్రులు గల్గుట చెడదు నీకు ధూతాఘమతీ!

క. ధారణినాయక! ముఁతెఱఁ
గారయ కర్మంబు సంచితాగాములు ధ
ర్మారంభమునన చెడియెడుఁ
బ్రారబ్ధము గొంతకొంత పాపుకొనఁదగుఁ

శా. నిద్రాహారము లెల్ల మాని యిదిగో నీ మంత్రులుఁ గాధసు
కద్రూసంభవదష్టులై మెలికలుంగాఁ జుట్టుకొంచుంద్రు ఁక
భద్రా! పొమ్మని పంచిరింగు మఱలఁ బాలింపవే! నీవొయ
క్షుద్రాత్ముండవు యాజ్ఞకుండవు నిదా? శోకంబు నీ కేటికిఁ

చ. అనిన హితాత్తుగా సోకమహాద్భుతభావము తోఁచినట్లు గ్ర
క్కునఁ దనయాననంబు విడి కుంచితనేత్రములం తనంతసూ
ర్యనిభృతబాలగోలకిరణాళి విచ్చినయట్లు దీప్తమై
మనుజమహేంద్రుఁ డంతట సుమంత్రునిగాంచి సవేగభాషియై

ఉ. ఇంకను నీ వహో యిచట నేనిలుచుంటి వి దేమి? పోయి నా
యంకెకు మంతులఁ బిలువు మల్ల వశిష్ఠుల వామదేవులఁ
లెంక నృపుండు రమ్మనియె లెండని వేగమ కొంచుమ్ము నా
శంకలు పోయె జేనికిని సంతతిగల్గు భయంబు లేదిఁకఁ

వ. అనుచున్న జోని యుత్సాహంబుచూచి సుమంత్రుఁడు సంతోషియై
మంత్రులఁ బురోహితులఁ బిల్వ నేగె దశరథుండు సోద్వేగియై
యంతిపురంబు చొచ్చి గల్లంబు హల్లకపాణి నూది బాష్పంబు
లురలఁ గూర్చున్న కౌసల్యాదేవిని జబ్బలుపూని లేపి నిలుచుండ
బెట్టి కన్నులఁగన్ను లుంచి

సీ. వనజాక్షీ! నీ వింక వనరఁగఁ బోకువే
నావంకఁ జూడవే నలినవదన!
యమృతాంశుముఖమండలా! దుఃఖ మేటికే
కష్టముల్ దొలఁగెనే కంజనేత్ర!

హరిణాక్షీ! మనబాము లన్నియుఁ దీరినే
బెడదలు తొలఁగెనే బిసరుహాక్షీ!
మత్స్యపుచ్ఛాభిరామవిలోచనాంచల!
సుకృతముల్ పండెనే ముకురవదన!
క్రీడ హయమేధ మన్న నాఁగేటికొట్టు
లాగి పాపంపు బెట్టపొలాలు దున్ని
దివిజతర్పణ మన్న బోదియలు ద్రవ్వి
మంచిసుతు లనఁ బాలి పండించివైతు

ఉ. నీ కనులంచులందు మలిసిభవదార్తి నవాంజనాచ్ఛ రే
ఖాకమసీయతిక్ గనెడుఁగాక సుసంతతి కల్గు నంచు జే
పే కద యశ్వమేధక్రతు వింతలఁ బూర్తియగుఁ మఱింత
నీ కడుపుఁ ఫలించు రమణీ! రమణీయమణీష్ణుతతుల్

క. అని సమ్మోదవిచలిత చ
రణనీరజయుగ్ముఁడై ధరాపతి పరిష
జ్జనసామంతామాత్యకృ
తనమస్కృతి సింహపీఠిఁ దాఁ గొలువున్నఁ

క. అధిగతయాథాతథ్యుఁడు
సుధామయహృదంతరప్రశుద్ధజ్యోతి
గ్రథనజనిత ఫేనాంచల
విధావదననీరజప్రవిస్ఫురితుఁడుఁ

శా. చేతోరాజితనిశ్చలాత్మనుయసచ్చిద్వ్యగ్రనిష్ఠాపరం
జ్యోతీరూపుఁడు భ్రూవిలగ్నపటు తేజోగాఢలబ్ధనుత్
స్ఫీతాంభోజనయోనికేశవపదాక్షీణప్రభావుండు వి
ద్యాతత్త్వాఖిలపుంస్వరూపుఁడు సరద్వ్యోమ్నిరోచిష్ణుఁడుఁ

చ. తొణికెడుకోప మేఁచి తనతో వివదించిన గాధిసూతి యే
మునివృషభేంద్రు కంటికొన ముంగిట నెట్టనిజీఁ దేను జా
లవి బిగువుల్ సడల్చి యవల్ వనజాసనుమాట చాల కా
ఘనుఁ డనుదాఁక బ్రహ్మఋషి కాఁడొ యతండువశిష్ఠమౌని కాఁ

సీ. పరమభర్తృనిరీతాపాత్యపేటిక
జనులయాయువు దెల్పు మినుకుచుక్క
సప్తర్షిమండలాస్థానికాపీఠిక
యతినరూపము గొన్న యచ్చవెలుఁగు
ఏనస్సపంకరుషోనీరకతకంబు
నీలువాండ్రిగ తల మేలిపువ్వు
మూర్తిమద్వేదసమూహతత్త్వశ్రేణి
ముగురుతల్లులనీఁద మిగులు తెలివి

యంగనాజన్మచారితార్థ్యాచరణము
నవయవంబులు గన్నె పుణ్యాములో వ
రుంధతిదేవి యే మునింద్రుని గృహంబు
వెలుఁగు వచ్చె వశిష్ఠుఁ డా వెలుఁగు వెలుఁగు

చ. సరగున వెంట మూనిసరిషత్ప్రథమాసనయోగ్యుఁ డుగ్రసు
స్థిరమతి వామదేవుఁ డనువెంచెను లేచి సభాసదుల్ ధరా
వరుఁడును మంత్రులుఁ మునులుఁ బాద్యము లర్ఘ్యములిచ్చి సన్నుత
త్వరమపుటాజ్ఞఁ గైకొని సభాగతవేదు లలంకరించుచుఁ

గీ. అంత జాబాలి వచ్చె సుయజ్ఞుఁ డరుగు
దెంచెఁ గాశ్యపమని యరుదెంచె నంత
రాజనకు నాప్తు లా మునిరాజులకును
నొగి సమర్ఘ్యము లిచ్చి కూర్చుండఁబెట్టి

చ. ధరణితలంబునందుఁ బ్రభుతఁ బెలయించిన యొక్కసారిగా
గురుతరగోనిధానములు కోమలకాంతులు దీప్రముల్ దివా
కరకిరణంబులుఁ మనువుగా మొకలైన కులంబు జ్యోతిరు
ద్ధురమతులైన మీ వెలుఁగుతో వెలిగించిరి ధాత్రి మానవుల్

చ. ఇనకరసంతతిప్రతతి కించుక సాఁగని లోప మున్నదే?
మనుకులసంతతిప్రతతి మాయెడ సాఁగని లోపభీతి క
ల్గినది భవత్తపోబలము కేవల రక్షగ నున్న మాకులం
బున ననుఁబట్టి లోప మని పుట్టఁగఁజేయకుఁ డంజలించెదఁ గృ

క. పుత్రార్థ మశ్వమేధము
సత్త్రం బొనరింతుఁ గల్పసరణిఁ బటుతరా
మిత్రాఘుఘుతి గలుగఁగఁ
బుత్త్రులఁ గలిగింతు వంశము వెలిగింతున్

ఉ. డాఁచిన యోగనిష్ఠులయి యుర్వికి మీరలు మూలకంబులో
పాదులు పెట్టినట్లు సలుపంబడి రింతన మీదునాజ్ఞల
గాదనియల్ల బ్రహ్మాయును గాలిడలేఁడు దయాపరిసారరే
ఖాకృతిఁ జూడుడీ కృతువు సాంతము సేయుఁడి యీ ప్రబుద్ధులై

చ. నతమహిమంపుఁ బ్రోవయిన తాత! వశిష్ఠ! సమాదరింపు దే
వతలకు బ్రహ్మనోలె మనువంశపు తోండ్లకు నీవుగా పురో
హితుఁడవు మా దిలీపునకు నచ్చిన నందినివోని యీమహా
కృతుఫల మిచ్చి నాకుఁ బ్రిసరన్మనువంశముగాఁగఁ జూడవే

క. చేతోజాతాతులు వి
ద్యాలతరుణీప్రాణనాథు లావిర్భూత
జ్యోతిష్మంతులైన మీదు మ
హాతపములు మాకు నిప్పు డండగ నిలుచున్

క. ఆహిమకరద్యుతిసంతతి
దహదాత్మజ్యోతిరుగ్రధామనిధులు భూ
విహారదమృత లేఖులు మీ
మహిమజలధు లిచ్చి పొంగ మము రక్షించున్

క. సర్గపురాకాలజగ
న్నిర్గనుసప్రాక్ననామనిపాంతస్సం
సర్గకరణపృథుసంక
ల్పార్గళములు లేని వెలుఁగు లవి రక్షించున్

శా. అంచుం బల్కెడి ధారణీశ్వరుని ధర్మాధీనచేతంబు వే
ద్యాంచద్వస్తువినిర్ణయోగ్రధిషణాతాత్పర్యముఁ సమ్మదో
దంచత్వారము నింప నాత్మలను గాధాపుత్రులై యేమియుఁ
మించఁ లేదు ప్రజఁ ఘటించెదవు సుమ్మీ! నీవునుఁ భూమిపా!

ఆ. అయిన నశ్వమేధ మాచరింపుము శుభ
ప్రాప్తి హేతుభూత మశ్వమేధ
మదియు వేయిపుత్రు లందించు ఫల మిచ్చు
నట్టి యొక్కసుతుఁడు పుట్టఁడెట్లు?

వ. అని తక్కిన ఋషు లనుచుండ నారంజోతిప్రియజ్యోతి

ఉ. నాయన! యశ్వమేధము నొనర్పు గరిష్ఠ సుసంస్కృష్టి నా
రాయణుఁ డెచ్చెదఁ హవిసు నందఁగ నాసయి నియదృష్ట రే
ఖాయతిఁ బుత్రిఁడుఁ గలుఁగుగా పసితల్లి యుఁ గోసలేంద్రక
న్యాయువతిశిరోమణి మహాసుకృతంబుల పంట పండుగా

వ. అంచు నేత్రమధ్యభాగార్ధోన్మీలనంబును నేత్రాంచవిస్తారతయుఁ గా
ఫాలభాగంబు తేజంబుపుంజంబుగా సమాధిగతుఁ డైనట్లుతోఁచిన

క. పతి సంభ్రమచకితుఁడు ముని
పతి పాదములందు వ్రాలి బాష్పాసార
ప్లుతిఁ దాత! తాత! నీ వా
కుఁ తిరుగ నేర దది యంతకుఁ బటువగుటఁ

క. నీ వన్నమాట యజధర
ణీవిభుఁడే బ్రతికియుండెనే విఁక తా నే
మా వాఁడో యిందుమతీ
దేవియు నాపసిదినాల దివిఁ జేరెడిదో!

గీ. గుమ్మగాఁబడి పాదయుగమ్ము వదలి
పోవని యిలేశు నెల్లన లేవఁదీసి
మునిజగత్పతి మైత్రీవరుణి ధరాప
తిం గవుంగిలించి యెద హత్తించుకొనియె

ఉ. చూచెడివారి కెల్లఁ బతి సొంపుగ సర్వది వేలయేండ్లవృ
ద్ధిచనువాఁడుగూడఁ బడుచై పసివాఁడుగనై కనంబడెఁ
రాచిన వెల్లుపోవు మునిరాజకడఁ బతి చిన్నిదివ్వె యా
చూచినవారు మాచిరిరుజోతుల యొక్కవతకుఁ-వల్ సరిఁ గాఁగ

క. మునిపతియును జనపతి పూ
నిన గాదిలికొఁగిలిత నిసుపులయిన యా
మునిపతి జనపతిగడ్డము
లను బడి ప్రమదాశ్రుతతి తళతళ మెఱసెన్

క. కడమ మును లెల్లఁ గన్నులు
తుడుచుకొనుచు రాజుఁగాంచి తురంగము వదలం
బనుఁగాక సిద్ధపఱుపుఁడు
జడనుసడకయుండ సర్వసంభారమ్ములన్

మ. కలికిఁ వేసిన బాడకొయ్యలవలెఁ గన్పట్టు వేలుకో
టులుగాఁగఁ సరయూరుధోత్తగపుటొడ్డుంబట్టి యూపంబు లా
తోలినాళ్ళఁ భవదీయవంశమణిభూతుల్ భూపతుల్ యజ్ఞక
ర్మలు గావించిన శాసనంబులయి యో శ్రీనాథచూడామణీ!

ఉ. అచ్చట యజ్ఞభూమి కనువైన ప్రదేశము నీదుమంత్రులం
బుచ్చము పుణ్యపుందలఁపు పుట్టినయప్పుడె కార్యరూపమం
దచ్చపడంగఁజేయవలె నాపయి నేదో వికల్పమందినఁ
లొచ్చగు హెచ్చగుఁ దలఁపులోఁ బనిదీర్చుట యత్తమంబగుఁ

వ. అని మును లనుచున్నంత రాజు మంత్రులం దిలకించిన

సీ. ధృష్టికి దృష్టిలో దృష్టిలేదాయెను
గనులు పట్టవు జయంతుని గనంగ
నానందజనితదర్పాంధుఁడు విజయుండు
సిద్ధార్థకుఁడు రససిద్ధయోగి
యర్థసాధకుఁడు ముక్తార్థప్రయత్నుండు
తా నశోకుం డశోకాననుండు
మంత్రపాలుఁడు సర్వమంత్రనిర్ణక్తుండు
మఱి సుమంత్రుఁడయ్యెఁ
భార్థివేశుఁడు సర్వసంభారములను
గూర్చుఁడీ! పుష్పకుంకుమాభ్యర్చితమ్ము
సర్వలక్షణోపేత మశ్వమును వదలు
డా! మునీంద్రులయాజ్ఞల ననుమతించి

చ. సరయువు నుత్తరంపుఁదటిఁ జక్కఁగఁ దీరిచి యజ్ఞభూమిగా
విరచనసేయుఁ డెల్ల పథివిఁ సమమౌనటు లెత్తుస్థల్లముల్
సరిపడఁజేయుఁడీ! చదునుసల్పుఁడి! దిమ్మిసలఁ మదించి భా
స్వరమృదుశాద్వలంబు గల పచ్చని పెళ్ళలు కప్పుఁ డెల్లచో

ఉ. అల్పముగాని యత్నమున నన్నియు సిద్ధము సేయుఁడీ! యథా
కల్పముగాఁగ శాంతులును గావలె శిద్ధ నహింపుడీ! క్రుధా
జల్పులు బ్రహ్మరాక్షసులు శాస్త్రవిధుల్ తఱిమేచి ఛిద్రముల్
తల్పులువోలెఁ జొచ్చుకొని తత్పలముల్ హరియింతు రెంతయున్

క. అపరాధము పుట్టఁగరా
దపరాధిని గర్తఁజంపు యజ్ఞపురుషుఁ డె
ల్లపనులయందున మీరలు
నిపుణులు మత్సర్వకార్యనియతులు మీరల్

క. అని విశ్వాసము సుభా
వనయును దీపింపఁ బలుకు వసుధేశునియం
దున ద్విగుణీకృతభ క్తిపి
శునవక్త్రు లమాత్యు లగుచుఁ జూచుచు నిలునన్

చ. నరపతి మాటలన్ విని మనంబుల హర్షములంది రాజుచే
విరచితపూజలై చనిరి విశ్వనుతుల్ మునిరాజు లంతఁ బృ
థ్వీరమణుఁ డెల్లమంత్రిసమితిం గని యిట్లనిపల్కె లోచనాం
బురుహాయుగంబు రేకు లలమూత వడన్ జిఱునవ్వు వెన్నెలన్

గీ. వెదుకఁబోయినతీవ దవిలెను గాలి
కంపు రప్పు డేమి సేయుఁ రల్లతివఁ
ద్రెంచి తెచ్చి యౌషధము వండించుకొనుఁ బొ
మ్మిగిలినది భిన్నగ్రత్నముల్ మీరుసూడ

వ. అని యెల్లసభాసదుల వీడ్కొలిపి

ఉ. ఇంచుక దూరమయ్యి రథ మెక్కి సుకేతనకింకిణీక్వణా
భ్యంచితరావముల్ దనదు నాగమనంబు నెఱుంగఁజేయఁ జే
రంచున దూఁకెఁ గోసలధరాధిపకన్యక మేడముందు వ
స్థాగిచలపాళి రివ్వు మన నంగలతోఁ జని మేడలోనికిన్ (౨౫౫

మ. కని కౌసల్యను నీవు వింటివట వే కళ్యాణి! నారాయణుఁ
దనమాత్రంబు బలంబుపేర్మిఁ బిలుచుఁ దానై వశిష్ఠుండు నా
పొనరించుఁ గాయమేధమందు హవిసుఁ బొందంగ నీపేరు చె
ప్పిన నీదోకడుపుఁ ఫలించునని చెప్పెఁ దాత సంత్రాతయై

ఉ. కన్నుల నత్తరుల్ బుగులు కాటుకఁ బెట్టుము పైడిచీఁ లె
న్నిన్నియొ పెట్టి దీసి ధరియింపుము నచ్చినవాని నెల్లఁ గ్రొం
జెన్నుల భూషణాలిఁ గయిసేయుము పూతహవిఃప్రదానవే
ళ న్నినుఁ జూడఁగా నదితిలాగున శ్రీహరి యెంచఁగావలెఁ

క. ఇపు డేమఱుపుము హరి లో
భపెట్టనలయు మనకడుపుపంట కతనిరా
క పదింతలు ఫల మిచ్చెడు
సుపకీర్తితమార్గ మెల్లఁ జూడఁగవలయున్

చ. అను పతిమాటలం దనిసి యాయను వెన్నుఁడు నచ్చునేని యా
మునిపతి తెచ్చునేని నవభూషలుఁ జీరలు దాల్చి యెంత వె
న్నుని దనియింతు నాదరు కనుంగొన లోత్తిన బత్తిఁ జూచి మ
న్ననఁ బొనరింపఁగావలె సనాతనుఁ డాద్యుఁ డటంచుఁ బల్కఁగన్

క. ఎఱుఁగనిదానవొ నీకుం
గఱదలు సెప్పంగ నను చుఁ గదలి యిలేకుం
దటినుతి సుమిత్రిమీఁదకు
నెఱకలు కట్టుకొనినట్లు లేఁగె నడచుచున్

ఉ. ఓపి సుమిత్ర! నాయెడద నగ్గుగ జనించిన దశ్వమేధ కూ
గాసమకగ్గఁ జే సుతుల నందెద నంచును మాను లెల్ల సీ
భాసన రిద్ధుతంబు ఫలవంతము యూగ మటంచుఁ జెప్పిరిఁ
గోసలధారణీశ్వరుని కూతునకుఁ సుతలాభ మంచునుఁ

క. నీయును బుత్త్రులు కలిగెద
రాకాంక్షల వెంటఁబడియ యుకుగును ఫలముల్
నాకడుపు సర్వవిధముల
వే కాయలు గాయఁ జూడవే నిపుణమతీ!

గీ. దీక్ష గైకొని వ్రతయుక్తి ధృతమునోవి
నిశ్చయాత్మవు సుతుకోర్కి నెగడెదేని
ఫలము గంసువు పాలములో వాన యొక్క
చెక్క గుతీసి వేఱొకచెక్క జుక్కపడదె!

చ. అనిన సుమిత్రయుఁ బ్రహసితానన పట్టపురాణి కక్కుఁ
దనయుఁడు గల్గు టొక్కటియు నాకును గల్గుట యొక్కటా? భవ
త్తనయుఁడు నీకు భార్యలకుఁ దా దనయుండెయగుఁగదా యటై
నను నిను మెచ్చుఁజేయుఁగను నాకును సంతతిఁ గోరెదఁ బ్రభూ!

చ. కనుకని తా సుమిత్ర చిబుకంబును గల్లము సల్ల దాకి ధా
రుణిపతి కేకయాత్మజ గయత్మనుదారమణిప్రవాళ సౌ
ధనికర మేగి యోసి ననితాజనతామణి! యన్నమీధముఁ
బూనగుఁ నిశ్చయించితిన పుత్త్రులు గల్గఁగ పుణ్యమేఁచఁగఁ

క. మీ నను లనుమతించిరి దీ
క్షానిధివై వ్రతము బూనఁ జను నీ కన నా
తో నేమగు నా కోసల
భూనాయకసుతకు మొగటఁ బుట్టఁగవలయున్

ఉ. అవ్వనితాశిరోమణికి నాత్మజఁ డుండిన దివ్వెవెంబడిన్
దివ్వియగాఁగ మీ కులముదీధితి వెల్లు ననంగ రాజు లీ
నవ్వన నౌను లెమ్ము మునినాథులు నిర్ణయముం బొనర్చినా
రవ్విషయంబు నీవును సుతార్థిని వౌటను దీక్ష యొప్పగున్

ఆ. ఎన్నితరువు లున్న నన్నియుఁ గాయంగఁ
బూటఁ బూట వేఱుఁ దోటమాలి
కడుపు నీదికూడఁ గాచిన నాగుండె
యటమటించు టాగి హర్ష మొందు

వ. అని చేఁడరిగిన నా మువ్వురు గృహీతదీక్షోస్ఫురితతనూవల్లికలై
యంతఃపురంబులు వెల్ంచిరి

శా. సౌధాగ్రంబున నెక్కి చేఁడు సరయూస్వచ్ఛప్రగాదూరభూ
పాథోవల్లదుదారచంద్రకిరణప్రౌఢప్రభావీచిధా ౧౪౦

రాధోరణ్యుపనీతసద్రజతనీరప్రస్థకాంత్యుగ్రసం
బాధశ్రీపరితర్పితాత్ముఁడయి శోభాదగ్నినై కాగ్రతన్

సి. క్రతుయజ్ఞ మెంతదూరము వచ్చెనో చూడ
వెళ్లెద్ద నజ్జి పంపిం చెకొక్కొ
యజ్ఞాగతునకు నారాయణునకు మున్
దలి పాంచజన్యంబు తరలెనొకొ
యాగశాలంబైన యమృతకుంభము మింటఁ
దొలి ప్రాగ్గిరి బయల్దేరెనొకొ
మైత్రీరువణి ప్రేమమంజులాశీర్వాద
నల్లిక తలపూవు వదరెనొకొ
యష్టతనువుల హోత్రి యెనిమిదితనువు
తోడి రుద్రసంచయభూతి చెదరి
ముందునకు దూఁగెనో యని నిదుబింబ
మల్లఁ బ్రొచి బారెడుపైని హాసు లొలికె

క. తనుగాంచి హొంగు భూపతి
మును నిలువఁగఁ జంద్రముండు మూర్తింగొని వ
చ్చెనొ యనఁగ సుమంత్రుఁడు ని
చ్చెను భూపతియెదుర శ్వేతసిచయధరుండై

క. తన పెలుఁగు లెల్లయును నా
తని కులపతి యిచ్చునట్టి తఱుకెగదా యం
చని చంద్రుఁ డతని ముదమున
చనుదెంచెఁ నఁగ మంత్రి సవినయ ముయ్యెన్

చంద్రకళలు.

మున్ను విన్నది దేవరహస్యంబున్ దమకున్ వినిపింపఁగా
నెన్నోసార్లు తలంచితిగానీ యేను వచింపలే లేదు నే
డెన్నఁ జెప్పకయున్న ఫలం బొక్కింతయు లేదు ధరాధిపా!
మున్ను దేవయుగంబున వింటిన్ భూప! భవత్సుతహేతువున్

క. అని చంద్రకళలు విరిసిన
వనఁ బలికిన మంత్రిఁగని రహస్యంబాఁ న

న్నును మఱుఁగుపెట్టి యిన్నా
ళ్ళును దాఁచితి వేటి కీ ప్రలోభము మంత్రీ!

ఉ. ఎయ్యది యొప్పు దాఁచవలె నెయ్యది యొప్పు వచింపఁగాఁ దలెన్
గయ్యలుకోయు సెందొ? యధికంబుగనొండులుపేర్చు సెందొ? సి
వయ్యను రాపగంబలె మహాప్రభుబుద్ధివి దాని జెప్పుమా
య య్యతనంబు సేయుదము సాద్భుతమంత్రవినిర్ణయాకృతీ!

క. అను టేని ప్రశ్రేయంబున
కును గొంచెము కదలి రాజగోపాలక! నా
వినినది చనినది యొకటియ
చనినది నీ వెఱుఁగుదువును జారులవలనన్

ఉ. అంగములేలు భూమిపతి యాత్తసుహృన్మతి రోమపాదుఁ డే
లంగలయూళ్లు బెట్టుయి యిలాపతి ధర్మగతిన్ వ్యతిక్రమ
మ్మిం గలుగంగ వర్షములు పుట్టకయుండిన యంత నంగముల్
చెంగలులై చెడెన్ జినుకు చిక్కిన పాపమునందుఁ బోవకే

సీ. మాగాని పరశురామప్రీతి యైనట్లు
మొలకనారులె యెట్టితలలు వేసె
మెట్టచాలుల విత్తు పెట్టకమున్నె చు
మ్మలుచుట్టి మలమల మాడిపోయె
డొటలూరెడి సెలయేటి మేల్వరవలా
నెండిన బుగ్గలై యింకిపోయె
బావులలో సీరు వట్టి పూడికఁదీయ
మున్ను పుట్టిన జల మిన్నపల్లె
పాడియావుల చన్నులు పట్ల నెత్తు
ధార లోడిన జనులు హాహారవముల
రాజు మొకసాల నిలచి మొత్తి లిడినంత
విభుఁడు నేడ్చుచు వారిఁ జేవిసరి పంపి

క. హితులను మంత్రులను బురో
హితులను గనుఁగొంచు మీర లీ బెడదయు నే

గతిఁ బొందవచ్చుఁ జెప్పక
సతి నిలువదు నాకు నింతమంది నగలచే

క. ఒకచోటఁ గలుపు నుండిం
కొకచో నన్నట్లు పాస ముర్వీపతిరో
పకృతపుబొమ్ము ప్రజలవి
యకటా! యీభాము లెట్లు లపహృతము లగున్

వ. అని పురోహితులం జూచి

క. మీరలు శ్రుతధర్ములు లో
కారాధ్యులు నాత్తధర్మ లక్షలక్షునజగ
చ్చారిత్రవేదు లీశ్వరు
లీ రాజ్యమ్మునకు మీరలే గతి నాకున్

ఛా. అయోంబో యొకజీఅ చిర్మ్రాగిలు రా దాకాశవీధిన్ బరి
స్పాయ తీవ్రకరోష్మచేఁ బగిలి భూభాగమ్ము బీటుల్ వడెన్
నా యీ భూప్రజ కేమిసెప్పుదు నవంధ్య మ్మీ యనావృష్టి కే
పాపమున్చిత్తమొ చెప్పఁడీ యదియు శీఘ్రు మ్మేనుగావించెదన్

గీ. అని ప్రలాపించు రాజు నూరార్చి ద్వీటులు
తోవ నొకకొంచె కల దని దుర్ఘటంబు
నేము పూర్వమె చెప్పఁబోయెదము గాని
చేయఁగ నసాధ్య మని దానిఁ జెప్పలేదు

వ. మహాతపస్వియగు కాశ్యపునకువిభాండకుండుపుట్టె; నవ్విభాండకు
నకు ఋశ్యశృంగుండను కుమారుండు కలిగె, ఆ ఋశ్యశృంగుండు
విభాండకుని కన్నులకు పెన్నెలవ యి; తండ్రి యాయన నట్లు పెంచె

చ. అతనికి లోకమే తెలియ దగ్నియుఁ దండ్రియు నిద్దరే జగ
న్మితునికి బ్రహ్మచర్య మిపుడైనను నట్లె ద్విధాగతిప్రసా
రితముగఁ బొల్చు నవ్వనిఁ జరించును దూరపుఁదోట పోఁడు లో
భితమతి కాఁడు స్త్రీ పురుషభేదముకూడ నెఱుంగఁ డింతయున్

క. మూఁడవమానిసి నెఱుఁగఁడు
నాఁడుది యన నేమొ యెఱుఁగఁ డంగెకుమున్నీ

పోఁడిమి వనిఁ జని తెచ్చిన
కాఁడలు సమిధలును బండ్లుఁ గాయలె యెఱుఁగుఁ

సీ. తండ్రికన్నను ముంకు దానె మేలఱ్ఱి యగ్ని
హోత్రమ్ము సరిచూచి యుముకఁ బెట్టు
తండ్రికన్నను సమున్మీద్ధోష మేపార
నర్ధర్చలును బుక్కఁ- లనువదించు
తండ్రికన్నను సమూహితశ్రేష్ఠమై యుష
ర్బుధున కర్చాహవిర్బుద్ధము * లీడు
తండ్రికన్నను నిశ్చితజ్ఞానదృఢబుద్ధి
బిశృసమర్చాధురాప్రీతిఁ గాంచు

నతఁడు పుంయూఃబ్రహ్మచర్యంబు శ్రేష్ఠ
ప్రోవు నెల్ల ప్రాయశ్చిత్తరూప మతఁడు
వాని నాషాఢ మేఘముఁ బోనివాని
నిటకుఁ దెచ్చితివే ననావృష్టి తొలఁగు

క. నీతనయ శాంత నొసఁగు మ
యా తపసికిఁ గదలఁ డిచల నాతం డెన్నా
ళ్ళే తావునందు మండునొ
యా తావున సీతిబాధ యనిలేదు నృపా!

ఉ. ఆ జనకుండు పుత్త్రవిరహంబు సహింపఁడు బుశ్యశృంగు నే
యోజను దెత్తుఁ! యతని యున్ననవంబులు దవ్వు నేర్పుతో
రాజ! విభాండకుఁ మొఱఁగి రావలెఁ దేవలెఁ గుట్టుమాని ను
ర్వీజన తాపనోదన గరిష్ఠకళా ప్రతిభాస్వరూపునిఁ

వ. అని పురోహితులు విన్నవింప రోమపాదుండు మంత్రులతో
విచారించి యదికాదని యిదికాదని పెక్కు-నాలోచనలు తోసి
పుచ్చి దారితోఁచక

మ. ఎడఁదఁ భీతులు పొంది మానిఁ గొనిరా నెవ్వండు ముందంజ వే
యఁడు; నే బోవను నేను బోవ ననుచుఁ హా! హా! యనావృష్టిచేఁ

---

* హవిర్బుద్ధములు = హవిస్సులైన దుంపలు

జెడియుఁ మృత్యువుపద్దనుండియు మునిం జేఁక భయం బంట మా
తైఁను నేత్రంబులకుఁ బొరల్ జనులబుద్ధిఁ మాయ యుల్లేకదా!

ప. అట్టి సమయంబున రాజునకు వింజామరలు వీచు కుసుమశర
కోదండ లస్తకమధ్యలు తత్కార్ముక భూర్యుగలు తజ్జ్యతనూ
లతలు నలువుపు వారయువతులు వీచుచున్న చేతు లడ్డముగా
నొడ్డుకొని యొకళ్ళొకళ్లు కన్నిలుపుకొని వారిలో నొక్కగడుసరి
రాజుతో నిట్లనియె

ప్రియంవద.

దివిషదీశ్వరుఁడు లేప మానులుఁ
గవుఁగప్పుచు సాగల్ వెలార్పఁగా
నవు దపస్సుల మహాగ్ని రేగఁగా
నవుర! యచ్చరల నంపునంటగా

షణపము.

తొమ్మినాథుల్ మటి మముఁ బంపింపఁ
మానింక్రుఁ గొని మమతం దెత్తుఁ
తేనుంజాలక ధృతి నే రానే
రా ని పట్టణరమ సిగ్గిల్లఁ

వ. ప్రభువులు తాంబూలంబు దయసేయుండినచో నీ నా చెలిమి
కత్తెలతోఁ గూడి యిప్పుడే బయలుదేరుచుంటి నన

అ. పతీయు నచ్చెరువడి వారితో మునిశాప
భీతి మీకు లేదొ భీతహారిణ
నేత్రలార! యన లవిత్రముల్ వోని చూ
పులు నిగుడ్చి మందముగ హసింప

ఉ. నాతుల గుండెనిబ్బరము నచ్చి ధరాపతి పంపె బండ్లపై
నా తలిరాకుబోండ్ల మునిదైన తపోవనిఁ జేర వారలుఁ
బ్రాతినిగూడ మాదు మెయిప్రాపు గగుర్పొడిపించు నిట్లటీ
చేతము గల్గువారి నిఁకఁ జెప్ప మటంచును గువ్వకోలుగా

క. నవ్వుచుఁ ద్రుళ్లుచు నోసీ!
నవ్వెక్కువ నీకు మానినాథుఁ డెటిఁగిన

చవ్వలగుఁ దియ్యఁదనములు
పువ్విలుకానికి నిఁకొక్కముల్లికియుఁ దఱుఁగుఁ

మ. కెరలుఁ మూని యటండుఁ గీలెఱిఁగిన గీడించి మేలెంచు సుం
దరు కోపంబున నోసి మిమ్ము నెవ రిందుఁ బాపినారన్న భూ
వరునిఁ జెప్పకు డేమెవచ్చితి మనఁ బాడొనొ బీడొనొ భూ
వరు చూడాసితకేశముఁ గదల కొప్పుంగావలెఁ భామినుల్

వ. అని విభాండకుని యాశ్రమంబున కుల్లయసు ప్రదేశంబున బండ్లు దిగి యందు విడిసి

క. మునియాశ్రమంబు దగ్గఱఁ
జనరా దమ్మానికొడుకు చనరాఁ డటఁద
వ్వున కంచు ద్విజులు పలికిరి
మునితనయుని జూచుటకును మోసంబయ్యెఁ

వ. ఇట్లుండ నొక్కనాఁడు ఋశ్యశృంగుఁడు తనతండ్రి తపోవనిఁ జాల దవ్వు చనినవేళ యదృచ్ఛాగమనంబున దదధిష్ఠితకాంతారాభి ముఖుండై వచ్చుటఁజూచి వారంద ఱోసియోసి! యని యం దొక్కరుక వీణయు నొక్కతె మృదంగంబును నొకతుక తాళం బులుఁ బూని మ్రోయింప నాయకురాలు గొంతెత్తి నాట పున్నాగ యారభి శ్రీ వరాళిరాగంబులు క్రమంబున నెత్తి కృతులు వర్ణంబులు పాడినంత

సీ. తన గొంతులోన నూఁగు నినాదము లపూర్వ
నినదితంబులు వచ్చి నిట్టనొడిచి
తన గుండెలోన డాఁగిన మెత్తనగు చోట్లు
భావరూపము లంది పైకి వచ్చి
తన సృష్టిలోన నుండిన కొత్తమాధుర్య
సీమలు క్రేళ్లుగాఁ జెంగలించి
తనయాత్మఁ దా నెఱుంగని యొక్క యానంద
పరిధిరేఖాస్వయంవ్యక్తి కలిగి

కనుఁగొలుకులంమఁ గన్నిళ్ళు గార్చి మై గ
గురొప్పుడువఁ దనదేహ మా కొత్తబిగువు
లెచటఁ దెచ్చెనో యని కను లింతలుగను
విచ్చి చూచుచు మునిసుట్టి బిగువు చెడియె

క. అంతట నవ్వెలఁదుక లై
కాంతికకేళీకళాగహస్థానవా
త్యాతిధ్వనిముద్రితా
సంతానము భరతశాస్త్రసరణిం బొడఁక

సీ. రాగానుసారి భావాగణ్యగీతిచే
నర్థానుగుణ్యహస్తార్పితేత
హస్తానుకారి నేత్రాపాంగరోచిచే
లక్ష్యానుగాస్యచాలనముచేత
వదనానుకారి గ్రీవాభేదపటిమచే
గ్రీవానుగాంగసంశ్లిష్టితేత
నంగలాఘవకృతోత్తుంగభంగీనృత్య
కేళ్యనుసారిభంగిమలచేత

గీ. నాటుపొంగులు తిరఁగపూ లంబురోచు
లూఁగిసలు మధురేఖలు నొదిగి వెనుక
కరుగుటలు ముందువచ్చుట లైన నాలు
గంబుధులవోలె వారు నృత్యంబుసేయ

చ. విని విని చూచి చూచి కనువేడుకు తీరఁగ వారిఁజేరి మె
ల్లన నవి మీకుటీరము లలంకృతు లే ననసీమ కయ్యెడుఁ
గనులు చెవుల్ సుతర్పితముగా నొనరించిరి క్రొత్తశాస్త్రముల్
కని విని నే నెఱుంగ నవలఁ బచియింపరు నాకుఁ దండ్రులుఁ

చ. అని యడుగుల్ స్పృశించి యలఁగల్లనఁ గౌఁగిలిఁబూని యంతఁ జి
క్కఁ-సి యొక స్పర్శ యేచి తనుకంపము పుట్టి యొడల్ బిరాన జి
ల్లనఁ దెలియంగ నానిసుఖ మంది యిదేమను మానులో భవ
త్తనువులు దాఁకఁ జల్లవగుదానికి నెట్టితపంబుఁ జేసిరో 170

సీ. మీ శిరస్సులజడల్ మేలుగా నునుపుగా
నల్లె ముప్పేటగాఁ బుల్లెనొక్కొ
మీసలు గడ్డముల్ మీ ముఖచిబుకగ
ల్లముల మెలఁగనే మెలఁగవొక్కొ
నాకు మొగాన నున్నది యొక్కఁకొమ్మ్ల లో
మ్మ్ల మీకు జంటలై పుట్టెనొక్కొ
యెపుడు సర్వాంగసపు నిష్ఠచేతనే
పిఱుఁదులు మీ కింక పెఱిఁగెనొక్కొ

యనుచు వారిల జడలంటు నాననములు
తడుము నరములు తాఁకు ముట్టెడును బిఱుఁకు
లట్లు సేసియు నచ్చోటి కనమశేరుఁడు
తొంగిచూడఁడు మని బుశ్యశృంగువంక

శా. భూపశ్రేష్ఠని కూఁతునెన్నిఁ టనుచుఁ బూజింతు రమ్మాని నా
రూపాజీవులు నాప్తులఁ మునికుమారుం డవ్వారాంగనల్
మీ పర్ణాంగణశాల దూరమొ? నకుఁ మీకెంటఁ గొంపోదుగో?
మీ పుణ్యాశ్రమహోనుకర్మలు గనఁ మేలౌను నాకుండెనుఁ

క. అన వారలు మా యాశ్రమ
మున నన్నియుఁ గనకసౌభములు గల వనఁగాఁ
గనక మనఁగ నేనున భూ
షణములు చూపించి దానిసంగతిఁ దెలుపఁ

శా. ఐనం డిప్పుకవత్తుఁ జూచుటకు మీవౌ నాశ్రమంబుల్ తిరుల్
గానీ పండ్లుగాను యందు నిటులేగా యుండు నన్నం దిరుల్
వీనింబోలియ యుండుఁగాఁ ఫలములుఁ వే అవ్వి సీవుం దినఁ
గానౌ మన్నవి కొన్ని మాకడ నటం చా వారముఖ్యాంగనల్

ఉ. లడ్లు జిలేబు లిచ్చిన బలా యని లడ్డులు వన్యబర్హి వో
గ్రుడ్లని చూచుచుఁ దొడిమ, ద్రుంచుట తోఁచదు మూతిలేని వీ
బుడ్లనుచుఁ జిలేబులను బూని విచిత్రపు టిప్పపూవులా
యెడ్లను మీమ నాశ్రమఫలోన్నతి కల్గునె యంచు మెచ్చునన్

శా. సహ్యా యంచు జిలేబి లడ్డులను నాస్వాదించి యానందమై
జిహ్వాతర్పణమై పురే యనుచు మీ చిత్రాశ్రమస్థానిలో
బహ్వానందము లింక నన్నిఫలలో నత్తు నిజం బేను న
న్నాహ్వానించుట కేదియైన గలదా? యభ్యంతరం బన్నచో

ఉ. అచ్చపలేఖ్ణల్ భరతునాగను మెల్లఁ బ్రయోగవై ఖరిం
దెచ్చినవార లాల నట నేర్చిన బ్రాహ్మణసంప్రదాయముల్
గ్రుచ్చినమాట లేర్చి తమగుఁ జనుదెంతురొ యాతిథేయ మం
దిచ్చెద మింతకన్న వలెనే చరితార్థుల మమ్ముఁ జేయఁగఁ

క. ఆ యే డీ యేడుగురాల్
మాయుదే! నరిఁ బంచు మూఁడునుంటలు నెగడుఁ
మా యాశ్రమసంభోమగవీ
పాయసములు చారితార్థ్యఫణితి సహించుఁ

వ. అనంత ఋశ్యశృంగుఁడు తనతండ్రి యుటజంబుఁ జేరు వేళ యైన
దని గ్రహించి

గీ. ఇంత సేపును మీ క్రొత్త లేను మఱిగి
రండు మాసన్న శాలకు రండటంచు
బిలువ నేలేదు తమియింప వలయు రుండు
పోద మిపుడు మా యాశ్రమమ్మునకు మీరు

చ. అటు కనుపించు కానుగుల యాదెస నుల్లిన నుల్ల యుండు మా
యుటజము తండ్రిగారు మతీయుఁ బ్రియమారఁగ నర్ఘ్యపాద్యసం
ఘటనముఁ జేసి మెత్తు రదిగాకయుఁ బెంపుసలేటికూన యొ
కఁటి కల దద్దియుఁ బదయుగంబులు నాకుఁ గళింబు సాఁచుచుఁ

క. మతీ దర్భలు నేఁద్రుంచెదు
తతీ నదియును గొనికివెట్టఁ దాతలు దానిన్
జిఱుతుకఁ దెచ్చిరి యుదియును
పఱికలు నాచేత నొసఁగవలెఁ దాఁ దినంగాఁ

వ. దానినిగూడఁజూడ వచ్చు రండనిన నా చకితనేత్రలు

ఉ. మిమ్ములఁబట్టి నిల్చితిమి మేమును బోవలె మాకుఁ బ్రత్యవా
యమ్ములుపుట్టు తత్క్షణమ యార్చవలెఁ జని మీదు నాతిథేఁయర

యన్నులు మాకు నచ్చె భవదాగమనార్థను యుండుమంచు రా
మమ్మ్మల నిండె యెల్లి యన మంచిది మంచి దటంచు నాతఁడున్

క. చని దినము దినము నా రే
యును వారలఁగూర్చి యూహ లూహించుచుఁ బ్రొ
ద్దున లేచి యగ్నిహోత్రము
లను సేసినఁ దండ్రి వనములం బడి చనినన్

ఉ. వచ్చునొ రాఁడొ! యాదునికి భద్రమొ భద్రముకాదొ?యొక్కఁ చో
విచ్చిన నృద్ధవాని తనుపాట్లని యేమగునంచు ముండ్లపై
నిచ్చలు గూరుచున్నటుల నెవ్వగఁ బొందెడివారిఁ జేఁగా
వచ్చెను బుశ్యశృంగుఁడు నబద్ధపుదోసము గల్గకుండఁగా

గీ. పోదమా యన్నఁ బోదము పోదమంచుఁ
గదలి శకటంబుపైని నంగములు సేరి
యచట రాజాజ్ఞ ను త్తమహాయయుగ బుఁ
బూనిచిన రథంబున రాజధానిఁ జేర

ఉ. ఆ రథ మేగుదెంచిన జలదాళి మింట వినీలకాంతిమా
లారుచిరాతపత్రపరిలంబిఁయై రథనేమినిస్వన
స్ఫోరకహేతునై యులుముచున్ వెనుకన్ దెసలన్ ప్రపాతధా
రారమణీయవాఁకణధురాపరిఖర్వితదేశమై చనన్

చ. ఆదివర కేమియుం దెలియఁ డా ముని చూచుచుఁ జూచుచుండియో
మదినెఱిఁగెన్ సమస్తమును మానినులున్ బురుషుల్ పురానథుల్
సదనములున్ బొలంబులును సాగులు పంటలు కర్షకుల్ నవాం
బుదములు ధర్మముల్ సహజభోద్ధలు నిశ్చలతత్వమానసుల్

ఉ. వర్షముతోడ నొక్కపరి వచ్చిన మానిని రోమపాదుఁడున్
శీర్షక మా పదాబ్జములఁ జేరిచి రాజ్యము నీది నీవు రా
హర్షము వర్షముల్ గలిగె నయ్య! మదాత్మజ నిత్తు బుశ్యశృం
గర్షికి సకటంచుఁ దనకన్నియ శాంతను బిల్చి చూపఁగన్

శా. లజ్జాముగ్ధముఖారవిందఁ గని యా లావణ్యపాథోధిఁ దా
నజ్ఞాతయు లజ్జయొత్తిడి మొగం బల్లంత వాల్చన్ బురే! ౩౦౧

కుజ్జాకే! పుడికిక నవంబునసు నీమాత్రంబు భేదం బటం
చజ్జల్ పోవులు వామముఖ్యలు సురంబంటించి గెంటించుచుక

వ. పరిహాసంబులు సేయు వేళ వారిద్వారకు రాజు వివాహంబు సేసె, శాంతగ్న్యశ్వేంగులసు బుత్రసంతానంబు గలిగె; నిది మున్ను దేవ యుగంబున సనత్కు-మారుడు ఋషులతో జెప్పునిడ నేను విన్న సంగతి; ఈ కథ జెప్పి యా మహర్షి స త్తముండు శేంసామార్గమున ఋశ్యశృంగుడ మీరు నల్లుడగునని యు వాని మహా త్వమునం బ్రాంశుడనులు వీర్యవంతులు నగుసుతులు నీకుం గలుగుదు రనియుం జెప్పె

క. ముని ఋశ్యశృంగు నిచటికిం
గొనిరావలెం బ్రతిన్న సేసికొనుటకు మున్నే
మనుజాధిప! నవజాధిప
ఘనవంశమణీ! త్రియాశిఖాబుద్ధిసనీ!

వ. అని మంత్రి విన్నవించినంత

సీ. ఒనగ బోరాడించి యుయ్యెలతొట్లలో
బండబెట్టిన పసిపాపవోలె
వీథులంబడి తిర్గి బూదియ మైం జల్లు
కొని పర్యులంబెట్టు కుఱ్ఱవోలె
నన్నమ్మ్నో దించు మో మంటయుం బెరుగన్న
మును జేసికొన్నట్టి బొట్టివోలె
జిటి! తలంటిపోసెద నన్న నండక
తోల్లగి పర్యులు వెట్టు నులిపివోలె
వెల్లదుస్తులు కట్టించి వీథులఁ బి
కారు వంపిన రాజకుమారువోలె
మింట నడుచక్రి జాబిల్లి మేదినీశు
నేత్రములకును జలువఁ బండించిపోసె

చంద్రో.

కువలయమణి చిట్టికోరిక్-లుఁ దవిలి శశిరమూ ర్తిదాల్చి పె
ల్లివము చిలుక మింటి కెక్కి నఁ సవియుఁ జెలఁగనో పైజంద్రికలో

చంద్రరేఖ.

భూమీభృన్మాళికాంతుల్ భూపాలుణిశ్రేణి వెల్గ
శ్రీమతాంతిపసారజ్ఞీరోదరంబున్ సరినాళో
ద్దామాంశుల్ రాజసాధ్రాఘిష్ఠగాంగేయకుంభ
గ్రామంబుల్ వెల్గు బోవుల్ గాఁ జంద్రరేఖల్ చలించెఁ

సీ. చంద్రబింబం బని యందుగానీ వియ
ద్వల్లిఁ గాచిన * చంద్రబాలకాయ
ప్రాలేయకుఁ డన్న పలుకెకానీ మింటి
గట్టు 1నైలావాలుకంబుపండు
సోముఁ డంటయెకాని యామిసీకకచక్ర
త్తంబైన 2సోమవల్కంబు చెక్క
యమృతాంశు డనుటయే యాకాశకాశ్రిక్
ద్యానభూషణ ♦మమృతాఫలంబు
ఏకదేశవర్ణ వ్యత్యయైకశేష్య
మాత్తవర్ణలోపాగమవ్యాకృతిఁ గొని
పేరు మారెను వీని కిఁ బృథ్వీసతికి
మంత్రి చిఱునవ్వు నవ్వుచు మాఱుసలికె

వ. మున్ను సనత్కుమారుండు బ్రహ్మశ్రేష్ఠుం డధ్వర్యుండుగా నీ
యశ్వమేధంబు పుత్రఫలప్రాప్తిహేతువనియె

శా. శ్రీశ్యామాభుఁడు నల్లువన్నె యిటు నీయింటఁ వసింపఁ గురుల్
వశ్యుల్ గా నయి కోసలంబు బహుకృష్ణప్రాప్తసస్యం బగుఁ
శ్రీశ్యామాంబుదమాలికాతతులతోఁ జేరుఁ భవద్గేహముల్
భ్రశ్యచ్ఛోకము పూర్ణ వాంఛలుగ భూపా! పుత్త్రసంతానముఁ

క. భూతరుణీహృదయేశుఁడు
తాత వశిష్ఠులకుఁ దెల్పి తాతముదలతో
వే రరలి పోద మెల్లియ
ప్రాసాకాలమున మీరు రాణులు మేమున్ ౨౧౦

---

* చంద్రబాల = పెద్దయేలకులు, 1 ఏలావాలుకము = నూగుదోస, 2 సోమవల్కము = వెలిచంద్రుడు, ♦ అమృత = తుసిరిక,

ఆ. అనుచు మంత్రితోడ నరిగి యట్లే వశి
ష్ఠులకుఁ దెల్పఁగా గడుఁ ముదంబుఁ
బొంది వారు తండ్రి! పో! ఋష్యశృంగుండు
చిన్ని సూకర * పాల జున్నుగడ్డ

వ. అని నశిష్ఠు లనుమతిం జూపిన

ఉ. ఆ మఱుపొద్దుటం బయనమై ధరణీశుఁ డమాత్యులుఁ సతుల్
బ్రాహ్మణులుఁ గథంబులు తురంగములుఁ గజపాళితో నయో
ధ్యామహనీయపట్టణము దాఁటి స్వపాలితకోసలంబులఁ
భూమిప్రజల్ ప్రమోదమును బొంది యొసంగిన కాన్క లందుచున్

శా. [1]ప్రేష్ఠముల్ ప్రజమోములం గనుచుఁ దత్ప్రేమన్ సుబాళింప [2]బృం
దిష్ఠముల్ పొలముల్ గనుంగొనుచు [3]సాధిష్ఠంబులై యుంట బం
పిష్ఠమ్మై చను త్రోవ వేగిరముగా నేగన్ సుమంత్రుండు [4]శ్లే
ష్మాశ్వంబులఁదోలఁ గోసలములున్ వెన్నెక్క ప్రయాణించుచున్

సీ. కలవింక చావ కంక శశాద నోలూక
మాకలి కారండనాకులములు
ప్లుష్క-రాహ్వా రథాంగ భుజగభృ త్కీ-ర వ
గ్రియ కూజితనర్తితములు
వ్యాఘ్ర హర్యక్ష మృగాదన స్తబ్ధకో
మాచ్ఛభల్ల శివా వృకార్దితములు
పృషత రురు స్యంకు కృష్ణశారైణశం
బర శశ చమరప్రవల్గితములు

నైన యడవులు గల యద్రు లంసు నందు
ముగుసు భార్యలసును భయమోదములను
గూర్చుచుండఁగ నరిగె నా త్రోణిపుండు
చను చమాత్యు లా యూ విశేషములఁ దెలుప

ఉ. ద్రోణులమీఁద దాఁటిరి నకుల్ చులుకీకృతనారి రాశియూ
మానియు యాస్యదిగ్గనమండలలక్ష్మి మొగంబు వెల్గుచు ౨౧౭

---

*నుకిర=సాధువైన బాల్పు, 2 ప్రేష్ఠము=మిక్కిలి ప్రీతిపాత్రము, 2 బృందిష్ఠము=మనోహరము, 3 సాధిష్ఠము=పదిలమైనది, 4 శ్లేష్మిష్ఠము మిక్కిలి శీఘ్రమైనది.

కైక నెఱచిల్లగింజ యసలారిన గందము వోలెఁ బంకసం
తానము లోపలన్ విఱిచినన్ దెలిజగ్గుల గుమ్మనీళ్లులన్

క. చని యంగదేశములు చే
రినఁ జారులు రోమపాదపృథ్వీపతి కా
యనరాకఁ దెలియఁజేసిరి
మును రఘుపతి రాజధాని ముదై చనఁగన్

మ. ఋషిలోకప్రథమానతాపసుఁడు జగచ్ఛ్రేణినిఁ బ్రోవ్రక
ల్మషసంక్షోభనహేతుసంతతసమోమాహాగ్నిప్రపుంజస్ఫుభా
సుషమామూర్తి వశిష్ఠుఁ డేనృపసృహాస్తున్ గొల్చియుండున్ సనన్ వే
ళాషితుండై కనవచ్చునంట సము లేరీ? నాకు ధాత్రీశులన్

చ. ప్రశమితసర్వకాము డిటు భావనసేయుచు రోమపాదుఁ డా
దశరథభూమినేతకును దా నెరుఁగరిగె సబుశ్నేశ్వర్యుఁడై
మసలి సభార్యుఁడై తనకువగ రైను శాంతనుఁగూడఁ గొంచు వా
రు సనన వీరు చన్న యిగ్గు తోనలు మేల్మరియాదకోవలై

చ. దశరథరాజు కొమ్మునిజడదారికిఁ బాదయుగంబునందు ము
న్నె శిరసుఁజేర్చి నాకయిన నేస్తము గాపున రోమపాదుఁ డీ
రు సగము నాకు నల్లు రది త్రోపువడుఁ ముసిరాజు తాట సీ
శిశిరదృగంతముల్ దనుపుఁ జెంకుత మాయెడఁగూడ నో ముసీ!

క. అని శాంతఁజూచి తెల్లీ!
నినుఁ గడుపునఁ గాంచినాఁడ నే ననుకొన నా
మనసున ధైర్యం బాసదు
తొనుకునొ దత్తాపహరణదోషం బనుచున్

చ. అని యనుచున్న యా దశరథావనినాథుని పాదయుగ్మముల్
గొనఁ జను రోమపాదు నిదిగో యని కంట నదల్చి కౌఁగిటన్
గొని రఘురాజమౌళి మనకుంగల తొల్తటజన్మమైత్రి యిం
దనుక దొసంగుఁ బొంద దనినన్ దొర లిద్దఱు బాష్పనేత్రులై

శా. ఆ తెల్ గలచక్కఁ గన్గొనఁగ నత్యాశ్చర్య మొప్పంగ శాం
తాకౌసల్యలు రెండువల్లికల యందం బొప్పఁ గౌఁగిండ్లలోఁ బెరి

జోకోనై యొకరొక్కరిక విడున గా చేకల్పులుక సుందహా
సాకారంబులుఁ బ్రకాశయోగ్యులు రహస్యంబుల్ గడక జీవ్రమో

ఉ. అంతట నందఱుం గలసి యంతిపురిం జని యొక్కరొక్కరిక
సంతస మందఁజేయ సహసంబుగఁ బలుకుచుఁ బ్రేమగర్భిత
స్వాంతము వెల్లడించుచుఁ బ్రియంబు లెలర్తొగిన కానఁలిచ్చుచుక
వంతులు తీర్చుకొం చొకరివంక నొకర్తు రసార్ద్రమూర్తులై

ఉ. తూరుపు రేక లారకయ మోఁటల సామిసకాసిసూనముల్
చేరల నగ్నిహోత్రిములు సేయఁగ రాఘవరాజమౌళికిక
గూరిమిఁ దెచ్చి యిచ్చు ననుగుణసుత శాంతి శిఁపరిపీఁడ్రియా
(శ్రీ)రతి కన్న నా రఘుధరిత్రిపు నగ్నులె పెద్దసేయుచుక

ఁ. తన సగ లెల్ల శాంతమెయుఁ దాల్చి నిరాధరణా భిరామమో
హనతనుమూర్తియై ముదము నందును గోసలరాజకన్య శాం
తను గృహకేళిబర్హిపరిణామతనూలతఁ గాంచి యామె పో
యినయెడ లెల్లఁ గన్ను లొలయించు నమోత్తుకతాసమార్ద్రములో

సీ. కౌసల్యయొడిలోనఁ గాని కూర్చుండఁడు
జడ సుమిత్రయె కాని ముహవరాదు
కైకేయితోఁగాని కైలాఁగఁ బూనడు
వారితోఁగాని నవ్వుగరాడు
తనసుతుక గౌసల్యగనుక ముద్దాడని
చ్చు సుమిత్ర గనుక గ్రచ్చుకొనసనిచ్చు
కైకేయిగనుక నిక్కని ముంగురులు పాయ
గాఁ దీయఁగా నిచ్చుఁ గడుసులాడి

శాంత కీ రీతి వారితో జగము వారి
తో సకలముగా రోమపాదుండు చూచి
తల్లి చూచి హృదంతరత్తుల్ల మోద
జలధులై యొక్కవారము జరిగె నిట్లు

చ. దశరథబుశ్యశృంగులును దాము పరస్పరమ్ర ప్రియూనలా
పసుఖము బొందుచుక మునికిఁ భార్యసన తత్తుఁ డిర్చి సేయుచుక

దశరథనేతకుఁ మునియుఁ దా మృదుగౌరవ మాచరించుచుఁ
గొన కొకరొక్క రాంతెరనిగూఢసమార్థినసనుఁ లౌటయుఁ

వ. ఇట్లుసప్తాష్టదివసంబు లుండి దశరథుండొక్కనాఁడు రోమపాదునిఁ గని

ఉ. మిత్రయశోనిధీ! తురంగమేధము సేయ నశిష్ములాజ్ఞ చేఁ
బుత్త్రులు లేని కారణము పొంచు దలంచితి ఋశ్యశృంగు లా
సత్త్రము సాగఁజేయు ఫలసంగతి శీఘ్రమునఁ గల్గు నంచు నీ
మైత్రిఫలం బొసంగు మని మానిని యాచనసేయ వచ్చితిఁ

శా. నావెంటఁ దయచేసి సాపఁగదె శాంతిఁ ఋశ్యశృంగుఁ ప్రతు
శీవేళిన్ గభురంపెదన్ వెడలిరారే నీవు నీమంత్రులున్
నీనాల్గభ్యము నీదు నంతిపురియున్ నీ వప్పు జేతెంచి నీ
వే వీక్షింతువు ఋశ్యశృంగులను నం దోతిగా జూతునో

వ. అనిన రోమపాదుం డిట్లనియె

క. ద్వైషము రక్షించియొ మతి
ద్వైషము రక్షింపకొకదా పర్యయమై
తా వచ్చె ఋశ్యశృంగుఁడు
నీవమ్మటకూడ ద్వైషనియతియ కాదే

క. నీకూఁతు గగుటకు న్మను
నా కూఁతురె శాంతి మాని నా కల్లుఁడు ముం
దీ కొంచియమ్మ్ల గాగన
మే కొండంతగ వచింతు నేలయ్య నృపా!

వ. మతి ఋశ్యశృంగుఁడో!

శా. శ్రీశృంగాననుఁడై వశిష్ఠు లని పేరే చెప్పినఁ గౌరవ
ప్రత్యక్తేశనిబంధనమ్మ్ల గురుతా స్రంసన్నివీతంబుగా
వెన్కండై చనుదెంచు వెంటఁబడి నేఁ బంపించు టేమున్నదో
హాస్యంబౌగద నీవు నర్థినయి నేనా! దాత నో మిత్రమా!

వ. నాయాజ్ఞ యేమున్నది? కొంచుఁబొమ్మనిన దశరథుండు పరమ
ప్రీతుండై

క. సుఖమో దుఃఖమొ జన్మము
ముఖస్తుతులు గావు నిక్కువోలు నమృతు డై
సఖుఁ డొక్కఁ డున్న నీవృత్త
మఖంబు లోక మేయి యశ్రేయంబుగ నెగ్గుఁ

క. అని ఋష్యశృంగుఁడు జె
ప్పిన నాయన రోమపాదపృథ్వీపతియా
జ్ఞను శాంతయుఁ దాను నయో
ధ్యను జేరఁగ బయలుదేరి రా సమయమునన్

శా. రథ్యాసంతతి కిమ్మగంబురల ధారావారి సంసిక్తమై
పథ్యానందథు వొప్ప ముత్తెములకోసల్ జల్లులా మ్రుగ్గులై
వీథ్యంతర్ముకులు ద్వారతోరణపటీవిస్తారశోభాఢ్యులై
విఘ్నాశీర్ముఖభూసురప్రణుతమై వెల్గెన్ బురింబంతటన్

శా. ప్రాంతస్విన్నవిలోచనుల్ దశరథప్రస్థానవేళన్ నృపుల్
సంతోషంబును దుఃఖ మొప్పఁగ బరిష్వంగంబులం బట్టుచున్
గాంతల్ వీడఁగలేక మొగ్గొకరు నక్కా! నెల్లి! యజ్ఞార్థ మే
తెంతున్ దప్పకవత్తుగా యనుచుఁ బ్రీతిస్నిగ్ధులై పల్కుచున్

శా. శ్రీపూర్ణాన శాంతతోఁ గలసి తోఁచెన్ ఋష్యశృంగుండు మూ
డై పర్వెత్తు రథంబుపై దశరథుం డావెన్కఁబోగా నుషఃశ్రీ పద్మాస్యలు రాణు లొక్కొకరు వారిన్ వీరు వీర్వారి నే
దో పలార్కుచుఁ జాల వెన్కఁబడి యేట్లో సాగిపో నంతటన్

శా. అంగమ్ముల్ సనుదెంచు వేళఁబదినాళ్లఁయ్యెన్ ప్రయాణంబు వా
రంగమ్ముల్ విడి యిల్లుసేరుటకు నాల్గయ్యెన్ దినంబుల్ హృదుల్
వొంగగఁగ నయోధ్యలోని ప్రజ లాభూపాలుఁ జేతెంచు వే
ళం గేహంబులు వీథులున్ గొలుప హేలాస్తప్రధూపముల్

శా. ఝాంనాథుండు సుఖంబుగా వినియెఁ శంఖస్వానముల్ దుందుభి
ధ్వానంబుల్ పటహస్వనంబులు సముద్రప్రౌఢకల్లోలమా
లానృత్యంబులుఁగాఁగఁ బట్టణప్రజల్ మోనిన్ విలోకింప భ
క్తానముల్ సనుదెంచి రక్షీయుగకోణాఘాతభాప్యంబులుల్ తిరిగి

శా. సౌధాగ్రంబులు దేహళుల్ నతగవాక్షుంబుల్ తటిచ్ఛ్రేణిసం
బాధం బేనినరీతి సుంగగతనూనాల్లీయుతల్లీ లస
న్నాధుర్యశ్రీకృగుమూర్తులై వెలయు వామాదీప్తు లేపారే ద
ద్దీప్తిశ్రీరణమాలికాతతులదద్దీప్తిప్రభల్ గూర్పగన్

ఉ. మానిని గాంచవచ్చి రతు మాటమె లేకు లతాంగు లెల్లరున్
నానిని శాంతగాంచి మునినూటయె నిస్మృతిబొంది దాని యం
దాపకి దానియొద్దికకు దానియదృష్టపు రేఖకున్ దివ్య
యోషలై నిరంతము ప్రశంసలు సేసి రుదాత్తవాక్కులై

కుత్తగోల

ఎంత చక్కని చీరఁ గట్టిన దెంతసొమ్ములు క్రొత్తవిన్
సంతలున మెయిఁ దాల్చికొన్న ది విశ్వమోహనమూర్తియై
యెంతభాగ్యము భర్తతో రథ మెక్కి ముందటిబండిపై
సంతగారవ మొప్ప నేగుట యే లతాంగులు నోతురే?

ఉ. అని పెక్కుసన్నుతులు మెచ్చుకొనుమాటలు వించు వారిపలుకుల కుబ్బి
ఱుష్యశృంగుసివంకఁ జూచి తలవంచుచుఁ జిఱునవ్వువెన్నెలలతో
శాంతాదేవి ముదం బలరుమండ నరదంబులు రాజసౌధంబులఁ
జేరిన రాణులెల్ల సంతఃపురప్రవేశమ్ము సేసినఁ దక్కిన రాజస్త్రీ
లందఱు శాంతిచుట్టును మూఁగి

సీ. పతి యీ పిత రోమపాదులు సేమమా?
కుశలమా? యీ తల్లి కోడిపల్లి
యొండలోఁ బడినచ్చి తొక స్నానముచేసి
విశ్రాంతిఁగైకొనవే కుమారి!
యెన్నాళ్లు లైనదే యీవురాఘవకుల
మ్మును వీడి చని యోసి ముద్దుబిడ్డ!
కడు ప్రుక్కి-తివి లేచి కడఁగి భుజింపవే
మో మింతవాడెనే ముద్దుగుమ్మ!
అల్లపసినాఁడు నీవు భాగ్యాలరాశి
వనుచు ఋష్యశృంగపత్ని వోదంచు నెత్తుఁగఁ

తిరి.

జాలమైతిమె యో పూతచరిత ! యేమి
భాగ్యమే నీది గారవయోగ్యురాల !

గీ. అని యనేకవిధంబుల నాదరించి
యంప శాంత పుత్రుంటి రెట్టింపుసుఖము
భర్తతోఁగూడి యనుభవింపఁగనయ్యె
మునిని గూడిన తపువాత మొదటిసారి

క. కౌసల్య వచ్చి తల్లీ !
నీ సుఖమే మొకట నైనినే నా సుఖ మం
చా శాంత కేమిఁ లయునో
యా శాంతములంచు నున్న నవి తెప్పించుఁ

క. అమృతిపు సవ్వాలు సవ్వుచు
సుమిత్ర శాంతకును సర్వశోభలు సేయుఁ
గ్రమమున మునికిని శాంతకు
నమర్చి గదు లెల్ల గేకయాత్మజ పొంగుఁ

వ. అంతి

సీ. ఎట్టినా నేత్రమ్ము లిచ్చి వేళానల
ధూమసంతానమ్ము దూఱినట్లు
ఆకులు తినుట దీక్షాకాలభోదన
నియమతీవ్రతచేత నిగడినట్లు
చివురాకు ముసుఁగునఁ జిమ్మెట జూపువుచేఁ
బాత్రాదికమ్ములు పట్టినట్లు
పంచమస్వరము స్తోత్రలు చకఁగాఁ జాఁచి
సామగానమ్ములు సదివినట్లు
శేక లీఁకల నలుపు ధరించినట్టి
నియమవస్త్రమాలిన్యంబు నెఱయునట్లు
సప్తశంతుమహాకార్యసమయమందుఁ
గర్దమోలిక గోకిల కానుపించె

సీ. ప్రతి రసాలకుజంబు బచ్చిపిందెలతోడ
నెల మసలినకాంతవలెనె తోఁచె
ప్రతి నిస్వనద్బంభరము యజ్ఞదక్షిణ
కై యేగు బ్రాహ్మణునట్లు తోఁచె
ప్రతి మల్లెపూవు సవపేక్షస్పృహావిరక్త
సుగృహీతలాజలచొప్పు దోఁచె
ప్రతి చిన్నిపూఁదోఁట పలితదోహదధూప
ముల యజ్ఞవాటికవలెనె తోఁచె

మాధవుఁడు సవపీతుఁ డన్మాట కలిమి
నెల్లరీతుల సాగింప నేమొ యనఁగఁ
దాను దద్దితరూపమాధవుఁడు వచ్చి
దీప్తముఖయోగ్యనిర్వర్ష దిష్టమూర్తి

సీ. దశరథరాజు శాంతస్యశృంగులకును
దగ వత్సరాదిపండుగయుఁగూడ
జలకమ్ము లాడించి సన్నమామిడిపిందె
కుక్కలతో వేఁపపూతఁ బెట్టి
సన్నబంగరు జడీ చిన్నిపీతాంబరం
బులు గట్టఁబెట్టి జోళ్ళు ప్రియాన
వజ్ర గోమేధిక వైదూర్య మరకత
స్వచ్ఛకాంతులగు భూషణము లిచ్చి

ముసికి నర్ఘ్యపాద్యంబు లిమ్ముగ ఘటించి
షడ్రసోపేత దివ్యభోజనము పెట్టి
సుప్రసన్నుని మునిరాజుఁ జూచి భక్తి
వినమితశిరసుఁడై సవిూపించి మఱియు

ఉ. అచ్చుట రోమపాదుని గృహంబుల సౌఖ్యము లందుచుండ నే
దెచ్చితి మిమ్ము మీ యనుమతింబడి నైనను మీకు నిందు నే
పొచ్చెము లేక యున్నదియె భూదివిషన్మణి! మీకు శాంతకు
న్నిచ్చిక నెల్లవారలు పొనర్తురె మీవగు నాజ్ఞ లన్నియును ఓశిరా

క. నీవన్నమాట ప్రతిదియు
సేవకు లందఱును లెక్క సేయుదురుగదా?
నీ విచ్చు చనవు గౌరవ
భావన సేయుచు నెడంద బాటింతురుగా?

క. వీరును చూపుల మాటల
ధోరణి నడతను మలంగు ప్రతి సీయందుఁ
గౌరవము సడల నీయరు
గా! రమణులు నిన్ను నిన్నుఁగాఁ జూతురుగా!

వ. అని యడిగిన దశరథునకు ఋశ్యశృంగుఁ డిట్లనియె

క. నీ యంతిపురమునందున
నాదెస గౌరవము సడలునా? నన్నును నీ
వో యధికమో యనంగా
వేయువిధంబులుగ గారవింతు కృపాలా!

క. అల రోమపాదుగేహం
బులకన్నను నిచటి నాకు మోద మధికమై
వెలసెడు శాంతయు మీ యిం
డ్లుల నచ్చట కన్నఁ బ్రేమ నూలొత్తులుపుసుమీ !

క. ఋణపఱచుచుంటివిని న
న్నును నీదెస జన్న మింకనుఁ మొదలిడ వే
మి నృపా! సంభారమ్ములు
పొనరింపుము వదలు గుట్టమును వేగముగఁ

క. అను ఋశ్యశృంగుఁ గనుఁగొని
వినమ్రిమాళి యయి భక్తి వెట్టిన దోసిం
టను రాజు నశ్వమేధం
బున నాధ్వర్యవము నీవ పూనఁగ వలయుఁ

గీ. యాజకత్వము సేయఁ బుత్త్రార్థి నగుచు
నిను వరించుచుంటి మనీషిలోక
మౌళిరత్నమ ! యనిన సమ్మానిరాజు
ప్రీతుఁడై దాని నంగీకరించి యనియె

శా. సంభారమ్ములు కూర్పఁ బంపు నృప! యశ్వంబుఁ సహస్రజ్వాల
దంభోజ్జ్వలసైన్యయుక్తముగ వేగం బంపుమా! సన్మహా
తేజస్సంభోరాశి వశిష్ఠదేవునకు నీవై పోయి శీఘ్రంబుగా
దంభాపేతముగాఁగఁ జెప్పనలె సత్కార్యంబు నే నాటకున్

క. అవైని నేను జెప్పెద
నా పుంజ్యోతిస్స్వరూపు ననుమతి సర్వ
వ్యాపారంబుల నిర్వి
ఘ్నోపాయపథంబుఁ జూపు నుపాయ యగుఁగదా!

చ. అనవుడు మౌనిలోకగురువైన వశిష్ఠునితోడ సంగయుఁ
మును పతివైని మౌనియును మోదముఁ జిందఁగ వశిష్ఠుఁ డింతయే
నిని నిది యుక్త మింకఁ జననీ! తుదకుం బనుకొన్నదాది యిం
దనుకనె యొక్కయేఁడు సనె నాయన! వేగిర పొందుమం చనన్

శా. రాజన్ శీఘ్రముగా సుమంత్రు నటకున్ రావించి వేగంబ యి
చ్చో జాబాలిని గశ్యపున్ మన సుయజ్ఞున్ వామదేవున్ మహా
తేజోరాసులఁ బిల్వఁబంపవలె ఋష్యశ్రేణి నన్యుల్ ద్విజుల్
భ్రాజిష్ణుల్ సనుదేరఁగావలయుఁ బిల్వంబంపుమా! వెంటనే

క. తానె సుమంత్రుఁడు చని యా
నానాభూసురులఁ బిల్చినన్ వారిరుదే
భూనాథుఁ డెల్ల వారిన
మానంబుగ గౌరవించి నుతిపూర్వముగన్

చ. కొడుకుల కోసమై దిగులుగొన్న మనస్సునకున్ సుఖంబులే
దెడసక యశ్వమేధసవ మే నొనరింపఁగఁ బిల్వఁబంచితిన్
గొడుకులు గల్గుకోసమయి కోవిదగత్మము ఋశ్యశృంగులున్
గడపఁగ జన్నముఁ సుతులఁ గాంతును మీ దయకల్మిచేతనే

మ. అని ప్రార్థించిన జేనికిన్ ముదితులై యా మానులెల్లన్ సబా
సని నీకున్ సుతు లుద్భవించెదరు రాజా! నల్వు రుద్దామశౌ
ర్యనితాంతప్రతిభుల్ గుణాంబుధులు సూర్యప్రౌఢతేజుల్ తనం
తన నీ కీమతి యొప్పుకల్గినపుడే త్వద్వాంఛలుఁ దీరెడిన్ 323

అ. భగ్నబుద్ధి మఱి నృథాపోవ దెప్పుడు
నశ్వమేధయజననుండు నీదు
మనసు దవిలెనపుడె మానవనాయక!
నీకు సుతులకలిమి నిశ్చయంబు

వ. అని ఋష్యశృంగపురోగంతలు వశిష్ఠప్రముఖు లాశీఃపూర్వకానుజ్ఞ లిచ్చిన

చ. ప్రమదముచే భుజద్వయము పట్టుక జేడు నమాత్యోత్తమ గురూ
త్తము లనుమాట వింటరికదా! యిఁకఁ దక్కిన యెల్లయైన కా
ర్యములును మీవి జన్మమునకైన ప్రయత్నము లెల్ల మీర వే
గమునఁ బొనర్పఁగావలయు గాలము లేకను నింకఁ జూడుఁడీ

మ. యయువ్రతబుచ్చుఁడి! యుత్తమోత్తమసుసోపాధ్యాయముఖ్యర్ణ్యశృంగమానవసజ్జనాప్రణుతసంపద్భవ్యశ్యాములన్ వెంబడిఁ
రయమేపారు సహాసితోఁ జనఁగ శాస్త్రీజీవులఁ సంయుగ
క్రియలఁ బూన్పము రాటుదేలిన భటశ్రేణిఁ నియోగింపుఁడీ

చ. ఒకనిమునుంబు భాగు తగ దుండిన మీ రిట నున్నయట్లుగా
సకలము సూన్పఁగావలె వెసఁ సరయూత్తరభూమి యజ్ఞవా
టికి నరుదుగ బొనర్పుము ఘటింపుఁడు యజ్ఞగృహంబు లల్లయా
జ్ఞికులును ద్రవ్యమాణములు చెప్పినయట్లున గట్టఁబంపుఁడీ

క. ఏవరుసఁ జెప్పఁబడునో
యావరుసన శాస్త్రసమితు లాడినయట్లుల్
గావింపవలయు శాంతులు
గావించుటకాదు హెచ్చుగాఁ జేయవలెఁ

క. ఇది సర్వరాజులును జే
యుదు మన శక్యంబుగాద యొకయసరాధం
బొదవినఁ గష్టము ఛిద్రము
వెదకెదు సుశాస్త్రవిమలు ద్విజరక్షస్సుల్

అ. క్రతువు చెడిన యజ్ఞకర్తయు నశియించు
గ్రతువు చెడకయుండఁ గడపవలయుఁ
గార్యనిచయమందుఁ గంజాతలోచనులు
గంజలోచనులునుగారె మీరు

క. అని మంత్రుల నియమించిన
మనుజాధిపనగ్నబుద్ధిమహిమలు గని బా
హ్మణులు పతిం బొగడి యాతని
యనుజ్ఞ గొని తిరిగి వార లరిగిరి యిండ్లకున్

ఉ. సాంగ్రహణోష్ఠితో మొదలు సల్పి తురంగవిసర్జనాంతమౌ
ల్లం గ్రమ మెప్పుడే జేయుఁ డవలఁ మనకింతియ పేలు నిక్క దం
చుం గ్రతుభార మెల్ల మతిశుద్ధులు మంత్రుల కప్పుఁజెప్పి వా
రిం గ్రమమెప్ప గౌరవపుఁజీఁటుల గౌరవపూర్వకంబుగాఁ

అ. వీడుకొలిపి రాజు వేళ్మముల్ సాచ్చిన
మంత్రు లెల్ల తమ నియోగితములు
కార్యములను సేయఁ గడఁగిరి మధువేళఁ
దేనెకొఱకుఁ దిరుగు తేఁటులట్లు

క. జన్నముకొఱకై యంతకు
మున్ని యడిగినటి యోవములు యిట్టిక లుఁ
సున్నము వేలును బుట్టును
గ్రన్నన వచ్చిపడుఁ గృతుధరావీథికకున్

సీ. నాల్గుశాఖల బ్రాహ్మణశ్రేణి బ్రహ్మచ
తుర్ముఖంబులవోలెఁ దోఁచవచ్చి
వేఱులకార్మాలిక లధికప్రవీణులౌ
శిల్పకారులును నచ్చెరి సవార్ధ
మైన స్రుక్కువములు శుభలక్షణయుక్త
ములు యూపములో సేయఁగలుగు వర్ధ
కులును వచ్చిరి రాజకుంభకారులు మున
కులు గణకశ్రేణిఁగూడ వచ్చి

ధరణిపూనివేదపారంగతులు సట
సర్థకులును వచ్చిరాఁగ సామ
వేదవాదనవీణావినోదాస్తు
లైన ద్విజులు వచ్చి రమృతనిధులు

చ. తిరిగి వసంతకాల మదుదెంచి నుదంచిత చంచరీకసం
చరణ పదార్పిత ప్రసన సంచయ సంచిత మాధుబిందుని
ష్కరములు బుగ్గలై యుబుక శాఖలు గోకిలకాకలీమధు
స్వరసరణిప్రవల్గితదిశామధుకుల్యలు పాయలై చనగ

చ. దశరథరాజు భక్తివినతంబగు మౌళి వశిష్టుఁ గాంచి శా
స్త్రసరణిఁ దత్పదాబ్జముల సర్వసమర్చలు సేసి తాత! మీ
పు సకలయజ్ఞకార్యమధురూపులు సర్వవిదుల్ క్రతుక్రియా
నిశితమతిప్రభన్ మునుసన్నిధి దయచూడుఁడు సగ్వగీతులన్

చ. పొరి పొరి నాదెసన్ గరఁగిపోదువు మిత్రునిపోలెఁ జూతు న
బ్బురముగ నన్ను మాకు గురుమూర్తి నీ మువలం గమించిపో
వగు తొలిరాఘవుల్ క్రతువుపట్టున విఘ్నము పుట్టమండ సీ
బరు వఖలంబు మోయుము కృపామతి! ని న్వొడి త్రోవయున్నదే?

ఉ. అస్యుఁడ నప్రమేయనుహిమాన్వితమూర్తివి నైనయట్లు సి
ద్ధైర్యముగాక నే నవనతత్పరుఁ డౌదునె? నీవ యీ మహా
కార్యము సేయుచుంటి వని కైజత మొడ్చి నమస్కరింప ధీ
ధుర్యుఁడు మౌనిరాజ క్రతుధూర్వహుఁ డయ్యె నశేంద్రు ప్రీతికై

వ. సనాథావసథంబు లెల్ల మునియాజ్ఞసించె శోభనాం
తరసందీప్తులు గల్గఁజేయుఁగ నయోధ్యాపట్టణస్థుల్ ధరా
సురగేహంబు లలంకృతంబులు బభుత్సుస్పీతానేకభా
సురభక్ష్యాన్నరసంబులై నిరతముఁ శోభిల్లు నట్లుండఁగా

చ. పురిఁ బెఱయిండ్లకెల్లఁ బ్రతిపూటయు రాజమహానసంబునుం
డి రుచిరభక్ష్యభోజ్యకమనీయరసాన్నములఁ దలిర్చు స
చ్ఛిరములు బుట్టలుఁ బ్రమదలీలను బాపఁగ మౌని యాజ్ఞయి
చ్చె రససమృద్ధియుఁ రుచియుఁ జేసిన పాకము లెల్లఁ జిమ్మగా

ఉ. పల్లెలనుండి యజ్ఞ మని వచ్చినవారికి నెల్లవేళలఁ
బిల్లయు మేకయంచనక పెట్టనలెన్ సకలాన్నభక్ష్యముల్
కొల్లలుగాఁగనై విసువుకొంటయుఁ గోపముమై విడల్చుటల్
సెల్లఁగరాద యెవ్వరయి సేరిన సన్నము పెట్టు వేళలఁ

సీ. క్రతుకార్యంబుల వ్యగ్రులై న పురుషుల్ కర్మాంతికుల్ శిల్పు లు
న్నతులై వచ్చిన భక్ష్యముల్ మృదురసాన్నంబుల్ సదా ప్రేచుస
ట్లు తివంగా గొనిపోనగా నొసగ నే లోపంబు లేకుండ ద
న్మతికెక్కన్ ధన మిచ్చి పంప మని యాజ్ఞాపించె దీవ్రంబుగా

క. మతి రాజాజ్ఞకు నైనను
వ్యతిక్రమము కల్గునేమొ యఖిలజనమున
స్తతి నియమించెడు నమ్మని
పతి మాటకుఁ గట్టువడియెఁ బతి గేహమ్ముల్

క. మని గీసిన గీఁతను దా
టను జాలఁడు రాజె యేమిటఁ దొలఁగి చనఁ
జనమున కగుఁ మునిసతి చే
సిన యాజ్ఞారేఖ దీపశిఖయై వెలిఁగెఁ

ఉ. శర్మవిధాన మూనిబలశాస్త్ర సుమంత్రుని బిల్చి ధాత్రిలో
ధార్మికులైన బ్రేండ్లను ముదంబున యజ్ఞము చూడఁ బిల్వు మం
తిర్మఖులైన బ్రాహ్మణుల ధర్మపథిం జను క్షత్రియానలి
ధర్మ్ముల వైశ్యశూద్రుల ననంతసహస్రముఁ బిల్వఁ బంపుమీ

క. ఈ దేశ మిన్నికుల మను
భేదమ్ములు లేకయుండ వివిధజనములుఁ
మోదము పొందఁగ సత్కా
రాదరములు కలుగఁ జూడుమా శ్రద్ధమెయిఁ

ఉ. ఆ చిరకాలబంధువు సహాధ్వతి శిష్యుని శిష్యుఁడుఁ ద్రయీ
శ్రీ, చివురొత్తి నక్కఁగొను సీమ విదేహము లేలుజోతి ధ
ర్మాచరణంబుమేల్పొలుసొ జనకుఁ బిలువంగసొను నీ
వే చని పిల్చుటొప్పు మటకే యేరినొ పంపుట యొప్పునే యటఁ

క. బృహదారణ్యోపనిష
ద్విహరద్వేదాంతపుష్ప వివిధప్రణయ
ప్రహరహృతదహరవిద్యా
మహురాహరణప్రవీణపుంజ్యోత్స్నఁ

చ. ప్రళయపయోధిపీచి బడబాశిఖధూతము పొంగి ధాత్రి నీ
ళ్ళుల మునిగించుచో జలధి లోఁగొనఁజాలని మట్టిముద్ద య
వ్వల నొఁకండు నిశ్చయము పత్తన మా యవనీశు సాదృతిఁ
బిలువుము మానవేంద్రుప్రియమిత్రము స్నిగ్ధుని గాశికాపతిఁ

చ. అమృతులు మోగ్యులఁ దశాథావనినాథునిమానుగారు భా
వముఱిది యిద్దఱఁ బిలునఁబంపుము కాదు మఱీవె పోయి పి
ల్వ్యము తగఁ గేకయాధిపుఁడు పుత్త్రుఁడు బంధుసముద్రులోటఁగొం
చె మదియు దూరమేయయినఁ జెచ్చెరఁ బిల్చుట యుక్తమేయగుఁ

ఉ. శ్రీపతి యాత్మలో నొగుఁవు సంగతి యంగధరాధినేత శాం
తాపితృపాదుఁడుఁ మిగులఫర్మి గుణాంబుధి రోపపాదధా
త్రీపతి యజ్ఞవేళ కరుదేఁగుట ముఖ్యము ఋశ్యశృంగుఁ డా
భూపతియల్లవాఁడు సుఖముఁ నడిపించెడివాఁడ యీటచే

చ. నిభృతుఁడు దాశరాజు గుహునిఁ బిలువఁ బలె రాజ్యవర్ధక
ప్రభు వతఁ డంతెగాక గుణనంతుఁడు నిష్కలుషుండు నివు ధీ
విభవుఁడవౌటఁ జెప్పెదఁ బవిత్రము లూహలు కాక యీ యెడఁ
బ్రభవముకాని సంస్కృతికిఁ బట్టఁగ డాతని నీవె పిల్వుమీ

శా. వీలాసైకబురంపెదో తెలియ భూభృన్మైత్రమా పక్షిరా
జాలంబుఁ బొరింప దేవతలకై యస్మన్నృపుం డేగినఁ
మేలై సాయపడెఁ జటాయు విచటఁ మేలోఁకరు నాతండు నీ
వేలా పిల్తువో పక్షిణాపథమునం దెందో వసించుంగదా!

న. ప్రాచీనులైన సింధుసౌవీరులు సౌరాష్ట్రులు దాక్షిణాత్యులు నైన
పార్థివులను బిలిపింపుము

చ. మృదువులు ప్రేమపాత్రు లగు మేదినిరాజులఁ బిల్వు మన్న నో
ప్పిదముగువారి నయ్యెడలు ప్రెగ్గడ పంపి తనంత నేగె భూ
మిదయితు లేరఁ దా నరిగి మెత్తనిగారవ మిచ్చి పిల్వ నా
నో దనకుఁ గల్గు బంధులనో చెలికాండ్రకొ పోయి పిల్వఁగా

గీ. పనులు సేయంగ నియమింపఁబడిన కర్మ
కారు లగుచెంచి భూపాలకద్విజాళి

గృహము లన్నియుఁ దగ నలంకృతములుగను
జేసినా మఱి మూనితోఁ జెప్పవచ్చి

సీ. బీటువిచ్చినచోట్లు బిగియించి యతీయించి
పెకలినచోట్ల నిట్టిక లమర్చి
పెళ్ళవిచ్చినచోట్లఁ బెట్టి తాసున్నంబు
నై మెఱుంగులు గిలాబాలు చేసి
రంగులు వేసి చిత్రములు వ్రాయించి
మిడుపులు శోభనాకృతులు చేసి
సందిళ్ళ సాకలు పచ్చనితోరణా
లన్నియు సిద్ధమ్ము లాచరించి

యెల్ల వర్ణంబులకును బ్రత్యేకముగను
విడిదులను బావులును దొడ్లు వేఱుపఱచి
యన్నియేర్పాట్లుచేసితి మయ్య మూని
వృషభ! భవదాజ్ఞఁబడి యని విన్నవింప

క. తపసి స్వయమ్ముగఁ జని యె
ల్లపనులు మేలయిన నేఁతలం గని మెచ్చెన్
నిపుణులగు కర్మకారుల
కుపదలొసఁగి పంపె దినము లొగిఁ జన్నంతన్

చ. ఉపదలుగాఁగ నేనుఁగులు నుగ్గలులున్ నెఱిగోవగోడిగల్
కపుగము గంబురల్ పునుగు గందము మేలగురుల్ బగాహారం
గుపసిఁడి క్రొన్నగల్ తళుకుకోకలతో దుముదార్లు తొండ్లు జ
న్నపుఁడతి కేగుదెంచిరి చనన్ మును బంట్లును వెనకఁ బందుగుల్

చ. తెఱపి యొకింత లేదు నృపతిప్రీతులఁ జనుదెంచుచుండఁ బె
ద్దటికము సేసి పూజలిడఁ దాను వశిష్టునకున్ నృపాలకుల్
పిఱుఁద నొసంగు గాన్కలను బెట్టెల కెత్తఁగ నేనుగుట్టముల్
గుఱుతిడుకో సుమంత్రునకుఁ గొట్టకులందునఁ గట్టఁ బంపుచున్

చ. ఉడుకులయంచులన్ జలము లుబ్బితరంగల నొత్తుచున్ సము
ద్రుఁడుబడబాగ్నిఁ బోలె సరితూఁగయదొఁ ధ్వసమస్తరాజులన్ 303

గడుపున దాచెఁ దద్బలముఖంబులు వాద్దుల కొక్కి తత్పథల్
మడగరయుండ స్వీయమహిమల్ పెనుకాల్వలుగాఁగ నూగఁగన్

ఆ. పాలకడలితనయ పద్మపెండిలివేళ
సకలజలధిరాజు లరుగుదెంచి
యతనిలోనఁ గలసినట్లుగఁ బరరాజ
బలము లవి యయోధ్యఁ గలసిపోయె

సీ. చను యొంతపొద్దువేళను దల్పు దట్టినఁ
జీటుకలో నిచ్చి తీసెదరు తలుపు
మంచితీర్థమ్మును గొంచెమిత్తురె యన్నఁ
బిడ్డనిని నుజ్జగఁ దెచ్చియిత్తు
రరుగుల నిదురింతు మన్నచోఁ దాము ని
ద్రించు నంచముఁ బ్రక్క తెచ్చియిత్తు
రప్ప! పిల్లకు వేళతప్పు భోజనమున
కన వండిపెట్టుము రప్పుడపుడె

ఆ పురంబునఁ బురుషులు నంగనలును
దమ ధరాపతి యజ్ఞవిధానవేళఁ
దామె గేస్తులై వచ్చునందఱును దమకె
యలిథు లన్నట్లు గౌరవ మాచరింత్రు

ఉ. అంత వశిష్ఠులుఁ దశరథాననినాథుని గాంచి యత్న మొ
క్కింత కొఁ లేదు ధరణీశులు నీకును నైనవారు నీ
యంతిక మేగుదెంచిరి యథాజ్ఞముగాఁగ భవత్ప్రజాళి వ
ర్తింతురు వెంటనే బయలుదేరుము పావనయజ్ఞవాటికిన్

చ. ఉరువడిఁ గానవచ్చె సరయూనదికిన్ మొనమొన్న వట్టి బం
గరుబయలైన యుత్తరపుగట్టున నేడు విచిత్రసుం
దరతరయజ్ఞసాధము లనంతము లా తరమాప్రగల్భముల్
పురుషు తలంపుతో నగుచుఁ బుట్టినవో యనఁగా నిలేశ్వరా!302

సీ. పీఁకుదినియన్నిమగల్ గుఱిక్కాఁ గ్రమ్ము నాల్గువం
దలముంది రాజపుత్రీకులు సూత్ర
లును గ్రామణులు మంత్రులును సంగ్రహీతలు
గాఁ జంపఁబట్టి తురంగమమ్ము
నను వెంచఁ బదునొకండు నెలలకును మున్నె
యట రథకారాగృహాంబులందుఁ
దెచ్చి బద్ధాక్షుల భృతులు నాలుఁగు వేల్చి
నారు పురోహితుల్ సూరిమణులు

యయువు మేధీయశాలికాభ్యంతరమునఁ
దెచ్చి యూపోత్థనజము బంధించినారి
లోయి పుణ్యోదయా! పుణ్యపూతోన్నతయము
త్రిప్రభావ! యిప్పుడ బయల్దేరవలయు

క. అవె ఋష్యశృంగుఁడును నీ
సదనము కేతెంచుచుండె జన్నమునకు ని
న్నిదె కొనిపో నతని మొగము
తుదలను నుత్సాహదీప్తి తొణికిసలాడన్

క. అనినంత ఋష్యశృంగుఁడు
సనుదెంచి ధరాధినాథ! సర్వము సిద్ధం
బినవంశవనధిచంద్రా
మణి! మణికల్పితసహస్రమండన! యనినన్

ఉ. అస్యమునంగు భక్తితోలుకాఁడగ ఫాల్గునమాసమం దమా
వాస్యయు నాట సూర్యభగవానుఁడు దోఁచిన శన్యుషస్సునన్
గాశ్యపిభర్త యజ్ఞపరికల్పితవాటిఁ బురోవశిష్ఠుఁడై
ఋష్యవిషాణమౌని వివరింపఁగ యజ్ఞవిధాన మేగినన్

అ. మునిని ఋష్యశృంగు ముందిడుకొని వశి
ష్ఠాదిమునులు రిమ్మయజ్ఞ నాటి
గతులు ద్విజులు యజ్ఞకర్మ మారంభించి
రాగమముల నుక్తమైనయట్లు

శా. శంసామార్గవిధాత లాగ్జనవిధుల్ సాధుల్ త్రయీన్యాయమీ
మాంసావేత్తలు కల్పసూత్రవదనుల్ హోమ్మదేవతల్ కృష్ణవ
ర్త్మాంశుల్ యాజకులై ధరిత్రిపుని యజ్ఞారంభముల్ దీర్ఘంగా
శంసామార్గ మతిక్రమించె మఖదీక్షాకాలసాన్నాయ్యముల్

పంనచామరము.

మిసల్ దినంబు లేడు మూడు మూఁడు వైశ్వదేవముల్
పగంపడిన్ మహాగమంబు సల్పఁ-నట్టి హోమముల్
పదింబదిం బొనర్చి కల్పవాగ్వ్యతిక్రమంబు లే
క దాంపులై చరించి శెల్ల హోమ్మతలేమయాజకుల్

శా. ధీనున్మఖ్యులు ఋత్విజుల్ ప్రభువులై దీపించి 'నాసోస్థితే
సోమేఽధ్వర్యు' రితిప్రసంచితమహాసూత్రార్థముల్ దాటకే
మా మా యంచు సనేకవింశతులు హోమంబుల్ విధింజేసి రా
హోమాంతెమ్మున వేల్చి శెల్ల హవి సింపొందంగఁ బూర్ణాహుతిన్

ఉ. ఆపయి యాజకుల్ క్రతుమహాగనువేత్తలు ద్వాదశప్రప
ర్యోపసదంబులన్ సలిపి రొప్పుగఁ దా రసదేశభాస్త్రమా
రాపతితంబులై వెలయునట్టివి పై నతిదీక్షితుల్ సరి
ప్రాపితమైన కర్మలును నన్నయుఁ జేసిరి వ్యక్రబుద్ధులై

క. తవిలి ద్విజావళి ప్రాత
స్సవనము మాధ్యందినంబు సాయంసవనం
బు విశేషవిధుల్ సలిపి వి
ధివదాచరణంబులన్ నుతించిరి సోముఁ

సీ. ప్రాతస్సవనమందుఁ బ్రభు నింద్రుగుఱిచి సో
మాంశంబు నిచ్చిరి యార్త్విజాళి
హారివంతుఁ డని వాని కర్పించి ధానము
లంతఁ బూషణ్వంతుఁ డని కరంభ
మరసి సరస్వంతుఁ డని పరీవాపమ్ము
వాసవుం డని పురోడాశ మిచ్చి
మిత్రావరుణు లంచు మృదుపయస్య కొసంగి
యింద్రు నుద్దేశించి యెల్ల నొసఁగి

యొక పయస్య వినా పురుహూతులకు నొ
సంగి మాధ్యందిన తృతీయసవనములను
ముత్పిజులు చుట్టు జేరి యర్చించి బిట్టు
స్తోత్రములఁ దృప్తుఁ జేసిరి సోమరాజు

ఉ బ్రహ్మ దక్షిణమునఁ బశ్చిమ మృత్విజ్యఁ
సత్తరమున హోతయును దొలిదెస
నుదితముఖుఁడు నిలచి యుద్గాత శాల శా
ఖాపు సోమదేవు రువ్వినాఁడు

శా. గీశ్చాతుర్యవిదగ్రగణ్యులు మతిక్రీడాప్రమాణుల్ సచో
నైశ్చల్యప్రథమావతారులు ద్విజుల్ నానామహాయజ్ఞ కా
ర్యాశ్చర్యక్రమమాణులై నడుపఁ బ్రత్యాదేశముల్ లేమి ప్రా
యశ్చిత్తేష్టి యటన్నపల్కఁ వినరా దా రాజు జన్నంబునన్

క. అహుతం బని స్థలితం బని
యహారంభావసానయజ్ఞాహుతి మం
త్రహతాదుచ్చారణములఁ
బ్రహరింపదు మంత్ర మొకఁడె బ్రహ్మగతిఁజనుఁ

గీ. ఋక్కులు యజుస్సులును సామ లొక్కఁడొకఁడు
నిక్కి దేవతలును బోలె నివ్వటిల్లి
నసిమహాచండముగ నుదాత్తానుదాత్త
ములును స్వరితముల్ తీక్ష్ణతామూర్తు లయ్యె

ఉ. జన్నము సాగినన్ని దినసంబులు నిల్చినచోట నిల్వకే
చన్నసగిజల్ బడల్వడరు సంతస మింత కొఱంత పొంద రా
పన్నులుకారు నాకలిపిపాసల డయ్యరు మూకలంబఱిక
స్వేన్నలుకారు బాముగుల వీడి చరింపరు తప్పిపోవరుఁ

ఉ సుందరయజ్ఞవాటి వెనుచొప్పునఁ దీరిచి దిద్ది వేయు మేల్
సదిరులందు సోలుపుల బంతులు తీరిచి నాభవంతులుఁ
దిందురనాథవంతులును దిందురు గట్టునఁ జేరి చేరి సో
విందలు కొట్టుచుఁ జిఱుతబిడ్డల పొట్టలనిండఁ గ్రుక్కుచున్ 338

ఉ. విస్తరిమీఁద వంగఁబడ వేయక మానిదరేమొ సూదకుల్
విస్తరిపైని వంగుటకు వెన్నును వంగదు పొట్ట వంగదుఁ
హస్తము లడ్డముంచినను నాగక నడ్డఁగ జేతు రన్నియుఁ
గస్తిగ నల్లి తిందు రవుఁగాదసలేక క్రతుప్రసాదముల్

సీ. ఇపుడె గుండిగ దింపి యిగురఁబెట్టితిఁ బొడి
పొళ్ళాడు నీ యన్నమును దినుండు
పూర్ణమ్ము లేకుండఁ బునుకలుగా వేసి
తిమి కరకరలాడు తినుఁడు వీని
గాలుచు నున్నదికాఁబోలు తీరాన్న
మిదె దొన్నెలను దెచ్చియిత్తు నుండుఁ
జిని గడ్డపెరుగు మీ రింకఁ గొంచెము వేసి
కొనవలెఁ జలువ సేయునుగదండి

యనుచు బతిమాలి బతిమాలి యవనినాథ
సూదకులు కొల్లలుగఁ దెచ్చి చూపియాయ
నన్నమున నాదరంబునఁ దిన్నకడుపు
వెన్ను నెడదలు నుబ్బిపోయెదరు జనులు

సీ. అన్నంపురాసులు చిన్ని తోమాలెల
కై సన్నజాజులు పోసినట్లు
నన్న ఖర్జూరపుఁ జాపలపై సూప
రాసులు గంధమ్ము తీసినట్లు
ఎట్టనాగుగను వేయించి నప్పడములు
పుటుఁగు కుంకుమ కప్పవోసినట్లు
వంగపండుల పేళ్ళ వరుగు చోష్యపుగుబా
ళింపు లత్తరులు నొలికించినట్లు

రాఘవుల యిలువేల్పు శ్రీరంగనాథ
ప్రభువు పవళింపుసేవకై భద్రపఱచి
నట్టి సంభారమనఁగ మహానసంబు
ద్రవ్యములు పొల్చె దశరథక్రతువు వేళ

క. పాకము రమ్యము వాదగ
పాక మ్మది రమ్యాకరము ప్రాక్సుకృతసకీ
పాకమ్ము రమ్యతెసము మల
వాకుల కండని భాగడ్డ పట్టుకురు జనుల్

క. హోమములు లేని తెఱపిని
భూమీపతి చెవులఁ దవుల మోదము పొందుఁ
గ్రామీణులు నాగరకులు
భూమీగ్రదులుఁ బొగడుచుండ భోజనవసతుల్

క. ఋతిసురు లందఱు నగ్న్యా
హితులు సధీనత్రయీత్రయీశిఖులును వా
క్పతురులు షడంగవేత్తలు
శతానుచరు లొక్కఁడొకఁడు సగ్వి మకుటియున్

శా. అర్చిర్హోమము లేనివేళ వసుధాధ్యక్షుండు షట్కాస్త్రవా
క్పర్చాసౌష్ఠవిపశ్చిదగ్నిశిలచే శాస్త్రార్థములఁ బంచు హో
మార్చల్ సేయుచుఁ గ్లిష్టఘట్టనములు స్పష్టార్థంబుగా నాగ్వివా
దార్చిష్మంతులఁ బండితోత్తములు వాక్యార్థంబు సేయించేడుఁ

ఉ. మైథిలుఁడైన బ్రాహ్మణుఁడు మానవనాథుని ముం దొకండు వీ
ణాధరుఁడై సరస్వతియొ నాగరుఁడో యన సామగానపున్
మాధురదంబులన్ బఱపఁ గుత్తిలు తేంట్లన హోమధూమముల్
బ్రోధము లెత్తి వైణికుని మోమును గన్నులఁగప్పె నంతటన్

ఉ. అంబుజసేత్ర యోర్వు ధరతాగసునూత్నరహఃప్రయోక్తియై
యంబుజనేతృ వామసుకథాంశముఁ బొడుచు యజ్ఞకర్మముల్
గ్రొంబువులైన హస్తములకోసలఁ జూపిన ఋత్విగావళుల్
శంబరవైరితాత యని చానఁ బొగడ్తలు పట్టి రెంతయున్

ఉ. అంతట నొక్కనాఁ డనిలపంచలచంచలమారుతచ్ఛటా
తాంతమహాగ్నియై వియదుదారగతిన్ జనుదెంచి రమ్య ప
ర్యంతములైన నిజగమి చయూప జటాయువు గాఢనేమిమ
ద్భ్రాంతిఁ జరింప మింట వసుధాపతి తాఁ దలయెత్తి చూచుచున్

శా. ఎన్నన్ నీవు జటాయువాఁ సఖుఁడ! రా! యెన్నాళ్ళ కెన్నాళ్ళ కీ
నన్నున్ లోనఁ దల చినావు కటు రం దంజేసిరా నీకునఁ
మిన్నున్ డిగ్గుము నీవు వచ్చితివి నా మేధంబు సాఫల్య మం
దు స్నికున్ గబుగంపుటన్ దగు సుమంత్రుండుఁ సుమంత్రుండుగా

క. అన డిగిన పక్షీరాజున
కును తెక్కలు నిమిరి చుంచుకొస చాది నినుఁ
నినుఁ గంటిని స్నేహావధి
నని ఫలముల నారగింప నందిచ్చు తతిన్

ఉ. నాకమునందు యుద్ధముల నాఁడఁగఁబోయెడు రాజులోఁడ మై
త్రీకలనఁ సహింతు రెవరే నని యందున దీర్ఘపథ్యచం
చూక్షతో దోగణా త్తరిపునుష్మ్మఁడు నీతఁడు మిత్రుఁడొట శే
షకథ యబ్బురం బని సహించిరి యబ్బురముఁ సభాసదుల్

గీ. పక్షీరా జారగించుచో బార్థివుండు
తాత! నిచెల్మి యొకయెత్తు దైవతాధి
నాథుచెల్మియు నొకయెత్తు నా కటన్న
తెక్కతుద లార్చి యడుగఁ తి పక్కతేము

ఉ. నే నొకపక్షీమాత్రు డను నీ వఖలేశుఁడ విట్లు నన్నుఁ బో
మానతబుద్ధిఁ గాంతువు ధరాధిప! నీ వన నాదుమైత్రికిఁ
గానను హాద్దు నీ విటుల గౌరవమాడినయంతఁ బొంగి నా
లోనన నేను గ్రొమ్మనసులోఁ బులకించుచు నుంటి మిత్రమా!

ఉ. ఈ మిషవెట్టి నచ్చితిని యెంగటి కెంగటి కెంతదూర మీ
భూమి నినుఁ గనుంగొనఁగఁ బుత్త్రులు గల్గుట రయ్య నీకు నే
నా మునికూనలఁ గనుదునా? కనుఁగొన్నను గుర్తపట్టువా
రే? మఱి నీకుమారు లని యించుక చించువు వాల్చి నవ్వుచున్

క. తన పఱతెంచలమారుత
మున జేనికి వీవఁ జాలు పో! నీవాఁ నా
కును వీతు వంచు దశరథ
మనుజేశ్వరుఁ డతని వీచె మలువసనమునఁ 3౫౧

గీ. ఉండు మని యెంత బలవంతమో పోనచ్చి
చూడు మీ మానవులకు నారాక యొకఁడె
వేఁగు నిలచుట కాదని వెడలె నతఁడు
రాజసమును గన్నిశ్చపర్యంత మయ్యె

అ. పోవుచున్న పక్షిపుంగవుతో నేగి
యజ్ఞ వాటిదాఁక నవనిపతియుఁ
బట్టణమ్ము దాఁకఁ బంపె సుమంత్రుండు
నెగరి యేగె నంత ఖగశతారి

క. యూపోచ్ఛ్రయకాలంబును
ప్రాపించిన వర్థకులును వచ్చిరి వడి
శ్రీపరిపంజితచందను
లై పరిగృతనూత్నవస్త్రులై శుభముఖులై

ఉ. చిత్రికఁబెట్టి మక్కిడకఁ జేవమెఱుంగులు నున్నుదేర సా
ర్వత్రికమైన శ్లక్ష్ణతయుఁ బైనికీటము మూల లెన్నిదిఁ
సత్రపతాకలో యన నెసంగెడు యూపము లిర్వదొక్కటిఁ
బాత్రములఁ దృఢంబులను వర్థకులుఁ గొనితెచ్చిరిం బడిఁ

పద్మనాభము.

యూపంబు లొకొక్కఁడే యిర్వదిన్నా ల్గ
హో! యంగుళంబుల్ దలిర్పఁ దిద్మిమ్మో
శ్రీపొంగి యధ్వర్యుముఖ్యుల్ ముదంబంది
చిత్తంబులఁ శాస్త్ర మూరీతిదీగా
నీ పర్ణ లీ యూఱు నీ యూఱు బైల్వంబు
లీ యూఱునఁ ఖాదిరంబుల్ మఱొం డీ
యూపంబు శ్లేష్మాతకంబొ మఱీరెండ
హో! దేవదారుల్ సరే లెక్కఁ జెప్పెఁ

క. అని యూపోచ్ఛ్రయ కర్మం
బునకుం గడఁగిరి సమస్తములు సుంత్రములఁ
మునికల్పులు ఋత్విజులను
మనుపసులై పొల్చు తోటవాలులపోలెఁ

గీ. మొదట శ్లేష్మాతకము పాతి పిదప దాని
కిరుదెసల దేవదారువు లిట్లునటుల
మూఁడ్గుగా మోదుగులును మాఁరేడ్గు ఖదిర
లోలయ ఖాదిరపాలాశములను బాతి

క. అమరిచిరి యొడములను యూ
పము యూపము నడుమ వర్ణవత్యంగుళిముల్
సుమమాలాకుంకుమగం
ధములను వస్త్రిముల శోభితంబులు గాఁగన్

క. సుమమాలాకుంకుమగం
ధములను వస్త్రిముల శోభితములై తగు యూ
పము లేడు నేడు సప్త
ర్షిమండలమహాస్సులై విశిష్టతఁ దాల్చెన్

అ. కూడి శుల్బకర్మకుశలులౌ బ్రాహ్మణుల్
సూరిమణులు శుల్బసూత్రవిహిత
మైనయట్లు చేసి రగ్నిసంధానమ్ము
నిష్టికల ప్రమాణ మెఱిఁగి పెట్టి

గీ. తెక్కలును బుచ్ఛమును బ్రసరించి శిరము
వాంచి నిలచిన గరుడినా వహ్నిలాటు
ప్రతిదిశమ్ము సహస్రసహిరణ్యనిష్టి
ప్రోక్షితమ్ములు జ్వలియించె భూపశిఖులు

స్రగ్ధర.

నానాదైవత్యముల్ పన్నగములు ఖగముల్ నాకిరాజాదిదేవ
శ్రేణిప్రీత్యర్థమై కూర్చిరి స్వజులు పశుశ్రేణులన్ రమ్యయూప
శ్రేణిన్ మేధీయమై పొల్చిన తురంగము రాజిల్లె నాదోమహాగ
ర్వానీసంభూతముల్ గామ్యములునుదయుతైయాగమోక్తంబుగాఁగన్

శా. ఊరుం బల్లెల నుండు జాతువితతిన్ యూపంబులన్ గట్టి నా
రాకోకంబులకున్ బిగించిరి పసుస్తారణ్యముల్ దీప్తయూ
పాయుధంబులు మూఁడుపందలు పశుల్ యజ్ఞోత్తమా సంఖ్య శా
స్త్రోద్ధి బొక యైదువందలును దా నాపైని బందోమ్మిదిన్

అ. నేలఁ బ్రాకిపోయి నిలువనిపశువులు
ఏన్నగాదు లెల్లఁ బంజరములు
బద్దనుయ్యె దీప్తపటుమూర్తికృషులా
మిత్రివేళఁ దుంగమేధి వేళ

క. ఆరణ్యములను జంపరు
నూరేలయిన యుగ్నిశిఖలఁ జూపింతురు చు
ట్టూరం ద్రిస్థ్యము విడిచిరి
నూరిమణులు ఋష్వాజులు విశుద్ధజ్యోతుల్

తన్వీ.

అపయి రాజాంగనలును మహిషుల్ హరితనూలతలును విలసిల్లఁ
యూపసమీపావని మృతపశులం దోపికతో గుమిఁగొని పరిచర్యం
జూపి శిరోజంబులు కుడిదెసలంజోపి ముడిగొన నెడమను వేలఁ
దాపుచుహస్తంబులగుడితొడలఁ దారిదియేమధువు గ్రుమ్మటంచుఁ

తన్వీ.

ఈపగిదిఁ దొమ్మిదితడవలు నారేగి మతిఁ వెనుదిరిగిరి నల్లే
యూపసమీపావని మృతపశులం దోపికతో గుమిఁగొనపరిచర్యం
జూపి శిరోజంబు లెడమదెసలం జోపి ముడింగొన నఁపల వ్రేలఁ
దాపుచుహస్తంబులెడమతొడలఁ దారిదియేమధువు గ్రుమ్మటంచుఁ

క. మూఁడు పసిఁడిసూదులతో
నాఁడిమొనలు వెనుకఁజొఱఁగఁ బశువులతోమ్మల్
తూఁపులుగాఁ గాడించిరి
పోఁడిమి నసిపథము లొప్ప భూమిపుకాంతల్

అ. ధర్మకామ్యచేత దశరథరాట్పట్ట
మహిషి శేవ మటన్న మాట లేక
నిభృతిఁ బ్రాణములను నియమించి కుత్సలే
కల్లరేయిఁ గడపె పాయసాన్నంబు

వ. ఆ దేవితోపాటు తక్కిన రాజ్ఞులు నిద్రించి రంత మఱు
నాఁటి కల్యాణవేళ

భుజంగవిజృంభితము.

సాధ్వీమూడరత్నం బా కో
సలపతిసుతఁ బెఱుజలజాతనేత్రల బ్రహ్మసూ
త్రాధ్వర్యుద్గాతల్ వే హస్తా
హరణముసఁ దెనులిచిరి యల్లభోగిని హోత్ర తా
సధ్వర్యుండుఁ బాలాకిల్యఁ
హాసదు వనఁగను దగనియట్టి యాపరివృత్తిఁ ద
త్రిధ్వానాబ్జాస్యఁ దా నుద్గా
తయును సతులఁబతులు కరంబు లూనినయట్లుగా

క. వారివెల లొసఁగి తిరిగి ధ
రారమణుఁడు పుచ్చుకొనియె రామామణులఁ
వారివెల యంచు నిచ్చెను
బేరున కా పేరులందు నెల యున్నదియే?

క. అ యశ్వశాడ్వపాస్థా
నీయంబయినట్టి తేజనిని నధ్వర్యుం
డాయత్రిప్రయోగకుశలుం
డై యగ్నులయంచు వేల్చి యమరిచి వండెఁ

శా. ప్రాణస్పృష్టము లౌటఁ బాపములు త్రిప్రాణంబులం బట్టి యా
ఘ్రాణింపఁ దగ ధరణీతలేంద్రుఁడు వపాగంధంబుఁ దద్గంధ క
ల్యాణశ్రీపరిసృణోద్ధతులమం దల్లాడి ప్రమ్మెఁ నథ
శ్రోణిఁ దీసిన యూఁకలై చెడు కుసుంజు ల్వోలె జీర్ణాఘముల్

క. తకిఁ దన తురగాంగమ్ములు
ముక్కఁ మిగులకుండ నూమముంజేసిరి ఋ
త్విక్కుఁ లనన్ద్రుపాపము
చక్కఁలమై వడియమై పిసల్లై చెనఁగఁ

అ. ఇతరయజ్ఞావిసు లెల్లన బ్లుఁ శా
ంతఁముల నునిచి యశ్వమేధ
హవిసు వైతసంబున కుంచి మూన్నాళ్ళు
నూమములను చే ర్చిసుదులు

వ. ప్రథమదివసంబునఁ ద్రివృత్పంచదశ సప్తదశైకవింశస్తోమంబులు
ద్వితీయదివసంబుననుక్థ్యమును నతిరాత్రంబు దృతీయదివసంబునను
బొనరించి యనంతరకాలంబున శాస్త్రాంతరవిహితంబులైన జ్యోతి
ష్టోమ వాజపేయ యతిరాత్రంబులు నభిజిద్విశ్వజిదప్తోర్యామ
సుహుత సుతువ్రతులను గావించి యశ్వమేధంబు సాంగంబుగాఁ బూర్తి
గావించి నంత

గీ. అల్ప సజాపతి సృష్టించినపుడి సర్వ
ధాత్రీదక్షిణ మశ్వమేధమ్ము చేసె
స్వకులసంవర్ధకుఁడును నై తొయ్యకువంశ
శేషయు నిచ్చెను సర్వరసాతలంబు

అ. పాల్చి సోత నిచ్చెఁ బశ్చిను మ్మధ్వర్యు
నకు నొసంగె దక్షిణంబు బ్రహ్మ
కొసఁగె నుత్తరంబు నుద్గాతకును రాజు
తిరిగి యిత్తురన్న తెలివిమాలి

ఉ. దక్షిణగాఁగ సర్వవసుధాతల మిచ్చెను బయ్వ దిగిపిన
ట్లక్షయు నప్పళించి భుజ మల్లన నూపున నెత్తి దించి స
ర్వక్షితిభారభూవ్యవధ్వ మబుద్ధి ధరాధిలేశ్వరుం
డా క్షణమందు సౌఖ్యనివహోత్తశరీరలఘుత్వభావనన్

శా. ఇన్నాళ్ళీ ధర మోసి మోసి బరువయ్యే నీ విశ్వవిజ్ఞానసం
పన్నాళీకభవుల్ భవత్కగములన్ భద్రమ్ముగా నుంచి తి
రోధాన్నేయగాచ్ఛపథాధ్వనీనుఁడగు నన్నో భూసుగ్రామణీ
మన్నింపం దగు నిస్పృడో తెఱపి సంప్రాప్తించె నీనాఁటికిన్

క. అని యుత్తరీయమును గ
ట్టినదోవతితోడి వడివడిం జను నరిపా
లునిఁ జూచి కడ్డమై బ్రా
హ్మణు లిది యేమయ్య భూమిపా! భూమకృపా!

చ. తెలిసిన సోనములో విధులు దీప్తహవిస్సులు యజ్ఞవేదిగా
దులకొలతల్ స్రువంబులును స్తోమము లన్నియు మానిపించి యా

తెలియని కయ్యములో జనుల దిద్దుటలో బెఱజేండ్లు లెత్తు నె
త్తుల కెదురెత్తు లెత్తుటలతోఁ గకురింతువె మమ్ము ధాత్రిపా!

చ. స్మృతికిని దెచ్చుకో తుగమేధము సేయుల యయ్యో నీ కహహో
సుతులను గోరి స్వారిపుసూడన! ధాత్రిభరంబు మాన్పుకో
మతిఁ దలపోసికా దననిసుండల మింతయు సీసయిఁ భవ
త్సుతుఁ డొకఁ డుండి యేలవలెనూ! పెఱవారికి జోక్యమున్నదే?

ఉ. మేదిని యెల్లయిఁ దొలుత మీ ది సుదూరపుఁజెక్కలెల్ల నా
యా దొర లేల నిచ్చిరి ధరాధిప! యు త్తుకోసలంబులే
మీదగు నేల్బడిఁ బలిపి మీ తొలిజేడులు మీరు ధర్మసం
మోదములేక పైయసపుఁ జూచుచు నుండిరి సర్వధాత్రిపై

క. మీ రక్తనాళముల నం
భోగుహమిత్రుని సనుగ్రములు తేజములుఁ
ధారావాహికగాఁ జనుఁ
బ్రాగూఢములై పరంపరాప్తములై

క. కొడుకు వదలి పుస్నరికము
చెడదే! యుదియేమి ముక్కి కేరంగట్టం
గడఁగెదవో? యే యఘములు
కడిగెదవో? యిట్టిపోవఁ గంటే? వింటే?

చ. ఇనునిమహాస్సు నెత్తుసుల నేఁచెడు పుత్త్రుని ధాత్రి కిచ్చి సీ
వనమున కేగుటో? మొదలివస్తువు గన్నులందు నాగుటో?
పొనరుపఁగావలెఁ గొనుము భూమి సనుస్తము మాకు నేటికిఁ
జనిన మిదేయటంచు మృగచర్మములుఁ బుడిసెంబు లూనుచుఁ

క. తారును బ్రాహ్మణులు బయ
ల్దేరిన భూపతియు భూమిదేవుల నం డో
ధారణిసురలారా! నా
ప్రాబ్ధము మీరి మీరి పాపఁగనలయుఁ

క. అని మగుడించిన నా బ్రా
హ్మణులను నీధాత్రి యేల నయ్యా! మా కో
మనుజవిభూ! దృప్తభుజా!
ధనుర్విసిర్గసపృషత్క దారితశత్రూ!

ఉ. ఇత్తు నటన్నఁ బ్రేమ కలదేని కృపా! గుణు లిత్తుపూఁ బసిం
డిత్తుపు పాలు పూఁటకును నిద్దుము పిండడి తోట్లు లిత్తుపూఁ
మెత్తువు నింక నీ తురగమేధము లన్నిట మాకె యీ ర్ష్యిజం
బిత్తువు దానపీర! వన మేగిన నిత్తువొ పుచ్చుకొందుమో?

మ. అను బుత్విక్కుల పల్కులం దొడుపు మేలై రాజు సప్పాటులుం
దనియుఁ రన్నెములుఁ మణుల్ పసిఁడిముద్దల్ నగం వేలోవ్ లుం
డిన మంద ల్పది యిచ్చి పైఁ బసిఁడినాణెంబుల్ సదోకోట్లు ని
చ్చెను శద్ధానికి నాల్గురెట్లగుచు నిచ్చెఁ బెండ్లినాఁడెంబుల్ఁ

చ. కొమరుమిగుల్ మణిప్రతతి గోవులుఁ బైఁడియు వెండియుఁ నశి
ష్టమునికి బుశ్యశృంగుని కొసంగిరి వారును గొంచుఁబోయి తా
రమరఁగ బుత్విగాళి పసునార్యకుఁ బదునాఱు భాగముల్
సమముగఁ జేసి యిచ్చినఁ బ్రశంసలు జేసిరి మానలఁ ద్విజుల్

క. ఇతరులు ప్రీతిస్మృద్ధిదుల్
ప్రీతిసురులకు రా జొనఁగె బసిఁడి నాణెములఁ
మతిఁ దనియ గోటి యీగతి
శేతక్రతువుకూడఁ జేయఁజాలఁడు నాఁగఁ

గీ. ఒక్క పరదేశి నిరుపేద యుర్విసురుఁడు
కూడి యెకమ్మినితోఁ దనగోడు చెప్పఁ
గడలు నన వచ్చి తెనకు మ్రొక్కఁగా ముకారి
కరఁగి పతి తీసి యొసఁగె ముంగాముకారి

ఉ దీటుగఁ బూరిపాక మణిదీపిక పెట్టినయట్లు కంకణం
బేటి కొసంగెనో నృపుఁడు నేటికిఁ దాను గ్రహించెనో యెదం
గాటపుదైన్య మొప్ప నవుఁగాదనలేక చనఁ ద్విజుండు ద
ద్ధాటిక మిచ్చి కైకొనియె నద్ది సుమంత్రుఁడు ద్వారపీథికఁ 3-82

క. జలనిధి పొంగిసదో యన
నలలు నలలు గాఁగ భూసురాశీర్వాదం
బుల రవము చెలఁగె ధాత్రీ
తలపతి గృహతతులు శ్రీనివాసంబులుగాఁ

ఉ. సాధుజనైకకంటకనిశాచరకంతకరాశమూర్తి మా
యాధవుఁ డంజనాద్రిశిఖరాంచలచిక్కణకాంతిమత్తనూ
సాధుమనోజ్ఞమూర్తి త్రిదశేశ్రభుబంధవిమోచనుండు భూ
మీధవ! త్వత్పురావననిమిద్ధమహోన్నిధియై తలిర్చుతెఱ

ఉ. ఊనిన మేనిపైఁ బొగరుపులొత్తక మెత్తనిక్రిందిపొట్ట పైఁ
గానొనరించి శ్రీవిభునికాయము కందనియట్లు చూచు మీల్
పానుపు శేషభోగి నరపాలక! నీదగు భారమంగయుఁ
దానయు మీచుఁగాక నవతామరసేక్షణ భక్తశేఖరా!

మ. అడుగుందమ్ముల శంఖచిహ్నములు దా మంటంగఁ బాఁకోళ్ళవే
ల్మిడిఁబాదూవవాచిహ్నముల్ దనుపుఁదా ల్చెఁ బాంచజన్యంబుకై
పడి సేవింప ననంగ నేప్రభువు పంపఁ దక్షీణావర్తమై
పెడు తేజమ్మది నీకులంబునను గల్పించుఁ యశోదీప్తులఁ

క. నిష్ణుము జగ మఖిలము గళ
దష్ణుము దై తేయులకును దర్పితమదశీ
తుష్ణుము సుదర్శనము పా
పష్ణుముగా నీయెడఁ గృపంగను భూపా!

క. పతియు వినమ్రశిరస్కుఁడు
శీతిసురవాగర్థములను జింతించుచుఁ గం
పితదేహయష్టి యగుచును
గృతార్థుఁడఁ గృతార్థుఁడ నని కేలు మొగిడ్చెఁ

క. ఒకదినసుది సుఖదుఃఖము
లకు మతి యాశాన్నిరాశలకు నడిమి యొకా
నొకభావముచేఁ బతి గుం
డె కదలి కనుగొనలేలంకు నిండె జలముచేఁ ౪౦౪

ఉ. శ్రీనిధి నాక సౌధశిఖరిజ్వలితావని నీయమానసో
పానపరంపరాభినవపద్ధతి పాపనిదవార్చి యు
జ్ఞానతమైన దీప్తఫల మంది ధరాపతి మోదవాహినీ
స్నానము చేసినట్లు తనుసంగత ముత్పులకల్ వహించుచుఁ

ఉ. శృంగమునిఁ సిగఁ గయి ధరించి నృపాలకుఁ డశ్వమేధమున్
సాంగముగా నొనర్చి ఫలసంగతిఁ దెచ్చిన నీ ఋణంబుఁ దీ
ర్పంగల నయ్యఁ యింకఁ గులవర్ధనహోమము లేమి సేతువో
యంగముపాణ మెల్ల భవదగ్రణముఁ బొనరించితిఁ మునీ

గీ. నాపయిని నీకుఁ బ్రేమ యున్నదియొ లేదొ
సాగిపోనీ కనీస మస్మత్కుమారి
శాంతకును దమ్ముఁ డంచుఁ బాసంగువిత్తు
నొకని గనిపింపనీవె మహానిధాన!

క. అనినంత ఋశ్యశృంగుఁడు
తనయులు గలిగెదరు నీకు ధాత్రీపతులనా
థ! నలువు రం దొకఁ డుఁ సూ
ర్యునకుఁ సూర్యుఁడు వెలుంగునో మీ కులముల్

ఉ. అంచునె ధ్యానమగ్నుఁడయి యమ్మునిఁ యించుక లబ్ధసంజ్ఞుఁడై
పాంచదథర్వవాక్పిగములం దుదితం బయినట్టి రీతి, గా
వించెద బుత్రికామ మను వేల్మి యటంచును వేల్వఁజొచ్చి గు
డాంచల మగ్ని నాలుకల నాని హొడ్డె వెలియారిసోవఁగఁ

సీ. కాంతులు దెసలందుఁ గదలి చినట్లుగా
వీరులు కత్తుల వెసినట్లు
రోసాన రుంరులు దూసిచన్నట్లుగా
వెలుఁగులు నావిర్భవించినట్లు
కృష్ణకృత్తచ్ఛవుల్ కేవల వెలయించి
పటహాస్వనంబులఁ బ్రిద్వలించి
హార్యక్షలోమవర్ణాభిరామంబులై
ఖీతిధరాగోపలోత్ఖేధము లయి

పులులు నాలకలు సాచినట్లుగ సాగి
తీక్ష్ణసూర్యాగ్నిపవహ్నులు దిగ్మరించి
మానియు నథర్వవేదోక్తమంత్రోపటిమ
వహ్ని వేల్చుచోఁ బావకజ్వాల లెగసె

క. పరితోజ్వాలామాలల
హిరణ్యరేతసుఁడు చిటిలి యింధనము శిఖా
భరజిహ్వా ళీ మిన్నులు
పురపుర లేలిహ్యమానములుగా మండఁ

క. రాజు మునియొక్కగొంతున
భ్రాజిష్ణువులైన దీప్తపటుమంత్రములఁ
తేజోమయు దమునుసు ను
తేజితమతులై ధృతిఁ నుతించిరి నుతులన్

ఆష్టమూర్తి.
అగ్నియూపీయతముఁ ని
న్నమితధ క్తిప్రపత్తిఁ హనణు పొల్చిన శ్రద్ధా
మగ్నంబౌ హృదయచేతోఽ
నులినమార్గంబునఁ భూమహావిరర్పణకార్యం
బగ్నీధ్రాదులును గగల్
హదనునం జేసి బర్హీ! యమృతఖుక్తతిఁ బాడఁ
భుగ్నజ్వాలల వియదూభ
ముఁ లోరయం బాకి బర్హిర్ముఖులు కిత్తు హావిస్సుల్

ఆష్టమూర్తి.
ఋక్సామాకృతి యజుర్మా
ర్తిని మహథర్వవాసుఁ గృతసుహవ్యతురంగుఁ
వాక్సన్యక్ఛగదుదాత్త
స్వరితమార్గప్రవిష్టుఁ బటుహావిఃప్రియచిత్తుఁ
దిక్సీమాంతనిబిడజ్యో
తిని బృహద్భానుఁ నిన్నుఁ దెలిసి స్తోత్రి మొనర్పఁ
దాక్సంపాదితము లొఁ దైర్
దనుజగతైశ్వర్యములో నిర్దళన మందు నఘంబుల్ ౪౧౪

పంచచామరము.

నమో నమో పాణిప్రియాయ నాకవాసినాం ముఖా
య మామకీనభ క్తితర్పితాత్మనే సుగపభూ
త్తమాయ కగ్మమూ ర్తయే విదారితాశితా ర్తయే
నమః కపీటయోనయే ధనంజయాయ బ్రహ్మణే

క. నీమూ ర్తి ఋక్కు లయజు
స్సామంబు లథర్వములు నుషర్బుధ! యూర్ధ్వ
శ్రీమహితలోకసంతతి
సోమించును నీకతాన శోచిషేక్ష!

ఆ. ఔవ్మ! నీవు కరుణఁ జూచుటచేఁ గర్మ
వితతు లెల్ల సాఁగు వీతిహోత్ర!
నీను కరుణ వెలయ నెగడెడి జగములు
బర్హి! నీవు కలిమిఁ బ్రభులు సుఁతు

వ. అని స్తోత్రింబులు పట్టుచుండ నమ్మహాగ్నులనుండి మహాప్రభమ్ము మహానీయమ్ము మహాబలమ్ము కృష్ణరక్తాంబరధరమ్ము రక్తాస్యమ్ము దుందుభిస్వనమ్ము స్నిగ్ధవర్తితనుజ్వాళి పింగర మూర్ధజము శుభలక్షణభూషితమ్ము దివ్యాభరణభూషితమ్ము శైలశృంగసముత్సే ధమ్ము దృప్త శార్దూలవిక్రమమ్ము దివాకరసమాకారమ్ము దీప్తాసల శిఖోపమం బయిన యొక మహాభూత మగ్నివిభవించిన

క. భూతలపతి భయవిహ్వల
చేతస్కుఁడు వాకుఁ రాక చేరల కన్నుల్
భీతిమెయి వికచశతప
త్రాయతవిస్తృతములై మహాకృతిఁ జూచెఁ

ఉ. ఆ గతి నున్న రాజుఁగని యా వెలుఁ గోయి నృపాల! న న్నిహా
భ్యాగతునిం బ్రజాపతిసమాగతుఁ గాఁగ నెఱుంగు మన్న రా
జాగతసంజ్ఞఁడై ప్రదితకృతాంజలియై 'భగవ న్నమోఽస్తు తే
స్వాగత' మేని నే నొనరుపంగల నీ కెఱిగింపు మంచ గ౨౦

ఉ. అప్పురుషుండు చేతఁ గొనినట్టిది మేల్మిపసిండిమొక్కపుం
గొప్పెర దీప్తపాయసము కూరిచినట్టిది వెండిమూఁతతో
నొప్పెడునట్టిగిన్ దనదు నుగ్గలినాఁ బ్రియమైనయట్టిదిఁ
దప్పక చూచి సర్వసుధాపతితోఁ నిటు పల్కె నంతటన్

క. నీ యర్ధాసనస్థవిస్ఫుత
మ్మో యోమాహృదయనాథ! సంతోషితమై
యీ యమరనితతి పొల్చెడు
నీ యర్ధాంగఫలము లెల్ల నిండించుటకున్

ప్ర. అమృతజ్యోతిరుపేత మియ్యది నృపాలా! అద్వయోదోహస
క్షమము సంతానకరం బనామయము పర్వాన్నంబు ప్రాపించె ను
త్తముఁడా! భార్యల కిమ్ము దీనిని యదర్థంబై యుజింతో తద
ర్థము ప్రాపించెడు నారగింపు మనుమీ ధాత్రీశ! నీ భార్యలన్

క. అని పాజాపత్యపురుషుఁ
డును జేఁగొప్పెర నొసంగుఁడుఁ బతియు మొగం
బున వినయ మొప్పఁ దలతోఁ
బ్రణామ మొనరించికొనుచుఁ బాయసపాత్రన్

చ. అనుకనుకొచుఁ గోర్మిగిని యమ్మృతముఁ బ్రియదాననంబుఁ దృ
ప్తనయనవీథికాంజనము తత్పురుషాకృతికిఁ బునఃపునఃప్ర
ణతులు సేసి సంతసము పట్టసిమేనఁ బునఃపునఃప్రద
క్షిణములు సేసి స్తంభమును జెందె నిలంబడి యల్లి చూచుచున్

క. అంతట నవ్వేలుఁగు దివా
కాంతమ్మై యగ్నికంటఁ గాంతమ్మై నుఁ
ఖాంతమ్మై సర్వసుఖ
ప్రాంతమ్మై సర్వదృగ్ధురాపటు వయ్యెన్

క. అత్యగ్నికమ్ము పాజా
పత్యపురుషుదీప్తి కనులుపట్టకయ లయా
దిత్యశతకోటిదీప్తి
స్తుత్యమ్మై జనులకనుల నూదులు పొడిచెన్ ౪౨౭

ఆ. కనులు మూతపడవు కాంచనేరవు బహి
రంతరమ్ము లొకసమాధి నిద్ర
గుడ్డితనము కాక కుల్యాంబువుల మున్గి
కనులు తెఱచినట్లు కాననయ్యె

న. అంత

సీ. ముదిపృదాకువుసెజ్జ మునులు జోదిల్లియ
హళిమై గూర్కు సుమాళి యొకఁడు
ప్రామినుక్కచిట్టచివళ్ళలో నసురుల
దోరించునట్టి కటారి యొకఁడు
పాిమట్టక్రీనిడఁ బాశమ్ము ముసలుతో
మునులచేఁ బ్రదివించు పోఁడొకఁడు
పాలవెల్లికరళ్లపై నెలికింగల్లె
కాలివేళ్ళీకెపు కందొకండు
పసిమియై గాలికిని రాలిపడిన యొకఁ-
నలుసు నివ్వలిముల్లెన వెలుఁగొకండు
స్థూలమై నచ్చి వచ్చి తా సూక్ష్మ మగుచు
జనపతికరస్థ మగు పాయసమునఁ జొచ్చె

సీ. అసురకన్యాకంఠహారమంగళసూత్ర
సూత్రకర్తనకేళి సురియవాటు
దనుజవాపీకేళివనసగ్వతోభద్ర
భద్రతాహానువుపై బావకోడు
బర్హిర్ముఖాళిసంపత్తిస్వధ్యాజీవ
జీవమృగాకృష్టి జగురుగండె
మునిధర్మకర్మనిర్మూలనోత్కృష్టకం
కంటదోమలకుఁ గాని దిగులు
సూరిలోకైకకంటకాసురవితాస
ప్రాణముల పైకి నెత్తిన పాముపడఁగ
యగు మహాజ్యోతి యొకఁడంతంత వచ్చి
జనపతికరస్థ మగు పాయసమునఁ జొచ్చె

ఖండాంతము

గీ. శివ! భవత్తనుపూజయై తవులుఁగాక
బాలకాండేష్టి యిది చంద్రమౌళినృపతి
వినియె నిది సత్యకవివల్ల విశ్వనాథ
పార్వతీశోభనాద్రిగర్భంబువలన

చ. తొలిచదువుల్ నినుం దెలియు త్రోవలు చెప్పనుజాల వందుశే
మలిచదువుల్ ఫలించునటె? మానని తర్కము పెంచి పెంచి చం
చలతమమైన బుద్ధి మతిశాలితయుం చనుకోను గాక! ని
శ్చలతమమైన నీదు పదసారసభక్తి నొసంగవే శివా!

మందాక్రాంత.

గౌరీపాదాంబురుహవినమత్కాంతలాక్షోనురక్తా!
పారావారోన్మథనజనితక్షోభకాకోలభక్తా!
శారజ్యోత్స్నాస్మృదుశశిశిఖస్వచ్ఛచూడాగ్రముక్తా!
సారప్రోద్యజ్జగదవననిష్ణాతగంగాభిషిక్తా! ౪౩౪



అవతారఖండము

క. శ్రీనల్లువారిసాగ్గు
నీవేణ్ణుష్మీషవర్ష్వాణీతిలోటా!
జైవాత్మికమంజుకిరీ
టా! వినవే! భక్తజనమహాఘచపేటా!

సీ. తనకొప్పు దనుజకామినుల దాపటిచెంప
పసను రాచుకొను ముంతకొప్పులంగుఁ
దన తాఁకిడు దితిజకాంతల దిస్సుమొన్నుఁ
దనుకొప్పు పుస్తెలత్రాఁడులందుఁ
దనదైననడుము దైత్యసులాంగనాస్పష్ట
నాభీహ్రదములలో నడుములందుఁ
దనలతీవ్ర మసురనందనవధూనిస్త్రపా
సంధాననర్మలత్యంబులందు

మూర్తిమన్మథత్వములో మొనసియుండు
నే మహాకార్ముకంబున స్వామిచేతఁ
దెరల నింద్రావరజుఁ డిరుదెంచె స్వభువు
పతికృతుహావిస్సులోఁ దన యంతుకొఱకు

సీ. కౌమోదకీనందకసుదర్శనాయుధ
ముల్లలు పనిదీర్చును ముందెపోయి
చీటికి మాటికి శ్రీపరారోహుని
విష్వక్సేనుఁడు తన్నుఁ బిల్వఁబోఁడు
అల్పదానవులు మున్నర్థించినట్టి వ
రంబులు తనదాఁకఁ బాఁకలేదు
తా నన్న నితరాయుధములు చాలని యవ
సరముల కగు మహాసత్త్వశాలి

మించిపోయిన రొప్పు కల్పించె నెవఁడు
స్వామి కని యల్లెతాట నంచనిదికూడ
ఖంగు ఖంగున మోగఁగుచుఁ గదలివచ్చె
స్వామిభుజలంబమానమై శార్ఙ్గధనువు

సీ. నాభిసంస్థములు ప్రాణము లింక నాడునే
యప్పుడైశ్వర్యము దీర్ఘాయువులకు
గళసీమలఁ బైని గంఠముల్ నిలుచునే
చండాసురులకుఁ బాషండులకును
ఒక్కఁ డొక్కఁ డూది బాహువు లింకఁ జెలఁగునే
విద్వాంశులకు దోర్వీర్యులకును
స్వాఁకామినులఁ జెఱపట్టుటల్ సాగునే
చెడ్డపెక్కసుల కశ్మంఖలులకు
ప్రభుమహాయుధమూలవిరాట్టు కదలి
కూడి విజయేండిరో ప్రభ్రూకుటి యనంగ
విధృతమై లస్తకంబున వెడలివచ్చె
స్వామిభుజలంబమానమై శార్ఙ్గధనువు

చ. తన బహుకల్పనిత్యమగు తాపసిరూపున వచ్చియున్న శా
ర్ఙ్గిని తొలిపెల్లుబొడ్డు బదరీవనిలో ముదిచెట్టు కింది ప
చ్చనివెలుఁగాచు వచ్చుటను శార్ఙ్గధనుశ్చటులోగ్రశ్మంగగుం
ఘనములు లేనిచో గుఱుతుపట్టియయుండరు సర్వదేవతల్

ఉ. వచ్చిన శౌరి దేవతలు వాఁగులు చుట్టి ప్రదక్షిణించి సీ
పచ్చనివెల్లు మా నయనవారిజకేసరదీప్తి మొమ్ములై
మచ్చ చరస్మభుగ్రతము మాహృదయేశ్వర! కోపుగంబమా
చిచ్చులు తేనియలు జిమ్మన లేచిన ధాయ్య ప్రభూ!

సీ. ఓయి హృషీకేశ! దోయిలింతుము నీకు
శార్ఙ్గధనూరాజ! స్వాగతంబు
అబ్జగర్భ! నీకుఁ బాదాభివందనములు
వారిసంటిమన్నీఁడ! యంజలి యిది

సంకర్షణా! నమస్కారాలు నమస్సులు నీకుఁ
గార్ష్ణకోత్తమ! నీకుఁ గై మొగుడ్పు
మధుసూదనా ! నీకు మంత్రపుష్పము లివ్వి
యద్భుతధనువ! జోహారు నీకు

ఎన్న డెఱుఁగని దర్శనం బిచ్చినారు
తొలిమునిబుజమ్ముపై నొప్పె తొలిధనుస్సు
తొలిమహాసుకృతంబులు తోఁచినట్లు
మరకతశిలాక యిది యిద్ది మణిశిలాక

సీ. యాగసంరక్షుఁడీయొగురుమూర్తి యీ
తొలిబ్రహ్మచారి యుద్భవత వచ్చె
మునిరూపమంది యీ మొదటివేలుపుదిట్ట
వైకుంఠరాజ్యమ్ము వదలివచ్చె
ఈ శ్రీశమూర్తి యాదృతశివాకృతి మౌని
వరమహాలంకారి యరుగుదెంచె
ధర్మంబునే చంకతాళిగాఁ గొని స్వామి
యెడఁద మహాలక్ష్మి నడుపుఁగాంచె

శ్రీవికుంఠమహానగరీమరకత
నిభృతకుడ్యాంశువులఁ దననీడఁ జూచి
యిప్పు డీ స్వామి తన్నుఁ దా నెఱుఁగఁగలఁడో
యెఱుఁగఁజాలఁడో యనురూప మొసక మెసఁగె

సీ. అసురమారీకేలిపిశునమై తోఁపారెఁ
గర్భక్రియలు రెండుఁ గలసినట్లు
అభయహస్తపద్మానాకృతిం జనె ధను
స్సధికహస్తమువోలె నందగించి
బ్రాహ్మణక్షత్రధర్మప్రగస్వరాశ్రయ
క్రమ మొప్పె మనిభుజాగతధనుస్సు
సంకల్పసహితభాస్వత్సచ్చిదానంద
మధుబోధకళవోలె మలఁగె మూర్తి

హరిశ్చనుఃఖండసహితమై యవనికి డిగె
నవశేబలరోచి ప్రాగ్గగనంపుముక్క
యని సనాత్రధా దివిషత్సహస్రముల న
వీననుతిసహస్రంబు లావిష్కరించె

ఉ. దేవత లట్లు సన్నుతజగత్పతి వారిజనాభు స్తోత్రసం
భావన చేసి చేసి తమబాధలు జ్ఞప్తికి వచ్చి దైన్యదు
ర్వీవికలాత్ములై త్రిజగతీపతిఁ గాంచిరి బాష్పనేత్రులై
తీవలు పూలుగాఁ ద్రిజగతీపతియైనఁ ద్రిసహస్రనేత్రముల్

క. త్రిసహస్రనేత్రములలో
ని సిలుగు లెసఁకెక్క రెండునేత్రములందుఁ
మసల దివిషదీశుఁడు సా
రసగర్భునివంకఁ బొంగురాఁ గనుఁగొనియెఁ

క. తల కదలలేదు కన్నులు
చలింపలే దమరపతికి జలజాసనుఁ డా
వెలుఁగు లొలయు దారులలోఁ
దెలిసెను దొలిమునికిఁ దెలుప దేవతలిడుమల్

గీ. జలజనాభుని నాభిదేశంబుఁ జూచి
కేల్మొగిడ్చి విధాతృండు కేశవుని ము
ఖంబుఁ జూచి దేవతలముఖంబులు గని
యింకుఁ గాంచుచు మునితోడ నిట్టుల నియె

క. ప్రభు నన్నుఁ జెప్పు మనెదరు
ఋభవులు దశశంధరాధరీకృతతేజో
విభవులు దినదినగండము
విభు! నూఱేఁడ్లాయు వయ్యో వీరల బ్రికుమల్

చ. వరము లొసంగకుండినఁ దపస్సులు చేయరు చేసిరేని గా
పురుషులకుఁ వరా లొసఁగఁబోమని చెప్పఁగలేదు దానఁ గా
పురుషులయందు వానిఫలముల్ విపరీతములోఁ దపస్సులన్
వరములు దైత్యులీ వరుసస్వర్గసముచ్ఛ్రయకృచ్ఛ్రతాప్తియొంగి

గీ. అనఁ దురాపాట్లు కలిపించుకొని తపములు
చేయనచ్చును వరములు నీయనచ్చు
నీ యనదరక్కసుల కది యెంతసేప
టికిని స్వర్గముపైఁజూపఁ బోలు యనంత!

ఉ. ఇప్పుడఁటంచుఁ గాదుగని యెప్పటికిఁ స్మృతినుండిపోద నా
కుప్పెనగాలి కూడిపడెనో యన స్వర్గపురీక వాటముల్
త్రుప్పుగఁ జేతిక త్తిపిడితోఁ బెడతోఁసి సుధర్మఁ జొచ్చి వాఁ
డప్పుడు చేసినట్టిదగు నల్లరి చూడపలెఁ గ్రవిక్రమా!

ఉ. రేపులు మాపులుఁ శివునినృత్యము జూచిన తెల్సియంతయుఁ
జూపుచు నిల్చు నా వెగటుచొక్కులనుఁ సురలోకనాథప
త్నీ! పదిమోములఁ బదిరకంబుల నవ్వులుఁ గాంచి నాకహో
కోపముగాదు నవ్వ నొనఁగూడదు వింతమృగాకృతిఁ జనన్

చ. అపుడపుడే క్రుధాపరిధినై పదిమూపులు క్రుంగునట్లు వ
క్రపుఁబిడికట్టఁజే వికటచంక్రమణంబులఁ జావమోది చొ
క్కపుఁబన దించి యుండెదను గాని వరంబులుఁ జేతిలావు సం
ద్రపుఁబాలిమేరలై పయికిరాఁజను పొంగుల నడ్డుకట్టెడిఁ

ఉ. ఎవ్వరికాలిగోటికి సహింపరు సామ్యము రాఁ సాంగనల్
గ్రొవ్వున నట్టి యచ్చరలఁగొంచుఁజనఁ దనయూడిగంబుకై
జివ్వున లాగు ప్రాణములు శ్రీప్రమదామణితోడఁబుట్టువుల్
త్రైవ్వినసంపదఁ బోలసుదిండులయిండులఁ గాంతివాయఁగఁ

ఉ. ఆ నరమాంసభోక్తలు నహు! యొక నాగరకంపుజాతియై
హానికి సంటుత్రొక్కుట యటంచును బెట్టి యదేమొగాని సం
తానపుఁ జెట్టునఁ వితిచినారు ఎటీఁ దిన మేఁతయైననుఁ
లేనిది బక్కచిక్కసదిలే తెఅగటుల గిడ్డిల్లియఁ

ఉ. అన్నిటి కేమిగాని వనజాక్ష! వరంబు లొసఁగె వేఫ యు
న్నన్నులు పెద్దరాక్షసు లజయ్యులె యీటకు నోర్వ నారిఁగా
బిన్నయు వచ్చి నా నొసట బెట్టునటే యడిదంబు మొన్ననో
నిన్ననొ తాఁ గనుల్ తెఅచెనే మతి నా డును నిద్రజిత్తలే!౨౨

ఉ. ఈ మహి యేరుపడ్డమొద లెందఱు శే రిసుగుల్ మఱేమి వీఁ
డే మొదలా! పురాతనముచిన్మృత్తులకన్నను వెల్లఁ బెట్టినాఁ
డా మును గల్గువారన మహాభుజదర్పితశౌర్యవృత్తు లీ
గ్రామణియో ప్రతిష్ఠకయికాదు జయించుట సంపదా ప్తికై

సీ. మయశిల్పభాక్కున్ధర్మ్మమహానటశిలా
ప్రతిమలు లంకకుఁ బయనమయ్యె
హరినీలకృతము లై నట్టి సీ ప్రతిమలు
చెవులును ముక్కులుఁ జెక్కఁబడియె
వెల్లేను మునుకలు వెట్టు జాహ్నవి మడు
గులు చేపలను బట్ట గుంటలయ్యె
అమ్మ పూజాగృహ మన్మసుగన్యము ధూమ
పానమ్ము సేసెఁడు కోనయయ్యె

ఒక్కనాఁడు మాన్మథోత్సవాకృతు లచ్చ
రలను గాంచినంత రామ! రామ!
వెడలుచుండు నాకు వేయియు రెండు క
న్నీటిబొట్లు నిమిసనిమిసమునకు

ఉ. తుంచినపూలతో లతలతోఁ గలవాసిన నందనంబు పో
నించము మాటదక్క దటు లేగినన్నైనను మాదుమాట య
ట్లుంచు తపఃప్రభావగలితోర్ములు హూనులు పోయినఁ సరే
వంచన వెక్కిరింపుఁ బడి వచ్చినజాలును బ్రాణ ముండినఁ

ఉ. ఎమ్మెలు కానిపింపఁ దొలియెమ్మెలు నేపులు కొల్ల వోవఁగాఁ
గొమ్మలు తిర్గు నయ్యసుకకోటిదయఁ సుగలోకభోగపు
మున్మరమంతయుఁ నదలిపోయియుఁ బేగునయందు మూడులో
కమ్ములరాజటన్నది యొకండె త్యజించదు శార్జభీకరా!

శా. ఏచేతుల్ భవదగ్రిజాతుఁడయి నే నెత్తఁ బథిశ్రాంతిపో
బ్రాచీనామరలోకనాయకు త్రుటత్పాదంబులం దిప్పుడుఁ
దోఁచుంబో యవియే కరంబులయి నీతోఁబాటుగా యజ్ఞ వే
ళాచంచద్ధవి నందుకొమ్మనెదో వేళాళిమా శ్రీహరీ!

క. ఈ చేత యజ్ఞ భాగము
నా చేతను గాదు కొనఁగ నా తమ్ముఁడ నీ
వా చెనటి రక్కసుతలల్
రా చెద నని మాటయిమ్ము రాజీవాక్షా!

న. లేకున్న నేను యజ్ఞ భాగమ్మి గ్రహించుట లేదన

శా. అద్దేవుఁ సురనాథు నగ్నియనె దేవా! సర్వహోమంబు ని
న్నుద్దేశించియ చేయఁగాఁబడును నీ వోహో! హవిర్భాగముల్
వద్దన్న మతి యేరికిం గలుగునో నా యంసు వేల్వంగ ని
న్నుద్దేశింపఁగఁ గేవుండయినఁ దా నొందుఁ హవిర్భాగముల్

ఉ. ఇత్తురొకో హవిస్సులు మహీసురు లింకను దైత్యకోటికిఁ
మెత్తురొకో బుగర్థములు మెల్చి పిశాచుల శ్రౌతసూత్రముల్
కొత్తలు పుట్టునో మఱియుఁ గ్రొత్తలు పుట్టఁగయున్నె ధర్మముల్
తుత్తుమురైన వానియెదఁ దోఁచదుగా కది యింత తోఁచినఁ

ఉ. ఇయ్యొకయూహ పుట్టు నని యియ్యది పుట్టద టంచు నున్నదే!
యయ్యసురేశ్వరేశుని హృదంతరమందున వాఁడు వాఁడుగా
దయ్యము పద్మనాభుని పరిధానపుమూర్తిని సూరిదేవునిఁ
గొయ్యనఁ బంపమైఁ బనులకుఁ నియమింపఁగ నేను లెక్కయే!

సీ. అతనిగేహము లేమి యీ పురంబున నెల్ల
నధమసేవకుఁ డయ్యో నగ్ని యనఁగఁ
జనురు వత్తియు లేక జ్వలియింపనలె దివ్వె
తెలిబూదితో నుండవలయుఁ బోయ్యి
యొగి దయవచ్చిన నొకతడికట్టె యం
టింతు రంటింపరు పంతగాండ్రు
రాఁజాదునో నేను రాఁజనో తడికట్టెఁ
దడికట్టెయును లేక తప్పనపుడు
మరల నందునఁ దక్కువ యుండుటయును
పనట నెక్కువ మండుట పనికిరాదు
మనసుతోడ నా యంత నే మండవలయు
నంతలోన నా యంత నే నారవలయు

క. నా కొకఁడే ధైర్యము పతి
లోకేశుఁడు తిగ్మరోచి లోకున కాఁగా
నా కేమి దిగులుఁ బోనీ
లే! కానిమ్మని యొకండె వృత్రధ్వంసీ !

ఉ. అంతట దక్షిణేశుఁ డను నంబుజనాభ! విచిత్రమైన నృ
త్తాంతము నాది నేను యము డౌటయు నాకు యముండు రావణుం
డింతకు దక్షిణేశుఁడను నేర్పు దళాస్యుఁడొ చెప్పలేను పా
ణాంతకమౌ నిరర్థకదిశాధిపతిత్వము లేల మా కిటన్

శా. పాశీనామరులందు నే వురుగుఁ జెప్పఁ జూడఁగారాక చా
నే చారా దొకవేళఁ జిచ్చినను బోనే పోవఁగారాదు మే
మా చోటీశ్వరలోక మేగెదరు వా రాహా! పరిభ్రష్టధ
ర్మాచారుల్ బహుపాపకర్మనిరతుల్ పారిభ్రహింసాకృతుల్

క. అది కాదుగాని గానఁగ
మొదలిచిరుసు లెల్ల దించెఁబో యర్జునుఁ డా
యదరిపడిపోవు చెంతయు
నది యెప్పటి కపుడె కొత్త యంభోజాక్షా !

గీ. అన నిబుధి యంతదూర మేలయ్య యేమి యు
మేశుతో నుట్టికట్టి యూరేగు నితఁడు
అతఁడె తనగిరి నెక్కఁ జొత్తెనపుడు కాలి
బొటనవ్రే లొక్కటఁగాఁ గనుల్ మిటకరించె

క. అన వాయుదేవుఁ డిట్లనెఁ
దనచంకను నితికి యింద్రతనయుఁడు వీనిన్
వనధుల నేడిట మునుఁగక
దనయూపిరి యాడమికిని నను దండించెన్

క. నే నైదువిధము లందన్
బ్రాణుల దేహంబులందు మసలుచునుగదా !
దానవులమై నెచట నే
నేనో నేనే యెఱుంగనేరను శౌరీ!

ఉ. ఊపిరి యూడకుండఁ దినుచుండుకు త్రోవుచునుండు రంతఁ దా
నై పృథివీపదార్థము దయఁ దన పూర్ణతరాణుసృష్టి
ధీపథముం దొసంగి వెలితిఁ జొటనిచ్చును నన్ను లేనిచో
నూపిరి యూడకుండుట పరిహా! దనుజాళికి నాకొ చెప్పవే !

సీ. సౌధాంతరాంతరస్థలి నేను వీవఁగా
వలెఁ జల్లఁగా వీవలయు నందుఁ
గడలియొడ్డునఁ జల్లఁగా వీవఁగా రాదు
వలసిన స్తంభింపవలయు నేను
నన్ను గుంపింతురు నవయంత్రముల వని
రాల్పాత తెవులు నా రాపిడంచు
మైరేయపానోష్ణమానినీముఖవాయు
వులు తాపివలయు శీతలత వలయు

దానవులకడఁ గ త్తెఱఁగొని పోక
చందమగు నేను బ్రాణాలు జవుకజవుకు
గాఁగఁ దప్పించుకొని తిరుగంగ నొదుఁ
గాక నా కొక్కచో నుండఁగా వలంతెకి?

క. మధుసూదన! నేను నుప
ర్యుధుఁడును దేవతల మరుట పోయి పదార్థ
పరిథ మిగిలినాము జ్ఞానాం
బుధిఁ దర్కము మునుగుపాకమునఁ బడి యచటన్

క. ఇటు వేదములను జదివెద
రటులు బృహస్పతిమతంబు నగ్గింతురు నొ
క్కట వారిఁ బట్టనమ్మని
చిటారుకొ మ్మెక్కి, నారు శ్రీదర్పితుఁడై

భా. ఆ సిద్ధాంతము లేమిచెప్పుదు నారీ ! యన్యాంగనాకర్షణ
వ్యాసంగోత్కుల వారు నూహ్యబుధులై యీయీములన్ నిల్పువ
న్యాసీనుల్ చని రెచ్చిపోదురు స్మృతిన్యాయాదికగ్రంథముల్
రాసుల్ తంపటవెట్టి మానులఁ బవిత్రగ్రాహులన్ దాఁచుచున్

క. వలదనినవారు పెండిలి
వలదని తా మాడకుండ వదలుదురో బి
డ్డలఁ గన మానుదురో వా
రలనుం బెంచరొ తమంత రక్తుస్సులుగా !

ముఖ్యాక్షరి.

ఒక నాఁడు గౌతము నాశ్రమోద్యాన మొనరంగఁ గాల్చి
ఒక నాఁ డగస్త్యహోమార్చి యుప్పని యూఁది చల్లార్చి
ఒక నాఁడు గాధేయు వహ్ని యుముకలో నుమిసి నెత్తురులు
మకిలియూ నెఱచియు నించి మత్తిలి మంకు రాక్షసులు

గీ. తల్లి చెవులను దెగ్గించెడు దట్టనకును
బిన్న తల్లి చెవుల్ సన్న బీరపూలు
అక్కట కుబేరునకు మొదల్ దిక్కు లేదు
ఇంక మామాట యనవలెనే ముకుంద!

ఉ. వాఁ డఖలాశలక్ష మెలఁగువాఁడయి యొక్కరు నేమరించి కొ
వ్వాఁడితనంబు పేర్చి తన పత్తనవీధిక నిల్పి నల్దిశల్
మూఁడగఁ జేయు నంతి నయిమూలలు మూఁడఁగఁ జేయుఁ గేశవా!
నేఁడని యెల్లి యం చసుర నేర్చినదానికి నంతమున్నదే ?

మ. అఖలప్రాణిశరీరదేశములయం దానాభిమార్గంబు నే
నఖశేఖా! చరియింతుఁగాన దనుజోహల్ నన్నుఁ బోలెఁ జతు
ర్ముఖుఁడుఁ నేరఁ డెఱుంగ నయ్యవి క్రియారూపంబులం దాల్చెనా
నఖిభూతంబులఁ దేలిపోవును జగన్నాశంబు సర్వేశ్వరా!

మ. అనిశఁ బ్రహ్మయు నే నెఱుంగుదును గాదా వాయుభట్టారకా !
నను నిందించెదు నేనుగాని దనుసంతానంబు మీ మాలిన
ర్తనరేఖావిధురాత్ము లౌటకును జింతం జూరనోపి తత్తప
స్సున కే నీయనుబో వరంబు లనఁగాఁ జూ డింత వీ లున్నదే?

చ. నిజమున కొక్కమాట నళినీదళనాభ! నురారి యింక నా
ప్రజ వొనరించు దుండగపు రాపిడు లోర్వఁగలేరు తండ్రి! యీఁ
బ్రజవనతద్వధాధ్వగ ముపాయ ముకం జది సన్నిధత్తమై
యజితు లనంగనా నసురులందున నిచ్చె వరంబు వేళనే ౬౨

ము. అవలేపపరిదూషి తాత్మూలయి యభ్యర్థించుచో దేవదా
నవగంధర్వపిశాచయక్షకృతమైనన్ జావు లేకుండ మా
నవులన్ వానరులన్ వచింప రదిగానన్ నేటి కీ భూమిభృ
త్సవమున్ దగ్ధ కార్యకారణయుగీసంబంధ మేపారెడిన్

క. అద్దా యన్న పరిశంసా
విద్ధంబై సురముఖాళి వినుతంబయ్యెన్
వృద్ధశివసుఁడు తాతా!
బుద్ధిజనీ! నిన్ను నేను బూజింతు విధీ!

ఉ. మేరలు దాఁటియున్ బిసప మేలిమి యూఁదిన చిన్న మెత్తు బం
గారము తొల్త నీ కడుపు కాదని యింకొకఁ డొట్లు కల్లు బం
గారపు టూహయే కలుఁగుగాదఁటె! శార్జి జనింపఁగాక యీ
ధారణినేత కాశరవధ పరిధాన విధానమూర్తియై

శా. స్వామీ! నీ వొకరుండు సప్తజగతిసామ్రాజ్యకృత్యపరి
నామాత్యుండవు బింబితం బఖలవృత్తాంతంబు నీ నీవే
యే మూలన్ మతి యేది యేది చనుసివే నేర్తు వన్నింట ధీ
సామగ్రిన్ ముడివెట్ట నిప్పుడు సమస్తం బేనునుం జూచెదన్

సీ. ఇందుకటయ్య సామీ! సృష్టి చేసితి
మాయావిదుల శూరమణుల వాయు
వేగవంతుల మహావిష్ణుతుల్యపరాక్రి
ముల నుపాయజ్ఞుల బుద్ధిమంతు
లను నసంఖ్యాలను నయజ్ఞుల మహోప
ఘనుల నస్త్ర ప్రయోగకుశలులను
గీశపుంగవులను గిన్నరీ వానరీ
విద్యాధరీ గర్భవీధులందు

యజ్ఞపన్నగకన్యలయందు సర్వ
దేవతల యంశములు పెట్టి యో విరించి!
యగు శతానందుఁ డీవుగా నగుదొ లేదో
యాశ్రితులము శతానందు లైతి మేము

మ. అనినఁ బ్రహ్మ త్రివిక్రముఁ గని యయోధ్యానాథుగర్భంబునం
దున జన్మింపుము తండ్రి! యీయవనినాథుం డన్న నా కశ్యపుం
డును దీపేయగుఁ దల్లి యయ్యదితి దీటుంబొందుఁ గౌసల్యతో
నినుఁ గాంక్షింతుము నూత్నమాధవతమాణిక్యాకృతిం జూడఁగఁ

క. ఒక్కొక రూపంబున నీ
వొక్కొక వెలుకు సవరింతు వొగిఁ గాగ్యవిధా
ధిక్కి కి పోనీ! సృజనఁ
జక్కదనము నేర్తు నీదు సవరింపులలో

ఉ. నీ యవతారముల్ గని గణించితిఁ గ్రొత్తలు మత్స్యకూర్మసిం
హాయుతపోతినర్ణ్ముఖమై చను సృష్టుల గాజపుత్రికుం
డై యెటులుందువో మెయి వహించిన నైదగుభూతముల్ మతే
యే యరనంబడిం గినలయించునో నీదెసఁ జూడఁగోరెదన్

క. అన లేఖర్షభుఁ డిట్లనె
నినుఁ జూతుము సాగసుపంట నేల కొరగు చి
క్కని చక్కని రాకొమరుని
సునిశితశరహతుల రిపులఁ జూతుమును హరీ!

శా. పాపాణాకృతులైన రాక్షసుల గ్రీవాదేశదంభోళియై
దోషాచారుల నిత్యపానసజలాంధ్రప్రపూకంపమై
రోపావిష్కృతమూర్తి మద్దనుజజత్రుక్షోణికుద్దాలమై
వేషం బూహ్మవినిస్సరద్విధుర మావేశింపవే శ్రీహరీ!

శా. స్వామీ! సాగరకన్యకాకరతలస్పర్శాత్తకోమాంచసు
శ్రీమచ్చిక్కణమూర్తి! నీతనువు శోషిల్లంగ రాకుండ రా
జై ముందేగిన వెంట వచ్చి దనుజప్రాణంబులఁ యుద్ధవే
ళామార్తాండులు రాచిపెట్టెదరు గోలాంగూలయూథోత్తములో

వ. అనిన దేవేంద్రునితో సురగురుం డిట్లనియె

క. మతి నీ తనయుఁడు వాలి వ
గతిను బిలుకుమార్చు బాహుగర్వి స్వయముగా
నుతియ తదామనుజాచ్యుతు
నెఱుఁగునె? కన్నాకలంచు నెఱుఁగునఁ? హరికిఁ

ఉ. అతఁడు కిరాజ్యవిభవాతిశయంబునఁ బ్రాణగొడ్డముల్
సేఁతలు సేసెడిక వెదకుఁ జివ్వలె నిచ్చలు పైని దానవుం
డాతనికోడె నిప్పుడతఁ డైచనుదెంచి సమాశ్రయించినఁ
జేత ముదాత్తభావమదశీలముమై దనుజాగ్రహించెడుఁ

గీ. వాలి చెప్పు సేఁతలలోనివారు కీశ
యూథపతు లగదటును నిప్పుడుఱుకు ముఱుకు
మంచు హరి దించి పైని సాయంబు సేయ
లేక కైమోడ్పు వెట్టిన లేదు ఫలము

మ. అరికంఠాంతరనాళశైవలగజం బంభోజపత్రాక్షుఁ డా
శరులఁ దా నొకత్రోవ యేటికిఁ యథేష్టంబై విదారించు లా
వరి వా రొదురు కారు దానవపతిప్రాణంబులఁ దోడుదా
గరలేకుండఁగ సాగఁగొట్టుతనువుఁ గైకొంట యిక్కంబగుఁ

శా. శోచిష్కేశుఁడు మీరుచెప్పిన మహాసూక్తుల్ యథార్థంబులో
నాచార్యుఁడయినఁ మఱొండుగలదా యోగీంద్రుఁడుసుగ్రీవునఁ
ద్రోచెఁ రాజ్యమునుండి వాలి సెడినఁ దోడౌను సుగ్రీవుఁ డో
హో! చండాద్భుతశీలి వాలి కితఁ డీడో యందు రే నైనచో

ఉ. ఆవల నేస్తమై భటుఁడునై ద్రుముదారును మంత్రి యౌచు సు
గ్రీవుని గొల్చియుండుఁగద కేసరిజేత్రిము పండు పంటయౌ
పావని యాతఁడొక్కరుఁడు షట్టగఁబగ్గము లేని జోదు శౌ
ర్యావధి కోటియూథపతు లాతని కొక్కనికిఁ సమానమేఁ

క. ఒకవంద వాలిమేఘు
ప్రకరములకుఁ బవనుఁడైన పవనసుతుఁడు త
ప్పక మనలఁజేరు దానవ
నికారమున బ్రహ్మచర్యనిష్ఠుఁడు ప్రభువై

భూసుతము.

ఆఁకలేకయ యపాంపతి నైనను దాఁటుఁ
దోఁకచిచ్చనఁగ రక్కసితుంగ దహించుఁ
వీఁక యీదృశము లోకము వీరుల కెల్లఁ
జోఁక యీతనికి నంజనసూనున కెందుఁ

క. ఆ కపిపరమేశ్వరుఁ డ
స్తోకమనీషాప్రమోద శుద్ధమతి నవ
వ్యాకరణవేత్త మోహో
శోకాన్వేషణుఁ డధీతిచూడామణియున్

క. పవనునకుఁ గినుక కలుగఁ గ
యవని నెవరికైన సుతుల యశోభాగ్యం
బు వినఁగ మోదము గ్రొం
బవను నుఱుకు హనుమ వేగపటిమలయందున్

ఉ. పావని వైనతేయుఁడు జనంబున మూర్తిని మేరుపర్వతం
బావలియా తదున్నతులలైన రణ మాడుదురే సపత్నులం
చావలఁ బాణి మాసపడ నైన కాదా! త్రివేళల మద
ర్చావిధిబుద్ధి యా హనుమ సత్త్వము తేజము నే నెఱుంగుదున్

క. వాలి దశకంఠు భీతిని
జాల రెటులఁ దిరుగఁదీయ ఱొ త్తికిశోర
శ్రీలలితాచ్యుతమూర్తిని
నేలా యెఱుఁగఁడు తపస్వి హృత్కమలమునన్

చ. హనుమను నగ్నిదేవుఁ డిటు లాడుచునుండఁగ నాదిమానసే
ద్రనిబిడకాంతులుం బయికిరా నఱగన్నుల నప్పళించు స్వా
మి నిభృతపద్మమం దురల మెత్తనిభూతి మలంచి యూర్పు బి
గ్గన సఱియంగఁబట్టి పయికావిని లాగు నుగోవృతంబుగన్

మ. అన నింద్రుం డను నాంజనేయుఁడు సరే యీ కీసులన్ బద్మలో
చను సేవింపకపోవ రందఱు సురాంశప్రోద్భవుల్ గాన బు
ద్ధిని వక్రత్వము పొంద రీ గురుని నర్థిన్వాంశమా తారుఁడున్
మనపట్టంబునఁ జేరు సాగరుసామ·న్యాత్తధీశక్తియున్

వ అంత వరుఁడు డిట్లనియె ధనుసనకుమారుఁడు శ్రీమంతుఁడు గంధ
మాదనుఁడును విశ్వకర్మసుతుండు శిల్పవిద్యాపారంగతుఁడు నళుఁ
డును బానకునితనూభవుండు సుషేణుసదృశపరిభుఁడు యశస్తేజో
వీర్యాతిరిక్త సర్వకీసుండు శ్రీమంతుండైన నీలుండును నశ్వినుల

పుత్త్రులు సౌందర్యాదివిశవంతులు మైందద్వివిదులును బర్జన్యుని
యంశజుండు మహాబలుండు శరభుండును మనసుఁబుట్టిన
యనిన నింద్రుండు

క. నీ కొడుకు సుషేణుని మతి
కొలఁది వేలా యతండు గంధకరిక రా
స్ఫోకభుజాదళితపరా
సీకిని యూతఁడును మనలనే వరియించుఁ

ఉ. ఇంకను నప్రమేయబలు లెందఱో కీశపతుల్ గలారు వా
రంకెయు రాయు వాలికి నహంకృతిశాలులు వారిఁజేసి యా
తంకము కలుటఁ జనపదస్థులు రక్కసు లంతసంతతో
బొంకము తగి యొడుకొనిపోదురు ఘర్ష్ణమున్ఫవేళల

సీ. మేరుమందరపర్వతోపమపుష్పాంతు
లిచ్ఛాసురూపరూపాచ్ఛబలులు
హర్యక్షశార్దూలహరిదిగ్వోచ్ఛండు
లుపలపాదపకృతయోధనులును
దంష్ట్రానఖాయుధుల్ దారుణాస్త్రనిశాత
దులును యుద్ధాభిలాషులును ఘనులు
తమ జనికర్దేవతారూపవేషప
రాక్రమసాదృశ్యరంజితాకృ
తులు మహావానరులు నసంఖ్యులు గలారు
ఒక్కఁడొక్కఁడు నెదురైన రక్కసులను
ముక్కలుగఁ జేసి దొక్కలు వక్కలించి
విసిచి ప్రోవులు పెట్టి కవ్వించుఁ బెలుల

సీ. కదలింతురు నగేంద్రఘనమూలగండముల్
భేదింతురు పురాణవృక్షవితతి
త్రోభపెట్టెదరు నకూపారవార్నిధిఁ
జిల్చివేయుదురును క్షీతితలంబు
దూమికెద రుద్రబ్రహ్మోత్తుంగపాథోరాశిఁ
జొత్తు రాకాశంపుఁ జారులందు

పట్టుదు రంభోదపటలి భాసాకృష్టి
గ్రుద్దిచంపుదురు దిక్కుంభివితతి

ఆ దళద్దుష్టలీ సింహనాదములకు
భ్రమితమై నేలఁబడు విహంగమలగములు
ప్లవగనాథులు స్వప్రతాపప్రతాపి
తార్చిరుద్దామతేజోనుహోప్తసులు

క. వాలి యిఁసుతుఁడు నళుఁడును
నీలుఁడు హనుమంతుఁడును సనీనిపతు లు
ద్వేలచరు లఖలగోలా
గూలోత్తము లైదుగురను గొలుతురు భటులై

గీ. వాలి రాజును మతి యువరాజు నినకు
మారుఁడును దక్కుమువ్వురు మంత్రు లయ్యు
వాలి సుగ్రీవుఁ డలుముటవలన నూఱు
లక్ష లగు కీశసేన చీలంగఁబడియె

ఉ. కొందలు ఋష్యమూకధరకూటములందున నస్యభూమిభృ
త్కందరపాళిఁ గొందలు సుఖంబున నుండ్రు వలీముఖుల్ గుహా
బిందచరన్నగేంద్రశిలలీద్విపవన్యలులాయమర్దనా
సక్తిందకోచితోరుపదఘట్టనచండమహోట్టహాసులై

ఉ. వీరలుగాక విస్మయత వేల్పులపెద్దయు నావులించు ధా
టీరభసంపుబిడ్డఁడు కడింది మగండు త్రివిక్రమప్రభా
వారభటీప్రభాసణహ మప్పుడు మోసెను ఋక్షనాథునీ
ఘోరుఁడు జాంబవంతుఁడును గూడియవచ్చు బ్లనంగసైన్యమున్

క. ఇటు హనుమ జాంబవంతు
డటు నిద్దరు నిద్ద రొక్కఁ డితిజచమూ
ఘటల మృగరాజు లటు నిటి
కటపెట్టును రొరసి యొరసి కదిసి యిరుదెసన్ ౮౯

ఉ. ఈ చమువుల్ చమూపతులఁ నేటికినాఁజను శౌరివిక్రమం
బీ చమువుల్ చమూపతులఁ నేచన రాచిన మాచికాయగాఁ
బూచిన నాలఁకపూఁతివలెఁ బుప్పొడి బాలి హరింత్రు దానవుల్
కాచవిచిత్రగోళములు గాక స్వయంప్రభ కల్గునే యటన్

క. ఇందున శంకాపంకం
బింగుపగింజంతలేద యీశ్వర ! భూభృ
న్మందిరము సీము శైశవ
సౌందర్యపు వెలుఁగుగాఁ బ్రసాదింపఁగదే !

ఉ. అందఱు నిద్రఁబోవునపు డాత్మపతీ! నినుఁదెంచి దంతులుం
బొందుచు నెత్తుకొందుమును ముద్దిడుకొందుమువాయొడల్ నినుఁ
జెందియు నకటా! వినతిచే సరిపోయిన దెన్నఁడేనిఁ నీ
యందము కన్నులఁ దనులు నాస్యము ముద్దిడ నోచుకొంటిమే?

క. ఇపు డెంచిన దానవులన్
గృపఁగలవాఁడే విచిత్రకేళిఁజుమా
వపువుఁగల విన్నిఁ గన్నులఁ
గపురారతిఁజూమ్మ గాఁగ గ్రిచ్చుకొనుమీ!

క. అనిసంత ననంతాద్భుత
నినాదములు విబుధకంఠనిస్రుతి విన్నుల్
చనిసంత, దనం తాకా
శసదీభంగోర్మిలాస్యసంపద గలిగెన్

క. సితపుండరీకకన్యక
యతనుజ్యావల్లీరవము నాస్వాదింపన్
జతరేక విడులు గతి వి
స్తృతిఁ బొందెను భార్గవదృష్టి శ్రీపతియఱుల్

క. కోపపునికనులు లీలా
శైశవమాధుర్య నిభృతశాంతచ్ఛవులై
కోసల శోణచ్ఛవిమ
త్పేశలములు గాఁగ విధి పవిత్రాత్ముండై

శా. ప్రాణాయామము బూని యంతట నమోవాకంబు లర్పించి నీ
రాణుల్ జోతలుపెట్టుచున్ నిలువ నోపద్మాక్ష! యోశౌరి! యో
వేణీభూతసమస్తబుద్ధివిభవా! విష్ణూ! స్వయంభూ! జగ
త్ప్రాణీభూతనవాంకురాదినవతా శ్రీమంజుబీజాకృతీ!

సీ. అశ్వమేధంబు నీ వా పుత్రకామేష్టి
సవనాగ్రంబులు నీవ తండ్రి!
యగ్నిహోత్రంబున నావిర్భవించిన
సాద ప్రజాపతిపురుషుండ వీవ
పాయసంబును నీవ పాయసంబందుఁ బ్ర
విష్టమా తొలినాఁటివెలుఁగ వీవ
దశరథరాజుకాంతల మువ్వురకును గ
ర్భంబులం దుండు పిండంబ వీవ

రంగురంగుల నడచెడి రాజ వీవ
పంక్తికంధరకంధరాపాటనప్ర
చండచండాంశుచంద్రని స్తంద్రనేత్ర
ముగ్ధలోకాభిరామరాముఁడవు నీవ

క. అర్థంబున నొకప్రభువై
యర్ధార్థంబున నొకండు నా యర్థము లెం
డర్థముల నిద్ధరిత్రిని
సార్థం బగుమన్న పాయసమునకుఁ బ్రణతుల్

ఉ. మళ్ళినయుంగతోఁ గొలకమారిన నిన్ను విరించి యెంచునో?
పాళ్ళుగఁ బంచి వేల్పుపడవాళ్ళు తలంతురొ? యంచు గుండెపై
వ్రేళ్ళుల రాచి బొడ్డు సవరించిన నన్నుఁ దలంచు నీకుఁ గై
కోళ్ళులు కేలుమోడుపులు కోసలరాట్సుతచంటిబిడ్డకున్

చ. శిశువులు సర్వసృష్టిగతజీవసమూహము నాకు నీకు నే
శిశువుకు నట్టి నిఁ శిశువుఁజేయు వికుంఠరమావిజేతకున్
దశరథభూమినేతకు సుతక్రతుహోతకుఁ దాతతాతకున్
ప్రణతులు దుఃఖభూతతతిపక్షమునఁ గయిమోడ్పుఁబట్టెదన్ ౧౦౧

మ. అనిన శ్రీహరికంఠనిర్గతములై యంభోదగర్జాభముల్
ధ్వనులుద్భూతములయ్యె మూఁడుదశలన్ స్వర్వ్యాయువుల్ భూనభ
గ్గినవై వారితపంక్తికంధరములై క్రీడత్తసాఖ్యంబులై
చను నా శార్ఙ్గభుజంగ మా దశల బుస్సల్ కొట్టునా మోర్యుగ్రత

మధ్యాక్కర.

దశరథధాత్రీశగర్భధాత్రి నందనుఁడనై పుట్టి
దశకంధరుని కంఠనాళదళనకృత్యంబు బేర్చి
దశసహస్రాబ్దముల్ ధరణి ధర్మసంధానంబుఁ జేసి
పరికమితాసురుఁడనై మీదు బాములు మాయంగఁ జేతు

మధ్యాక్కర.

అసలైన రక్కసుల్ వేర్చి యధికసురాళి మ్రింది౯ప
వెస పిన్నరక్కసుల్ పిన్నపిన్నలా వేల్పులమీఁదఁ
బ్రసరింతు తమబాహుపటిమ వార్వీరిఁబై చిన్నయెల్లఁ
గసిదీర మర్దింతు దైత్యకంఠసంఘాతంబు లురల

క. ఇదె యభయహస్తమని శ్రీ
సుదతీమస్తకాధరంబుసాంపులు మీఱఁ
బదనఖహస్తము నెత్తెను
దిదశులు యాశాపతాకదీధితివోలెఁ

క. ఒక గాలిపెళ్ల రివ్వున,
జకితమ్మై వచ్చితాఁకి శార్ఙ్గము శంఖ
పరికటతాడనబాధా
ధికసంధ్యానము వెలార్చి దిక్కులు నింపెఁ

గీ. అమరకోటి ముఖాంతమ్ము లరుణకాంతి
మెదలి యాకాశ మెల్లఁ గిర్మీరితముగ
నందనము మఱలఁ జిగిర్చిన దన నెఱుపు
నలుపు రంగులుగాఁ దోరణాలు కట్టె

క. జీనముఖగళితసంస్తుతి
రావము లెసఁగఁ దశరథరాజాగ్నిశిఖా
రావము "లగ్నిముఖావై
దేవా"యను తెలివి గలుగఁ ధృష్టత నెసఁగఁన్

క. సర్వోజ్వలామాలల
హిరణ్యరేతసుఁడు చిటిలి యింధనము శిఖా
భరజిహ్వ చీలి మిన్నులు
పురపుర లేలిహ్యమానములుగా మొఱసెన్

చ. క్రమముగ దేవతావళిముఖస్తుతి సన్నగిలంగ నగ్నిసం
భ్రమరవముల్ మలంగెను సురల్ దిశలేగిన నాల్గుదిక్కులన్
సినుసిమలాడుకొంచు విరిసెన్ శిఖి లంతన చొచ్చె నగ్ని న
శ్రమమున నాగ్నిమూర్తిగఁ బ్రజాపతిపూరుషుఁ డుగ్రకోచియై

చ. జనపతి హవ్యమందునఁ బ్రజాపతిపూరుషుఁ డుంచె బాయసం
బును నలపూరుపోజ్వలసమున్నతతేజముఁ జేసి యెల్ల భూ
జనుల విలోచనంబులును జాలవు చూడఁగ నల్లసందుఁ గ
న్గొని చొఱఁబారెఁ గేశవుఁడునున్ బలిచేఁగల పాయసంబునన్

సీ. ప్రాపునకుఁగమిఁ బంటఁబట్టి నీళ్ళులఁ దివ్వ
కొనిపోవు నసుర వెనొకనిన మీను
శగధిలో మున్ను మంథర మాడఁ బైడిప్పఁ
గురుచేసిన చిన్ని కూర్మరాజు
హేమాక్షుఁ డను తుంగ నెగచి ముట్టియను బా
తాళంబు క్రుమ్మిన దట్టుపోతి
స్తంభంబున సకలాంతర్యామితకు సాక్ష్య
ముగఁ జీల్చి వెలలిన మృగవిభుండు

వితీచి వెరిగించుఁ దనసేర్పు వెలయ తృత
జాతీఁ బోకార్చి వెలయింపఁ జాలుటకును
బరశుధనువులతో మూర్తిపట్టు వెలుఁగు
జనపతికగ్ర్య మగు పాయసమునఁ జొచ్చె

సీ. క్షీరాబ్ధితరఁగలో శ్రీపయోధరములో
తొలిపాముపొలసులో దూఁగుశయ్య
చలువవెన్నెలచాలో మలయునెండలవాలో
యగ్గిమంటలడాలో నిగ్గుచూపు
పాఁమినుఁబలచివళ్లో బహుళిసృష్టి మొదళ్లో
యచ్చలెల్వికరళ్లో యసలుమూరి
తెఆగంట్లచూళికో దితిజాళిమోళికో
వట్టిన కేళికో వచ్చునటన

ఇల్లు వైకుంఠమందో మానీంద్రిహృదయ
మందో తనదహారాకాశమందో యైన
చిత్తు నానందమును మించు సత్లోకండు
జనపతికరస్థ మగు పాయసమునఁ జొచ్చి

అ. అంత నెల్లజనుల కనిమిషత్వము పోయి
మానవత్వ మల్ల మగిడినట్లు
తెప్పలార్చి చూడఁ గొప్పెర చేనొప్పు
రాజొకండె తోఁచెఁ దేజుప్రోవు

చ. మసలని భూమినేత ముఖమండలమం దొక నూత్నదీధితి
ప్రసరణ మొప్ప నాయన కరంబున నొప్పెడు దేవద త్తసా
యసము వెలుంగువాక లెదురై దరికొత్తెనో పుత్త్రినాంఛయఁ
గొసలను దేరి లేఁబిరుఁ గొన్నదో మాధవచిహ్న మొప్పఁగఁ

క. కర్మమున భూమిపతి పద
నమండలము హర్షకాంతి ననలుకొని సభా
కమలసువికాసితరణి సు
షమామనోజ్ఞాంశుభాకమంబుగఁ బొలిచెఁ

క. సంతోసపు మగ్నులయ్యా
సంతానము వెనుకనొత్తి చనుదెంచు తరం
గాంతరపరితోషితమై
యంతఃపుర మెల్ల వెల్లువయ్యెఁ డబకలై

ఉ. వెన్నెలతీవ లల్లుకొని వెట్టిన సందిరినాఁగ గాఁకొ
న్నన్నసుధాంశుదీధితులు పన్నిన ముగ్గులునాఁగఁ గొంబువుల్
కన్నులువిచ్చి వేసరసి కాచిన వెల్గులునా నరేందునిం
డ్లన్నియు హార్వరశ్మిపట మల్లె వెలుంగులు గుమ్మరించుచున్

గీ. ఱాలఱువులోఁ బూలు చేతులఁ జిమ్ముకొంచుఁ
గడకుఁ జేరంగఁజను నీతఁగాఁడువోలె
నెరుకయిన నవ్వు మొగముల యిటికటమున
రాజు నీఁదుచు నంతిపురంబుఁ జేరె

క. అంతఃపురమున భూపతి
సంతసమున నెనురువచ్చు శాంతకుఁ బ్రేమ
స్వాంతకుఁ గనత్కనన్నే
త్రాంతకుఁ దలఁగోడ మ్రొక్కినట్లుగ మ్రొక్కెన్

శా. అమ్మా! నీ వొకదైవమై వెలసినా వన్నిద్దమహస్సుందు నీ
వ మ్మానిన్ గొని వెంటవచ్చితివి పుత్రీవాత్సల్యకై నాకటం
చు మోన్మాదమ్మునెసంగఁ బట్టమహిషిం జూపోవ నీ విద్ధ కై
కొమ్మా! పాయసమంచు నర్ధ మొసఁగెన్ శ్రీనీశ్వరుం డామెకున్

క. ఏ యించుక యెడమైనను
బాయసమునందు హరియుఁ బరువెత్తునో నా
నాయమ దీక్షాప్రవతనిధి
పాయసమును బ్రేమమిగుల భక్షించె వెసన్

క. ప్రాశనసేసెదు త్వరలోఁ
గౌసల్యాధరము జార్చఁగా బాయసమున్
గాసంతఁ దుడుచుకొనఁగను
నాసుంతయుఁ దినఁగఁ దల్లి యనుమానించెన్

ఉ. అంతట రాజు శాంతమృదుహాసముఁ జేసెను శాంతఁ గాంచుచున్
శాంతియు మందహాసరుచిసంపదఁ జూపెను రాజఁ గాంచుచున్
ప్రాంతచరత్రిపాలవవి రాజితలోచనవారిజాత శ్రీ
కాంతవిభాసి నవ్వెనఁగ గాంచె మహాసతి తండ్రికూతులన్ ౧౨౮

ఉ. నవ్వుచు నేగె రాజు లలనానుమతియైన సుమిత్రమేడకున్
బువ్వలరాచబోడిఁ గనఁబోవక చేఁగలసాయసంబునం
దవ్వరవర్ణినీమణికి నగ్గము వేఱుగ నెన్నటించి పో
జవ్వన నూఁగుచిత్తమున సాగెను కేకయరాజపుత్రికై

క. అలచేఁ గలిగినదానన్
జలజాయతనేత్ర కొసఁగె సగము నిలేశుం
డలఘుతరగాఢనిష్ఠా
ప్రలుబ్ధ కైకేయి తినియెఁ బాయస మంతన్

క. మగిడి చనుదెంచి కనుగొని
జగతీపతియున్ సుమిత్ర జానా! నీకై
సగముంచితినే యదియును
మిగిలినయిదియున్ భుజింపుమీ యని యొసఁగన్

ఆ. పట్టమహిషి గౌరవప్రేమభాజన
మొదట నక్కఁగారు పిదప నేను
నారగింపవలయు ననఁ బతి యాయను
మున్నె యారగించె ననఁ నామె

శా. కౌసల్యాతనుజాతుఁడైన ప్రభువుక్ గారామమిత్రంబుగా
నై సేవించెడువాఁడు నా కపుపునం దావిర్భవింపంగ నే
నాసింతున్ భవదీయసత్కరుణచే నంచున్ మహాభక్తితో
బ్రాశించెన్ బరిపూతకల్మష సుమిత్రాదేవి తద్భాగముల్

ఉ. మువ్వురు తిన్న వైఖరులు మూఁడనిభంబులుగాఁగ నొప్పఁ డా
నవ్వసుధేశుఁ డూర్పులొలయున్ గ్రతుసీథికి నేఁగుదెంచినన్
బువ్వులు నక్షతల్ గలపిపోసి మహోన్నుల వేల్మి సాంతమై
నివ్వటిలంగఁ జేసెను మునిప్రవరుం డఖిలార్థవేదియై

ఉ. ఆ సరనాఘుఁడున్ మునివరాజ్ఞ మెయిన్ సహసాసమాప్త దీ
క్షౌనియముండునై స్వగృహసంగతి నేఁగె సభార్యుఁడై ద్విజుల్
మానులు సేవకావళియు మంత్రులు నాపయి యజ్ఞవాటికా
స్థానముఁ జక్కఁజూచి పెలుచన్ గృహమేగి రపేతిథారులై ౧౩౧

చ. జనకుఁడు రోమపాదుఁడును సాఖ్యము కేకయరాజు పుత్త్రీఁడఁ
మునిపతి ఋశ్యశృంగు డును భూపతిగేహము లేగి రల్లవా
రిని బరిచారకుల్ మతిఘుణీతమైఁ బరిచర్యలఁ వినూ
తనముగవచ్చువారల విధమ్మునఁ దన్పిరి ప్రత్యహమ్మునఁ

క. జనకుఁడు పతిదినమును దాఁ
జనెద ననఁగ రాజు తోపు చనవచ్చు ననఁ
దినదినము రోమపాదుఁడుఁ
జనెద ననఁ రాజు నేఁడె చనవలెనె యనఁ

ఉ. వారలు పోదమంచు నరపాలునితో ననునట్టిపూట థా
త్రీగమణుండు ప్రొత్తసవరించు నపూర్వములైన భోగముల్
వారును రెండునాళ్ళు నరపాలునితో ననరిట్లురోజులఁ
వారము లేగ వారు పడవాళ్ళను బంపిరి సైన్యయుక్తులఁ

మ. యజ్ఞానంతరవేళ రాజు నిలువేల్పౌ రంగనాథుఁ బ్రభా
నజ్ఞానాకృతిఁ బూజలొప్ప రఘురాణ్ణానాగృహారామకృ
ద్యజ్ఞశ్రేణుల దర్పితుఁ జలిపె నంతఁ బేగుపేరొప్ప లో
కజ్ఞుం డా సతి వేఁటాం డ్రనుచు జోఁకఁ గొల్చి మాతాదులఁ

క. ఏదో యేదో చేసిన
భూదయితుఁడు గేహములను బూజాపర్వో
త్సాదన మొనర్చి పోని
లే దెవ్వరి నొక్కఁకల లలిఁ బంచుగులఁ

ఉ. అంతట గుప్పమన్నవి ధరాధిపుగేహములందు మువ్వురుఁ
గాంతలకుఁ నెలల్ మసలు కమ్మనివార్తలు నోటనోట నా
కాంతి యెడమ్ము పోకముడు లెప్పుడు పొందునో యంచుఁ జూచు న
కాంతముఖాబ్జయూ రజకకాంతవచస్సు లుపజ్ఞలై చనఁ

క. గర్భపరిరక్షణాశా
నిర్భరులై పుంసవనము నృపసతులకుఁ బొ
దుర్భాతగర్భచిహ్నల
కార్భటు లెసఁగంగ నలిపి రంతిపురములఁ

చ. అనువది పిలయోండ్లపయి నప్పు డడెప్పుడో పూలతా కుచే
మరణమునొంద నింకుమతి మానవనాథుల యిండ్లు శోకసం
భరితములైన కావి నెడబాయవు వాటికి నేడు రాఘవే
శ్వరగృహముల్ సమూర్జదురరీకృతశోభములై జ్వలించెడున్

ఉ. ఒక్కడు కొండనెక్కి మతియొక్కడు నేనుగునెక్కి మంత్రులం
దొక్కతె కొండనెక్కి పతియొక్కతె యేనుగునెక్కి బేర్మిస్థలం
దొక్కరు నొక్కరున్ గలసి యూరక నవ్వుచు బోవుమంచు రే
దిక్కున మానిసుల్ వసుమతీపతి లోపల నున్నరట్లుగా

క. తా కేగును నని చెప్పగ
నైన జనకుండు వచ్చి యంతర్జ్యోతిఃస్థానమున దృష్టినిలుపుట
తో నిలబడి దశరథుండు తోడ్తో నగుచున్

ఉ. మీరలు బ్రహ్మవేత్తలు తమింపుడు నాదెస గర్భశేఖరు
న్నీతి మిమ్ము నాపితి నుమర్భుధనిత్యుని నేడు పంపెదన్
మీరలు వచ్చి నా తురగమేధము బ్రహ్మపరంబు సేసి రం
చారనిబత్తిమై వినతు లంజలులున్ సలిపెన్ ప్రియంబునన్

ఉ. బ్రాహ్మవిధిన్ సనుర్ఘ్యమును బాద్యము లిచ్చిసుకోహ్నక్రియా౽
జిహ్మను నల్లకుట్టి నొకచిత్తడి లేగటియావు నిచ్చి పై
బ్రాహ్మముగాగ వార్చి నెఱబంగరుచీరలు కట్టనిచ్చుచున్
బ్రాహ్మముహూర్తవేళ నృపుఁ బంచె బురాతనచిత్రకార్కృతిన్

మ. జనకుం బాసిన కొవ్వు దీర్చి మృదుచర్చ్ రోమపాదుండు వ
చ్చినవా రింద వసింప నేయిచెడునో చిత్తంబునుజూడు! భూ
జనులన్ రాజ్యము మంత్రులన్ దునిచి నీ జన్నంబు చూడంగ వ
చ్చిన మీ మింద వసించినన్ జెడవొకో శ్రీయున్ బ్రజారాజ్యమున్

క. నీ వనుమతించి యొసగిన
భోవగ నేనున్ దలంతు భూవిభవ! యీ
మా వచ్చుట నేఁ జైసదొ
రావలవదె మటలఁ బుత్త్రరత్నము జూడన్ ౧౮౫౫

వ. అంత దశరథరాజు మఱుమాట్లాడమి యనుకూలింప మఱువాఁడు
శాంతర్యశ్యృంగులతో ధోమపాదుండు సామాత్యబంధుపరివా
రుండై ప్రయాణంబు గట్టిన

ఆ. సెలవుగొన్న వాఁడు సెలవుగొన్నట్లుగా
నెసఁగె రాజు ఋశ్యశృంగునొద్దఁ
గాఁగిలించు వాని కౌఁగిలించినయట్లు
చనియెఁ బట్టమహిషి శాంతయొద్ద

ఆ. దాసి చంకనున్న తనయుఁడు నెగఁబ్రాకు
దల్లికొఱకుఁ దల్లి తండ్రి కిచ్చుఁ
తండ్రి తల్లి కిచ్చుఁ దల్లి దాసి కొసంగు
సంభ్రమించి రిట్లు శాంతయు ముని

శా. అమ్మా! తమ్ముఁడు పుట్టినప్పుడు సుమంత్రారూఢమై మేల్మతాం
గమ్మున్ బంపెద నీవు సీపతియు రాఁగా మాట నీ విచ్చి నా
వమ్మాటల్ మఱువంగఁబోకు మునికాంతా! యంచుఁ గేలీరహ
స్యమ్మున్ గోసల రాజకన్య పలికెన్ శాంతామహాదేవితో

ఉ. శానుక లెత్తు బండ్లు మునుగాఁ జనె వెన్కను వీరు కూడిపోఁ
గా నిలుఁ డంచు వారు నల కాలువదాఁకని మెట్టదాఁక నం
చా నిలుచున్న నక్కడ కంపి సరే మగుడంగలార మం
చూనిన ప్రేమభారమున నూర్విడి యెంతయు దవ్వుచేరుచున్

గీ. ఎట్టకేలకు మగిడిరి పృథ్వీపతియుఁ
బట్టమహిషియుఁ జూతు రా బాటవెంటఁ
బోయెడు రథాల పై నుండి మునియు శాంత
యుత్తలంబునఁ జూతు రయోధ్యవంక

కుంచచామరము.

సుమిత్ర రాజుతో నిదేమి చోద్యమో యసుప్రియుం
డు మాని యెల్లకాల మిందునన్ వసించునా యనన్
సుమిత్ర రాణితో ని దేమి చోద్యమమ్మ! శాంత తా
ను మాని యెల్లకాల మిందునన్ వసించునా యనన్ ౧౫౨

గీ. అనుచుఁ దా నుఁభవడుచు నూరార్చుచుండ
రథములుం జేరె నంతఃపురంబునకును
గాళ్ళు కడిగిరి కల్లుఁబీళ్ళు త్రిప్పి
రంత నింతులు లేఁతచూలెంతెలకును

క. కడచిన దినములతో నడ
జడనువడియె లేచుటయును శ్రమ యునిపించెన్
గడకన్నుల వెలుఁగు పొరలు
సడలెను జిఱుతిండి బలిసె జనపతి సతులన్

సీ. చీఁకటిలో నంతచెట్టగాఁ దొలఁగిపో
యెద వేఁపుపుల్లనే యెమ్మెలాడి
నీచేతిలో నేదో దాచి యే మెఱుఁగని
యట్లుగాఁ బలికెదే పగాసుకతె
మంపుగా నంత రెట్టింపయ్యెనే తొమ్మి
ప్రొద్దుటిప్పటిలోనఁ బువ్వుబోడి
నీవుమాత్రము తక్కువాఁ వేఁకటిం గాంచి
తొకజాములోపల నుత్పలాక్షి

యనుచు రత్నస్థగితమైన యవనినాథ
సౌధముల మన్నుదొరకు టసాధ్య మగుట
ముగురురాణులదాసీలు ముచ్చిలించి
మట్టిబెడ్డలు తెచ్చుచు మఱుఁగుగొండు

సి. వచ్చి తా నంతలో వచ్చును మఱల భూ
నాథుండు కౌసల్య సౌధములకు
నిచ్చి యల్లంతలో నిచ్చుఁ గానఁగలు సుమి
త్రకు ధరిత్రీనాథుఁ డొకఁడొకండు
మెచ్చి యా మెచ్చులే మెచ్చి యింకొకరీతి
మెచ్చుఁ గైకేయి భూమీధవుండు
వచ్చినవాఁ డల్లి వచ్చిన ట్లుండు భూ
మీనాయకుండు సుమిత్రికడకు

నంతనంతట రాజకార్యములు చూచు
చుండి యుండియ యట్లులే యుఱక లేచి
ముగురు భార్యల నవసౌధముల గడపల
దాఁకఁ బోయి లోనికిఁబోక తాఁకి తిరుగు

గీ. ఎల్ల వేళలఁ బతియొద్దనే మెలంగ
వలయు ననిపించు మువ్వురు భార్యలకును
బతియుఁ దమసైజ్ఞ నుండిన వాంఛలీని
వట్టికొఁగిళ్ళ జబ్బునఁ బట్టికొండ్రు

ఉ. చిట్టములైన కోరికులు చెప్పఁగ నేటికి జెన్నితో సిరుల్
తెట్టెలుకట్టువారు లము తీర్చుకొనంగను లేరొకో త్రిపల్
జిట్టకముల్ ధరావతికిఁ జెప్పనిరీతిగఁ జెప్పుచుండు రా
జెట్టి సమస్తప్రాణములు హద్దుగఁ దీర్చును వారికోరికల్

క. తొలిదొలకులింత లన్నియు
నెలలు గడచినంత తగి నెఱదొమ్మిదములో
తొలిపొంగులు నొండులు చెడి
నిలఁబడి తేరిన శరద్ధనీక్రమ మొప్పెన్

ఉ. అంత నాఱవనెలయందు

క. సీమంతమ్ములు మువ్వురు
సీమంతినులకును సలుప ఋతిపతియును ని
స్సీమాంతమైన ప్రేముడి
శ్రీమంతుఁడు వారిపజ్జఁ జేరె నెలమితోఁ

సీ. వర్షాసమారంభ వైభవం బొలసినం
తఁ బయోధరాగ్రిములో నల్ల బారె
శరదృతు ప్రారంభసమయాన నూత్నదీ
ధితిఁ బద్మముఖములు తెల్ల వడియె
హేమంతహిమపాత మేచి యేచక మున్నె
యంభోజముఖములం దరుచిహెచ్చె
నిర్మేఘము శిశిరానేహ మురుగుదేర
గగనసాధ్యమ్ములు కానిపించె

నొగిని వేసంగి వచ్చి పయోధరము ల
దృష్టముగఁ బయస్సులు సేకరించుకొనియెఁ
బట్టమున నెలల్ మసలఁ గన్పడునుగాని
ఋతువు మాత్రము చిహ్ననుమిత మనంగ

సీ. ఒకవాఁడు రోమపాదోర్వీధవు డంపె
బంగరుచీరలుఁ బండ్లగంప
లొక్కనాఁటికి విదేహోర్వీభృతుం డంపెఁ
బట్టుచీరలు లడ్లు బండ్లకొలఁది
నొకనాఁడు కేకయోర్వీకళత్రుఁ డంపించె
నగలు నానెమలు నన్నవలిపములు
కౌసల్య కొక్కలేఖయు జరీచీరలుఁ
బ్రత్యేకముగఁ బంపె బడఁతి శాంత

స్వయముగాఁగ నరుంధతీసతియుఁ దెచ్చె
గోడుకగు సుయజ్ఞ ముని రాజు పడుగునేయఁ
దాను బేకనునేసిన తళుకుతొగరు
టంచువలక్కలములుఁ బండ్లు నాదరమున

సీ. హరిసిలమణికృతహారమ్ము లంపు నొ
కొక్కసామంతుఁ డొకొక్కనాఁడు
గారుత్మతంబులకైపురు లంపు నొ
కొక్కరాజబంధు వొకొక్కనాఁడు
సాగరోద్భవరత్నసమితు లంపించు నొ
కొక్కపెద్దశెట్టి యొకొక్కనాఁడు
యజ్ఞశేషమ్ము భూపాళిఁ బంపించు నొ
కొక్కసోమపీథి యొకొక్కనాఁడు

పురముపెద్దలు సతుల నంపుచురోజు
రోజు నూడిన లవ్వారారోహలును ని
రంత మరుదెంచి పట్టపురాణులకును
గర్భసంరక్షణోపాయకలనఁ జెప్ప

ఉ. వేదపురంధ్రులట్లు కని వెంచిన తల్లులు పండువగ్గుము
తైదువ లీసుదెంచి పరిహాసము ప్రేమయు గౌరవంబు ము
గ్గాదిలిమాటలన్ వరుసఁ గైక సుమిత్రను రాణిఁ బాఱ్గుగా
నాదలుతీర నాడుకొని యశ్మృతశీలలు చూతు రెంతయున్

సీ. తా నదీమో పిచ్చితల్లి కౌసల్య యే
ప్రేమఁబోయిన నదే ప్రేమఁబోవు
శాంత పంపించిన సన్నజరీచీరఁ
బదునేడుదినము లాపగిది గట్టి
నెండలు వలదన్న నిది శాంతచీరంచు
నది యుదికించును నదియ కట్టుఁ
దెలివి యరుంధతీదేవి వల్కల మీయ
నాపైని నది తాల్చె నదియ పనిగఁ

బదియునాల్గుదినంబు లాపగిదిఁ జూచి
కొట్టుపట్టిన వని దాచికొనియె దాసి
పట్టమహిషీమహాయోగపరిధులైన
చీర లాపైని దాల్పఁజేసినది దాసి

సీ. శ్రీరంగనాథపూజారాజితవ్రత
దినమును స్నానమాడును దలార
నెలకు మూన్నాళ్ళు వానలయొద్దడిని మడి
చీర యూరక తడిచీరఁగట్టు
యజ్ఞశేషము వశిష్ఠశ్రీసమ్మ్ననుండి
తినదు సుయజ్ఞుండు తెచ్చుదాఁకఁ
బాశించదును రంగపతి కాంగిపైన
హార్దయంచిలమీఁద వచ్చుదాఁకఁ

బర్వదినములఁ జిఱుచాప పైని బండు
కొనును జూలాండ్రునకు నివి కూడ దనుచు
మొత్తుకొందురు దాసీలు ముసలివారు
వ్రతము భంగంబుచేయదు రాణిగారు

ఆ. అసలు పూర్వమే మహారాణినీవ సు
మిత్ర యిపుడు మతియు మీఁతిపోయె
నామె యేచితాల్చు నదితాల్చు నెడిచేయు
నామె తానుగూడ నదియచేయు

ఉ. ఇంతటినేమ మొప్పియును నిద్దఱురాణులు సంజవేళ కా
సంత శిరంబుమీఁద కనుచాయలఁ గాటుకరేక దిద్ది సీ
మంతములఁ గుబుల్కొనెడు మంపుల కుంకుమబొట్లు తీర్చ సీ
మాంతములఁ జిగీషఁ జను నా నృపకాంతల మోహనాకృతుల్

క. అకృతి నొంచెమునఁ జెల్లెలు
కైకేయికి ముసలిదాది కలదొక్కతె తా
నేకాలము పతి యుచటికిఁ
బోకుండిన దానితోడ మునుఁగును దేలున్

సీ. నుదుటఁ గస్తురిబొట్లు చనుగుగాఁ దీరిచి
ముసలిది పలదన్న మొగము తుడుచు
శ్రీరంగనాథుని సేవింప మడిఁగట్టి
మంథర పలదన్న మానివేయుఁ
గౌసల్యఁ గనఁబోవఁగా బండిఁ బిలిపించి
వగ్గు కాదన్నచోఁ బంపివేయుఁ
గోర్కి సింగారించుకొని పతిఁ గలయఁగా
దాది కిష్టములేదొ తగ్గిపోవు

తల్లి నెఱుఁగని దోషమ్ము తగిలి కైక
కన్నతల్లిఁ జూడని మమకార మెల్ల
దన్నుఁ జేతుల బెంచిన దాసిరూఁద
నొలుకపోయును గుండెలో నులికిపడుచు

సీ. మడికట్ట పలదన్న మంథర మన్నించి
నాతి లోలో రంగనాథుఁ గొలుచు
దాదియొత్తిడి మహాధనచేలములు గట్టి
కాంత కాషాయముల్ కాంక్షసేయు

ముసలి రత్నాసనమ్మును వీడ నీయమిఁ
బానుకల్ తొడి పోవఁ బడఁతి యెంచు
సడిసన్గునదుపులు సగ మిష్టమై కాక
యతివ నే నింకుండ ననుచుఁ బలుకు

నెపుఁ మంథరమాటగు నెదురుతిరుగు
నొక్కొ-కప్పుడు మంథర కొదిగియుండు
నెంతిగొడ్డమ్మలై న నాయింతియెడఁదఁ
బ్రభువు శ్రీరంగనాథుండు పాయకుండు

క. సరియైన పెంపకము లే
ని రాచసంతాన మెంత నిగ్గడితనమైనో?
గరువమ్ము పట్టుదలయో
సరసమె మంథరయు నేర్పుఁ జానకఫలముల్

ఉ. ఆ వనితాసిరాపశములం దెనలారుటఁజేసి జన్మతోఁ
గేవలస త్వమూర్తి యగు కేకయనాథు నసృక్ప్రవాహముల్
భావముఁగోసఁగ దెలియఁబట్టనిచోటుల మూలస త్వగం
ధావలితంబులై పరిణతాకృతి భద్రములౌఁ దదూహలుఁ

క. ఇష్టాపతితము వర్ణము
నష్టాపద మంచుఁ బూవుటాడంబరముల్
దృష్టి నిమిషమున కొకఁడు వి
శిష్టతఁ గైకేయి పట్టుచీరలు తాల్చున్

క. ఆ నారినాట్యకి దావ్యాద
దోహదములు ముసలిదాది తోడ్తోఁ జేయఁ
దేహళి నిలువఁగ నీయము
కాహళిరావమును జెవులఁ గాడఁగనీమఁ

ఉ. సంజలఁ బెద్దతల్లులు ముస ళ్ళిరుదెంచినఁ జూచిపోవఁగా
రుంజను వృద్ధదాసి యొక రూఢిపుఁజూపున దాని నార్చి ము
గ్ధాంజనలోచనాంతమధురాకృతి దర్శన మిచ్చుఁ గైకయుఁ
గ్రాంజెలువారు కావికనుకోసలు నాదరగౌరవంబులై ౦౭౭

ఉ. కాదని యెంతచెప్పినను గైక వినంబడనట్లు సెల్లెము
తెత్తురు లేగ మంథరయుఁ దల్లి! యొకానొకకన్ను పన్ను బల్
చేదు లటంచు రిష్టులను జేసి పదింబది దృష్టిసేదుఁ
బూది కొసంటఁబెట్టు గులపూజ్యవశిష్ఠుల యజ్ఞియం బొగిఁ

గీ. పెద్దము తెత్తువయు నోరు పేర్మి మురుర
భాగ్యరాసులఁ బూగడికిల్ పట్టుచుండ
నృపకుటుంబవృద్ధాంగన లేమొ తల్లి
యాఁతులకేల లేకుపడనిం డటంచ్రు తోలుగ

క. చెంబెడు నీళ్ళును నగుచు సు
ఖంబున నా యింత గడచి గట్టుక్కినచో
నంబా! మీదీననఁ బీ
తాంబరు రంగేశుఁ గొలుతు మందురు వృద్ధల్

సంశ్లేషము.

లతాంగు లానంద విలాసమూర్తులై
వితాంతగర్భంబులు నిక్కి ముందట
బతంగరాట్చంచువుభాతి శార్జ్గ
జ్యతాధురావైఖరి నద్భుతంబుగాఁ

గీ. చిత్రభానుసంపత్సుశిశిర మీగి
యల స్వభానువసంతంబు నరుగుదెంచె
ముగురు రాణులు కాఁబోడు ముతుకఁ దాల్పఁ
దరులు చివురాకు సన్నముల్ తాల్పఁజొచ్చె

క. జరిగెను మహాయుగంబులు
నిరువదియెనిమిది తలంప నేడవమన్వం
తరము గడచు నీవూదిరి
నిరాళిమను శోభ గల్గెనే మనువేళఁ

మధుమతి.

వగరుపిందెలతోఁ జిగురుటాకులతోఁ
దొగరువన్నెలతో మిగిలె మావితరుల్

హంసరుతము.

శ్రీ సంపాదితములై యభ్యాసం బొప్పఁగ సరోజా
వాసంబై మధువంబై కూసెఁ మత్తకలహంసల్

భృంగవిలసితము.

మాకందోద్యత్సుమధురఝరిణీసేకంబై తాఁగి సివము లెసఁగఁ
సాకూతం బొప్ప సరససరభూసికంబుల్ ఝుమ్మని రొద లురలెఁ

మత్తకోకిల.

మాధవాగమమెల్ల లోచనసుంజుశోణనవచ్ఛవిఁ
సాధులై యెసఁగఁ బికీతతి శ్రావ్యమోహనగీతికా
మూధునిర్ఝరపాళిఁ జిమ్మఁగ మాధవుం డరుణాతుఁడై
సాధుధర్మము నెగ్గఁ జేసెడి చాయఁ దోఁచిన దెల్లెడఁ

గీ. భావి నష్టమసూర్యసావర్ణి మనువు
నంతరమున సప్తర్షి మహావినూత్న
మండలమహర్షి బుశృంగుఁడంపు వచ్చెఁ
బురికి కరుదెంచు శాంతతోఁ బొలతితోడ

గీ. తోణికిసలు నశిష్యాగుంనతులును బ్రేమ
లెసఁగ శాంతర్శృంగుల కెమరుపోవ
నిరుతబిసిజంట యెనుదెసఁ రేగినారు
రెండు మన్వంతము లెదురేగినట్లు

ఉ. వైత్రము నెక్కి పత్తుమున సప్తమినాఁ డరుదెంచె శాంత తో
ర్వతికములో నినాదముల రాజమహాభవనాంగణోజ్వల
ధ్వాత్రి మనోజ్ఞ రావమృదుతాళలయానుగనృత్యదవ్వాణు
శ్రీత్రముగాఁగ మోదలహరీబహుగీతులు పిచ్చలించఁగాఁ

మ. ముని శాంతఁ ముని కాంతఁ గన్గొనియె సమ్మోదంబు శీర్షంబుగాఁ
గని కౌసల్యయుఁ గూతు వోదువు గదే కల్యాణి! యీ నాటికా
కనరాఁగా ననుఁ దీరె నీ కను నుడిఁ గాఁగింటఁదాల్చెఁ మునీం
ద్రునికాంతామణి రాణిగర్భమును జేదూయంగఁ గేల్తోడ్పఁగఁ

క. శాంతయు నిట్లనె నీ గ
ర్భాంతర ముజ్జగిల నున్న యమృతశిశువ్రఁ ౧౯౨

గాంతును నే నెల్లుండియు
యింతకు మును వచ్చి యమ్మ! యే మనఁగలనే

చ. రహి మున్ని చెప్పి నాకు నుదరంబున నీకును నన్న సామి నీ
దహరములో వెలుంగు దిగెఁ దా నుదరమున దాఁక నంచు మా
ని హరిని జూడవచ్చి నిను నే గనవచ్చితి నేను జూతున
మ్మ హరిని నీవు చూతువు రమాహృదయేశ్వరు డింభకేశవున్

శా. పోపో! యేమి ప్రగడ్డ లంచు విసరెన్ బుణ్యాత్మ కౌసల్య శాం
తాపాతీనవిలోచనన్ గలసి యుంతన్ జేరి రంతఃపురం
బా పుణ్యాత్మలు కైక శాంత తలపై నానించు కైదమ్మి మే
ల్చాపున్ బోదు సుమిత్ర కా సుదతి వాలుంజూపులం దుండియే

క. క్రమమున ఖగోళమందున
నమరిన గ్రహరాజ లెల్ల నంతంత సనం
భ్రమి మేషాఁగఁ దా రు
త్తమరాశిస్థులుగఁ జన నతం(డాధువులై

క. పరితస్సూర్యము నేమి
త్వరావిధృతిఫల్గుఫల్గుతారాపథసా
దరమేదురగమనధురా
పురాణచంక్రమణ మొప్పఁ బోయిరి గ్రహముల్

నుందరి.

శాంతయు వచ్చిన దన్న సంబరమందు రా
టాంతలు సప్తమి యెంత గమ్మున పోయెనో?
యంతట నష్టమి వచ్చి యంతన చన్నదో?
యింత యెఱుంగరు శాంత యెంతటి తీపియో?

పృభాతము.

తుకతుకనై పడుదోలి నేడుగుట్టా
ల కొడుపుమ్ముట్టియలన వెలారు నుర్వల్
చిటిలి వెలుంగులు చిమ్మఁ బ్రాచి భాస్వ
త్ప్రకటితసా భ్రాంతకాంతుల్ గ్రక్కన్ గ్రక్కన్

సీ. వీడుశంఖంబులు నెక్కటి న్వర్బుదం
బర్బుదంబులు నాల్గు సంత నెన్మి
దైనటికోట్లును నరువదియేడు ల
క్షలు వేలువదునాల్గు శతములైను
నిరువది రెండొచు జరిగెను ద్యుగణమ్ము
స్పష్టాష్టాది నుఱుగిన మాదినంబు
మార్తాండశోణబింబప్రౌఢసుషమాగ్ర
ధాళిధళ్య మ్మింతి దాఁటి లేవు

పూర్వ మిన్ని యువకాలములను నేఁటి
నవమి యే పుణ్యకాలమో? తనిలి యీ స్వ
భాను వే నోము నోచెనో? యైన చైత్ర
శుక్లపక్షంబు లెంతటి శోభ గలవో?

ఆ. చిలుపవానజల్లు బిలబిలవచ్చిన
రాతినేలపైని రాజిలములు
పదువు లెత్తినట్లు ప్రాఁకాడె నిసకాంతి
చికిలి మెఱుఁగుడాలు జీరువార

అంతట నంతఃపురమునఁ
గాంతలు గుమిగూడి బిట్టుగా గుసగుసలై
వింతలు నాడ నృపు శ్రీవఃం
ప్రాంతమ్ములఁ దవిలె గాఢవాంఛాంకురముల్

సి. ఉలుక తొందరపడె నుర్వీకళత్రుండు
తొలివార్త విని యల్లె వెలఁదులకును
మంత్రసానులఁ బిల్చె మహిమహిళాపతి
తొలినొప్పు లనినంత తోయ్యలులకు
మంత్రజలము లిచ్చె మానవనాథుండు
దొంగనొప్పులుపోవ నంగనలకుఁ
బెట్టించెను విభూతిఁ బృథివీమహేశానుఁ
డెల్లరకును గల్గ నింతులకును

సూర్యగభము వియత్తటీ సుందరాశ్వ
మండుఁ బరువులు వెట్టెడు నగ్ధయాను
మల్ల యీమము యీమమ్ము నగ్గమును ము
హూర్తకృతి యెల్లఁ జంగునియంకు నిలువ

గీ. ముగురు రాణులకును బొద్దుపొడుచువేళ
నొప్పు లుదయించె నిరువురినొప్పు లాగె
మఱి యథాపూర్వము సుమిత్ర మసలెఁ గోస
లావసిట్టనయాసపర్యాసమాధి

క. అడుగులు వేయించి రొగిఁ
బడతిని గోసలనృపాల మంత్రిసానుల్
వడివడిగ నడిమిమింటికి
నడుగిడఁజో ద్వాదశాత్మ నాడపునాజుల్

సీ. కర్కాటకమున లగ్నమున స్వస్థానమం
దమృతాంశుఁ డుండె బద్ధాంజలి యయి
భాగ్యాధిపతిని దేవగురుఁ దన
నక్కునఁజేర్చుచు నమృతరోచి
కర్మాధిపతియై పరికామతేజో హేతు
వైన కుజుండు కర్మాధిపత్య
నిధి మకరమ్మున నిలచి లగ్నముఁ జూచు
రవిని గర్మస్థితు రాజుఁ జూచుఁ

దెలిసి వపాధిపతియైన దేవగురువు
శశిని లగ్నాధిపతిఁ గూడి జన్మలగ్న
మందు నినసించె జరరాశియైన కలక
మందు సాగి పునర్వసు వంతమందు

క. రుదాంశుఁడైన సూర్యుఁడు
భదర్శితఁ గర్మాధికారపవీస్థితుఁడై
రౌద్రమున నుచ్చకీపో
న్నిద్రస్థితిఁ జెలుఁగుచుండె నిష్ప్రకవోలెఁ

క. శ్రీమన్మాలాభారతి
గా మొదలగు యోగశతముగా గ్రహరాజుల్
స్వామి జననంబు వేళకు
సోమించిరి దితిజహారిసూచకములుగాఁ

సీ. గంగాళములనిండఁ గాచుచుండిరి నీళ్లు
లుడుకెత్తఁ బరిచారికోత్కరంబు
తము సుభద్రస్థితి తప్పునో యని మింట
నుడు కెత్తుచుండె గ్రహోత్కరంబు
మెలఁగ నగలవ్రేళ్ళ మలచుచు మంత్రసా
నులు పట్టినారు కోసలతనూజఁ
గడలక మెదలక గ్రహరాజ లందఱు
లల్లఁ జుట్టినారు కోసలతనూజ
రవి మహారథస్థైర్యనరాజఖుగవి
ఘట్టితాకాశగోత్రభిద్రావసౌధ
దేహాళీటంకృతింబలెఁ దెరలె మింట
నగరి మొరసిరి మధ్యాహ్నఘంటారవములు

పద్మనాభము.
ఘంటారవం బట్లు శీర్షోదయం బిట్లు
గా నయ్యె లగ్నంబు నిమ్నర్షగాఁగఁ
ఝంటీప్రసూనంబు లట్లల్ గ్రహశ్రేణి
చెల్వొందెఁ దత్కాలసంభూతదేహిఁ
వెంటఁ జగన్నాశనోద్యన్మహాదైత్య
విధ్వంసనక్రీడనారంభుఁ జేయన్
ఘంటాపథంబయ్యెఁ గన్పింపరాకుండ
డ్రొన్మానాథు గేహంబు దేవాళి కెల్లన్

అష్టమూర్తి.
ఋక్సామాకృతి యజుర్మూర్తిని మహా
థర్వావాసుఁ గృతపతంగతురంగున్
వాక్సమ్యక్పరదుదా త్తస్వరితమా
గ్రప్రవిష్టుఁ బటుహవిఃప్రియచిత్తుఁ

దిక్సీమాంత నబిడజ్యోతిని హృషీ
కేశు విష్ణు ధృతధనుశ్చణహస్తు
ద్రాక్సంతుష్టహృదయాబ్జాత కనఁగా
సల్య శౌరి దలితదైత్యమహిషు

సి. ఐదుగ్రహము లుచ్చయై లోకనాయకుం
డావిర్భవించె ధర్మాధినేత
లగ్నమ్మునందున లగ్నాధిపతి తప
స్థానాధిపతియైన సౌరగురుని
సంబంధముండి పంచమకర్మపతిమహా
స్థితి కుజుచేత వీక్షింపఁబడఁగ
రుద్రాత్ముఁడైన సూర్యునిచేత మేషస్థ
చేతఁ గర్మస్థలస్థితుని చేత

దశమభావమ్ము బలయుతిఁ దనర బుధుఁడు
దీప్తగతిఁ దృతీయవ్యయాధిపతి కుంభ
మందు విపరీతఫలదుండు నలఘ దైత్య
విదళనోగ్రాంశుమూర్తి యావిర్భవించె

ఉ. కెవ్వున స్నిగ్ధమంథరము కేక వినంబడె మంత్రసానియున్
బువ్వనుబోలెఁ జే శిశువుఁ బూనెను బట్టపురాణియున్ గనుల్
నొవ్వగు మూఁతవిచ్చుచు. గనుంగొని భాగ్యమునామెకన్నులున్
నవ్వెనొ జాలిపొందెనొ సనాతనమా మఘుకాంతిఁ జిమ్మినో!

క. అలసములగు చేతులఁ గో
సలరాట్సుత శిశువుఁ గొనఁగఁజూచెను నవ్వుల్
గిలకొట్టి మంత్రసానియు
వలదని చేసన్నఁజేసి బాలుని గిల్లెన్

క. కెవ్వునఁ గేక లిడెన్ శిశు
వవ్వసుధానాథుమహిషి ప్రాణములంచున్
జివ్వు మని మంత్రసానికి
నవ్వులుఁ బరిహాసములును నానావిధముల్

ఉ. మంతరసానితో నొకతె మానుము తప్పుడుదాన! పిల్ల వాఁ
డెంతక నేడ్చెనే యనిన నేడ్వఁడొ యింకను వడ్లగింజము
ల్లంతటిసామి వచ్చె జగమంతయు నాఁగదొ యింక నంచుఁ గే
రింతలు నాడుచుఁ బులకరించెను జూపులలో సమార్ద్రియై

చ. కలఁకయు మోదముఁ నయనకాంతుల వింతలుగాఁగ జీవినొ
ప్పులు మొదలై నయంత విడిపోవఁ డహో! పురుటిల్లు రాజు ముం
గిలిఁ జనుఁ జూవడిఁ నడచు గెంటుపడుఁ ముమంత్రసానిచే
వెలలును వచ్చుఁ దా మఱల వెల్లనిశామకలైన కన్నులఁ

చ. చుంచుపుకల్లు నీకొడుకుఁ జూతువు కొంచెముగాఁగ నాఁగి ర
మ్మంచును మంత్రిసాని వసుధాధిపుఁ బంచెను సామి పుట్టునో
గొంచెములోని కొంచెమునకుఁ జనుదెంచెను రాజు పట్టరా
కంచుల నుబ్బు తాల్మి కనులం దొక వింతెరువార మేచఁగఁ

క. చూపించెఁ గట్టికందును
భూపతికిని మంత్రిసాని భూపతి యానం
దాపంపతి చిటుకన్నుల
నాపంచపాణములుగ నాస్వాదించెఁ

క. నిసుఁగుఁ గనుగొంచుఁ గంచును
వసుధేశునికనులు రాణివై పీగును రా
ణి సగము మూసినకన్నులు
వసుధేశుని కనులవంక వచ్చు మృదువులై

క. ఘోరతిమిపుచ్ఛతాడిత
మై రత్నాకరజలంబు లావర్తములై
తీరుబడి శాంతమూ గతి
ధారణిపతిగుండె కొంత దడదడ యాగెఁ

క. విధిశేఖ రగల నచ్చోటు
పృథ్వీపతి ఁ ఁ ను కీరద మెక్కి నిజపుకీ
పృథుబాహుస్థానంబుల
రథమును ోలించె నెకఁద రాపిడిఁ గొఁదిఁ

క. నిసువును బ్రేమ యుఱికిచన
ముసుకుచుఁ గను మంత్రసాని ముసలికనులలో
నిసువుంగను బట్టమహిమ
నిసువుఁగనదు శాంత కనులు నెఱిమూసికొనఁ

క. ఇదియంతయు నొక నిమిసపు
కదలిక జగదీశుపై ని గలిసిమ్మలు చి
క్కి దుసుసు మంత్రసానియు
గుదిలించెను శిశువు నేడ్పు గురుసులు వారఁ

క. తోరము కట్టిన కత్తిని
గోరణమున మంత్రసాని కోసెను బొడ్డుఁ
నీరజముకాడఁ జిదిమిన
నేరిమిని గలుక్కు- మనె మనీషఁ విధియఁ

ఉ. కోసిన బొడ్డుపై నదిమి గోర విభూతిని బోరుకాడ గం
గాసరిదంబుపాదయుగుఁ గంధిసుతాహృదయేశు స్వామినిం
జేసిరి బోరుకాడఁగనుజేసిరి క్షీరసముద్రశాయి ము
క్తేశుఁడు ముక్తిగబ్బు విడియింపఁగ రా నిసు వింపు లొందఁగఁ

ఆ. గోధుమలనుబోసి గొత్తుపుపట్టుంజీరఁ
బఱిచి లోకనాథుఁ బండఁబెట్టి
గడ్డమీఁది చిన్నిబిడ్డ మాదంచును
గొఱవిఁ ద్రిప్పినారు గ్రుడ్డుచుట్టు

క. ఇప్పసికందు పెనుగొఱవిఁ
ద్రిప్పించును రాత్రిచరపురీగేహములఁ
గప్పల చుట్టున ననఁగాఁ
గప్పిం జిగు లెగసెఁ గొఱవి కప్పు పొగలలో

క. చిటపట సవ్వడి వినఁబడెఁ
గిటకిటనఁ బట్టమహిమ కిటికిటెసఁ గనఁ
చిటికలు గుటికలు మెటికలు
పటపట చిటచిటని జల్లువాన కిరిసెడుఁ

శా. నర్షస్వాంబులలో? దేవతామకుటరాజ్వదూర్యరత్నాంశులలో?
హర్షస్వాంతసురాళిభావ్యతితియో? యానందలేశంబులో?
యూర్వశ్రీనటిపవర్తి విగళత్ప్రాపంభతైలాంశలో?
ధర్షస్వాశేరకామినీనయనచింతాభావ్యసంతానమో?

మ. అని పూవుల్ వడగల్లు లేతిరి యయోధ్యాస్తసీబాలకుల్
నవతాశ్రీసితపుండరీకజలదానందోష్ణధారల్ చత
చ్ఛవులై ధారణినాథపౌధమణిరాజత్ప్రాంగణాంబుల్ మణుల్
పువులుల్ వియ్యములందెఁ గాంతులు రవంబుల్ వెన్నెలై నందమై

క. చినుకులను దిస్సమొలతోఁ
జని చేతులు చాఁచుకొంచు జగ్గులనవ్వుల్
తనరఁగ శాంతాదేవీ
వనితామణికొడుకు వానవల్ల ప్పాడెఁ

ఆ. శాంతకొడుకు వానసంబరమ్మునఁ దూఁగి
వానతోనఁ దిరుగు వచ్చి పురిటి
యింట శౌరి జూచు నింతలో వానలోఁ
దిరుగు మతిలఁ జొచ్చుఁ బురిటియిల్లు

క. తనచేతి కిమ్మనును స్వా
మిని నవ్వుచు మంత్రిసాని మెటికల్ చిటికల్
చన వితిచి యతని కణతలు
ననఁగా రాదయ్య దేవుఁ డని బెదరించుఁ

ఉ. ఓమిన ఋశ్యశృంగగురుయుక్తముగాఁ జని యక్కగారు శాం
తామధుమూర్తి ముంగురులునాఁ జను కరకటిడొక్కలందు హే
లాముఖచంద్రముం డమరి లగ్నముగాఁగను జిట్టితమ్మునిఁ
జేమపుఁబ్రోవుఁ గాంచి యొసఁగెఁ దొలిదీవన లల్లువెట్టుమఁ

గీ. అంత వచ్చిన భూపతి కంగనలును
నదివఁ కెఱుంగనట్లుగా నంతనంతఁ
దొలఁగిపోదురు సిగ్గుపొందుదురు తక్కి
తారుదురు నవ్వుచుందు రందాలగనులు ౨౩౫

క. ధరణీపతి తన యంతఃపురమే యదియొక్క క్రొత్తపోడిమి నెఱపఁ
దిరిగి తనకు బాల్యదశా పరిణామము జరుగునట్లు ప్రమదం బందెఁ

సీ. విరియఁబూచిన లేఁతవెన్నెలతీవల పొదరుటూయెలలోన నొదిగినట్లు
తెలిపాలవెల్లి జగ్గులకరళ్ళ సుమాళ మెసఁగు జీబులలోన మసలినట్లు
లోక వేయిపున్నము లొత్తుజగటదేరు చిక్కవెన్నెలవెన్న జొక్కునట్లు
మెఱుపుఁదీవల నిట్టచెఱువు వెల్లులసిళ్ళ లోడెపనల మున్క లొలసినట్లు

నంతిపురమునయం దయోధ్యాపురంబు నందుఁ బ్రతిజీవి కదలని యానన మున
నుతికివచ్చు నానందరసోల్బణంబె కాక చైతన్య మేదిన కరణి నొప్పె

మ. సెలయేఱైనను వేళపట్టుఁ జనఁగా జీమూతధారల్ మహో
పలముల్ సేరఁగ గండుఱా లురలి జీవద్వేణిఁ గట్టంగ ఘ
ల్లలఁ గాంతారము లేగఁగాఁ బెనుతటాకం బొండు చేరంగఁ గో
సలరాజాత్మజ చిన్నిబిడ్డగను టాశల్ సేరె విద్యుద్గతిన్

మ. ఎదురెక్కిన నవహర్షకుల్యలు ధరిత్రీశోజ్జ్వలత్పత్తనీ
పద మాశాంతము లందునుండి హితభూపాలోగ్రసామంతు లిం
పొదవం జేరఁగ నచ్చునట్టి యరదంబుల్ వాహినుల్లాగ న
ట్టిద రాట్పత్తనమోదవార్థి యెగఁదట్టెన్ సంగసుస్థానముల్

గీ. ప్రొద్దు వాటారిన దటంచుఁ బ్రొద్దు గ్రుంకె
నంచు వెన్నెల లకుదెంచె నంచు నెవరొ
యఁ న నెఱుఁగుటయే గాని యవనిపతికి
నించుకే దినగతి గోచరించ లేదు

చ. నెఱికళలందుగ్ర సగము నిండినఁ గ్రుమ్మిన యంకమద్రిచే
మెఱుఁగులకందు నీలిపస మించినరాజు నృపాలునిండ్లలో
నెఱికళ లన్నియుఁ మిగిలి నిండిన కాంతల యాననంబులఁ
గుఱుతిడనయ్యె నయ్యమృతగోళము దగ్గఱ నిండుకాంతులఁ

గీ. రాజు పుఱుటింటిలోన నిద్రాసమాధి
గతుని హరిఁజూచు సాధశేఖరనితంబ
గతుని హరిణాంకుఁ జూచు నా కాంతిగోళ
ముల విభేదంబు దెలియక మోసపోవు

గీ. రువ్వు నయనాభిరామచంద్రుండు వీఁడు
రువ్వు నయనాభిరామచంద్రుండు వాఁడు
మింట నిటీఁడు రే చన నస్తమించిగాని
యిరువురి విభేద మెఱుఁగడు ధరణిపతియు

ఉ. నిండిన కోర్కిచేత నవనీపతి లో నయనాభిరామచం
ద్రుం డనుకొంచు బోవు నొకత్రోపున లో శతకోఽభిరామచం
ద్రుం డనుకొంచుఁబోవు హృదిఁ ద్రొక్కిసలాడుచు నంత గామచం
ద్రుం డనుకొంచు బోవు నెద నూర్పిడిసేయుచుఁ దూఁపుపెత్తుచున్

శా. తా జన్మంబును జేయనెంచిన మొదల్ తారాడెఁ జంద్రుండు నీ
యోజఁ వచ్చెను నేటికిఁ దిరిగి యోహో! వాఁడె వీఁడయ్యెనో
రాజై స్వీయగృహమ్ములఁ వెలుఁగు నీ రాముండు చంద్రుండు తా
రాజై రాజునెడంద రాజఱి రసారాముండుగా వెల్గెఁడిఁ

మ. మధుమాసంబున నల్పయామము త్రియామాశ్రీతియామంబులుఁ
బృథువుల్ తాము గతించికూడ మిగిలెఁ రేయామభాగంబు మో
దధునీసాగరసంగమమ్మునఁ బ్రభాతపాయమై రేయి సం
గతితానందరసాప్లవాపులినతీరం బయ్యె రాజేంద్రముల్

సీ. వెనుఁగాళ్ళపగ్గముల్ బిగువులు పడలంగ
మునుఁగాళ్ళు గాటికిఁ గొనలు తిగుల
వెన్నువంగఁగ సాఁగి వీనులు జిక్కించి
పొలపొలఁచు వేఁబోక సన్న

వెలుఁగులఁ దలవంచి పెడదిప్పి ముట్టియ
మా రేడుపిండెలమాదిరిఁ గన్ను
గుడ్లును నిలమిలఁ గూర్చఁగా నిచ్చి నా
సారంధ్రిముల నుబ్బెసంగఁ జూచె

నుతిమి యుతిమి మానవోర్వీశసేవాభు
రంధరంబు స్వస్తురంగమంబు
పొలసుదిండిమూఁకఁ గొలికికిఁ దెచ్చిన
రాజునకును సారరాజుకానఁ-

క. ఆ సమయంబునఁ గై కే
యీసాధములందు దివ్వి లెసలారెఁ బునఁ
శ్రీసముపేతజ్వాలా
మాసరకాంతిచ్ఛటారమాజటిలములై

క. పరిచారికలును భూమీ
వరుతోఁ జెప్పంగ బర్వుపర్వునఁ జనఁ దొం
దర నీళ్ళు కాచుటకుఁ దొం
దరయును బడినంత లేదు తనయుఁడు కలిగెన్-

సీ. మీనలగ్నమున జన్మించెను దనయుండు
శైవాలపిహితవా శంఖ మట్టి
యొకగుడ్డు లగ్నమం దుండఁగా నుక్కింపు
మూడవరాణికి భూమిపాలు
ప్రియతమకాంతకుఁ బేర్చి పంచమము బు
ద్ధిస్థాన మమృతాంశుదేవగురుల
యునికి నిర్వీచియా నుదధివోని పరమ
శాంతస్వభావుండు జననమందె

రాజు పరువెత్తి చనుకుమారుని లోచ
నాభిరామమూర్తిని చూచు నంత బ్రియుఁడై
బిగియు కౌగిల సృక్వముల్ పగిలి నూర్య
రథతురంగసుముఖముల రక్తిఁ దోఁచె

క. మండేహుల మూఁక దలుపు
టందున జాగయ్యెనేమొ యాదిత్యునకుఁ
సుందరి కైక సుతుఁగనుట
యందియు మోఁతలుగ వార్తయై పురిఁబాకెఁ

మ. దినరాజోదయకాలఫుల్లకలినీదీధిత్వనూనాస్యహా
జ్ఞనితానందరసానుకూలగమనక్రాంధ్రోగులీలాచల
త్తనుమధ్యాభినవాభిరాము యగు వార్తాదేవి యూరేగె ధా
వనకాంచీమణిరత్నకింకిణికిణంక్వాణప్రతిస్వానయై

చ. తనదెస రాజు సేయుఁ బ్రమదంబునఁ బట్టపురాణికన్న వ
న్నట్టి తెగరాచలీఁ బ్రకటించెడు కైకయ రాణియైన భూ
జనులకు నంతఁగాన నలచానకుఁ బుత్రోడటన్న వార్తయుఁ
వినఁబడ రాజె పుట్టి ననిపించె బలాత్కృతబుద్ధిపెంపునఁ

క. కౌసల్య కొడుకునంతటి
రాసుతుఁ డింకొకఁడు గలుగఁ గవితురగము ల
భ్యాసమ్మునఁ గరాటక
రాశి గలుగఁ బరువిడెఁ ద్వరాఘూర్ణములో

సీ. తనమేను చక్రసుందరముగాఁ జుట్టి స
హస్రఫణల్ సాఁచు నాదిభోగి
యంచల ధాళిధళ్యప్రాప్తదిశములా
నుడియు నెల్లులపాను చుట్టుకొ దు
వంతిస్థనారాయణాత్మప్రభాగోప
నవ్రతిపాలన తీవ్రమూర్తి
యాకాశదక్షిణాయనదోషపరిహృతి
ధర్మోత్తరాధ్వసంధానశీలి

యగుచుఁ జనుదెంచి మింట మార్తాండమూర్తి
విన్న నడిజాము పుట్టిన నిసువ్రుఁజూడ
నెంతదూరము పెరిఁగెనో యేమొ యనఁగ
నిముస మనఁగను నిమిసంబు నింగి నిలిచె

గీ. అంతన సుమిత్ర కుదయించె నాత్మజుండు
లేలిహానాధిపత్య మాశ్లేషయుఁడు
నాగసుప్రచయలేలిహన మగుచుఁ
దనువుచేఁ బండువాగైన దబ్బపండు

చ. తనయుఁడుగల్గి కొప్పులును దగ్గవు రాణికి వేళ్ళ నూఁగి మె
ల్లనఁ గని మంత్రిసాని కవలఁ గ్రిహియించెను గుబ్బసాము రా
జనకును బాయసంబు మఘసూదనుతేజము నాల్గు చేసి యి
చ్చిన తొలిజాడ మోఁచె దనచిత్తమునఁ బ్రియుదంబు పొంగఁగఁ

గీ. ఇంకొక సుతుండు గలుఁగ నింకఁ గొంత
సేపు పట్టునటంచును జెప్పి మంత్రి
సాని రాజును శిశువుఁ గౌసల్యకొడుకు
కైక కొడుకులతోఁ బోల్చి కరుదులాడు

ఉ. ఇద్దరు నీలిమజిగులు నీయన పాండిమ పాయసంబునఁ
గద్దతిపాలలో మఱుఁగుఁగా పొకకొంతయుఁ గొంత లేతకా
పద్దిర మద్దికాయ లయినట్టి కనుంగన భూమినేతకుఁ
బెద్దయు విస్మయంబు గనిపించును గోసలయందుఁ బ్రీతియై

ఉ. ఆపయి నెప్పుడో కలిగె నామెకు నింకొకపుత్రికుండు న
ష్టాపదకాంతిదేహుఁడు కడంక సుమిత్రయు రంగనాథపూ
జాసరణూంకమై తనబిజంబున జారెడు పట్టుతోరముఁ
గోపనహేతువుఁ గొదలిగుర్తుగఁ గట్టెను బెద్దబిడ్డకుఁ

ఉ. కోయనఁ గోటియై పసపు కుంకుమ గిన్నెలనిండ నూనె సీ
కాయయు సేవకీతతి గంపలు బుట్టలుగాఁగనై యయో
ధ్యాయతనంబులఁ గడపయన్నది వీడక పంచిపెట్టి రా
త్మీయవినూత్ననూపురగతిధ్వని నంచలపిల్లుఁ బిల్చుచుఁ

గీ. రాచి అంపానఁబెట్ట దోషాచరాళి
జెప్పునఁ దన్న దితిజుల శిశువు లంతఁ
జాలుదు రటంచుఁ బురుటిండ్ల సాగనార
మట్టలును బ్రీతిచెప్పులుఁ గట్టినాఁడు

క. ఆగామిదైత్యదహన
ప్రాగల్భ్యవినోదలీల బాలెంతల శో
భాగృహములఁ గుంపటిపొగ
సాగెను సనసన్నగాఁగ జాల్జాలులుగా

సీ. దైతేయహరణవేభాతీవ్రతంబోలె
నడికట్టు గట్టిరి నలినసేతి
లసురవార్తాపరీహరణంబు వోలికఁ
జెప దూదిఁబెట్టిరి శీఘ్రతాన
లసురదుష్కీర్తిమూలాంకురం బనఁగఁ బం
డ్లకుఁ గప్పువెట్టిరి నలినముఖలు
గుహ్యభావాత్తవైధుర్యంబు సూచిగా
ముసుగులువేసిరి ముగ్ధదృశలు

పద్మనాభులీల బాలెంతరాండ్రు పా
లించినారు మూదలించినారు
హొన్నుకులము చెడిన వెన్నెమ్మలను దాది
పిండు ధర్మరాశి బిడ్డకొఱకు

సీ. ఒకసారి చనుదెంచి యుర్వీకళత్రుండు
కౌసల్యపసికందుఁ గాంక్షసేయు
నొకసారి తానేగి యుర్వీకళత్రుండు
కైకయీతనయుని గాంచిపోవు
నొకసారికేమొ యింకొకసారి చని రాజు
సామిత్రులను గాంచి సంతసించు
నితరులఁజూడని యెల్లవేళల దశ
రథరాజు నెడఁద నగ్రసుతుఁ జూచుఁ

గోసలాత్మజాతకోడుకు రాజు నెడింద
వదలిపోఁడు చూపు పిదిలిపోఁడు
ఉఱక పిదిలిపోవునో యమృతాశంకి
రాజు ప్రేమఁ గదలి రవ్వ పొందు

క. రా జగ్నియందు వేల్కొడు
రాజీవాక్షులును గంగరాట్పూజాని
ర్భిజిష్ణులు గారును ర
త్నోజేతయె రక్ష పనునొకొండు దినంబుల్

క. అ పనునొకొండు దినములు
భూపతినగరంబునందు భూదేవాగ్నుల్
శ్రీపతి దయాసుధురనే
త్రాపాంగజ్యోతిసుషమ లావర్జించెన్

సు. దినము బూసిన యామదం బొలసి జ్యోతిర్గర్భముల్ నండి వె
చ్చన కుమ్మించినయట్టి యామదపుగింజల్ వోలె నార్ద్రిప్రభా
ఖను లాత్మీయగృహప్రదీపికలు రాడ్గర్భంబు లేపారెం జి
క్కని యానందపువెల్లు కన్ను మొద లెక్కంబట్ల భూనేయుఁడున్

సీ. జననాయకుండు కౌసల్యాసుతుం గాంచి
బాణమ్ము లన్నియు బహిరవెట్టి
శాంతాపురంధ్రి కౌసల్యాసుతుఁ జూచి
బాణమ్ములను లోన భద్రిపఱిచి
సత్తపోనిధులు కౌసల్యాసుతుం గాంతు
పాణమ్ములో బిడ్డపాళ్ళు వెట్టి
కౌసల్య తనయుని గాంచుఁ బ్రేమకొలంది
ప్రాణమ్ములను బిడ్డలోనఁ బెట్టి

యొక సుమంత్రుండు కను దేవయుగమునాఁటి
వార్త కన్నులయెదుటన మూర్తిగట్ట
నవనిపతికిని గగనమైనట్టి బిడ్డ
యఖిలజనముల కినులకు నమృతవర్తి

క. హేమంతము వెనుసనఁగా
శ్రీమంతిమునై న పగటచేలవిధమునన్
వే మించి పురుటికిఁ ముల
సోమించిరి రాజసతులు సుతులును గాంతిన్

గీ. స్నాన మాడిన బాలెంత చక్కదనము
పరిణయమునాటి యందమ్ము పాదరించు
రాజ శిశువులఁ గాంచునో! రాణుల ముఖ
దేహ కాంతులు కాంచునో! తెలియ లేదు

గీ. రంజితాధరతాంబూల రక్తిమంబు
నిఱుసగవు తెల్లఁదనముఁగూఁ జిటిలిపోవ
నెఱుపు విఱుగుచుఁ దెలినిగ్గు లెక్కఁ చంద్ర
బింబములవోలె సతులు కన్పించినారు

క. నెలపురుడు దాట దైనను
నిలాపతికిఁ బ్రాణ మాఁగనే లే దఱచే
తులఁ గొని పోత్తులలోఁ గా
సలేయు నిరవధికమోదసాగర మీఁదెఁ

గీ. ఆఱుగడియలలోఁ దల్లి యనుట తెలియు
నాఱునెలలకుఁ బైఁ దండ్రి యనుట తెలియు
ననుట నిజమే శిశువు రాజహ స్తమందు
నేడ్చి కౌసల్యచేతిలోఁ నేడ్చు మాని

వ. అపుడొకండవసంబున వశిష్ఠగ్యశృంగులు పిల్లవాండ్రకు నామ కరణంబులు సేయు వేళ నయోధ్యాపురి లోడ్డువిరిగి వచ్చిరి. వశి ష్ఠులు పుణ్యాహవాచనానంతరంబునఁ బల్లెమ్మునిండ బియ్యమ్ము పోయించి కౌసల్యాతనయుని పేరునంతలో మహారాజ బియ్యము పైనిరత్నాంగుళీయమ్మునఁ రామ యని వ్రాసి చందురిడని వారియ కయ మున్న

గీ. సర్వదుఃఖహరమ్ము కౌసల్యపూర్వ
జన్మసంస్కృతి యోంకారసదృశమైన
తెలిమఘురామనామమ్ము ధాన్యలక్ష్మి
యపహరించె మగు నెద హత్తుకొనియె

వ. వశిష్ఠులు రామచందుండనకముందు దశరథుండు రామచందుం డని వ్రాసె. దశరథుండ వ్రాయకమున్న వశిష్ఠుల నోటినుండి రామచంగుండని వచ్చె. ఆలస్యముగవచ్చినమంతుండుబియ్య

ములోఁ జూచి యట్టిరమ్ములు సరిగా గన్పింపక రామభద్రుం డని చదివె

క. ఊరెల్ల రామభద్రుఁడు
ధారణినేలకును ముఖికిఁ దల్లికి శిశువుఁ
శ్రీరామచందుఁ డయ్యెను
దారక మయ్యెను సమస్తధరణీప్రజకున్

వ. అంతఁ గైకేయీసుతునకు భరతుండని సుమిత్రపెద్దబిడ్డ రంగనాథ వ్రతంబుతోరంపుబిడ్డకు లక్ష్మణుండని చిన్నబిడ్డకు శత్రుఘ్నుండని వశిష్ఠులు నామకరణంబు చేసిరి

చ. ఉరువడి మ్రోఁతనెట్టుచు నయోధ్యనియత్పథ మందు స్వాదుభా
స్వరము వినూతనాద్భుతము శబ్దగుణం బుదయించె భూప్రజల్
పరిపరి రామ రామ యన భద్రత క్షుద్రతరధ్వనుల్ తదు
ద్ధురమహిమప్రతారితవిఘాతములై చెడి యొత్తిగిల్లఁగన్

ఉ. అంతన కోసలేశసుతయాత్మజనామము నెల్ల వారి పా
ణాంతరవీథినుండి బయలై చనుదెంచిన యట్టిరంబులై
యింతయు విస్మృతిన్ బడద యేరికిఁ దక్కినవారినామముల్
కొంత కెఱుంగఁగా నడుగుకొందురు వారిని వారు భూప్రజల్

సీ. ఆ చిత్ర మేమిటో యీ పురంబునయందుఁ
బ్రజలెల్లఁ బ్రశ్నోత్తరంబులందుఁ
బ్రశ్న యడుగఁబోయి రామచంద్రుం డంద్రు
బదులుచెప్పఁగ రామభద్రుఁ డందు
రే వస్తు వేనియు నెట నున్న దే యని
యడుగఁబోవుచు రాము నడుగుచుందు
రెచటికేఁ బోవుచు నెటకేగుచుంటి వం
చన రామభద్రుని గన నటంద్రు
మతియు నల్లంతలోపల మాటఁ ద్రిప్పు
కొంటయే గాని మొదలిపల్కులకు రామ
ముద్రగా నాడుదురు వేడములకు వేద
శేఖరంబుల కందని సిద్ధమతులు

మ. శ్రమ మొందక శుద్ధయుక్త విపాసయును దీర్ఘ నిష్ఠకార్యాంతవి
శ్రమ మొందక నిదురింపఁ బండుకొనఁ నిద్రఁ మేలుకొన్నఁ వచో
గ్రిమ భాగంబుల సర్వభూ ప్రజకుఁ దండ్రీ! రామచంద్రా! యట
న్న మహావాక్యమె గోచరించె సుమహానందంబు సంధించుచుఁ

గీ. వృక్షమా మున్నె యున్నది బీజనిర్ణ
యంబయ్యె గోచరించు నేత్రముల కెందు
అసల రామమయం బయినట్టి జగము
నప్పుడే రామమయ మయినట్లు తోఁచె

గీ. సుకృతపరిణతిభేదంబు సువ్వె యొక్క
శిశువె గనిరి కౌసల్యయు క్షీరరాశి
పాలసంద్రపుఁదరఁగల పచ్చి యార
ద్రాక్ష కసల్య మైపచ్చి యారఁజొచ్చె

సీ. వెలికింతలై బోర్లగిలఁ బడఁజాలక
కలశపాథోరాశి కమ్మతరఁగ
చినుకంప మొగము వాచిన తొలిప్రసికందు
కౌసల్యయెడఁదలోఁ గరడు కరడు
లై పొంగులొలయు పయస్స్వాదునిర్జర
నిష్ఠురధారలు నిక్కి నిక్కి
చుబుకు చుబుక్కునఁ జుంచుమూతిని బెట్టి
యాఁబతీరఁగఁ ద్రావునట్టివేళఁ

గీ. గంపు గుటక లుబ్బెడు పసిగళములోని
లేఁతనరములు చిఱుకదలికలు చూచి
రాజముఖమండలమున మూర్తంపుముదము
రాణిముఖమండలమున మూర్తంపుశాంతి

గీ. మొకట నోంకారమును వేదములుగఁ గల్ప
మును యుగంబులుగాఁ బాదములుగ ధర్మ
మజసుతుని మోదవారాశి యాత్మజులుగ
మొగిఁ జతుర్ధావిభక్తై మొనలుసూపె

ఉ. సాధుజలప్రపూర్ణములు సంతతజీవధు లైన యొల్ల పా
ధోధులు నొక్కఁడయ్యు నొకతోవిన తీగపయోధి పెద్ద ధా
త్రీధవు నాత్మవృత్తి మిగిరించిన నల్వురిలోన స్వామి శో
భాధునియై ప్రమోదమధుభావనిదానముగా జ్వలించెడున్

క. తుతునకు శిశుచతుష్కము
పొత్తులలోఁ గొట్టుకొంద్రు పొరిఁ గాల్సేతుల్
గ్రొత్తలుగఁ బురామాన్వ్యక
జిత్తనులై తిరుగఁబడిన చేఁపలవోలెన్

క. మూలదితిజభూతంబుల
గాలి దవిలి పోగువెట్టఁగా శిశువులు ద్వా
ర్జ్వాలాజ్యోతిర్జ్వాల
జ్వాలలు కాపుండు దృష్టితీసిన యేకుల్

చ. ఒలికినయట్లుగాఁగ సరయూజల మెక్కి యయోధ్యభావుల
జలములు చేతికందు నృపుచానలుచేఁద మొగంబెఱుంగరుగా
నెలపురుడై ననాఁడు గమణీత్రయ మూరిక హేల నూతిలో
పల నల చేఁదవేసి రొకబారెడు బాలమృగాలబాఱువుల్

క. ఆ నాఁడు తొట్టిలో నిడి
మానవసతివంశ బాలమార్తాండుని నా
నానారీమణు లూఁచిరి
యానతమృదుహాసరోచిరాస్యాంభోజల్

గీ. నోరు పెగలదటే సేకు నూరక తెగ
రాలిపోవుదు కూనరాగాలతోడ
బిట్టబిగిసెదు తొట్టను బెట్టు స్వామి
నేలగాఁ బాడఁగా నొక్కజోలపాట

క. అన రమ్మ యొక్కపాటను
వనితామణు లెల్ల నిటకు వాయనములతో
చనుదెంచిరొ యొల్లరకును
నినుమడిఁ దాళాలు పడె నటే? నోరులరుగ

గీ. నెల తిరుగలేను మగనిఁగో నీవు గలసి
యత్తగారిని దొలఁచి పెత్తనమ్ము
నెత్తిపై కెత్తుకొంటివి నీరజాక్షీ
నీకునుం జిక్కరగు పుచ్చుడీకతనమొ!

క. ఆని యదలించుచు హేలగ
ననునయముం జేసికొంచు నంభోజాస్యల్
వినమితవదనలు పాడిరి
మనుజేశ్వరశిశువు రావమాధురి కొలయఁగ

క. జోజో కనులదలేఁడ!
జోజో మృగరాజనుభ్య! జోజో కృష్ణా!
శ్రీజేతృదిలీపాన్వయ
భూజానిలతాగ్రభాసిపూవా! జోజో!

తెభ్వ.

జో! కమచారువదనకమలాచూర్ణకపోలవికచసఖ జోజో
జో! కరుణాపాంగకలితతరుణాజూ*వినివారణమధునిధి జోజో!
జో! కృతనాకేశ్వరతతపృతనాజ్యోతిమోహకరణతను జోజో!
జో! కుటిలారాతిహరిణజటిలాచ్ఛోదనకార్ముకపటుకర! జోజో!

మంగళమహాశ్రీ.

పొత్తులనునందములుబొత్తులిసినట్టుగొలపా త్రివలెనొ తిగిలుజోజో!
గుత్తులుగఁబాకిచనిగొత్తళముపేలుసరికొప్పుత్తలగుదాఁకిపవుసామీ!
చిత్తునకు సత్తునకుఁ జిత్తులగు బోనులకు జిత్తులనురించఁగలసామీ!
ఒత్తగిలివండుకొనుముత్తకలియేఁపులనొత్తుగనుపెత్తనముజోజో!

క. మొకరిశిశూ! మాంధాతృని
గకుత్స్థుని దిలీపరఘుల ఘనుఁడగు నజపృ
థ్వీకళత్రుని సుజ్యోతి
ర్ముకురంబా! నిదురపొమ్ము! పో పో! జో జో!

వ. అంత నెలపురుడు పోయిని నేకాంతమున 300

---

* ఆజూ = నారికవాప్తి.

క. కౌసల్యాశయోపరిఁ
గౌసల్యాహ సజలజకాండోపరి శ్రీ
కౌసల్యాసతోసరిఁ
గౌసల్యాశిశువు రాజు కడుముద్దాడెఁ

ఉ. ఏకాసరి చైత్రపుఁగుదిని నారెఁడు మల్లెలమొగలం బలెఁ
రాసిగ రేకకళ్ళుకొను శ్రావణమాసపుఁ గేదఁగుల్ బలెఁ
మాసరమైన కార్తికమాసములో వరివెన్నులంబలెఁ
శ్రీసముపేతులై పెనుపుఁ జెందిరి రానిసువుల్ క్రమంబుగన్

గీ. వెలికిఁ గొనిపోకుఁడీ బిడ్డఁ బిట్టలారు
సంజవేళల నంచుఁ గౌసల్య పలుక
గరుడి వైకుంఠమున భయంపితుండు
మడమలను ద్రొక్కుకొను లెక్క ముడుచుకొనుచు

గీ. బోర్లగిలఁ బడనేర్చిన భూపసుతులు
తలయుఁ గాల్సేతు లిట్టు కదల్చుచుండ
నీళ్ళుత్రివ్వుక చన్న తాఁబేళ్ళపోలిక
శాంతికొడు కమ్మతోఁ గేకిసలుగఁ జెప్పు

చ. తనయును నిద్రలో దొరలి ధాత్రిపయిం బడ నేలపాప కొ
ట్టినదని రక్ష సేసినఁ గడింది గఁ గోసలరాజపుత్రి యే
మనుకొనెనో మహాప్రభువు నాత్మను దాను విదేహరాడ్డనుఁ
పణమగు లక్ష్మినూ పుత్రమిపాపకుఁ దాఁకిన మాటనొత్తిడిఁ

మ. శిశువుల్ నాఁటికి నాఁడు దీపకళికాశ్రీమాత్రిమే కాక ము
గ్ధశైశ్యైర్మిష్టులఁ బల్కరించుజనులఁ గాంచంగ నవ్వంగనుఁ
గుశలత్వంబున నేర్చి గబ్బు వెడలఁ గూర్చుండి రోంకారస
ర్వశలద్యార్కృతులై తిలింగవిషయవ్యాహారపాగ్లేళ్ళలై

చ. కలువరు బిడ్డలఁ ధరణినాథుఁడు చిత్రిము రామచంద్రుఁడన్
బిలుపునఁ జేసిరో పిలుచు బిడ్డలు మాత్రిము రామచంద్రుఁగాఁ
బిలచిన రామచంద్రుఁడును బ్రీతిగఁ జూచును దక్కుమువ్వురున్
గిలకిల నవ్వుచుఁ బరుగేలు మొగిడ్చినయట్లు తట్టుచున్ 305

మ. ఋభువుల్ వేగను లుంచి కాయఁగ ధరిత్రీభృన్మహాస్సుల్ జగ
త్ప్రభువుల్ ప్రాఁకఁగ సాగిరంతట మహారణ్యోగ్ను మంత్రంబులన్
శుభముల్ కూర్ప వశిష్ఠులున్ శిశువు లాశుప్రోజ్జ్వలత్పుష్టి నా
రభటిన్ విద్దెమునేసి రంగన లుదాగల్ చప్పటుల్ కొట్టఁగన్

మ. అవురా! శ్రీరఘురామచంద్రుఁడు ప్రభుండై విద్దెముల్ నేయుచో
హవణించుక నిలుచున్నవైఖరిని బ్రహ్మాలీఢపాదంబుతో
శ్రవణాంతాసతమష్టియై త్రిజగతీరక్షోపతాకంబుగాఁ
బువు పుట్టంగనె దిక్కులం బరిమళింపుల్ పిక్కటిల్లుం గదా!

ఉ. ఓహరిసాహరిక సాగసు లూఁగఁగ విద్దెము నేయ సామి మా
లాహరితాంశువుల్ పొలయు లాగునఁ బచ్చలకంకణాలమా
స్తాహృతిఁ దల్లి దండ్రియును నంద వికుంఠపురీకవాటవీ
ధీహరినీలతోరణవిధిక జెలువారును రామచంద్రుఁడున్

గీ. రామచంద్రుని ప్రక్కఁ నిదాఁసమాధి
రామచంద్రుని ప్రక్కఁ గేళీమహస్సు
వెలిఁగఁ బోరువెట్టు సుమిత్ర పెద్దకొడుకు
రంగనాథుని చికిలితోరంపువాఁడు

క. నెలనెలకు బిగియుచుండును
నెల నెలకును వదులునేయు నెటితోరంబుక
బులకితదేహ సుమిత్రయు
ను లక్ష్మణుని దండవంకనుం గనుఁగొంచుక

గీ. మొలచెడు చివుళ్ళకండూతి నెలవులఁ జన
నురుసు శ్రీరామచంద్రుండు నొక్కినంత
కందిగిఁజయ్యోఁ గోసలఖ్యాతలేందు
సుత జగన్నాథమా స్తనమూచుకంబు

క. తనచంక నెత్తుకొన నీ
యనిచో నెగ్గును సరే యటన్నను దా మో
యను జాలక ధరఁ బడవే
యును బిడ్డల శాంతికొడుకు నుఱక యెగుచుచుక 30½

మ. ధరణీనేత కుమారులఁ నలువురఁ దాఁ జూచుఁ దా జూచు భా
పురులఁ మువ్వురు రాణులన్ బిలుచుచున్ జూపించు జూపించుచ
త్రసన్నంబుల నిచ్చి కన్ను లురలంగాంక్షించుఁ గాంక్షించుఁ జం
దిరు క్రొవ్వెన్నెలకుల్యలంబలె దెనల్ తిర్విించి నవ్వించుచున్

క. బిడ్డల చేతులు మెడపను
నడ్డముగా వేసికొంచు నాస్యాస్యమ్మున్
గడ్డము గడ్డమ్మునుగా
బుడ్డికపోలము కపోలముగఁ బతి చొక్కుఁ

గీ. రామచంద్రుండు సర్వమూర్ధంబు చేతు
లొత్తి చూచును బూరుషు లెత్తికొనిన
లక్ష్మణుఁడు ముక్కులును జెవుల్ తడిమిచూచు
నెవ్వ రే నంగనలు దన్ను నెత్తికొనిన

ఆ. తల్లిచంకనుండి తండ్రిపై కుఱుకును
దండ్రిచంకనుండి తల్లిపైకి
నుఱుకు నంతసేపు నూగిసల్ నవ్వులు
నిదియు రామునకును నేమొ యాట

చ. నడువఁగనేర్చి రంత లలనల్ నడిపింపఁగ రామచంద్రులఁ
గదుకొని యంగనల్ కరముఁగైకొని మధ్యను బట్టువీడినఁ
జనుగ నవ్వుచుఁ జని పసందుగ శ్రీరఘురామమూర్తి మూఁ
డడుగులు వేసి కిందఁబడు నట్లె త్రిలోకము లాఁచినట్లుగన్

గీ. ఎన్నివిశ్వంబులో రాఘవేశు లిండ్లు
మూఁడడుగు లెన్ని వేసిన మొగిడిరావు
ఈ జనుస్సునఁ గృచ్ఛ్రమై యెసఁగఁబోలు
నాకపతిదైన దివ్యకార్యాచరణము

చ. తిరిగి వసంతకాల మగుదెంచె గరుత్మదనకచ్ఛవిప్రభఁ
గరుడి వియస్థలంబున సుఖంబుగ తెక్కలు సాఁచి పోయె నై
హరువునఁ బాంచజన్యములు హంసలు ముక్కులు మించె నందక
స్ఫురదురుకాంతిపుంజములు పుట్టె దిశాభిహతాతపంబులఁ 3.౨౨

రామచంద్రుండు నడువఁగా రాఘవేశ
గృహములం బ్రతిబింబితాకృతులఁ బొలచేఁ
బసి కకుత్స్థమాంధాతృల పసి దిలీప
రఘులతీవ్రులు చివురులొ రాచనడలు

క. ఒకనవ్వు నవ్వ రాముం
డొకకన్నును బెట్ట రాముఁ డొక నడ నడువఁ
బికచనయనుఁడై దశరథుఁ
డకటా! యజు లుట్టిపడిర యని తను మఱచున్

చ. ఉత్తగకోసలంబులను నుత్తగశబ్దము దిక్పరంబు కా
దెత్తున కెత్తు గొప్పతనమే యని తా వినఁ బల్కఁ సూర్యవం
శోత్తములై న వృద్ధుల ఛలోక్తులకుఁ బయియెత్తు పుట్టి నం
చుత్తమురాలు కోసలనృపోద్భవ రామునియండఁ బల్కెడున్

గీ. తొడలపై రామచంద్రుని నిడుకొని నృపుఁ
డేడుగుఱ్ఱాల రథముపై నెల్లపురము
నరుగఁగ ననూరుయుతబాలతరణి పొడిచె
సాధనులు క్రమ్మిన యయోధ్యవీథులందు

సీ. ఎగఁబడి శ్రీరాము నే పూఁట కా పూఁటఁ
గనకున్నఁ బ్రాణముల్ చనెడి యా యు
యోధ్యాపురీప్రజ లూరేగుచున్నట్టి
రాముని గనుగొంచు భ్రాంతి పొంది
దూరానఁ జనుదెంచు శ్రీరామచంద్రుని
జూచి పూర్వంబునఁ జూడనట్లు
దగ్గరగాఁ జన్న తరుణరాఘవమౌళిఁ
జూచి తా మప్పుడే చూచినట్లు
దూరమై చన్న యరదంబుతోఁవఁ గాంచి
కూడి రాముని జూడనే చూడనట్లు
కనులచే వంచితులుగాఁగఁ గళవళింత్రు
బహువిచిత్రజీవులు రామభద్రుఁగూర్చి

చ. ధనువులు పూని భూపతిపదంబులయం దెఱఁగంగ వచ్చు వీ
రనికరముఁ గనంగొనుచు రాముఁడు వారల చేఁతనుస్సులం
గొని చిఱునవ్వులఁ ధనుసుకొప్పులు గూర్పఁగ నల్లెత్రాళ్ళు నం
చినవెస ఫెళ్ళుమంచన హసింతురు వీగులు విండ్లలోఁ బడిఁ

గీ. రాముఁ డడుగంగ ధనువు నీరాదు ధనుసు
రాముఁ డడుగంగ నీకుండరాదు పైఁ ధ
రాపతిభుజావిమర్దనోగ్రంబు ధనువు
విఱిగిన విదేహు లైనట్లు వీరు లెంత్రు

మ. తరుణాబ్జారుణలోచనుఁ బ్రభువు నంతఃపత్తనీసేవకుల్
ధరణీనాథునిపుత్త్రి నెత్తుకొన జిత్తంబందు వాంఛించుచుం
డుదు శ్రీరాముని విప్పుకన్నులను దోడ్తోఁ గాంచి యుష్ణీషముల్
చరణాబ్జంబుల నుంచి భీతిసమసాకారంబులఁ జేయుచుఁ

చ. తిరిగి వసంతకాల మదెంచెను మాధవుఁడుఁ బ్రభుత్వవై
ఖరిని వనాంతముల్ బహుముఖంబులఁ బొందఁగ స్వీయముద్ర ని
ర్భరసునోభిరాముఁ డయి రాజిలె రాజితరాజకీరముల్
పరువులుపెట్టి నాత్మభువువారువముల్ హరిదుజ్జ్వలాంగముల్

శా. ఆజానేయము నెక్కి ప్రాతరుదితాభ్యాసంబులై నిర్వముఁ
శ్రీజేతృప్రథమానమూర్తి యయి రా శ్రీరామచంద్రుండు వీ
థీజాగ్రత్పురకామినీనయనదీధిత్యంశుమాలాచ్ఛటల్
రాజీవంబుల తోరణాల వరుసల్ రాజిల్లు నిస్వాంకలఁ

మ. వినిపించుఁ బ్రతినాటఁ బ్రొద్దుట బహిర్వీథీపురోద్యానధా
త్రిని నభ్యాసము సేయుచో రఘుశిశుక్రీడాభుజాస్ఫాలఘ
ట్టనవిస్ఫారితశింజినీపటుధనుష్టాంకార భాంకారముల్
పునరాయాతపునఃప్రయాతఖగరాడ్భాజాగ్రఫీటాకారముల్

శా. మత్తాశ్వంబులపై మదేభములపై మన్నించి యెక్కించకుం
డెత్తుం పల్లపు జోటులఁ రథము పోనీకుఁ డడ్డొక్క
గ్రత్తఁ జూడు డటంచుఁ జెప్పెను ధరాకాంతుండు నీ [illegible]
హృతీవ్రత్వముఁజూపు రాముఁ డవియే యెక్కంగ [illegible]

చ. నిలువక సజ్జితం బగుచు నేలపయిఁ బద నాడుచుండి గం
తు లిడుచు ముట్టెఁ గాల్నడుమ దూయుచు మానిసి నెక్కనీని ప్ర
జ్వలితహాయంబు నొండు పరుషప్రతిభాళిని గొక్కఁ డెక్కులో
పల రఘురాముఁ డెక్కెను సవారును దీసె హయం బుసగ్రతఁ

చ. నుగుసులు గ్రక్కు-కొంచును దనూరుహకూపము లెల్ల స్వేదముల్
తెరలుచు రాయిడించి తెలితెల్లెలు గట్టుచుఁ దూఁగిపోవుచుఁ
మరలిన మావు రాముఁ గని మానవనాథునిబంట్ల ప్రాణముల్
తిరిగియ వచ్చె రాజునకుఁ దెల్పరు రాముని సేత నొక్కరుఁ

సీ. మాఁటిమిసేఁతకు మలఁగనిదానిని
శృంఖలాబద్ధమై చెలఁగుదాని
గళమున వ్రేలాడఁగట్టిన యినుపమే
కులకమ్మిరాపిళ్ళకును విదీర్ణ
ఘీంకారనినదభయంకర మగుదాని
నన్యగంధేభంబు వఱలఁ జూచి
రాముండు తుండంబు రాఁబట్టి కుంభస్థ
లం బెక్కి యదలించి లంకె లూడ్చి

మిడగుడె సడల్చి వెలి నాల్గుకడలు తోలి
కొట్టమునకు మఱల్పఁగాఁ గుతిలపడుచు
మావటిం ద్రబ్రమందరు ననుజనాథు
వలని భయమున నెదలలోఁ గళవళించి

గీ. రామచంద్రుండు వదలు నారసముతోడ
లక్ష్మణుఁడు పర్వువెట్టును లక్ష్మణుండు
వదలు నమ్ములతోఁ బాటుగ బయలుదేరి
పరువునిడు మున్నుగా రామభద్రమూర్తి

క. రథచోదనదక్షతలో
బ్రథమతకై చను పరీక్ష రాముం డొక సా
రథిగా లక్ష్మణుఁ డొక సా
రథిగా లీల యనుచు దశరథుఁ డొప్పిఁ గొనఁగ 3౬౪

ఉ. ఒక్కఁడు బారుగాఁ గదలె నూఁగి రథాళి; రథాళి యేగుచో
నొక్కవిచిత్రవల్గనమహోద్ధతి దాశరథుల్ రథంబులన్
మిక్కిలిఁ దోలి రంతన నిమేషములో మునుమున్నుగా ధరన్
జొక్కినయట్లుగాఁగఁ బఱచెన్ హయముల్ రయతీవ్రమూర్తులై

మ. అథ ధారాగతులై యొగిళ్లను దిగుళ్లో నేలపైఁ బోవుచో
రథముల్ సుంతయుగ్రుద్దుకోవు హయముల్ భ్రాంతాకృతుల్గావు నే
రథియున్ స్వీయరథంబుఁదప్పికొనిపోరా డట్లు పోఁజాలఁడున్
బ్రథముండై రఘురాముఁడేగఁ బిఱుదన్ రాజిల్లె సౌమిత్రియున్

సీ. ఈ పసికందుల యీ పసిచేతులు
ప్రగ్రహంబుల నెట్లు పట్టఁగలిగె
నీ పసిబాలుర యీ పసినునుసులు
నశ్వంబులను నెట్లు లమరుపెట్టెఁ
నీ పసిపాపల యీ పసిమేనులు
వేగభారం బెట్లు లాగఁగలిగె
నీ చిట్టిప్రభువుల యీ చిట్టిశక్తి
నొగి రథశిక్ష యెట్లొదిగివచ్చె
నని భయం బందుటో లేక యబ్రమందు
టో ముదంబందుటో డిందుటో లేలియక
రాజు మఱి రాజు మించిన రాజప్రజలు
నలిగిన యెడందలం దమునసుక్కలైరి

క. మొదలిబరువు ప్రిదులుటతో
నిది యద నని చెప్పి రశ్వవృత్తాంతంబున్
మదగజ వృత్తాంతంబును
బెదరు వదలి రాజభటులు పృథివీపతికిన్

చ. నలువురు పుత్త్రులన్ ధరణినాథుఁడు తా మృగయావిహారవే
ళలఁ గొనిపోవ రాముఁడును లక్ష్మణుఁడున్ మదకుంజరంథముల్
పులివివృతాస్యముల్ హరిసమూహసటల్ పెరికిం [illegible]చ్చి యు
య్యలలుగ నూగి కార్ముకము లెత్తరు నాని [illegible] శ్తముల్

సీ. చెంగలించెడు మహాసింహంబు సెలవులు
నిక్కువంక నిరువురు నిడియఁబట్టి
యెదురేగు మత్తకుంభీంద్రకుండాగ్రనా
సారంధ్రముల ద్రవ్వేళ్ళు సాఁచి చీల్చి
వెలికింతలుగఁ ద్రోఁచి పులి నొక్కఁడొక్కఁగా
గొంతుపై నొక్కఁడు గోళ్లగ్రుంచి
వృక్షమూలము పీట వెట్టి కూర్చుండిన
పందిమొట్టియ బీటువాఱఁ దాఁచి
చిక్కుతపులులకుఁ గన్నులు చిక్కుతలునడ
మించులై వానిముందుఁ గుప్పించి దూఁకి
యల్పమృగముల నదలించి యలపుఁగొనరు
రామలక్ష్మణు లధికశౌర్యంపునిధులు

క. తనితల్లి యెత్తికొని త
న్నును ముద్దాడంగ వారునుఁ బీరును రా
ముని లోకాద్భుతకర్మలు
వినిపింపఁగ నమ్మ దెన్నివిధములచేతఁ

ఉ. అట్టివ యీనె సీదు పనులంచు వచింపఁగఁ దల్లి రాముఁడుఁ
బట్టివ వారిపల్కులను బొలురు లోకమునందుఁ జేతురే
యిట్టి విచిత్రవార్తలను నీ పలుకుల్ విని తల్లి నవ్వు నా
బొట్టయు నవ్వు నెల్ల ననబోడులు నవ్వుదు రొక్కయుమ్మడిఁ

మ. ఒక లోకాద్భుతశౌర్యవృత్తమును దా నొప్పారఁగా జేసి కై
కకుఁ గాన్పించుకొనుఁ రఘూద్వహుఁడు నాకై కేయియానందబా
ష్పకదంబంబులు గద్గదస్వరములుఁ సంతోషకుల్యాతరం
గకడోలాగమనంబులుఁ మురిపముల్ గాఁ జూచుచుఁ జూచుచే

ద్విపద
నా తండ్రికిని రంగనాథుండు రక్ష
నా తల్లికిని రంగనాథుండు రక్ష
మా బాబునకు ధర్మమహిమలు రక్ష
మా బుజ్జికిని మౌనిమహసులు రక్ష

దేవి కౌసల్య పాతివ్రత్య రతి
శ్రీవశిష్ఠుల తపస్సిద్ధుల్ రతి
దశరథేశుల పూర్వతపసులు రతి
ప్రసమితాఖిల దైత్యభావంబు రతి

క. అని దృష్టి తీసిపోసెడు
నని వీపున నేలసున్న నద్ది చమిరెడుఁ
దన చంకకెత్తికొని రా
ముని కే లెత్తెడఁగ్రుచ్చి మోము మోమున నిడుచుఁ

సీ. ఎవరయా యీ స్వామి లెవరికో యీ వంగ
డపుఁ దొలిపెల్లు కిసపునివాలి
యెవరయా యీ దోర లెవరికో యీదిరా
జపవిద్రాకీర్తి చొక్కపువయ్యాళి
యెవరయా యీరాజు లెవరికో నవకోస
లపృథ్వీలక్ష్మి భోగపుసుమాళి
యెవరయా యీతండ్రు లెవరికో చిన్నారి
వపువుడాలేఁడి సీలపుకువాలి
యని కవుంగిటఁ గ్రుచ్చుకో నాస్యమందు
ముద్దులిడుకోఁ గడుపుమోద మూర్ధముంచి
కిలకిలార నవ్వించుకోఁ గేకయాత్మ
జకును దెంపును దెఱపియు జాగు లేవు

చ. ఉరువడి వృద్ధదాసి కనుచుండిన నూరక పలుకరించు; మం
థర కనకుండఁ జూచి రఘునాథునిఁ గైకయు ముద్దులాడు; సీ
గరి పినతల్లిఁ జూచుటకుఁగా నటు లిట్టటుఁ జూచి పోవు మం
థర కనుచుండెనేని రఘునాథుఁడు కోపములోని నవ్వులన్

కీ. దొంగగాఁ బోయి రామచంద్రుఁడు సుమిత్ర
కనుల చేరల చేతులఁ గప్పుచుండు
నెదురుగా నిల్చి లక్ష్మణుఁ డెగచినవ్వుఁ
దిగిచి క్రువ్వుఁ గవుంగిట దేవి సుతుల

చ. తన తొడ లెక్కి- యాడెడు సుతద్వయ మొక్క- విచిత్రకంఠహా
రనిభృతరత్న నీలమణి రాజితపార్శ్వము లట్లు కుండలా
పణిహితరత్న నీలమణిరాజితకాంతులునా నెసంగఁ జూ
చిన కనులఁ సుమిత్ర యెద చిమ్మనగ్రోవులఁ ద్రిస్మరించెడుఁ

చ. తిరిగి వసంతకాల మరుదెంచె వినూత్నశిఖప్రభాశిఖా
హరణముఁలో లె నొప్పెఁ జివురాకుల తుల్లతుదల్ జగాజిగుల్
రురువులు లేఁతపచ్చికలు రోసెను సాగెను చూతచెట్లు గం
బుర లుమిసెఁ వసీశిలలు మోసిన కస్తురిలేళ్ళ పక్క ముల్

కం. చికిలిచుక్క-లుగ నారికెడంబె పూచెనా ?
చిన్నారిమావి పూచినది తాను
సాలంకలుగఁ బారిజాతమే పూచెనా ?
చిరుమల్లెతీవ పూచినది తాను
సింతలింతెలు నింబవృక్షమే పూచెనా ?
సిరిసన్నజాజి పూచినది తాను
పైడిగంటలు మెట్టప్రబ్బలే పూచెనా ?
చిన్నిగన్నేరు పూచినది తాను

నల్లవిసెమొక్క-యే పూచెనా ? మనోజ్ఞ
ముగ్ధమధురోచిఁగల్వారనులను బూచెఁ
దాను మాధవుఁ డరుదెంచు దారియెల్ల
నవవికాసంబు జుటజంటలుగఁ బూలిచె

శా. తేజస్కాములకుఁ వశిష్ఠు లుసనీతిఁ గామ్యసావిత్రి సు
శీజాగ్రన్మతిశుద్ధి కల్గ నుపదేశించెఁ ద్రిపర్యాయసం
ధ్యాజీవాతుమనోనిధానములు ప్రాణాయామపారీణతా
భ్రాజిష్ణుల్ శిశువుల్ సెలంగి రచలాంభఃపుండరీకాక్షులై

చ. రఘుపతియిండ్ల నుత్సవపరంపర సాగెను లేశలేశమై
యఘము లసల్ సిసల్లుఁ బరమాణువు లౌచు మొదల్లుకుంగె బా
లఘునమనోజ్ఞ వక్త్రిచపలాభ్రువు రాముని గాంచి జల్లుగా
మఘుపునికోరు- లొప్పె మహినుండలభాగవతుల్ సమార్ద్రమై

సీ. నడినెత్తి నాఁబసియడుగుజుత్తులు చాగ
నారమేఘులలతో నల్లయవిసె
నార మాంజిష్ఠవర్ణపుఁదుండ్ల చిఱుగూడ
కట్లతో గురుచర్మకలితమయిన
యుత్తీయములతో యూపవ్రకము లపి
డితములు బెరడుతోడివి లలాట
పర్యంతములగు నాశ్వత్థదండములతోఁ
గనులకాటుకలతోఁ గొంకుమోర్ధ్వ
తిలకములతోడ జిఱుతబుగ్గల నవాంజ
నాంకములతోడ స్నిగ్ధపాదాంబుజముల
పసపుపారాణి నొప్పిరి వటువు లంత
వనజభవు పూర్వరంగసాధనము లట్లు

క. ముదితుఁడై "భిక్షాం భవ
తి దేహి" యని తల్లి నడిగె దేవుఁడు రామం
డు దయాస్ఫోతసి "త్వంచ మ
మ దేహి" యని తల్లి రాము మజి ముద్దాడెన్

క. రామునకుఁ దల్లి యిచ్చెను
హేమాభరణములు భిక్షు మిందునపళా
శ్రీ మున్నగుసంతతియును
ప్రేమవిభవభాగపాంగపీతాంశువులున్

క. క్రమముగ మ్రొక్కిన మువ్వను
కుమారులకు నటువులకును గోసలసుత యి
చ్చె మురిపెములు ముద్దులు హే
మమహాభూషణ వితానమణి పుంజములున్

క. క్రమమున మ్రొక్కిరి నలువురు
సుమిత్రసును రాజసుతులు సుదతీమణి మా
రమరాయువులును బటుదో
శమందదర్పు లగుఁడంచు నాశీ స్సిచ్చెన్ 3౮౮

క. నవధర్మపరాయణుఁ డై
భువి నేలు మటంచు రాము మొగి దీవించెన్
కన శత్రుఘ్నుఁడు పుట్టుకఁ
గవ రాముఁడు జీవితమునఁ గమ్మనికొడుకున్

క. రాముఁడు ప్రియు కెక్కెను గైకకుఁ
బ్రేమోల్బణమోదభావపీచీధారా
గ్రామితదృగ్రోషకు ధీ
రామోదప్రవిచలాంతరామోఘకుఁ దాఁకన్

ఆ. కేకయాత్మజాత కేశవునకు భిక్ష
పెట్టు మణుఁగు కట్టి పట్టుదట్టి
పిడిని మరకతమ్ము తొడిగిన చుఱకత్తి
వజ్రపుంఖతమ్ము వాలుటమ్ము

చ. మొగమున నింతయై మురిసిపోయెను రాముఁడు కైక కన్నులం
దిగము మఱింత యింత యయి యేళ్లులువాఱెఁ దదంతరంతర
స్థగిత గభూర్వ్యహ్ర్యవలసచ్ఛ్రుమూర్తి మఱింత యింతయై
జగములు పట్టరాని యొక సాహసదీర్ఘతనుత్వ మొప్పఁగన్

శా. తత్రత్యుల్ బుషులెల్ల స్వీయమహిమల్ దాకొల్ప రాముండు గా
యత్రిం దా నధికారియై గురుని పాదాబ్జంబు నంగుష్ఠమున్
ఛాత్రుఁడై మృదుపాణిపీడనమునన్ సంవాహనం బొప్పఁ దా
నై 'త్రియ్యర్థ మధీహి భో' యనుచు సంప్రార్థించె నేకాగ్రతన్

చ. గురువులలో గురుండు తనకుం గురు వౌటయె భాగ్యమో! నిరం
తరము సనాతనంబయిన తత్త్వము తా నగుటే విచిత్రమో!
గురువు పచించు విద్య తన కూడు విచిత్రమహోపచోమయ
స్ఫురణమొ! శబ్ద మిట్టి శ్రుతిఁ బొందిన రాముఁడె యుంగు సర్వముల్

గీ. పలుకుతోఁ దోఁచు శిక్షయు వ్యాకరణము
స్వరములోఁ దోచు నర్థావసన్నరీతి
గమనమే చెప్పు ఛందఃపరికార మెల్ల
నల ప్రకాశించు నెల్లశాస్త్రార్థచయము ౩౯

గీ. ప్రహ్వమాన్న సగ్నింధనహైతు చరణ
ములను సఖ్యమునంబును దొలఁగఁబెట్ట
స్మృత్యుదితమైన బ్రహ్మచారివిధు లెల్ల
స్వామియందున వాచ్యదోషంబు లయ్యె

మ. చకితాఖండ రామ డశ్వగజశిక్షాశాస్త్రసుర్యాదు లూ
రక బోధింప గురుండు శ్రద్ధమెయి నేర్వం జూచుచున్నట్లుగా
మొకముం బెట్టు ధనుర్విచిత్రకలనంబుల్ శబ్దవేదుల్ విము
క్తకలంబంబులు సర్వమిత్ర దెలిసి చక్కఁ నేర్చుచున్నట్లుగాన్

మ. ఒకశాస్త్రంబున మగ్నమంత మును దా నూహించెనో లేదొ దే
శికుఁ డా యింతి వచింప గామున కడిఁ జిత్తంబున బూర్వకా
లికమై యొప్పను బ్రాప్తకాలమున నోలిఁ వృక్షముల్ వోలెఁ దా
వికిఁ బర్యాతిముగాఁగ రాము నెదఁ బుష్పింపఁ దళాగ్రముల్

శా. మత్తేభంబులు రామచంద్రవదనాఘ్రాతంబులై వచ్చు ను
ద్వృత్తధ్వనము లాలకించి బెరుకు శ్రీరామచంద్రాననో
దత్తామణ్యవినూత్నగీతికలచే నాకృష్టమై వచ్చు లీ
లా తత్శ్రీరఘునాథవంశశిఖదీవ్యద్వానశిష్యాకృతుల్

మ. నిభృతాశ్వంబులు రామచంద్రమృదుపాణిస్పర్శచే వేగవ
ల్లభముల్ నాడులఁ జక్కిలంతిలయి హేలానాయపీచీపరి
రభశ్రేష్ఠోద్గమనంబులఁ జనెడు ధారారేచితస్కంధిత
ప్రభుసర్వాంగవిచిత్రరేఖలు సముద్భాస్వత్ప్రభాకారముల్

మ. కనదక్షిప్రవిభాస్వరుండు నొగ లెక్కఁ డెక్కెపై గాలు వె
ట్టిన జాలుఁ రఘుమూర్ధ్వ రథ్యఖురధాటీఘట్టనోద్వేగకు
ట్టనధాతీవిలుతత్పరాగసురఘంటామార్గముల్ గాఁగఁ బో
వును గాకుత్థరథంబులుఁ సురలమావుల్ లజ్జనేఁ గుందఁగన్

మ. పదులుఁ ముప్పదులుఁ శతంబులును వేల్ బాణంబులెంతెంతలో
నొదుగుఁ ముష్టికి నెంతలోనఁ జనెడుఁ వ్యూహంబులింతంతలో
నది పన్నించును మార్గ నింకొకఁడుగా నన్వేసరుం డౌచు నే
పదముఁ దానయి కానవచ్చు బృతనాభాగంబులం దెల్లెడఁ రంతి

మ. కడునేర్చిన రఘురామమూర్తి పటుఖడ్గక్రీడఁ గావించుటల్
పిడియుఁ శత్రుకరాసులఁ బిడులచేఁ బీఁకించి వాటొడ్డుటల్
నడుమఁ శత్రుకరాసులఁ నఱకుటల్ నరిఁచుటల్; చూపి యొ
క్కఁడ నింకొ క్కఁడగొట్టుటల్ పొడుచుటల్ కేడించుటల్ రాచుటల్

మ. పగసుప్రోజ్జ్వలభిండివాల పరిఘపాసాసిసంకీర్ణతో
మరముఖ్యాయుధసంప్రయోగమున సామర్థ్యంబు నాన్యాత్తముద్ధురుఁడై నేర్చెను రామచంద్రుఁడు మృగేంద్రుంబోలె గర్జించిన
కరిసంఘంబులు మొగ్గతిల్లఁబడు సంఘంబుల్ విదీర్ణంబులై

శా. ప్రీతిఁ రాముఁడు నేర్చినన్నియును నేర్చెఁ లక్ష్మణుం డాత్తబా
హాతివిత్వము నూపువేళ నధికుం డాతండొ యీతండొగా
నేతృత్వంబునఁ దత్ప్రయోగముల శాంతిం బొల్చు నాకారముఁ
జేతం బొప్పను రామచంద్రునకు; విఖ్యేపంబు పొమ్మిమ్మికిఁ

మ. తొడుగఁ వేయఁగఁ దీయఁగా భరతశత్రుఘ్నుల్ సమస్తంబునఁ
వడితో నేర్చిరి రామలక్ష్మణులతోనఁ గించిదూనంబుగా
నడిసందిఁబులు నాల్గుగాఁ బ్రళయగంధాంభోదముల్ నాల్గుగా
విడివడ్డన్ రఘుబాలకుల్ నిలువ రే వీటఁ మహాశూరులుఁ

మ. తమరై రాఘవు లర్థశాస్త్రమును వాత్సాశాస్త్రముఁ నేర్చి గా
తమముఖ్యర్షి కృతస్మృతి ప్రవిలసద్ధర్మంబులఁ నేర్చి రు
త్తమధీమంతులు కామసూత్రముల తాత్పర్యార్థముల్ నేర్చి సా
ధుమతుల్ పాఠముఁ సేసినా రుపనిషత్తుల్ బ్రహ్మసూశిష్యులై

మ. తమపూర్వుల్ రఘువంశరాజులచరిత్రల్ చిత్రముల్ వ్రాసి చి
త్తములఁ బొంగుము రా నృపాత్మజులు ముత్తాతఁ దిలీపుఁ వశి
ష్ఠమునీంద్రాశ్రమధేనుపాలనపు విష్ణఁ గొల్ల వేషంబుతోఁ
దమితో నింనుఁతిసమేతు నజునిఁ దాఁతఁ ద్రివేణీగతుఁ

మ. రయధీశాలి రఘూద్వహుండు సుధారావేగ [illegible]గారి శు
క్లయజస్సుల్ పఠియించుచుండి జనకక్ష్మానాథు నాస్థానమం
దయి పొమ్మండగు యాజ్ఞవల్క్యకృతవాదాశ్చర్యముల్ భావనా
మయతం జూచుచు నండె యున్నటుల సంభావించుఁ జేతోగతిఁ

మ. మనసై రాముఁడు మైథిలేయపరిషన్మధ్యంబునఁ యాజ్ఞవ
లుక్యుని వాదాద్భుతముట్టియద్భుతము నాలోచించుఁ జేయంగఁ జే
సినచో నట్టిది మైథిలేయసభలోఁ జేయఁ వలెఁ వేదముల్
వినుతించుఁ మిథిలాసభాగతమహావృత్తాంత మం చెంచుచున్

మ. ఘనులై వారొకవిద్య నేర్చి మఱియొక్కం డేమొ నేర్వంగలే
దని చెప్పంగను నాని? యా వయసునం దాలాటిపజ్జల్ గడిం
పను వీలౌనె యనంగ వీలగునె? సర్వజ్ఞంబునఁ సర్వకా
రణమా వెల్గును దేశకాలములు కార్యంబుల్ ప్రతారించునే?

మ. పదిరెండేడులు వచ్చినఁ రఘుసుతుల్ ప్రౌఢోగ్రదోర్దండులై
మదనాగాకృతులై మహాంసులయి శుంభజ్జృంభిరోరస్కులై
యుదితోదగ్రమృగేంద్రమధ్యులయి రంభోరుపీఠావంతులై
సదయుల్ శౌర్యనిధుల్ వినూత్నరఘువంశస్వాములైయొప్పఁగఁ

మ. పదిరెండేడులు సాఁగినఁ రఘుశిశుల్ పారంభసౌముఖ్యస
మ్మదితోత్సాహపరంపరాపరిణతంబుల్ తేజముల్ పోవులై
యొదుగంబేర్చిన మేనులఁ శిశిరవాయుప్రోన్మమన్మూలనా
బుదముద్ధాకృతులై చరించి రమృతంబుల్ దృష్టి వర్షించుచున్

మ. పదిరెండేడులు నిండినఁ రఘుసుతుల్ పర్వేందుబింబాననుల్
మదకుంభీనసరోషలుజ్జ్వలితసింహోజ్జ్వలుల్ పోయి నా
ల్గుదెసల్ రాజులనుండి కప్పములు గైకోసాగి రాశాంతవ
ల్గుదురాత్మరథస్వనంబులు పతాకల్ భీతిఁ గల్పింపఁగఁ

మ. చెలువల్ చెల్మలు నబ్బుగా మఱుల వచ్చెంబో వసంతంబు క్రొం
జిలుమల్ చెల్మలఁ బండఁగా మఱులఁ దెచ్చెంబో వసంతంబు పి
చ్చిలముల్ తేనెలు కాల్వలై సొగసు హెచ్చెంబో వసంతంబు వె
న్నెల పండ్రెండగు రేకలఁ దగె హిమానీకాంతిబింబంబునఁ

మ. కదలంగా మధుమానసన్నిహిత శుక్లద్వాదశీచందు్రఁడుఁ
జదలం జల్లనివెల్గులఁ మెదపె మోహారిదీప్తిఁ దటా
కదళీతీరవనవల్లరిఁ వెలలు సొగఁ భావిసంహర్షసూ
చిదరస్పృక్కిరణోల్బణత్వవిభవశ్రీస్నిగ్ధముద్గార్భతిఁ ౪౧౬

మ. తలిరుగ్రాయపు రాచవాండ్రి కృతగోదానవ్రతుల్ పంచచూ
డులువాగ్బాహసిచండసంయతులువ్యాటోపుల్ బహిస్సంధ్యులున్
దళితాశీవిషభుగ్భిఖండసదుపానచ్ఛత్రులుఁ ఛాత్రితా
కలనాతుష్ట వశిష్ఠులున్ రఘుభగాకాంతార్భకుల్ పొల్చుచుఁ

మ. పటుబాహాపటుమూర్తి స్వామి ధనుర్భాస్వంబు నిత్యంబు సే
యుటయున్ గైకయివచ్చిచూచుటయు'నోసూతాంత్రిడా'యీబాణమి
ట్లటు నట్టి'ట్లని చిత్రిగారములు లక్ష్యంబుల్ విదారింపఁ జె
ప్పిట చేయించుటయుఁ ముదంపఁటయుఁ బొల్చుఁ బనీషిధికఁ

మ. తన విల్లేగతిఁ బట్ట నమ్మి నెటు సంధానింపఁ గైకేయిశా
సనమే శాసన మా ప్రభూత్తమునకుఁ జక్రంగఁ గైకేయి 'విం
టిని నీపక్కఁగ నమ్మిటుల్ పడలుకొంటేఁ దాఁకు నం'దంచుఁ జె
ప్పినులక్ష్యంబునుదాఁకు రాముఁడనువ్వుఁ నవ్వుఁ గైకేయియుఁ

మ. ఎలమిఁ దా నిది వేళిపాళ యని లే దెల్లప్పుడుఁ రామచం
ద్రుల్ తానుఁ దన కార్ముకంబు వడిఁ జేకుఁ గైకయీనాథభూ
ములఁ దత్సైధవమిత్రపత్నినిహతంబుల్ లక్ష్యముల్ దూయు లో
పల రా మంథర పోన మంథర భయభ్రాంతిఁ సివా లాడఁగఁ

శా. తా హాస్యాద్భుతశీలి రాముఁడపుషత్కంబుల్ ప్రయోగించుచో
హాహాకారము లేచు మంథరను రాయఁ బాయఁగా సేయుఁ ద
ద్ధాహాకారము లెంతగా బలియునో హాస్యంబుఁ దా నంతగా
బాహాస్ఫాలనమూర్తి చేయు రఘురాడ్బాలుండు గగ్గోలుగాఁ

సీ. డొక్కబుట్టువిధాన డోలుడఁతుతో
డొల్లగుమ్మడివోలె డొల్లుకొంచు
గూనతో మఱుగుజ్జు గునగునఁ బరువెత్తు
రాముండు నవ్వి పరాకనించుఁ
దొక్కటపడి కైకతోఁ జెప్పుకొను బోయి
మంథర రఘురాము మక్కలింపుఁ
గైకేయి నవ్వుఁ జిక్కనికొక్కపున్నవ్వు
మంథర కోపించు మాఁగిమాఁగి

రొక్క నీయందె పరిహాస ముజ్జ్వలించు
రామభద్రుఁ డెంతటి తపోరాశి వంచు
నవ్వు కా నట్లు మతియును నవ్వనట్లు
చంచలించును జేతు లాడించి కైక

మ. సుడియక బ్రత్యణువుక బ్రవేగధుర మాచుం బంచకళ్యాణి సా
వడిలో నూరక కట్టివేసిన నసృగ్బాభోల్బణంబైన కై
వడి నిల్పోపక రామభద్రుఁడు ధనుర్వైదగ్ధ్యసాఫల్య మే
ర్పడు మార్గంబులకోసమై వెదకుసౌత్రశ్రీ లహో లిస్తలక. ౪౨౩

ఖండాంతము

గీ. శివ! భవన్మూర్తి పులకాలి చెలఁగుగాత
మిద్ది యవతారఖండంబు నెద్ది వినను
మనసుపడియెను దాఁ జంద్రమౌళినృపతి
నావలన సత్యకవివిశ్వనాథువలన

చ. అరయఁగ నూహకి తనయంతన తాను ఘటిల్లునో పురా
భరిత మనంతసంస్కృతిశుభంబునఁ జేకుఱుఁగాక యట్లు చే
కుటిన శుభంబుతోడ నొనగూడినపూర్వపుఁబున్ని మాదుకో
స్ఫురణ ఘటిల్లుఁ భావనవిశుద్ధము త్వద్గతభావ మాత్మభూ!

పంచచామరము

శిరస్సురావళీసరిచ్ఛుచిస్థితిప్రశీతలా!
ధురాధరద్వియద్ధరిద్విధుస్థిరారసాతలా!
యురుపరిశాంతమూలకంద! యోగిహృత్పరాయణా!
విరావసర్వలోకతుంద! శ్వేతపర్వతాయణా!

అహల్యాఖండము

క. శ్రీకాత్తకీర్తినూత్నసు
మాకారకబాలచంద్రమఃకోటీరా!
యేకాంతభావలేఖా
శ్రీకోమలయోగిసాధుహృదయగుటీరా!

గీ. అగ్ఘ్యమర్ఘ్యమర్ఘ్యమ్ము పాద్యమ్ము పాద్య
మవనపతిఁ జెప్పఁబంపుఁడీ! యవనిపతికి!
జెప్పఁబంపుఁడి! ప్రభువు వశిష్ఠమునికిఁ
దెలియవలయు బ్రహ్మర్షికిఁ దెలియవలయు

సీ. కక్ష్యాంతరములఁ జక్కఁగఁ దోవ వదలుఁడా!
ద్వారపాలకుల మొత్తములవారు
ఇరువంకలను బరాబరులుగా నిలువుఁడా!
చాలులై వెండిబెత్తాలవారు
రహిని గర్వాగనీరాజనం బెత్తుఁడా!
కంకణా లులియ హెచ్చగ్గ్నివారు
నింజామరమ్ములు వీవుఁడా వినయమ్మ
కందళింపఁగఁ గంచుకాలవారు

ఎవరయా? పతీహరు లా యెవరొగాని
యవనినాథునకును గబు రందవలయు
నింక నిచ్చటనే యుండి రేమి మీరు?
రాజఋషి బ్రహ్మఋషి గాధిరాజసుతులు

ఆ. అంతర్వంశికు లిట్లుగా నుడుసులై యంతంతఁ దోకిక్కళ్ళుగా
నింతంతం జని సౌవిదల్లకజనుల్ హెచ్చగ్గళ్ళు దౌవారికుల్
బంతుల్ దీరిచి కొల్వఁగాఁ బనిచి భూపాలుఁ బ్రబోధింపఁగా
నంతఃపత్తన మేగి తెల్వగ నృపుం డావిర్భవద్భక్తియై ౪

వ. ఒక్క నిమేషంబులోన జాబాలి కశ్యప సుయజ్ఞ వశిష్ఠులకుఁదేర
దశరథుండు సపురోధసుఁడై విశ్వామిత్రునిఁ గొనిపోయి

ఉ. దూరమునుండి మేననగవుతో వినయంబును భక్తితోఁజేఁగా
దోరపుఁగంపమై యెసఁగు దోసిలితో సవిధంబుఁ జేరి గం
భీరతయుఁ బ్రసన్నతయు మించిన మౌనిమొగంబుఁ గాంచుచుఁ
ధారిణినేతయుఁ విధివిధానముగా నిడె నర్ఘ్యసాద్యముల్

ఆ. అంత బయలుదేరె వింతగా వాదమా
గధకులంబు సుమముఖాళి నుండి
సాయమీ డ్వశిష్ఠసాయతిసంయుగా
సాయమునితపశ్శుభాయనుతులు

ఉ. నీ ఫణితుల్ విచిత్రములు నీయెడమెత్తన వేఱయా! శున
శ్శేఫుని ప్రాణరక్షణము చేసిన చేతయె చేత విఘ్నవే
శాఫడితిప్రవేగజటిలాస్త్ర దురాధరచక్రసృష్టధీ
శోషముదీయు లేపుమసూ! బలసూదనసంస్తుతాకృతీ!

ఉ. మాసరమైన వేలుపుల మన్నుబుద్ధి యదెంతబుద్ధి ? శీ
ర్షాసననిత్యయోగికి దిశింకున కింకొక వేల్పు వీడు నీ
కోసలుదేరు కన్నుగవఁ గూడిన జాలియె మూర్ఖకష్టి నా
యాసముకాక యేల నెమురైరొ జగమ్మున నీకు నెవ్వరేన్

వ. అని పొగడుచున్న మాగధులను సమందహాసశరశ్చలనమ్మున
వారించి రాజు ననామయం బడిగి రాష్ట్రకోశనసుహృద్బంధుల
యందలి కుశలం బడిగి వశిష్ఠులవంకఁ జూచిన

క. జ్యోతిర్గర్భములై తగు
నా తెఱిసుల కన్నుగవలు నాశ్లేషసప
ర్యాతరళాంశువులై శివ
తాతిస్నిగ్ధకము లయ్యె దర్శనపథముల్

వ. అంత విశ్వామిత్రప్రముఖులకు నబుషులను యథోచితంబుగమన్నించి
యందఱును గలసి మందమందగమనంబుల రాజగృహంబులు
చొచ్చి యం దుపవిష్టులైన ౧౨

క. ముని రాజుఁ గాంచి నీచే
ననుష్ఠితం బగుఁగదా మహానుభా! దైవం
బును మానుషంబు నయి పొ
ల్చిన కర్మం బనుచు నవ్వ శీతపతి యనియెన్

క. మానుషకర్మము మాఁగఁగ
మానవదేహంబు వెడెనే? మహానుభావా!
పూని యిఁక దైవి ం బనఁ
గా నీవచ్చుట కడింది కాదటవె ప్రభూ!

ఉ. అచ్చపుజాలిగుండె మొరలైన మహాత్మవిభవాచ్ఛమూర్తి నీ
వచ్చుట యూహరానికి నవశ్యముచ్చుట; పుట్టువేదకున్
గ్రొచ్చిన కొండలోన నిధి కొట్టునఁ దాకుట; లుప్తబీజమై
లొచ్చునఁబడ్డ ఏ గడములో నిసు వొక్కఁడు తోఁచుటో ప్రభూ!

ఉ. ఈ జగనుం గుమారణకేనియు నిన్ను వినా ఘటిల్లునే?
రాజఋషి వ్రముఖ్ సదలి బ్రహ్మఋషిత్వముఁ గొన్న దీప్తిమా
తేజపుఁబోఁబ్రి ని యనుమతింబడి యద్భుతముల్ ఘటిల్లెఁ జే
తోజిత వేధ! నా గడపఁ దొక్కినదే పదివేలయూ జటీ!

శా. నీవై నేరుట నా గృహంబులు తిరివేణీసంగమస్నానపు
ణ్యావిర్భావము లయ్యె నాయెడల గాయత్రీమహాదేవి శ్రీ
సావిత్రీకృతి దృష్టిభేదముగ సాక్షాత్కారమిప్పించె నే
లా వేదమ్ములు నాల్గు నాలుగుముఖాలం బాడిన ట్లయ్యెడిన్

ఉ. ఉంఛఋతాశ్వజీవనుల కో ప్రభు! మీమనుగాని కల్గునా
వాంఛలటంచుఁ గల్గినను వాంఛలు గల్గకమున్న వేచి శ్రీ
లాంఛను లాదిగాఁ గలవిలంబనులై సమకూర్తు రెవ్విధిన్
సంచితవాంఛు లిచ్చ్యుడము నాఁగుట మా రఘువంశపుణ్యముల్

క. ఓరకయ యిచ్చియుందురు
కోరిక యొక్కండు నన్నుఁ గోరుఁడు నేనుం
దీరిచెద జన్మసఫలతఁ
గూరునుకొన వచ్చినంమకున్ దీర్ఘమతుల్ ౧౯

క. ఇది యడుగవచ్చుఁ గాదని
మది నెంచకుఁ డేదియైన మామకపుణ్యా
స్పదము హతాత్ముగితము నీ
వదనంబుననుండి రాని వలయును స్వామీ!

ఆ. ఆర్చువాఁడ వీవ తీర్చువాఁడవు నీవ
నేను దీర్తు ననుట నీదు కరుణ
సర్వ కర్తృకత్వసంపన్నిధాన మం
చెఱుకఁ గలిగియుండుటే కదయ్య!

వ. అనుచున్న రాజమాటలకు విశ్వామిత్రుండు సంతోషముపట్టరాక

క. రఘుకుల మర్యాదార్హము
నఘావదారణము నైనయటు లాడితి నీ
మఖవజ్రగదవనకళా౭
జఘన్యతకు నీ యుదాత్తసంపదకుఁ దగున్

సీ. పాప మెన్నేండ్లకో పడయఁజాలవు సంతు
తుదకేమొ రత్నపుఁదునుక కలిగె
నే మునియాశ్రిమ మ్మేగిన నీ కుమా
రునిఁగూర్చియే చెప్పికొనుచునుందు
పసివాని బొగనుట పాటిగా దైనను
నింతని సౌభాగ్య మెట్లు చెప్ప
నాపనిఁ జెప్పెద నాపైని ముందు నీ
సుతు రామభద్రుని జూడవలయుఁ
గబురుపంపు మనంగ భూకాంతుఁ డంతే
రామభద్రుని బిలిపించె రామభద్రుఁ
డరుగుదెంచెను లక్ష్మణుం డరుగుదెంచె
నతని వెంబడి వినయంబు లతిశయిల్ల

ఉ. ఓయి రఘుపవృద్ధనయనోజ్జ్వల శీతమయూఖ! వారు గా
ధేయులుసూ! వశిష్ఠులకుఁ దీటగు తేజపుఁబోవు తత్సదా
శ్రాయతవందనంబుఫల మన్నది రెండవ స్వర్గసృష్టి దీ
పాయితమంత్రిలబ్ధవగుణాచ్ఛవిపావనికృత్తమృత్యువుఁ ౭౫

వ. అని తండ్రి పలుక రామలక్ష్మణు లిరువురును గాధేయపాదాభి
వందనం బాచరించిన

క. రాముఁడు నమస్కరించుచు
నా మునిపాదములు తాఁకినంతటన తనూ
రోమాంధువు లానంద
శ్రీయుత్పులకాంబుభంగదృతి మునిఁ బొంగెన్

సీ. గాధేయుచూపులు కమలపత్రాభిరా
ములై న రామనేత్రములఁ గలియు
గాధేయుకన్నులు కదలి వశిష్ఠుల
స్మితనేత్రములను జోఁబోవు
గాధేయుచూపులు కమనీయరాము మీ
ఘుముమేన భింపాభ కాంతు లొలయు
గాధేయుకన్నులు కదలి వశిష్ఠ శం
పాలోచనైక్యభావంబు నందు

రామచంద్రుని సుఘుగదర్శనములోన
నిరువురు మునింగ్రీలును బ్రహ్మఋషిత గాధి
సుతునకు వశిష్ఠు లిచ్చిన శుభసమయము
నందుఁగన్నను నధికసౌహార్దు లైరి

క. ముని దృష్టి లోన మలఁచుచు
మనుజేశ్వరుఁ గని వశిష్ఠమౌనిం గని త
త్కినవారింగని యొకక్రొ
త్తనవ్వు నవ్వు చెలు లనియె ధాత్రీపతితోఁ

మ. ఎనయాఁ రఘురామచంద్రులకుఁ గానీ యస్త్రవిద్యాగురులీ
నవబాహాపరాక్రమదండునకు నీ నా వద్ద శిష్యత్వ మొ
ప్పనలేఁ శ్రీరఘురాముబాహుపటిమల్ ప్రాశస్త్య మందఁజాలెఁ
వివృతంబుల్ మునికోటియజ్ఞతతిసర్వీభూత్వ మొప్పఁజాలెఁ 30

చ. మొనసిభృశాశ్వదత్తములు మూల్గుచునున్నవి నాకడ మహా
స్త్రనిభృతవిద్య లల్లి ఘనరామునకై యవి యెల్ల నిచ్చెదన్
మనుజమహేంద్ర! పంపుము కుమారుని నావెనువెంట; నూరకే
యనలముదాచుకొన్న ఫలమా! క్రతుయోగ్యము కావలెంజుమీ!

ఉ. చిత్తము చిత్తసంచు నృపశేఖరుఁ డాసమదాస్యహాసుఁడై
యొత్తిగిలెన్ నిషణ్ణతను; నొత్తిడిఁ జేసెను మౌని; రాజు లో
నుత్తలమందుచున్ ప్రభు! ప్రభూ! ప్రతికంతయువాచి కన్న యీ
పొత్తులబిడ్డఁ బాయ నిలుపోపనయా! నిముసంబు నేనియున్

ఉ. రాముఁడునాకు స్నానమగు రాముఁడునాకు జపంబు ధ్యానముల్
రాముఁడె యెల్ల నాప్రతుకు రాముఁడు నన్నును గన్నతండ్రియీ
రామువినా నిమేష మవురా మనఁజాలను గాదయేని నీ
రాముని వీడి యీ యఖలరాజ్యము గాధసుతా! గ్రహింపవే!

మ. వసుధేశుం డిటులన్న యంతటన విశ్వామిత్రు నాహ్వోద్ధతం
బసకృద్ధాసము చిళ్ళచిళ్ళలయి రాజాంతఃపురం బంతటన్
ముసరెన్ మౌనియు నిట్లుచెప్పె బళిరా! భూపాల! నీవేదిరై
న సరే యింతకుమున్ను యిత్తు ననియన్నావేకదా! దాతవై

క. నీ కొడుకును గైకొని చని
మా కాకలి యాఱుఁ దిందుమా? పిచ్చినృపా!
మాకడఁ బ్రశస్త మస్త్ర
వ్యాకృతి కల దద్ది నేర్పి పంపెద మింతే!

ఉ. ఇమ్మగు విద్య నేర్పెదము నింకను నాకొక చిన్న మెత్తు కా
ర్యమ్మును జేసిపెట్టవలె నాపయిఁ బూవులలోనఁబెట్టి కై
కొమ్మని నీ కుమారుఁ డిడుగో యని నీకయొసంగువార మా
పిమ్మట నివుగా నతని వీడవలెన్ మఱి మాకు నేటికిన్

ఉ. నీచులు దైత్యజంతువు లనేకులు కారు మఱిన్ సుబాహుమా
రీచు లటంచు నిద్దఱు ససృక్పిశితంబుల నింపి యజ్ఞకా
ర్యాచరణంబు బద్ధసతులై సవవేదికఁ బాడుచేసి క
ట్టా! చెడఁజూతు రుగ్రవికటప్రకటావిలచిత్తవృత్తులై

అ. ఒక్కసిద్ధిఁ గోరి యొగి నెన్నిసార్లు నే
మొదలుపెట్టినాడ నది సవంబు
నెన్నిసార్లు వార లెరయించిరి సవంబుఁ
దుదకు విసుగుపుట్టి వదలినాడ

క. ఆ దేశమ్మె వడలితి
నా దైత్యులు వీర్యవంతు లమ్భశిక్షుల్
కాదని శపింతు నన్నఁ
గా దా జన్నంబు కోపకలుషిత మగుటల్

క. అమరఁగ నదిగాకయుఁ గో
పము వచ్చుటలేదు తొంటివలె నాకు నృపా!
కమలపినాకుమారుడు
ప్రమాణము వశిష్ఠమౌని వాక్కనయందున్

ఉ. ఈ జులపాలజుత్తుగల యీ పసిబాలుని నే నెఱుంగుదున్
రాజ! యొసంగఁ గావలయు గాముని నాకయి దైత్యలోకపా
రాజిరబద్ధపీతుఁ డయి నట్టి యముం డితఁ డా దితిప్రసూ
తాజిన మంతి తా నొలుచు నమ్భతశౌర్యసధాన మీతఁడున్

ఉ. దైత్యతనూవిదారణవిధానసపటిష్ఠుఁడు రామమూర్తి దా
రిష్కము గల్గె దైత్యులకుఁ గాలము చేరువ యయ్యె వారికిన్
సత్యపరాక్రముండు రఘుశాఖకుఁ డేను నెఱుంగుదున్ దప
స్థిత్యమ్మతాత్మదీధితి వశిష్ఠుం డెఱుంగును దక్కమానులున్

భా. శ్రీరాస్యుండగు తండ్రికిన్ బహువిధశ్రేయంబుఁ గూర్చున్ ధ్రిలో
కీరారాజ యుదారకీర్తివిభవ క్రీడానిధం జేయుదున్
మూరింపో మమకార మేమిఫలమో? భూపాల! దైత్యాసుబా
ధారీధోగ్రభుజాద్భుతున్ గొడుకు నంతఃపత్తినిన్ నిల్పినన్

చ. ఆది పదినాళ్ళయజ్ఞ మిఁక నాగుటకైనను వీలులేదు నీ
కుసురు తిరోకపారిషదకూటములందుఁ బ్రశస్తి కెక్కఁగా
మది కలదేనఁ బంపుము కుమారు వశిష్ఠులఁ దక్కమంత్రులో
ప్పదల ఘటిల్లఁ జూచుకొని పుచ్చుము భావిమహోవిధాతవై ౪౪

క. అని రామచంద్రుఁ గని నా
యన! నీ విద్యోపన యుంటివా? పో! నీ త
మ్మునిఁగూడి యాడుకొనెదో?
జనసీగేహాముల కేగి సందర్శింతో?

వ. అనిన రామచంద్రుండు సెలవుంగైకొని లక్ష్మణునితోనిట్లు మించిన

క. ప్రాణములు తేచిపోయిన
మానవపతి కంతలోన మానివచస్సుం
తానము శ్రీయోగతంబులు
గా నించుక యూర్పుగొంచు తొ్మ్మిదపతి యనియెన్

మ. పసివాఁడే పసివాఁడు రాఘవుఁడు నాప్రాణంబులో బాణ మా
నిసువుం గాంచఁగఁ బడ్డ కష్టములు తండ్రీ! విస్మృతిం గాంచవే
నస లీ నాఁటికి నేను; నీకరుణ కట్టా! యెంతదూరమ్ముగా
మసలున్? వచ్చెనొ లేదొ రామునకు శంస్యమ్ముల్ పదార్వర్షముల్

ఉ. తా మనుకారమే యనుము తక్కిన ముగ్గురొకెత్తు వాఁ డొకె
త్తో మునీ! నాకు; వాని విడి యోర్వఁగఁజాలను గోసలేంద్రిక
న్యామణి యోర్వ దెవ్వ రెటులైనను గైకయు యోర్వఁజాల దా
రాముఁడు లేని నాదు గృహ రాజియుఁ జీకటికోణముల్ మునీ!

ఉ. లొట్టలు తల్లికొంబొదుగులోఁ జిఱుముట్టియఁ గుమ్మిదూడనాఁ
జిట్టిని జేతఁబట్టికొని సింహఘటాలి నెదుర్వఁజూచె దీ
బొట్టెకు రామచంద్రునకు ముష్కరబుద్ధులు కూటయుద్ధులున్
దట్టులు నైన రక్కసుల తంతుల కెక్కఁడి కెక్కఁడో మునీ!

శా. ఔ నే నిచ్చెద యజ్ఞరక్షణకు నా యక్షౌహిణీపూర్ణమా
సేనం దెచ్చెద యోధసంతతులు నా సేనాగ్రియాయుల్ ప్రచం
డానీకంబులఁ దెచ్చెదఁ దనుజయుద్ధాప్తిఁ ధనుష్పాణినై
ప్రాణమ్ముల్ గలనట్లు బోరెద సవారక్షౌపతిజ్ఞాబ్ధినై

గీ. కాదు కూడ దటంచు రాఘవుని గొంచుఁ
బోవ నించెదవేని నో మునిమహేంద్ర!
పూని చతురంగయుక్తమా సేనతోడ
నన్నుఁ జేతమ్ము రానీవె నాథమౌని!

ఉ. పువ్వులఁ గొట్టినఁ బోలసిపోయెడు రాముఁడు యుద్ధభూమిలో
నెవ్వఁడు? వాఁడు నేర్చినది యేమి మహాధనుర్విద్యలో? యీ
యెవ్వరు నిమ్నకృద్దితిజు లెవ్వనిపుత్రికు లేమివారు? నే
జివ్వకు దూసి వారలను జెందుట కేమి యుపాయ మొప్పెడిఁ

క. ఆతల నెఱిఁగి యోగ్య
స్థాతవ్యముగా బలంబు సమకూరిచి యీ
నీతమగుట వలయుఁగదా
చేతోమగ్నగ నాకుఁ జెప్పఁగవే ప్రభూ!

వ. అనిన విశ్వామిత్రుఁడు డిట్లనియె

భుజంగవిజృంభితము

పోలస్త్యప్రోద్భూతుఁడా రా
వణుఁడు దితిజకులపతి బ్రహ్మదత్తవరంబులఁ
దైర్యోత్కర్షంబుఁ బాధించుఁ భూ
తివితతి బెగడుకొనఁగ దైన్యసైన్యభయంకరుం
డాలోచింపఁ వాఁడే యజ్ఞా
యతననిరతికుపితుఁడు నాకరాజవిరోధి వాఁ
డాలంబుఁబై యజ్ఞధ్వంసం
బనుమతి సలిపెనం దురాగ్రహాన్వితదర్పుఁడై

వ. వాఁడు సాతోడ్పైశ్రవణభ్రాత; వీరిద్దరు వాకిచనుబాహులు;
వారికి దగ్గరచుట్టములు

మ. అనినఁ రాజును నివ్వెఱం గనుచు; వాఁడా? వాఁడు భీతిప్రధా
వనయత్నోద్ధికదేనయోనిపుత్రీవాదేవనిక్షిప్తతే
జనని స్త్రీంశుఁడు; వాని దాఁటుటకు నే జాలఁ మత్తెన్నఁడు చా
లునుఁ? వాఁడేనుఁ టి మూఁడులోకములఁజాలుఁ జంపఁగానోంపఁగా

ఆ. వాని కెదురు తీర్పనలదు శ్రీరాముని
నల్పభాగ్య నన్ను నాదరింపు
నీవె గురువ వౌదు నీవె దైవత మాను
కుట్టఁబాడు సమిదకోవిదుండు

వ. ఆ సుందోపసుందుల కొడుకులు యమసదృశులు; నా కొడుకును

బంపించను; వారిలో నొక్కనితోనైన నా సైన్యములతో యుద్ధ
మాడ నేమ్ము నని రా జూరకుండిన

క. మానిభుగ్నియుగమధ్యా
భానతభూనూసిత్రప్రభాంశుకలితమై
లోని కుపితాగ్నిపిశునం
బై నరపతి కన్నుదోయి యటనుటఁ బూఁదెఁ

గీ. హృద్దులో ఘూర్ణితంబులై యంబునిధులు
నాంతరాణుఘట్టితములై యదివితతి
యనలకించిత్కుల్బణముగా నాకసంబుఁ
బెరిగి వచ్చు పొంగులను నాపికొని తిరిగె

మ. అవునయ్యా! యవునత్తు నంటి మొన లీ యంతంబునం దీయనం
టివి; పోని! రఘువంటదెగాన్మనుగునో నీచేత! నీకుఁ సుఖం
బవు నీ బంధులు నీవునుఁ గుఖము పెల్లెయుండుఁడేఁ బోను మా
నవనాథా! సుఖమాత నీకును బతిజ్ఞాభంగపుర్వాబ్ధిక

వ. అని విశ్వామిత్రుండు కుపితవిస్ఫుచలితాంగుఁడై నభాసదనంబు
నదలిపోయిన రాజు త్రోక్కఁట నడుము సుమంత్రుని గాంచి నీవు
పోయి యెంబులైన మునిని బ్రిసన్నుని గావించి తెమ్మని పంచిన
సుమంత్రుఁడు గాధేయు వెంటఁజనియెఁ; గాధేయుఁడు విస్ఫురగమ
నంబున నేగి ప్రథమకక్ష్యాంతరంబునఁ గూర్చుండిన మంత్రి పోయి
బద్ధాంజలియై యాయనయొద్దనిల బడిన మాని పెడమోమైయుండె
నిట సభలో

ఉ. పతి వశిష్ఠుఁ గాంచి ప్రాంజలియై యేమి
స్వామి! యేమి బెడద వచ్చిపడియెఁ!
గాధిసుతుఁడు ప్రథమకక్ష్యాంతరమునఁ గూడ
దాఁటిపోవకుండ రారి జూపు

క. వైకుంఠ మొత్తిగిలినను
వైకుంఠమె యొడ్డుకొనఁగ వలయును మోహా
వ్యాకులితచిత్తు నన్నుఁ
గైకో సాకంగ నీకుఁగా కెవరికయా!

క. అనిన వశిష్ఠుం డిట్లను
మనుజాధిప! నీవు చొలుత మాటయొసఁగి తా
వెనుక వెనుకాడ నేటికి
నినకులసత్కీర్తిద యగు సభీ? యిది తాతా!

ఆ. మొదట నిత్తు నంచుఁ బిదప నీకుండుట
యశ్వమేధయాగహతము నేఁతి
మొదట మాపిఁ ద్రవ్వి పిదపఁ బూడ్పించుట
యిందు ధర్మమూర్తి విదియుఁ దగునె

క. అకృతాస్త్రుండొక కృతాస్త్రుఁడొరఘుసుతుం డా గో ప్రయోగాధిసూ
లికి శిష్యాకృతిఁ జేరిచూచుటకుఁ గా దే రాజసుల్ గాని; కౌ
శికుఁ డెవ్వండనిఁ? సద్ధర్మకలనాశ్రీమూర్తి; పుంజీభవ
త్సైకటామోఘతపస్సు; బుద్ధినిధి; వీర్యప్రస్ఫురజ్జ్యోతియుఁ

వ. తొల్లి యతండు రాజ్య మేలునప్పుడు భృశాశ్వుం డితనికి సర్వా
స్త్రంబులు నయుఁ జేసెఁ; భృశాశ్వునిభార్యలుదఁ బ్రజాపతికూతుండ్రు
జయయు సుప్రభయు ననువారు నైకరూపంబుల మహావీర్యంబుల
దీప్తినుంగొంబుల జయావహంబుల నుహో స్త్రంబులరక్షఁ జైన్యవధా
ర్థంబు గనిరి; నిశ్వాసి సుం డిసియన్నియు నెఱుఁగు; మటయు
నపూర్వంబులు దగ్గిఁ బుట్టియుండును శక్తుండు

ఉ. అతిఁడు నేర్చినస్త్రముల నన్యులు నేర్వరు; నీ కుమారకుఁ
బ్రీతి ననుగ్రహింప మదిఁ బేర్చి యతం డిటు నచ్చెఁగాని కా
దా తనయంతఁ దా నసదదానసామజకుంభపాటన
వ్యాత్తతసింహమూర్తి యతఁడై యిట నేటికి నచ్చు భూమిపా!

చ. అనుచు వశిష్ఠు లాడ ముదితాంతరుదారసముజ్జ్వలత్తనూ
తనుతరమూర్తి భూమిపతి తాఁ గబురంపెను రామునిఁ సల
క్ష్మణుని; వశిష్ఠమూనికృతమంగళవంతుల మాతృపాదపూ
జనమనురాస్యచంద్రములు చొచ్చిపతి యిద్దఱి రెండుచేతులఁ 2౨

ఉ. కైకొని మోదవీచిమృదుకంపనుఁడై తొలియెన్నుగుమ్మముఁ
దాఁకొనియున్న కౌశికుని దగ్గరఁ జేతులు వీడి పుత్రులుఁ
మోకలఁ బ్రేమ మూర్ధములుమూర్కొని మానినిజూపఁగా నుష
శ్రీకమలాననుల్ మునిని జేరిరి వారు వినమ్రదేహులై

సీ. సుంకులొ జులపాలజుత్తులవారలు
మూపుల నమ్ములపొదలువారు
ఎగుబుజంబుల వ్రేలనగు విండ్లవారలు
నడయాడు పరికాడునడలవారు
ఉడుముచర్మపు వ్రేలితొడుగులవారలు
ముడిచిన పిడిబాకునడుమువారు
కావిరంగుల గూడకట్టులవారలు
మొగముకుంకుమ నిల్వబొట్లవారు
రఘుశిశులు గాధిసుతుని జేరంగఁబోవ
జలజలవిసళ్ళు పూలవానలును గురిసె
వేలుపులవీటి మద్దెలల్ వీనుదెంచె
సంకువుల బుంబు ములివులు సాగుదెంచె

క. వెనుదిరిగి చూడఁ డా ముని
చనఁబొచ్చెను వెంటవెంటఁ జని రాముఁడు ల
క్ష్మణుతోడ నయోధ్యబహి
ర్వనములు వెనుకఁబడి నిమిషపాటున నంతఁ

ఉ. సకలందవిశాఖ లిద్దఱును స్థాణుని వెంబడి నేగినట్లు శ్రీ
స్కందిముఖాశ్వినేయులును సారసగర్భుని వెంట నేగి న
ట్లందపుఁబోవులొ దశరథాత్మజు లిద్దఱు గాధిసూతిపెం
టం దపనీయపాదవికటస్ఫుణంబుల నేగఁబొచ్చినఁ

క. వెనుకకుఁ దిరుగఁడు తఱుముచుఁ
జనును ద్వ్యాయానవిధృతిఁ జనుచో భూభృ
త్తనయలు త్రిశీర్ష భుజగగ
మనవల్గనసుందరసుషమామృగమూర్తుల్

క. వెనుకకుఁ దిరుగఁడు తఱుముము
జను ముని దాశరథు లాత్మసత్తేజస్సం
జనితసుషమాదశేదిళా
కనత్ప్రభాక్షీగనిధి చకచ్చకితాంశుల్

క. వెనుకకుఁ తిరుగఁడు తఱుముముఁ
జని యెడు మునిరాజు రాజశాబకము లురో
జనినవసుధుస్వేదాం
బునిపితానిలతరంగమోహనమూర్తుల్

క. వెనుకకుఁ దిరుగక చనచనఁ
జనుదెంచెను సరయు వంత సరయూనదిద
క్షీణితీరము చేరిన నా
రనివేగమున వెనుదిరిగి; రాను! రఘుపతీ!

చ. అని ముని పిల్చి 'రామ'యను నక్షరముల్ చలితాధరంబునం
దునన కవుంగిలించుకొనునో యన మెల్లన నప్పళించి కై
కొనము జలంబు మూర్ధ్వమును గొంచెముగోనయిపోవుఁబాప్తవే
ళను గ్రహియింపఁ దమ్మతిబలాబల లక్ జను వెండువిద్యల్క

ఉ. వీసరవోవ దంద మొకవెంట శ్రమంబు జ్వరంబుఁ దాక వు
గ్రాసురులుక్ బ్రసుప్తుఁడవునైనఁ బ్రమత్తుఁడవైనఁ దాకలే
రీ సకలావకాశమున నెందును నెవ్వరు నీకుఁజాల రూ
ర్జాసువులైన మంత్రముల సంచము రెంటిని రెండు నందిన్క

క. ఇవి తల్లులు సర్వజ్ఞా
నవిధానంబునను ద్రోవ నడచుచు నీనిక్
దనిలి జపించుచు నుండినఁ
దనులవు నీ శాకలియును దప్పియు శిశువా!

క. తాతా! నీ రిద్దరును వి
ధాతకుఁ గూతుండు కీర్తిదాక్షిణ్యజ్ఞా
నాతిశయబుద్ధివైభవ
రీతులు నీసాటిఁ గనఁడు పృథ్వి నెవండుక

క. గ్రహియింపు విద్యలను నీ
కహస్కరుఁడుకూడ నెదురాడఁగ లేఁడీ
దహదాత్మమైన విశ్వా
మహోవిధురు నిన్ను శిక్ష్యుఁ? పట్టఁగఁ

ఆ. వడిగ నంతఁ గాలు కడిగి శుద్ధాత్ముఁడై
యాచమించి రాము డని గ్రహించె
రాముఁడును గ్రహింప రాఁజాల ముని రాము
రాముఁ గాంచఁ గనుల రాణ తెలియ

ఆ. తరణికులుఁడు సన్నిహత్తవిద్యం డౌచు
శక్తిమంతములగు సూక్తములను
సుహుతుఁడైన యగ్ని శోభణోఁ జెలువారై
శారదాంబుజా ప్తసఖుఁడు బోలి చె

శా. శుక్లోపాపగముల్ రఘూద్వహులు తేజోరాశి గాధేయునిఁ
ధీశ్లేమోనిధులై భజించిరి ప్రసత్తిఁ మువ్వురుఁ రాత్రియుఁ
రా శ్రీవాససువాసనాసుఖులు దూర్వాశయ్యలఁ నిద్రితుల్
విశ్రాంతిం గని రా విభావరియుఁ దన్వేఁ వారి సౌఖ్యాబ్ధియై

ఉ. మూర్తము దాటిబోవునని ముందును దూసుకవచ్చినాఁడ మీ
కార్తియుఁ గల్లెనేమొ? పథమందున వెనుకొంజూచినఁ శుభా
వర్తము కాదటంచు వెనువాలనటం చను మూని లాలసఁ
నర్తితచేతులైన రఘునాథులు నిద్దురవోయి రంతటఁ

చ. ఉరుతరవీచిలోల సరయూ శిశిరాంబు సరజ్జలేజికే
సరభరరాజవాయుపరిషత్తులు కొల్వఁగ వచ్చుచుఁ విభా
వరిసిరి చల్లచల్లఁగ దివాపతివంశ్యుఁడు రామచంద్రునఁ
బరవశమై ప్రశాంతసుఖభావముఁ జూపె సుషుప్తిమిత్రమై

వ. అంత శర్వరి ప్రభాతపాయమైన దూర్వాసం స్తరశయానులఁ గాను
త్థులను గాంచుచు విశ్వామిత్రుం డిట్లనియె ౯౧

ప్రభాతము

తొలి వెలుఁగయ్యె నిదోయి! మోయి! మో కో
సలసుతసుప్రజ! సాధు రామచంద్రా!
తొలి వెలుఁగయ్యె నిదోయి! కౌసలేయా!
మెలకువ వచ్చెనె మీకు రామభద్రా!

వ. లేచి దైవమైన యాహ్నికంబుఁ దీర్చుండనిన నల్లిపిలుపుకన్నఁ బ్రబోధార్థి ము మృదువునైన మునివాటకు మేలుకని దాశరథులు నవ్వుచు లేచి స్నాతులుఁ గృహోదకులు నిర్విర్తిజపులుఁ గృతాహ్నికులు మునిపాదకృతనమస్కారులు సంస్పృష్టులునై గమనాభిముఖులైన

ఆ. నడచువేళ మౌనినాథుండు కొంతసే
పిరువురకును నడుమ నేగుచుండుఁ
గొంతసేపు ముందుకుం దూఁగి నడచును
గొంతసేపు వెనుకఁ గూడినచ్చు

క. ఇరువురకు నడుమఁ జనుచో
నిరువురి కేల్దమ్ములంది యిట్లు గదపుఁ
ఇరువురకు వెనుకఁ జనుచో
నిరువురి గమనముల శోభ నెంచుమ మునీంద్రా

చ. కడువడి నేగఁగా ద్రిపథగానదిఁ జేరి వాసిగొడ్డునక
గడెముగ నేగఁగాఁ ద్రిపథగానదియా శుభసంగమస్థలిక
గడుకొని వేలు వర్షములుగా మునులుండిన పల్లె యొండుక
స్పడె రఘుపుత్రికుల్ ముదమునంగుశికాగ్న్యుజ్జ్వాచి సస్పృహుల్

వ. ఇది యెవ్వరి పుణ్యాశ్రమం బిం దెవ రుందు రనిన నిశ్వామిత్రుండు నవ్వుచు

చ. ననవిలుకాఁ డటంచు విననారుకదయ్యి; యనంగుఁ డాతఁడుఁ
మునుపు శరీరధారియె; ప్రభుండగు శంకరుమీఁద దాడివె
ట్టినఁ బ్రభుసేతకీల వికటించిన మంటలు చూచి ముడిపో
యినవి తదంగసంతతులు నెచ్చటి యచ్చట శీర్యమాణముల్ ౯౮

క. పరిణీతుఁడగు ప్రభు పయి
మరుగ్గణాపోద్బలమున మన్మథుఁ జడరిగెఁ
దురుసుదనము ఫల మందెఁ
బరమశివుని నిరుమువంతు భాధించుటచేఁ

వ. ఈ కథ జరిగినది యీదేశంబునఁ బరమశివుఁ డిందే తపోవంతుం
డయియుండె; నంతచేత నిని యంగదేశంబులయ్యె

క. ఈ యాశ్రమమును మీ యాశ్రమమును
మీ యేడ ఱుసికోటి నాఁడు నెవ్వరో వారే;
శ్రీయుతులు పాప మనుపలు
కే యెఱుఁగను నిత్యధర్మబుద్ధినిధానుల్

ఆ. అనుచు నిచటఁ గడిపి రఘువంశమణిదీప!
పుణ్యవారినిష్ణ భూమియంతు
నేఁటి జోపు దాటి యేగెద మనఘుసం
స్పర్శనం బటెంత్రభాతి యనుము

క. కృతజపులము స్నాతులమును
హుతహవ్యుల మగుచుఁ బోవు టొప్పు నచటికిఁ
మతిశుచుల మగుచు ననుచో
మతిఁ దెలిసిరి వీరికాక మానులు తమలో

వ. తెలిసి ప్రత్యుత్థానంబుచేసి మున్ను విశ్వామిత్రునకుఁ బెట్టుంద నర్ఘ్య
శేషులకు నతిథిక్రియ జరిపి స్వస్థులను యథాస్థముగ సంధ్యో
నుపాసించిరి

శా. ఆ రే యెల్లను గాధిసూతు పరిహాసాశ్చర్యభీరాదిశ్రీం
గారస్థానములోఁ గథానకముల గాకుత్స్థులఁ సమ్మదాం
భోరాశిఁ మునుగఁగఁజేసె శిశువుల్ ముగ్ధాత్ములై తత్కథా
ధారాయోగ్యముగాఁగ నుద్ధతిని దత్తద్భావముల్ పొందఁగఁ

ఉ. వాలవజామునఁ గునికినాఁగు రఘూద్వహు లంతలోఁ నుమ
కాలము పారిజాతసుమకాంతులతోడ జపాసుమప్రభా
జాలముతోడ గన్నెరులచాయలతో నవమల్లికాపసూ
నాలిమెటుంగుతోఁ దిరిగినంతఁ బ్రభాతము వచ్చె స్వచ్ఛమై ౧౦౯

౫. కడచినరాత్రియే సరంగులకుఁ గబురంపించి సిద్ధముగా నున్న నావ
పద్దకుఁ గృతాహ్నికుని గాఁజేయుని ఋషులంద ఱనుసరించి నరాజ
పుత్త్రంబుగా నావ నెక్కించి మార్గ మ్మరిష్టతాతిగాఁ జెప్పిన

౬. మునిగాధిసూతి యా ఋషు
లను మఱి నిర్వ్యాజమృదువులన్ బూజించెన్
ఘనవాస్తరంగమన్ భూ
మనీరవత్సాగరంగమన్ దరియించెన్

౭. నది నడిపాయకున్ జనెను నావ మిదల్ మదబంభరధ్వనిన్
బిదపను మద్దళధ్వనిని బిట్టుగ నాపయి ఘూర్ణమాన మం
బుదమునుగాఁగ నొక్కధ్వని పుట్టిన వించునె రామలక్ష్మణుల్
నదిజల మింత చీలిన నినాదమె యియ్యది యంచుఁ బల్కినన్

౮. ఎండఁబోసిన చేసల వెండిపాలసు
లెండలో మండిసోయెడు నెమ్మేయైన
యా యెఱుప నున్న విస్తార మైనవాటి
సరయువు దివౌకసాంబుల సంగమమ్ము

౯. కైలాసంబునయందు బ్రహ్మ మనసా కల్పించెఁ గాసార మొం
డేలా ధానికి భేసు మానససరస్సే యంచు నచ్చోట దు
ద్వేలాంబుల్ సరసప్రవాహములుగా విచ్చేసెఁగాదే యయో
ధ్యాలంకారము లోచుఁ జుట్టికొని గాఢాంబుప్రవాహంబులై

౧౦. ఆ మహావారి సరయువు నా సరయువు
గాంగవేగాంబువులతోడఁ గలియు నినట
నా మహోధ్వని యద్దియే రామచంద్రి!
తోయసుభసంగమునకు దోయిలి పు

౧౧. అనిన అన్నదమ్ములిద్దఱును బుణ్యనదీద్వయసంగమమ్మునకు
నమసరించి దక్షిణతీరంబు చేరి

౧౨. సోఁబోఁగా బహుమెల్లనన్ బొదలునన్ భూజంబు లేపారుచున్
సోఁబోఁగా వెనుచీకఁటై యడవియై పూరించె ఝిల్లీరవం
బాఁబోతుల్ బలెఁ జిక్కఁగా బలిసి యిట్లట్లడ్డమై తోఁచవో
రాఁబోఁగా మనబిళ్ళు దూసిచనె ధారావేగసంపాతముల్ ౧౧౬

శా. చతుస్సుల్ పెనుచీకటిం మసకలై సంధ్యానభస్సిక్త నవీ
పతిశ్రేణివిరావ మేచిన మెవుల్ భాధిన్య మొప్పన్ దర
త్తుతోభంబులు వ్యాపుగిన్నములుల ఘూర్ణీమృగేంద్రారవో
గ్రతనుధ్వ చ్ఛ్రవణేంద్రియం బగు మహాకాంతార మేసారినన్

ఉ. అంబరచుంబినృక్షనికరాంబులు తీండుకబిల్వకీచకో
దంబుదేనదామకమ్మకుస్వాగరిన్నగుభానసిజముల్
కంబువు మూదిసట్లు పెనుగాలికి మోసిన శేఖరంబులై
యొంబెరికమ్ములాగ్గ బభమెల్లను నెక్కిన మాంస మొప్పుగన్

ఉ. రాముడు గాధిసూనుడు గని రా నిది యేకడిమార్గమో? కడుం
స్వామి! యిదేమి కారణ మనన; మునియిట్లను; వన్న! పూర్వమీ
భూమి కకూశేముల్ మలకముల్ జనవాసములైన దేశముల్
సామనసాధినాగ్నికి పాటున నిల్చిన శ్రీనివాసముల్

ఉ. వెనుకన్ వర్ణితదాక్షు మూర్తి నడవేంకుర్తి యుదారిష్టుడ
య్యేనుడప్పు డెసు బ్రహ్మాణ్యాబడిదే నేబ్యుల్ మహర్షుల్ మహిం
దునిని గుంభస్నపిసుం బొనర్చిరి మహాభూతంబుగా నిర్మలుం
డునుదే వేంకుడు సిమ్ము పూసు డగుటన్ దూరాగ్నిరాదిత్యులున్

చ. అల యను కేంకుర్తిదేహుల మండయు నిర్భట జారినన్ బ్రభుం
డలఘుకరప్రసన్నుడగు నై మలకం బలునుం గరూశభూ
ములని ప్రసిద్ధంబొంద నిముల్ దయసేసెను పీనికి దల
త్తలనయి సస్యముల్ జనపదంబులు బొల్చు నిటన్ సమృద్ధముల్

చ. కృత మణికాలయిల్లె జరిగెన్ మున నొక్కపు డొక్కయడీ యా
హవనుతి తాటకాభిధ సహస్రగుదేభబలాభిరామ! మీ
కతిశయమైన భద్రమును నయ్య రఘూత్తములార! సర్వదే
వతలును మీ ధనుస్సులను బాహువుల వసియింత్రు గావుతన్

నె. అది రాత్రి సుందరమున
సుదతి యతండు మంచివాడెసగా! దానిసుతుం
డదయుడు మాకీచుం డు
గ్రదోషప్రతాపవతిథి పరిభుభుజుం డొప్పున్

క. ఊర్వీపై బడి తినును వాఁడొకఁడు తల్లీ
తాటకాకాలనిశీ తులనములునుం గ
రూశములు ఘోర కాంతారరూపదేశ
ముగను జేసెను జనముల నెగచి యెగచి

శా. ఈ దేశమ్ములు నింతయేనా నడవికా నెన్నేండ్లుపట్టున్ మృగేం
ద్రార్థిగ్రాహ్యమ్ముగంబు లిం దునికిగానై యుంట కెన్నేండ్లగున్
గాదే తాటక పీటనెట్టి యిచటన్ గాపై ప్రజాశ్రేణి వ్యా
పారించెం జను యన్నియేండ్లులు ధనుర్బాహామహోగాకృర్త్రీ

క. మన దారిలోన నుండెను
దనుజ యచట యోజనార్ధ మాపయిఁ గొంచెం
బున దానిపడక పెడపెడఁ
జనుదు రసలుత్రోవ వడలి జనములు భీతిన్

క. గుడులుగను వనవరామ
వెనుళ్ళు మేసినటు ననులివేసెను జనమున్
వదలద యింకఁ గరూశమ
లదములో నైవేద్య మిడిన లాగయ్యె ననన్

మ. తులుచన్ రాముఁడు నల్పనీర్యులనివిందుఁ యత్నుల వేయుయే
న్గుల కున్నంతబలంబు దాని కెటుకల్గున్ నాగ గాధేయు డి
ట్లులుచెప్పెన్ దొలుతన్ సుకేతుఁడనియుండున్ యక్షుఁడవ్వాఁడుపు
త్తులు లేమిం దపమాచరింప విధి పీతుండిచ్చె నీ తాటకన్

చ. కొడుకును నీవి యావెలితి కూడగ నింతబలం బొపంగ నీ
పడఁతికి నబ్జయోని తరువాతను ఋష్టిసుతుండు సుందఁ డీ
పడఁతుకఁ బెండ్లియాడఁ బయి వారికి వాఁడు జనించె నూర్వపై
బడితిరువాఁడు కోపపత వచ్చెను వానికి శాపహేతువై

ఉ. ధీవణుఁడైన సుందుఁడు గతించిన లోనిబలంబు సుల్లుగా
నేనినఁ దా నగస్త్యవయి కేగెను జావఁగఁ బుత్రతోడ మా
రీచునితోడఁ దాటక గరిన్ భ్రుకుటిన్ దలనంచి యోరగాఁ
జూచు నగస్త్యఁ డాపికృనిశోషణ బేర్చి శపించె నిట్లనన్

చ. తరుణియు మానిశాప్రవశతన్ విగృతాసన ఘూర్ణమానబం
ధురతరనేత్రగోళ మునిపో భగవంతుఁ డగస్త్యుఁ డోడి మ
త్సకమున నీ యగస్త్యచరితంబు శుభంబు పాలంబు బీడుగాఁ
బఱచెను గోవులున్ ద్విజులపాల్గను నంగములేద యిచ్చటన్

క. తుది మొదలు లేని విశసన
మిది యింకెన్నాళ్ళు జరుగు నేమోయి శివా!
యిది చదియఁగవలె నన్నన్
జదియంగానలయు నీదు చాపాగ్నిమునన్

మ. అనినన్ రాముఁడు మీలితాక్షు డయి కట్టా! యీఁడుదానిన్ వధిం
పను నాచేతికి నమ్మరాదనిన విశ్వామిత్రుఁ డా దోష ము
డిని నా యందున నుండు ధర్మమును సంధింపుమా మల్లించ భూ
జను లిల్లే హతమారుచుండి రిటు లెంచన్ స్త్రీవధక్లేశమున్

వ. నృశంసుం డనృశంసుం డనక పాతకంబు సదోషం బనక సత్పురు
షుల ప్రజారక్షణం బాచరింపవలయు నిది సనాతనంబైన రాజ
ధర్మంబు; ఇదిపరమాధర్మరాలు; దీనింగూర్చి ధర్మవిచారణలేదు;
తొల్లి ధారణీదేవిఁ జంపబోవు మంథరను శత్రుండునధించె; లోకం
బనిద్రంబుఁ జేయనెంచిని భృగుపత్నిని వెన్నుండు సంహరించె;
అధర్మసహితలైవస్త్రీలు తొల్లి మహాపురుషులచే వధింపనేబడిరి;
ధర్మంబు మాకువదలుము; నీప్రథమమార్గాదర్శనోత్సాహులము
మాకుఁ గనువిందు సేయుము

ఉ. అల్ల భృశాశ్వనుండి సకలాస్త్రములున్ ననుఁజేరె నస్త్రముల్
తల్లులు రెండునై నతిబలాబలలున్ నిను నన్ను నుండి శ్రీ
వల్లులు చేరె నేను గురువ గురుదక్షిణ యిమ్ము తాటకా
భల్లము నాకు రాఘవనృపాలక గేహమణిప్రదీపికా!

మ. అనినన్ రాముఁడు దోయిలించి ప్రభువా! యట్లే పొనర్తున్ నినున్
నిను విద్యాగురు నేను గాదనుట లేనేలేదు; మా తండ్రిలున్
ననుఁ బంపించెడు వేళ నీవచనముల్ నానాతయీమాళియం
డనముల్ గాఁగ సహోదరింపు మని యున్నారుగా మహాపేటికా!

ము. ఇదె గౌతమకోసమయి యాయా దేశసౌభాగ్యసం
పదకై మద్గురుడిట్లనాగమయి యీ పాపాత్మయూరం దాటకఁ
జదియుంతుఁ జదియుంతు నంచును ధనుర్జ్యావల్లి శబ్దించినఁ
బ్రాదసేతుభృదు వారినిస్వనముగా నార్చెఁ దిశాసంతతుల్

ఉ. గెల్లులితంబులైన నినదంబుల కవ్వనవాసు లెల్లఁ గం
పిల్లిరి తాటకాశనవిధిక ద్దిగ్గదిద్దిరై కుధా
ప్రుల్లతనూగుహాంధులుఁ బుట్టిన మంటలతోడ లేచి జ్యా
వల్లిగవంబు దిగ్గఁబడి పక్వులు వెట్టుచు వచ్చె నుగ్రతఁ

క. దాని వికృతంపు మోమును
దాని వికారమ్ము మేను దాఁ గని రాముం
డైనం దమ్మునిఁ గని ల
చ్చీ! నీ వా యసురఁ జూచితే యని నగుచున్

క. దీనిం జూచుచె వదలుఁ
బ్రాణంబులు పిటికిగుండెవాఁడైన మతిఁ
దీనిఁ మతి యాఁడుదానిని
వానెత్తఁ జంపను నఱి కెదఁ బాదకరములఁ

మ. అనుఁగో బాహులు బిట్టు చాచికొని కోపావిష్ట గర్జంతి రా
మునిపై దూఁకుచువచ్చెఁ దాటకయుహుంమూర్ఛాకృద్భగ్నస్వనా
ననుఁడై దండము నడ్డువెట్టి ముని యంతఁ స్వస్తియూ రామల
క్ష్మణయుగ్మంబున కన్న నద్దనుజమూర్ఛాగ్నిస్తయై క్రుంగుచున్

ఉ. అంతట లేచి కాళ్లులను హస్తములఁ బెనుదుమ్ము రేపి భూ
కాంతసుతేద్వయాస్యములుఁ గన్నులు గప్పి శిలాభిపాతవి
క్రాంతిని జూపెఁ దాటకయు రాముఁడు కోపముఁ బొంది తచ్ఛిలా
వంతము వర్షముఁ నిశితబాణపరంపర వారించఁగాఁ

క. మఱలను జేతులు చాచుచు
దఱుముకొనుచు వచ్చుచున్న దానవిచేతుల్
నఱి కెను రాముఁడు రోఁజుచు
జెఱిఁయుఁ దా నుగ్రబాధఁ జే ధల దొరలఁ

క. ముకుఁ-ను జెవులుం గోసెను
జక్కఁ-న ప్రక్కఁ-గను బోయి సౌమిత్రి యుదా-
జిక్కి-తి నని పెనుమాయా
ఫక్కిం గనరాఁ యశ్శ్వవర్షముఁ గురిసెఁ-

క. ఒక వేయిరూపములతో
నొక వేయివిధాల నచ్చి యుండినచో నం
డక మండినచో మండిక
యొక వేయివిధాల నలఁచె నుగ్రత మీఱిఁ

ఆ. గాధిసుతుఁడు భూమికాంతునిగనయులు
నుపలవర్షమునకు నొదిగికొంచు
మునిగి మునిగి వృక్షమూలములో నోరి
యీఁగి యీఁగి పొదరుటిండ్లు సనిరి

చ. ఒకతెరుమూలమం దొదిగియుండిన రామునిఁ గాంచి కౌశికుఁ
డకట! భవద్భుజాఫలము నందితమయ్యె నఘమూర్ఛనా! యదిన్
బ్రకటితశాంబరీమయిల; వచ్చెను సంధ్యయు రాక్షసుల్ నిశా
ధికబలు లింక దీనిని వధింపక తప్పరు యజ్ఞహాత్రినిఁ-

క. అన శబ్దవేధిబాణం
బున రాముఁడు దాని యున్నపొడ వేధించన్
దనుజయు మాయాసేనా
సనాథ యయి రాజసుతుల సామ్మొక్కింబున్

ఆ. ఒలసినంత రాముఁ డొకబాణమున దాని
యురమునఁ గాడనేసె నురము శిరము
గాడినంత దనుజ కాళ్ళులు విలవిలఁ
దన్నికొంచుఁ జచ్చె ధరణిని బడి

గీ. పతీతతి తొక్కలార్చి చప్పట్లుగొట్టఁ
దరువితానంబు వివశమై తలల నూపె
దూరముననుండి యడవిజంతువులు చూచి
యచ్చుతంపడె రాము బాహాపటిమకు

ఉ. కౌశికుఁ డంత రాముని ముఖంబును మూర్ధము మున్దులాడి యీ
దేశము తాటకాభయముఁ దీర్చితటంచును బొంగి పొంగి తం
డ్రీ! శవదూరభూమిఁ జని యీసిశ యీసనమందె పుత్ర మీ
యాశరిబాధ పోయినదయా! యిట రండఁగనవచ్చునే గదా!

వ. ఈరేయి యిచట నిద్రింతము; మేపటికి నాయాశ్రమంబుఁ జేరుదు
మనిన

క. అల నొక గుటాకనికట
స్థలమునఁ గృతనాంథ్యులగుచు స్థండిలశాయుల్
జలజాప్తవంశపృథుకము
లలఘుతరోత్సాహవంతులై నిద్రింపన్

ఉ. రాకసిగుంపులన్ వనపలంపరి భూర్ణిగమైన కోపగా
బ్రకుభితంబులై బెగడి పర్వులు వెట్టిన జంతుసంతతుల్
కుయ్యికి నిండుగా నిమురకుంబడె రాత్రి ప్రశాంతదీప్తియై
శీతిత యైనయట్లు వికసించెను జాములలోఁ బ్రసన్నయై

ఉ. అంతఁ బుగందరుండును సురాలియుఁ గౌశికునిం గనించి వి
క్రాంతిపయోధికిఁ బరిధి రామున కొసఁగియు స్వస్తియాత్ర నీ
కొంతెయు స్వస్తిపూతెను మునీంద్ర! ధృతాశ్వనుహాస్త్రములిగమా
కాంతున కీయవే యుసయకాలమునన్ సకలమ్ముగాఁ బ్రభూ!

క. అది యేమిచిత్ర మగునో
గద! యొక్కటి యొకట బాణఘాతమునకే
యొద పగిలి చచ్చెఁ దాటక
యెది యిచ్చిన నీయరాదో? యీవే చెప్పుమా!

క. పృథువులు భృశాశ్వవిన్యలు
శిథిలమ్ములు గాకయుండఁ జేయు సుటంచున్
మధుమథనశిశుల నిద్రా
మధుమూర్తుల కంజలించి మగిడిరి సుఖులున్ ౧౩౨

చ. తెలతెలువారినఁ నికటదేశనివాసులు వచ్చి గుంపు గుం
పులుగ రఘూద్వహుఁ మునినిఁబోవయిచూచుచు రామచంద్రుని
మ్ములపొది విల్లునఁ బెరుకుఁబొంచుచు దాఁకుచుఁ దాకి కన్నులిం
తలుగను విచ్చి నవ్వుచు ముకంపడి నివ్వెఅయుఁ భజించుచో

గీ. తాటకాదోర్విహారిణాహాత్త్వ మెట్టిఁగె
రామభద్రుండు కాంతారభూమి నదలి
చనిరి వారంతట శకుంతసమువయంబు
సాధుమధురస్వనమ్ముల సాగనంప

చ. చన జలదేశ మొండయిన సన్మని యంతటఁ దాటకావధం
బునకును భారితోషికము పొందు కొసంగెద రాఘవా! జలం
బును స్పృశియింపుమన్న రఘుమూర్తి స్పృశించెనునంతమాత్రలో
చనములు కోటిసూర్యసదృశంబుగఁ దైజసమూర్తి లొప్పఁగా

వ. మహాదివ్యంబులైన దండచక్ర ధర్మచక్ర కాలచక్ర విష్ణుచక్రం
బులు నైంద్రవజ్రాస్త్రంబులు శైవంబైన శూలంబును బ్రహ్మశిరం
బును నైషీకంబును బ్రహ్మాస్త్రంబును మోదకీశిఖరీనామగదాద్వ
యంబు ధర్మకాలవారుణపాశంబులు పాశార్ద్రములను నశనులుఁ
బైనాకనారాయణాస్త్రంబులు శిఖరమన్నయాగ్నేయాస్త్రంబును
బ్రిథనమన్న వాయవ్యంబునుహయశిరఃక్రౌంచాస్త్రంబులునుశక్తి
ద్వయంబును నసుగులు ధరించు కంకాళ ముసల కాపాలకంకణా
స్త్రంబులును వైద్యాధరాస్త్రంబు నండకాసి గాంధర్వమానవ
పిశాచప్రమథనసౌమనస్యవ్రణ శోషణసంతాపనవిలాపనాస్త్రంబు
లునుగందర్వీదయితంబునుదైవదుర్వర్ధ్యమ్మునైనమదవంబునుబైశాచ
దయితమ్మైన మోహనంబును సంవర్తదుర్వర్ధ్యమూసలమ్ములును
సత్యాస్త్రమును మాయాధరమ్మును బ్రహ్మజోపకర్షకంబైన తేజఃప్ర
భాస్త్రంబును శిశిరం బను సోమాస్త్రంబును సుదామనంబను
త్వష్టయస్త్రమ్మునుభగునిదారుణంబునుశీతేషువునుమానవాస్త్రం
బును గామరూపంబులు మహాబలంబులుఁ బరమోదారంబులు
తేజోమూర్తులైకన్నుల యెదుటఁ దిరిగిన ౧౫౯

అ. సరగ వేని సర్వసంగ్రహణంబు చై
వములకే నశక్యఫణితి యగునో
యవియు గుంపుగాఁగ నరుదెంచి రాముని
యెనుల మోకరించి యిట్లు లనిరె

క. పగమోదారులమును గిం
కరులము రఘునాథ! మమ్ముఁ గైకొను మనినన్
దరిణికులుఁడు శ్రీద్ధామతి
గరమును నా మానసములుఁగా మెలఁగుఁ డనెన్

అ. అంత నస్త్రములును నంతర్హితములు గా
మూనిపాదరేణుమండితాగ్ర
చూడముగ్ఁ బ్రణామపద్ధతిఁ జై రాముఁడు
తైజసాకృతిబలె దారి నడచె

చ. నడచుచు రామమూర్తి మునినాథునితో నొకకొంత యేగి తా
నడచుచు రామమూర్తి మునినాథునితోఁ బ్రభు! యెల్ల వేల్పులున్
గడవఁగరాని యస్త్రతతిఁ గాంచితిఁబో! యుపసంహృతిన్ మఱిన్
బడయఁగరాక యెమిఫలవంతము లయ్యవికూడఁ జెప్పవే!

న. అనిన ధృతిమంతుండును సుప్రతుండు సుదియుఁ జైన గాధేయుండు
సత్యవంతమ్ము సత్యకీర్తి ధృష్టంబు నధిసంబుఁ బ్రతిహారతరంబుఁ బరా
జ్ముఖంబు నవాజ్ముఖంబు లతిముఖి ప్రసుమములున్ధృనాథసునాథక
ములు దశోత్తశతవక్త్రములు దశశీర్షశతోదములుఁ బద్మనాభ
మహానాభములు దుందునాభసునాభకంబులు జ్యోతిషముఁ గృశో
నము నైరాశ్యము విమలమును దైగంధరిహారిద్రములును
దైత్యమ్ముఁ బ్రశేమనమ్మును శుచియు బాహువును మహాబాహు
వును నిషుధీయును విరుచియును సార్చిర్మాలియు ధృతిర్మాలియు
వృత్తిమంతంబును రుచిరమును బితృసామనసంబు విధూతంబు మక
రంబుఁ గరవీరకరమ్ము ధనము ధాన్యమ్ముఁ గామరూపంబుఁ గామ
రుచియు మోహమ్ము నావరణమ్ము జృంభకంబు సర్వనాథంబు
సంతానంబు వరణంబు ననుఁ కామరూపుల భాస్వరుల భృశాశ్వ
తనయులను నావిర్భవింపఁ జేసి ౧౬౯

శా. కాకుత్థాన్వయ! పాతభూతుఁడవురా! కైకొ మ్మనఁ మంత్రవ
ర్ణాకారంబుల స్వీకరించెఁ బెలుచఁ రాముండు మోదాబ్ధియై
యాకారంబులు దీప్తభాస్వములై యానందకందంబులై
రాకాచంద్రనిభంబులై శిఖిశిఖారారాజదుగ్రంబులై

శా. భూమాకాము లౌచుఁ గొన్ని తమ కేర్పోయిఁ నొసల్పట్టి యు
ద్దామప్రాంజలులౌచుఁగొన్నిప్రభుచెంఁ నిల్చిమోస్వామి! యో
స్వామీ! యేమి పొనర్తు మున్న ఘురాట్భర్తృలమఁ గార్యవే
ళామన్మానసములఁ సహాయులఁ జేలా పొందు నేఁ డంచనఁ

క. ప్రభువులు ప్రభుసేలవుం గొని
నిభృతాకారుని బ్రీతుఁజేసి రఘుసుతుఁ
నభమునఁ జని శ్రీరాముని
యభయాస్త్రులు దీప్తసహస్రులై జ్వలియించెన్

క. రాముని నేత్రాబ్జంబుల
శ్రీమత్తా-ంతిప్రసారరేఖాచ్ఛటలం
దేమో యాహతిం గని
యా ముని రాముఁ గనుగొంచు నవు నవు వత్సా!

క. ఇని యెల్లను సౌమిత్రికిఁ
దనిలి యొసంగు మన స్వామి తమ్మునకున్ దా
నవి యెల్ల నిచ్చె సహృదు
త్సవము ససంహారములగు సర్వాస్త్రములున్

ఉ. విద్వదరాళమూళి మునివెంబడి నార్యశిఖావిమర్ద మ
ద్విద్వయ ముగ్రధాతుసముదీర్ణ విచిత్రమనోజ్ఞ వర్ణ మ
ద్రిద్వయ మిందచాపక బరీపరిభూమితవల్లయాన మ
భ్రిద్వయ మేగ లోవెలి ధురామహఁగర్పిచండమూర్తియై

శా. గాధేయుంజుడిఁ బంచశీర్షకభుజంగద్వంద్వ మేగెన్ దనూ
సాధిష్ఠాకృతులై మహాద్రితిజకృచ్ఛ్రప్రాణలీలవ్యమా
నాధికూర్మములై జగత్త్రితయరక్షోధీనచేతోమిల
త్సాహస్యంబుఁ బ్రాలేయశైలసుతాధాత్రీసుతాళంబులై౨౧

వ. అంత నడవికాని సస్యనంతమైన సమప్రదేశమున నేగుచు రాముండు ముందుఁ జూచి విశ్వామిత్రునితో నిట్లనియె

క. ఆ మొగిలువోలెఁ దోఁచెడు
భూమీధ్రము నంటియున్న భూజాతలతా
శ్రీమద్దేశమ్ము శకుం
తామృతమధురారవములను నాకర్షించున్

క. అడవియును వెనుకఁబడియెను
బుడమియు నిది సస్యవంతముం బోలెఁ గనం
బడియెడు నదియును నేదో
జడదారుల యాశ్రమంబు చందం బొప్పున్

చ. క్రమముగ నెంతదూర మనుగవలయున్ మన మింక మీరు నా
శ్రమమునకున్ గృతజ్ఞత భరంబయి యజ్ఞవిభూతియాతుసం
ఘము నెగువన్ ఘనస్సుర వగర్చెడు; నా కనిపించుచున్న యా
శ్రమములు నే సవిత్రమునిసంఘనివాసములో వచింపవే!

వ. అనిన విశ్వామిత్రుం డిట్లనియె

చ. యుగశతముల్ తపశ్చరణయోగమునన్ ప్రభువైన విష్ణు వీ
నగనికటాశ్రమస్థలి నసంతసమల్ పసిఁగొంచె వామనుం
డగుప్రభుమూర్తి పూర్ణనుగు నాశ్రమ మిద్ధియె; యుంచె సిద్ధిగాం
దఁగఁదగఁ గాశ్యపుండునుఁ సనాతనుఁ డిం గనుపట్టియై తగున్

ఉ. ఆశ్రమసిద్ధి కల్లు నిట నందఱుఁ దప మాచరింప సి
ద్ధాశ్రమ మంచుఁ బేరువడి నక్కతెఱ దోలిఁ గాశ్యపుఁ డీ
యాశ్రమమందె సిద్ధిఁ గని రద్దియుఁగారణమే; ప్రభుండు యో
గాశ్రయణంబు నుండి చనునప్పుడు వామనమూర్తి యిచ్చటన్

శా. ముల్లోకంబుల వింటికొప్పనను వంపుల్ నంచి వేల్పుల్ సిరుల్
కొల్లల్లాఁ దెఱఁగంటిబంటుసిరి నోకుల్ వెట్టి సర్వాశల
జెల్లన్ రక్కెస యేల్లిసిడలుఁ దార్చెఁ దాను వైరోచనుం
డెల్లన్ వేల్పులుఁ గుందఁగాబలి మహాహిత్రైశ్వర్యంబునన్ ౧౮౯

ఉ. అంత మనోవ్యధానిచలితాత్ములు వేల్పు లనూనపాత్రులో
గంత లధోక్షజుం గనుటకై యిట వచ్చి ప్రభూ! బలిప్రభా
వంతము లెల్లెడల్ నిలువవచ్చునె మాకును గుజ్జువర్ణివై
యంతయొ యెంతయో యడిగియిచ్చిన నిల్తుముగాక యచ్చటన్.

చ. అతఁడును నొక్క యజ్ఞమునయందున దీక్షితుఁడై మెలంగు నా
క్రతువు మహాఫలప్రదము కాకయ మున్న త్రివిక్రమా! త్వదా
శ్రితుల స్వకార్యముల్ సవదరింపనలెఁ బలిదైత్యుఁ డిప్పు డా
చితుఁ డనినంతఁ జాలును ద్యజించుఁ త్రిలోకములైన వామనా!

చ. అని యనుచుండ వేల్పు లపుడచ్చటికిఁ జనుదెంచె గాశ్యపుం
డనలసమప్రభుండును సమాప్తసుదివ్యసహస్రనామ యో
గనిధృతమూర్తి సాదితి; జగత్ప్రభుఁ గాంచి తపోమయుఁడ ప
స్తనుఁ దపఃప్రభూతుఁడ పడి దా నతమాథ్ని స్తుతించె నీగతిన్

శా. గుప్తాదిత్యుని నిన్ను నేమి యనిన గోవింద! యంచున్ దప
స్తప్తంబై యసితచ్ఛవిం బొలుచుఁ గాదా నీ తనూవల్లి కా
లాప్తున్ నిన్ను దిశాప్తు నీ తుదిమొదళ్ళన్ గానలేమయ్య నీ
సుప్తిం బొందెద నిన్ను నే శరణముం గొందున్ జిదాకారునిన్

చ. అదితికి నాకు గర్భమునయందునఁ బుత్రుఁడవై జనింపవే!
త్రిదశులు నిద్దె కోరెదరు దేవవిభుండును నీవు తమ్ముఁడై
యొదిగిన చెట్టు కెక్కసల యొత్తిడి తీరి సుఖించుఁ; గోకముల్
గుదులు గుదుల్ సుఖల్లోలఁచుకొందురు చిక్కులు వీసమట్లుగన్

మ. ఇది సిద్ధాశ్రము మాను నీ కరుణచే నీ సిద్ధకార్యంబు నే
యుము లెమ్మన్న నధోక్షజుం డదితియాస్యోద్గారకాంతిచ్ఛటల్
పసుపై తల్లితనంబు క్రొమ్మెఱుఁగులఁ బాలింప నాపల్లి యా
వదనంపుం బద నిండ చాచి శిశువై బాలుండనై యొప్పుచున్

మ. సురలుం గాశ్యపుఁ డిట్లు మాఁ దెదరు శ్రీసుం డంతలో నామన
స్సుగణం బొప్పఁ గిలాసునవ్వులను గజ్జుల్ వింత విజ్రోదన
బరముల్ జుంటెనుఁ బొంటిప్రొవ్వు గొడుగుఁ బాకోళ్ళు నాశ్చర్యసుం
దరదండంబు శిఖాకమండలుముఖాంతి త్రయ్యధీతిచ్ఛటల్ ౧౮౬

మ. పటుయూనంబుల నొప్పి యయ్యదితి నంబా! తాను వైరోచనుం
డటె లోకాస్యుశయజ్ఞదీక్షితుఁడటే యం దేగెదఁ బుత్రులం
పటతిఁ గ్రుక్కకు కంట నీరిడకు మమ్మా! యంచు నా వంచనా
వటు వేగెఁ బలిసద్మ మచ్చట స్వధాస్వాహాజ్వలద్వహ్నిగా

చ. ఒగి వటు వెంతయందముగ నుండె నటందు వటన్న లక్ష్మణుం
డగు నటు వెంతయందముగ నైనను నుండు నటన్న రాముఁడున్
నగవుమొగంబుతోడఁ బయినఁ గథ చెప్పుఁ డటన్న వామనుం
డెఱుకుచుఁ బోయి మూఁడడుగు లిమ్మన నిచ్చెను దైత్యరాజునఁ

క. ఇచ్చిన మూఁడడుగులతోఁ
బచ్చనిదొర పెరిగి పెరిగి పాదము కొలతల్
హెచ్చించుచు హెచ్చించుచుఁ
గ్రొచ్చెను ముల్లోక మడుగుకొసలఁ మసలఁ

గీ. బలి వసింపంగ మిగిలిన పొలము లీక
చచ్చిసో నెంచుచుండగా జాలిగుండె
దొరయు బలిరాజుఁ బాతాళధరణి నుండ
నిచ్చి ముల్లోక మింద్రున కిచ్చె స్వామి

ఉ. పుట్టుచునే బలిం గనఁగఁబోయిన బిడ్డ మఱట్టుపోయి రాఁ
డట్టె మఱేమియయ్యెఁ నని యూ బుషి యీ బుషి నింగికొప్పులఁ
దట్టె నటంచుఁ జెప్ప నరుదారఁగ నించును జూచుచుంకు నా
బొట్టియకోసమై యదితి పొంచి వగర్చుచు వాటిసేటికిఁ

ఉ. ఆ ప్రభు నాశ్రమం బిది మహాశ్రమనాశన మోయి రాఘవా!
యీ ప్రభునందు బత్తి నిటనై యిలుఁగట్టితి నుష్టచారులుఁ
దీప్రభుజాబలుల్ దితిజధృష్టులు నిచ్చటి వచ్చి యజ్ఞ హా
వ్యప్రభుగర్చి నెత్తురుల నార్తురు నార్తువుగాఁక వారిలఁ

వ. అనునంతలోన నాశ్రమంబు దరిసిన వారి నాశ్రమస్థులైన బుషు
లెదురు వచ్చి గాధేయుని బూజించి రామలక్ష్మణులకు నాతిథ్య
క్రియలు జరిపి లోనికిఁ గొంపోయిన ౧౮3

గీ. ఆశ్రమమ్మును జేరిన యంతలోన
ధృతిని గాధేయునకు యజ్ఞదీక్ష పొలిచె
శ్రీరఘుస్వామి వింటిలో శిక్ష పొలిచె
ద్విజదృశాశ్రేణి విస్మయవీక్ష పొలిచె

చ. అణువణువున్ దదాశ్రమసథాంతరధాత్రివియత్పథంబులన్
గుణనినద ప్రతిధ్వనులకున్ సుడిపోఁదుచు లక్ష్యభీతి మా
ర్గణసహసాప్రసారణము గామిని ధైర్యముపోఁ జొరించుఁ జి
క్కణములు రామచంద్రుమెయి కాంతులు చాదినఁ జల్లపాటునన్

ఉ. ఆ నిశి నొక్కకన్ను దివిజారులపై నిడి యొక్కకంటిలో
నూనిన నిద్రలో రఘుకులోద్వహుఁ డాత్మ బలిక్రితుస్థలిన్
దానును వామనుం డగుచుఁ దక్కిన తారిన చాయ నెంచుచున్
దా నయినట్లు మేల్కనియుఁ దానును వామను డాట యొంచుచున్

చ. మునిసవిధంబుఁ జేరి రఘుమూర్ధ్ని యొదేనయుఁ బ్రశ్నసేయ నెం
చిన మునిదీక్షితుండని వచించుమ మాన నిఁ కాఱురాత్రులం
జనునని చెప్పి యాయుధివసంబులు మానియుఁ బల్కఁ డాఱునా
దినములు దైత్యభీతి యని తెల్పిన మానులు రాజు లిర్వుగన్

గీ. సరి యుషస్సుననుండి యుషస్సుదాక
చరమసంధ్యంబడి చరమసంధ్య దాఁక
బద్ధగోధాంగులిత్రాణ బాణతూణ
కార్ముకులు దైత్యలోకభీకరులు నాచు

ఉ. అల్ల భృశాశ్వపుత్రులు నైన మహాస్త్రములెల్ల శ్రద్ధనై
మెల్లముగా రఘూద్వయవిముగ్ధమనస్సు చివళ్ళు వేచుచున్
ఫుల్లమహాప్రభన్ జని సమున్నతుఁ డై నిమిసంబులోన నే
భల్లముఁదీయునో యనుచు భక్తిభయంబులు సందడింపఁగా

గీ. సరగ నాఱవదినమున చరమసంధ్య
యొట్టనై యొప్పకాంతులు నెల్లదిశలు
వేరెములు వారి యాశ్రమాభిముఖమూచు
వచ్చుచున్నట్లు తోఁచిన వానిఁ గాంచి

గీ. రామచంద్రుండు సౌమిత్రితో మఱి మఱి
చూచితే కాంతు లిచటికి బొమ్మచేమి
కదుములుగఁ గట్టి తమ్ముఁడా! కార్ముకంబు
నందుస సమాహితుండవై యరుగు మనిన

వ. సోపాధ్యాయపురోహితయు సదశ్చమసస్యకృయు ససమిత్కుసు
మోచ్ఛయయు సర్వ్విజయు సవిశ్వామిత్రయునైన యజ్ఞవేది భర్గు
మని యుండిన

క. అగ్ని యసృక్స్రృక్కాంతివి
భుగ్నజ్వాలముగఁ గాకమున్న రఘుసుతో
ద్విగ్నమహామాస్త్ర మొకఁ
డగ్ని యసృక్స్రృశెత లేనిదై యింకించెఁ

గీ. రామలక్ష్మణబాణపరంపరాగ్ని
తమ్మయోదారుకాయమానమ్ము పొలిచె
యజ్ఞవేదికోపరి గగనాంగణమున
సుహుతమై యజ్ఞకార్యంబు శోభ నొందె

ఉ. అంతట వార్షుకంబులగు నభ్రములై గగనంబు రాహుసా
క్రాంతి ఫెళాఫెళార్భటులుగాఁ బటుగర్జలు గ్గాగ గక్కన
శ్వాంతవిచిత్రిధారలుగ నైన రఘూద్వహు నస్త్రదేవతల్
చెంతలఁ జొచ్చిలఁ బిరియఁజేసినఁ జినుకును రాదు వేదిపై

శా. ఆకాశంబున రెండు భీకరమదేభాకారముల్ గాగ నూ
రీకృష్ణైశ్వర్యనిధుల్ సుబాహుఁడును మారీచుండు హుంకారగ
ర్జాకల్లోలితవాయువీచి లయి సంరంభాత్ములై ఘోరసే
నాకోలాహల మేచి వచ్చిరి నిరంగక్రోధబాధాత్ములై

శా. ఆకాశంబున దైత్యులిద్దఱును నెంతామందు రందంద సూ
పై కన్పించెను రామకార్ముకము దైత్యద్వంద్వ ముద్వేలదం
ష్ట్రాకోటీవిగళద్భయంకరగరాట్ప్రౌఢహాసుల్ వియ
త్ప్రావీకారోజ్జ్వలనుగచంక్రమణులై నర్షింప గక్తాంబుధుల్

శా. దైత్యుల్ కార్ముకచండమూర్తుల రఘూ త్తంసద్వయంబుల్ ప్రగు
ధా హత్యుద్దీపితచండహుంకృతిపరీహాసంబునన్ దాకినన్
సత్యక్రోధుడు రామచంద్రుడును దా సౌమిత్రితో గంచుక వృథా
దైత్యుల్ చూడుము హుంకరించెదరు వ్యగ్రక్రీడనారంభులై

ఉ. గాలికి దూదిపింజలునుగా విదలించెదఁ జూడుమంచు నా
భీలతరోగ్రకార్ముకనిషిక్తమహానిలబాణుఁ డప్రపో
ద్వేలచమూవికీర్ణముగ ప్రేసిన దైత్యబలంబు గాలికిం
దూలి యెటేనిఁ గొట్టఁబడి తోఁచదు మిన్నున నెంగదూరముల్

మ. గమసై న్యంబులు తోఁచకుండినను దైత్యద్వంద్వ మాభీలవి
క్రములై రామునిపైకి దూకులకు రా రాముండు మారీచుఁ
డీ మునం దూసిన మారుతాస్త్రమున రక్షస్సార్థ నూహ్యామడల్
భ్రమితుండై చని సాగరంబునఁ బడెన్ బారుష్య వేగంబునన్

క. తప్పించుక పోకుండఁగ
నప్పుడ యాగ్నేయ మస్త్ర మరివోసి యెదన్
జొప్పించె సుబాహు నతఁడు
గప్పున మండి యొకబొగ్గుగా ధరణిఁ బడెన్

చ. అల మఱునాఁడు పూర్తియయి యజ్ఞము దీక్ష పరిత్యజించి వి
శ్వాలపదయుగ్ముఁడై న ముని వచ్చి రఘూద్వహుఁ గాఁగిలించి నా
తల మగునే నినుం బొగడ దాశరథీ! శతధింబలెఁ దశా
వలి వలిమంచునిగ్గులకుఁ బట్టితివోయి; నికీతికిల్ ప్రశిల్

క. ఇది సిద్ధాశ్రమ మోయీ!
యిది సిద్ధాశ్రమ మొనర్చి తేమందునయా!
యుదితమహాకార్ముకహో
ప్రదోప్రతాపనవవహ్ని కా! యని మెచ్చెన్

క. రాముఁడు మహానిపదంబుల
నామ స్తక మంజలించుటయు వంగి ప్రభూ!
స్వామి! యొక శిష్యలేశము
నీ మాదిరిఁ బొగడనచ్చునే యని పలికెన్

చ. ఋషిపరిషత్పరీవృతుని బ్రేనుము భక్తియు గౌరవంబుగా
హృషితులు రామలక్ష్మణులు నేగి మునీంద్రుని గాంచి స్వామి నీ
కృపి ఫలియించె నింక నిటఁ గింకరు లేమి యొనర్పు రయ్య! నీ
విషయమునంను మాకుఁ బని వెల్లడిచే యంచును దోయిలించినఁ

వ. అంతఁ బారిషదులైన మును లిట్లనిరి

చ. జనకుఁడు మైథిలుం డొక ప్రశస్తము యజ్ఞము చేయుచుండె మే
మును జనుచుంటి మల్ల సవభూమికి మీరును వచ్చుచుండి రం
దున నొక యద్భుతంబగు ధనుస్సు మహాబలమున్ బ్రచండమున్
మును సురదత్త మా ధరణిపుండును బూజ యొనర్చు దానికిఁ

వ. దానిని దేవతలు గంధర్వులు నసురులు రాక్షసులు నెక్కిడలేరు

చ. ప్రభువులు రాజపుత్త్రికలు వచ్చిరి దాని బలం బెఱుంగ సా
రభుజులు కోటివంచుటకె రా దిఁక నెక్కిన యల్లెత్రాఁటితో త
చ్ఛుభదము విల్లు రా జరుసుసాంపులభూపములఁ యజించు; మీ
రుభయులు దానిఁ జూచెద రహో! బలశాలులు రాజపుత్త్రకుల్

వ. ఆ యాగభూతమ్మున ధనుస్సు చూతురు గాని యని

గీ. బయలుదేరిరి ఋషులును బండ్లపైని
నగ్నిహోత్రంబు లెక్కించి యంతి గాఁచి
సుతుఁడు నాశ్రమదేవతాసితతి బలవు
వేడి నేఁ బోయివచ్చెదఁ గూడి యనుచు

చ. సురనదియుత్తరంబుతటి సుగ్గిసిగంబులు మంచుగా ధరా
ధరమున కేగివత్తు నని తానును వెంబడినిచ్చు నాశ్రమా
తరమృగపక్షిసంతతుల నవ్వులతో మఱలించి వే
గరులగు నిద్దులున్ ఋషులకన్నను ముందుగఁ బోవుచుండఁగఁ

వ. బహుదూరంబు పోయి శోణాతీరంబున విడిసిరి; సూర్యదేవుం డస్త
మితుం డగుడు హుతాగ్నిహుతాశనులై మహర్షులందఱునిశ్వామిత్రుం
జుట్టి కూర్చుండిరి; శ్రీరామచంద్రుండు గాధేయునిముందు నిషణ్ణుం
డయ్యె; అయి కతూహలియై ప్రాంజలించి సమృద్ధవనశోభితంబై
యీ దేశం బెయ్యది? ౨౨

చ. తపములు గల్గునేమొ! యుదుదార మహాత్ములు గల్గునేమొ! యీ
కృపయును గల్గునేమొ! మఱి యేమి ఋషులందుననే రసోల్బణా
నుపమముగా గథాకథన ముండును మీరలె; మాకుఁ జెప్పుఁడా!
యిపుడన రామచంద్రు చనవెంచి హసించుచు మౌని యిట్లనెన్

గీ. చిన్నికథఁ జెప్పి నీకు నీచేత నొక్క-
యే మహాకావ్యమును జేయుఁతు నింత
యల్పసంతోషి వేమి రాఘూ! యటంచు
నవ్వె ఋషి; యెల్ల ఋషులును నవ్వినారు

క. తల వంచికొనియె రాముఁడు
సొలపున నగ్రజునినంకఁ జూచెను దమ్ముం
డులఘువు మౌనికథాకథ
నలపనదలిదభిముఖీకరణయనుం డగుచున్

ఉ. ఓయి రామచంద్ర! బ్రహ్మయోని కుశుండను మహాతపస్వికలఁడు;
అతఁడక్లిష్టవ్రతిష్ఠాఢ్యుఁడు; సజ్జనపూజితుండు; ఆయనకుఁ గులీన
యైన వైదర్భియందు కుశాంబు కుశనాభుఁడు నమూర్తరజసుఁడు
వసువు ననుఁ గలుగుచు సుగుణోల్బణులు పుత్త్రులు గలిగిరి

ఉ. దలమత్సాహుల దీప్తినంతుల మహాధర్మిష్ఠుల్ సత్యవా
దులనుం గాంచి కుశుండు పుత్త్రులఁ జేసోపీథి కౌత్రంబు ని
ర్మలధర్మంబును సౌఖ్యపాలసముగా మన్నించుఁడీ ధాత్రిఁ బు
ష్కలతేజోమయులని చెప్పె వారును సిగ్భేస్వాంతంబు నుప్పొంగఁగా

ఉ. మహాతేజస్కుఁడు కాన కుశాంబుండు కౌశాంబీనగరంబును మహా
త్ముండైన కుశనాభుండు మహోదయం బను పట్టణంబును మహార్త
రజసుండు ధర్మారణ్యంబును వసువు గిరివ్రజంబును నిర్మించిరి

ఉ. తీరికలైన యీ వసుమతీపతి యీను వసుమతీశ్వరుం
డీ రమణీయముల్ గిరులు నీ సుమనోహరముల్ వనీతతుల్
శ్రీరఘురామ యైదగు గిరీంద్రములందడి వేఱు ప్రాకినా
బాఱెడు మాగధేనదియుఁ బాయలుపాయలుగాఁగనిచ్చట 30

ఉ. నా పినతాత యీ వసుపు నాయన! నే నిటఁ బిన్ననాఁడు క్రీ
డాపరమాత్ముఁడై మసలుటఁ బ్రభోయఁగుళ్ళమైన భూమి సం
థాపరిదీప్తమై పరిచితంబగు నా కిటఁ; నిందు గాలులుల్
నాపయి నల్ల నాఁడు కరుణామయముల్ మృగువాస్యసీమముల్

వ. ఘనశోనాభుండు ఘృతాచి యను నప్సరసయందు రూపవతుల స్వలం
కృతల యీ వనవతులఁ గన్యాశతంబు నావిష్కరించఁ జేసిన

గీ. నూఱు తెలినీటి పడియలు నూఱుమెఱుపు
లొక్కమొగి మిన్నుమున్నున నొరసె ననఁగ
నగలతో నృత్యవాద్యగానములతోడఁ
బోయి రుద్యానమునఁ గ్రీడపొందె వాసు

శా. ఆ లీలావనిఁ గేళిపించి యనిలుం డా స్నిగ్ధలావణ్యశో
భాలాస్యోపదలోభసీయతనులఁ బ్రాబల్యనద్యోనన
జ్వాలాదీపశిఖాభిరామతనులఁ బర్వేందుబింబాననా
లోలశ్రీకుచతోరణాచ్ఛతనులఁ లో నూరి లోనూరుచున్

ఉ. జాలిగఁ గాంచికాంచి యెద జాలిసడం బడ్డి డింది డింది కాం
తాలిని జూచి; కోరెదనె యంగన లందఱ మిమ్ము నాంధ్రుగా
నోలిని నుదమంది యగుఁ డొప్పగ నాకఁ; వారు చప్పటుల్
గా లలిగాఁ గిలాకిలులుగాఁ బెనుగవ్వల చిల్కరింపుగా

గీ. నందమందిమి నీకుఁ గావలెనె యన్న
బిగువుచెడి మోహమున గాలి ముసుఁగలాఁ!
యేలఁ గాకూడదే? మీరు నెవఁతె కారె
యందకత్తియ? తప్పక యగుఁ డటన్న

శా. తాతా యంచు నొకర్తు; నోర్తు మొగమందం బెల్ల నోయ్యాలమై
నీ తాత్పర్యము వంద చాలుదుమె? కానీ చాలమీమో? యటం
చీతుల్ కల్గెనె స్త్రీలకం చని యొక శ్రీలాగు కైలాగులై
నేతుల్ తెల్గుము నవ్వుచుం వనితలిస్సీ! యంచుసీ! యంచునన్ 362

క. కొనల నాక నాయువ కొలి నే ని
వంద నంగ నాయు దేవుంక నసితలాక్ష!
మానుషము యూనాము లిప్తమాత్ర మింక
నన్నుఁ బూ ని యనుర్వ్యలై యిన్నఁ దగదె?

చ. మలయధరాధరోదరకుమారసమీరనిరోధ బటీగగం
ధిలతరుశాఖికాకుసుమనిహ్లుతకుంజతలంబు లందుఁ జె
న్నలరియుచోటులక సమదమాన్మథబంధరగీతి మ్రోయుచో
టులు వెగటే సుఖంపగ? నటుల్ ననుఁ బొందుడటన్న వారలుక

చ. ఎద భయమందినట్లు తమియింపు పుటంచును వారు వారు క
న్నుదలను గోసఁగా నగుచు దోసిలులక గుశనాభకూతులక
మది మము నీ వెలుంగుము సమగ్రల మీ వనిలుం డటం చెలుం
గుచుము తపోనిధానునకుఁ గోపము తేకుము మాదు తండ్రికి

చ. అడుగుము పోయి మాదు పిత నాయన యిచ్చెనయేని నీ కహో
యుడుగర లేదు మే మనిన నుల్లసపుంబలుకై ప్రభంజనుం
డిడియఁగఁ జేసె తత్తనువు లెల్లను గోపనుఁడై కుదించి వా
రడలుచుఁ దండ్రియిల్లు చని సాసవిలోచన లాచు సత్రపల్

క. భ్రాతి నిలు వెడలనుండిన
గూతులఁ గనుగొంచు రాజు గుజ్జుల ననుటక
గూతయిడి; యేమి తల్లులు!
కోతయిడినయట్లు చేసికొంటిరి తనువుల్

క. ఏ ధర్మ మతీక్రాంత మ
సాధు వెనఁడు మిమ్ము నిట్లు సలిపె ననఁగ నా
గాథ సకలంబుతో సం
బోధించిరి తండ్రి గాలి ముడియించుటలక

క. కుశనాభుండు ప్రధాపర
వశుఁడై యంతంతి బిగియఁబట్టి యెడందక
గృశతనులఁ గూతులం గని
దృశానిభృశరోచి యిట్లు లెలియక బలికెక

క. తమ! తల్లులార! తమయే;
తమ యెంతటి దందు? తమయె జన్నము యశముల్
తమ సత్సంబును దానము
తమ చే నాపిష్ట మగు జగం బఖలంబుల్

ఉ. ఓరిమివంటి దెందు నొకఁ డుండదు మిమ్ముల నిట్లు చూచి నే
నోరిమిఁ దాల్చుమంటి నన నోరిమి మీఱును దాల్చుఁడీ! యిదో
యోరిమి దేవతావిషయమో! యది యెన్నిమడంగు లుత్తమం
బో! రవణంబో! యంచును దనూద్భవలన్ విడి రచ్చ కేగుచున్

గీ. మంత్రులం గాంచి చాదు కుమార్తెలకును
బెరి సంబంధమును జూచిపెట్టుఁ డనిన
వారు గాంపిల్యపతియైన బ్రహ్మదత్తు
పేరు చెప్పి తన్మహిమలు పేరుకొంచు

ఉ. సోమద యన్న యచ్చరయుఁ జూళిమహర్షి తపంబు సేయుచో
నా మునిసేవఁ జేసి ఫల మందెడువేళ స్తుతించి నిల్చినన్
సోమద కూర్మిపాసుతకుఁ జూళియుఁ బ్రీతుఁడునై వరంబు నీ
వే మని కోరెదో యదుగు మిచ్చెద నన్నను నామె యిట్లనెన్

ఉ. ఒక్క నియోలు గాను; మతియొక్కఁడు లేఁడు ప్రియుండు నాకు; నీ
దిక్కున నైతి నన్ననుమతింపుము బ్రాహ్మతపోనిధానునిన్
జిక్కినవాని నాకు దయసేయుము పుత్తు ననంగఁ జూళియున్
జిక్కని బ్రహ్మదత్తు దయచేసెను సోమద కంచుఁ జెప్పఁగన్

ఉ. పేరిమి బ్రహ్మదత్తుఁ బిలిపించి సుతాశత మిచ్చె రాజు తాఁ
బేరిమి బ్రహ్మదత్తుఁడును బెండిలియాడెను వారి నెల్ల నా
ధారణినేత హస్తమున దాఁకినఁ దన్మహిమప్రతారితుం
డై రమణీతనూలతలయం దనిలుండు వికుంఠితుండుగా

శా. ఆ లీలావతులున్ మనోజ్ఞతనులై యాస్నిగ్ధలావణ్యశో
భాలాక్షోపదలోభనీయతనులై ప్రాదుర్భవద్యౌవన
జ్వాలాదీపశిఖాభిరామతనులై పర్వేందుబింబాననా
లోలశ్రీరుచితోరణాచ్ఛతనులై లోలాళులై యొప్పుగన్ ౨౫౧

చ. లలితపురాతనూమసృణలఁ గుశనాభుఁడు కోఁగిలించి కూఁ
తులఁ బెనుసారె చీరలను దోఁకొని పొమ్మని బ్రహ్మదత్తు నిం
డ్లులకును బంచె నచ్చటఁ గడుంగడు సోమద వారిఁజూచి క
న్నులఁ దెలిసీటిబిందువులనో సితముక్తలనో వెలార్చుచుఁ

ఆ. చూచి చూచి వారి సుందరమూర్తులు
తాఁకి తాఁకి వారి తలిరొడిళ్ళు
మెచ్చి మెచ్చి వారి మేలైనయడకువల్
గ్రుచ్చె గ్రుచ్చె నెదకుఁ గోడలులను

చ. ఒకశతమయ్యెఁ గూఁతులు మఱొకఁడు పుత్త్రుఁడు లేక కన్నుదో
యికిఁ గునుకేఁది పోతియగు నిట్టిని జేసెను దాత! తాతయి
ష్టికిఁ దొలియంకురార్పణము చేసె గుశుండును బ్రహ్మసూతి పు
త్త్రికుఁ గని 'తండ్రి! నీ కొడుకు రాజులు గాధి నరంతకీర్తియై.

మ. అని తేజఃప్రథముల్ గమించి యొకఁడై యాకాశవీథిఁ సనా
తనమై యొప్పెడు బ్రహ్మలోకమును బొందఁ బౌత్రియుంబూర్తినం
దెను నగ్గాధియు ధార్మికోత్తముఁడు జన్మించెఁ దిశాచంద్రికల్
నినుపుల్ కీర్తులు గ్రుచ్చియెత్తి తనుకంటెఁ గాధి సాధీయుఁడై

ఆ. ఉషసు తమ్మిమోము నొప్పెడు రఘురామ!
యింటులోచి నవ్వు లేచు తండ్రి!
గాధిసుతుఁడ నౌట గాధేయుఁడను నేను
గుశునికులము నగుటఁ గుశికసుతుఁడ

వ. నాకు సత్యవతి యని యొకఁగారు కలదు; ఆమెను ఋచీకున కిచ్చి
తిమి; ఆమెయు భర్త ననుసరించి నశరీరమ్ముగ స్వర్గమ్మున కేగె

ఉ. వీగిన యామె యచ్చి ప్రవహించెను గౌశికి యన్న పేరుతో
వాగధ్వాతగా విమలవాహినియై హిమవద్గిరీంద్రభూ
భాగము నాశ్రయించి యనపాయిని లోకహితార్థ మమ్మహా
భాగిని యొడ్డునఁ బహుశళభక్తిని నాశ్రమ మేను గట్టితిఁ బ్రీతి

ఉ. శాంతయు నిన్ను నెంతొ రఘుసత్తమ! యాయమ నన్ను నంతగా
నాతకుమించి చూచెడిది; యాయమ యొడ్డున నున్న నన్నుషా
కాంతిసరోజషండముల కమ్మని తావులు దిమ్మరించుచుఁ
బ్రాంతతరంగముల్ చలువ లార్చి కమండలుపూర్ణవారిగఁ

సీ. చలికాలమున హిమాచలగంధకావర్త
ముల సిళ్ళులను పెచ్చగిలఁగఁ దెచ్చి
వేసంగిలో మంచుపూసకట్టులనీళ్ళు
లొడ్డుము త్తెపుబిందు లొత్తిగించి
తెలవారుచో బ్రాహ్మతీర్థమ్ము కోసమై
గోరువెచ్చనినీరు గులకరించి
యటు కమండలు వొడ్డునం దుంచి యిటుచూడఁ
దిరిగిచూచెడులోనఁ దీర్థమొత్తి

తాన మాడంగఁబోయిన తరగమొత్త
ములను నా మూర్ధమునయందు మూరుకొనుచు
నేచి యేచి మా యవ్వ ఘృతాచికన్న
నలరు కొందమ్మికన్నుల నారఁగూరు

శా. నే నేతాదృశవస్తులక విడచి తండ్రీ! యొక్క సిద్ధార్థమై
శ్రీనారాయణపూర్వదివ్యచరిత సిద్ధాశ్రమాస్థానిఁ బో
నైనాఁడక రఘుదేవ! నీకు కృపనే నా సిద్ధియుక గలె నీ
వే నారాయణుఁ డంచు; సిద్ధి నిడి తీవే కాన నా పాలికిక

క. అది యీ దేశపుఁ గథన
మ్మిదియును నా జన్మకథన మీ వడుగుటచే
నిది చెప్పకుండ నాగక
వదలితి సర్వంబు త్వత్కృపాపోషితకై

క. అనినంత సర్వఋషులకుఁ
గనులుం జెమరించె మేనఁ గంపము పుట్టెక
వనజాప్తవంశసుతునకు
ముని తెలిసెను నంతలోన ముని తెలియుచునే

ఉ. పెద్దయుఁ బ్రొద్దువోయెఁ బసిపిల్లలు మీకును దెప్పలంబడిన్
నిద్దురముంపు తోఁచెడిని నేటికిఁ జాలు మృగద్విజావళుల్
సద్దు మణంగె నెల్లెడ నిశాచరు లాడెద రింకఁ బోవుఁడా!
తద్ద యపేతవిఘ్నము గ దారియు దోపగుఁగాక బాలకుల్

శా. మీ యారోగ్యము చూచుకోవలె నయా! మీతండ్రి కర్మంబులో
నాయెంబో మిముఁ బంప నన్నుఁ బడి యాచన్నఁ ఋషుల్ సాధుసా
ధ్వాయానస్తుతిసంతతిన్ నెఱపి యాహూ! బ్రహ్మకల్పుల్ భవ
చ్ఛ్రేయోరాశికులేంద్రు లెల్లరును నీ చేతంబు బ్రహ్మోద్భముఁన్

ఉ. కౌశికి యేమి కౌశికి? ప్రకాశితవారి సరిద్వరిష్ఠ మీ
దేశము మీరునుఁ బెల్ుఁగుతెచ్చిరి ధాత్రి కటంకముఁ బోయి దూ
ర్వాశయనంబులందు నిదురంగని రా రఘుయుగ్మకంబు ధీ
నైశితవృత్తు లౌచు మననంబును జేసిరి మౌనివాక్కులన్

ఉ. రామునెడందలో గిరగిరఁ దిరిగెఁ గుశనంశరాజతే
జోమహిమంబు లచ్చరలఁ బద్ధమనస్సులు వారి కౌంతియున్
శ్రీమతి కౌశికీనదియుఁ బ్రేమనిధానము శాంత యంతటన్
స్వామి కవే యవే తిరుగసాగెను నిద్దుర్ పట్టునంతకున్

కం. శ్రీరామచంద్ర! యిదె తెల
వారెఁ లేవఁగదయ్య! పైఁబోవలయున్
దూర మను కుశికసుతగం
భీరారావంబు వించు మేల్కొ-ని యంతన్

వ. రామలక్ష్మణులు పౌర్వాహ్ణికక్రియలు నిర్వర్తించి విశ్వామిత్రుం
జూచి

క. ఈ శోణ పులినమండిత
యీ శోణ యగాధవారి యెటు దాటఁగనౌ
నీ శోణ యనిన నవ్వుచుఁ
గౌశికుఁ డొక ప్రోవ కలదు కాల్నడఁకేవై

చ. ఋషు లొకగుర్తుగా జనెద రేను నెఱుంగుదు వాదువెంట మీ
రిషువులు వస్త్రములో పయికి నెత్తుచు గండని శోణ దాటి యా
ఋషులును రాఘవుల్ పథి మచెల్లల మనోజ్ఞనటంబు లాటచే
హృషితులు చూచుచుం జనిరి యెంతయు దూరము వేగగాములై

చ. నెటి నెటి ప్రొద్దు వచ్చె నడిగెత్తికి గంగయు వచ్చె నంబువుల్
తటీదటి లేచి లేచి చిఱుతల్ కెరటంబులతోడ నంచలుక
గటి గటిరాచి రాచి మొలకల్ చిఱుకాంతులు కదళింప గా
గిఱకలు పెట్టినట్లు ననకీర్ణములైన జలంబు గాంచుచున్

శా. భిన్నాధాత్రి వటే పితాళ్లకును గంభీరాంబుమూర్తీ! మహా
నస్సంహారిణి! త్వత్కృపీటనిచయాంతర్లీనలై స్రుంశికా
ర్చిస్సుల్ మాకును రక్షఁగా నిలుపవే శ్రీవాఁడి! నీ దివ్యపా
థస్సమ్మేధితదేహాయష్టులుగ సంధానింపవే పావనీ!

ప. అని మహర్షులెల్ల కృతస్నానులై పితృతర్పణంబులు సేసి యగ్ని
హోత్రంబులు సేసి హవిఃప్రాశనానంతరంబున

శా. విశ్వామిత్రుని చుట్టుఁజేరిన మహావీరుండు శ్రీరాముఁడీ
శేశ్వద్వారి త్రిమూర్గ్గాప్రభకు నే చందంబున వచ్చె నీ
యాశ్వినాక్రమణంబులో యను కిధాత్మానంతనిజ్ఞానమే
పిశ్వంబుల్ వెలిగించు నా యెడఁద నే విందున వచింపంగదే!

క. అన ముని యనె హిమగిరియును
మనోరమానామధేయ మగుచు యిరువుర
దనయలఁ గని నీ గంగను
మునుపు బీదప నుమను భూతమూర్తుల సుతలన

మ. ఒగి ముల్లోకము ద్రావనీ రనుమ లేకున్న మహాఘంబులు
బొగ్గు జీబులుకట్టి దమ్మిన నిలింపుల్ దేవకార్యార్థమై
నగరాజున దనపెద్దకూఁతు నడుగన నాకావనీభోగిరా
డ్జగతీనాథునిగాఁగ నిచ్చెను మహాచ్ఛోభృత్తు రాహుత్తునై ౨౭౭

గీ. తొణకిసలగంగఁ జేతుల దూసికొంచు
మణిసిరులగంగ బుజముల మార్చుకొంచు
మోసికొనిపోయిరిని సింపులు తలంపు
లాస కొసలంట గంగ స్వర్గాభిముఖులు

క. ఏ యమ్మ మిగిలెనో మతి
యీ యమ్మయుఁ జిన్నకూఁతు రాత్మనియమన
వ్యాయతి నుగ్రతపశ్చ
ర్యాయతియై వేలకొలఁది నబ్దము లొప్పెన్

క. రుద్రుని కొసంగె నామెను
రుద్రాణిగఁ గూఁతు భూధరుండు; నగసుతల్
భద్రాకృతు లఖిలజగ
ద్భద్రాకృతులైరి సర్వవంద్యలు జగతిన్

వ. ఆ తల్లి యట్లయ్యె, నీ తల్లి యిట్లయ్యె, నిది వారి కథ

క. అరుణగరుదంతపుష మన్
మరాళసతి యింటి కెగురుమాదిరి రక్తాం
బురుహాంచల గంగానది
సురలోకపథంబుఁ బట్టెసూ ! రఘుతిలకా!

య. అనిన రాముఁడు మిక్కిలి శ్రేయుఁడుగా నాసే మిఁకేయెల్లఁబో
ద్దును నట్లే కథఁజెప్పు మైనయది యెందుఁ మేము సౌఖ్యంబుగా
వినుచే కష్టము కాదనఁ ముని యవ్వెఁ; నవ్వి కాదోయి! నీ
వినుచే బ్రహ్మాధంబు నా కనియెఁ; నవ్వెఁ రాముఁడుత్సాహియై

చ. మతి ధరణీధ శేంద్రుని కుమారిత యాయను పెద్దయామె; పెఁ
జతియలుమీఁటి తండ్రి గిరిచాయలు దాటి సురాళి వెంబడిఁ
బఱచినయామె; ముజ్జగము వాఁగులు తీర్చిన బాటసారి యే
తెఱఁగున నయ్యెఁ జెప్పవుగదే మునిలోకశిరఃపరిష్కృతీయా!

ఉ. గాధిసుతుండు చెప్పె శితికంఠుఁడు పార్వతిఁ బెండ్లియాడి సం
బాధములో తపస్సులును బండిన స్వామి సతీస్పృహాళువై
యీ భవళింపుఁదేజమును నా యసితాంబగు తేజముఁ నిరా
బాధముగాఁగ దివ్యశతవర్షము లల్లె చనఁ జనఁ జనఁ

క. ఋభువులు గర్గోలై యీ
ప్రభువులు ప్రసహిష్ణుతకును బట్టని వేనిఁ
బ్రభవింతు రొకో యని యీ
త్మభువుం గయికొని కపర్ది దరిసి వినమితుల్

క. దైవములకు దైవమ వీ
దేవాళిం గరుణఁ గనఁగదే! నీ తేజం
బీ విశ్వంబు ధరించును
నీ వుమతో బ్రాహ్మవిధిని నిలుము తబిసివై

శా. నీ తేజంబు వినిర్మించినను దండ్రీ! పట్టలే మంగునఁ
నీ తేజంబును నీ తపస్తనువు నందే నిల్పవే యన్న నా
భూతేశుం డటులే సుఖంపుఁ డయిఁ బొంగారి యుదీర్ణమా
నీ తేజంబు ధరించు నెవ్వఁ డనినఁ బ్భూదారకుల్ భక్తితో

క. అడిగెదను యెప్పికొనునో
పుడమి యనఁగ నొప్పికొనియెఁ బుడమియు శితికం
ఠుఁడు తనతేజము పుడమిఁ
విడిచెను గిరికాననాంతవీథులు పఱవఁ

క. జిఱిగొనిన వెలుఁగురాశిఁ
దఱినడి తేజోఽసహిష్ణుతఁ ధర వడఁకఁ
దెఱగంట్లు నూతాశను న
క్కఱకుం దేజమ్ము బూనఁగాఁ బ్రార్థింపఁ

క. పూని తేజ మగ్నిచే నభివ్యాప్తమై
శ్వేతపర్వతంబు ఛీతి జనించె
శరవణంబు బ్రభ్నధురమును జనియించె
నెందుఁ గార్తికేయుఁ డొందె రూపు

చ. తెలచి యుమామహేశ్వరుల దేవతలుఁ బుషులుఁ యజించి రా
వల నుయుఁ సనున్నవు నసహ్యమునఁ విగ్రహాశయై సురా
వలిఁ గొనకంటి జేసుకులఁ బట్టి స్వదారాలయం దపత్యపుఁ
ఫలమున మీరునుం దొలఁగబారుఁ డటంచు శపించె నుగ్రయై

శా. అంతం ధాత్రిని జూచి యూనె యన నానానంటి మాగృహ్యపుఁ
సంతోషంబున బాయఁబెట్టి బహుళాశాకాలతోభిన్నులౌ
కాంతుల్ గల్గఁ బొమ్మనెఁ శపితులై కన్నుల్ త్రపాశ్యామికా
క్రాంతిఁ జూచి సురావళిఁ మృడుఁడు వేగఁ దల్లింబాయుచుఁ

క. పడమరఁగ నేగి హిమగిరి
గుడిఁ దిరిగి యుత్తరంపుఁగొమ్మ గిరిజతో
మృడుఁడు వసియించెఁ గొడిమను
నుడుగక తప సాచరించు చుండఁగ నిచటఁ

చ. జడిజడిగా నురభిసమజంబుల కైవడిఁ దోలె వృత్రుఁ డఁ
మడఁకిలుగా సుపర్వులసమాజము మేల్పడవాలు లేకయుఁ
నడుపఁగ వేల్పుసైన్యములు నాథుఁడు లేక కృశింపుచుండి బి
ట్టడలుచుఁ బద్మయోనిఁ గని సాగ్నిపురోగములై సురావళుల్

క. ఇడ్డిన పడవాలు తేజపు
కడలై యిందాఁక రూపుకట్టఁడు ప్రభువౌ
మృడుఁడు తపమేచు మఱి యీ
లెఱకును నీ వేమి చెప్పెదవు చెప్పు మనఁ

చ. హిమగిరిరాజకన్య వచియించిన శాపము రిత్తవోవునే
కొమకులు మీకుఁ గల్గ రిదిగో శివతేజము నగ్ని గాంగవా
రి ముడిచెనే జనించును నరిందముఁడౌ పడవాలు నాతనిఁ
హిమగిరిరాజకన్య సుతుఁడే యనునట్లుగఁ గూడ గాంచెడిఁ

క. అని బ్రహ్మ యనిన దేవత
లును శైలాసమున కేగి లోహితమూర్తిం
గని వహ్ని దేవకార్యం
బునకు నియోగింప వహ్నిమూర్తియుఁ బెలుచన్ ౨౯౮

క. తేజిగఁట్లఁగోఁటకోరడి
నతిచుఱ్ఱి నొరసి చను వారి నారసి పడవాల్
గుఱుగుగు జడముడిదొగ జే
వుఱుతేజము గర్భసుంకుఁ బూనవె యంచున్

ఉ. ఓ సరసుంపువారి! యిదియున్ బ్రియమారఁగ వేల్పుపిండు సే
నాపతికాస్యుచే నడిగినా రన గంగయు దివ్యమూర్తియై
యా సగమంపు దేజమును నందినఁ గుల్యలు స్రోతసుల్ పృథ
వ్రీసపూర్ణ వేణికలు చెందిన తేజము నుమ్మలింపఁగా

ఉ. నాహిని పట్టలేక హుతవాహ! యి దేటికి పుష్టమయ్యె నా
దేహము నోర్వఁజాల నన దేవపురోహితుఁ డొనయేని నీ
వే హిమనగస్పదంబు నొలయింపుము తేజమునా వికృష్టమై
బాహిరిలంగ సోఁతసులు ప్రౌఢము తేజము గంగ త్రోసినన్

న. ఇట్లు వెలార్చిన గర్భంబు మావి రాగియు నుమ్మను దగరంబును
సీసమ్మును నై యసేకధాతువు లుద్భవించె గర్భము దూసినచోటఁ
ద ప్తజాంబూనదం బయ్యె దదాది సువర్ణంబునకు జాతరూపం బను
పేరు కలిగె; గర్భంబు శిశువై కెవ్వున నేడ్చినఁ బాలిమ్మని దేవ
తలు కృత్తికల నడిగిరి; వారును దమకుఁ గొడుకు దొరకినదే చాలు
నని పాలిచ్చిరి; ఆ బిడ్డయు గంగాగర్భమునుండి సక్కనఁ డగుటచే
సకందుండును గృత్తికలు పాలిచ్చుటచేఁ గార్తికేయుండు నయ్యె

ఉ. ఆహ్వరపాలు తాఁగుటకు నాఱుమొగమ్ములు పెట్టి త్రోవె నా
శర్వుని తేజ మొక్కదివసంబునఁ ద్రావిన పాలచేవచే
గర్వితదైత్యయూథములు క్రమ్మరిలం బడఁజేసె స్వామి స్వ
స్సర్వదళంబు వ్మ్రతు నగచాట్లను నొడ్డుకొనంగ నైనదిన్

మ. సదయుం డాశ్రితపారిజాతము సుమీ సకందుండు తద్భక్తు లా
పదలన్ మెట్టరు నాయువుం బరమమై పౌత్రుల్ ప్రపౌత్రుల్ వెదా
వెదగాఁ దామరతంపరై తుదకు దివ్వెన్ సకందసాలోక్య మం
దెద రోయీ రఘురామ! చాపముఖసందిగ్ధారాసుప్రజా! ౩౦౪

సీ. జడముడివేలుపు నంబరంపడె రామ!
ప్రమదమందెను శైలరాజసుహిత
ధారణీదేవిమోదము పట్టరాదయ్యె
లలి నగ్నియును నుబలాటపడియె
మందాకినీదేవి చిందాడె దెలిసీళ్ళు
తెల్లుతోఁటయు గండరిల్లిపోమె
ఒళ్ళొక్కతె దొడంద యుగ్రాణములుగాఁగ
గందళించిరి కృత్తికాచయంబు

ఒక్క-తనయుండు కలిగిన నుర్వీజనుల
యుబ్బు పట్టంగవచ్చునటోయి స్వామి!
స్వామి కలుగ నిందరకును సంబరంబు
తనుకఁ గొడుకన్న వస్తు వెంతటి ప్రియంబు?

చ. అడిగిన దేమొ చెప్పకువె యీ యితర మ్మఖిలంబు చెప్పుమా
యుడుగక యల్లి వించుఁ బడియుందుము శ్రోతలు నిద్దియేసుమీ
గడుసరియూఁగథాకథనకౌశల మేమి యటంగు రన్న రా
బుడుతలు రామలక్ష్మణుల మోముల నవ్వులు మ్రోసె మువ్వలై

గీ. అసలుకథఁ జెప్పెదను వినుఁ డంచు మౌని
పుడమిపడఁతికిఁ బెట్టిన పుణ్యగుబొట్టు
కల దయోధ్య యటన్న చక్కనిపురంబు
మీ రెఱుంగుదురె యన వారు నగుచు

గీ. మే మెఱుంగుదు మన మౌని మేలు మేలు
మీ రెఱింగినఁ గథలోని మేలిసగము
నెఱుఁగుదురె యంట యప్పుర మేలుఁ దొల్లి
యనఁగ ననఁగను సగరుఁ డన్నట్టి రాజు

వ. ఆయన కిద్దఱు భార్యలు; పెద్దయామె కేశిని; ఆమె వైదర్భుని కూఁతురు; రెండవయామె సుమతి; ఆమె యరిష్టనేమికూఁతురు; కేశిని ధర్మిష్ఠ సత్యవాదిని; సుమతి మహా సౌందర్యవతి; ఆమెగరుడి

కీ. ఆతఁడనపత్యుఁడై సభార్యముగ హైమ
నగములో భృగుప్రసవణంబునందు
భృగుమునిఁ బందయోఁడ్లు లర్చించె భృగువు
నాయన కపత్యలాభ మా నంచుఁ బలికి

క. నీ వెలఁదులందు నొక్కతె
నీ వంశకరుండు పుత్త్రునిం గనుఁ బెఱయా
దేవియు షష్టిసహస్రసు
తావిర్భావమున దీప్తయా నని పలికెఁ

చ. తరుణులు నంజలుల్ ముని పదంబుల నుంచి యొకండె వర్తి కా
నఁటనవే లెవర్తి కన; నయ్యది మిమ్మును బట్టి యొక్కఁడున్
గుతరవంశకర్తనుఁడు కోమలు లాపయి నింకనైన యే
ల్లరు బహుకీర్తిమంతులు బలప్రభవిష్ణులు మీరె కోరు డా!

క. అనుఁ గేశిని కులవర్ధనుఁ
దన కిమ్మనె సుమతి తాను దక్కి-నవారిం
గొనె మునిఁ బ్రదక్షిణించుచుఁ
జనెను సభార్యుండు రాజు స్వపురంబునకున్

వ. కేశిని కసమంజసుం డను పుత్త్రుండు గలిగె; సుమతి కొక గర్భ
తుంబు గలిగి యది షష్టిసహస్రశకలంబులై ధాత్రులు ఘృతకో
శంబులఁ బెంచిన దీర్ఘకాలంబున నా శకలంబులు రూపయౌవన
శాలులైన పుత్రు లైరి; ఆ యసమంజసునకు వీర్యవంతుఁడైన
యంశుమంతుం డను పుత్త్రుండు గలిగె; న య్యసమంజసుండు

గీ. ఊరిలో నున్న బాలుర నొకని నొకని
గుంపుగాఁ బ్రోగుచేసి తోకొంచుఁబోయి
సరయువున ముంచి ప్రాణనిష్క్రమణదాఁక
వీరమద్దెళ్ళ కేరింతగా రమించు

వ. పసిబాలురఁ గొనిపోయి సరయువు నడిపాయలోనికిఁ ద్రోసి యొడ్డున
రొండిని జేతు లిడుకొని పకాపక నవ్వుచుండును 3౧౬

గీ. ఈతియై పొరులకు ధూమకేతు వైన
పు త్రికుని రాజు విడలించే బురమునుండి
యతనికొడుకు ప్రజాహితుం డంశుమంతు
డతిప్రియంవదుఁడును సాధువైన బిడ్డ

వ. వేదజ్ఞుండైన యా సగరుండు యజింతునని నిశ్చయించి పోధ్యాయ
గణుండై యశ్వమేధం బారంభిం చి

సీ. భూర్జటిమామగా రూర్జస్వలుండైన
వెలిమంచు మలరాజు వింధ్యశిఖరి
నికిఁంచి కొమ్ములు సంగిలో నొక్క రో
కఁరు తాము చూచికొందురు సతంబు
నా చూపులను బడినంతమేరయు యజ్ఞ
కర్మకు మిగులయోగ్యమగు నేల
యా చోట సగరుండు యజ్ఞ మారంభించె
యయు వంశమునుంతునియందు మెలఁగె

ఉక్థ్యదివసంబునం బురుహూతుఁ డాస
పంబు తనువొంది తగ ధనుష్పాణియైన
ఘనభుజుని నంశుమంతుని గన్నుగప్పి
యపహరించెను మేధీయమైన హయము

క. యయువా ర్త సంహరింపుము
హయముం గొనితెమ్ము కాక యజ్ఞచ్ఛిద్రం
బయి మీకు మాకు నశివము
హయముం గొనితెమ్ము ఛిద్ర మరికట్టి కృతా!

వ. అని పురోధసు లాడిన రాజు

చ. అను సగరుండు కర్త యయువా ర్త యటన్న వచస్సు పుట్టి నే
మిగ హయహార్త యింకఁ గుసుమించునో యర్వది వేలనుంది కో
సగను నొకొక్కయోజనము సాగరమేఖలఁ గ్రొచ్చి యాతఁ డా
పగతుని దెచ్చి నా యెదురఁ బట్టుఁడు పు త్రికు లంచుఁ బంపినఁ

చ. చని సగరాత్మజాతులు నసాధునఖాబులఁ ద్రవ్వుఁగోలలఁ
గునపములఁ బృషత్కముల గొట్టులధాటి గ్రొచ్చి క్రొచ్చి క్రొ
చ్చిన బహుజంతువుల్ చిదిసి చీలి శిరమ్ములు వ్రక్కి మ్రాల్లు వే
చిన నినదంబు మిన్ను లొరసెఁ బరిసెఁ గహిదేవిపావడల్

ఉ. రాజిత కోపవహ్నికల రాజులు న్వగి నేలయాముడల్
గోజునఁ ద్రవ్వి త్రవ్వి యెలగోలుగ గోలగఁజేసి ధారణిఁ
గాజరలుఁ లతాతరు లెగాదిగఁ ద్రోచి శ్రమంబు పెల్లుగా
రోజుచుఁ దండ్రివద్దఁ జని త్రొక్కిట పొంగుచుఁ దీవ్రమూర్తులై

ఉ. ఈ మహి ప్రక్కలించిలిమి యెచ్చటనుం బొడగానరార యే
గోమనసైన గుట్టమును గుట్టిపుదొంగయు నన్నఁ దండ్రి పో
రే మతి త్రవ్వుఁ డశ్వ మెగిరెఁ బినుపిధికి త్రొక్కలోపె నీ
భూమిన యెందు దూరెనొకో? పోయి రనాతల మెల్ల ప్రచ్చుఁడా!

ఆ. ఇట్లు హాయము తోఁచు నెందాక నందాఁక
నేను దీక్షితుండ వినుతు నిచట
నిట్లు హాయము తోఁచు నెందాక నందాక
మీరు త్రవ్వి మూడుఁ డారి నార

చ. చిలువలు స్వేళమూర్తులగు జిహ్మగరాజులు సర్వరాజు నే
కలుగుల లాగిరో? దితిజకాండము గుట్టము గొంచుఁ బోయి యే
వెలుఁగులఁ గట్టిరో? వెదకి స్పృగ్విసి జొచ్చి గ్రహింపుఁ డంతెగా
కలఘువులే! హాయం బెచట నైనది కానుటంచుఁ జెప్పఁగా

వ. అని రాజు పుత్త్రులం దఱిమిన

చ అఖిలిన పాదులంబడి మహగిరిరాజము లూఁగె గ్రొచ్చుచో
రగిలినమంటలఁ భుజగరాజులనాలుకలు సూలె నంతఁ బ
న్నగులును దేవతల్ దితిజనాథులు బ్రహ్మను జేరి స్వామి! యీ
బెగడును నే గతిం దొలఁగఁబెట్టెదో చెప్పవె లోకనాయకా!

చ. అల సగరుండు దీక్షితుని యజ్ఞ హయంబును వృత్రహుండుగాఁ
దొలఁచెను సాగరుల్ సమదదోర్బలశాలులు ధాత్రి యెల్ల వి
హ్వలముగఁ ద్రవ్విపోయుటకుఁ బంతమపట్టిరి మాకునెల్ల దు
ర్బలులకు వీరిచేతఁ దలపాణిము తోఁకకు వచ్చె నక్కటా! 330

మ. అనినఁ బ్రహ్మయు భీతిలేదు పడఁ! యీ వాసుదేవుండు చి
చ్చునునై కాపిలమైన మూర్తిని ధరించుఁ గృత్స్నయీ ధాత్రియం
తని కన్నిచ్చునఁ గాలిపోయెదఁగదా సాగరుల్ పొండు పొం
డన దేవాసులు హృష్టులైచనిరి యంతన్ సాగరుల్ త్రివ్వుచుఁ

మేదిని.

గుములుగఁ దూర్పుదిక్కుఁ బడి గొచ్చుచుఁ విరూపా
క్షము తొలిదిగజంబు శిరసా ధృఁ వహింపఁ
శ్రీమమున మస్తకంబు గదుఁ గదల్ప భూకం
పము గలిగెఁ సభూధ్రవనపాళి బిట్టుతూలఁ

క. సగరసుతుల్ గజరాజున
కగలిచని ప్రదక్షిణించి యంజలి యిడి నె
న్నఁగఁ ద్రివ్వుకొంచుఁ బోయిరి
పెగులని బండలును దండవేటులఁ గూలఁ

మేదిని.

గుములుగ దక్షిణపుదిశఁ గొచ్చుచుఁ మహాప
ద్మము యముదిక్కుఁ నేన్గుఁ గని మానవేంద్రపుత్రుల్
సుమహితశైలమూర్ధ్వక్షితి సాక్ష మోయుదానిన్
తమకము విస్మయంబు సరుదారఁ గాంచి యంతన్

క. సగరసుతుల్ గజరాజున
కగలిచని ప్రదక్షిణించి యంజలి యిడి ప్ర
క్కఁగఁ ద్రివ్వుకొంచుఁ బోయిరి
నొగులని బండలను గోళ్ళ నొక్కి విదుల్చుచుఁ

మేదిని.

గుములుగఁ బశ్చిమమ్మునఁ గొచ్చుచుఁ జనఁ గొ
మ్మి మెదపుకొంచు సౌమనసముఁ గనంబడెఁ బ
శ్చిమదిశయేన్గు దాని పెనుచేవఁ గాంది యాశ్చ
ర్యము గని దంతపుంగొసనె రాచి పట్ట ధాత్రిఁ

క. సగరసుతుల్ గజరాజున
కగలిచని ప్రదక్షిణించి యంజలి యిచ్చి వీ
లుగఁ ద్రవ్వుకొంచుఁ బోయిరి
తగిలిన బండలను గాలఁ దాఁచుచు వీకన్

మేలి.
గుములుగ నుత్తరంబుదిశ గ్రొచ్చికొంచు భద్ర
మ్మమరఁగఁ దద్దిశాగజము నందుఁ గాంచి దానిక
హిమమృదుపాండురంబు క్షితినెత్తి కుంభసీమక
గమలసుముబుద్ధిలె సుఖకాంతిఁ బూనుదానిక

క. సగరసుతులు గజరాజున
కగలిచని ప్రదక్షిణించి యంజలి యిడి ముం
దుగఁ ద్రవ్వుకొంచుఁ బోయిరి
రగిలిన బండలను నార్చి రాచి కరములక

క. విసువును దాపము కోపం
బెసఁగఁగ నీశాన్యదిక్కు నెగువంగఁ గసా
కసిఁ బార లెత్తిపోయఁగఁ
గసవుగ మహిగగ్భచ్ఛృత్తికలు పెళ్ళలుగా

చ. పెనుబయలై క్రుధానయనభీకరులై సగరాత్మజుల్ కనక
బెనుపరి దూరమందు మునివృత్తియునై కపిలుండు తా సనా
తనుఁడును నాద్యుఁ డల్లమునిదగ్గర మేయుచు నున్న మావు నో
లిన తమకష్టమంతయు ఫలించిన యట్లుగఁ గాంచి సాగలురుల్

క. అదిరదిర ! కనులు మూసిన
యది మదిరాపారవశ్యమా! లోఁజూపుక
నుదు రొరయుటయూ? బికిరపుఁ
జదురులు తీర్చుటకుఁ దట్టు చాలదె నీకున

చ. సవహాయ మేల రోరి? యని షష్టిసహస్రములౌ సృపాత్మజుల్
తవిలి పృషత్కముల్ శిల లుదారమహీజములం గ్రహించి మా
నివరుపయిం కిదూఁకుచు ఖణిల్లని యార్చుచుఁ బేర్పు చేగినక
పిసృతనుభైన నేత్రముల వీరిని దాఁ గపిలుండు గాంచుచున్ 383

క. రోసమ్మున హు మ్మనఁగా
నా సాగరు లెల్లఁ దనువులం దగ్నిశిఖా
భాసురజిహ్వజ్వాలలు
దూసినతో భస్మసాత్కృతుల్ గా నయినన్

ఉ. ఎంతకు రామిచే సగరుఁ డెంతయు బుత్త్రుల వేచి వేచి ధీ
మంతుని నంశుమంతుఁ గని మన్నని నాయన! నీవు పోయి పృ
థ్వీంత మెఱింగి రమ్ము పితృవిప్రులలో హయముఁ గ్రహించి ని
శ్చింతకుఁ బొమ్ము సాయుధుఁ డవేగు పథ మ్మిటువంటిదోయనన్

గ. ంశుమంతుండు కాష్ఠమై ఖడ్గమై పినతండ్రులు త్రవిన మార్గం
బున నేగుచు

ఉ. దారిఁ బిశాచయక్షసుర దానవరాక్షసపక్షిభోగులా
వీరులఁ గాంచికాంచి పృథివీపతినప్త నమస్కరించుచున్
వారలచేతఁ బూజితుఁడు వచ్చి దిశాగజరాజులన్ నుతి
శ్రీరుచిరాననుండగు యజించెను దోసిలులన్ గ్రహించుచున్

చ. ప్రభువులు మీరు మీ భుజము పట్టియసూ దిగిపోను ధాత్రి యీ
ప్రభువులు పోత్రియున్ గనుకరాజును శేషుఁడు కోఱచే శిలా
నిభ మగు డిప్పచే గుసులునించు ఫణానివహంబుచే బలె
ప్రభతనులైన మీరు మధుసూదనమూర్తులటంచుఁ జెప్పుచున్

ఉ. సగరనరేంద్రు లందఱఁ బ్రదక్షిణించి యందఱఁ బినతండ్రులు పోయిన
తోవ యడిగి యందఱవన్ని సెలవుఁగైకొని వారందఱు హయ
లాభంబు నాశీర్వదింపఁ బోయిపోయి

చ. అలికిరులై మరుద్విభుతమై చిఱుబూదిపొరల్ వెలార్చు ది
బ్బలు మనుజాకృతిస్థగణవంతము లర్వదివేలు గాంచి తాఁ
దెలఁ తెలవోయి కన్గొనలఁ దేరిన నీళ్లులుగాఁగ నల్లగా
నిలఁబడి చూచి క్రుంగెను మనీషిశిరోమణి యంశుమంతుఁడున్

చ. కుమిలి యెడందలోన నొకకొంతకుఁ దేరి నివాపవారిఁ దా
నవరగఁ బిన్నతండ్రులకు హర్షముసేయఁగ నెందుఁజూచి నీ
రము కనరాక చొచ్చికని రాజితదూరవియత్తు తెక్కలన్
వెసలుచు వైనతేయు నుదవెమ్మని బిగ్గన కేక పెట్టినన్ 3౫౧

క. అత్యడును మిన్ను డిగినఁ
దాతా! యని యావటిల్లెఁ దా గరుడి వృథా
చేతము నొవ్వకు దైవము
రీతికి; దైవంబుఁ బరిహరింతురె యెవరే

వ. నాకు మాత్రము మేనల్లుండ్రు కారొ? నేనుమాత్రము దుఃఖించ
లేనొ? వీగ్రపమేయుఁడైన కపిలునిచేతదగ్ధులైరి; లౌకికజలపరిప్లుతు
లైకాని వీరు స్వర్గతిఁ బొందరు, హిమగిరిజ్యేష్ఠదుహిత గంగానది
గాని వీరిని బ్రహ్లుతులఁ జేయఁజాలదు

ఆ. అటియు నఘులవిత్ర మందాకినీదేవి
పాయ విడిలి యిందు వచ్చెనేని
లోకకాంతములగు శీకరాంబువులచేఁ
దడిపెనేని నదియ తర్పణంబు

క. గుట్టముఁ గైకొని చనుమా
బిట్టునఁ గూర్చున్న తాత ప్రియసుగు జన్నం
బట్టునఁ గొనసాగింపుము
కట్టా! యని గరుడి మింటికోసలఁ జనియెఁ

గీ. అంశుమంతుండు యయువుతో నరుగుదెంచి
తాతకును విన్నె సర్వనృత్తాంత మతఁడు
విని యథాకల్పమును యథావిధిగఁ గ్రతువుఁ
బూర్తిచేసి యయోధ్యకుఁ బోయి నంత

క. ఆ పైద్దకొమ్మకు నల్లి
యీ పిన్నలు వేలమంది యిట్లి యా ధా
త్రీపతి అంపపుఁగోఁతయు
నాప యయిన నప్తఁ గాంచినఁ దీరెడునే

క. అమలమతిఁ దల్లి హరుసతి
నుమనైనం దపముసేసి యుర్వికి రప్పిం
తుముగాక వేయియరలం
దమరులు దానన సురాంబునా? యిట వస్త్రఁ

గీ. ఏమి చేయంగవలయునో యెఱుఁగరాక
సంశయాధీనుఁ డగుచుఁ ద్రిశంకుసూనుఁ
డష్టములు రాజ్యముంజేసి స్వర్గ మేగె
సగరుఁ డంశుమంతునకు రాజ్యంబు వచ్చె

వ. అంశుమంతుడును మహోత్సాహుండైన తనపుత్త్రునందు దిలీపునందు
రాజ్యం బుంచి హిమగిరిశిఖరంబున నిలువదివేలయేండ్లు గంగ
కొరకై తపస్సుచేసి స్వర్గస్థుఁడయ్యె. నంత దిలీపుండు

క. ఏ రీతి గంగఁ దెత్తును
నే రీతి బితాళ్ళ స్వర్గ మేగెద రకటా!
యా రీతి తెలియ దంచును
నారాల మ్మెడద నెక్కువై తపియించెన్

గీ. ఆ దిలీపుం డనేకముల్ యజ్ఞములను
నమరులకుఁ బ్రీతిఁ గల్పించి యమరగంగఁ
దిగియఁజాలక తుదకును దిగులుపొంది
వ్యాధిచే స్వర్గదేశమ్ము నధిగమించె

గీ. అతఁడు ముప్పదివేలేండ్లు లవని యేలె
నతనికొడుకు భగీరథుం డంత రాజ్య
మునకు వచ్చెఁ దపోనిధి పుణ్యమూర్తి
పరమధార్మికుఁ డఖిలదిగ్విరితకీర్తి

ఉ. తా ననపత్యుఁడై యొకటి తాతలకై సురగంగ ధాత్రికిన్
దేనని యొక్కటిన్ బరమధీనిధి రెండుదిగుళ్ళు గాఁగనై
పూని వితంబు సర్వమగుభూమిని మంత్రులయందు నించి తాఁ
గానలకుం దపస్సులకుఁగాఁ జని బద్ధజటాసటాలుఁడై

శా. గోకర్ణంబున నూర్ధ్వబాహుఁడయి సంగోరైన యాహారముల్
బ్రాకామ్యాత్త తపోజితేంద్రియుఁడునై పంచాగ్నిమధ్యంబునం
దా కాలట్టులె చేయి యట్లుగనె వేయై వర్షముల్ తత్తపో
వ్యాకీర్ణాగ్నికణంబులుం జెదరి మిన్నంటెన్ మహాతారలై 3½

క. ఆ తపము సారపురి గ్రీ
ష్మాసపమై యుడుకఁబెట్ట నఖలసురతతుల్
ధాతఁ గని చెప్పికొనఁగా
నాతఁడును భగీరథుఁ గన సరిగె సురలతో

గీ. అరిగి యోయి భగీరథా! యూఁగు మాఁగు
మీ తపోవహ్ని యెగఁదట్టి యిగురుచుండె
సారగంగయు; నీ దేదొ కోరికయును
బయటఁ బెట్టుము బిట్టుతపమ్ము మాని

సీ. అనిన రాజర్షి మార్తాండమండలికిని
దననేత్రములకు మధ్యమున నాల్గు
తలలై పలుకుచున్న దైవమై తోట్రుపా
టున నంజలించి యే మనెదు స్వామి!
యోయి లోకేశ్వర! యో సర్వనాథ! వ
రం బిత్తు వఁట కృపారాశి! రమ్ము
ము త్తరంబులనుండి యు త్తలం బయ్యె మా
తండ్రియుఁ దాతయుఁ దాతతాత

యీ భవత్కృప నిజమగునేని దరణి
కులులు సాగరుల్ సామతేయులును గట్టి
యున్న తెలిబూదిదిబ్బలు నుడుకులార్చు
మకుట సురగంగ కెరటాలు కడుగవలయు

గీ. నాకు సంతతిలేక యిక్ష్వాకుకులము
నంబు లుపలంబుకడ నాగినట్లు లాగె
నేచి యీ రెండునుం బ్రవహింపవలయు
ననిన బ్రహ్మాయు నింతగాఁ గనులు విచ్చి

చ. అవునవు నెంతకోరితివి యైనను నీగపమే నలంతియా?
యవునవు నై నఁగాని సకలావని చిల్లిపడఁ రసాతలం
బవుఁ దొలికొట్టినట్టులగు నా సురగాంగరుధీజ్వలజ్జ్వల
ద్వివృతమహోగ్రకోటీప్రళయవీచిక లుమ్మడిఁ గ్రుమ్మరించినఁ 320

చ. ఒకశివదేవుఁడైన జడ లూచి గ్రహింప గ్రహించుఁగాని యా
పకటితవేగ మే పరులుఁ బట్టరటంచు నగస్త్యుఁ డోచు గం
గకుఁ గబురంపె నోసి గిరిగహ్వమ! ధాత్రికి డిగ్గు మమ్మ! యే
యొకఁ డని కూరుచుంటి వతఁ డొకఁ డుఁడు వచ్చె భగీరథార్థితా!

క. బో ననినో కా దనినో
యీనని గర్వోక్తి యో ఛలాలాపం బై
కానిమ్మనుచు భగీరథుఁ
డూనెను దీవ్రమగు తపసు నుగ్రునికొఱకై

వ. ఒక్కకాలి బొట్టనవ్రేలిపై నిలచి యూర్ధ్వబాహుండు నిరాలం
బుండు వాయుభక్షుండు స్థాణువత్తు నయి యొక్క యేడాది
యుగ్రతపశ్చర్య నడపిన స్థాణుండు

గీ. చాలునోయి నరశ్రేష్ఠ చాలుఁ జాలు
బూటనవ్రే ల్మానుకట్టము పూండ్లుగాఁగ
మజ్జటాజూటి సురగంగ మడతు నన్నయె
నతనిశిరసున ధుని గభిల్లనుమ దూఁకె

గీ. తచ్ఛిరస్పృష్టిగాఁగఁ బాతాళమునకుఁ
జనెద ననిలోన నూహించె సురగంగ
యవమతి నెఱింగి సురగంగాంబురుహము
నిడియు బిగియింతు నంచు నూహించె మృడుఁడు

చ. గణగణ వచ్చుచున్న సురగంగను గాంచి భవాని స్వామికిన్
బెణుకులు పుట్టునో మెడను వేగవశంబున స్వాయుయంగముల్
వణఁకి యిలాస్థలిన్ జదికిలంబడునో యని యప్పగారి యా
తోణకిన లేవగించుకొని దూఁకుడు మాన దటంచు నెప్పుడున్

ఉ. పెద్దది యట్లె యుండ నిటఁ బిన్నకుచూరిత పెండ్లియాడె నా
పెద్దది గద్దరై యసలె పెండిలి వద్దని కూరుచుండె నా
యొద్దనె దీని నుంతు నని యుగ్రుఁడు సింహసటాచ్ఛటాజటల్
ప్రోద్దగు నాదయాంశువులు పోసినయట్లుగ విచ్చి నిల్చినన్ 322

సీ. శంపాసహస్రాభ చండకాంతిచ్ఛటా
మేయవారావర్త మెఱసి మెఱసి
ప్రళయకాలాంభోదపటలీ వినిస్వనా
మోఘ గర్జాభంగ మొసి మొరసి
సప్తసాగర మహాఘోరసాథశ్ఛటా
విస్ఫృతభంగాభంగ విరిసి విరిసి
కోటిప్రపాతవార్ధాటీనిరాఘాట
తుంగోగ్రతరవారి దూఁకి దూఁకి

స్వర్గముననుండి శివునిను స్తకముదాఁక
ఘూర్ణిత్తైరావణాస్యమై కురిసి కురిసి
శివజటాజూటికామహాసీమలో గు
భిల్లు మని వచ్చి పడి తిరుగుళ్ళ గంగ

సీ. మకరమత్స్యకుళీరమత్తాహికమఠవా
రములచే నవజీవరాశి యగుచు
మణిగణ్ణమూ క్తికమరకతవైడూర్య
ములచేతఁ బుష్కరమూ ర్తి యగుచు
కనకనీరేజాతకల్హారమాలికా
ద్రుతమేఘుపుప్పొచ్ఛరూప యగుచు
అద్భుతరౌద్రవీరానందకృద్వారి
ధారమై ఘనరసాకార యగుచు

అతితరతరంగహా స్రశస్తాభిరామ
ప్రసుతిని సర్వతోముఖప్రతిభ యగుచు
శివజటాజూటికామహాసీమలో గు
భిల్లు మని దూఁకిపడె తిరుగుళ్ళ గంగ

చ. ఒకజలబిందు విట్లు పడుచుండఁగనే యడుగంటి యన్యబిం
దుకములచేతఁ దాడితము భూతమునై పయి కేగి యందుఁ బ్ర
క్క కుఁబడి యంచుచుట్లు తిరుగంబడి చింది మలంగి చేరి నీ
టికి బుడగై జలంబయి కడిందిగ నిట్లు పరిభ్రమించెడున్ 3౮౦

౧. అత్యర్బుదాధికంబులు
నిత్యపరిభ్రమిత శీవసీయస్పృహస్సం
స్తుత్యపరిమత్తనహ్రసి
హృత్యధిదేవత వియ్ఘ్నరిశి శివజూటిక

౨. ఒక జటలలోయంగోఁ బడి యుటీమి యుటీమి
యంతు గనబో ము కనలేక యంతఁ దిరిగి
యొకజటాప్నిగ్ధతామ్రవర్ణోరుశోభఁ
బిక్కి తిరుగుల్లపడి తెమల్చికొనలేక

౩. తన పరిణామసంజనితదర్పము క్రుంగి కపాలభృజ్జటా
వని పరిణామచింతఁ బడి వాగులుచుట్టి పరిభ్రమించు గం
గను గనలేక చింత శితికంఠునిఁగూర్చి పున స్తపఃశ్రమం
గనిన భగీరథుఁ శివుఁడు గాంచి జటఁ సడలించె నింతఁగా

౪. ఆ సడలింపులో నేసుసందులొప్పిన నాయేసుసంగులనుండి గంగ
యేడుపాయలుగా వచ్చె; హ్లోదిని పావని నళిని యన్న మూఁడు
పాయలు శివజలలు శుభదలు ప్రాగ్దిశం జనె; సుచక్షువు సీత సింధు
వన్నమూఁడుపాయలు శుభోదకలు ప్రతీచిం బాల్చె; ఆయేడవపాయ
భగీరథు ననుసరించె

౫. కనకకింకిణుల్ గలుగల్లు రన్న
సితపతాకాచ్ఛవి మిన్ను జీల్చుచున్న
కలితవల్గత్తురంగముల్ కట్టియున్న
తేరుపై ముందు సాగె భగీరథుండు

౬. లీలశివమూర్తి బిగి సడలించుకొన్న
తొణికిసల నీటితరఁగల దుమికుచున్న
చిన్నిగాలుల తాఁకిడిఁ జంచలున్న
జలములై వెనకవచ్చె వేల్పులసరిత్తు

౭. ఒకవేళ తమ కులోద్ధరుం డైవ్వఁడైన గంగ నావిర్భవింపఁజేసిన
నామెఁ దేవలసిన త్రోవంగాఁ దమపూర్వు లేర్పఱిచిన గుర్తుల
వెంబడి నిమ్నధాత్రిగా భగీరథుండు రథము పోనిచ్చె 3౮2

ఉ. గంగయురా వసుంధరయుఁ గన్ననితావులఁ యార్పు పుచ్చుచో
నంగద నెండలై నెఱియలైన ధరాస్థలి నిళ్లు పీల్చుచుఁ
ముంగలఁ గొంతమేర జలముల్ స్పృశియింపక చెమ్మగిల్లుచుఁ
లొంగిన నేలయఁ దొలుతలోఁ తొకయించుక సీలమండలై

మ. వెనుకఁ వచ్చెడు పెద్దవాహినియు నావిర్భూతపాథోనిధిం
తనదాదోత్కటతీవ్రమై భయదయాదస్సంఘపుచ్ఛాగ్రతా
డనవల్లద్ధ్వనులై పరస్పరవిఘట్టప్రోత్థకల్లోలపా
ననవాగ్భంబిత భీకరాకృతి మయిం తిన్గింపఁ విడంబించెడుఁ

మ. తెలివాకంబుసి మింట నంటి చనఁగా దేవర్షిగంధర్వయ
క్షులు సిద్ధుల్ మణిభూషణాంగులు దివ్యక్షుల్ శ్రీమానస్థు లా
జలి నారగ్వధపల్ల వాగ్రకుచిరచ్ఛాయాతనుల్ వచ్చి రు
త్పలపీఠొసుముదామ లచ్చరలు శంపావాహినీమూర్తులై

సీ. మహియందునను శింశుమారమీనంబులు
నలి శింశుమారమీనములు మింట
మహియందున మరాళమహితగరుచ్ఛట
శారదాభ్రంబులచాయ మింట
మహియందుఁ బొండురాంభశ్ఛటాసంహతి
యప్సర స్తనురోచిరాప్తి మింట
మహిని వారిజషండమహితదీప్తిచ్ఛట
సౌరాంగనాముఖాబ్జములు మింట

దూఁ నహి నేఁ సుఁగంగ తోడుగాఁగఁ
దూఁగి సుర లేఁగుదెంచిరి తోడునడిగ
సాగరుని పెండ్లికూఁతును సాగనంప
బ్రీతిఁ బుట్టింటివా ర్వొంటవచ్చినట్లు

ఉ. అందముగా హరోయలో వడిలునట్లుగ నొక్కొకచోఁ దరంగపా
లిం దుమికించుచున్ విధులీలను నొక్కొకచో నొక్కొకచోఁ
జిందుచు నక్కినై నిడివి చెన్నులపాయలుగా నొక్కొకచో
మందముగా ద్రుతమ్ముగ శ్రీమమ్ముగ సౌఖ్యముగాఁగ నేఁగఁగా

గీ. భవుని మైజాతినట్టిది పావనంబు
తోయము స్పృశించి భక్తిమై దోయిలించి
యాచనించిరి సర్వదివౌకసులును
సర్వవసుధానివాసులు సంతసమున

ఉ. నాకనివాసులై శిపితులై ధర జాతినవాగు వచ్చెఁబో
నాకజలంబులంచుఁ బడి స్నానములాడి పవిత్రదేహులై
నాకనివాసులై చనిరి యంతట గంగ చలత్తరంగవీ
చీకమసీయమార్గవివశీకృత యేగెను దండడించుచున్

చ. వెలలి భగీరథేశు వెనువెంబడి బోవుచునున్న గంగ తో
వల నొకమౌని జహ్నుఁడనువాఁడు యజించుచు నున్న స్రుక్స్రువా
బులఁ దగలించుకొంచుఁ జనఁ బొంగులనీళ్ళులవెంట జహ్నుఁ డు
జ్వలితవిలోచనుండు సురవాహినిఁ జూచుచునుండఁ దాపినన్

ఉ. అంతకుముందు నేలయును నాకసముఁ గ్రుక్కోని తీవ్రపా
థోఽంతచల త్తరంగవివశాద్భుత వాహిని బొట్టులేక తా
నంతట బద్దె గీసినటులై యటముంగల నెండునేలయున్
వింతఁగఁ బింగలఁ బురదపిండలిగా నయినంత నవ్వెఱఁగ

వ. సురలును ఋషులు హాహాకారంబులు చేసిన భగీరథుండు
వెనుదిరిగి చూచి

క. తనకనులను దా నమ్మఁగ
ఘనిఁ తనుబడి యసలువచ్చెనో లేదో యం
చని సురలు గుర్తుగా వ
చ్చిన దని తెలిసికొని శోకచిత్తుండగుచున్

చ. తనదగు వంగడంబున కథాసకలంబును గోచరించి బి
గ్గన నిముసంబులోఁ గడుపు కాలువయై యిది యేనిపాపమో
వెనుజనివచ్చు నేఁటి కనిపించదు తండ్రులుఁ దాతలుం గడిం
పని మడుఁగే గడింతునే? త్రపారహితుండను వెట్టిబుద్ధినై 3౯౯

చ. మృడుఁడును బ్రహ్మ నన్నుఁ గికురించుట యేటికొ యల్పమానవు
గడువడిఁ బొమ్మ పొమ్మ సురగంగను నీ కడరాదునాఁ దలం
దిడికొని చేతులఁ మగుడనే? యది యేటికొ? యింతదూరమై
మడుగును నింకఁ జేయుటలు మూమునకభాగ్యము లేమిచెప్పుదుఁ

వ. అయ్యో సురనదిం దెచ్చితి ననుకొంటి నని దుఃఖించు భగీరథు
నకు సురలు జహ్నుని జెప్పిన భగీరథుండు జహ్నుపాదంబులపై
వ్రాలి

ఉ. ఇంకొక వేయియేండ్లు ప్రభు! యే నినుఁ గూర్చి తపింతుఁగాని నీ
వింకకు సారవారి; విడువే! యది యెంత ప్రయాసమయ్యె నా
వంకకురాఁగ నీ సురలవంక! తరంబులు నాల్గు మేము ని
ట్టింకులు నింకినాము ప్రభు! యీ నది కంచుఁ బితాళ్ళకోసమై

క. అని కాళ్ళావేళ్ళఁ బడిన
మునిఁ గుండియ కరఁగి కొంచుఁబో కొంచునుబో
ధుని జహ్నుతనయ సుమ్మీ
ధుని సౌరాపగయ కాదు తోకొని చనుమీ!

చ. అని చెవినుఁడి దీప్తసహసార్భటి రివ్వుమటంచు నేన్గుపా
యును వెలలించె మౌని విభుశాహతమస్స్యథులీప్రవేగపు
చ్ఛనిహతపుష్కరభ్రమణసారనిరంతరవేణికాచ్ఛిం
తనజలమూర్తి యమ్మునిఁ బ్రబతీర్ణ మొప్పుగ నేగఁజొచ్చినన

క. వెనుకకుఁ జూచుచుఁ జూచుచుఁ
దనయందము నెక్కి యేగె ధాత్రీపతి యా
వెనుకం జనియెఁ జాహ్నవి
తనమోక్షితయె యఘశతంబు దండింపంగన

శా. ప్రీతిన్ గంగ భగీరథానుగయుఁ జేరెన్ సాగరున్ సాగరుల్
ఖ్యాతిన్ ద్రవ్వినచో రసాతలమునం దావిర్భవించెన్ నృపుం
డా తాతల్ పడియున్నదిబ్బలు గనెన్ సాశ్రుండు సాలోచనుం
డా తీర్థంబులు దిబ్బలున్న యెడలం దల్లాడఁ గల్లోలముల్ రంజిల్

చ. అఱువదివేలరాజసుతు లద్భుతదేహులు తైజసంబులై
మెఱసెడిమేనులం దిరిగి మింట విమానములన్ భగీరథుఁ
దిఱీపము పెట్టినావు సుగతీర్థము; పుత్త్రుఁడ వౌదు నీవ యీ
యఱువదివేలయేండ్లకును నైన నటంచును మెచ్చుచుండఁగన్

గీ. అచ్చటికి బ్రహ్మ వచ్చి యో యయ్య! నీదు
పిన్నతండ్రుల నర్వది వేలమందిఁ
జనికి గంగాంబులు తరింపఁ జేసినావు
కులమును సముద్ధరించితి వలఘుచరిత!

క. ఎన్నాళ్ళు సాగరాంబువు
లి న్నేల తుదళ్ళు పట్టి యెగచుచుఁ జనునో
యన్నాళ్ళు దేవతాకృతు
ల న్నాకమునందు నుందు రా సగరసుతుల్

క. ఈ గంగ పెద్దకూఁతురు
భాగీరథి నీకు; మూఁడుబాటల రెంటన్
నీ గురుత కల్గె నామెకు
నీ గురులకుఁ బితరులకును నీళ్ళు వఁలవే!

శా. నీవే కల్గనలెన్ సురాపగయుఁ దా నీ చేతఁ బాతాళగో
ష్ఠీవిర్భావము పొందగావలయు నం చన్నాళ్ళు తాతల్ తప
శ్శ్రీనారాసుల మత్సమానుల తపశ్శ్రీ యంత కైకోదు నీ
వావిర్భూతుఁడవైతి తెచ్చితివి గంగాంబుప్రవాహంబులన్

ఉ. ఈ సురవారి నీయెడల నెంత కృపామతి! నీ తపస్సు నా
కోస ముమామహేశ్వరునికోసము; నూర్జటి మాటయిచ్చె నం
తే సురగంగయున్ విడిలెనే గద స్వర్గపుబొడ్డు; నీవుగా
నీ సురగంగ కాయమయు నింతఁగ నీకు సమార్దు లేటికో!

గీ. అన భగీరథుఁ డిట్లని నస్మదీయ
మైన తప మెంత? నాతండ్రు లాచరించి
నట్టి తపములఫలము నాయందుఁ బొంది
శ్లాఘ్యఫలవంత మైనట్టి చెలువుగాక

న. అనిన బ్రహ్మాయు నల్లి యల్లి నీ పితరుల కీ నీజలంబులఁ దర్పణంబు
లిమ్మని యంతర్హితుఁడైన నాసితామరవాహినియై ధర్మాయతనం
బైన భగీరథుండు యథాక్రమంబుగ యథాన్యాయంబుగఁ బీత
మిలకు సిళ్ళువడలి యయోధ్య కేగి సింహాసనం బెక్కి-న

గీ. రాజుకొడు కౌటచేతనే రాజుగాక
రాజితజగత్ప్రతిష్ఠావిరాజమాన
తేజుఁడై రాజు రాజుగా; భూజనంబు
రాజనంబులు పండించి రా జగాన

వ. శ్రీరామభద్రా ! నీకు స్వస్తి యగుఁగాక తండ్రీ!

శా. సంధ్యావేళ యతిక్రమించెడుఁ దపస్స్వాధ్యాయముల్ సేయ నా
సాంధ్యమ్ముల్ నెఱవేర్పఁ గృత్యములు దీఱెన్ వేళ ప్రాప్తించెడుఁ
బంధ్యమ్మై చనఁ దేజముల్ దితిజు లే వంకం బరిభ్రాంతులై
సంధ్యం హింతురు భీతి సాగరకథాసంధాపవిత్రీకృత

వ. ఆరాత్రి యొక్క-రాత్రివేళ గాధేయుండు మేల్క-నియుంటఁ జూచి
శ్రీరామచంద్రుఁ డిట్లనియె

గీ. మానిజనమౌళిమండన! మామకీన
భాగ్యరాశి! భగీరథు ప్రశ్న-నట్టి
తండ్రుల తపఃఫలము వచ్చి తనతపంబు
నాదుకొనె నన్నమాట లీకాశ్చర్యంబు

వ. అనిన లక్ష్మణుండు లేచి కూర్చుండి

క. ప్రభు! యెంత యాస్తికత్వము
ప్రభు! సాగరులకును నెంతపట్టుదలరీ తుదిక
ఋభువుల యాపగ నెంతై
న భూమికిఁ దేనెతెచ్చినారు గదయ్యా !

వ. అనినఁ దక్క-నబుషు లందఱు మేల్క-నియే యుండినారు కాఁబోలు

గీ. జాజిపువులోని కేసరచ్ఛవి వహించి
ప్రాచితెలివెలుగీతలు పారుదెంచె
నేమి సాగరుల్ వార ల దేమి ప్రభులు?
వమికథ? యేమిచెప్పుట? యేమిసాగసు?

వ. అని మఱియుఁ గొంచెము శయ్యాగతుఁడై

మ. హరిఁ బ్రబోధీసితపుండరీకవనముల్ పుష్పించెఁ గింజల్క భా
సురకాంతిచ్ఛట లెట్టినాఁగులయి కచ్చుల్ వీచ్చుగా నొ మొగి
ల్లోరయఁ దుట్టతుదల్ ఛటావితతి వెల్లోండఁ జరీయంచులై
చెలువెఁ గ్రొమ్మెగి లడ్డమేగిన ద్విజశ్రేణీమనోజ్ఞాకృతిఁ

వ. అంతఁ గృతాహ్నికుఁడైన రామచంద్రుండు గాధేయునితో
నిట్లనియె

శా. నీకై రేవున నావ సిద్ధముగ నుండెఁ బుణ్యభాగీరథీ
శ్రీకాంతాంబులు లేఁగరళ్ళగుములై ప్రేయఃకథాకృష్టలీ
లాకారమ్ముగ నిన్ను వేచెడిని హేలార్ద్రప్రదానక్రియా
స్వీకారమ్మును గాంచవే మునిశిరస్సీమంతముక్తామణీ!

మ. అనినఁ నవ్వుచు గాధిసూతి బలిరయ్యా బాలకాకుత్స్థ! మా
మునిమూర్ధంబుల నట్టకట్టినజడల్ పోద్రోచి సీమంతముల్
తనుకఁ బాపటఁదీర్చి యాపయిని ముక్తాదామముల్ పెట్టు దీ
వనుటే నా తలపైని ముత్యములునై యాముక్తమయ్యెఁ శిశూ!

వ. అనిన నందఱును భాగీరథిం దరించి యుత్తరపుగట్టు చేరి స్వర్గోప
మమ్మ్మ దివ్యంబు రమ్యంబునైన యొకమహానగరంబుఁ గాంచి
రామచంద్రుండు

గీ. శ్రీవిశాలమనోజ్ఞమా నీ విశాల
నగర మేదన గాధిసంతాన మంత
శ్రీవిశాల! విశాలాపురీవరంబు
రాఘవా! యిద్ది యనినంత రాముమూర్తి ౪౩౦

గీ. శ్రీవిశాలవిశాలాపురీవరంబు
నేలు రాజర్షివంశ మహేంద్ర స్వామి!
యూదిచెప్పవె నీ నోటిముండి నచ్చు
సిరిపలుకు క్షీరవారాశితరంగచిలుకు

వ. అనిన విశ్వామిత్రుం డిట్లనుచెప్పె; పూర్వము కృతయుగంబున వీర్య వంతులై సుధార్మికులైన యదితికొడుకులును మహాబలులైన దితి కొడుకులును సవతితల్లి బిడ్డలు నజరామరుల మెట్లగుదు మని యాలోచించి కలశపాథోధిం జిలికి రసము తెత్తు మని

గీ. మందరముఁ గవ్వముగఁ జెచ్చి దండనూక
పతిని వాసుకిఁ దెచ్చి కవ్వంపుదార్లిడు
గాఁగ రెండుపక్షములనుగడలఁ జేరి
కలశపాథోనిధానంబుఁ జిలికినారు

గీ. వాసుకిభుజంగశిరములవైపు దైత్య
లూని మథియించుచో దేహ మొరిపిడిఁబడి
యెచట నందినఁ గఱచిన నచటఁ బాము
దైత్య లెందఱో మృత్యునక్షంబు సొచ్చి

గీ. వాసుకిభుజంగపుచ్ఛంబు వైపున దితి
కొడుకులు గ్రహించి రాపిళ్ళకుఁ భుజంగ
పుచ్ఛతాడితులు నదితిపుత్త్రి లెంద
ఱో జలధిఁ దూలి దెబ్బల గాఁజువాటి

మ. అటు లాశీవిషపుచ్ఛతాడితులునై యాదిత్య లాశీవిషో
త్కటదంష్ట్రాపరిలీఢులై దితిజులుఁ గైకోక యట్లే మధిం
చుట వేయేడులు సేయఁగా జలధియించుల్ ప్లుష్టపాథోభ్రమ
చ్ఛట యాదోనికరంబు చచ్చిపడి దృశ్యం బయ్యె బీభత్సమై

ఉ. అందఱు పట్టిలాగఁగ మహాహి శరమ్ములు చిమ్మికొంచుఁ బ
ట్టందక దూసినఁ దితిజు లందున నందునఁ దూలి వ్రీలఁగఁ
మందరమంథిరాశ్రమములు మంటలు పుట్ట మహాహి కోఅవెం
టు[illegible]లం గఱచినఁ బెనుబండలు వ్రీలుచుండఁగఁ ౪౩౭

మ. అహిదంష్ట్రావిషవహ్ని భూమిధరగండాశ్మ ప్రభూతాగ్ని సం
దహదుగ్రంబు వినూత్నమూ గరళమైనన్ నిశ్శేషమై తచ్ఛటా
విహృతిన్ గాలులు పాతనంతయెడఁ ద్రైవ్వే భూతసంతాన మా
యహితక్రూరత గిరికవ్వముఁ వదలి ప్రయ్యాఁబాఁటఁగాఁ గాశ్యపుల్

గీ. ఓయి శివ! యోయి శంకర! యోయి సదర్థి!
యోయి సురలోకబంధు! యెంచంటి వోయి!
యని యఱచి బిట్టబిబ్బుగా నదవదించు
నట్టి దైతేయు లాదిత్యు లాపువెంట

శా. అవిర్భూతుఁడు శంకరుండు పెలుచన్ హాలాహాలం బంజలిం
దాగిచెన్ బట్టి వెలార్చి చుక్కఁ బడ కంతన్ స్వాయుగర్భస్థమూ
జీవశ్రేణియుఁ జచ్చిపోతినుయగా జీవేశ! శంభూ! యటం
చావుల్ దీరినఁ గంఠమందె యదిమెన్ హాలాహలం బంతటన్

గీ. కవ్వపుఁదార్చినకుఁ జేతికడె మొసంగి
గువ్వకోలుగఁ బెన్నాలకూట మార్చి
నిన్నటిలు నిదు వేమంబు; నీవు మాకు
దివ్వెవై కాక చీఁకటిఁ దెలలేము

గీ. అని మహాదేవు స్తుతి యించి యాదితేయ
సమితి వైతేయసమితి రసంబుఁ గూర్చి
మణుల గిరి నిల్వఁబెట్టి చిల్కరి పయోధి
మణుల సహిరాజుఁ జుట్టి చిల్కరి పడాఢి

మ. ఒక వేయేఁడు లదేపనిం జలికినన్ బ్రోద్యూగమై క్షీరవీ
చికదంబంబులఁ జిక్కనల్ పలుచనై క్షీరంబు నీరంబు వో
లికగాఁ దేలికయైన మందరము తూలెన్ వారిధంగంబు లూ
దక మట్టన్నుగనఁ గుంగి పాతుకొనెఁ బాతాళంబు గర్భంబునన్

క. పెగలింపలేక యిరుదెస
లగడుగుడిచి; మణుల రుద్రు నాహ్వానింపన్
మొగమోటమువడి శ్రీహరి
జగదీశ్వరుఁ జేరి యోయి స్వామీ! శౌరీ! ౪౪౪

చ. ఇది మొదలాగ భవదర్థము కేమును నష్టులు సాము టిల్లు వే
డెద మెది వచ్చినఁ దిగఁబడిఁ గిరినుట్లము లేవనెత్తు జా
లిదొరవు నీ కృపాభరమువే దమ్మునమ్మను లేదు; నేమి నీ
సెదవొకొ నేయవే! యనిన శ్రీహరి నాను బయోధి నీఁదుచున్

మ. సిరిఁ గాల్సెతులు నీటిలోఁ గుఱుచలై శ్రీసీలమేఘాభసుం
దరదేహంబును ముద్దయై గళము మూఁడు బింతి సన్నంబు గా
నగువో పీపును నుబ్బ జిప్పయయి బూర్ణాంతంబునఁ ద్రవ్వకొం
చరిగెఁ నీళ్ళలోనికిఁ జలధి కంతే పెద్దతాఁబేలుగా

శా. పాలోడఁ గిరి శృంగకాననదరీప్రత్యంతభూభృద్దృష
త్పాళిన్ శీఁకకృతాభిషేకశివరూపం బొప్పు గా మందరం
బాఁగా లేచిన లేచుటే తడవుఁగా నాదిత్యులున్ దైత్యులున్
వ్యాళాధీశ్వరుఁ జుట్టి చిల్కరి ప్రయత్నానందదీప్తాస్యులై

చ. చిలుకుచు నుండఁగా నుదధి శీరము చిందిన బిందు లద్భుతం
బులను విచిత్రరూపములు పొందెను శీరమయంబులోఁ గమం
డలువులు శంఖచక్రకుటుంబులు దండములై పయోధిలో
పలి పనగూలి భూషలను బాయుఁగఁ ద్రోచినయట్లు లేచుచున్

వ. అంత నమ్మహోదధినుండి శంఖచక్రకుండలధారి దండి సకమం
లువు హస్తంబున నమృతకుంభము పూని ధన్వంతరి యుదయించెఁ;
నమ్మహాప్రభునకు సకలరుజాజరామృత్యువులు సాంజలులై
నమస్కరించుచుండ నంత నద్దేవాసురులు మఱల

చ. చిలుకుచునుండఁగా నుదధిశీరము చిందులు లోకమోహనం
బులు రమణీయరూపములు పొందెను శీరమయంబులైన త
మ్ములు తెలిసంకువుల్ కలశముల్ పరివెన్నెల తమ్మితూండ్లము
న్నొలసిన వాహినీగతము లూచి పయోధి వెలార్చినట్లుగన్

వ. అంత నమ్మహోదధినుండి పుండరీకనేత్రులు శంఖగళులుఁ గలశ
పయోధరలుఁ గణికాజంఘలు మృణాలబాహులును నైన యువది
కోట్ల యచ్చరలను వారి పరిచారికలను నావిర్భవించిరి;
అమ్మహాభాగ లందఱును సాధారణులై దేవదానవుల కపరిగృహీ
తలై లోకములు వెల్లించిరి; అంత కావ్యపులు మఱల రసిఁగ

చ. చిలుకుచు నుండఁగా నుదధిక్షీరము నుర్వులు దేరి యొట్టనా
వెలుఁగులు చిమ్మి పైపయిని వీచెడు గాలికి సొక్కు దెచ్చి తా
నిలువక తూఁగి తూఁగి హవణించె సహస్రసమావికీర్ణముల్
జలములశక్తి తెప్పనడి చక్కఁగ నిల్వఁగలేనిచాడ్పునన్

న. అంత నమ్మహోదధినుండి న న్నెవరు గ్రహింతు రెవరు గ్రహింతు
రని వారుణీదేవి యావిర్భవించె; నామెను దైత్యులు మాకు వల
దనిరి; దేవతలు గ్రహించిరి; అద్దాన వై తేయులునాఁటినుండి యసు
రులును దేవతలు సురలునైరి; అంత సురాసురులు మథియించిన
క్షీరనిధీ ద్రవ్చిన నా పాలనిటికేరటాలు గురుసులు వాటి వాటి

సీ. ఉచ్చైశ్చ్రవంబునా నొక తెలిమావైన
నది యింద్రుఁ డాఁచె వాహనముగాఁగ
గుములుగానైన చినుకులు దెల్లగట్టిన
నది కల్పవృక్షమై నాకమొక్కె
గిర్యధస్థానావకీర్ణాంబువుల పడె
మంజిడి నగ్నమై మాఁగుదేరి
మూలౌషధీస్పర్శమున గట్టిపడి కౌస్తు
భంబైన నురమున నవధరించెఁ

గేశవుఁడు; పాలచి న్నిరి కోట మొకఁడు
బిందిగాదేవియైనఁ దానే గ్రహించె
భార్యఁగాఁ గేశవుఁడు; సంత పాలకడలి
నుండి జనియించె నమృతమహోరసంబు

క. పుట్టిన యమృతము కొఱకై
కొట్టికొనిరి సురలు నసుకోటి యసురులన్
గిట్టించిరి సురతతు లెగఁ
దట్టిన వారుణిమదంబు దర్పము కొలఁదిన్

వ. అంత మోహిని యన్న మాయ నాపాదించి విష్ణు వమృతంబు
సపహరించె

ఆ. పరమవైష్ణవులును భాగవతులునైన
సురల కిచ్చె రసము హరి ప్రముఁడు
అమృతపానవశత నమరులై యాదిత్య్
లసురకోటి నెల్ల నదుపుపెటి

ఆ. అసురకోటి నెల్ల నాసక్రందనంబునఁ
గాఁచు ద్రవ్వి త్రవి కనుపుకొట్టి
యెచటి యెచటివారి నేరి చంపిన సర్వ
మైన ధాత్రి సుర లధీన మయ్యె

వ. సర్వఋషులతోడను యక్షగంధర్వ సిద్ధచారణులతోడను బురంద
రుఁడు ముల్లోకములకు రాజై సుఖంబుగ నేలుకొనుచుండిన

క. దితి కడుపుకోఁత నతిచు
ఖతియై లోలోనఁ గుమిలి కృశియించి నిరా
దృతిఁ బోయు సవతిబిడ్డల
గతిమాలినగంజిఁ ద్రావఁగాఁ దన బ్రదుకై

క. బ్రదుకుటయు కొక్క భరమై
యదితిదయాధర్మభీతమై గుడుసులుగా
మది మారీచుం గాశ్యపు
సదయునిఁ దనభర్తఁ గని శుచాదీనోక్తిఁ

చ. తగవును జూడుమీ! సవతితల్లికుమారులు నింత చేయుగా
నగుదురయేని నేపురుషుఁడైన గ్రహింపఁగ నేల నిద్దఱిఁ
మగువల నేరికైనను గుమారుఁడె మీకన నల్లయాండ్రకై
ట్లగునొ తలంపవే యెవతె యాత్మజఁ డాయకకే కదా ప్రభూ!

ము. అనినఁ గశ్యపుఁ డొనె యూనె దితి! నే నాదిత్యులంబోయి నీ
తనుజశ్రేణిని జంపుమంటి నలుకో లేదా నీవుగా నేది కో
రిన నే నిత్తు వరంబు నన్ను; దితి మారీచుం బతిం గాంచి యిం
ద్రునిహంతఁ సుతు నిమ్ము నాకును దపింతుఁ జవ్వేఁగాశ్యపా!

శా. నాగర్భంబున నింద్రహంత యగు సంతానంబుఁ గల్పింప
చేఁత వేయిసమల్ తపించెదను దాక్షిణ్యంబుకల్పింపవే
నాగర్భంబునకోత యెంత కడిఁదో నారాపి డే పాటిదో
యీ గాలించెడుశోక మాగుటకు స్వామీ ! చాల నేవట్టునఁ

చ. పరమతపోవిధాత భగవంతుఁడు కాశ్యపుఁ డల్లయాఁ గదే
తరుణి ! సహస్రమబ్దము లుదారత నీవు తపస్సుచేసినఁ
జిరమగుకాల మింతయు శుచిత్వము పాయక యుంటివేఁ బురం
దరహాననక్రియాపటువు నాతుక ! పుత్త్రుని గాంతు మొమ్మునఁ

వ. ఆమెయుఁ బతిహస్తసమ్మార్జితయై స్వస్తిబ్రువాణుఁడైన పతి
యాశీస్సు లొంది నారచీరలు నగ్నిహోత్రమ్ములు దర్భలు హవి
స్సులుఁ గొంచు గుశప్లవనంబున కేగి మహాతపశ్చర్యానిరూఢయై
గర్భశోకాపనోదదీక్షాపటువై యుండె నిట నింద్రుండు

ఆ. దితితపోఽర్థ మెఱిఁగి తతసిద్ధికృతనియ
మం బెఱింగి యపచయం బేఱింగి
మించి యెచ్చు నెఱిఁగి వంచనయే మార్గ
మంచుఁ దెలిసి వినయ మతిశయిల్ల

వ. తానును గుశప్లవనంబున కేగి

సీ. ఉభయసంధ్యల నగ్నిహోత్రమ్ము సరిచూచి
కొసగలదర్భలు కోసితెచ్చి
వియులమౌ జలములు సమకూర్చి యర్పించి
యశ్వత్థసమిధల నాహరించి
త్రివ్వి దుంపలు వేళ్ళుతఱితో సమర్పించి
యందిచ్చి జపమాల హస్తములకు
పాదసంవాహనపరత శుశ్రూషించి
మడిచీర లెండించి మడతపెట్టి
తల్లి కునికినైనను దాను గునుక
కమ్మ కనుమూయఁ గనుమూయ కమరరాజు
సర్వకాలంబుఁ దత్పరిచర్యయందె
సొంపుచున్నట్లుగాఁగ శుశ్రూష సలిపె

చంద్రిక.

పది కొఆఁతగ వేయివర్షముల్ కదలెను శిశుగర్భ గల్గంగా
మది సుఁసతిసేన మక్కువై యెదయు హృషితమూచు నిట్లనెఁ

చ. కడువడి నిండ్రహంతయుగ గర్భముఁ గోరితి నేమునిఁ గడుం
గడు మది సంతసించితిని గావున నీ పరిచర్యఁ జేసి నా
కడుపున నున్న బిడ్డ ననుఁగాని వధించెడువాఁడు గాక యే
కుఁడు జయశీలి యీచు మిముఁ గూడి త్రిలోకము లేలుగావుతఁ

శా. నీ యాయుస్సును నీకు రాజ్యమును దండ్రీ! నిత్యమై యుండ్రుగా
కీ యాశీస్సు ఫలించుగాత మని తా నిట్లే వచింపఁ దితి
ప్రేయోభావముఁగాంచియుండ్రుఁడునుసంప్రీతాత్ముఁడై మ్రొక్కఁగా
నీ! యంబాపటుగర్భమత్సరత గానీ పీడఁ డింతేనియఁ

గీ. కాళ్ళవైపు తలాడి ఁ గన్ను కూఁగు
కొంచు వచ్చిన దితియు నిద్రించి నంత
పసలు రెండుజాములవేళఁ బట్టరాని
పాపపున్నిద్రి యూహొక్కు బవలువచ్చె

గీ ఆమె యుచితవ్ర మెఱిఁగిన నాకరాజు
నామె పరిశ్రియమ్మునఁ గొంత యడవడపడి
మొగి దశోనసహస్రాబ్దములును వేచి
దక్కినట్టి రంధ్రిము దిగఁజాలనలేక

గీ. ఆమె యుచ్ఛ్వాసపథమున నంతరమ్ము
పొచ్చి గర్భస్థశిండమ్ము ప్రచ్ఛిపోవ
నేడు కణుపులుగాఁ గొట్టి నేడ్పు లొదన
బాలకంఠంబులఁ దితి మేలుకొనియె

ఉ. దారకు నేడ్పు లేచిన శతారమునఁ హాతు లొప్ప మా కుదో
మా కుదయంచు శక్రుఁడు కుమారునిఁ జెప్పెడుచో సుషుప్తియఁ
దీరఁగ లేచి నాచి దితి దేవపతీ! శిశుఁ జంపకోయి రా
రా! రుధిరంపుఁబిండమును ప్రక్కలు సేయకు మోయి శూరుఁడా!

క. అను తల్లి మాటలయుండున
వినయము గౌరవముచేత వెడలెను శక్రుం
డును నెడలి తల్లి పాదం
బునఁబడి తమియింపు మంబ! పుత్త్రుని! నన్నున్

గీ. కాళ్ళవైపు తలాడఁగాఁ గన్నుమూయ
నశుచివౌటను రంధ్రమ్ము నరసి యింద్రి
హంత నేఁడుగ నవకీతినమ్మ! యిదియు
నీ కృపాప్రశ్రియమ్మున నేను జేయ

గీ. సాహసించితి తమియింపఁజను ననంగ
దితియు నతిలోకముగను దుఃఖితయు నైన
శక్రుఁడును భీతిఁ గనియె నే శాప మిచ్చు
నో యటంచును దితి కొంత కూరడిల్లి

చ. మును నినుఁ జంపువాని కయి పూనితి నే వ్రత మిప్పు డట్టి భా
వనయును లేదు నే నశుచిభావము పూనినయప్డు నీవు చే
సినయది తప్పుగా దయిన సేయుము నా యొకకోరిక యే డగుఁ
దునకలు నేడు గాలిపెనుతోవల రాజులఁగాఁగ నిల్పవే!

న. నీవును మా రుదో మా రుద యంటివి గావున మరుత్స్వ్రసంధ
ములకు స్థానపాలకులుగా వీరగుదురుగాక! యొకఁ డింద్రలోకచారి
యొక్కండు బ్రహ్మలోకచారి మూఁడవవాఁడు వాయు వనువేర
దివియందునను దక్కినవారల్వురు నాల్గుదిశలందును నీ వాగన్వర్థతా
సిద్ధిగా మారుతు లని చరింతురుగాక యనిన నింద్రుండు

గీ. తల్లి పాదంబులందునఁ దలను వాంచి
యెట్లు నీ వంటివో తల్లి యట్లె యగుత
మంచుఁ దల్లియుఁ గొడుకును నమరపురికి
జని సుఖంచిరయా! రామచంద్ర! తండ్రి!

క. ఈ దేశమ్మునసే రా
మా! దితియుఁ దపస్సు చేసె నమరపతియు నిం
దే దితిగర్భముఁ జీల్చెను
నా దితి యిందే తమించె నమరేశ్వరునిన్

గీ. రెండునెలల పిండంబు జాతిన జగంబు
లోనివారు శోకము పట్టలేనివారు
శంచుమించు వేయేండులు నిదిగినట్టి
పిండమును వ్రయ్య దితి యోర్చెఁ బెద్దతల్లి

వ. అనిన శ్రీరామచంద్రుం డిట్లనియె

శ. ప్రభు! ప్రభు! యోరిమివంటిది
త్రిభువనములయందు లేదు ధృతియుఁ క్షమయుఁ
శుభతమములైన గుణములు
ప్రభు! ప్రభు! గుణగణములందు రాజపదంబుల్

వ. అనిన విశ్వామిత్రుండు నానయ్య యానయ్య యోయి శ్రీరాము చంద్ర! తాటకాప్రాణహరణపుణ్యావాహినీభగీరథ ! సుబాహు ప్రాణజలధిసుందర! మారీచప్రాణహరణ! క్షమాగుణనిధి! యనిన శ్రీరామచందుం డిట్లు పలికె

సీ. ముని భృశాశ్వుని విద్య లిచ్చినది ఘనమొ!
మునీపతీ! యీ కథాళి చెప్పినది ఘనమొ!
రాఘవుని రామచందుని బ్రిను కునెల్ల
నేలుచుంటివి నీ కృపాలోలదృష్టి

వ. అనిన నవ్వుచు విశ్వామిత్రుం డిట్లనియె

సీ. పగమధార్మికుండు నిక్ష్వాకు నలంబున
యనునామొఁ బెండిలియై విశాలుఁ
గని నా విశాలుండు కట్టె నీ పురి హేమ
చంద్రుఁ డఁ వాఁడు విశాలసుతుఁడు
ఆ హేమచంద్రుని యాత్మజుండు సుచంద్రుఁ
డతనికి ధూమ్రాశ్వుఁ డాత్మజుండు
ధూమ్రాశ్వునకును సుతుండు సృంజయుఁడు సృం
జయుబిడ్డ సహదేవుఁ డయపయోధి

యల్ల సహదేవుసుతుఁడు కృశాశ్వుఁ డతని
తనుభవుఁడు సోమదత్తుఁ డాతని సుతుఁడు
రాను! కాకుత్థ్సుఁ డనియెడు రాజు; సుమతి
నాఁని కొడుకు కిప్పు డీ రాజధాని నేలు

గీ. కులనిధాత యిక్ష్వాకుని యలఘుకరుణ
నఖలవై శాలికులును దీర్ఘాయువులును
వీర్యవంతులు ధార్మికుల్ సూర్యలీజు
లును నరిందములు మహోత్సాలును గుమార!

వ. ఈ రేయిందు వసించి జనకుని రేపు ప్రొద్దునఁ జూడఁబోదు మనిన

శా. మత్యుద్యోగ్నత నేగి చారులు వచింపఁ భక్తితో శ్రద్ధతోఁ
బ్రత్యుత్థానము సేసి యా సుమతి విశ్వామిత్రు నర్ఘ్యక్రియా
స్తుత్యాదిఁ సపురోధసుం డరిగి సంతుష్టుండుగాఁ జేసి సౌ
మత్యం బొప్పగఁ దక్కఁ నెల్ల ఋషులఁ మన్నించియర్చించుచుఁ

శా. తా మిక్ష్వాకులు తాతతాతలకుఁ దాతల్ మెట్టినాయ్యు యీ
భూమిఁ వారు తపోనిధాను లని యెప్పో నేటికిఁ దాదృశుల్
స్వామీ! మీరలు మెట్టినారు నిది మీ సౌమస్యమో? పూర్వపు
ణ్యామేయాచ్ఛఫలంబొ? నాదయిన ధన్యత్వం బపూపారమా

సీ. నడక యేన్గులమృగేంద్రములది యాకృతి
వ్యాఘ్రిలింగపములయుదియు నంద
మది జయంత కుబేరులది కన్నుదీర్పు క
ల్పానీరేజంబులయుది; యీ కు
మారు లెవ్వరు? దేవతారూపవంతులు
కత్తి తాల్చినతీరు గార్ముకంబు
పట్టిన తీరును గట్టినతీరు తూ
ణీరయుగ్మము సవాసితయైన

గంగ వ్యోమభూమిగత రెండుపాయలో?
సకందుఁడును విశాఖుఁ డింకు చనరో?
సృష్టిమూలహేతు విష్టి రెండయ్యెనో?
ప్రభువు లీల నడచివత్తు రొక్కొ?

మ. ఎవరో నెప్పుడు పూజసేయుటయె లేదే గాఁగిటం బట్టుటో
సవరింతుక్ బరిచర్య యున్న మునిరాట్పార్థూల మానందసం
భవబాష్పంబుల వీరు దాశరథు లప్పా! రాముఁడుక్ లక్ష్మణుం
డవు నా జన్మము దీర్చినా రసురసంహార్కియాదక్షులై

క. అన సుమతి దశరథాత్మజు
లనియా! విన్నాను సర్వమును వృత్తంబుక్
మునినాథ! యింక నొక్కటో
ఎను బోయితి కాదు నాము భాగ్యము పొంచెక్

వ. అని యథాశాస్త్రంబుగ నర్ఘ్యపాద్యంబు లిచ్చిన రామలక్ష్మణు
లద్భుతంపడిరి

క. ఆ రేయి యచట నుండిరి
స్వారాజ్యముసం దొసంగు సత్కారమ్మై
శ్రీరామలక్ష్మణులు పరి
మారూఢముదంబురాసులై చలితాత్మల్

ఖా. స్వామీ! యింతటిగౌరవంబు మఱి యీ సత్కార మే మోర్వఁగా
లే మిచ్చోటుననుండి యే పుదయమే లేవఁ వలెఁ నాఁగ న
వ్వై మానీంద్రుఁడు నల్లి పోదము విశాలాధీశుఁ డీతండె కా
దా ముత్తాతలనుండి యీవఱకు రామా! యిట్లివారేసుమీ!

ఖా. శక్యంబుల్ గొని రైతు లేగెడసు రాజీఁ జూఁడ! కోలేరులై
శక్యంబా వదియింపఁ దోఁపవఁ గనవా శాలేయవై హేయమ
ష్టిక్యంబుల్ బహుపూర్ణసస్యములు కంటే యీధరానాథులా
స్తిక్యంబుల్ సుకృతంబు లా పగిదిగా ఱేఁతంబులం బండెడుక్

వ. అనిన వా రా పొద్దున లేచి కృతాహ్నికులై సుమతి బహు
దూరంబు సాగనంపి యొకజలాశయంబుకడ మానసి మానిసి పద్ద
సెలవుఁగైకొని మగుడకేక మగుడలేక వెనుదిరిగి చూచుచుఁ
జూచుచుఁ జనిన ౨౦౨

గీ. దారిఁ జనినంతవఱకు నందఱు విశాల
మెచ్చికొనుటయు సుమతిని మెచ్చికొనుట
యాదరము మెచ్చికొనుటయు నంతిపురము
మెచ్చుటయు సేవకాళిని మెచ్చికొనుట

గీ. చాలదూరమ్ము చనఁగాఁ దమాలవృష్ఠి
బహుళమైనట్టివని యడ్డువచ్చినంత
నిచటికి విశాలరాజ్యమ్ము లీచటినుండి
యమలగుణ! శాంతమతి! విదేహములు రామ!

మ. నెఱి నిక్ష్వాకువునుండి వారు నినునుండిఁ బీరునఁ మైథిలుల్
మఱి వై శాలికులుఁ దమాలవని యీనాధ్యంబునం దెల్లయై
గుఱుతై కానుగునెల్లకై పొదలకై గూడఁ బివాదం బటం
చెఱుఁగఁ బోరు తమాలశాసన మదిల్లే యెన్నియేం డ్లుండెనో!

క. వై శాలికనరపాలుర
ధీశబలతఁ జూచివచ్చినావి మిథిలాధా
త్రీశులను నెఱుఁగఁ బోయెము
రాశి యయిన పుస్తము లను రాజుల రామా!

మ. అల వైదేహులఁ గూర్చిగాని గఘురామా! చెప్పఁబోగాఁ బొగ
డ్తల వైయగ్ర్యములల్లు నన్న నుడివెంటఁ మానులుం జూచి యా
తెలిమేడల్ వెలుఁగైనదే మిథిల కాదే యన్న నా నన్న మా
నులు కేగ్మోడ్చి నమస్కరించి రసమానుల్ బ్రహ్మనిద్యాగురుల్

ఉ. ఎప్పుడు చూతునో మిథిల యెప్పుడు వాజసనేయసంకథల్
తెప్పక పోల్చుకొందునొకొ! ధర్మపుబొడ్డును బ్రహ్మబుద్ధి నే
నెప్పుడు చూతునొకొ! మిథిలేశు నలంచును రాముకన్నులఁ
గుప్పున వచ్చె బాష్పములు కోసలు దేరిన వెల్లముత్తెముల్

ఉ. రాముఁడు పల్కకే చరిచఁగ నడచెఁ మిథిలాసమీపమం
దే మునిపల్లియో యుపవనీడిగశాత్రీ బరిత్యజించి తా
నా మునియేగె గానలయు నంతయు బీడయి పర్ణశాలయుఁ
గోమతి కాలిపోయెఁ బురుగుం గనిపించదు చుట్టుపట్టులఁ గిం

సీ. ఈ కావి కొనకేల యేగెనో తరుశాఖఁ
గాషాయమును బీలికలుగ వ్రేలు
నీ నీరు కొనకేల యేగెనోకొక్క కమండ
లువు నీరు ముదికియై సవుగుమాయు
నీ తోలు కొనకేల యేగెనో కృష్ణచ
ర్మము వానకెండకు మాఁగిపోవు
నీ మాల విడి యేల యేగెనో స్ఫటికముల్
వ్రీలి యట్టిట్టుల విరిసిపోవుఁ

బాడువడి హోమకుండముల్ పూడిపోవు
బీడువడి యగ్ని వేదులు గాడిసాఁగుఁ
బొదలలో నొక్క-కుండెలు పాడయు లేదు
చెట్టుసైఁ జిలక్ యాడిన చిన్నె లేదు

గీ. కడుఁ బరిభ్రష్టమైన యోగంబువోని
యాశ్రమముఁ జూచి రాముని యతులుఁడందు
బాష్పములు గుత్తులై రాముభక్తిముఖము
హరి వదలిచన్న వైకుంఠమట్లు తోఁచె

వ. వైకుంఠదేహళీదత్తసంగతకస్తూరికారంగవల్లీమంగళాభిరామం బై
శ్రీరామచంద్రునిమొగంబు హిమాహ్వాదితోషఁకమలమ్ము
నైనఁ గాంచ గాధేయుండు

గీ. తండ్రి తండ్రి! బాష్పములు నేత్రముల తుదల
గుబ్బటిలనీయఁబోకు నా గుండె చెదరు
గౌతముని యాశ్రమ మ్మిది గౌతముండు
సుఖముగా నుండె దీప్తతేజోవిధాత

ఉ. తీవ్రశపశ్శిఖావిమలదీధితి గౌతముఁ డొక్క హేతువై
సువ్రతభగ్నకారి యగు చోటును దీని శపించి యేగె నం
తే వ్రతిమాళి తాను నెటకేనియుఁ బోయి తపస్సు చేయునో
తీవ్రకృపామనోజ్ఞపరిధీ! వినిపించెదఁ దన్నిమి త్తముఁ శిగర

క. వినవే యన రాఘవుఁడుఁ
గనుకోసలఁ దేరి హసకలితాననమో
హనమూర్తి యంజలించిన
మునిపతి యాననము నవ్వు మొలకలు గాఁగఁ

ఉ. గౌతమమూని సాధువు నఖండతపస్వి లతాంగితో నహ
ల్యాతరళాక్షితో నిచట నాశ్రమమై పటుధర్మమూర్తియై
ప్రీతుల నెల్లచో నదుపుపెట్టి హృషీకములఁ మలంచి పఁ
స్పీతహృదగ్నియై తపముఁజేసెనయా! బహుపర్ణపూగముల్

ఉ. అందపుఁగోన యామెయు నహల్యయు గౌతమమూనియుఁ శేతా
నందు సుతుఁ విదేహనరనాథులయిండ్ల పురోధసుఁ మహా
నందుఁ దపోసధాను మునినాథుని గాంచిరి వేల్పు లాశ్రమా
లిందములం జరింతు రమలీకృతమానికృపాపలంబులై

మ. ఒకసిద్ధింబడి వేలువర్షములుగా నున్నఁ దపోమూర్తియై
యకటా గౌతము డట్టివేళను నహల్యాబుద్ధియై యిందుఁ డా
యకతోఁ గేళిని దీర్ఘకాలముగ మోహగ్రస్తుఁడై కోరుచుఁ
సకియం జూడఁగఁ బలఁకరించఁ దతి తోఁచఁ రాక యెన్నాళ్లకుఁ

గీ. మునితపముసందుఁ గనిపెట్టి మునియువోలె
వేషమును గట్టి యాశ్రమపీథి కేగి
యోసి యోసి యహల్య! యి ట్లొకఁ-సారి
రావె! యనఁగ నహల్య; పురందరుండు

ఉ. కట్టినవేసముఁ బలుకుకైవడి చూపులరీతియుఁ మది
దట్టి వినూత్నవై ఖరిగఁ దా బహుకాలముగాఁ బురందరుం
డట్టె తనుం గనుంగొనుట నా కనుగోసలు గుర్తుపట్టి యా
గుట్టును బైటపెట్ట కిదిగో ఋతుకాలము కాదు కాదనఁ

క. కామికులకు ఋతు వగుటయుఁ
గామి యగుట కలదె యోసికామిని ! యన్నఁ
బో! మని చూచిన నీకును
స్వామీ! నాకును మతింత ప్రాణాంతకమా

వ. పొమ్మన్న నిద్రుం డెటింగిన దెటిఁగెనే యెటిఁగె నని విడివడి

మ. ఇది నీకై యదియేన్నియేండ్లు దిగులయ్యెఁ నా కహల్యా! యన
మది హేలాగ్రముగాఁ గుసుళ్ళయిన యా మంజూషికారత్న మా
నదనా యియ్యది! కోడికూసెనె? యన నాకేళుఁ డానందముఁ
గదురఁ నవ్వుచుఁ బోయె నంతటన చీఁక ల్లేగుదెంచెఁ వడిఁ

చ. నిశి నిశి యెల్ల నిద్రునకు నీలసరోరుహలోచనావచో
నిశితమనోహరాస్త్రవిపణీకృతధీకునకుఁ మనోజునుగా
విశదతనూసమూర్జితవిశేషదగ్ధనధీర్ఘుఁగీసమా
ప్రశకలితాఖిగోళునకు సాగియు సాగదు కోడి కూయదుఁ

గీ. ఇట్లు కాదని లేచి సురేంద్రుఁ డటుల
నే చతుష్షష్టిసకలకళాచతురుఁడు
తన శిరస్సమాణిక్యమ్ము తామ్రుమైన
చూడముగ నొప్పి తానుగాఁ గోడి కూసె

చ. ధృతమునివేషుఁడై బయలుదేరిన నా నిశిఁ గృష్ణపక్షసం
గతమగు ద్వాదశిఁ బలుచగా వెడలెఁ గడరాతిరి వెన్నెలల్
ధృతమతి గౌతముండు సరుదేరెను మందిరనుండి చూచె ని
ర్గతుఁడయి మాసినద్దమునఁ గన్పడనా పతిబింబ మట్లుగఁ

ఉ. తన్ను ద్విధాకరించిన వృథామతిఁ గాంచి క్రుధామతిఁ బలే
పన్నితి వోరి లోకకుఁడ! భామిని నీ కనులఁ విలాసముల్
కన్నది నేను బాపములు కన్నది నేటికిరా ఫలించె నీ
తెన్నున ఛాందసాకృతిని దెచ్చెద వేమి సుఖంబు జూశరా!

క. తనర సురాపానార్థము
చనుచుఁ బీతాంబరంబు సవరించినటుల్
ననుఁగూర్చి యేలఁ గట్టితి
విని వేసము దుష్టధీనివిష్టాభూపా!

శా. ఏరా! నీ విటు వచ్చినావు సరి యీ యిల్లాలు పోలోమి నీ
కై రాపిళ్ళగ వేచియుండెడును గాదా! యీమెనుంగూర్చి యే
మా రంభించిన మాటయే కలుషమా నాత్మీయలో దారలుం
గారా! యొక్కటియైన కోరిఁ బది సంకల్పింతు మిథ్యామతీ!

చ. పశువులఁ గాంచియైనఁ గనవా? ఋతుసంగతి యేకకామినీ
వశముఁ గపోతరాజుఁ గనవా? త్రిదశేశ్వరతానిరూఢి యా
పశువును బక్షికన్నఁ జెడఁబట్టెద వింద్రత శాశ్వతంబురా?
ప్రశమితవాంఛమైన యొకపాటి వెలుంగు నెలుంగ నింగికున్

చ. దొర నని యందగాఁడ నని దోచి యొసంగెద నంచు నీవు కా
పురములు కూర్చినన్ బికిరిపుం బ్రదుకై న జనంబు లాండ్రికున్
విరహితులై శరీరసుఖవేదనఁ గాంచఁగరాదొ నీకు మో
దిరిగిన జీవుఁ డచ్చటను దిద్దఁడొ యాసాలపుల్ కుమీదకా!

చ. ఒకచిఱుభేద మేమిటికి నుగ్మలు లందఱి దేహనిర్మితుల్
ప్రకటితకీర్తి నొకఁ డడఁగు పద్ధతియే యిఁక దేనిఁ జూచి యా
వికృతపుఁజేత దేనిఁగని వెక్కిరి పట్టెదొ? దానిరూపముల్
వికృతముగాఁగ దేహమున వేయి ధరింపుము నిత్యదర్శివై

మ. అదియే ధ్యానముగాఁగ నుండెదవు నీ వా హేతువై నీకు నే
నదియే శిక్షను జేసితిఁ జనుమురా యన్నఁ ద్రపామూ ర్తివై
త్రిదశేశుండును మేనఁ బల్మికలుగాఁ దేరఁ వలఁ మేన నా
ప్పిదమై కప్పిన పల్లెవానినలె రొప్పెఁ స్వర్గమార్గంబునఁ

వ. అంత గౌతముండు భార్య సహల్యం బిలిచి పోవుచున్న యింద్రుం
జూపించి యిట్లనియె.

క. త్రిదశపతికిఁ ద్వాదృశ లగు
మదవతు లొకవేయిమంది మసకలు కలిగెఁ
త్రిదశపతి దివానిశ లని
చెదరం డిక నిత్యభోగచిహ్నితుఁడు సుమీ!

ఉ. నా తప మట్లు లుంచు మది నాదు దరిద్రత చాలు నాకు నా
యీ తనుయష్టిలోన మఱి యేఁడగుఁ బోకము లేలువాన్లిలో
నే తమకమ్ము కల్గు నదియే యది వేయిమడుంగు లెక్కువై
నీతియు న్యాయమై వెలుఁగునే సురాజును శాలిగోటికా 136

ఉ. వేదతనంబులోనఁగల వెక్కువ సత్కులమందుఁ గల్గు మ
ర్యాదయు నీ వెఱుంగ వవురా! యొకఁ జాతివిగమ్మ లన్న నా
పైఁకలి భీతినొంది మునివల్లభుఁ గాంచి ప్రభూ! క్షమింపవే
రాఁదగు జాతినం బగుచు రాపిడి తగ్గనలేక మనస్సులో

మ. పృథానాసాహసుఁడవే యయోఁడులుగస్వానిఁ గన్నఁగాఁ జేసెడుఁ
మతి నిన్నాభ్భను బిగ్గపట్టితి నిలింపస్వామి సాయంతన
మ్మగ్నికుస్తాకృతి వచ్చి నన్నడిగె నే నావేళ మోహాంబు నొం
దితి నీ మోహము తీఁగానలయు గాని జాతి నెఱ్ఱైమనో

శా. ఈ మోహమ్ముఁ దొలంచి నీసతిగ నన్నేలఁ వలెఁ జాయుగా
స్వామీ! యుండు మటన్న నుండెదను వర్షంబుల్ పదా రేలుగా
నీ మోహమ్ముఁ దొలంచవే యనినఁ దన్విఁ గౌతముండీ శిలా
సామాన్యం బొకయక్షకాంతపుఁ బ్రియ నైశ్చల్యంబు ప్రాప్తించెడుఁ

ఉ. ఎప్పుడు నీదుమోహ మిది యెల్లయు విచ్చునో రామచంద్రుఁడై
యప్పుడువచ్చు స్వామి యని యీ ముని యేగె హిమాచలంబునఁ
అప్పగనై యహల్య చన జాతితనంబుఁ దొలంచు సామికై
యిప్పటి కిండె యుండెనుసుమీ! యని గాధిసుతుండు చెప్పినఁ

క. సౌమిత్రి రామచంద్రుని
ప్రేమయు గౌరవము దొలుక వీక్షింపఁగ శ్రీ
రాముని ముఖమున లజ్జా
శ్రీనుంధరమధునదంబు చిందులు తొక్కెన్

చ. పిలపిల నౌచు నంత వినిపించె శుకీకలనంకశారికా
కులకల రావముల్ తరునికుంజలతాళిఁ గూహుకూహుసం
కులనినదాభ్భటీమధురకూజితకోకిలకాకలీస్వనం
బులు గగనంబునం దెగిరిపోయెను సారసహంసరావముల్

సీ. క్షేత్రపర్వముగ నండిన పూలచివురుల
వృక్షశాఖలఁ గానఁ లెండుచుండె
నట్టి దైవతగంగఁ బట్టితెచ్చిన కమం
డలువారి శుభ్రమై నెలుఁగుఁ జిమ్మె

నవనవలాడి కృష్ణమృగాజినం బంత
యప్పుడే పఱిచినయట్లు తోఁచె
వృక్షశాఖలయందు వ్రేలాడు జపమాల
స్ఫటికాచ్ఛకాంతులు చొకిలించె
హోమకుండంబులం దగ్ని యుజ్వలించెఁ
దీర్చిన బ్రుసీమనోజ్ఞ వేదికలు నొప్పె
నోయి! రఘురామ! రామచంద్రా! యిదోయి
స్వాగత మటంచు వినవచ్చెఁ బలు కొకండు

చ. కలకలనాము తోరణవికాసపు ముంగిటి పర్ణశాలలో
వెలువడి గౌతముం డనృతవీచిక నవ్వున వచ్చి యెల్ల మా
నులకును నర్ఘ్యపాద్యములు నూత్నసపర్యలుగా నొసంగి క
న్నులబడి యాత్మయే యయుకునోయన రామునిజూచిమూచుచున్

గీ. ఓయి రఘురామ! రామచంద్రా! యిదోయి
స్వాగతము కన్నతండ్రి! సుస్వాగతమ్ము
నీకొఱకు వేచియున్నాఁడు రజాతు!
పర్ణశాలాంతరమ్మున భక్తజనము

వ. అందఱు నాశ్రేసరస్సున మాధ్యాహ్నికక్రియలు నిర్వర్తించిభోజ
నంబునకు రండనిన వారును స్నానమ్ములాడి యగ్నిహోత్రంబులు
చేసి పర్ణశాలాభ్యంతరమ్మున బంతులుదీర్చి పఱిచిన పర్ణంబుల
ముందుఁ గూర్చుండిన

సీ. ఒకచేత పంచభక్ష్యకములుఁ బరమాన్న
మిరవొందుచున్న పల్లెరముఁ బూని
యొకచేత గాంగవారికమండలువు పూని
యన్నపూర్ణాదేవి యనఁగ వచ్చి
చేతిపల్లెరమును శీతితలంబున నుంది
యింక నొక్కపల్లెర మెత్తి కప్పు
రంబు వెల్గించి నీరాజనం బెత్తి యో
శ్రీరామచంద్ర! దాక్షిణ్యమూర్తి!

రామ! రఘురామ! దశరథరామ! యో య
యోధ్యరామ! జానకిరామ! యోయి తండ్రి!
యసురసంహరరామ! పట్టాభిరామ!
యనుచు నీరాజనం బొసంగిన దహల్య

సీ. వేదయింటికి దివ్వె పెట్టినయట్లుగా
నారచీరలు గట్టి క్షీరజలధి
కన్యకామణి వచ్చు కైవడి హిమగిరి
కూఁతురు భూతేశుకొఱకు వ్రతము
పూనినకైవడిఁ బొలుపారెడు నహల్య
నీరాజనంబెత్తి నిజాక్ష!
కరుణవారాశి! భాస్కరవంశవారాశి
పొడిచిన నీహారముగ్ధరోచి
రామ! రఘురామ! దశరథరామ! యో య
యోధ్యరామ! జానకిరామ! యోయి తండ్రి!
యసురసంహరరామ! పట్టాభిరామ!
రామ! రఘురామ! రామ! శ్రీరామ యంచు

సీ. జలధికన్యాకుచస్థలిసిలమణి తాళి
బొట్టు గట్టెథవాంబునిధి యొడ్డి
శ్రీవికుంఠపురీరుక్మీకృత మగు పచ్చ
డాలు వాలై యఘుశైల మగలి
గరుడిమూపున పదాంబురుహ ముంచిన వీర
ముద్దె హద్దై దోసములు మలంచి
ముక్తికాంతాగళమ్మున నాత్తుకొను నల్ల
పూస మోసై పున్నెములు జనించి
రాసులై పేర్చు వాంఛాతరంగములును
బలిసి ఱాకట్టు పొందిన పాపములును
సర్వలిప్తల బలిసెడు స్ఖలితములును
బాసి నా గుండె నడకువల్ బలియుచుండె

సీ. మునిగు ప్తహా మనోమూలమై చను వేల్పు
కుజము నాపై దనకొమ్మ సాచె
పొనుగుధారలవాక పొర్లెడు తెఱగట్ల
ప్రహ్లాది నాపైని బాలుచిలికె
చల్లనివెలుఁగులౌ జాబిల్లి జిగిదిండి
మాందాళి నాపైని జెందిరించె
కలుషమ్ములను రాపిడులుపెట్టు సురధాణి
శ్రీధుని నామీఁదఁ జిలకరించె

బడలికలు వాసితిని గొమ్మపట్టులందుఁ
బేర్మిఁ దాల్చితి క్షీరవార్ధిగులందుఁ
జెంగలించితి రత్నంబు చిందులందుఁ
జెలఁగి మునుకాడితిని గంగచినుకులందు

సీ. సచ్చిదానందముల్ సఁంభృతయము గుర్తు
గా నున్న యొకచెట్టుగానిచెట్టు
పంచభూతము లను బంచశాఖలు సాగి
యైదుగుణంబుల నవఘళించి
పంచేంద్రియాఖ్యశిఖల్ దిగి యువ్వాని
మొదళుల విషయముల్ మొలకలెత్తి
బుద్ధియు మనసును బొల్చు నహంకృతి
విషయేంద్రియములకు వేళ్ళుపాతి

యొకమహాగాధ పెంచిన యొక్కఁడైన
చెట్టుగాని చెట్టుత్తనమ్ము జిగివెలుఁగున
కంజలించెద నేను నారాయణునకు
రానుచంద్రునకును రఘురామునకును

సీ. కమలాకుచోపరికస్తూరికాగంధి
శాటినాగరకత సాగివచ్చె
వైకుంఠమంగళద్వారతోరణపారి
జాతవాసన లింపు సాగుదెంచె

నవమాలికాగంధవాసనాలుబ్ధబం
భరకోటి యుచటికిఁ బాఱుదెంచె
ముక్తికాంతాహసముగ్ధమందచ్ఛటా
సంతాన మిచ్చోట గంతువెట్టె
నింతసభ్యత నాయెద నేలగలిగె
నీ పరీమళ మేల నా యెద పహించె
నింత ప్రభుగోభ మేల నా యెదకుఁ గలిగె
నింత యానంద మేల నా యెద జనించె

సీ. ఋషి నారదతుంబురుప్రౌఢపామగా
నాలాపములు నోటనాడినట్లు
శ్రీఘృతాచీ మేనకాఘలంఘలితముం
జీరధ్వనుల్ నోటఁ జిలికినట్లు
లలి లయానుగగుచ్ఛలనృత్యత్తాగ్ర్యత్రి
చరణరావము నోటఁ జెలిసినట్లు
పద్మాలయాగా స్తసద్మానుకూల తా
ళామృతధ్వని నోట సలరినట్లు

శ్రీవికుంఠపురీసమావృతసమ స్త
భక్తలోకంబు నా యెదఁ బాడినట్లు
శ్రీయుతాకారమై తోఁచు నా యెడంద
నరుదుగా రాముభజనమందిరము తోఁచు

సీ. ప్రభు మేనిపై గాలి పైవచ్చినంతనే
పాషాణ మొకటికి స్పర్శ వచ్చె
ప్రభుకాలిసవ్వడి పాంతమైనంతనే
శిల కొక్క దానికిఁ జెవులుగలిగె.
ప్రభుమేనినెత్తావి పరిమళించినతోన
యశ్మంబు ఘ్రాణేంద్రియంబుఁ జెందె
పభునీలరత్నతోరణమంజులాంగంబు
గనపచ్చి ఛాతికిఁ గనులు గలిగె

ఆ ప్రభుండు వచ్చి యాతిథ్యమును స్వీక
రించినంత నుపలహృదయవీథి
నుపనిషద్వితాన మొలికి శ్రీరామ భ
ద్రాభిరామమూ ర్తి యగుచుఁ దోఁచె

వ. అనిన శ్రీరామచంద్రుండు లేచి యహల్యాపాదంబులకు నమస్కరించిన

గీ. సర్వమౌనికంఠసంపదుద్గీర్ణమై
స్వస్తి స్వస్తి రామచంద్రునకును
స్వస్తి స్వస్తి మౌనిసంతోషమూ ర్తికి
ననుచు మంత్రపుష్ప మనిరి నోట ౨౨౯

ఖ ం డా ం త ము

గీ. ఓయి నా ప్రాణనాథ! శివా! యిదియు న
హల్యఖండంబు నీ కృప కగునుగాక!
పార్వతీశోభనాద్రి గర్భంబు రచన
యల్ల ముక్త్యాలపతి వినవైన రచన

ఉ. ఐహికముక్ విరక్తిఁ గొని యాత్మపదార్థ పరార్థనిచికీ
దోహనశీలమౌ నెడదఁ దూఁగిన తూఁకున నీవు క్రొత్త రూ
పై హవణించుటో! హృదయమందిన మేలిమి యైనతేకువో!
ఓ హర! రెంట భేద మని యొప్పని నీకు ననుగ్రహంబొకో!

మేఘవిస్ఫూర్జితము.

స్థిరాంశుప్రస్విన్నామృతకరవియద్దేశచూడానులోజ్జా!
పురాలీప్రధ్వంసాద్భుతతరభుజాభోగకేళీసమజ్జా!
మహాతాళీకేళీగిరికృతధనుర్మండలీలగ్నవిష్ణూ!
సరజ్వాలాహాలాహలవిషమహాసహ్యరేఖాసహిష్ణూ!



ధనుష్టంఢము

క. శ్రీయోగిరాజహృత్కమ
నీయసుధాస్యందికోన్మనీచరమగళా!
శోయనహృగుశేఖాశో
భాయుతగుద్రాక్షకాంతిభాగహిమకళా!

సీ. రఘువులకోవ క్షీరధిచందమామకు
వింటి కోసలయంకు విజయ మగుత
కౌసల్యబిడ్డకుఁ గన్నతండ్రికి విదే
హాధీశసభలఁ గల్యాణ మగుత
తాటకాప్రాణసంతానద్విజిహ్వాన
కఖిలమార్గమునందు నభయ మగుత
యఖిలేశ్వరున కహల్యాప్రాణదాతకుఁ
ద్రిభువనంబులయంకు శుభము లగుత

గౌతమున్ని తేజము కూడుకట్టియున్న
యీ యహల్యాప్రాణములలో నెగయుచున్న
శ్రద్ధలును భక్తులును బరిస్పందములును
తండ్రి వెన్నాడి శుభములు తాక్కగాత

ఉ. నాయెదలోని నెత్తురులు నాఁగను గైరికధాతు వోయి తం
డ్రీ! యది నీ ముఖాబ్జమున నెల్లయుఁ ప్రాణముతోడఁ బెట్టెదఁ
బ్రేయపుబొట్టు దీని సవరించుచు నుంటిఁ గొసల్మలంచి నీ
మై యఖిలామరుల్ సకలమార్గములఁ బరిక్షఁ సేయఁగా

సీ. ఓ యమ్మ భూదేవి! యీ యయ్య రఘుశిశు
బడలబెట్టకు మమ్మ యడుగులందు
ఓ వాయుదేవ! రఘూద్వహు శ్రీరాము
సొక్కిపోకుండఁగఁ జూడుమయ్య

ఓసి తేజోభూగమా! సామి తేజమ్ము
బొడ్డు దీధితులను బొక్క-నీకు
ఓ యగ్ని! యీ కౌసలేయుండు పసిపాప
కడలనాల్గింటను గాచియుండు
ఓ జలాధిదేవతలార! రాజశిశువు
నీ రసాధిదేవతి చూడుఁడీ! సమస్త
రసపథంబులయందున రాపు లేక
స్వామి మిథిలేశుసథలకు సాగుచుండె

వ. అని యహల్యాదేవి శ్రీరామచంద్రుని ముఖంబున విజయతిలకం
బుంచి ముషు లెమ్మచూచుమనిక నిల్లనియె

సీ. నా ప్రేమ యిద్ద యెన్నా ళ్ళిట్టులే యుంచు
కదలిపోవయ్య రాఘవకులేంద్ర!
ఎన్నాళ్ళు తిలకంబు నిట్లె తీర్చుచునుందు
మునులు వేచెదరయ్య ముద్దుబిడ్డ
ఈ సాగనంపుట కెప్పు డంతుండదు
వహ్ని లెత్తిరిసుమీ బండ్లనైని
నా ప్రేలి యెట్టిదనాలకుంకుమ యూర
దా విదేహముల కీ వరుగవలయు

నాయనా! యచ్చటను శతానందుఁ డుండె
నీవు నా బిడ్డ వగుట వానికిని జెప్పు
నీవు నా తండ్రి వగుట వానికి వచింపు
నీవు నా దైవ మగుట వానికిని దెలుపు

మ. అలవై దేహియు శ్రీయుఁగాఁ దిరిగి పోకా వేళఁ గళ్యాణమూ
ర్తులు మీ జంటలు గౌతమాశ్రమముగాఁ ద్రోవం జనంజూడుఁ డో
శిలయూ నొక్కఁ తె వేచియుండు నిట రాజీవాక్ష! మీకోసమై
యలరుంభక్తియె వేని చీర లని మీకై గట్టపెట్టంగనై 2

క. అని పంపలేక పంపిన
మును లాలస్యంబునకును ముగ్ధులుగానై
చని రీశాన్యదిశంబడి
జనకుని యజ్ఞాయతనము చనుదెంచె నటన్

సీ. శ్రవణపేయంబుగాఁ జనుదెంచె స్వాహాన
షట్కారదీర్ఘ ముక్సంతతులును
ఘ్రాణతర్పణముగాఁ గదలివచ్చె నవాజ్య
హవిరుత్తమామేఘాళిహారలు
నేత్రాభిరామమై నిగిడిశోఁచెను సర్వ
దేశసమాగతద్విజకులంబు
సంకులం బయ్యె నెచ్చటఁ జూసి బహుశత
శకటీప్రపూర్ణయాజ్ఞికధరిత్రి
యంత గాధేయుఁడును నివిక్తాభిరాము
మైన యొకసుస్థిరంబునం బగ్గు
దించి యటు రాసికొన్నలు నంచి త్రుంచి
యెడ్లకును మేతవేయించి యెసఁగునంత

క. మునిపృషభురాక తెలిసిన
ననఁగి శతానందబుత్విగాళిపురస్థుం
డును వచ్చె జనకభూపతి
వినయము కనుగోసలంను వియ్యంబులుగా

ఆ. బుత్విగాలి దీప్తబుక్ష్యానముఖులు
బుషిమహేంద్రు నర్ఘ్యమిచ్చి పూజ
సేయ బుషియుఁ బూజసేతఁ బొంది నృపాలు
నడిగె రాజక్రతునిరాయుయములు

వ. అంత రాజు కృతాంజలియై యెల్ల బుషులను బరిచారికానీతాసనం
బుల సుఖనివిష్టులం గావించి ౧౨

క. నీ వమ్మలనే యనుజ్ఞము
ధారుణిపాలనంతయొనరించు ప్రభు వగుదేఁ
జేసితలు నిలిచి రిమ్మట
నీ వమ్మలచేఁ దలించె నే నా జనువే

వ. ఓయ ర్ష్య మునిదేవ! యజ్ఞంబునఁ బంక్షిండనదినంబు శేషహోమ మాచ సుత్యాహోమంబున దేవతలం జూతుపుగాని యని మఱల నండలించి

శా. శ్రీ నక్షత్రలమందు డిగినగతిం జెల్వొంది గాధోరసుం
డావిష్కారిమ వంచియున్న ధరణీనాకావనస్ఫూర్తిమ
ద్దీవాబాహుముఖాభిరాముఁడు దరశ్రీస్మేరరేఖాజగ
ద్భావాకర్షణశీలుఁ డీ పటువు శోభారాశి యెవ్వండయా?

శా. సోధిత్రాక్షజగన్నిరాకరణమా సోమొప్పఁ తూణీరముల్
గోధాత్రాణము ఖడ్గముం ధనువుఁ గైకొంచునిఁ రాజన్యవం
శాధార బగు మూర్తిఁ జెప్పెదను మోమందంబు దర్పంబునుఁ
గాధేయా! రఘువంశభూపతుల ప్రాగల్భ్యంబు సూచించెడుఁ

వ. ఈ పిన్న వాఁ డన్నిపీఠుల నస్న గారిం బోలియుండెఁ; వీరెవ్వ రన్న గాధేయుండు

శా. వీరా! వీరు విదేహరాజ! మిథిలాసంరక్షణశీలా! యాజ్ఞవ
ల్క్యసూక్ష్మోజ్వలశిష్యశ్రేష్ఠులఁ ప్రభాస్వాన్! సీరధ్వజా!
ఈ రాజన్యకుమారులుఁ దొరకినా రెచోటనో నాకు నా
తోరా నే నొకచోట వెన్దిరిగి చూతుఁ వీరు గన్పించినఁ

చ. అపు డొక యజ్ఞపీఠిపతుఁడనై సవనిష్ణుకృద్గ్రులైన కౌ
ణపులయు బాహ్ యెక్కుడుమునఁ గొనిపోవుము నుంటి వీరి; మా
ర్గపుఁబెడుగయ్యె నంత నొకరాతుసి; తాటక దానిపేరు; నీ
నృపసుతుఁ డొక్కబాణమున నేసిన రాతుసి చచ్చె భూమిపా!

వ. అనినఁ దాటకోపద్రవం బెఱింగిన సభలోని ఋషులందఱు వాశ్చర్యపోయిరి; అంత గాధేయుండు ౨౦

ఉ. నీచులు దైత్యులిద్దఱయి నించిన మాంసముగా సుబాహుమా
రీచులు పంక్తికంధరుని ప్రేరణచేతను నాదయజ్ఞ మా
హా! చెడుచుండినన్ ప్రభువులై చనుదెంచిన వీర లిద్దఱిన్
గాచిరి యాఱురాత్రులునుగాను బవళ్ళునుగాను దండ్రులై

గీ. ఆ సుబాహుని నాగ్నేయమైన విశిఖ
దాహమున మింట మింటనే తగులఁబెట్టి
నే పృషత్కంబు మారీసు నెగురఁగొట్టి
నాతఁ డేమయ్యె నీ వఱి కయిపులేదు

గీ. ఒకఁ డాయె నేమొ స్త్రీయై
చకితాక్షులమైన మాఁగఁ జొక్కట్టుగ నా
యుక యీవనిం బలిష్ఠం
సకి! స్వభు! వైకుంఠ! యనుచు సన్నుతిపట్టెన్

వ. అంత నిచ్చటికి వచ్చితి మనిన సభయంతయు నాశ్చర్యంబును సంభ్రాంతియుఁగా జనకభ్రోహితుండయిన శతానందుండు వించు వింయ లేచి లేచి

శా. ఏమీ! యస్మ్మ శిలాతపస్వినియుఁ దా నీనుట్టి కా ల్దానిన
శ్రీమన్నోహనమానుషాకృతిని దాల్చెఁ జెప్పవే గధసూ
తీ! మా తండ్రియు రాముచంద్రుఁ డితఁ డౌనే రాఘవుం డేమి నో
మో! మాయన్మ యహల్య యిప్పటికి నోపున్ శాపనిష్కారమై

ఉ. అది యటులయ్యెనేఁ దశరథాత్మజనాథులబిడ్డ లీ పృథుల్
సదయుల తండ్రిగౌతముల శాపము నిష్కృతి యట్లు లౌటచేఁ
బొదలఁగఁ దల్లికిఁ నికటభూమిఁ బురోధసుఁ డౌచునుంట సు
మ్మిది మిథిలేశు కొద్ద నిది మీ కృపసూ! కుశవంశభూషణా!

ఉ. త్రోవను గాంచుచే మదిని దోఁచెను నా కది యేల చెప్పఁగా
దేవరహస్య మంచు మును తిన్నగ రామునివద్ద కేగి యూ
నీనకొ యయ్య! యీ యడుగు నీదకొ? యీచిరునవ్వు నీదకో?
నా వలనుం గనుంగొనవె! నా హృదయాంతరరత్నదీపికా! ౨౭

వ. అనుచు నఖశిఖాపర్యంతము రామచంద్రునిఁ దాఁకుచున్న కన్ను
లతో శతానందుం జేసెఁ యేమో యడుగుచుండినంత రామ
చంద్రశతానందు లిద్దఱుఁ బరస్పరస్నిహ్యమాణులై నంత జనకుండు

చ. అగురఘుశేఖరోగ్రనుగు నాకృతి యిద్దఱయందుఁ దగుం
దగుఁ బటుధోరమందమగు దర్పము చేసినచేత యద్భుతం
బొగి సకలంబునం దొదిగియున్నది వీరును యజ్ఞదర్శనా
నుగులయి రాక యీ క్రతువుకుఁ ఫలవంతము నేఁ గృతార్థుఁడఁ

చ. దశరథరాజు నాకు నరుదారఁగ మిత్రము వాని యింతలో
శిశువులఁగాంచి నా మనసు జెందెడు మోదముఁ జెప్పఁజాల నో
కుశికసుతా! యనుంగుకొడుకుం గన నా పతి దైన నొవ్వుగా
ని శతగుణంబుగా ఫలము నెక్కొనఁ గె; జన్నము నేను జూచితిఁ

వ. వీరి నాముధేయంబు లెట్టివనిన గాధేయుండు పెద్దవాఁడు రామ
చంద్రుండు పిన్నవాఁడు లక్ష్మణుఁడు డని చెప్పి రామచందుఁడు
కౌసల్యాసుతుఁడు లక్ష్మణుఁడు సౌమిత్రి యనెనంత రామచందుఁడు
లక్ష్మణునికంటెఁ బెద్దవాఁడు కైకేయీనందనుఁడు భరతుండును
లక్ష్మణునితోడి కవల శత్రుఘ్నుండును గలరు; మేము నలువుర
మున్నశమ్మిల మనిన

క. అలాగటోయి తండ్రీ!
యేలాగూ? దశరథునకు నీ నలుగు రటే!
నాలుగుతునుకలు నీదగు
నాలాపమె మిత్రు విన్నయటులై యొప్పెఁ

వ. అని రాములక్ష్మణులను జేరఁదీసి రామచంద్రునిమూర్ధంబు
మూర్కొని సంత శతానందుండు గాధేయుని రామచంద్రునిం
గనుంగొంచు విషాదానుదవాకై-

గీ. ఓయి మునిలోకశార్దూల! యోయి గాధి
తనయ! యో బాలకాకుత్స్థ! దశరథాత్మ
జాత! యో కౌశికా! యోయి సత్తపోని
ధాన! యో రామచంద్ర! యో తరణికులుఁడ!

ఉ. అర్ఘ్యమొసంగెనా జనని యాకృతిఁ బొంది మహాశిలాతపో
దైర్ఘ్యము మాని పాద్యమును దాను నొసంగెనా? రామచంద్ర! నీ
కర్ఘ్యము పాద్య మిచ్చె నఁటె? యమ్మ తపోనిధి యా శిలాతపో
దైర్ఘ్యము వేయియేండ్లఁ గరుదాఁచఁగ మానె నఁటే కృపామతీ!

క. విధి చెడ్డదోయి రఘుకుల
పృథుకా! యది చినతిదాఁక వెడలించవలెఁ
బృథుతరము మహాతేజము
విధురము దురనుష్ఠితంబు విధిచేఁ గదా!

మ. ఇది యేనాఁటికి నేమగుఁ దెలియ దోయీ రామ! యేన్నేండ్లుగా
బ్రకుకో యున్నిసగుల్ నెలల్ దినములిప్తల్ లిప్త రక్షింపఁగాఁ
దుది నీ జీవిత మెల్ల శ్రేష్ఠమగు; లేదో యొక్క-విఘ్నంబుచే
నిది పాపంబున నంటి యల్లి యగు స్వామీ! యెల్ల కాలానకుఁ

మ. అరి కృచ్ఛంబు తప బుత్సృష్టకు కేలా నచ్చు నిర్విఘ్నమై
యదియుఁ వచ్చునో రామచంద్ర! విధిచే నా రీతి నుద్దిష్టమై
పొదలుఁ గాధితనూజుఁ డీ ప్రభువు సంభూతోగ్రతేజోమహా
స్పదమై యొప్పు నటన్న నవ్విధియనుష్ఠానంబు పుష్పించుటే

ఆ. అనిన గాధిసూతి యూనా శతానంద!
గౌతమా! బలిష్ఠగతియు విధియ
యదియు ననుమతింప కగునె రాజర్షియు
నయిన బ్రహ్మఋషియు నగుట యనునె?

క. అనిన శతానందుండును
మునినాథా! యుష్మ రామమూర్తింగని యే
మనినదిఁ? తనభాగ్యము నే
మనినది? ప్రభుఁగూర్చి యేమి యనినది చెపుమా!

శా. వ్యోమజ్యోతిరుదారమండలసభాపుష్పంబు నాకాఁడి యో
స్వామీ! స్వానుని రామభద్రుఁగని పూజాసత్కృతుల్ చేసెనా?
స్వామిత్ మత్పితృపాదులఁ రఘుకులస్కంధుండు మూర్ధంబు తఁ
చ్ఛీమత్పాదములందు నుంచి వినయశ్రీ లొప్ప నున్నించెనా? ౭౧

శా. ప్రత్నాఖండలరత్న మోహనతనూ ప్రౌఢ ఘ్నటాసంతతుల్
నూత్నాంభోధరరమ్య రాఘవుల కాంతుల్ పందిరుల్ కట్టినా?
ప్రత్నాంశుల్ విరిజిమ్మి మేలొకను తప్రహ్లాన్న మై సర్వముల్
యత్నంబుల్ రఘురాముఁడే యతిథిగా నై యాశ్రమం బందుగన్

వ. అనిన శతానందునితో గాధేయుం డిట్లనియె

క. మునినాథ! యచటఁ దపములు
మునుజను వెలుఁగైన గౌతముండు జననియుఁ
బునరుద్దీపితతేజ
స్సనాథబంధురతపోవిశాలయుఁ గారే!

గీ. అచట నున్నది స్మృతికర్తలైన గౌత
ములును జన్నది శాపవిమోచనోగ్ర
తేజు లగు రాఘవులును నాతిథ్యవిధన
వర్ణనము సేయుటకును నెవండ నేను?

మ. కను లున్నం జెవు లున్న నచ్చటవిధుల్ కన్నఁ గథల్ విన్న నే
తనుతో పూతము కాదుగా? నే జనువో కృత్స్నాంబైన సృష్టిప్రభా
ఖని పున్నెంబులు ద్రవ్వకోదు? కనులం గన్నీరు మున్నీరుగా
దనువుల్ దర్భలమోళ్ళుగా బులకరింతల్ గల్గె మీ యింటిలో

వ. అనిన శ్రీరామచంద్రుం డిట్లనియె

ఉ. నే నొక రాజబాలకుఁడ నీవును జూచిన మానిరాజు వ
య్యా! నిను నన్నగా రనిన నా జనసిప్రదమూ నహల్యలుం
గాని యొకింత బాధ్యుఁడను గాను సుమీ మఱి నేను; నన్నుఁ గ
న్నానని యామె యామెఁ గనినా నని నేనును నెంత న్యాయమో!

గీ. నా నిశిత నిర్దశే యుంచినారు విజయ
తిలకము లయోధ్యలో బయల్దేరు వేళ
నమ్మ కౌసల్యయును; గౌతమాశ్రమమున
నమ్మ కన్నఁ బ్రేముడి నహల్యయును నాకు

క. అని యానందాశ్రువు లొలి
కిన రాఘవుఁ గౌఁగిలించి కేకాగుంజ
ద్ధ్వనినీలకంఠపింఛ
మ్మున వెలుఁగులు చిమ్మి లోచనాంశులు గాఁగన్

గీ. రామ! రఘురామ! దశరథరామ! యో య
యోధ్యరామ! జానకిరామ! యోయితండ్రి!
యసురసంహారరామ! పట్టాభిరామ!
రామ! రఘురామ! రామ! శ్రీరామచంద్ర!

క. ఈ వెంటనివాఁడ వౌదువో?
యీ విశ్వమునకు నీవు యేలా నిన్నుం
దా వెంటఁదెచ్చు రాఘవ!
యీ విశ్వమ్రుచ్చుఁ జెవనో యెఱుఁగుదు వటవే?

క. ఈ కౌశికుం గొనఁగుమను
గాకుత్థ్సా! బ్రహ్మమయులుగా నిఁక డిటుఁగా
లోకములు సృష్టి సేయుదు
రాకసమున గోళకంబు లవి యిదయింపన్

క. మలుబహ్వా బహ్వా యనుటయె
తెలియదు లోకంబునకు ధృతి వి మని యీ
వెలుఁగు వెలిగించెనో తప
మలవహ్నులు ప్రజ్వలించి మూల్లోకములన్

క. నీ కన్న ధన్యతరుఁడుఁ
గాకుత్థ్సా! లేఁడు; గోప్తగా గాధిసుతుం
డే కాచుచుంట నిన్నును
నీ కన్న మహోవిధాత నెటి నుండఁ డయా!

క. ఈయన కథఁ జెప్పెద విను
మీయన తొలినాళ్ళ రాజ లెను బహుదీ
ప్తాయుతవర్షమ్ములు ధ
ర్మాయతమతి నేలి యేలి యీ యేలుతటికిన్

ఉ. ఊహ యొకండు కల్గి ధగ నుండిన సర్వపురీనృపాలసం
దోహము సర్వపర్వతనదుల్ మునులాశ్రమముల్ గసంగ న
క్షౌహిణి సేనఁ గూర్చి చనుచుండి చరించె ననుస్తధాత్రీ బూ
జాహరులై నృపాలకులు సన్మనులుఁ దను గౌరవింపఁగాఁ

వ. ఇట్లు పోవుచుఁ బోవుచు నొక్కనాఁడు

సీ. తరులచే దేవకిన్నర సిద్ధచారణ
దానవయక్షసంతతి భుజంగ
దరులచే సముదదంతానళిమృగరాజ
హరిణశార్దూల సాహ్యదీప్తి
సిరులచే బ్రహ్మఋషిప్రతిదశర్షి ప
ర్ణానిలవారిధక్షౌగ్రశైక్ష
గురులచే జపహోమనిగమహృషీకసం
యమనదీక్షోన్నతిహగులచేతఁ

బుష్పితానేకవృక్షసంభూత మధుర
వాసనాకృత భ్రమణతత్పరముచేత
మహితమైన వశిష్ఠాశ్రమమ్మునుఁ జేరి
బ్రహ్మసూమని దర్శించెఁ బ్రార్థింపుండు

క. కని బ్రహ్మలోకమందున
వనజోద్భవు పాదములను వాసవుఁ డెలఁతన్
మునిపాదమ్ములు వ్రాలినఁ
గని యమ్మునిపతియుఁ బ్రీతి గాధేయునకున్

ఉ. స్వాగతమంచు నాసన మొసంగి ఫలంబులు వేళ్ళు నిచ్చి య
భ్యాగతపూజ సల్పి సుఖమా నృపాలక! భృత్యకోటి ని
న్నే గణుతింతురే కదవె? యీవు బలంబును గోశమున్ యథా
యోగముగాఁగఁ జూతువుగదోయి! సపత్నుల గెల్తువే! యనన్

ఉ. ఆ యమృతాదరమ్మునకు నంజలిఁ గైకొని చిత్తమంచు గా
ధేయుఁడు త్వాదృశుల్ ఋషులు తెచ్చిన దివ్యతపఃఫలంబుగా
నా యెడ నన్నియున్ సుఖసనాథము లంచన నిద్దఱున్ సభా
ర్యాయుతులై పరస్పరముదావహసాధుకథావచస్కులై

గీ. కొంతసే పున్నయంతన యోణిపతికిఁ
బరమసుప్రీతుఁ డైనట్టి బ్రహ్మకొడుకు
నోయి యోయి విశ్వామిత్ర! యోయి నేన
యీ బలంబున నాతిథ్య మేర్పరింతు

క. ఈ నీ వతిథిశ్రేష్ఠుఁడ
వీ నీకును నిదుసేన కే నాతిథ్య
శ్రీ నెఱపుము నుండు మనఁ
దానును గాధేయుఁ డిడియుఁ దగునటవె ప్రభూ!

ఉ. ఎచ్చటిసైన్య మొక్కఁడును నిద్దఱునా? యది యంతమంది నీ
విచ్చిన కందమూలములె యెంతకునైన నను బాలుఁ గాదటం
చచ్చముగాఁగ భోజన మటం చిడెదేనియు నాశ్రిమంబునం
బచ్చనియాపనుఁ మిగులుపాటికి రా దనఁగా వశిష్ఠులఁ

క. నగి కాదు కాద యుండు మ
న గాధిసుతుఁడును నది యవినయ మగునేమో
తగ దంచు నొప్పికొనియెను
భగవంతుండైన మునియుఁ బ్రహ్మన్నుండై

సీ. ఓయమ్మ కల్మాషి! నా యగ్నిహోత్రార్థ
హవ్యసంపాదనీ! యరుగుదేవె!
యని పిల్వ నంతలో నాశ్రిమసంకల్ప
ధేనువు తా నరుదెంచె శబళ;
ఓయమ్మ శబళ! గాధేయుండు కుశనాభు
పేత్రుండు నాత్మభూపుత్రుఁ డైన
కుశనివంగడములో నిసుగు పచ్చెను వాని
సైన్యంబునకుఁ దృప్తి సంఘటిల్ల

లేహ్యచోష్యపానీయపాళియు రసాన్న
సమితి సతాఁ-రసంతతి సంతఁపు
మమ్మ! నాయందు నీకుఁ గలట్టిపేమ
కనుగుణంబుగ నా కోర్కి-కనుగుణముగ

గీ. అని వశిష్ఠులు చెప్పిన యంతలోఁ
గామధేనువు పొదుగు పాలార్చి కారి
పడెలు పడెలుగఁ గట్టిన పడియ పసిమ
కుల్య కుల్యగ జాతిన పుల్య కుల్య

క. ఒక్కటి యన్నపురాశి మ
ఱొక్కటి భక్ష్యములరాసి యొక్కటి సూపం
బొక్కం డిడుచు సాపగ
యొక్కఁడు దధికుల్య సుధనమోజ్జ్వల యొక్కఁడై

క. ఒకపడియ పిఱికి గుడమై
యొకసగముకు పాడబంబు లం నగమైనఁ
జకితులు విశ్వామిత్రుని
సకలచమువు మృష్టభుక్తి సంతర్పింతులే

వ. సాంతఃపురుఁడు సభాస్థ్ర పురోహితుఁడు సామాత్యుండు విశ్వా
మిత్రుండు మృష్టాన్నస్థాలీపుఁడై వశిష్ఠునిఁగాంచి భగవంతుఁడా!
నీ పూజచేతఁ బూజితుండ నైతిఁగాని

ఆ. శబళ శబళగాదు సద్రత్నమగు గద!
రాజుగాని యెంగు రత్నఁ బరి
యొక్క వేయియాల నొసఁగెదఁ గైకొని
ప్రభువ! నా కొసంగవలయు శబళ

వ. అనిన వశిష్ఠుండు వేయికాదు పదివేలుకాదు వందవేలుకాదు; నా
యెత్తు బంగారముఁ బోసినను శబళ నీయను; శబళ నన్ను వదలి
పోవునది కాదు; ఇది నాకు సౌఖ్యంబు; ఇది నాకుఁ గవ్యంబు;
ఇది నాకుఁ బాణయాత్ర; అగ్నిహోత్రబలిహోమంబులు స్వాహా
కారవషట్కారంబులు నిష్టాపూర్తంబులు సర్వంబును నాకు శబళ

ఆ. ఆత్మవంతునకును యశస్సులు కల్మాషి
త్యాజ్యకాదు నాకు ధాత్రీశ!
యామె నన్ను వీడ దామిను నే వీడ
నామె నాకు నేను నామె కింతె

న. ఆమెను నేను బరిత్యజింపవి కెన్నేని గారణంబులు గల వస

సీ. బంగారపునడుముపట్టులు బగరు
మెడపట్టెడలు రగి మేల్మిహారాన్న
పూజలయంకుశెమ్ములతోడి పగనాల్లు
వెలయేన్గుల కీయవే! యటంచు
నడిగె భూపతి; యాయ ననె మాని; దేశా
ధిపులైన వేయివందలు హాయములు
రంగురంగుల గోవులం గోటి యిచ్చెద
శబళ నిప్పింపవే! సాధుమూర్తి'
యనియె; నీ యిచ్చవచ్చిన యన్నిమణులు
హేమముం గొమ్ము శబళ నా కీవె! యనియె
మా కిదియ దర్మ మిది పూర్ణ మాస మిదియె
యజ్ఞములు విద్య; కాదు కాదనియె మాని

గీ. పూని యేరీతి నొప్పింప రాని మాని
నడుగునది యేమి? యను గాధికొడుకు నాజ్ఞ
బంట్లు ధేనురత్నము మెడపలుపుతోడ
లాగి తోలిన శబళ తోలంగ జూచి

ఉ. నన్ను మహాత్ముడైన మునినాథుడు వీరికి దోలిపెట్టునా?
యెన్నడు నన్ను బాయని మునీంద్రుడు నేటికి బాయునన్నునా? నీ
యన్నటి కైనదాన్ని నవాగసురాలని భక్తురాలి నా
నన్ను తమూర్తి యేల విడజాలు నటంచును దుఃఖమూర్తియై

ఆ. ముట్టెయెత్తి డుస్సిపోజేసి శృంగముల్
వంచి మెడను దుసికిలించి పలుపు
వెనుకగాళ్ల జిమ్మి మునుగొమ్ములం గ్రుమ్మి
భృత్యకోటి శబళ యెగచి చిమ్మి

క. ఎగబడి మునికడకుం జని
యగడున గర్జించుకొంచు నంభోదముగా
భగవంతుముందు నిలచుచు
భగవంతుడ! నన్ను నీవు వదలితె? చెప్పుమా! 50

గీ. క్షితిపతిజనమ్ము లేల లాగెదరు నన్ను
నేల తోలెద రని నంతి ముషియుఁ దల్లి!
యేల వదలెద నన్నమ్మ! నన్నేను దోష
రహిత నానందమూర్తిని విహితసేవ

గీ. వికృతుఁడో గాజు నిన్నుఁ దోలికొనిపోవు
నాతఁ డక్షోహిణీపూర్ణుఁ డధికబలుఁడు
క్షత్రియుఁడు; దుర్బలుండను తెఱ్ఱిసురుండ
నేను; నే నేమి సేయుదు నే? యనంగ

గీ. ఏమి యేమి? క్షత్త్రియబల మెక్కు వగునె?
బ్రహ్మబలము తక్కు వగునె యిభవ! గాధి
సుతుఁడు వీర్యవంతుఁడె యగుసువ్వె; నీదు
తేజము గురాసదంబు గాదే మహాత్మ!

ఉ. చాలును నీదు బ్రహ్మబలసంభృత నన్నియమింపు మింతలో
నోలి నృపాలుసైన్య మొకయొడ్డును బట్టఁగఁజూతు నన్నుఁ జ
ల్లీ! లలితంపుమూర్తి! సృజియింపవె శత్రుచమూనిబర్హణో
ద్వేలరుజాప్రతాన మని సెట్టిన యీ ముషియాస వెంబడిన్

విశ్వదేవి.

అంభారావోత్పృష్టంబులై పల్లవోగ్రో
జ్జృంభస్ఫుల్ సైన్యంబుల్ భూకీణంబు లంతన్
భుంభుంధ్వానంబు ల్గాఁ బుట్టెఁ ధరాభృ
ద్దంభీకానీకంబుఁ విభూతంబు చేసెఁ

క. తనకనులముందుఁ దనదగు
ననీకినియు నాశమైన నస్త్రంబులతో
ననిచిన తనువులఁ బొప్పవ
మనీకమును గాధిసూతి హరియించె నడిన్

ఆ. కుపితశబళ రోమకూపంబు లంటండి
యవనశకులకోట్లు నాహరించె
ఘోరముఖుల దీర్ఘ ఘోరాసిహస్తులఁ
గన కేసరాభకాంతితనుల

కవిసుమవిచిత్రము

శకయవనాటుల్ సకలధరిత్రి
వికటగతిం ద్రెవ్విన నరపాలుం
డకుటిలబుద్ధిం హతులను జేసెం
శకచమువుల్ భాస్వరశరవహ్నిం

క. తల్లీ! యని పిలిచెను ముని
తల్లీలావహూతి వెంట ధైనుక సుభా
కల్లోలరవము వెలువడెం
గల్లోలారవము వెంటఁ గాంభోజులునున్.

సీ. పొదుగువెంబడిఁ బల్లవులు శస్త్రపాణులు
యోనిసకృత్తులనుండి యవన
శకులును రోమాంధ్రసంభూతులై మ్లేచ్ఛు
లును మహాహీతులున్న [illegible]
లావిగ్భవించిన నాశ్వను [illegible]
న్వముగ విశ్వామిత్రు నస్త్రు [illegible]
నందఱు ముడిసిరి యంతఁ గౌశికుఁడనూ
ద్భవులు కుర్వాగులు నందియుండి
బ్రహ్మయోని మొనై పైకి నేగి నిశి
తాసిఖడ్గబాణహస్తు లగుచు
నాఫమొనై యంత నవ్వె వశిష్ఠుండు
ప్రౌఢబాణకరుల వారిఁ జూచి

క. చిద్రుపలు చిద్రుపలు గానై
యద్రువగ హాసంబు చల్లనగు వహ్నులుగా
నెద్రిచిన నృపసంతానము
విద్రుపలుగాఁ జల్ల బూది వెలిపోవులుగాఁ

ఆ. బూదియైన కొడుకుమొత్తంబు గాంచి వ
శిష్ఠు నెగువ సాహసింపలేక
దృప్తి సన్నగిలిన తెఱఁగులు విరిగిన
పటీ యగుచుఁ బెనుశ్రపానిరూఢి

వ. అవధిలేని ప్రళయానకుఁ దూలిపోయిన పంచకళ్యాణివలెఁ జెట్టు
మొదటఁ బీటవెట్టి కూర్చున్న శలలీభోగిభూతంబులవీసరవోయిన
సింహంబువోలె నిర్వేదంబుఁ బొంది మతిలిపోయి

చ. మిగిలిన యొక్కపుత్త్రునిని మేదిని నేలఁగఁ జెప్పి యుష్ణ
న్నగసురరాజికన్నరసనాథము మంచుమలం దపస్సు ప
న్నగధరుఁగూర్చి చేయఁగ ననంతసమాధి వృషభధ్వజుఁడు తా
నుగఁ జనుదెంచి కౌశిక! కనుల్ తెరు మేమి మనోరథం బనఁ

మ. అనినఁ గాధిసుతుండు నాకుఁ బ్రభువా! సాంగంబు సోపాంగముఁ
వినమత్సర్వరహస్యయుక్తము ధనుర్వేదంబు నిప్పింపవే!
నను దేవేశ్వరయజ్ఞరాడ్దనుజగంధర్వప్రభల్ చేరఁగాఁ
గనవే! యన్న వృషధ్వజుం డరిగె వేడ్కం జీర్చి కైలాసమున్

గీ. పో వశిష్ఠునిపని యయిపోయె నంచుఁ
బరువు లిడు చేఁగె నాశ్రమపాతమునకుఁ
దత్పయుక్తాస్త్రములచేత దగ్ధుఁడయ్యె
నంతలో బ్రహ్మఋషి వశిష్ఠశిష్యు

ఆ. అమ్మునీంద్రుసి మతుల నమ్మి జోడించులో
నెచటివాఁగ లచట నిల్ల ఋషులు
కాలికొలఁది పాతి గన్నోలుగానైన
పల్లె యెల్లఁ జవిటిపట్టి యయ్యె

సవసందిని.

కనుమూసి కన్నెఱుఁగులో నదు వశిష్ఠుం
డన భీతిలేదు పదఁడా! యనుచు గాధే
యుని నీవు లేవు కుటిలా! యుదరుపాటా?
మునిపల్లె మంట నిడె దో ములుచ! యంచుఁ

చ. తన యమదండసన్నిభ ముదగ్రలయాగ్నినిభంబు దండమున్
గొని పయి కెత్తెఁ గౌశికుఁడుఁ గోపమునఁ నిలుమంచు బిట్టు నా
ర్చిన ముని నిల్చినాఁడనుర నీ! కుటిలోద్ధత! ఋత్విబంధు! నీ
ఘనమగు నస్త్రగర్వమును గాల్చెదరా! యసిగర్వదూషియ! ఁ

క. ఓ కార! బ్రహ్మబలమును
నీ గుధిరాపాన రాజ నిర్వీర్య బల
పాగంధ మంత సేయుదు
రా! ర మ్మన; రాజు విడిచె నాగ్నేయంబుల్

సీ. అది సాగరంబునం దంబుబిందువులోలె
వెస బ్రహ్మదండనిపీతమయ్యెఁ
దెఱపిలేకుండ గాధిసుతుండు వారుణం
బును రౌద్రమును సైంద్రమును నిమీళ
మును మానవంబును మోహనంబును బాప
పతము గాంధర్వంబు స్వాపనంబు
సరగ జృంభణమును సంతాపనవిలాప
నములు మాదనశోషణములు దార

ణంబు వజ్రము బ్రహ్మపాశంబు కాల
వరుణపాశముల్ పై నాకశరమా లేయ
నడచె దండంబు శుష్కంబు నార్ద్ర మన్న
రెండు పిడుగు లేయంగ వారించెఁ గట్టి

సీ. విస్మయకోపభావితనేత్రుఁ డౌచు స
శ్వాసితుఁ డంతఁ బైశాచమైన
యస్త్రంబుఁ గాంచదండాస్త్రములు విష్ణుచ
క్రంబును ధర్మచక్రంబుఁ గాల
చక్రము వాయవ్యశరమును మథనంబు
హయశిరశ్శక్తి ద్వయమును ముసల
కంకాళయుగ్మంబుఁ గాలాస్త్ర మైద్యాస్థ
రతిశూలములు ఘోరమగు కింక

ణంబుఁ గాపాలమును బ్రయోగంబుచేసె
మానిదండంబు నా యెల్లవాని మిగిఁగె
నోయి శ్రీరామచంద్ర! మహోవిధాన!
సర్వకార్ముకవిద్యాపరిశ్రమా స్త్ర!

క. అంతట సర్వాస్త్రంబులు
శాంతించిన గాధిసూతి చండారుణుడే
తాంతుడు బ్రహ్మాస్త్రము హా
స్తాంతమునం బూనె లోక మల్లాడె శిరమా!

శ్రుతవిలంబితము.

సురలు దేవఋషుల్ పరివేష్టిత
స్ఫురణ నట్టిము సోలిరి భీతులై
తొరఁగి గాధిసుతుఁ డమును నస్త్రమున్
బరగఁ జేసెఁ గృపాళుమునీంద్రుపై

చ. చిటచిట బ్రహ్మదండము గ్రసించెను దానిని నెల్ల యస్త్రముల్
మొఱఁగియు దేనికిఁ వికృతిఁ బొందని స్వామి వశిష్ఠుఁ డంతలో
నెఱకులు కుబ్బిన్నల్లు హరణించె సముద్ధతరోమకూపముల్
గఱగఱ నుంబలై యెఱుపుగ్రిమ్మిన రౌద్రిమనోజ్ఞమూర్తియై

గీ. బ్రహ్మపుత్త్రునిచేతిలో బ్రహ్మదండ
ముగ్రకాలానలజ్వాల లుమియఁ జొచ్చె
నంతటిమహాగ్నియును బ్రాహ్మమైన తేజ
మంసు నిగిరించెను వశిష్ఠు డధికశక్తి

ఆ. ఒండు విఱిగి నీర మొగిఁ దేరుకొన్నట్లు
సాధుమూని సుపశమ్మునఁ డయ్యె
సర్వఋషులు సేయు సంస్తోత్రములచేఁ
బరమమైన తనతపమ్ముచేత

ఉ. ఏర్పెడు కోపవహ్నికల నెల్లఁ గుదించి వశిష్ఠుఁ డంతలోఁ
దీర్చిన శాంతియై యరుగ దిమ్మయి కౌశికుఁ డంతనంత బె
ల్లార్చిన శ్వాసమై బళియురా! నిఖలాస్త్రము లొక్కటొక్కటై
తీర్చిన బ్రహ్మదండము నెదిర్పెడిపాటికి రావె యంచునుఁ

సీ. ఛీ! క్షత్రియబలంబు ఛీ! క్షత్రియబలంబు
నస్త్రబలంబు ఛీ! యస్త్రబలము
బల మన్న చో బ్రహ్మబలమే బలం బగు
బల మన్న చో బ్రహ్మపలమె దలము

నేను నింతటఁ బ్రసన్నేంద్రియ మానసుం
డై మహోగ్రతపంబు నాచరింతు
నదియ యొక్కండు బ్రహ్మల్వ్కారణ మని
యింతచేసియుఁ గోప మేల రాదో
యీ వశిష్ఠున కేను నిట్లు తపస్సు
చేసి కోసమ్మో దెప్పింతుఁ జనరిదాఁక
నీ వశిష్ఠున కని బ్రహ్మఋషిఁ జేయుదు
నందునను బద్ధవైరుఁడై యరిగె రాను!

క. అనిన శ్రీరామచంద్రుండు మనసునందు
నాకును వశిష్ఠబ్రహ్మర్షండంబు రక్ష
నాకు గాధేయు నస్త్రసంతతులు రక్ష
యనుకొని యనంతరం బేమి యుంచు నడిగె

వ. అంత శతానందుం డిట్లు చెప్పె; విశ్వామిత్రుండు దక్షిణదిశ కేగి ఘోరతపసు చేసె; అప్పు డాయనకు హవిష్యందుఁడు మధుష్యందుఁడు దృఢనేత్రుఁడు మహారథుఁడు ననుపుత్త్రికులు సత్యధర్మపరాయణులు కలిగిరి; అంత నొకవేయియేండ్లయిన బ్రహ్మవచ్చి నీవు రాజర్షివైతి వని చెప్పి యంతర్హితుం డయిన

శా. విశ్వామిత్రుఁడు నాత్మలోఁ గుమిలి యీ వేయేండ్లు రాజర్షికా
శేష్టత్వప్రతపంబు సేయు టని లజ్జాబుద్ధి గాధవ్రితుం
డై శ్వాసంబు బిగించి నిశ్చలుఁడు నై యబ్భక్షుఁడై లీనవ
హ్నిశ్వత్థాకృతియై నిరూఢశతవర్షీభూతుఁడై యుండఁగన్

ఉ. వాలికమాటలుఁ బెటుకునట్టిమోపులు జిట్టి జుత్తు లో
వాలిన తెప్పతెట్టనిసెరల్ గనుదమ్ములు కప్ప మైజిగుల్
పీలిక గోచుపాతలును వెన్క నెదో యొక రాజలక్షణం
బై లులితాక్షముల్ గిరిగిరై చని గోసఁగి వచ్చి యొక్కఁడై

క. మానిసాదంబులఁ వాఁడి మాసుకీన!
నన్నుఁ జేట్లవే యన్నఁ గన్నగొసలఁ
గరుణ తోఁచుకాడ లెమ్మని గాధసూతి
నిభృతనేత్రంబులఁ నిదానించి చూచి

క. నీవు త్రిశంకుఁడవాఁ మతి
యీ వేసం బేమి యన్న; నిటువచ్చెఁ బ్రభూ!
నా వెనుకటి రాచఠీవిపు
శీవియు సగ్వంబు డీల్వఁ జెఁ గరుణాబ్ధీ!

గీ. కులగురువు నేఁగఁ బత్ను స్త్రీకులయుఁ జేత
నిట్టులైతిని నొక దీప్త మిష్టిఁ జేసి
బొందితో స్వర్గమునకును బోవ నల్ల
యిష్టి మీరునుఁగాని చేయింపుఁ డంటి

గీ. దానిఫలమునఁ బులక్రసుఁ డైన నేను
మున్నన్నత మాడినదలేదు ముందు నాఁడఁ
బోవునది లేదు వేఁగ్రతువులు పొనర్చి
తర్పితులఁ జేసితిని దేవతలను మున్ను

చ. ప్రజలను క్షత్రధర్మపరిరంజితులుం బొనరించితిఁ మహా
యజనములఁ సుపర్వులకు నన్నము పెట్టితి భక్తితో గురు
వ్రజమున సేవఁ జేసితిని వచ్చిన దీ ఫల మో మునీంద్ర! యో
యజనము బొందిపోడఁ జనసౌ సురలోకమునీ దాని గోరఁగఁ

క. ఎవరసు జన్నములంబడి
తవిలిన కోర్కులఫలంబు దార్చికొనసు నా
యవినయము కాక యనినఁ
వివృతాస్యుఁడు మౌని చెప్పు విస్మృతి ననిసన్

వ. త్రిశంకుం డిట్లనియె

మ. ప్రభు! నే నేగి వశిష్ఠులందు సశేరస్వర్గ వాంఛాఫల
ప్రథవంబై సవయాజకత్వ మొనరింపంగోర నన్ దోలె నా
ప్రభు వీ కోర్కి యయుక్తమంచు గురుపు త్రశ్రేణి వాంఛించితిఁ
బ్రభులోకమ్మును జేర మానుషపుమూర్తిఁ యజ్ఞ కార్యార్థినై

క. లజ్జావనతాంగుఁడనై
హృజ్జాతవిరాక్తిపరిహీనాత్ముఁడనై
తజ్జాతుల పాదంబులు
మజ్జనముగ బొప్పనారి మన్నించి ప్రభుల్ ౧౩౨

గీ. గురునితరువాత మీరలు గురుని యంత
వారు పొమ్మని తోచెదీవొగుమూర్తి
నను వశిష్ఠులు మీ పాదనలిన మొసఁగి
నాకు శరణన్నఁ బరిహాసనద్ధముఖులు

గీ. ఔర దుర్బుద్ధి! గురులు కా దనుటయును మ
నోవు సనుదెంచి మ మ్మాశ్రయించుటయున
యెల్ల యిక్ష్వాకులకు గురు వీశ్వరుండు
సత్యమూర్తి వశిష్ఠులు చనుము చనుము

శ. ఆయన కా దన్నదియా
మాయెడఁ జేయించుకొందు మతి తైలోక్యం
బాయనయధీన మాయన
కా యవమానంబుసేఁతఁ యరుగు మరుగుమా!

శ. ఇటు తొంగిచూడకుము పో
కుటిలా! యన నాకుఁ గల్గెఁ గోపము మీరై
ఘటియింపఁ జేసి నన్యులు
పటువులు ఘటియింతు రంటి వాగ్విధృతి మెయిఁ

గీ. కోడపుమాటకుం గోపగించి వారు
నన్ను గోసంగిఁగ శపించినారు స్వామి
నాఁటి రే జిట్టజట్టను నల్ల మేను
నెట్టిగుడ్డులు బడియె నా కేమి చెప్ప

శా. న న్నేతాదృశుఁ జూచి మంత్రులును నానాభృత్యులుఁ దూరమై
చన్నన్ నీపయి నిల్పికొంచుఁ దుది యాశ్రీ స్వామి! యేకాకినై
నిన్నే ధ్యానము చేసికొంచు నిటఁగానీ వచ్చితిఁ ముంతువో
నన్నుఁ దేల్తువో దైవముఁ బురుషయత్నం బొగ్గి మార్పింపవే!

గీ. శ్రీదయామూర్తి! పొమ్మన్నఁ బోదు నేను
బూని యజియింపఁజేసి స్వర్గానికైనఁ
గమరి వాశిష్ఠు లల్లు గూడెమున కైన
నాటులు చొగ్గింతువో త్రాసు వీవె నాకు ౧౭౯

చ. అనిన నానందంబుదంబున దయాగసనాఃప్రభమోదబిందులై
నిను గ్రహియించితిఁ నిమలనిశ్చయ ధర్మము గల్గు సీకు ని
క్కిన నది చేతి కందుఁగద క్ష్మాధమె వేల్పులవీడు పులక్కసుం
డును నగు నిన్నె పంపెదఁ గనుంగొను మచ్చటి కింతలో నృపా!

వ. అని పరమధార్మికుఁడై న తనపుత్త్రులం బాసి

సీ. తండ్రి హవిష్మంద! ధుస్మంద!నండ్రి ను
నాయనా దృఢనేత్ర! నన్నుఁగన్న
తండ్రి మహారథ! తీండ్రమైనది నూకుఁ
డా! త్రిశంకునకు మీ రరిగి మ్రొక్కి
ఋషులను బిలచిండీ! నాను మాట
నసుహృత్సశిష్యకసర్వజనుఁగ
నెవఁడైనఁ గాదనినేని నాతోఁజెప్పుఁ
డది వచ్చి మీరును నగుఁడు డాఁచు
శిష్యులను బుత్త్రులు బంధుఁ జెలఁగి నాను
నాశ్రమ మ్మాశ్రయించుమ్మున కరిగి వారు
దేశమును దేశమున కేగి త్రిరిగి వారు
వాయువేగమునోఁ వేగన్గనములు

వ. ఋషిఋషిని బిల్చిచనుచున
ఋషులును నానవనిరంతరీక్ష్యకాము
వ్యుసితసకలాఘులై సా
రిషకుల్ బ్రాహ్మణులు వచ్చిరి త్రయీవదనుల్

గీ. అంతఁ బుత్త్రులు శిష్యులు నరుగుదెంచి
తను రోసంగినయాజ్ఞ యాదల సహించి
మ్రొల్లఋషులను బిలిపించి మేను గాని
యా మహోదయు నంశ్రమ మనిన మాట

సీ. క్షత్రియయాజక చండాలయజమాన
క్రతువున భోక్తలుగాదు సురలు
ఈ తండిఁ దిరఁగోవు ఋషులు వాంక్షేయులో
యీ ఋషులకు స్వర్గ మెత్తుపడదో

చీ యంచుఁ గోపరంజితనేత్రు లై యని
రా మహోదయుఁడును నల వశిష్ఠు
పుత్త్రులు నని నిల్వఁ బుగపురిఁగాఁగి యో
మీ! సర్వతేజసరాసులై న

మునుల యాజకత్వమ్మునఁ బుల్కసుండు
సేయు యజనంబునఁ ఫలసిద్ధి లేదో
యింత ధర్మంబుఁ దెలియని యీ యనాథ
మునుల శపియింతు నని జలంబులు గ్రహించి

సీ. న న్నదుష్టుని నిందించినాఁ డెవఁడు
నా మహోగ్రతపం బాడినాఁ డెవండు
వాఁడు వాఁడు నిర్దగ్ధుఁడై భస్మ మగుత
మనుచు నీళ్ళులు వదలెఁ గోపాత్తబుద్ధి

న. అనిన మహోదయుఁడును వశిష్ఠపుత్త్రులు వండమందియు భస్మీ
భూతులై రి; గాధేయుఁడుకోపంబుఁబట్టజాలక వీరుకాలపాశనీతులై
యేడువందలజన్మములు గుణపభ్రాంతులుఁగుణపదాహకులు శ్వ
మాంసాహరులు వికృతులు విరూపు లగుత మని మఱల శపించి

ఆ. ఈ మహోదయుఁడు నేల దూషించె న
న్నదియు కారణముగ నాతఁడును ని
పాదజన్మ మెత్తి సత్యాయోధ్యా
దూరుఁ డగు నలంచు దూరువెట్టి

మ. ఋషినుష్ణంబున నీ త్రిశంకుఁడును దా నిక్ష్వాకుదాయాది సా
భిమవప్రోజ్జ్వలయజ్ఞకర్తయును గృప్తిం బొందితిఁ వీనికై
హృషితుల్ మీరలు వీని మానుషపుమూర్తిన్స్వర్గ మెక్కింపఁగా
గ్నిషిభూతంబగు యజ్ఞముల్ సలుపుఁ డుర్వీదేవభూతేశులై

క. అనిన భయంపడి యెల్లరు
మునులును మనకేల యితఁడు ముక్కోపి యితం
డును నైక్ష్వాకుఁడు కాని
వ్వని యారంభించి యజ్ఞ మా యా క్రియలఁ ౧౭౦

గీ. వెన యథాకల్పముగ యథావిధగ సర్వ
కర్మలును జేయ యజ్ఞ భాగంబుకొఱకు
గాధిసూతి సుపర్వులగములఁ బిలచె
లేచి యొక ద్రైవతమును రాలేదు దాన

మ. వ్యవధారోధుఁడు తా జడల్ మలచి విశ్వామిత్రుఁ డింగ్ హావిఃస్రువముల్ హస్తముతోడ నెత్తి సువచస్కుండై త్రిశంకుఁ ధరాధవ! యీ వీరలు నన్ని రాక యగునే వైవిష్టపం బీవ్ సుస్రువముఁ గైకొని పొమ్ము కాదనుటలుం జూతుఁ దపోదృష్టిచే

శా. రాజా! నీవును బాంధవజ్ఞాతు సశరీరస్వర్గ ముఁ మత్తప
స్తేజం బింకను స్ఫార్జితంబు గల దా తేజంబుపోఁటఁ సుర
భ్రాజిష్ణ్వము పొందుమంచు స్రువ మభ్రం బందు వీచెఁ లతా
శ్రీజంఘాలుఁడు తాఁ త్రిశంకుఁడును జేరెఁ స్వర్గ మా వీపుగా

క. చీ చీ! పో పో! చండా
లా! చీ! పొమ్మన్నరవము లంతటఁ దలకిం
దై చెఱి పడుచుఁ త్రిశంకుఁడు
వా చఱుచుట తోఁచె యాగపశ్యము మింటఁ

ఉ. వంచితుఁడై త్రిశంకుఁడును వ్రాలుచు స్వామి! యిదేమి నన్నుఁ బం
పించినయంత లేదనుచుఁ బెట్టిన కేకకు నందె నిల్వు మీ
వం చని యూనపెట్టె ముని; యాతఁడు నందున నిల్చె; నంతఁ గో
పించిన గాధిసూతి కలిపించెను వేఱొక స్వర్గ మచ్చటన్

శా. శ్రీమన్మోహనమోహనాకృతిఁ దోఁచె దక్షిణాకాశపీ
ధీమార్గంబున నంతలోఁ బ్రవిలస త్తేజోనిధుల్ నూత్న తా
రామాలాపరిదీప్తప ప్రభుషిచక్రద్యోనవాంభోధుని
శ్రీమన్నందనపారిజాతతరు రాజిప్రౌఢసంతానముల్

ఉ. వేఱొకయింద్రు దేవతల వేఱు యొకళ్ళ సృజింపఁ బోవుచో
నూఱట మాని దేవతలు నున్నులికం జనుదెంచి గాధిజా!
తేఱుము శాపవిష్టతుడు దేహముతో సురవీథి కెక్కునే!
బీఱువడుఁ దపస్సులును బేర్మలు తద్దతముల్ మఱెక్కినన్ 182

చ. అనినను గాధిసూతి యవు నాను త్రిశంకున కేను మాట యి
చ్చినయది పొల్లుపోదగదు స్వస్థిమొనర్చిన తారలుక బుషుల్
చనవున నిల్పఁజూడుడు త్రిశంకు భద్రముగాఁగ జూడుఁడీ
యనుమతి నిండు నా కన సురాళియు నొప్పికొనెక సమస్తముక

క. వైశ్వానరమార్గబహి
శ్శాశ్వజ్యోతిస్సు లగుచుఁ జెలఁగెను గాతెక
విశ్వామిత్ర! త్రిశంకుఁడు
శాశ్వతుఁడై యింద్రుపోలెఁ జనియెడుగాతెక

ఉ. అన యెల్లదేవతలు నే
గిన యజ్ఞము పూర్తిసేసి కృతసుతు లగుచుక
జనిరి బుషులు నా తండ్రీ!
యినవంశతుషారదీధితీ! రఘురామా!

చ. తల యెరిగించి లక్ష్మణుఁడు కుశాతముపంకఁ జూచెఁ ఆ
న్నుల మృదుహాసమేదురమునొజ్ఞావాంశలు కోర్కిగూండ్లుగా
వెలలిచె రామభద్రుఁడు వనీనకుమాలలరమ్యవేగవా
కుక్కలు మునులెల్ల నా పయిన గోరెద మేమి ఘటిల్లెనో యనక

ఉ. మఱల శతానందుం డిట్లనియె

ఉ. లాభ ములేదు విఘ్నబహులం బని యూహ్యదిశేక ద్యజించి యిం
ద్రాభుఁడు గాధిసూతి చనె నంతఁ దపోర్థము వారుణాశకుక
శ్రీభరితంబు తీర్థజలసేవధి సశ్చిమదిక్కునక వ్రత
క్షోభితపాలితేంద్రియుఁడు ఘోరతపం బొనరించె నచ్చటక

చ. తపముల గూడుగా సముదితంబగు తేజపుఁబ్రోవుగాఁగ నా
యపసుపుగా నిమీలితశుభాక్షములం దగియుండ నొక్కనా
డపుడ విలోచనంబులను నంతన నిచ్చి కనెక విముక్తబం
ధపదసమీపధాత్రిని బ్రణామము సేసెడు నొక్కకుట్టినిక

క. కని నాయన! నీ వెవరవు
నను నేటికి నాశ్రయింతునా; నతఁడును నో
మునిఁ! వేఱ యొక త్రిశంకుం
డను ననుమతియైన వినుతు నాత్మీయకథక ౧౫౫

క. నిచితసుకృత! భృగుసుతమున
ఋచీకుఁ డను ఋషివృషభుఁ డే మువ్వురిలో
బ్రచురముగ నడిగికొనుకొను
బవరించిది స్వేచ్ఛ గురులపాదములంగన్

వ. మధ్యముఁడ నైన నాపేరు సునశ్శేపుఁడు

ఉ. పాపము నేను దగ్గులమునంటను యజ్ఞ మొకండు దా నడమో
ధ్వాపతి యంబరీషుఁడనునై పొనరింపఁగ వానవుంకు శ్రీ
గోపనుఁడై పశుక్ వెలుచుకొంచుఁ జనక సవయాజకులో వెంక
భూపతితోఁ బశుక్ వెదుకఁ బొమ్మని గట్టిచు కీడు పాయఁగన్

క. ఆ రాజు వెదకి వెదకి మ
హారణ్యంబులు పురంబు లద్రులు పల్లెల్
గూరి భృగుతుందమున మా
యూరికిఁ జనుదెంచె వెనుకయుండి దిశేదిశల్

క. బ్రహ్మర్షిని మా తండ్రి న
జిహ్మగుఁడై రాజు సేవసేయుచు నాలో
బ్రహ్మవిభూతము సెప్పిన
బ్రహ్మర్షియు సానుభూతి పవరించుటచే

గీ. ధైర్యముంజేసి యడిగెను ధాత్రిపతియు
మా జనకు యజ్ఞవిఘ్నంబు మాన్పుటకును
నడపశువు గావలయు మాకునాథ! యొకఁ-
వందవేల్గోవు లిత్తును బసులుగాగ

చ. ఇది క్రతువిఘ్నసంహరణమే ఫల మద్దియుఁ గొంత చేయ నే
నిదియును యజ్ఞకర్మ మనియే యిది ధైర్యముచేసి యాడెదఁ
మదిగలదేని మీ యొకకుమారు నటంచును నాడియాడ న
ట్లొదుగఁగ నాడ మజ్జనకుఁ డూఁగె నోకించుక మాటవెంబడిఁ

శా. మాలో జ్యేష్ఠునియందు నిచ్చలును ప్రేమంజేయు మా తండ్రి తా
నాలోచించి యొసంగఁజాల ననె జ్యేష్ఠాపత్యముంగాని భూ
పాలుం డందొక ప్రోవఁజూచి తెగువం బాటించి మాయమ్మతో
నీలాగం చనగాఁ గనిష్ఠసుతుఁ గానీ యామె కాదన్నచో ౧౬౩

క. పరిశేష న్యాయముచే
గురువుల వాగ్బలముచేత భోజితి నిరం
తరము సుసలసీని నిరా
దరణముచే యజ్ఞపశుత తప్పనిసరియై

ఆ. ఓయి స్వామి! యూపాస్థికీలమై యుదార
సుగు విశాలపక్షినుపుష్ట-రాశ్రేమంబు
తన యదృష్టమ్ము కాక యీ దారి నేల
యుండునో? శునశ్శేపున కో మహాత్మ!

ఉ. బిట్టుగఁ గార్యవంతులను బేదలు ధాత్రిని గొప్పవారితోఁ
జుట్టుతికంబుఁ గల్పికొనఁజూతురు ప్రత్యనతమ్ము నీదు తో
బుట్టువు బట్టి నేను నొకమూలను జుట్టను నంచుఁ జెప్పెదఁ
బట్టిన నీదుచేయి త్రిదివంబయి ముట్టినఁ బట్టువీడుఁగా

సీ. అనినంత హృదయమేఘూంచలకరుణార
సాసారనేత్రజిహ్వాంతుఁ డగుచు
పశుభూతుఁడా! నీకు వచ్చిన భయము లే
దని పు త్తకులఁ జూచి యంతలోన
తండ్రి హావిష్యంద! తండ్రి సుధుష్యంద!
నాయనా! దృఢనేత్రి! నన్నుఁగన్న
తండ్రి సుహరథ! తా శునశ్శేపుఁ డ
న్నట్టి యీ యెల్ల వినారుగాఁబె
యేఁగి మీలోన నొకఁడురుఁ డితనిబదులు
గాఁగ యజ్ఞపశుత్వంబు గండు బాబు
లనని జూడుఁడి యెంతగా నావటిల్లు
నని న నొకఁడు నొకఁడు నంతి నం

క. ఎవ్వనికొడుకో తీపియు
మవ్వపుఁ దనకొమను చేదొ? ముఖి యిది తగవో?
యెవ్వనికి వానిపాణము
నెవ్వగ కాదో త్యజింప? నీవ తలఁచుమా!

మ. అనిశం మౌనియుఁ గోపవిహ్వలితనేత్రాంతుండు ధర్మంబు నె
ప్పిన మీ కింతయుఁ బట్టదే? కరుణ యే నీసంబు మీ గుండెలన్
వనుకంబోదె? యిదేమి పుత్తకులు! సదాచార్యంబునం గౌరవం
బును లేదే యిదె మిమ్ము నే సుమతికర్తల్ ధర్మ్యులం జెంచితిన్

శా. మ్లోకంబులు బ్రహ్మదండమున నిల్పుక్ నాఁడు; యాస్వామిపు
త్రుఁ ల్లీలాగతతోపవహ్నికల నగుల్ గాఁగఁ గావించిరిక్
చెల్లెంబో సరిహీనభర్తృల దయాశ్రీమూలి వాశిష్ఠులక్
మల్లాడంగను లేము వారియెడఁ బ్రేమల్ లేవు మీ యందునో?

పద్యమాణి.

శ్వమాంసభోక్తలై చనక సుమ్ సహస్రమ్ చనుం
డమందదర్పులై న్యథా భీమక్ మనుష్యాళిలో

క. అనుచు శపించి శునశ్శే
ఫుని గని పాశములఁ గట్టి మోహనగక్తా
ర్ద్రనిగంతరమాల్యసిచయు
నిను యూపమునం బిగింప నిలుచున్నయెడన్

ఉ. గాధలు రెండుచెప్పి యివిగాని యుషర్బుధుఁ జూర్చి పాడుమీ
నాథుఁడ వై హృషీకముల నాయన! సిద్ధి ఘటిల్లు నన్న నా
గాధలు స్వీకరించి వడిగాఁ జని శాంతిని దీరియున్న ని
ర్బాధుని నంబరీషుఁ గని రా! యిది వేళయు మించె భూమిపా!

గీ. ఎదురుచూతురు యాజకులేమొ నిన్నుఁ
గదుపు చెడకుండఁబో నగుఁగాదె యన్న
హర్షియై యంబరీషుండు యజ్ఞవాటి
కేగెఁ దా శునశ్శేపుఁ డు నేగుదేర

క. సంబరమున వానును ర
క్తాంబరధరుఁజేసి యూపమందు శునశ్శే
పుం బల్లిరి గాథాద్వయ
సంబోధము చేసె సతఁడు సంయమబుద్ధిన్

ఉ. ఇంద్రుఁ డుపేంద్రుఁ డిద్దఱను నెంచిన గాథలలోఁ రహస్యముల్
సాంద్రములైన స్తోత్రముల సమ్మదులై చనుదెంచుచుఁ బ్రీతి
నుం దర్శితుఁ గ్రీహించి యొడఁగూఁటి దీర్ఘ తరాయువుఁ గృపా
తంద్రులు నంబరీషునకుఁ దత్పతులాభము గల్గఁజేసిరఁ

గీ. వేయిరెట్లైన ఫలలాభ మీ స్తుతికిని
నంబరీషుండు సంతోష మందె నంత
దీర్ఘమైన యాయుస్సు పొందిన ఋచీకుఁ
డంతికన్నను సంతోష మందె నంత

వ. అంత విశ్వామిత్రుం డచ్చట వేయియేండ్లు ధర్మాత్ముఁడై తపస్సు
చేసి వర్తిస్నాతుఁ డయిన దేవతులును బ్రహ్మయు వచ్చి నీవు
ఋషివై తి వని చెప్పి దేవలోకంబులు చేరిన

క. ఇన్నాళ్ళుఁ జేసి చేసియు
నన్నా! ఋషి ననెడు మాత్రికా నే ననుచుఁ
గన్నులుమూసి మఱలఁ దప
స్సున్నిఱపెఁ నిశితమైనచూడిఁ నిలుపుచుఁ

వ. అంత.

సీ. మాకందతరుశాఖికాకోకిలాలాప
కౌతూహలాకారకలనఁ జేసి
ప్రాతస్సమాయాతశీతానిలాధూత
సాధుపల్లవహస్తసంజ్ఞఁ జేసి
రేఖాభవద్వారిశాఖానదీవేణి
కాసన్నిహితదుకూలకాంతిఁ జేసి
సామోదకల్హారసంఘుల్ల నీరేరు
హకేకరాత్తమోహనతఁ జేసి

తరుణశాలీనకోమలాతపవిసారి
హృదయవాంఛాస్రవత్ప్రేమలేఖఁ జేసి
శకలితమురాళికూజాసంబుధా న
సంతసపశోభ వచ్చె నప్సరసవోలె

ఉ. ఆ యెడ మందహాసకలితాననదీధితిఁ గాంచుచున్న గా
ధేయుని నేత్రమార్గపరిధీకృతమోహనమోహనాంగరే
ఖాయతమానగోపనవికంపితముగ్ధతరాంగుళీగృహీ
తాయతసిక్తచేలకలితాంచితకాంచిపదాభిరామయై

సీ. ఎడమమూపు గ్రహించి కుడిచేతఁ గుచమండ
లము గోపనము సేయు లలితశీఘ్ర
కుడిచేతఁ బిఱుఁదుపై నడుముపైఁ దడిచీర
లాగునో యన్న విలాసదీప్తి
కను లొరగా వంచి క్వచిదక్వచిద్దృష్టి
పాతంబు సేయు విభ్రమముసాపు
మువ్వంకలుగ నిల్చి బొట్టనవ్రేలూఁదు
నెడమపాదము నాట్యహేలబెడఁగుఁ

బొరలిపోవునట్లు పుష్కరతీర్థంబు
నందు స్నానమాడి యంబు లోడు
కేశపాశదీప్తి కేఁకించు మేనక
యన్న సురవధూటిఁ గన్న కన్ను

ఉ. త్రిప్పకచూచి గాధిజుఁడు దెప్పరమై తల గోళ్ళ దువ్వుచుఁ
గప్పిన యాఁడు మీసలును గడ్డముఁ దర్జనిఁ బాయఁద్రోచుచుఁ
విప్పగు నొమ్ముగా నిలచి విభ్రమవార్ధి చేర నేగఁ గఁ
జెప్పలు మూయ రిద్దఱును సృక్కననంబు కవాటముల్ బలెఁ

ఉ. నవ్వెను మౌని యచ్చెరయు నవ్వెను నవ్వులలోన నర్థమై
యన్వరవర్ణినీమణిని నా ముని యూరక నానిపోయెదే!
విన్వినకేశముల్ పిడుపుపెట్టుదునా? యని యుత్తరీయపుఁ
రువ్వులచెంగులఁ మృగశిశోరుహముల్ పెనవెట్టిమట్టుచుఁ

గీ. ఆమె వారించి తుడుచుకో నామె తివురు
నతఁడు వారించి తుడువఁగా నతఁడు తివురు
చేతులం దీయుచుఁ బెనంగఁ జివరిదైన
ఫలము తడికొంగిలింతగాఁ బరిణమించె

చ. తుడిచిన చెవ్వలో తుదకుఁ దోఁచదుగాని లతాంగమాత్రముఁ
బొడియగు చీరఁదాల్చి విడుపుంగని మానినియొడిఁ శయించెఁగ్రొం
బడగలువోని వాస్తములఁ బట్టిన మానిబుజంబుగా నెదల్
పొడిచిన చూపులై వలపుపుక్కిలులై చన నొక్కరొక్కరున్ఁ

క. నీ వని నీ వని యందురు
నీవునకుం జైని నెఱుఁగ నేర రనంగా
భావజభావన మోహప
భావధిగా స్వాదుతామభావధిగాఁగఁ

ము. చెలి నా ప్రాణము నీవు నే ననఁగ నా సీమంతినిరత్నమున్
జెలి నా ప్రాణము నీ వనంగ; నదిరా సింగారివౌదంచుఁ జె
క్కిలిపై నొక్కచిటుక్కునం జిటికడై క్రిందౌచు మిన్నౌచు వా
రలకెల్లవిభవంబు పట్టసుగదా రామా! జగన్మోహనా!

ఉ. ఇచ్చటఁ బర్ణశాలకలదే చెలి! యిద్దఱమున్ వసింతమా?
పచ్చని వింటిజోదు మనబాటయి పల్లవపుష్పహస్తుఁడై
యెచ్చటఁ గాపుగా నిలుచునే యన నంతట గాఁడు యున్నచో
నిచ్చల నీవు నుందువును నేనును నుందు మనేఁ లతాంగియుఁ

ఉ. రాజితమైన మోహము నిరంకుశమై కుశికాత్మజుండు కృ
ష్ణాజినముఁ గమండలువు నగ్నులు దర్భలు మూలఁద్రోచి శా
లాజిరభూమి వన్యకుసుమాలిపరాగప్రణీతరంగవ
ల్లీజగతీనిరంతరనిలీన రమాస్పదగాఁబొనర్చుచుఁ

సీ. వెసరుగొట్టాల నింపిన యిప్పపువ్వుకల్లు
తెచ్చి యచ్చరకు నందిచ్చు వేళ
నరుణవర్ణాభిరామానేకవృక్షుని
ర్యాసముల్ పారాణి రాచువేళ
ఘనసారచందనకర్పూరతరుఖండ
ములు ధూపములు వేసి వెలుచువేళ
నుదురువాసనలతోఁ బొదలఁ బూచిన వన్య
పుష్పముల్ కొప్పులో ముడుచువేళఁ గా

దానె యిచ్చియిచ్చి తానుగా రాముచుఁ
దానె వెలిచి వెలిచి తానె ముడిచి
యెదుట నిలిచి తీవియెల్లయు నొడలియం
చులను దేర నవ్వి చూచుచుండు

సీ. కోకిల కొమ్మలోఁ గూసిన నీ నటే
నన్నుఁ బిల్చితి వంచు నవ్వు మౌని
తుమ్మెద పొదలోన ఝుమ్మన నిది యేమి
మణితెమే యని మేలుమాడుమౌని
వనశిఖావళము విప్పిన పించమును దడి
తుడుతునే యని కొప్పువిడుచు మౌని
యిట్టి ముంగిట నిల్వ నేమి చూపులె యంచు
నతివకన్నులు ముద్దులాడు మౌని

యీను గదల భయమటంచును దనకును
నువిద కవుగిలింత నొదుగు మౌని
మౌని మౌనికాదు మమతచే వాచాల
సార్వభౌముఁ డయ్యె సౌన్యరత్న!

సీ. తనపాద మామెపాదము జతగాఁ బెట్టి
యస్మత్పదంబు మోటని వచించు
తనహస్త మామెహస్తముమీఁద బోర్లించి
నీచేయి లేదని నిహ్నవించు
నామె ప్రక్కగ నిల్చి యగు నాబుజము దాఁక
వచ్చితివే యని పలుకరించు
చెక్కిలిఁ జెక్కిలిజేర్చి గడ్డము గ్రుచ్చు
కొన్నదా యని గ్రుచ్చిగ్రుచ్చి యడుగు

నానుకొని కూరుచుండి నీ యచ్చమైన
రత్న కాంతినూప్రభారాశి క్రమ్మి
నా తనూకాంతిగూడ రత్నములప్రభలు
చిమ్మునని చిలకరించును జికిలినవ్వు

ఉ. శ్రీసతిపుల్లగల్ల పరిచిహ్నతకుంకుమపత్రభంగవి
న్యాసితరమ్యవక్షు! రఘునాయక బాలక! రామచంద్ర! నీ
లాసముపైని దేవుఁడును లాచిన కామినియందుఁ గల్గు వి
ప్లాసముదక్కుఁడైనఁ బసివాఁడునుబోలెఁ జరించునేకదా!

గీ. పంచలను గాపుగా నున్న పంచబాణు
చాప నిస్వానముల నిద్ర చాలకున్న
నే దినంబున కా దినమ్మే యుషస్సుఁ
బ్రథమసంధ్య సుషుప్తి లు ప్తంబు లయ్యె

గీ. ఆఱుఋతువులు మానిభయంబువలనఁ
బూలతో లేతయెండజాలుతోడఁ
జివురుతో లేతవెన్నెలసవురుతోడ
నాశ్రీయుమగ వసంతమ్మొ యభినయించు

క. ఆమనియును మేనక యొకఁ
డై మెలచిన మానియాశ్రీమాంతగతరువుల్
కోమలపల్లవసుషమా
శ్రీమధురోచులనె వెల్వరించుచు నుండెన్

ఉ. ఈ మధుమాస మొక్క పదియేఁడులు సాగెనవారుణచ్ఛవిన్
గోమలి యప్సరస్సతియు గుర్వినియై తరుసాలి పల్లవ
శ్రీచుతి యైన కట్టి సవరించిన పచ్చనియాకుఁ బీఁదెలుం
గా మసలం గనుంగొనిన గాధిజుకన్నులు తెల్లనెన్నులై

వ. ఒకనాఁడు ప్రొద్దున నాశ్రీమపురస్థ తరుణనారికేళవలయంబులు
లెక్కపెట్టి

మ. పదియేండ్లా! బళి! మేన తాలిచిన గర్భం బేమిచేయున్ మనున్
బూమగంజేయునో యాఁడపఱినలెఁ నే మూఢుండ; నీవట్లు నా
యెదఁ గామంబును క్రోధమున్ విడువదే! యేనాఁ వశిష్ఠుం తమా
నదనున్ వైరముపట్టి బ్రహ్మనిభునిన్ సాధింతు యోగీశ్వరున్ ౨౦

ఉ. అల్ల త్రిశంకునాఁటిపగ యంతయుఁ దీర్చెను నాకరా జనం
డెల్ల తసంబునందు ఘటియించును విఘ్నము స్వర్గగతి్కై
చెల్లును న్యాయమై యదియుఁ జేడియ మేనక దేమి తప్పు? లా
నల్ల సుపర్వరాజు నదుపాజ్ఞల లోనది యెంతచూచినన్

క. ఎల్లయు దోసము నాదగు
నుల్లంబున నున్న దెవరినో శపియింపన్
చెల్లెరె కోపమె యగు నన
వెల్లగుఁ గానుంబు నొండువిఱుగునె యనుచున్

చ. ఆనుకొనుచుండ నచ్చటికి నచ్చరయుఁ జనుదెంచి మౌనిమో
మును గన సగ్వముఁ దెలిసిపో నిలువెల్ల వణంకిపోయి వీ
తునఁ గనుదోయి వాలిచి యధోముఖయై కరయుగ్మ మంజలిం
గొని నిలుచున్న యామెఁ గనుగొంచును గౌశికుఁ డిట్లుగా ననున్

శా. ఓసీ! యచ్చర! నీవు బీతువడ దేలో తన్వి! నీయందు నా
దోసం బున్నది గర్భరూపముగ; నీ దోసంబు త్రేతాంత మా
యాసంబైనను రక్షసేయఁగదె మేనా! కణ్వుఁడ న్నాని వ
న్యాసేనుఁ బడుమీ! శపించుకునె బేలా! నాకు దోసానకున్

క. పనియేమో దేవతలది
వనితా! కూలికినిగాని వచ్చినయట్లు
య్యును నెడ దంతు లిచ్చిన
నిను నేల శపించనలయు నే మధుమూర్తీ!

ఉ. లౌకికభోగతృప్తి శబలత్వము మాలిన గుఱ్ఱపోఁడపు
స్వీకృతి విఘ్నకారి; ఫలసిద్ధియుఁ గల్గునె యోసి యచ్చరా!
నాకును నీ పొనర్చిన ఘనంబగు మే లెటువంటి దింక నే
కోకిలకూత నా దయిన గుండియ లాగదుసువ్వి బాలికా!

గీ అసలు కోకిల యేమొ నా కర్థ మయ్యె
నీ కృపాలేశమున జేసి నీరజాక్షి!
యింక ననుమతి యిచ్చిన నే దపస్సు
మార్గముల నేగి యేగి బ్రహ్మర్షి నగుదు

క. కోరి ప్రత్యక్షమన్నథ గురుడన వైతి
కోరిక పరోక్షవై నాగ్నగురువ వైతి
లంజియా! యెంతక్రిందికి గుంజినావో
యంతవైకిని జను మార్గ మాసినావు

భా. మేనా! నేనును బద్ధనైరుడను సుమ్మా! బ్రహ్మసూ మానితో
మేనా! నన్నాకు సువ్వె నాదుకథ నా చి యప్పగాపాళితో
గాని చెప్పి; బలారి ని న్నడిగినం గాని మ తేమంచు వే
నైన గామము కోసి వేసితి నటం చా స్వామితో జెప్పవే!

క. అని విశ్వామిత్రుడు జెటకేసి బోయిన నచ్చరయు నంతలోన
పరిస్ఫుటగర్భచిహ్నయై దేవలోకంబున కేగి సురరాజుతో జెప్పిన
వాసవుండు భయం బందె నంతి

ఉ. కౌశికుడు దుశ్చరాదిగ జని కౌశికితీరమునం దపస్సు న
య్యాశ జరించు వేల్పులు భయంబున దూగగ జేయజొచ్చెనా
కౌశికితీరమందు నధికంబుగ వాగెను వేయుమేండ్లు స
ర్వాశలు డించి యింద్రియములను నియంతగ నిల్చి శాంతియై

ఉ. దేవత లందఱుం జని విధిం గన స్వామి! మహర్షి కావలెఁ
గావలె గాధసూతి యదిగాక నపోవిరతిం గనండు మా
కావులుదేరు బ్రాణము లయంచున రాగదె యంచుఁ జెప్పినఁ
దేవత లేరు దేవ నరుదేరి పితామహులం దూగి వచ్చినన్

ఉ. స్వాగతమోయి నీకును మహర్షికి గాధిజ! లెమ్ము సితపో
వేగము చేత నా యెడఁదఁ బ్రీతుడనైతి నటన్న ముఖమో
దాగతి లేని మూర్తియయి యమ్మున యంజలిఁబూని నిల్చి నే
నాగి మహర్షినో? ఋషినో? యయ్యది యేమిఫలంబు చెప్పవే!

వ. నేను జితేంద్రియుఁడ నయితి నేని సిద్ధిచెప్పుము; కాకున్న

చ. మఱలఁ దపంబు చేసెదను మాటలు నీవు చెప్పు భోగ్యమే
నెఱుఁగుదు వో వునో యనుమతింపు మనఁ జలజాసనుండు నీ
కఱుపున లేద యింద్రియనికాయము; దానికినై తపించు న
క్కఱ కల దింక నీకు నని క్రమ్మఱఁ బోయిన నవ్యలోకము ౨౧౬

వ. బ్రహ్మాయును దేవతలును గ్రమ్మఱిపోఁగా విశ్వామిత్రుం డూర్ధ్వ
దేహుండు నిరాలంబుండు వాయుభక్షుండై

క. నాలుగు నెగళ్లుగా నై
నాలుగు దెసలందు సూర్యనారాయణుఁడై
కాలి శిరస్సున గ్రీష్మ
ర్త్వాల్వీక్షణపోగ్నితప్తుఁడై తపియించెన్

క. వేఁడిమిఁ బగుళ్ళు చూపిన
వేఁడిన తనువందుఁ జేయి పెట్టఁడు తాఁకన్
వాఁడికిరణముల భగ్గని
వేఁడి వెలుఁగువాఁడు నొఱపు వెట్టినకోలఁదిన్

క. వర్షము వచ్చిన నొడ్డని
శీర్షమ్మును దిస్సతినువు చిలుపటజల్లుల్
వర్షములు మ్రోఁతగాలులు
ధర్షణముంజేయ నిలిచి తడిసి తపించున్

క. అలచి ఫెడేలున వడగ
ల్లులుతీవ్రత నాఁచికొట్టఁ బోపలఁ జినుకుల్
శిల లట్లు దిమ్మచఱచిన
చలిగాలులు పడనుకొఱకు సానలు వెట్టున్

క. చలికారున జలపాత
మ్ములక్రిందను నిలిచి బిగిసిపోయిన యొడలన్
దలచక తపించు ముని రా
త్రులుఁ బవళ్లు యత్నతోనిరుద్ధాత్ముండై

క. వలిగాలికన్న శీతం
బులె వెచ్చన చినుకు చినుకు మొగిడిన నడుమన్
జలిగాలి కోతివెట్టును
చలికాలికిఁ బట్టు విషపు సర్వంకషమై

క. ఈ గతి సహస్రవర్షము
లాగతియు నవాగతియును నెనక లేపింపం
గా గాధిసూతి తపములు
చాగిన నొ త్తిగిలు స్వర్గసంపదఁ గనుచున్

శా. రంభఁగాంచి సురేశ్వరుండు ప్రతి యీ రా జేమి రాజో నో! యీ
రంభంబందునఁ ద్రుంపఁజాల నిదియున్ రారాపులై సాగెడిన్
రంభా! గాధిజుఁ డప్సర స్తనుసుఖప్రాచీనుఁ డీవై తప
స్సుం భంగింపఁగ జూడకున్న నగునే? శోభాంగపల్యంకికా!

మ. అనినన్ రంభయు దోసిలొగ్గి ప్రభువా! యంఘ్రిద్వయంబంటెదన్
నను నీ దివ్యసుధర్మలోనఁ గొలువున్నన్ నీకు ప్రేగయ్యెనా
నను బంపింపకు గాధిసూతి యనినన్ నాపాణముల్ పోవు గో
పులం గోపనుఁ డా మహాప్రభువు నన్ బంపింపకే వేడెదన్

క. అన నింద్రుండును చీ చీ!
నిను నొక్కఁ తే గాని పనుతునే యట నే నుం
దును బుష్పబాణుఁ డుండును
వినదత్పికి మధురభావమేషణి యుండున్

క. ఇది మీనకకును నీర్ష్యా
పద మగునో యనియె రంభ; పదపద! మనులున్
ద్రిదశేశతులు జంటగుములు
గుదులుగఁ గట్టి రటె వెట్టిగుండియుదానా!

వ. పదపద మని చిలుకపోజును గోకిలబాకాలునుగా నందఱు గౌశికీ
తీరంబుఁ జేరి

క. ఆ నాఁడు శిశిర మంతిం
బైనన్ బాథఃప్రపాతమగుఁ గౌశికకు
ల్యాసీరము నదలి కవో
ష్ణానశతరుగాతపముల నారెడు మునికిన్ ౩౧౧

సీ. చుఱచుఱ నెట్టనై చూచెడు చివురాకు
చివురాకు వెనుకఁ బొంచిన లతాంత
భాణుండు విసరఁగాఁ బట్టిన పిడిబాకు
పిడిబాకు రివ్వున విసఁగ దూసి
సన్న సవ్వడిలోని సన్ననిపికివాకు
పికివాకుతోడఁ గులుకు నవ్వులసోగు
పిరుదీకుగా నొక్క పెట్టఁగోచి
తోఁచు టాలస్యముగఁ గింకిణీచిణచిణ
నినదకనదబ్జపదసమానీతమధుర
గీతికారసవార్థి పొంగిన తరంగ
మచ్చరయుఁ గన్నులను హృదయమునఁ బొడువ

ఆ. క్రాఁచిన శూరతానిధియుగాఁ జను మానిసి శత్రువ త్తనై
యాఁచిన కత్తిదెబ్బ వడి యంతట బాధయు బాధవెంబడిఁ
బ్రాఁచువిధాన లేదిన విభంబున మానియుఁ దాడియెత్తునఁ
జాఁచిన మేనుగా నిలచి చండతరాతుల నగ్నిఁ గ్రక్కుచున్

శా. కామక్రోధములం జయింపటకు సంకల్పించి కాయంబు నా
నామార్గంబుల శోషఁ బెట్టుకొనుచో నాయందు వైరంబుగా
నేమో పాడెద వేమొ యాడెదవు నీయెల్లం దుటారింపులుఁ
గోమేదఁ బడివేలయోండ్లు శిలవై కూర్చుండవే యం చనఁ

గీ. తనదు చివురాకుఁదాను జాతినది తెలియ
కుండఁ బరువెత్తఁ బుష్పభాణుండు తాను
గోకిలయు రివ్వునం దూసికొంచుఁ బోయె
లాలితాన్యనసీరసాలముల కొఱకు!

ఉ. జంభవిరోధి కన్నులను దాచిన వానికరప్రహోష్మసం
ధిం భరియింపరాక చనఁ జెన్నగు దూలుచు వ్రాలిపోవుచున్
రంభయు మౌనిపాదములఁ బ్రాల వశిష్ఠుఁడు బ్రాహ్మణుండు వి
శ్వంభరమూర్తి నా దయిన శాపము పాయఁగఁ ద్రోచుపో యనెఁ

శా. శైలీరూపముఁ దాల్చె రంభయును విశ్వామిత్రుఁ డంతఁ ద్రపా
శైలీరూపము పొంది యింద్రియములఁ స్వామిత్వ మే పాటిదో?
నాలోఁ గ్రోధము పాయ దే విధమునఁ నాపైని నాకుఁ ప్రభు
శ్రీలాభంబు ఘటిల్లునో యని యెదఁ జింతాసమాక్రాంతుఁడై

గీ. ఇంకఁ గోపము తెచ్చికో నింక నసలు
పెదవిఁ గదుపను శ్వాసమ్ము విడువఁబోను
ఎంతవఱకు బ్రాహ్మణ్యము నేను గనుము
నంతవఱకును నది నిశ్చయం బటంచు

ఉ. శాశ్వతులైన సమలిల్లే యుండును; నిరాహారుఁడనై యనుచ్ఛ్వా
సంతుడనై యుండును; దపించు చున్న నా దేహమును నశించ
దని ప్రతిజ్ఞఁ జేసి

ఉ. హైమవతీదిశేఁ గదలి యుంగతలఁ దూర్పున కేగి సప్రతి
జ్ఞామతి వేయినర్షములు సల్పెఁ దపంబును దత్తపోఽంతమం
దా ముని మేను జర్మమును నస్థులుగా మిగిలెఁ గృతవ్రతుం
డా మెయిఁ బ్రాశనంబునకు నన్నము గూరిచి యారగింపఁబో

వ. ఇంద్రుండు వగ్గుపాఱునివో లె నకనకలాడు కుక్షితో వచ్చి

శా. గాధేయుం గని యన్న మేనుయిననుం గానీ తినంబోదువా?
పాథేయంబును లేక చత్తునసుమ్మా! యాతిథేయంబుగా
నాథాం బగు నన్న మిచ్చెదనఁ యే నాయాసముం బాసి నీ
గాధం జెప్పెద వేయియాళ్ళ ననినఁ గాధేయుఁ డా సర్వముఁ

గీ. శీతిసురున కిచ్చి మిగిలిన మెతుకులేక
యారగింపక మానవ్రితావలంబి
యల్లి మఱలఁ దపోగతుఁ డయ్యె రాము!
ఆఁకలియు దప్పియును నిశ్చయాత్ముఁ డుఱఁడు

ఉ. శ్వాసము బిగ్గఁబట్టి వగుసంబులు వేయి తపించె నాఁతఁ
గాశికుఁ డంత మూర్ధమునఁ గాటుకరేఖగ సాగిసాగి ధూ
మాసితరేఖ సాగిన భయంబున ముజ్జగముల్ ససంభ్రమా
యాసము పొంది రాననములందు వినర్ణత వేఁడుచేఁగఁగా ౭౭3

గీ. వ్యాకులత్వంబుఁ బొందె దిశాళి సాఁగ
రములు క్షోభించె భూమీధరములు పగిలె
క్షోణి కంపించె వాయు వాకులతఁ బొందె
భాస్కరుండును నిష్ప్రభత్వంబుఁ జెందె

ఉ. అంతట సత్యలోకమున కందఱు దేవత లేగి మూకగా
వంతులుగాఁగ నొక్కొకరు వారిజగర్భ! బిగింపు మానవే!
యింతట గాధిసూతియును నెయ్యది గోరిన నట్ల యీవలెఁ
బొంతెన యగ్నిపర్వతముపోలె ఫెడేలున నెప్డు ప్రీలునో?

కర్ణాట చతుష్పదులు.

లులితునిం జేసితిమి లోభపెట్టితిమి
కొలకొలంజేసితిమి క్రోధపెట్టితిమి
తలఁకు సొందఁడు మునియుఁ దపసు మానఁడును
చిలుకైన వ్యజినంబు జేర దా మునిని
ఆతఁ డేయది కోరు నది యీయమేని
భూతములు లోకములు క్రుంగిపోయెడును
ఆతఁ డే సురలోక మర్థించెనేని
జేతిలోఁబెట్టినను నేగ లే దెందు
నాశమగుదు నటంచు నక్కాటలేదు
కౌశికుఁడు లోకమును గాల్చివేసెడిని
ఈశ! జగదీశ! పరమేశ! సర్వేశ!
కౌశికుం డడిగినదిగాని యిప్పింపు

వ. అని దేవతలు గోలపెట్టిన విధాతృండు దేవతలుం దానును నిశ్వామిత్రుఁ జేరనరిగి

భా. మాకున్ సంతస మయ్యె స్వాగతము బ్రహ్మర్షీ! యిక్ష్వాకులో
యైకాగ్ర్యంబున కంతుజూచితివి బాహ్మణ్యంబు సాధించి తీ
నీకుఁ దీర్ఘతరాయు విచ్చితిని గానీ మానముఁ వీడుమీ
నీ కిష్టంబగు చోటి కేఁగు మిఁక మానీ! నీవు బ్రహ్మర్షివే ౨౮౮

శా. నీకుఁ స్వస్తి యటంచు బ్రహ్మ వలుకఁ నిర్వాహగంభీరహా
చాహాలంకమవృత్తులై దివిజులుఁ జాల్దాలు గాధేయ! నీ
లోకాశ్చర్యకరంబు నెంతకును జాలుంగాఁ దపం బీవు మా
కే కా దెవ్వరికైనఁ బూజ్యుడవుగాదే? యన్న గాధేయుఁడుఁ

గ. లేచి యందఱకుఁ బ్రణామం బాచరించి నాకు బ్రాహ్మణ్యంబును
దీర్ఘాయువును బ్రసాదించినచో పన్ను వేదములు వషట్కారమును
వరించుగాత

సీ. ఎవ్వఁడు త్రికత్రయాసర్వవిజ్ఞాత
సద్బ్రహ్మవేదనిష్ణాతు డెవఁడు
బ్రహ్మాదండాపీతపార్వతీహృదయేశ్వ
రాత్మాస్త్రవిద్యానుహాసుఁ డెవఁడు
కోపమ్ము తాపమ్ము శాపమ్ము పాపమ్ము
కొనలెఱుంగని నిండుకుండ యెవఁడు
ఎవ్వఁడు మత్తపోహేతుతేజోమూర్తి
నన్ను పీడిన మౌని నాథుఁ డెవఁడు

శ్రీవసిష్ఠుండు తా దయచేసి నన్ను
బ్రహ్మఋషి వైతి వనియాడ బ్రహ్మఋషిని
నీ భవత్కృప నిజమగునేని నట్లు
చేయుఁ డన దేవతలును వశిష్ఠుఁజేరి

క. నలినమ్ము నలినగర్భుఁడు
నలినజసూతియును భిన్ననామంబులు వే
రులుగాక మూఁడు నొకపరి
గలిగినవి సనాతనములు గాదే స్వామీ!

క. సృష్టిస్థితిలయములు దగు
సృష్టియు లేనట్టి స్వచ్ఛ మే నత్యము నీ
దృష్టిం గాధేయు ననుమతింపవె స్వామీ!

ఉ. అనిన వసిష్ఠుండు కమండలుపాణియై ప్రాగ్దిశ నావిర్భవించి
గాధేయా! నివు బ్రహర్షి వైతి వనిన విశ్వామిత్రుండు

సీ. ఏమీ మహాభాగ్యరాశి! యేను బ్రహ్మర్షినా?
యనినంత నానందమంద దెంచు
ఏమీ జగన్నాథ! యేను బ్రహ్మర్షినా?
యనినంత నానందమంద దెంచు
ఏమీ తపోమూర్తి! యేను బ్రహ్మర్షినా
యనినంత నానందమంద వగదు
నీవు బ్రహ్మర్షివే నిక్కంబు సందేహ
మింతలేదని వచియించె నన్న
శిష్యుఁ డానందపులకితచిత్తవీథి
గాధిసూతి వశిష్ఠునిఁ గొగిలించె
గాధిజాతు వశిష్ఠుఁడు కొగిలించె
శివుని శ్రీపతి శ్రీపతి శివుఁడు వోలె

మ. శ్రీరాజన్నసకంఠనాదములు యక్షీకిన్నరీగీతిదూ
తీరీతిప్రవణంబుగా వెలలి చిందెఁ మర్దళస్వానవీ
చీకోచిఃప్రకటోల్బణంబులుగ విచ్చెఁ నగ్గకీదేహపా
పీరాశీకృతచంద్రికల్తనుక నూచెఁ స్వాదుతావాహినుల్

వ. అంత నృత్యాభిరామమూర్తియై

క. అప్సరసయైన మేనక
లిప్సానుభుమూర్తి కాకలీకలకేకా
వీప్సాకీర్తనఁ బాడెఁ గ
కుప్సమ్మాగ్జసము భావకూలంకషముఁ

సీ. రఘువంశప్రాణధారాభూతిముగ్ధమో
హనమందహసబాహటమూర్తి!
బాహటవంశచాపప్రౌఢవహనశో
భాధికక్రతాన్యభూపాలమౌళి!
యమృతకుల్యామోహనాపాంగరేఖాప
వన్నఖీ భాధునీశారమూర్తి!
నీశారమ్యబాహాశాఖానుమే
యాధికబలదీపితాంగకేళి!

నాయనా! రామచంద్ర! మందస్మితాస్య!
గాధిజుఁడు బ్రహ్మఋషియైన కథయు నిదియ
తపము ధర్మంబు వీర్యంబు తాము మూర్తి
సొంపుఁ గన్నవి యీ గాధిసూతిగాఁగ

వ. అని శతానందుండు విరమించిన జనకరాజు కృతాంజలియై విశ్వా
మిత్రుం గాంచి

గీ. అనుగృహీతుఁడ ధన్యుఁడ నధికదీప్త
తేజ! నాయజ్ఞమున కరుదెంచు నీవు
నీవు గాచుట; నా జన్మ పావనంబు
నిన్ను దర్శించుటయె పావనిష్కరణము

ఉ. నీ వొక వెల్లుకంబమవు నీగుణముల్ జగతీమహోషసం
ప్లావనదక్షముల్ మృదుకృపామతి! నీకథ దివ్యబోధ! నా
భావన దాఁటిపోయెను; భవత్కథలోని మహత్తులక వినఁ
నీ వరుదేర నా కృతువు నింగిని నిల్చె మహర్షిచంద్రమా!

గీ. ఇంతమంది సదస్యులు నీ కుమార
యుగ్మకము వినుచుండ మహోవిధాన
మైన నీ కథావిస్తృతి గాని వినిన
నా నిరంతమోదముఁ జెప్పలేను స్వామి!

మ. ఇవి రెండుఁ గడుఁ బ్రీతమైనయవి స్వామీ! నాకునుం ద్వత్కథా
శ్రవణంబుఁ రఘురామచంద్రముఖభాస్వద్దర్శనంబుఁ హృదం
తవికీర్ణంబయి లాగుచున్నయవి యైనఁ వేళయున్ మించెడున్
రవి సుధ్యాహ్నగతుండుగాఁ దిరిగి కర్మక్షిప్తకాలంబుగాన్

గీ. నాకు మీదివ్యముగు దర్శనంబు మఱల
నేపుప్రొద్దున; నియమునారితుని నన్ను
మీరు తీమియింపవలయు నమేయమహిమ!
స్వర్గశస్తకథాపరిమోళితాత్మ! ౩౬౫

మ. ఇది మీ యిల్లు; భవత్కృపామహిమయే యీ యజ్ఞ మీ యొల్ల నీ
యది; యెందుంటిరొ మీరు నెందు దిగిరో యీ యెందు లోపంబులే
నది యీ గాత్రములే భరించెదరు మానిశ్శేష! యీ భూసురుల్
సదయుల్ వచ్చిరి నీదువెంటఁబడి నా సంతోష మంతున్నదే!

వ. మీకుండఁటకు వచ్చిన సమయంబునందె స్వాగత మని నప్వసోపాధ్యా
యుఁడు సభాంధవ్ర్ డై విశ్వామిత్రునకుఁ బ్రదక్షిణముఁ జేసియేగిన

గీ. మునిశేఖానంముఁ డానందమూర్తి గాధి
సుతుఁడు సిద్ధాశ్రమస్థులు శ్రోత్రియులు
దిగినయెడఁ బర్ణశాలలు తీర్చి సర్వ
మైన వీళ్ళులు గలిపించె నంతలోన

సీ. అగ్నిహోత్రములకు నార్చినకుండముల్
త్రివ్వించి వేదు లండముగఁ దీర్చి
రాజభోజనయోగ్యరసపదార్థంబులు
పంపించి సూదకపాళిఁ బోడ
నగ్నులు దెచ్చినయట్టి బండ్లను నీడ
లందుఁ జేర్చి యనడుహంబులకును
మోప్పఁ జూచి తటాకశుద్ధవారినిఁ జేర
మెట్లు చెక్కించి సమృద్ధిఁ
రామలక్ష్మణులును మునిరాజు సర్వ
భూమిసురులును నానందమును వహించి
యంత నిర్వర్తితాహ్నికులై రి దినము
జనులుశాతిపములతో సందడించె

వ. అంత నేకాంతమ్మున శ్రీరామచంద్రుండు లక్ష్మణునితో నిట్లనియె

క. ఈ ముని లెవ్వగుచెప్పిన
సారకథాకథన మొక్కచాయన నడచుఁ
వీ రంతర్దీప్తులు బహు
ధాయాపేతసు[illegible] సారకథాంశులుఁ బిల్కి[illegible]

గీ. నీవి కొక్కసంగతిఁ జూచినావె వగ్గ!
అన్నియంశమ్ములును జెప్పినట్టితీరు
వేఱు; మీనకకథతీరు వేఱుగాదె
యనిన; నానని లజ్జాణుం డమృతమూర్తి

సీ. పగిలి తీవ్రనిలావర్తోత్థకార్వాన
కక్ష మ్మొదుఁజిల్లెడుకాయమోలె
నదరి లాజార్థితప్తాంబరీషాంతర
క్కృశవల్గనము నడ్డగించమోలెఁ
బ్రబిదిలి సుధార్ణవారినిపి క్తగాఢోష్ణ
రశ్మియూ సున్నపుఁకాయిమోలె
విఱిగి హాసంతినివిష్టాధికాగ్నిత
ప్తము తోడుపెట్టినపాలుమోలె
వేడితగిలియు నడిజాము వాఁడి చెడక
గోడిపాసియుఁ దాపమ్ము మోడి విడక
యాది ననదశాచైత్రీమాసాపరాహ్ణ
జరఠలుఠదాతపమ్ములు సండడించె

సీ. ముగుళీభవద్రక్తమోహనాంభోజాత
పతాగ్నికాంతిసంబంధకములు
గేహనిర్గచ్ఛన్నితీహరిపాదలా
క్షాముద్గవర్ణసంఘర్షణములు
కింశుకానోకహాకీర్ణపిసూనసం
బాధశోభావిమంజులములు
మాకందతరుపేటికాకిసాలయనీల
శోణకాంతిచ్ఛటాక్షోదకములు

పల్లవిలసత్కోకనదనవపల్లవపతి
సన్నిపారాగవల్లికాసంశ్లథములు
పల్లవాలాకదంబకపలలసంచి
గళితసుమ్మదుప్రలు సాంధ్యరాగములు నడచె ౨౭౮

సీ. ఉలిపిరు లౌచు బిట్టుప్పని యూఁదినఁ
దెరలుగా దెరలెడు సుగము లగుచు
నలిపిరు లౌచు వెన్నెలపుల్లు నఁ బరిం
చిన నాలక-తాకని సీము లగుచు
మెరమెరలాడి కిన్మిక్క పేని చొగ్గల
మొనల వెన్నెలతీఁగ మొలక లగుచు
విరవిరలాడి కుగ్విన పూపమొగ్గల
పలుచపేటలవోలెఁ బసగులగుచు

జలిమిరులు లేని వెలుఁగుల చొక్కిపుపు
వెలిమిడింబోని కాంతుల వెక్కసింపు
గాఁగ నచ్చిన శుక్ల పక్షమ్ము విదియ
వెన్నెలలు కాసిపించి కన్పించఁ జేసు

సీ. తామ్యాదేహాళీదత్తదీపమ్ము వె
డ్డముమోఁపుపడి కోలమ్ము కూసి
గగనవైసుంభమంగళతోరణ మ్ము
డలరత్నమగు నగుంభతి వెలింగి
వైదేహీయజ్ఞశాలాదీప్తనహ్నిమం
డలి యూజకర్షి మండలము గాచి
అఖిలమహర్షి తేజోవధూతాఖిల
దోషాచరేశ్వరుల్ తూలిపోయి

సంగతసమీరశిశిసంచారతర్పి
తాఖిలదివాభిత ప్రజనాళి పొలిచి
అల్ల యామిని యామిని యెల్లనోక మ
హాపురుషజీవితమువోలె నవఘళించె

సీ. ఛిన్నచాపస్థానస్థితి మూఁడువిఱుపులై
కుటిలభుగ్నక్రీడఁ గోడి కూసె
వెలుఁగునాఁగేళ్ళఁ దగ్విన తూర్పుపొలములై
సాధుసన్యశ్రీ యువన్ను పండె

ఒక మహాకృతి దిశాళికిఁ బూతియిడినట్లు
దిక్కోణావలభులు తెల్లవడినవో
సాధుసాధు పరిశంసారావములువోలెఁ
గలసిస్వని శకుంతకులముగాఁ జెఁ

తాండవోగ్రరుద్రతరుణీనవాగుణ
చరణకాంతిఁ బ్రభసంధ్య పోలిచె
భార సాగి పద్మబంధువు మండేహ
రక్తభార్గవీరంబు చెఱిఁప

వ. అంతఁ గృతాహ్నికుఁ డయిన జనకుండు విశ్వామిత్రుని రాఘవులం
బిలిపించి యథావిధి నర్చించి

శా. నీకున్ స్వాగత మేని చేయుటకొదో నీ యాజ్ఞగాఁ జేసెదన్
నాకున్ దైవము బంధువుఁ సఖుఁడనైనన్ నీవెగా సత్తపఃప్రాకాశ్యంబున కాదిమున్నిని నిన్నఁ బ్రహ్మర్షియై కౌశికుం
డాకాంక్షోపథ మెంతో చెడ్డనకదా! యంచున్ ధరాపాలుతో

ఉ. ఈ రఘువంశ బాలకుల నిద్దఱకున్ శివచాపదర్శన
స్ఫారవిచిత్రవాంఛ తుదిపట్టకు; దానిని దెచ్చి చూపినన్
వీరును జూచిపోయెదరు వీరిమనోజ్ఞ పథావతారు లు
ర్వీగమనా! యనంగఁ బృథివీపతి నవ్వి వచించె నీగతిన్

గీ. కన మహావీర్యమును మహాధనము నాత్మ
దీప్తతేజోదురాసదం బుత్కృష్ట
యజ్ఞ ధాత్రి సీతాభవ యైన కన్య
ఫలకర్షణ మీ ధనుస్సు మునినాథ!

మ. అచటన్ బూర్వము దక్షయజ్ఞమున దేవాధుల్ హవిర్భాగ ము
లక్కుమ్మలై పెర్చి పినాకపాణికి నొసంగం జూడమిన్ రుద్రుఁ డా
రిచి యీ దీపధనుస్సుకొప్పున విదిర్చెన్ వేల్పులన్ వేల్పు లూ
గి చెడింబారి భయంబునన్ హరుని కంగీకారముఁ జూపఁగన్

గీ. ధనువ్రతోడి పరోక్షంబును దొలంగి
యమరులకుఁ గాన్కగా నిచ్చె వారుఁడు దీప్తి
మును మహావీర్యమును మహాధనము వాల్మి
జనితతేజోమురాసదంబును మహోత్మ!

క. నిమిషిని నాఅన మిథిలా
ధిమాపతియు దేవరాతు సన్నిధి న్యాశం
బమరులు నుంచిరి యీ చా
పము నొకనిధి యయ్యో మాదు వంగడమందుఁ

శా. ధాత్రీదివ్యమహోపకీనుళసనాభ భూమిసంజాత నే
ధాత్రిశుండు గుణంబునఁ ధనువు సంధానించు నాతండుగాఁ
బాత్రుం డంచును సీత నిచ్చుటకు సంభావించితిఁ గాని యీ
ధాత్రీశుల్ ధను వెత్తనైనను నశక్తత్వంబె చూపించుటఁ

క. కూఁతు నిట వీర్యశులకును
బ్రీతి ధనూరత్నమును ధరాపతితతికిఁ
లోఁతైనదాని గాంచుచు
లాతితెలం పెట్టు లన్నలా! యది కలుగుఁ

ఉ. వచ్చినరాజులుఁ ధనువు వంచినపోడిమి లేదుగాని పై
పెచ్చుగ రోఁత నాపయినిబెట్టి స్మృతిఁ మిథిలాపురంబుపై
వచ్చిరి దండుతో సమదవైఖరిఁ బేదలయిండ్లు గాల్చి శ్రీ
ముచ్చిలి పట్టణం బఖలమున్ బెనుగోలకుఁ దెచ్చినంతటఁ

శా. ఏనుఁ జూచితి వారు కోపనుతి యట్లే పోదురేమో యటం
చేనుం జూచితి వారు పోదు రని యొక్కిఁడాదిఁ పోలేదు వా
రేనుం దర్పితదేవతాజనితవాహిన్యగ్రుఁడై తోలితిఁ
నానాదిక్కులకున్ ధతిర్పితసంతానంబు శూరావలిన్

క. ఇది యీ ధనుస్సుకథి తా
నిదియును రాఘవుఁడు వంచె నే నిచ్చెద నా
గ్నేమహిత యీ రఘువులతో
డిది సంబంధంబునుం గడిందియగుఁ గదా!

కీ. అంత ధనువును దెప్పింపు మనియె మౌని
సచివులంగాంచి తొండన జనకరాజు
సచివులును దెచ్చి భూపతిసన్నిధాన
మందు నర్పించి సచివులు నరిగినంత

సీ. దీక్షాయులు బలాధికు లైనవేలమం
ది జనమ్ము లాగుచుఁ దెచ్చినట్టి
యొక యష్టచక్రమా శకటి నొప్పిన యయఃపేటికాంతరమునఁ బెట్టినట్టి
గంధాగురుద్రవ్యకలితపూజాన త్త
చిహ్నితమై ప్రకాశించునట్టి
సాశ్చర్యభక్తిభయశ్రద్ధముగ నిల్చి
చూపఱు మూకలై చూచునట్ట

ధనువుఁ గనుగొంచు జనకుఁడు మునిమహేంద్రు
యజ్ఞరాట్సదేవతాధ్యక్షభుజగ
మానవేంద్రులు గొనరానిదైన ధనువు
చూచినారుకదయ్యా! యంచును వచించె

క. మీ యిష్టము తెప్పించితి
నాయుష్మాతులను జూడుమనవే! యనె గా
ధేయుఁడు రాముని గాంచె వి
ధేయుఁడు రాముండు నేత్రదీధితు లేచెఁ

సీ. అన్నయా? తమ్ముఁడా? యని వెక్కిరింపుగా
మునిసిచాటుగఁజేసి యనియె నొకఁడు
యేనయొల్లిన దండితినచ్చట యంచు
నుండదటం చనుచుండె నొకఁడు
ఏ మహాప్రభుసైన నెక్కు పెట్టినలె
నాయ నీయన యేమొ యనియె నొకఁడు
యేదియో లేకపోయిన రట్టుపొందిన
ధనువు తెప్పించునా యనియె నొకఁడు

రామచంద్రుఁడు ధనువుఁ జేంగఁబోయి
తెఱచి మంజూష ధనువుపై దృష్టిపఱపి
కౌశికునివంకఁ జూచి ప్రకాశమాన
మందహాసాభిరామాస్యమండలుండు

క. ఇది మొదలు తాఁకెదన యె
త్తుమనో పయి నెక్కుఁ-బెట్టుమనో యత్నింతుఁ
ముదల; యనిన గాధేయుఁడు
సదమలరఘునంశేజలధిచంద్రమ! రామా!

గీ. తాటకాప్రాణపథనిరాఘాటసూర్తి
కోటిమారీచఘనన బాహుటశక్తి
క్షుద్రదైత్యేయకోటిసంస్ఫోటభయద
తాఁకవే యింతయే చాలు ధనువునకును

న. అని విశ్వామిత్రుండనినంత శ్రీరాచంద్రుండు తత్సభాభవనసికట
ప్రాగ్దిశాసౌధంబు పైయంతస్థున నంతఃపుర స్త్రీల కదలిక గుర్తుపట్టి
తలయెత్తిన

సీ. ఇద మిత్థ మని నిర్ణయింపఁగారాని దే
హోన్నతో రూపుఁ గైకొన్నయట్లు
జన్మజన్మాంతరసంగతిమ్మిన యా
శాబలం బవధికి సాగినట్లు
పాణిముల్ బయటికివచ్చి ముగ్ధాకార
మెనయించి దర్శన మిచ్చినట్లు
తనసృష్టిలోని యుత్తమభావ మానంద
ముగఁ బొంగి బింబమై పొడిచినట్లు

లల యరుంధతియును నహల్యయును గౌస
లాత్మజాతయు మువ్వురి యాననముల
కన్నను బవిత్రి మగుమ శృంగారభావ
మొడిసిపట్టిన ముఖచంద్రుఁ డొకఁడుతోఁచె

సీ. పునఃశుద్ధవర్ణంబుముద్దమోమానరుచి
ప్రకటరేఖాసహస్రపరిధి
బాల్యయౌవనదశాపరిణామసంధిత్ర
పాముగ్ధనేత్రశోభాపయోధి
పుష్కలాభివ్యక్తముగ్ధచిక్కణకపో
లశ్రీగకాంతివేలాసుధాబ్ధి
శతసహస్రమనోజచాపలస్తకమహా
భావపుండీభూతఫాలపీఠి

యై దృగింద్రియగతిపథమార్గ మగుచు
హృదయదహ్నుమై రక్తధూనిలీన
వేగమాధుర్యపరసీమయై గవేషి
తాగ్రసంప్రాప్తియై దర్శనాధ్వ మొదిగె

ఉ. శీరఘురాముచందునికుఁ జిత్తము జానకిపైఁ గరంబు వి
స్ఫారగభీరాసలస్తకముపై యుగపత్రిక్రియఁ జిత్రమయ్యె నం
ధారతిఁ గోటికొక్కఁడన గుణంబు బిగించుట లాగు టింతయున్
నేఁడెటులుంగ నొక్కసడి నిండిన శబ్దము కల్లు నంతకున్

సీ. మంజూషలోని యనర్ఘ్య కోణం బందు
నొక్క తాళిలం గొప్ప నెక్కువెల్లఁ
గాఁబోలు మంజూషికావినిర్గమనంబు
వేళకే జ్ఞానల్లి బిగిసియుండెఁ
దాళిప్రమాణమౌ ధనువ్ర జానకిదృష్టి
కడ్డమ్ముగా వచ్చునంచు నెంచెఁ
గాఁబోలు నడ్డంబుగా ధనుస్సును బూని
పిడి బాకువలెఁ దాఁకు వీలు లాగె

నతవిదృష్టికి జానకి యాఁగలేదు
అనిమిషృష్టికి శివధను స్సాఁగలేదు
సీత పూజడ వెన్నుగా శిరసు వంచెఁ
జెఱకుగడనోలె నడిమికి విఱిగె ధనువు.

శా. నిష్టావర్షదమోఘమేఘపటలీనిర్ముక్తచ్ఛదుద్యోతితే
స్పేషేరన్మదమాలికాయుగపదుజ్జృంభన్మహాఘోరబం
హిష్ణుస్ఫూర్జథుమండఘుర్ఘురవాహీనక్రియాప్రౌఢి ద్రా
ఘిష్ఠంబై యొకరావ మంతట నెసంగెన్ ఛిన్నచాపంబునన్

శా. హేరంబోన్నతనూర్వకర్ణవివరహ్రీకారియై షణ్ముఖ
స్ఫారద్వాదశశక్తగోళవివృతిస్వీకారమై శైలజా
వ్యాకాజన్నవఫాలమండలవిభుగ్నక్రీడమై యాశ్చల
ద్ధీరుగ్విప్రియభంబుగా ధనువు వికారించె శైవలోకంబులన్

శా. నృత్యన్మంజులతారహారకబరీనిర్ముక్తమౌక్తామణి
ప్రత్యగ్రప్రసవత్రీసంకలనదీవ్యత్కంధరాభేద సా
హిత్యప్రాథనవాప్తనోటనపటాహిత్యప్రశస్తచ్ఛదృ
గ్వీర్యాకారమనోజ్ఞమై ధనువు మోరిగెన్ స్వర్గలోకంబులన్

శా. దర్పస్ఫీతకృపాణసన్నిభధనుర్బంధద్దృఢాంగోరణీ
సర్పద్వీరచమూపథశ్లథనమై ప్రసంసత్కలాకౌటికా
కూటాస్పపరికటోగ్రసాహ్వసనమూర్ఖిణ్ణాభదారిష్ణమై
దర్పాడంబరమై ధనుస్సు మొఱసెన్ దైతేయలోకంబులన్

శా. స్ఫీతాస్ఫాపదవిస్ఫులింగలపయఃపీయూషధారాధునీ
నీతాస్వాద్యతిరస్కృతాల్పవచనస్నిగ్ధాననాంభోజసం
ధాతీక్ష్ణంకరమాగధోల్బణము నానామేదినీరాట్ప్రభా
గీతిస్వాదుమనోజ్ఞమై ధనువు మోరిగెన్ రాజలోకంబులన్

ఉ. మేలుగ గాతిమాశ్రిమము మీఁదుగ నల్ల విశాల మీఁదుగన్
లోలత హూలలోకనృపలోకములం బనె వార్త రామునిం
జ్వాలభుజాభిరాముఁ డరవిందవిలోచనుఁ డన్న వార్త యా
భీలసురారిమండలవిభీషణమూర్తి యటన్న వార్తయున్

గీ. ఎంతవఱకు ధనూరావ మెల్లదిశల
నపరితితాత్ముగా నార్చి నంతవఱకు
జనము లెల్ల దిమ్మెక్కి న శ్రీవణకుహార
బలవిశేమానసులు నిలంబడిరి శిలలు

క. ఆ యజ్ఞధాతికర్ణ
మై యెసఁగిన హృదయభోర మంగయుఁ దీరన్
శ్రీయుతుఁడు జనకభూపతి
యాయతనిశ్వాస మొకఁడు దంతట నడలెన్

క. జనకుఁడు గాధేయునకుం
బ్రణామ మొనరించి రానుభద్యనివంకం
గనుఁగొని యొక్కనిమేషము
తనసచివులఁ గాంచి యనియెఁ ధాత్రిపతియున్

ఉ. నేనును బ్రహ్మవేత్త ననె నిల్వెను నన్నును గన్న శేఖర
శ్రీనిధి యంట నే ననిజంబుగ నాయనపేను యీ యయో
ధ్యానగరాగ్రపేసియును నాతనిగౌరవ మేమి చెప్పఁగాఁ
దానును నాకు వియ్యమగుదానికిఁ దాన పునాది వేసినో

శా. నాకుఁ బ్రాహ్మవిధిఁ సమగ్రమును సంధానించఁ గాదన్నమున్
నాకన్నఁ గడుప్పడ్డఁ డించఁగఁ ధరానాథుండు వేసన్నచో
నా కౌతూహల మంత గౌరవము కట్టా! భావిసంబంధసం
జ్ఞాకంబై హృదయంబు దాచిన యవిస్పష్టోహమే కావలెన్

సీ. కుతికనందనతపోగుప్తులై రామలు
మ్మునులింద వచ్చిరి తనకొడుకులు
శివధనుస్సును వితతి రటంచు దశరథుం
డుం గుతూహలసిద్ధి యొనుంగవలయు
సిద్ధాశ్రమమ్మునఁ జేసిన యాగర
క్షణము మారీచశిక్షణము దెలిపి
యటమున్న తాటకాపాణిఘాతమ్మును
మలదకరూశభూములయు బెడఁదఁ

దొలఁగఁబెట్టుటయును గౌతమోల్యహల్య
లుపలభావమ్ము వీడుటయును మిథిలుగ
విచి యట్లమినాటికే పెండ్లివారు
గూడి యిట నన్నుఁజూడఁగా జూడవలయు

గీ. ఉభయపక్షమ్ములం దీయనో స్థితిగ్రి
హింపనో గాధితనయుండె యెల్ల వాఁడు
పృభువు కుశికాత్మజుని యాజ్ఞ బడిఁ జరింపు
డా పృభువు చెప్పినం బోవ నగు నయోధ్య

న. అని జనకుం డనుచుండ

మ. వినుచుం గౌశికుఁ డయ్యో! తఱు ణము సంపింపఁ వలెఁ గాదె నం
చిన యే కోర్కియు నెండి మోసిపోయిన వాచిత్తంబు నీ మాట వి
చునె తా బొడిదబోద వోలె జపరించుఁ జానకీరామచం
ద్రుని గన్నారఁగఁ గాంచిపోవుఁగను నేనుఁ నోచనే యంచనఁ

చ. జనకునిమూఁత్రు లెంతనుతిళాలులో! రాముఁడు విల్లు చేర నే
గిన తోలితీఁ జూచుమనె కేవల మీయన విల్లు వంచు నం
చున మది నిర్ణయించి విశుద్ధమనుస్కులు దారిబత్తెముల్
గొని చనుదెం దూతలను గోరి రథజ్ఞయుఁగా మహాత్ములై

మ. రయరేఖావాయుపుఖరింఖతెపథుల్ రాజీనబంధూజ్వలా
న్వయచూడామణిఁ జేఁ నేగిరి భటుల్ వై దేహుఁ డానందత
న్మయుఁడై గౌతమునిం బురోధసు శితానందుఁ విలోకించి ధీ
నయవంతుం డిటులఁ బచించెఁ బ్రభువా! నాతమ్ముఁడుఁ రావలెఁ

సీ. అని కుశికాత్మజు నంపి యో తెపముల
ముద్ద! నా తమ్ముఁడు బుద్ధిరాశి
బహుధార్మికుఁడు కుశేధ్వజుఁడు నాతోఁ బాటు
వత్సరాఘువముఖవనజదగ్ధ
నానందమును బొందనొఁగదా సాంకాశ్య
పుర మేలుచుండె సోదరుఁ డతండు
నొడ్డునఁ గుమ్మిన యుసిరిక తోఁటల
యిక్షుమతీనది యే పురంబు

పరిఖ సాంకాశ్యమదియు నాపురమునంకుఁ
గలఁడు నాతమ్ముఁ డాతఁడు క్రతుధరంబు
పూనఁగలవాఁడు పిలిపింతు నేను వాని
నంచు గౌతముఁ బట్టు లనియె మఱల

ఉ. సీతను గిందనంచు నొకచెల్వున గుచ్చువాఁడు కాఁడు న
ల్లే తనచంక కెత్తికొని యెల్లెడలఁ జనుచుండువాఁడు తా
నాతఁడు రామచంద్రుని రయంబునఁ జూడవలెఁ గుశధ్వజుం
జేతము చూడకుండ నొక చిన్నము నిల్పులలేను గౌతమా!

వ. అనిన శతానందుండు వేగరులగు దూతలం బంపినఁ గుశధ్వజుండు
మఱునాఁటి కేతనభాగ్యంబో యూఁతులైన మాండవీశ్రుతికీర్తులతో
వచ్చి స్త్రీ లంతిపుర మేగఁ దాను సభకు వచ్చి

సీ. రామభద్రుని మహాప్రతిభాతనువుఁ గాంచి
గాధేయమృగపదకమల మంటి
రాజబాలుని ముఖారాభోజదీధితిఁ గాంచి
గౌతము నభివాదకలన నెఱపి
లక్ష్మణాగ్రజు ద్వయశ్లాఘ్యకాంతులు గాంచి
జనకభూమీశు దర్శనము జేసి
తగణినంశ్యుని స్నిగ్ధతనువు సర్వముఁ గాంచి
మైథిలేయుల పరామర్శ జేసి

యున్నతమ్ములఁ కెదురుగా నరుగుదెంచి
నిలున నార్ఘ్యంబును శీరంబులను వంచి
సన్నుతులు పెట్టినంతఁ గుశధ్వజుండు
నిరువురను రెండుచేతుల నితిసికొంచు

వ. శ్రీరామచంద్రుని సర్వాంగములయందుఁ జేసిన మా స్తస్పర్శచేదన
సౌఖ్యానుభూతిఁదెలియఁజేయుమఁ గుశధ్వజుండు వేగమ్ముగానంతఁ
పుర మ్మిగి నవ్వుచుఁ దన కెదురువచ్చిన సీతంగాంచి తానును
పకాలున నన్వయామెను దగ్గరకుఁ దీసికొని తొడపై నెక్కించుకొని
చిబుకంబు పూని

సీ. ఈ తల్లియొ చిన్నియిల్లాలు శివధనుఃఖండనోద్యోగునకు రాఘవసుతునకు
నీ చిట్టి యగునటే యింతకోడలు సూర్య వంశవృద్ధులకు దీవ్యద్యుజులకు 393

నీ పాపయశ చింతయివుర్వైన స్నుష నీ
పారుంధతులకు దేజోవనధులకు
నీ యన్న యశ సిగులెత్తినట్టి పతాక
యిక్ష్వాకువంశకీర్తిందిరకును

నని కనుంగోనలఁ దనయాత్మయెల్ల
వెలికిరాఁజూచి కూఁతును విడువలేక
విడువలేకయ చనె సభావీధి కటఁ గు
శధ్వజునకు రామునియందె సర్వదృష్టి

క. అట దూత లరిగి సరయూ
పుటభేదమునందు గుప్తిఁబొరయు నయోధ్యా
పుటభేదనంబు మూన్నా
ళ్ళటవీనదిసమితి దాఁటి యరిగిరి పెలుచఁ

క. జనకునిదూత లటంచును
వినుచునె నరపతి ప్రవేశపెట్టుఁ డనియె వా
రును బద్ధాంజలిఁ బ్రియ
మున జననాథుఁ గనఁబోయి మ్రొక్కిరి రాజఁ

వ. మహారాజా! జయము! జయము! మేము మిథిలేశ్వరునిదూతలము, వశిష్ఠగుప్తులగు మహారాజులను శతానందగుప్తులగు మహారాజులు కుశలం బడిగి

క. శ్రీగాధేయర్షి మహేం
ద్రానుపరిరమ్యవాక్యుఁడై ప్రభువులతో
నీ గాథ చెప్పఁ డనియెను
చేఁగకలుగు శివధనుస్సు చెందిన వార్తన్

సీ. సుర లిచ్చినారన్న, గిరిజాపతిధనుస్సు
మా యింటనుండిన మానవేంద్రు
లరుదెంచినారన్న, యడిగి ధారణికూఁతు
వీర్యశులకును నెక్కుపెట్ట లేక

ధను వూగినారన్న; దర్పితులై మిథి
లాపురిమీఁద బలంబుతోడ
డండెత్తినారన్న, దళితభుజాబలు
లై గోడిచెడి పాఱి రన్నవార్త
యఖిలనృపలోకమునకు మీ కవగతంబ
యట యద్భుచ్ఛాగతుల్ కౌశికానుగంత
లైన మీసుతు లిద్దఱు నరుగుదెంచి
నా కునూర్తుల గెలుచుకొన్నారు రాజ!

వ. అయ్యోనిజయుఁ బెద్దదియు నగు సీతయు నూరియుఁ జిన్నయు
నగు నూర్మిళ సీ కొడండ్రు

క. రా! కొడుకులఁ గాంచెదవును
రా! కోడండ్రను గనంగ రామోపయమ
శ్రీకౌతూహాల వేగుం
డై కౌశికుఁ డటనుటించు నయ్య నరేంద్రా!

గీ. అని కృతాంజులులై వినయాభిరాము
లగుచు దూతలు నిలిచిన ననినాథుఁ
డుదరి మేఘోదయంబున నుచ్చలీంధ్ర
ధాత్రివోలిక శ్రవణరంధ్రములు పొడిసి

గీ. సూర్యకుల దేవతలు వశిష్ఠులును నన్నుఁ
బంపు మని రేను బంపితి బాలఘులఁ
కౌశికులు చెప్పినంతయుఁ జేసినారు
గౌశికులు నధికంబుగాఁ జేసినారు

వ. అని యయ్యా! త్రిభువనములగురువ! వశిష్ఠ! సూర్యవంశభాగధేయ
వామదేవ ! యోయి దిలీపమంత్రి! సుమంత్ర!

క. విన్నారు కదయ్యా! మన
చిన్నలు మిథిలాపురంబుఁ జేరిరి జనకుం
డన్నుల నిచ్చునఁటె మన
క న్నరనాథులకుఁ బొత్తు లంగీకృతమే?

శా. యోగ్యంబై శుభమైన మార్గములనే యోత్రాకృతిన్ మీరు నా
భాగ్యంబన రథమున్ వెలార్చెద గయా వైదేహసంబంధమున్
యోగ్యంబంచును మీరు లెంచెదరయే నోహో ప్రభుల్ వెంటనే
యుగ్యంబుల్ సమకూర్చి పోవలయుఁ గాదో శ్రీనిదేహంబులన్

గీ. అనిన నౌనౌ టంచును నఖిలసభయు
నొక్కయుమ్మడి లేచి యొక్కొక్కరు శకట
ములకుఁ దారులు వెయింప బూజ దులుప
గ్రొత్తంగులు వేయింపఁ గుతుకపడుచు

సీ. అగ్నిసంగ్రహణమ్ము హవ్యార్థవస్తుసం
పాదనమ్మును జేయుఁ బరవసంబు
శస్త్రంబులకు నికషమ్ము పెట్టుట రథ
మ్ములు సజ్జములు చేయుఁ గళవళంబు
సాకేతపురరాజ్యసంపద కన్నవెన
వస్త్రభూషల నేర్చు పదిలపాటు
కిట్టు చెప్పులు కోల్కిట్టులు చెనిజంపు
లాదిగా సమకూర్చు నంబగింపు
గాఁగను బ్రయాణసన్నాహకలితవేగ
రమ్యముఖులైరి నాల్గువర్ణములవారు
నంతిపురమునఁ బురమున నంగనలకు
నే మడతేఁ దీయవలయునో యెఱుఁగరాదు

చ. తెల తెలవారినఁ బయలు దేరుట యైనఁ బురంబునందుఁ బె
ద్దలు నొకగుత్తితీసినను దాము లతాంగులు సద్దిసర్ది పె
ట్టలు రవణించుచుందు రొకటే పనిగా వినురింపఁబోరు ముం
గిటుల రథాలు విప్పి కనుగేవల నిద్రలురాక సారథుల్

ప. అమ్మటునాఁ డుషఃకాలమ్మునందు

శ. అన్యోన్యాహ్వానధురా
నన్యాహతరావబధిరితాశాగతి రా
జన్యభటఘోషవిచలన
విన్యా[illegible] వయోధ్య వెక్కస మయ్యెఁ

వ. అంతఁ గొంతసేపటికి

క. కప్పెడు కప్పెడు చీఁకటి
విప్పసి దారిఁబడి చనుప వెడలినతీఱ
జప్పరములు శకలంబులుఁ
దెప్పలుగా నగుచు బయలుదేరె నెసగఁగా

క. ముందటిరథముల దీప్తా
నందాననులై కృతాగ్నిమర్షణులు ఋషుల్
ఛందోముఖరాననులై
స్యందిశుభపరంపరానుషంగులు సనఁగా

సీ. దర్భాసనమ్ములుఁ దడియంగవస్త్రముల్
గా వశిష్ఠాదు లగ్నిమునఁ జనఁగ
నావెనకఁ దశరథుం డరిగెఁ బౌష్యంబుల
భరతశత్రుఘ్నులు బలిసి రాఁగఁ
గౌసల్యకును సుమిత్రయు
కైకేయి యాదముల్ కదలివచ్చె
నావెనకఁ శేషపుచ్ఛాభిరామంబులై
పెఱయేల్లవారలు తొఱఁగలింప

నొకమహాపూరుషుఁడు హేతులోప్యంగాఁగఁ
జాచి సూర్యనుసాఁర మాచరింప
బోరగిలఁబడి సాగినపోరు దోఁచె
నరదములకట్లు వియదధ్వచరుల కపుడు

వ. వశిష్ఠముఖంబు వామదేవగళంబు కౌసల్యాదశరథవక్షంబు భరత శత్రుఘ్నతదంబాబాహువు పరరాజన్య పరిచారిక దేహయష్టియు నగు నప్పెండ్లి చనుప పోవుచుండ దశరథుండు సుమంత్రునిఁ బిలచి

క. మన మటనుఁ జేరునంతకుఁ
జనుదెంతురే? యల్లుమాని శాంతియు నవినఁ
మనతోడఁ గలసికొందురు
ధనుజాధిప! దారిలోన మఱి వా రనినఁ

సీ. అగ్రయాయుల నశీసాముల ఫాలభా
గములఁ దేజోమూపకాంతు లగుచు
ననుయాతదశాథానినాథ తత్పుత
ప్రతిబింబముల బింబభావ మగుచు
స్త్రీలోకవదనగాజీవసంస్పర్శ హే
లాముగక్షవిచాలనము లగుచు
ముగ్ధచ్ఛటాగుణీభూతనా నాయుగ
భూషామణీకాంతిపూరము లగుచుఁ

గదలినవి బాలమార్తాండకోకునగార్ద్ర
మసృణమందారమాలికావిస్ఫురగ్ర
శస్త సుకుమారకాంతిప్రసారణములు
కమలినీకన్యకాత్రపాకారణములు

సీ. ఎరుఁగ నేగుచో నెదలపై హారనా
యకరత్నముల కంపు లప్పవెట్టి
యెడనుకుఁ దగుచు నేగుచోఁ గుడిబుజ
మ్ములఁ సంగచ్ఛవుల్ గిలకరించి
కుడివైపు తిరిగి యేగుటయుఁ వామాక్షీ
లాలితాపాంగమాలలను గఱిపి
యాగ్నేయ మీశాన్యమై చోగ ముప్పాతి
కమొగంబు వెలిసిడఁగా మలంగి

సాగి ప్రొద్దెక్కినకొలంది చండకరుఁడు
దాని మలకలు తిరిగిన దశరథేశు
సైన్యములయందుఁ గాంతిప్రసారచిత్ర
వల్గుగనుఁబుఁన్ వలొవిఱులు జేసె

వ. ఇట్లు ప్రయనంబుసేసి మూఁడవదినంబున రాహుకాలంబు దాఁటిన
వేళ దూరంబున శాంతర్వ్యశ్వేంగు లరుదొంచురథంబులు గుర్తువట్టి
పెండ్లిబాడ్లన్నియు నాగిన శబరిపాయ గోదావరి కెక్కినట్లు వారు
వీరుఁ గలసికొనినంత 3౫౨

సీ. శ్రీవసిష్ఠులు ఋశ్యశృంగులుఁ గలసిరి
యంత బద్ధాంజలు లవనిపతియు
నల్లుమూవియుఁ గూడి రననీపతి మునీంద్రు
కుక్షిపై నంజలిగూడిన శిర
సుంచి నీ కరుణారసోద్భూత మగు రాచ
నిసుగు పెండిలికి మాని! న్వదీయ
మాగమనంబు సర్వార్థలాభం బయ్యె
నన ఋశ్యశృంగుఁడు నవనినాథ

రామచంద్రుని పెండ్లికి రాని నేను
రాకపోయిన మీశాంత రాదుగాని
యేను బ్రియశిష్యు పెండ్లికి నేఁగి రాక
పోవు లేమి? యులంచును మోదలించె

వ. అంతఁ గౌసల్య వచ్చి శాంతం గౌగిలించుకొని ముద్దాడి "తల్లీ నీవు వచ్చితివి; నాబరువు తీరినది; మాడుపట్టున నింతచయిరుపెట్టుటకు మంగళహారతి పళ్ళెము పట్టుటకుఁ దమ్ముని దిద్దికొనుటకు నాడపడుచువు వచ్చితి"వని పొంగిపోయె. సుమిత్రాకైకేయులు శాంతను రాచుకొని తిరిగిరి; పరిచారికలు మందహాసములతో విస్ఫారితనేత్ర ములతో దూరమున వినయ మవలంబించిరి; నమస్కరించిన భరత శత్రుఘ్నుల మూర్ధ్నులఁ జేయియుంచి శాంత పరామర్శించె నంత

గీ. శాంత కనుసన్నలంబడి సర్వమందు
సాధువుఁ బ్రియంబునై యూజ్జ్వలాగె గౌర
వంబు గల యింటి కగు నాడపడుచు రాక
యెంత శోభాయమానమో యెఱుఁగఁబడుచు

సుముఖుఁ.

వెడలి విచిత్రవిచిత్రగతుల్
కడవఁగడంగి కడంగి రథుల్
నడపఁగఁ దూలిన వాజిసమూల్
కడచిచనుఁ ముఖక సకశిల్

రథగమనమునకోహాయము.

అనఘమహాములు థే యు చదల్చినంతన్
గనలి తురంగవల్గుగాఢ వేగదీ పిన్
జని కడచన నశ్వసాంఘుల్ విలాసా
ననులు రథములాపి నవ్వచుండ్రు కొంచెల్

వ. ఇట్లేగి మఱునాటి ప్రొద్దుట విదేహంబులు చేరినంతఁ దమవిడిసిన సరస్తీరంబునందు నుండి రామలక్ష్మణులు వచ్చుచున్న రథంబులు దర్శించి యెదురుపోగా ముందటియరదంబున నున్న యరుంధతీదేవి దిగి నమస్కరించిన శిశువులను దండ్రులారా! మిమ్ము మాతాపితలు ద్యావాపృథువులును నపాంనపాన్మఖులునునైన ఋశ్వేనదేవతలు నాశీర్వయింతురుగాక యని యాశీర్వదించినంత

శరభము.

చెలువుగట్టిన రత్నకంబళీ జెన్నుగాఁ బఱపించి యే
డ్డెఱను గౌతముఁ డుండె బండ్లను దించి పెద్దలు సేరఁగాఁ
గఱదలాడును గౌతముండును గంధ మిచ్చి సపర్యగాఁ
దఱఁగలించిన కన్నుదోయిని దోయిలించి మహానృపుల్

మహాకర్.

మా ధరాపతిసుత ధరాసుత మీరు మన్నించిరేని మీకుఁ గోడళ్ళు
భూధరేంద్రులు బాహుశాలులుమీకుఁబుత్రికారత్నమ్మునిచ్చెదము
సాధుమూర్తు లనుగ్రహించుఁడు రసపాధులు పానకాలకావళ్ళు
సీసపుల్ గొని యనుమతించిన మీకు సీతమ్మ నర్పించిపుచ్చెదము

క. అనిన వశిష్ఠులు కాని
మ్మని సానక మంజలించె నంజలి నృపుఁడుఁ
గొనె బంగరుబిందెలు సై
కొనిచనె శాంతమ్మ చీరకొంగు విఱుచుచుఁ

సీ. అంత జనకరాజు నగుఁదెంచి యుదాత్త
సమ్మదాభిరామసౌమ్యవదనుఁ
డగుచు నిలచినంత నరసి కృతప్రణా
ముండు నగుచు దశరథుండు వేగ

క. ఒకనెల నిలచిన నీ ర
తికిఁ గల్గిన శిశువు మీకు జానకిపతి యా
టకు నీ కృపావిశేషము
సకుఁ బదునాఱేండ్లు పండినది పంటసుమీ!

మ. అన నీగర్భ్యుఁ డానవోజ్జ్వలితహోసాంకూనుఁడై కన్యకా
జనకుం డేను గ్రహించు నీకరుణచే సాగుఁ బుణ్యాజ్ఞానిబం
ధన లన్నిఁ నగి కోసలేశ్వరుఁడు విద్వాంసూ! నే జేయు సా
చినవాఁడఁ మతి నీవు దాత వనిఁ జిన్నారినవ్వొప్పఁగా

చ. జనకుఁడు నీవుచెప్పినది సత్యము గర్గ్యము కిట్లహేతువో
విని భవదీయు మీ పలుకు విస్మయమందితి నైన నేను మీ
రనినది నేయువాఁడ భవదాగమనంబు ప్రమోద హేతు వ
య్యెను మునిలోకనాథు లిట కేగుటచేత వశిష్ఠ లీ గతిఁ

మ. చెడుఁ గల్పాంతమునందు నేనియు నియచ్ఛృంగాటకాగ్రస్థలీ
గుడపుష్పాకృతులైన దంపతులు నాకుఁ బచ్చి రిల్లాగిలం
దడుగుల్ వెట్టిన మోక్షమట్లుగ వశిష్ఠుం డంధతుల్ పండి క
న్నడిగాని తొల్లిటి త్తనంబులకుఁ బుణ్యంబుల్ కనంబోముగా

క. మీ రనిన నాయెవఁ గల
గౌఁ బాపం బదెంత కన్నడునో స
త్కారముల మీకు స్వాగతి
పాఁగిఁబించిన జనుస్సుపవ్యంశంబున్

ఉ. బంధుర మే పురాతపసు పంటకు నోగ్గెనో రాఘువాళిసం
బంధము గల్గె మీకు నిమివంగసముద్భవ బాహుశాలితా
సింధువులైన నీసుతులఁ జెందిన కీర్తిజ్యోత్స్న నీదురో
మాంధువులంగనన్ జలువలై పులకల్ ఘటియించుచున్నదో

క. శేషు నొలి వెఱుఁగు రేకలు
పాఁగిఁపించినయంత సవనభారము తీరున్
నీ పుత్రీలపరిణయమో
భాపర్యాప్తంబు నీదు భావమ్మునకున్

వ. అని వారి నారి విడిపించిన

కములనగి.

జనకునింట దశరథేశు సౌమ్యభావ మెంచి తనర
జనకు సౌమ్యతఁ గని దశరథేశు నంట
మనసులందు నొకరు నొకరి మార్దవంబె చూచి
యనఘ ముదితులైరి యిద్దఱైన పెండ్లివారు

క. జనకుఁడు నిర్వర్తిగిమై
చన సవనకలాప మెల్ల సంధ్యాకార్యం
బోనరించి మొగుడుకొను యా
మిని మునివెన్నెలసుఖంబు మీన వహించెఁ

గీ. పెండ్లివారికి గౌరవప్రీతికరము
గాఁగఁ బ్రథమయామంబెల్ల మోగ్గుచున్న
శతధనుష్మద్భుజాగ్రనిస్ఫారితవిశి
ఖాసనజ్యాలతాధ్వాన మావరించె

వేగవతి.

మొగి నెచ్చటఁ గ్రిమ్ముకొనుఁ
జ్యావల్లి రవంబులు పాదులుగాఁగఁ
నిగుడుఁ ముసురై నినదంబుల్
సంవేల్లితరుదుగ్ని వింటిరవంబుల్

మ. ధనురాస్ఫాలనకర్కశధ్వను లుదాత్తంబుల్ సమాక్రాంతముల్
చను దిగ్వీథుల నెచ్చటఁ రఘుకులస్కందోగ్రబాహావిదా
రణభాస్వావధనుర్ని నాదములు నారంభించి యచ్చోటఁ బో
వును దత్పూర్వతరంగసంతతి పునఃపుష్టోగ్రశబ్దాహతిఁ

గీ. శతధనుష్మద్భుజాగ్రవిస్ఫారితవిశి
ఖాసనజ్యాలతాధ్వాన మావరించె
మఱిలఁ బ్రీత్యుష్మశబ్దాయమానసౌఖ
శ్యాయనికగీతితతులతో సాగుదెంచి

శా. స్ఫీతాపస్తాదవిద్యుజ్జ్వలపయఃసీయూషధారాధునీ
నీతాస్వాద్వతరప్రగల్భవచనస్నిగ్ధానాంభోజసం
ధాతీర్థంకరమాగధోల్బణము నానామేదినీరాట్సభా
గీతిస్వాదుమనోజ్ఞమై ధనువు మ్రోగెన్ రాజలోకంబులన్

వ. అంతఁ దెలతెలవేఁగుతోఁ జానకీ వివాహాదిదృష్టుఁలైన హిత
భూపాల సంతానంబు లరుగుదెంచిన

క. వాజుల శ్రీవోయుగము
ధ్వాజిగరమణీయమణివితానాంశులుగా
శ్రీజనకరాజు మురిగిలి
పూజాపుష్పము లుషస్సు పొడిచెఁ దఱిచై

గీ. సారసహితుండు సూర్యుఁ డనూరుసహితుఁ
డగుచుఁ బ్రాగ్గిరిన్నపీఠిక నెగసినంత
రహిఁ గుశధ్వజయుతుఁడు సీరధ్వజుండు
నవమణిస్నిగ్ధసింహాసనమున నుండి

గీ. మంత్రిని సుదామునాఖ్యుని మందలించి
యోయి సఖుఁడ! నీవేగఁగా నొప్పుఁగాదె
యాత్మజులతోడ దుర్ధృషుఁడైన దశర
థేశు నెమ్మోమునుఁ గొనిరాఁగ నిచ్చటికిని

క. అనిన సుదామనుఁడుం
జని యినసంశ్యుల విడిదు లేగి నృపు శిరసా చే
సిన ప్రణతిఁగ రఘుకులవ
ర్ధన! సామాత్యుండు రాజు రమ్మనుచుండెన్

మ. గురువుల్ మంత్రులతోఁ సభాస్థలమునన్ గూర్చుండి నీ పుత్త్రులున్
గురువుల్ నీవును రండటంచుఁ బిలచెన్ శ్రోణీశ! వై దేహుఁ డం
చురవోఁ బ్రేమ సుదామనుండు వలుకన్ బ్రోద్దామసమ్మోద ని
ర్భరుఁడై కోసలరాజు వచ్చితిమయా వైదేహునాస్థానికిన్ 303

గీ. అని సభాంభవుఁడై న్నపుఁ డరుగుదెంచె
నంత నంత నోపాధ్యాయుఁ డరుగుదెంచె
నంతనంత సపు త్నీకుఁ డరుగుదెంచె
నంతలోన వియ్యంకుఁడై యరుగుదెంచె

క. వారల వీరల కలయిక
పారావారప్రీహాపారావార
స్ఫారతరమోదసంగను
మై రోచిగ్గాసదీప్తియై రాజిల్లెక్

ఉ. బొత్తుగ వాకిట ఘనుఁ డోడ్డలిమై రథనేమినిస్వనం
బొత్తి జనంబు వాటికి నొగిన నవ్వులమోముగా యుధా
జి త్తరుడెంచే గైకయుఁడు చిన్నికుమారుని మేనమామ రా
జత్తఱి నూహ్నమైన శుభమందినయట్లుగ సంతసింపఁగాఁ

గీ. అంత నంద ఆన్యోన్యప్రేమార్ద్రముగను
గారవోదా త్తముగను సత్కారమంది
యల యుధాజిత్తు జనకుని కంజలించి
దశరథుని గారవపేర్మి తనుకఁజూచి

ఉ. కేకయరాజు మిమ్ము నడిగెఁ బహుధా కుశలి మ్మనానుయ
శ్శ్రీ కలరెల్ల గచ్చటను జిన్నలపెండిలిచూచి మన్మనిఁ
జేకొని రమ్మటంచుఁ బనిచెఁ ధరణీశుఁడు నన్న యోధ్యలో
మీకయి చూచివచ్చితిని మేదినినాయక! యంచుఁ జెప్పఁగాఁ

మధ్యాహ్నవర్ణన

సానందపరిణయసాహసాముఖ్యసంభాషణముగఁ
బూని వశిష్ఠులఁగూర్చి భూపతి ముగ్ధుఁడై పలుక
గా నెంచులోన ముంగిటిను ఘనమేఘగర్జయుగాఁగ
ధానుష్కధనుర్ధ్వనిరావధార్ష్ట్యంబు దగ్ధంబు తోఁచె

గీ. దశశితధనుష్కదుగ్రసంధానచాప
రోపణక్ష్వేనినాదంబు రూఢ మయ్యె
బాలరాఘవు శివధనుర్భంగవిషము
డ్డిగ్నచిత్తంబులందుఁ బ్రోద్ధ్వనించె

శా. హేరంభోజ్జ్వలశూర్పకర్ణనిసదహ్రీకారియై షణ్ముఖ
స్ఫారద్వాదశకేక్రగోళవిసృతిపాత్రికాగమై శైలక
న్యారాజన్యసపాల ండలభుగ్న క్రీడమై యాశ్చల
ద్దీగుగ్రస్సనుథంబుగా నగుచు మోగ్రిగెక శైవలోకంబులక

క. గగనమునఁ బిండులుగఁ బడి
ఖగతతి కుతిసడి వలయగతి నటచుచుఁ బో
మృగములను నోగు జెఱచుచు
జగతిం డొక్కలు మలంగి సంకటపడియెక

చ. మొగిడి మహాస్వయోధ సమూహము క్రమ్మె నభస్థలంబునక
నిగుడుల మేఘగర్భములు చీల్చెను శంఖలు అంపిలెక భుగా
భుగ మను విల్లిఱ్ఱి నుఱుముల్ పెనుగాలి యొకండు రేగి బి
ట్టుగఁ గృణాస్త్రసూత్రిని సుడుల్ కలిపించుచు లేచె మింటికిక

క. గజములు ఘీంకృతిఁ బర్వచు
గజిబిజిగా నేగె వాజినము మొగ్గతిలక
గజమున ముల్లెలు మూల్గగ
బజీతు లయ్యను బరాగపటలము నిండెక

గీ. అంత్ర కాంతిగొనె మేఘము లాతఁ బఱపి
వినతి సామ్రాజ్యరాజముఁలుగా వెడలె మింట
సాగి వర్షాశనత్తులు జంటగాఁగ
నొత్తికొనివచ్చినట్లు లుద్భ్రత్తకీర్తి

వ. అంత దశరథుండు వశిష్ఠవిశ్వామిత్రులకుఁ గేలొగ్గిచ్చి

చ. శుభ మన సేను నాదు ప్రియసూనుని పెండిలిమాట యాడఁ బో
నభమున మేఘముల్ మొరసెనా! విహగంబులు తూలియాడెనా!
ప్రభువులు మీరు నాకులము పంటకుఁ దెచ్చితి నీతిబాధలే
దు భరము మీ భుజంబులను దొట్టిన దేమి పొనర్తురో యనక

గీ. వారు మొదటఁ గొంత వక్రితమైనను
ఋజుత కల్గు ననుసరించివచ్చి
ప్రళయ మట్లు వచ్చు బై డేలిపోవు లే
దయ్య భీతి రాజ యనిన యంత

శా. నిష్ఠావర్షదురాగ మేఘపటలీనిర్గచ్ఛదుద్యోతిత
స్ఫోస్ఫోమ్మదమాలికాయుగపదుజ్జృంభన్మహాఘోరబం
హిష్ణుస్ఫూర్జథుషండగుండలగిరావాహినక్రియాప్రౌఢి ద్రా
ఘిష్ఠమ్మై యొకరాని సుంతట నెసంగెన్ వాకిట ఘోరమై

శా. ఫాలంబందున బ్రాహ్మతేజము దృశాబద్ధోగ్రదీక్షచ్ఛటా
భీలత్రినితాంతభీకరతయున్ బెల్లై పవన్యాసరే
ఖాలీలాపరిపూతసద్ధరణిభృన్మండంభీపట్టస్యమో
ద్వేలోద్దామవిదీర్ణచంక్రమణసందేహాస్పదాక్రాంతిగా

శా. కల్పాంతావిలనిలసాగుతరంగపోర్జిజ్వలద్వాడబా
నల్పాగ్నిచ్ఛల వల్కలాంచలఘురానాట్యప్రచండక్రియా
జల్పాకోగ్రత సాగివచ్చె ననఁగా చండాగ్ని విశ్రాంతిమై
నల్పిస్థం బగుచున్ ముని(మృతిసుదాద్యుతిచే నుండునాఁ

గీ. రవముతో యాగపద్ధ్వసంరంభ మొప్పి
కడక భార్గవరాముఁడు నడచివచ్చె
నుభయహస్తగృహీతమహోగ్రపరశు
భాణబాణాసనఘోరమూర్తి

సీ. తాళప్రమాణమా తనుయష్టి కలవాఁడు
జలధినుర్వులవోని జడల వాఁడు
అఖిలాంగములను రుద్రాక్షముల్ కలవాఁడు
కాంతిపిండుల యెట్టికనుల వాఁడు
ఫాలభాగంబున బ్రహ్మతేజమువాఁడు
చేతులం దాయుధశ్రీ గలాఁడు
కైలాసమునువో లెఁ గదలించరానివాఁ
డఖిలసంహారకాలాగ్నివో లె

దుస్సహుఁడైనవాఁడు విష్ణ్వర్ణుపమం బయిన చాపధృతివాఁడు మహితమైన తేజమునఁ గన్ను లొలయించి తేరి చూడ రానివాఁడు వచ్చెఁ బరశురామమూర్తి

వ. వచ్చిన భార్గవుం గని సభాస్థితు లెల్లరు నిల్చినట్టివా
రెచ్చట నిల్చి రచ్చటనె యెల్లయుఁ బ్రాణము క్రుంగిపోవఁగా
విచ్చిన తెప్పలుఁ మొగుడువెట్టక యుండిన భార్గవుండు హా
సోచ్చలదాస్యుఁడై ధనువు నూది గుణధ్వనిఁ జేసినంతటన్

చ. తెలివి ఘటిల్లి యుండఁజను దేఁకువ నర్ఘ్యము నర్ఘ్య మంచు వి
హ్వలతను వల్లెనల్ గనుచుఁ బాద్యము పాద్యము పాద్యమంచుఁ గ
న్నుల భయమేఖగాఁ జని మనోధృతి తూలిన గౌరవంబుగా
జలముల నర్ఘ్యపాద్యములు సల్పిరి భార్గవరామమౌనికిఁ

గీ. ఆయనయు నర్ఘ్యపాద్యంబు లంది జనక
దత్తమాణిక్యపీఠికాస్థలి నిషణ్ణుఁ
డైనయంత నెల్లఁగనును బ్రాణములును
జేకుకొన్నవి శిథిలమై చెడినచోట్లు

సీ. తూఁగ్చున్నయప్పుడుకూడ భార్గవు దేహ
యష్టి రత్నాసన మానపీట
శిఖరస్థమాఁ గీర్తిముఖమును మకరతో
రణ మంటుచున్న దీర్ఘతను వొప్పె
నంత భార్గవుఁడు దీర్ఘానంతవిశ్లథ
హాసరేఖాదర్పితాస్యుఁ డగుచు
నెవఁడురా వాఁడు? లోకేశ్వరు శైలాస
పతి పరంజ్యోతి కపర్ది ధనువు

మర్దితముగాఁగఁ బిటిచిన మగతనంబు
కర్దమముగాఁగఁ బొంగిన కధితరఁగ
యెవఁడురా యాతఁడు? పినుఁపపుతనకుఁ బడ
వాలు హేరంబునకు వెల్లబాటుజోదు

శా. క్రీడామత్సరుఁడైన నేను శరముఁ గీలించి కొంచాద్రిలోఁ
గాడం దూసినఁ బెళ్ళ లూడి చెడు నక్కాలనంగూడ నీ
ర్వ్యాడింభోద్ధతి మాన దార్మ్మగములం దా స్వామి కెవ్వండురా?
కూడఁ గన్నులవిప్పఁ దెచ్చెను ధనుఃకోటీవిభగ్నోద్ధతిఁ రంఁ

శా. అభ్యాసోన్నతిభాగజిహ్మగధురాహంకారతన్ నేనుఁగా
బిభ్యత్పణ్ణఖనిఘ్న రాజులను గంపింపంగఁ జేయంగ వా
ల్లభ్యం బొప్పఁగ నవ్వు తల్లిదరు ఫాలంబందు నీ నాటికిఁ
దుభ్యత్రోపలతాప్రజేతయగు నా కొక్కిన్వ్యాడి యెవ్వాఁడురా?

మధ్యాక్కర.

పరిసుథులు కైలాసనాథ పాదసంబంధస్తగులు
పరిసుథులు కోపపరిభావపాటితస్వర్గ్యస్తకులు
పరిసుథులచేత "నాఁ" పరికటరాసమ్ము పలికించినట్టి
యిముడఁజాలని కృత్తిబాధు వెవఁడురా? యెవఁడురా నాఁడు?

ఉ. ఎవ్వఁడురా? త్రిలోచను సహోదరుఁడను వెత్తి చేతికొం
బువ్వవిధాన దానిఁ బలుముక్కలు సేయఁగ సాహసింపఁగాఁ
గొవ్వినవాఁడు వాని చుటుకున దెలినిఁ గని సంతసించుమన్
నవ్వినవాఁడు నుగ్రరసనవ్యసుహృన్నులపాలు సేసెడిన్

చ. ఇరువదియొక్కనూఱు ధరణీశుల నుస్సము లూచకోతగా
నరకి త్రిసీమ యుక్షము లనంతము లేటులు సేయఁగా
నురువులకున్ యథావిధిగ నొండొకకోటుపు లెక్క తగ్నణా
బరఁగు రచించి నుండెడు నుహోగ్నుల నుభ్యసుసంపు దూఁకెడున్

చ. నుకల నిరొక్కసారి యిదె నూనవనాథుల కంఠసీమలన్
దొరలెడు రక్తబిందువులతో నసులై పరివహింపఁజేసి త
త్సరిదసృగంబుపూరములు స్నానములాడి పతిలోకనాథుఁడో
గురుఋణ మేను వీగెనను కూడి పిశ్యాణము తోడిపాటుగన్

గీ. మఱల నిదె యొక్కనారిగా మానవేశ
సతుల గళసూత్రిముల్ తెగి జారిపోవ
నేడ్వఁగావలెఁ గాకమ్ము లెగురవలెఁ బు
రములపైఁ బింపుగట్టి పిండములకొఱకు

గీ. అని విజృంభించు భృగురాము నంజలించి
రాముఁడను మీరు భార్గవరాము లగుట
దెలియఁజెప్పెను దాశరథిని రఘుకుల
రాముఁడను మానికులచంద్రి! ప్రాంజలింతు 8౧౫

~~సుధ్యాకృగ~~.

ఎవ్వఁడు ప్రమథులనేత హేరంబు ప్రీకారి యయ్యె
నెవ్వనికతమున స్వామిద్రుకృతి యింతగా నిచ్చె
నెవ్వఁడు శివఫాలవిధృతిహేతువై యెగసెనో వాఁడు
క్రొవ్వి శివద్రోహపథము గొన్నట్టి కోడీఁడు నేను

మ. అన గంభీరమనోజ్ఞమేఘనినద వ్యాహారమై కర్ణరం
ధ్రనితాంతామృతసేచనంబయి హృదంతఃప్రాణసంతోషణ
స్వనమై భార్గవరాముఁ డున్నతభుజా స్తంభప్రమాణాకృతిఁ
గని శ్రీరాముని దృష్టసేవ్రహిమగుకఁ-ల్పాభిరామాకృతిఁ-

గీ. అంతయైన యూహాస్ఫంబు నంతయైన
వికటచంక్రమణంబును విరిసిపోవ
నాఅల నాసీనుఁడై మృగుతరసుహాస
వదనుఁడై బాలరాఘవుపలనఁ జూచి

సీ. నీ వటోయీ యోయి! నెట్టికసీల! నీ
వా? శైవధనుసును నంచినావు
సీతాఁకినంతనా? నిగుడు గుదిధనుస్సు
వెడుపుబద్దయువోలె విఱిగిపోయె
నేలాగు విఱిగెనో నీలకంధరు మహా
ధనువ్ర చెప్పుము నేను వినవలతును
బనిబూని విఱిచితివా! తాఁకి నంతనే
విఱిగెనా? మంజూష వెలికిఁ దీసి

పూనినవ? యెక్కుపెట్టితివా? నితాంత
మైన జ్యావల్లి సంధితమైనదా? యే
దీ! కథాగీతిఁ జెప్పము తిగిచినట్టి
యమ్ము లక్ష్యము దాఁకి వమ్ముచేసె

వ. అనిన శ్రీరామచందుఁడిట్లనియె ౪౨౦

మధ్యాక్కర.

చేతిలోఁ బూని జ్యా కోటిఁ జెందింపఁ జెట్టంతవిల్లు
చేతిలో నొదుగునా? లక్ష్యసిద్ధి కజిహ్మగ మెత్తు
టే తీరు? మంజూషనే రహించిన యీ పెద్దవిల్లు
చేత లాగతిని గాబోలు చేతిలో ఛిన్నమై విరిసె

క. అమాట వించు భార్గవుఁ
డేమీ! యేమీ! కపాలభృద్ధనువున నీ
కేమి నిరాదృతి? నీ వా
స్వామి ధనుసు చూచునంత పాటికి లేదా?

సీ. చూడనేలేదు మంజూషలోపలి విల్లు
పాశిపద్మంబులఁ బట్ట లేదు
సంధింపనేలేదు శరము లక్ష్యమె లేదు
తీసి కర్ణముఁదాఁకఁ దిగియ లేదు
విల్లేమొ ముక్కలై విఱిగిన దేమి లో
కాద్భుతకర్మము నాచరించి
తిది యచింత్యమ్మునుమీ! బాలకాకుత్థ్స!
నీ వీర్యము జగత్త్రయీవిఖ్యాతి
యందుకనియే జగమ్మున నాడినట్టి
యాతఁ డాడక యాడెడు నద్భుతమగు
త్వన్మహాబలశాలిత తగును తగును
రాఘవా! నేత్రగోళతర్పణము వీవు

శా. ప్రాఁజీరంబలె విచ్చిపోయెను ధనూరాజంబు మంజూషలో
గోఁజాడం బనిలేదు వేఱ ధనువుఁ ఘోరంబు నేఁ దెచ్చితిఁ
నేఁజెల్లా యిది యెక్కువెట్టి శరముఁ నింపఁవలెఁ నించినఁ
నేఁ జూతుఁ భవదీయశౌర్యవిభవానేకక్రియావైఖరుల్

క. అప్పుడు వీర్యశ్లాఘ్యున
కొప్పగ నే ద్వంద్వయుద్ధ మొనఁగెద నీకుఁ
దెప్పరము ధనువు గుణమును
గొప్పన సంధించి యమ్ముఁగూర్చి విడువుమీ

న. అనినంత దీనవదనుఁడై దశరథుండు పాంజలించి పరశురాముం
గాంచి యిట్లనియె

మధ్యాక్కర.

పారి రుద్రధనువును నిజము పుచ్చేఁ గాబోలు లేకున్న
విరియునే? పసివా నిమిఁదఁ బెట్టి యీ వేరంబు నీవు
జరిగింతువే? యభయంబు సంధింపు జమదగ్నితనయ!
యరయంగ నీ దయాధీనమైనది యస్మత్కులంబు

న. అంత వశిష్ఠుం డిట్లనియె

మధ్యాక్కర.

ప్రభువులు స్వాధ్యాయపరమపండితులో భార్గవుల్ వారు
ప్రభవులుగాఁగ బుట్టితివి పండితవంశమ్మునందు
ఋభురాజసాత్మీగా శస్త్రమే త్యజియించితి మాని
సభలోన నాఁడు నీ కిపుడు శస్త్రంబు సంధింపఁ దగదు

వ. అంత జనకుం డిట్లనియె

మధ్యాక్కర.

క్రోధంబు త్యజియించి యెల్ల క్షోణియు క్షోణిదేవతకు
సాధువై కాశ్యపునకును సద్దానసత్కర్మ నిచ్చి
యీ ధాత్రి విడి మహేంద్రగిరి కృతకేతనేచ్ఛుఁడై వచ్చి
సాధింతు వేఁటికిఁ దిరిగి తత్సంతోషయదురాగ్రహమ!

వ. అనిన లక్ష్మణుం డిట్లనియె

మధ్యాక్కర.

ఈ విల్లు విఱుచునదొని యేఁ గూఁతు నిత్తు నటన్న
యీ విదేహాధిపుప్రతిన యెన్నఁడో యెన్నఁగా నాఁడు
రావలెఁ గోపమ్ము నాఁడ రావలె రాజులమీఁద
నీ వచ్చు టేటికి? నిప్పు డేటికి నిట్టి యుద్ధమ్ము

వ. అనుచున్న యండఱ నాదరించి పరశురాముండు రాముని దిక్కుఁ
మొగంబై నంత దశరథుండు భార్గవా! పసివాఁడు రాముండులేఁడు
మే మివ్వరములేమని కేక వెట్టిచదికిలఁబడిచై తన్వంబువాసియుండె;
విశ్వామిత్రుండు పలుక్క దూరంబునంద నిలుచుండి చూచుచుండె

ఆ. అంతఁ బరశురాముఁ డాభిముఖ్యముగాఁగ
బాలు రామచంద్రుఁ బలుకఁ-రించి
యోయి శిశువ! కాద! యోయి మర్కటుఁడా!
శైవ మిదియు రెండు ధనువిండ్లు

వ. ఈరెండుధనుస్సులును శ్రేష్ఠములు దివ్యములుగోకాభివిస్రుతములు
దృఢములు బలవంతములు ముఖ్యములువిశ్వకర్మచేతసుకృతములు

మధ్యాక్కర.
నీ వితిచిన యట్టి విల్లు నీహారనిభృతాంశుమౌళి
కై వేల్పు లిచ్చిరి త్రైపురాశరప్రాణదాహమ్ము
నా వింటితోఁ జేసె దేవుఁ డా వింటి దగు జోడువిల్లె
యీవు వంచి శరమ్ముగాని యెక్కిఁడు మిద్ద వైష్ణవము

క. అది యిది సమానసారము
లది యిదియుఁ గపాలిదివ్యసహస్తద్వయశౌ
ర్యదశాభాజనమును నీ
విది వంచినగాని నిన్ను నెఱుఁగను వశ్యా!

క. తొలినాఁటికి దేవతలకుఁ
గలిగెను సంశయము నీలకంఠుఁ డధికమా?
జలజాతనేత్రుఁ డధికమ?
తెలియఁగవలె నంచు బ్రహ్మదేవుని నడుగన్

మధ్యాక్కర.
ఆయనకుంగూడ నెడఁద నా సంశయమ్మే ఘటిల్లి
పాయక హాటునము హరికిఁ బడనట్లు వైరమ్ముఁ దెచ్చె
నా యిద్ద ఱొక్కరి నొక్క రాహవంబందు నిర్జింప
నీ యిరువిండ్లనె యెత్తి యెత్తిరి యేచి యుద్ధమున

క. త్రిపురాసురహననజనిత
విపులబ్రహ్మాస్త్రము మంటి వివిధాసురబా
ణపరంపరాగ్నిఁజూడి య
స్త్రోత్పత్తిపుడలవేళ ధనువు స్తంభించినచో

చ. పరశివదేవుఁ డా ధనువుపైఁగల కోపముచే విదేహభూ
నరపతి దేవరాతుఁడు గొనంజనుఁ బొమ్మని సాఅవై చె నా
శరములతోడ నేటికిని శైవధనుస్సు నిదేమలింపఁ గ
కరమున శీర్ణమూటగును గాదటవే మిగిలెన్ గుమారకా!

క. శివుచేతి విల్లు బిగియుట
శివుఁడున్ గోపంబుచేత జృంభితుఁ డగుటన్
శివుకంటె నధికుఁ డను కే
శవుఁ డూహించిరి సురాళి సల్పితగతిన్

మ. ఎనకుం బాణముకంటెఁ బాణమును నద్దివ్వంబుతోఁ బోరు తె
చ్చిన చాపంబునఁ గోపభావమున నా శ్రీనాథుఁ డావిల్లు గై
కొని పొమ్మంచును భార్గవుండగు ఋచీకుం బిల్చి యిచ్చెఁ ధను
స్సును నస్త్రత్పిస్మేగేహవీథులనె నిల్చున్ నాటికిన్ నేటికిన్

వ. ఆ ఋచీకుండు మాతాత, యీ దివ్యధనువు మా తండ్రియగు
జమదగ్ని కిచ్చె; మా నాయనమ్మ సత్యవతి మీ విశ్వామిత్రుని
యప్పగారు కౌశికియ; మాయమ్మ రేణుకయు కౌశికియయే

క. నే నచ్చముగాఁ బొమ్మఁడ
గాను సుమీ కౌశికి క్తకాండమ్ములు నా
మై నరములఁ బ్రవహించున్
శీనిభృతమనోజ్ఞ హాసచిత్రితవదనా!

వ. అంత మాహిష్మతిరాజు కార్తవీర్యుం డర్జునుండు మత్పితృ
దోహంబు నేసిన

క. ఈ వింటికొప్పుతుదలన్
భూవిభుసైన్యంబు నఱకి ప్రోవిడిచిని నా
నావసుధేశులఁ దగు దు
ర్భావన మిరువదొక్కమాఱు రాచిలి శిశువా!

వ. నీ వాకథఁ జెప్పనుండువేనిఁ జెప్పెద ననిన శ్రీరామచంద్రుండు
తిరసునుంచి మందహాసమ్మున ననుమతించినఁ బరశురాముం డిట్లు
చెప్పఁదొడంగిన లక్ష్మణుండు సమీపించి వినుచుండె రశిం

చ. మృడునివిధాన నా జనకుఁ డేమును మా వనసీమ నుండఁగా
నడవికి వేటకై చనిన యప్పునుఁ డెంతయు శాంతిఁ గూరి డీ
ల్వడిన చమూసమేతుఁడయి వచ్చె మదాశ్రమవీథికిఁ గడుఁ
గడు నతిథిక్రియామధురగౌరవముఁ బొనరించెఁ దండ్రియున్

క. మా యాశ్రమస్థధేను వ
మాయకురా లచ్చమైన మన్ననచేతఁ
నేయియుఁ బెరుగును నన్నము
వాయలుగాఁ దినఁగ నిచ్చె వాంఛితములఁ

గీ. విభులు తిన్నంత తిని పారవేసినంత
వేసి గట్టునఁబడేఁపిన పృథ్వీపతియు
పృథ్వీపతి సైన్యమును నది యేమి సోఫు
కాలమో? కృతఘ్నత కైన కలుష మెంతో?

గీ. ఆవునకు మేలువడి జనుదగ్నిఁ గాంచి
మాన! యీ నైచికిని నీవు మా కొసంగు
మన్న; వారు నిచ్చుట లేదటన్న; రాజు
నెగచి నవ్వి నీ విచ్చున దేమి? యంచు

మ. కనలుంజూపులు వెక్కిరింతలుగ నా మ్లేచ్ఛాధముఁ డీ బోడిబా
పని కా వెందుకటంచుఁ దోలికొని పోవఁ ధేను వంభారవం
బునఁ దా నిగ్గుచు నావటిల్లఁగ శిరంబుఁ వంచి మా తండ్రి చే
యున దేమో తెలియంగరాక శిలయై యుండంగఁ దా నప్పుడుఁ

క. నే నప్పు డింటిదగ్గర
లే నడవికి నేగితిఁ మలీమసకృత్య
స్థానమున నేన యుండినఁ
బోనిత్తునె యింటియావు పొగులం గంచుఁ

క. అది పిచ్చి యోయి రాఘవ!
మదించిన నృపాలకులకు మహితగుణగణా
స్పద మేదియైన రాజులు
గద రత్నగ్రాహు లంచుఁ గబళించుటలుఁ

క. దర్భలు సమిధలు శిరమున
నిర్భరముగ మోసికొంచు నే నిలు సనఁగా
నర్భకుఁడ! యెందుఁ బోయితి?
దుర్భరుఁ డగు రాజు పెయ్యఁ దోలికొనిచనెఁ

క. మీ తండ్రి యేమి సేయును
దాతా! నే నేమిసేయఁ దగుదును ధరణీ
నేతను సైన్యముఁ గాదన
నాతఱి మము నిలువనిత్తురా? ప్రాణముతో

గీ. అనుచు మాతల్లి యేడ్చినయపుడు నాకు
నెంతకోపము రావచ్చు నీవె చెపుము!
న న్నుఱక యెల్ల గోపిష్ఠుఁ డన్నమాట
యాడెదరగాని యా ద్రోహ మగునె చెపుమ!

వ. అంత నేను మా పూరిగుడిసెలో నటక పైనున్న యీ ధనుస్సు దీసి
బూజుదులిపి పులిగాపు పెట్టి

గీ. తిన్నయన్నంబు జీర్ణించుకొన్నయంత
సేపు లేదొ కృతజ్ఞత సీ! యటంచు
ధనువు నమ్ములుఁ బరపువు దాల్చి యంత
నేను మాహిష్మతీపురి కేగినాఁడ

క. అడ్డము వచ్చిన వారల
గొడ్డలితో నఱికి రాజకూటము చని పే
రొడ్డోలగంబుఁ దీర్చిన
దొడ్డదొరం గాంచి యావుఁ దోలఁగ నడుగఁ

చ. కడుఁ గనలేచి కన్నులను గైవిలు గొడ్డలి పూనివచ్చి నీ
వడిగినమాత్ర నిచ్చుటకె యావును దెచ్చితిఁ బొమ్ము మూర్ఖుఁడా!
చెడెద వనంగ వానివెయిచేతులు గొడ్డలి గాట్లు కొట్టితిఁ
విడువక యాతఁడుఁ గనలువెంచి రథంబున బాణతూణియై ౪౯౨

మ. ఎసురై పల్చిన ఘోరసంగసమునం దే వాని వే జేతులన్
మొదటిల్ బోదలుగాఁగ గొట్టితి భుజాస్తూలంబు మొండెంబుగా
నది కైకోక యతండుఁ బ్రాణములపైనై పైకిరా గొడ్డటన్
జదియంజేసితి వచ్చిరాఁబు శతభాసంకీర్ణఖండంబులన్

మధ్యాక్కర.

గొడ్డంట నర్జునుఁ బాగరు కోదండకోటినిష్ఠ్యూతా
ముడ్డినశరపాళీ వాని యురుసై నొగ్గఁబోసి నార్చి
గిడ్డిఁ దోలికొని చెంటి కరిగిన నన్నుఁ గీర్తించే దలి
గడ్డ నేలెఁడు రాజు జంపఁ గాదని కలఁగె మా తండ్రి

క. ఏ పాపమొ తెలియకు క
టా! పెయ్యను గోలికొంచు నరుగునె యిటన్
సాపడి కృతఘ్నుఁ తాళర
మోపముగద నరకమ్మున నోయి రఘుసుతా!

గీ. అయినడేమొ యయ్యో నంతతో నూరకు
న్నారె? కార్తవీర్యు తోర! యర్జు
నాగ్నిజులను నశేసహాస్రులు ననుదెంచి
యేచు నింట లేమి యెఱిఁగి వచ్చి

క. మా గిడ్డిఁ దోలికొని చన
సాగసుఁడరు తంఱి నేను జంపితి వానిన్
మా గురువు వారి గిడ్డిని
లాగి బలిమిఁ దెచ్చెనా? బలంబుమదమునన్

మధ్యాక్కర.

కన్నులు మూసి స్మరాధికతుఁడయి కైవల్యబుద్ధి
నున్న మా తండ్రి పుస్తకము నురియూట నుడుపు మాయమ్మ
మున్నుగా బలిపఱఁ గోసిముష్కరుల్ పోయిరి తల్లి
నన్ను రామా! రామ! నాయనా! నాయనా! యంచునేడ్వఁగం

చ. ముసరుచు వచ్చు నా ర్తరవముల్ విని తెల్లగళింపు పోల్చి సా
ధ్వసమున నైన యూపిలుపు వచ్చును నాశ్రిమవీథి లెక్కిడక
గొసరుగ నిర్వదయ్యో; నదిగో నృపలోకము నన్నిపాస్లు వె
క్కసముగ నూఱిపోసితిని ఖడ్గపరశ్వధబాణపహ్నుల్లక

క. నీ కడుపునఁ బుట్టెద మ
య్యా! కోపీ! జామదగ్న్య! యను ప్రార్థనలుఁ
నా కడుపుమంటలోపలఁ
గైకో లే దమ్మ దీనకంఠస్మృతిలో

విచికిలితము.

పొదివి పొదివి నృపులతలలు ఫుణికి ఫుణికి నఱికి స
మ్మదము ముదము నెడఁదఁ గనుర మలఁగి మలఁగి గురునకుఁ
గుదురు కలుగ జలము వదలి కొసకుఁ గినుకతోలఁగితిఁ
వదలి ధనువు జగ మఖిలము వదలి యొచటో యరిగితిఁ

శా. తాదృక్కాంతిపరున్ ననుఁ విదళిత్రయ్యక్షౌశుగాసంబుగా
సీ దోర్దండము పిల్చె యుద్ధమునకుఁ నీ వెంత వీరుండవో?
కాదా యీ ధను వెత్తి యెత్తి శరలక్ష్యంబేయు మేఁ జూచెదఁ
దోదుమ్మిఁ విదలింపుగా శివధనుర్ద్రోహీ! రఘూత్తంసకా!

క. అప్పుడు వీర్యశ్లాఘ్యున
కొప్పుగ నే ద్వంద్వయుద్ధ మొసగెద నీకున్
దెప్పరము ధనువు గుణమును
గొప్పున సంధించి యమ్ముఁ గూర్చి విడువుమీ!

వ. అన్నినంత శ్రీరామచంద్రుం డిట్లనియె

పుష్యాక్షరం.

నీ కర్మ లోకాద్భుతంబు నీవలె నృపలోకమెల్ల
సాకుగా నిర్వదియొక్క- సారులు చంపంగ నగునె!
చేకొని తలచినయంత చేయుఁగఁ జేవయు వలదె?
కాక నీకింత కోపమ్ముఁ గలిగించు గారణం బుండె ౪౭౭

చ. అది యటులుంచి వైష్ణవశరాసన మియ్యది యెక్కు-పెట్టినఁ
వదలిన బాణ మెప్పుడును వ్యర్థముకాని ప్రతిజ్ఞ నాకు ను
న్నది శివచాప మక్క-తమునం గల మందసమందె యమ్ము లే
నిది విదలించితిఁ బరిగణించి వచింపుడు మీరె నా కనఁ

వ. పరశురాముం డిట్లనియె

మధ్యాక్కర.

నీ వెక్కు-పెట్టెదవేని నీ కిందఁ నే నోడినట్లు
యీవల శరమేయు టెందో? యప్పటి యీమాట చూతు
శ్రీవైష్ణవము మహాధనువు చేతి కిచ్చెదను గైకొమ్ము
నీ విశ్వమోహనకరము నిగిడించు నీరదాకార!

క. అనుటయు ధను విచ్చుటయును
ధనువు రథూ త్తంసకమ్ము తాఁ గొనుటయు నొ
క్క-నిమేషంబున జరిగెను
ధనువు తుదంబడి యొకండు తా దీపితమై

శా. శంఖస్వచ్ఛముగా సుదర్శనమహాచండాంశుసంఘర్షిగా
వేంఖాగారుడపక్షపుచ్ఛనిబిడశ్రీకాంతిగా వెంబడిఁ
న్యూంఖోదారనినాదమేదురముగా నుద్యాంతిగా నై ధనుఃపుంఖంబుంబడి తేజ మొండు వెలిగెఁ మున్నించి వెన్నించియై

క. ధనువుఁ గొనినంత రామున
కు ననంతానంతకల్పఘోరతపస్సం
జనిత మగు శ క్తి తనదగు
తనువునఁ గల్గినటు తోఁచెఁ దత్కాలమునఁ

క. తన సంపాదించిన పు
ణ్యనితాంతాభినవజగము లన్నియు వడి జా
ఱినరీతిఁ దోఁచె భార్గవు
తనువున మనసున నితాంతతాపము గలుగఁ

కమలనగీతి.

ధనువుఁబూను రామచంద్రు దర్శనంబు చేయఁ
జనిరి సర్వదేవతలును జలజసంభవుండు
ధనువుఁ బూని రాఘవుండు దానిగొనము చేత
ననిచి జ్యానినాదమునను బించె సర్వధాత్రి

శా. నృత్యన్మంజులతారహారకటీనిష్యందిముక్తామణి
ప్రత్యగ్రప్రసవాక్షిసంకలనదీవ్యత్కంధరాభేదసా
హిత్యప్రౌఢనవాప్సరోనటనసాహిత్యప్రశస్తాచ్ఛదృ
గ్గీత్యాకారమనోజ్ఞమై ధనువు మ్రోఁగెన్ స్వర్గలోకంబులన్

వ. అంత శ్రీరామచంద్రుండు బాణంబు సంధించి భార్గవుం జూచి మధ్యాక్కర.

బ్రాహ్మణుండవు నిన్నుఁగూర్చి బాణంబు పరగింపరా ద
జిహ్మగమ్మున నీపదంబు ఛేదింపఁ జింతింతునొండె
బ్రహ్మలోకము లీవు ఘనతపంబునఁ బండించినవి య
జిహ్మగంబుల నుగ్రశరము చేతను ఛేదింతునొండె

మధ్యాక్కర.

గాధిసంతతికిని నీవుగాని దగ్గరచుట్టమవును
సాధించి యద్దాన నిన్నుఁ జంపంగఁజాలను నేను
వేధించి నీపాదములను విశిఖమ్ము విడువుమం చనెదో?
సాధుభవత్తపోలోకసంతానసంహార మనెదో?

మ. అనినఁ భార్గవరాముఁ డిట్లనియె దేవా! సర్వధాత్రిఁ జిరం
తనుఁడౌ కాశ్యపుచేతిలో విడచి పాథఃపూర్వ మీ నుండ నా
యన యీ ధారిణియందు నన్నిలుపరా దం చానవెట్టెఁ మహా
త్ముని యాజ్ఞంబడి నే నిటఁ నిశేలయందుఁ నిల్వ వేళలఁ

క. నే నెంత చెప్పికొన్నను
మానుగ ని ప్రీతియాభిమానము పో దే
మైనను శరీరగత మభి
మానము చెడ్డదిగదయ్య మధుహరునకేనిఁ

గీ. కాశ్యపుపత్నిజ్ఞ కృతమయ్యో గాన స్వామి!
పాదములయందుఁ గొట్టకు వాసుదేవ!
యే మనోజనమ్మున నిల్లు యెగుదును మ
హేంద్రగిరికందరాశ్రిము మింతలోన

వధ్యాక్కర.
కేవలము తపస్సుచేత గెలిచిన కీర్తిలోకములు
నీవు చేఁ చుము జాలు నికు గానీ సుంత తగదు
నీవు చే నిల్లందినపుడె నీవు భాజ్ఞవటంచు నేను
భావమం చెఱిఁగితిఁ బద్మపత్రిశోభానేత్రియుగళ!

క. నీచేత నోటుపడుటఁ ద్ర
పాచపలత లేదు నాకుఁ బద్మదళాక్షా!
వీచీమనోజ్ఞమృగుతర
లోచనకాంతులు సురావళుల్ గనుగొంటె!

వధ్యాక్కర.
వదలుము శరము మహేంద్రపర్వతపర్యంతధాత్రిఁ
గదలుదు నేను మనోజ్ఞకల్హారకమనీయనేత్ర!
వదలుము శరమన్న వదలె బాణంబు బాలరాఘవుఁడు
కదలెఁ బరశురాముఁ డంత గమనవేగచటులమూర్తి

క. ధృతి నేగు భార్గవునకును
దతధనువును బూనియున్న దాశరథికి వ
ర్ధితజామదగ్న్యతపసా
ర్జితలోకము లెల్ల మంటచేఁ గనిపించెఁ

సీ. అంతట విశేదము లయ్యె దిక్సంతతి
విదిశలు స్వచ్ఛమై వెల్లపాఱె
సురలును ఋషులును స్తోత్రిముల్ చేసిరి
రవివంశమార్తాండు రామచంద్రు

భార్గవుఁ డేగిన పథమెల్ల రామనా
రాయణతేజోమయాకృతిఁ బ్రీ
దక్షిణించుచుఁ బోవు దగ్ధనమయ్యె స
ర్వాగ్ని సంఘమునకుఁ బ్రభ్నరోచి
రథ్వములయందునను న్యాంఖరావ మొప్పె
వాయువీథులయందున నఱలి వఱలి
పరిబలు వైరిహుసభల్లోన వానకురిసి
వెలసిన ట్లయ్యె లేయెండ విరిసినట్లు

వ. అంత లక్ష్మణుండు దశరథుంగని మహారాజా! పరశురాములు వెడలిపోయి నని చెప్పిన దశరథుం డాగతసంజ్ఞుఁడై రాముని గవుంగిలించికొని మూర్ధంబు ముద్దాడి

మత్యాక్షరం

కల్యాణపీఠంబుమీఁద గండంబు గడచివచ్చితివి
శల్యంబు ప్రోథఘాతమ్ము చదు రదృష్టమున నొడితివి
కల్యాణరామ! నా గర్భకందంబ! కన్నారి తండ్రి!
బాల్యంబునందె గండములు పాసిపో బ్రబికినబిడ్డ!

క. అని సర్వాంగంబులు దృ
ష్టినిపాతార్ద్రిమ్మగాఁ జే దడుముచుఁ బొం
దిన యానందవశంబునఁ
గనుగొన లానందబాష్పకంబులు తేఁకెఁ

ఉ. బంధువులెల్లఁ గూడికొని బాలుని రాఘవు సంస్తుతింపఁగా
బంధురరీతి నవ్వి రఘుబాలుఁడు భార్గవుచన్న తోవరో
మాంధువులందుఁ బుల్కలగునట్లుగఁ గాంచి నిజంబుగా దయా
సింధువు భార్గవుండు ననుఁజేసె నకారణవీర్యవంతునిఁ

మ. అనినఁ బంధులుచూచి నీవు పటుబాహాశౌర్యవారాశి వా
యన నీ ముందట నిల్వఁజాలక కదా యారీతి జేజేలు వె
ళ్లను నీహేతువుగాఁగ నేఁడు భృగుకల్పుఁ డుత్రిశౌర్యంబు పో
యిన యీ గౌరవమెల్లయుఁ మఱలఁగంటే!యెంతయాన్నత్యమో

మధ్యాక్కర.

లోకంబునంకు రాజన్యలోకంబు లోకువై పోయె
నే కదా! భృగురాము నామ మింత యెందేని విన్పడిన
నీ కతంబున నింకను దలలెత్తి యెందేనియుఁ దిరుగ
మా కయ్యె నో రామచంద్ర! మన్నించి మా చెసఁ జూడు

క. అనినంత రామచంద్రుఁడు
కనుఁడీ! భార్గవుని నేనుగాని గెలచినా
డనె? ద్వంద్వయుద్ధ మాడెద
నని యాడెనె? యాడెనేని నపుఁడు గెలుతునే?

క. ఆయన సర్వాస్త్రవిదుం
డాయన పటుబాహుశాలి యా యమ్మునఁ కే
లో యొదిగినట్లు చూపెను
శ్రీయుతుఁ డా మాని యేమిచేతము కలఁడో?

వ. అని భార్గవుండు చన్నగిక్కు తిరిగి నమస్కరించిన

గీ. శుభపరంపరాకళ్యాణసూచిమధుర
మధురమధురస్వరంబుగా మక్కళించి
దశశతధనుష్మదుగ్రసంధానచాప
గుణనినాదంబు పేర్చి దిక్కులను నిండె

గీ. బాలరాఘవమా స్తసంబంధచలన
కలనవలనానినాదోగ్రగగనపథవి
సారిశైవవైష్ణవధనుర్జ్యాపతిస్వ
నమున దిగ్దిగంతములును నద్ధమయ్యె

కా. దర్పస్ఫీకృతహాససంశ్లథనరుంధద్దుష్మవాగోరణీ
నర్పద్వీగచమూపథశ్లథనమై సంసత్కటీశాటికా
కూర్పాసప్రకటోగ్రసాధ్వసవధూగుర్విణ్యభద్రాధ్వమై
దర్పాడంబరమై ధనుస్సు మొఱసెఁ దైతేయలోకంబులన్

ఖండాంతము

గీ. ఆది ధనుష్ఖండ మార్తేశ! మదన మద న
మనదృశాగ్నిక ! నీ కృపామహిమఁగనుత
చంద్రమౌళిభూపతియశస్సాధువుగను
మచ్ఛిమోహమ్మతి తిపోభిమర్శముగను

ఉ. ఆదిని బంధహేతు వయినట్టివి సంగతమోహకోపకా
మాదులు తుంచికోను నిను నాశ్రయ మంది త్వదర్థమైన వీ
వాదములం దగులొక్కనుచు వాదసమాగతమోహకోపకా
మాదులచేతఁ గట్టుపడునట్టులఁ జేయకువే! మనఃపతీ !

మాలిని.

ఉపనిషదుదితో క్తివ్యూహనానాభిధానా !
తప ఉదితపరిమాభా క్తత్వతేజోనిధానా !
నిపుణమతివచోనిర్ణీతవేద్యైకయూ ర్తీ!
వపురమలినచాంద్రీభావపీమూషవర్తీ !

కళ్యాణ ఖండము

క. (శ్రీ)నదసంలక్ష్యక్రము
భాసితజాయాసమూహపర్యవసన్నా!
శాసితహృషీకధీధా
రాసితసంవిత్కళాంకురసముత్పన్నా!

మధ్యాక్కర

పాణింబులందున సర్వభారంబుఁ బాసి తేలికగఁ
దూనీఁగవలె నైన మేనితోఁ బ్రేమతోఁ గాంచి జనకు
సానందపరిణయసాధుసామ్ముఖ్యసంభాషణముగఁ
బూని వశిష్ఠులఁగూర్చి భూపతి ముగ్ధుఁడై పలికెఁ

మ. భగవంతుండు వశిష్ఠుఁ డీకులమునకుఁ బత్యక్షదైవంబు నా
రుగ సర్వంబునయంగు నాథులయి తీర్చుఁ సర్వకార్యంబు నే
మిగ నిగ్గాధిసుతుల్ వచింపఁదగుఁ గర్గిష్ఠుల్ మహర్షుల్ వచో
నిగముల్ చెప్పఁదగుఁ వశిష్ఠులె ప్రమాణీభూతు లా యంతటఁ

వ. అని దశరథుండు తూష్ణీంభావ మవలంబించిన వశిష్ఠులు శతానం
దుని జనకరాజుం గాంచి కన్నులందు నవ్వుఁ నిట్లనియె

క. మిథిలాశ్వంగాటకములఁ
బృథులంబగు విషయసుట్లు వినఁబడియెడు (శ్రీ)
మధురాకృతి ధరకు
మధుసూదనురాణి వచ్చి మన్నించినటుల్

క. మధురాకృతి మా రాముఁడు
మధుసూదనుఁ డైనొ కాదొ మధుసూదను నం
శధురా భ్యాతుని భార్గవు
నధికిక తేజు జేయు టది యద్భుతమే

మ. మది నీ ధైర్యముచేత మాగృహములక సంపించు లక్ష్మీ రమా
స్పదుఁడౌ మా పసివానికోస మయి యభ్యర్థింతు మిల్లాలుగక
విదితంబైన ధనుర్వికర్షణపణావిష్కారగర్వంబు లే
దిదియుం జూడుఁడు వంశగౌరవము నీ సృష్ట్యాదిఁ బూపాద్యముక

క. తదనంతరు లొకొక్కరి
మొద లిట్లని తెలియవచ్చు మొద లిట్లని యే
మొదలి వెలుంగునకును వెల
యదో యీ బ్రహ్మకు మరీచి యాత్మజుఁ డయ్యెన్

వ. కాశ్యపుఁడు మారీచి; వివస్వంతుండు కాశ్యపుఁడు; వైవస్వతుఁడు మనువును బ్రజాపతియు నాయన గర్భ మిక్ష్వాకువు

ఉ. నా కులగౌరవంబు నవినాశ మయోధ్యయు రెండు రెండు ని
క్ష్వాకులనాఁటి వాయనకుఁ గల్గెను గుక్షి పయిన్ వికుక్షి శౌ
ర్యాకృతి బాణుఁ డల్లయనరణ్యుఁడునుక బృథువుక ద్రిశంకుఁ డ
వ్యాకులభాగ్యుఁడైన యువనాశ్వుఁడు తండ్రిసుతుల్ నృపాలకుల్

వ. ఆ యువనాశ్వుఁడే దుందుమారుఁ డాయనకు మాంధాత తన యుండు

గీ. ధర్మమతి యైనవాని మాంధాత వాఁ డ
టన్న నానుడి గలిగిన యంతవాఁడు
ప్రభువు మాంధాతయు సుసంధి వాని యనుఁగు
బిడ్డ ధ్రువసంధియు సుసంధి పెద్దకొడుకు

వ. రెండవవాఁడు ప్రసేనజిత్తు; ధ్రువసంధికి భరతుండును భరతున కసితుండును బుత్త్రికులు

క. హైహయులు తాలజంఘులు
నాహవదోహలులు శూరు లలశశిబిందుల్
శ్రీ హరియింపఁగ నసితుఁడు
శ్రీహరిమతి మంత్రియుతుఁడు చేరె వనములక ౧౫

వ. పాలేయగిరికందరాగతుండు భృగుపత్నివణంబున వసియించు
చుండ నతని యిద్దఱు భార్యలు గర్భవతులై కాలింది యన్నామెకు
రెండవయామె సపత్నిమూత్సర్యంబున గర్భస్రావంబు నపేక్షించి
గరంబుఁ దినిపించిన దుఃఖదగ్ధహృదయం డసితుండు కాలాంతర
గతుం డయ్యె నపుడు

చ. చ్యవనుఁడు భార్గవుండు హిమశైలమనోజ్ఞవసీరుగీపిప్రియం
బవు నెడఁదం దపించుటకునై భృగుతుందముఁ జేరనచ్చినన్
సవతికి మత్సరంబున విసంబును బెట్టిన చాన పుత్రినాం
ఛ వెలయ నచ్చి భార్గవునిసన్నిధిఁ జేతులుమోడ్చి నిల్వఁగన్

క. గరళకృతాహారోగ్రో
ద్ధురతాపాండురశరీర తోయ్యాలి కాళిం
ది రమణవియోగదుఃఖిత
తరుణీమణి చ్యవనమునిపదంబుల వ్రాలెన్

ఉ. ఓ చ్యవనా! దయాగుణపయోనిధి! నాబ్రదుకైనరాజు రా
జ్యచ్యుతుఁడై యసుచ్యుతుఁడునై సగరావిలగర్భ నోటకున్
విచ్యుతిఁ బొందె నన్నుఁగని వెక్కసమూ గరభగ్నపిండ మో
యచ్యుత! యచ్యుతంబు నగునట్లుగఁ జేయవె! నే నెలైననున్

వ. అని లేవలేక పాకుచు నాసీతదండకమండల్వాదిశుశ్రూషాపరయైన
కాళింబెంగాంచి విప్రుఁడు చ్యవనుండు

క. తల్లీ! భయంబు పడకువె
యెల్లి యొకం డరుచు జగమునేలెడు సుతసం
పల్లాభమగుత నీకని
ఫుల్లసరోజాక్షుఁ డైన ముని వచియింపన్

ఆ. సవతి యిడిన గరళసహితుండు కాళింది
కాత్మజుండు గలిగె నతని సగరు
డనిరి యతఁడు వందయశ్వమేధంబులు
సలిపె భోగిజగతి జలధిఁ ద్రవ్వె

వ. అసమంజ సాంశుమ ద్దిలీప భగీరథు లతని వంశంబు ౨౨

క. అవిరళవార్థారాపా
తవిధై రావణకరాభ దైవతభుని శ్రీ
శివకపిలజటానిస్రుతి
యవని డిగె భగీరథప్రయత్నము గాఁగన్

వ. ఆపైనిఁ గకుత్థ్సుఁడు రఘువు పురుషాదకుఁడైన కల్మాషపాదుఁడు
శంఖణుఁడు సుదర్శనుఁ డగ్నివర్ణుఁడు శీఘ్రగుఁడుమరువుపశుశ్రుకుం
డంబరీషు డు నహుషుఁడు యయాతి నాభాగుఁడజుండుదశరథుండు
క్రమంబుగఁ బిత్రృపుత్రపరంపరయారాజులైరి; వీరందరుఁ రాజర్షులు
ఆదివంశవిశుద్ధులు; పరమధర్మ్ములు; వీరులు; సత్యవాదులు; ఇందు

సీ. ఇంద్రుఁడో మూపురం బెక్కించికొనియె నె
ద్దె కకుత్థుని దైత్యహాననకృతికి
యాచకుఁడైన భార్గవ్యాణుసకోసము కుబే
రుని నిధు లెత్తించికొనియె రఘువు
యేకపత్నీవిమోక్షకులుంబై ప్రతివే
ణీవాఁపుటిన్ మరణించె నజుఁడు
పౌలస్త్యుఁడైన రావణునితో నెదిరించి
దంగుళ్ళు గఱపించె దశరథుండు

దశరథుఁడగర్భశుక్తిముక్తాఫలములు
చిరతపస్సుమాయాతివాంఛితఫలములు
మృదుహాసితమంజులాననామృతఫలములు
శౌర్యనిధులైన రామలక్ష్మణులు వీరు

వ. వీరిద్దఱికోసము నీ కుమార్తెల సీతోర్మిళల భవద్దత్తోరసుల వరించు
చుంటె నని వశిష్ఠుండు కూర్చుండిన

ఉ. అంజలి బూని జానకి పితృల సన్మదభాష్పపూరముల్
క్రొంజడిగాఁగ నిలువనియెఁ గోరి పణం బిడినట్టి దాదిగా
నెంజిలిఁ గాంతు నిల్వ్రియుచునేరము వెట్టి మృథార్థ మేగుదెం
చుం జనుగ్గి సూతి యనుచుక మది నా నెగులుం దొలంగెఁబో

క. ఆ దిగులులోనఁ బరిణయ
మోదంబునఁ గొంత తఱుగు పుట్టకయుండఁ
జోసు పరశ్వథరాముని
పోదియుఁ జెడె మున్నమున్న పొంగెడు శుభమై

ఆ. సర్గ వేళ బ్రహ్మ సర్వావయవముల
మూర్తపముతైన మునులు పుట్టు
వేళ బ్రహ్మపాణిమూలనిర్గతి వెల్లు
శ్రీవశిష్ఠులకును జేయి మొగుపు

క. ఆయన యడుగుట కాదని
వాయియు వచ్చెడునె? యుభయవంశమ్ములకుఁ
నీయాజ్ఞ యాజ్ఞ యిదియును
మా యన్వయశుద్ధి చూడుమా? వచియింతుఁ

క. దిశలు తణగాము లెవ్వని
విశదంబగు కీర్తిసుధకు విదితపరమథ
ర్మశమదమాపాంపతి నిమి
వశి సత్త్వాధికుఁడు రాజు వఱలె నధికుఁడై

ఆ. ప్రథమజనకరాజు మిథిలావినిర్మాత
మిథి జనించె నిమికి; మిథి కుదావ
సుండు సుతుఁ డుదావసునకును నందివ
ర్ధనుఁ డతఁడు సుకేతుఁ గనియె ధర్మి

వ. ఆయనకు దేవరాతుఁడు మహాబలుఁడైన దేవరాతునకు బృహ
ద్రథుఁడు రాజర్షియైన బృహద్రథునకు మహావీరుఁడు ప్రతాప
వంతుఁడైన మహావీరునకు సుధృతి సత్త్వవంతుఁడైన సుధృతికి ధృష్ట
కేతుఁడు సుధార్మికుఁడైన ధృష్టకేతునకు హర్యశ్వుఁడు రాజర్షి
యైన హర్యశ్వునకు మరుండును బుత్రికులు మరుప్రతింధక
కీర్తిరథులు కీర్తిరథదేవమీఢ మహీద్రథకులు మహీద్రథ కీర్తిరాత
మహారోములు మహారోమ స్వర్ణ రోమ హ్రస్వరోములు నేక
పిండులు; ఆహ్రస్వరోమునకు మేమిద్దఱము పుత్రికులము; నేను
పెద్దవాఁడను; నా తమ్ముఁడు కుజధ్వజుఁడు

గీ. నన్ను రాజ్యాభిషిక్తుఁ బొనర్చి చిన్ని
తమ్ముఁ నా కప్పగించి మా తండ్రి వనము
లేగెఁ గాలక్రమంబున మా గురుండు
నిరవధికమోక్షసామ్రాజ్యనీతిఁ గాంచె

క. నా తమ్ముఁడు ధర్మ్మపురా
స్పీతిఁ గుశధ్వజుఁ డమర్త్యవిక్రముఁడు ననుఁ
జేతస్సాధుతరసప
ర్యాతంద్రుఁడు సేవసేయు నవసరమందుఁ

వ. తనసేనలతో మిథిల ముట్టడించి

క. సాంకాశ్యపతి సుధన్వుఁడు
శాంకరి మగుధను వయోనిజయు నిమ్మించున్
గింకరులఁ బుచ్చెనా టక
టాంకునకున్ గాదు నావుడున్ బవరమ్మై

క. బవరమ్మున నిహతుండై
చివకె సుధన్వుండు తమ్ముచే సాంకాశ్యం
బవుపురి నేలించుచు నుం
డ విరించిసుతుండ వడిగినావు తనుజలన్

క. సీతను నూర్మిళ నిట మీ
భూతలపతిసుతుల పెండ్లములుగా నొసఁగన్
నా తమ్ముసకును నాకు ని
దే తాత్పర్యము గ్రహింపవే! పరమేష్ఠీ!

వ. నా కూఁతుండగు నిద్దఱ ముమ్మాటికి మీ కిత్తునయ్య బ్రహ్మర్షీ!

మ. కృతగోదానులకుఁ గుమారులకు జేపే యుత్తరాఫల్గునీ
గతమాఁ బున్నెపుమూర్త మిచ్చెదము మత్కన్యాద్వయిన్ ధారణీ
సతిగర్భంబున కింత యోగ్యతమమా సంబంధ మానంచు నెం
చితినో తోల్లిటిభాగధేయములు వచ్చెన్ గుప్పలై తెప్పలై రం

మ. అన గాధేయుఁడు నవ్వి యుంచిరి సెబా సన్నట్టి వాక్యంబులో
నన కొత్తర్థము తాఁక వచ్చెడు నచింత్యం బవశ్యమేయంబు చూ
చిన నిమ్మోహపిదేహ మంతయు మహిమశ్రీ మీఁదనుఁ మీఱుఁ బొం
దిన గాధేయవశిష్ఠసౌహృదము పొందెఁ నూతనార్ద్రత్వముఁ

ఆ. దర్భముల్లవంటి తెమ్మెలనారి ల
క్ష్మణుని రాము మిథిలమార్గమునకుఁ
గదలఁజేసినట్టి గాధేయుఁడను నేన
యింద యుండ నిచ్చి తెవరి నడిగి!

గీ. నాకుఁ దెలియును గస్తూర్యనాది ఫలము
శ్రీవశిష్ఠు లిట్టులె కయిసేసి రంగు
ఱిచ్చినదియేమొ యిచ్చితి వినకులశిఖ
యుగ్మమునకును ద్వత్సుతాయుగ్మ మిట్లు

గీ. తుల్యధర్మసంబంధులు దుల్యరూప
సంపదులు వీరు వారు నిశ్చయముగాఁగఁ
బూర్వదత్తము నర్థింప బోదు నెన్న
నాకుఁ గొత్తగా నిమ్ము మానవకులేశ!

క. దాశరథులు నలుగురు కరు
ణాశేషమానులు సుపర్వనిగృహీతశౌర్యుల్
ధీశబలులు భరతుండును
నీ శత్రుఘ్నుండు నిద్దఱికి సముల్

క. మే మిచ్చెద మంటివి యం
దేమోను గుశధ్వజాఁగ్రసంభవ యుండెఁ
మీ మాండవి శ్రుతికీర్తి యుఁ
జాము లగుట వలయు భరతశత్రుఘ్నులకుఁ

వ. ఎక్కొక్కతానియముచేతఁ గన్యాద్వయము నల్లే యర్థ మిచ్చు
నన్నంత దోర లందఱు మందహాసనానారవిందు లయిన నిమ్ము
సంబుఁగో వశిష్ఠుండు గాధేయుని ముందుంచికొని జనకరాజుతో
మహారాజ! మారాజపుత్త్రులయిన భరతశత్రుఘ్నులకొఱకుమీకుశ

ధ్వజరాజుకూఁతుఁడ మాండవీసుతకీర్తులను వరించుచుంటి నన
సభలో నందఱు నవ్వులై తొఱవెనుక నంతఃపురస్త్రీల యుచ్చైర్హాసం
బయ్యెఁ; నంత జనకుండు

ఆ. అపుడు గిరిజ నడుగ నగుదెంచినారు బ్ర
హ్మర్షు లస్మదీయ లైన సుతుల
నడుగ నిపుడుగూడ నగుదెంచినారు బ్ర
హ్మర్షు లింక నేమి యసఁగు నాకు

క. విచ్చేయుఁడు బ్రహ్మర్షులు
పచ్చాకును వక్కఁగొనుఁడు బ్రహ్మర్షులు మే
మిచ్చెదము మీరు కూఁతులఁ
గ్రుచ్చుఁ బుషివరులమాటఁ గాదనఁగలమే?

చ. తనువులు దాల్చియున్న సముదారతపంబులు మీరు సెచ్చి యా
సనము లలంకరింపుఁడి! పసన్నులు గందము వక్కలాకులుం
గొనుఁడియ మోధ్యకుఁ మిథిలకుఁ నుతీమీరె ప్రభుల్‌కుమా ర్తెలఁ
గొనుటయు నిచ్చుటీయుభయకోటికి మీరె ప్రమాణమెచ్చటఁ

వ. తోపటిపెుథలగ్నంబునందె నాల్గుముల్లు పడనిు డనిన దశరథుండు

గీ. తెల్ల వడిన మీసంబులు చిల్లలంగు
నల్ల వడినట్లు యువతాసనాథధ్వగ్వి
లాసముల గుండెలోని యుల్లాస మదుముఁ
జాలక కుశధ్వజుంగాంచి జనకుఁ గాంచి

క. మీ రిరువురు ధర్మాత్ములు
మీ రిరువు రమేయగుణులు మీ రిరువురు ద
య్యారోపితగుణరత్నాం
భోరాసులు మీరు మీరు పురుషోత్తములుఁ

గీ. సర్వబుషులు మీ చేతను సర్వపూజ
లందినారలు మే మింక నాలయముల
కేగెదము సెలవిండని యెల్ల వారుఁ
దొడిగొసిం దమతమ విడిదులకుఁ జేరి

శా. ఆ సాయంతన మెల్లెడన్ బుధిలఁ దూర్యస్వాదీక్షీకృతో
భ్యాసంబుల్ పరిచారికాసుభగహాసాంకూరముల్ చూతిశా
ఖాసంపాదితకోకిలాలపనరేఖాశైఖరుల్ మల్లికా
రాసుల్ కూడికగాని కూడిక రసబ్రహ్మంబు సౌందర్యముక్

ఉ. ఎక్కడఁజూచినఁ గఘుకులేశుఁడు రాముఁడు పిన్నతల్లికిఁ
బ్రబ్బినఁ దోఁచుఁ గైకయికి భార్గవరాముని గెల్చినాడలే!
చొక్కపు సిగ్గులొ దితిజసూదనుఁ డా పినతల్లి వెంబడిఁ
జిక్కని చీరకొంగు మునిచేఁ గొని చిత్రముగాఁగ నేగెడున్

క. కొడుకుల నలుగురఁ బెండిలి
కొడుకులఁ జేసెను సుమిత్ర కోరిక తెగ ది
పడతులు మువ్వురు శాంతయు
విడతవిడతగాఁగ ముద్దుపెట్టుకొనంగా

గీ. అతిమనుష్యమ్ములైన శౌర్యములు కలిమి
బుగ్గగిల్లినఁ బొల్లారు బుడుతతనము
నలుగురుకుమారు లట్లు తల్లులనుబట్టి
తికుగఁగాఁజూడ ముద్దు నచ్చెరువు బుట్టె

సీ. కషణహీనకుశాగ్రగతి వికర్తనసాంధ్య
జరఠబింబము సన్నసన్నవఱియొ
పెండ్లి కూఁతురు నవ్వు విరిసినకీతి ను
గ్లాష్టమీజ్యోత్స్నవిలాస మొప్పె
నస్వప్నసౌఖ్యనిద్రాకృతి నడురాత్రి
కందమా చీఁకట్లు నదుగుదెంచె
దామోదరనవావతారంబు గాఁగ మా
ర్తాండుండు నుదయించె సాచిశిఖరి

సాగె సృణిగ్రభాగనిస్వనమదార
మధుశకుంతారవంబుల మగ్నమైన
స్త్రీలకలకలారవముల స్త్రీలనూపు
రస్వనముల యూర్ధ్వాధోభురాసరణము

వ. అంత శిశువుల నోదానానుసంధికర్మాచరణంబులయందు

సీ. చనుచున్న తల్లి వెనక్కను ముట్టె లాడించు
కొనుచు వచ్చెడు దూడలను గలట్టి
వర్ధచంద్రాకృతి నలరు కొమ్ములయందు
బంగారుతొడుగుల వఱలునట్టి
వల కంటి నదరు తోపులువెట్ట వెండుక
ల్లాభ్భ కాళ్ళ నడుములం గలట్టి
వట్లులన్ వేలాడ నగు హొన్నుగంటల
తోఁ గల్పికట్టిన దోహనార్థ
కాంస్యపాత్రల తళతళల్ గలిగినట్టి
మొదటి యీతావులు సహస్రములు శతంబు
నాల్గు నాల్గులుగా నిచ్చినాఁడు రాజు
ధరణిదేవతాతతికి సదక్షిణముగ

కర్ణాటచతుష్పదము.

మును వశిష్ఠులు వెనక మొగిడి రాఘవుఁడు
మును కౌశికులు వెనక మొగిడి లక్ష్మణుఁడు
మును యుధాజిత్తు వెక మొగిడి భరతుండు
మునికొడుకు వెనుకఁగా మును దశరథుండు

చతుష్పద.

వాద్యముల్ పెండ్లి వారు ముఁ వెనుకసద్యోయుహాలసత్వమునడక
చోద్యమెసనఁగఁజూడఁగా సర్వహృద్యమై తోఁ చెనెదముదముబర్వ

గీ. మకరతోరణములు బొమిడికము లొప్వ
పగ్నినిర్మితసింహకవాటములను
మతీయుఁ గశ్యోంతరము లేదు మతీయు నేడు
వెడలె భృగురాముజేతయూఁ బెండ్లికొడుకు

సీ. ఒకపెద్దకెరటము నొకపెద్దకెరటము
గలసి యన్యోన్యంబుఁ గాఁగిలించుఁ
నొకచిన్నికెరటము నొకచిన్నికెరటముఁ
గలసిపోవును రెండుగానియట్లు ౬౬

ఒకచిన్నికలువపూ వొకచిన్నికలువపూ
వును గూడి యంచులకొనలు ముట్టు
నొకరాజహంసమ్ము నొకరాజహంసంబు
భువనోన్నతత్వంబు పుక్కిలించు
దివిజభాగీరథీసరయువుల సంగ
మమ్ముపోలిక నైక్ష్వాకుమైథిలావ
నీశ్వరుల పెండ్లి వారికి నృపుని కనక
మయచుహాసౌధముల సంగమమ్ము గలిగె

క. ఎద పట్టరాని యుబ్బున
నెదురై వచ్చిన విదేహనృపసత్కారా
స్పదులు మగపెండ్లివారికి
నెద వినయము తోఁచెఁ జిత్ర మిది ధారణిలో

వ. అంత వశిష్ఠులు జనకరాజుం గాంచి యయ్యా! మా రాజు దశర
థుండు తనకుమారచతుష్టయంబుకొఱకు కన్యావరణార్థంబుదాత్మ
పితిపాలనంబు సేయుచుండె కన్యాధనంబు దాతృపరిగృహీతల
యుత్తమలోకప్రాప్తి హేతువుగదా యనిన జనకరాజు నవ్వి

క. పదఁడు పదఁడు నా యిచ్చుట
యది మీరు గ్రహించుటయును నని కలదే? మీ
యది యీ గృహంబు నిట యె
ల్లది మీ యిష్టానుసారమయ్యా! మహర్షీ!

చ. చిలికినపాలవెల్లి వడిఁ జిందిన లోపలి నిష్పతీవఁగా
వెలిఁగెడు కన్నె మీ కొఱకు వేఁచెడు గాఁచినవెన్నలోలెఁ జా
యలకు మలంగ సన్నిహితమైనది ఫల్గుని మీరు మీరు పెం
డిలి బొనరించుకొండు హవణించిన సాధుశుభప్రసాగతుల్

సీ. పచ్చియాకులతోడి పండినగొలలతో
మొదలిదుంపలతోడి కదళికలకు
నాలుగుగాలల స్తంభనాళత్వ మేర్పడి
వాల్చు చుబ్బల మిన్నువోలెఁ బైని

లాజపూర్ణములైన లలితమోహనములో
హరివేణికుండల వరుసలకును
నాల్గుదిక్కుల క్షేత్రనాథత్వ మేర్పడి
పంటప్పలధాత్రివలెను గ్రింద

గర్ణమాణిక్యదీపతోరణము లొప్పఁ
గ్రమ్మి పైని దారామండలమ్ము వలె న
నంతసాద్యంతమైన బ్రహ్మాండమట్లు
నవమనోజ్ఞాశ్చర్యకరణమంటపము వొలిచె

ఉ. అంత వశిష్ఠ వామదేవ శతానంద గాధేయులు ప్రపాస్థానమ్ముఁజేరి

ఆ. వేది నొకరు సేసి వేదిఁ బుష్పంబుల
నొక రలంకరించి యొకరు గంధ
మలఁది యొక్క రొకరు హైమచాలికలను
ఛిద్రకుంభములను జేర్చినారు

క. శుభలగ్నసన్నిధిని న
ల్లభులై నమువంగ మంగళస్నానార్థం
బిభరాజగతులు నలుగురు
ప్రభువులు కళ్యాణమంటపస్తంభములై

లయగ్రాహి

ఇచ్చట వశిష్ఠులును హెచ్చినముదం బలరఁ
బచ్చని నవాంకురము గ్రొచ్చిన శరావా
భ్యుచ్చతరధూపములు ముచ్చిలిన లాజవిల
సచ్చయము కాంతిఁ గనవచ్చినవి పాత్రల్

పుచ్చికొని చేర్చికొని మచ్చిక సమస్తమును
నెచ్చట నెందుడవలె నచ్చట నదుండన్
బుచ్చి రఘుబాలకులు వచ్చినను బీఠముల
ముచ్చట నిషణ్ణులఁగ హెచ్చరికతోడన్ 24

శా. శశ్వచ్ఛ్వేతవరాహకల్పవిలసత్సర్గాదిపాథోజసూ
నిశ్వాసప్రథమావతారఋషి విఘ్నేశుఁ బ్రసాధించి పు
ణ్యశ్వేర్యావహచోఽంకురార్పణవిధూతాభదీతా చిహ్నమై
విశ్వామిత్రపరిస్తృతంబులుగఁ గల్పించెఁ హవిర్వహ్నులన్

గీ. తుమ్మిదలు పైని గ్రమ్మిన తమ్మిపూలు
నాల్గుగట్టలతోఁ దెచ్చినారు మేన
మామ లంతలోఁ జూడఁగా మధురలజ్జ
లుదయమైన రాకన్నెల వదనములుఁగ

సీ. సంకల్పసంభవాస్థానమా తెరతోఁచి
పంచీకృతంబులౌ ప్రాణములును
దెరవెనకఁ బ్రతిబింబదీధితుల్ ప్రకటించి
తనకు ముంచిన మోహమున వెలింగి
తనుదాన రాముఁ డయ్యెను విస్మరించి త
త్ప్రతిబింబమునయందు రాముఁ డగుచుఁ
దెరఁదీసినంతన తెలిసి నిజస్వరూ
పంబు బ్రహ్మానందపరిధి యగుచు

నెంతటి మహీయుఁ డయ్యెను నినకులశిఖ
వింతగ ననీయుఁడై సర్వసృష్టిసహజ
మైన విభ్రాంతిఁ బొందె మోహజమునైన
వికృతి నలుగురితోఁ బాటు విస్తరించు

గీ. ఎదురు బల్లైన లజ్జచే నెత్తరాని
తెప్ప లవి యెత్తఁబడకుండఁ గ్రేవలందుఁ
బ్రకృ గూర్చున్న యప్పటి ప్రసరణంబు
ప్రసవభూమిండు నేర్పిన ప్రథమవిద్య

క. పరసుఖదశాపరీపా
కరమణీయక మెఱుంగుఁ గచసాన్నిధ్యా
త్తరమణఁ బ్రథమస్పర్శ
ప్రరూఢి మెడ వొలిచె సూత్రబంధనవేళక

గీ. కరరుహంబులు చర్మంబు గాకపోయె
నవియుఁ బులకించునేమొ పియాగళాత్త
మైన స్పర్శసుఖాప్తిఁ బ్రియాగళంబు
నంటి బాధించు వీని కేలా? సుఖంబు

క. తలఁ బాల వేళ్ళఁ బడుచును
నలఘుచ్ఛవి నెగురు ముత్తియంబుల మిషచే
లుకేళికుళులు వొలిచెను
నలుగురు దంపతులు మోహనస్తంభములై

గీ. నాలుగవ పాలుగా నింద్రనీలమణులు
మణులు కలియంగఁ బోసిరో యనఁగఁ బొలిచె
ముత్తెములు చతుర్దంపతిముగ్ధనుస
మాత్తనీలరక్తచ్ఛవుల్ హత్తుకొనఁగ

గీ. అలుపములు రెండుమూఁడు ముత్యాలు నిలిచి
సీత పాపటలోఁ జిక్కుచెమట పోసె
హత్తుకొని గందపూత ముత్యాలు రెండు
రామచంద్రుని మేనఁ దారకలు పొలిచె

మ. పదిదోసిళ్ళకు నొక్కదోసిలి నిపాపర్యంతమై సేసబా
లొదిగించెఁ జనకాత్మజాత పతిపై నోయ్యారపుఁ లజ్జయఁ
జమరా తొల్తటి మెట్టు డిగ్గుమఁ ద్రపాశైథిల్యమార్గంబునఁ
బెద రావేళకుఁ దీరినట్టి కనులఁ వీక్షించుచుఁ రాఘవుఁ

ఆ. చంద్రరేళపైని సన్నని తెలిమొయి
ల్లాడినట్లు ముత్తియమ్ములాడఁ
దల్లి మేనిపైని నల్లని యాకాశ
మట్లు రామచంద్రుఁ డందె యుండ

ఉ. అల్ల వివాహమంటపమునై చను చోటికిఁ జిత్రచిత్రముల్
కొల్లలుగాఁగ వచ్చె వెలుఁగుల్ వెసఁ బెండిలివారలెల్ల ద్వా
ర్వల్లితదృష్టులై చినుకు వెళకఁ సమా చిఱుజల్లువానలో
పుల్లవిచిత్రవర్ణములు పూవులు చూచిరి లంబమాలలఁ 82

క. పరిచినుగలోనఁ బ్రతిబిం
బితములు జలజాప్తు వెలుఁగుపిండులు వలయా
కృతిమన్మకుపగ్గనురలం
కృతులను గలిపించె గగన మెల్ల శబలమై

క. ప్రతిచైత్రశుద్ధనవమికి
వితతంబుగఁ దెలుఁగునేల విరిసెడు జల్లుల్
సితముక్తాసదృశంబులు
పరితనులు తలఁబ్రాలవేళ వచ్చెఁ జిటపటల్

చ. అరుదగు వానచినుఁ లగునా? తఱచై యతపస్వీదృష్ట్యగో
చరులయి వచ్చియున్న సురసంఘము స్వామి వివాహ మన్న సం
బరమునఁ దూఁగుచో మెయిచెమర్పులఁ జల్లనయైన భూషణ
స్ఫురితములై చ్యుతంబులగుఁ బూవులగుత్తులు ముత్తియంబులో?

మ. తలఁబ్రాలోసికొనంగనైన సమయోత్సాహంబులో నెల్ల పెం
డిలిసంతోసము వాకలై విరిసెనో నిండారెనో! చూచు క
న్నుల సంతోసము పట్టలేకు కనులందున్ బొంగుచుఁ బొంగుగుం
డెల నుత్సేకము కట్టలే దురలి పండించెఁ మహానందమున్

క. కనుచున్న స్త్రీల పురుషుల
తనుకారిన చూపు వెలుఁగుదారంబులు రా
మునియందు ముళ్ళువడఁ దొడి
చినికి పెఱకుమాడులంగుఁ జిళ్ళులు దేరెన్

సీ. ఆ వివాహానంద మధియు నకామహా
తుండయి చను శ్రోత్రియుండు దశర
థునితో మొదలువెట్టి తనరారి బ్రహ్మర్షియై
న వశిష్ఠునెడఁ బ్రమాణంబు పొంది
యథయుఁడో జనకునం దనవధియూచు వి
దేహాంతమైన విస్మృతి వహించి
మురుసు తమ్ముల పెండ్లముల యంసఁ గించిదూ
నంబుగాఁ దవిలికుంతంబు నగుచు

రామచంద్రునియంశ బూర్ణంబు నగుచు
నంతలో నంత తొలఁగియు నంతగాఁగ
నెంతయో గాని తెలియనియంత యగుచు
నవనిజాకృతిఁ దెలిసిన దగుచుఁ బొలిచె

ఉ. చిత్రపుచేఁతపళ్ళెరముఁ జేఁగొని రత్నపుదివ్వెవెల్గు లా
రాత్రిక పట్టె శాంత మధురంబగు వీణియ తోడురాఁగ ను
ద్గాత్రధినేతలై చను నొకానొక వైణికసామవేది హ
స్తతయక్ష్మిగాఁగ మఱిదండయుఁ దమ్ముల కండ్ల కద్దుచున్

క. నలుగురు దంపతులును బీ
టలపై నుండి యిటు లేచుటయుఁ జిఱుముత్తె
మ్ములు జలజల రాలుటయును
బొలిచిరి జాల్వారు ముత్తెములప్రోవులనా

వ. అంత.

సి. కోణోన్నతాంసానుగుణసీన వనదురో
ధృతి బొడ్డుదాఁక జందెములవారు
కర్ణాగ్రకుండలకాంతిప్రజ్ఞ్యా
భ్రమఁ జెంపదాఁక నేత్రములవారు
సీమంతసంస్కారశృంగారరేఖాగ్ర
ముగఁ బెడదాఁక గ్రొమ్ములవారు
గండపెండెరపు రేఖాశౌర్యదీపనా
వధిఁ బిక్కదాఁక దోవతులవారు

బుజము కృష్ణాజినాల్ మహారజతమయము
లైనయట్టి జారిచెంబు లందగింప
విజయముంబొనర్చిరి పెండ్లివిందుకై స్వ
హా స్తపాకులా ఋత్వియయాజివితతి

వ. ఇట్లు నా రాత్రి స్థాలీపాకానంతరమ్మున 5౮

సీ. ఆ ధ్రువనక్షత్ర మనుసరించిన రేఖ
మలయుచో సప్తర్షి మండలంబు
నాల్గు నక్షత్రముల్ నాల్గు మంచముకోళ్ళ
వలె నున్నయెడఁ దూదివంక మూఁడు
సాగినయట్టి నక్షత్రమ్ములన్ మధ్య
వారు వశిష్ఠులు వారిపక్క
మినుకు మినుకుంచుఁ దాఁ గనిపించు లీలఁగా
నామె యరుంధతి యంచుఁ జూపె

శ్రీవశిష్ఠులు రాఘువశిశువులకును
బాలరాముండు జానకివంకఁ ద్రిప్పి
వంక నచటి యరుంధతివంకఁ జూచి
మహియ తలఁచె నరుంధతీసుయముగాఁగ

గీ. అట్లరుంధతీమయ మైన దగు వివాహ
యజ్ఞము సమాప్తమై చతురంగబలము
తోడ మగపెండ్లివారు తోడ్తో నయోధ్య
కై పయనమైరి సందడి యతిశయిల్ల

శా. విశ్వామిత్రుఁడు స్వాశ్రమాభిముఖుఁడై వేంచేయుచో దీర్ఘముల్
నిశ్వాసంబులు పుచ్చుచుఁ గనుకొనల్ నిండారఁగా బాష్పముల్
ప్రస్ఫోదాకృతి రామచంద్రునిఁ బరిష్వంగంబులన్ బట్టుచున్
శిశ్వాశీస్సులు శ్వాసీమముగఁ దా సృష్టించి వేంచేసినన్

గీ. రామచంద్రుండును శేషదారంభమందు
వార్షుకాభ్రంబు పుష్పహా వల్లివోలె
నేవళము మాతృమే పైకి సంపుఁగాని
చేతమున సౌఖ్యమో! దుఃఖమో! తెలియదు

మ. కలితాస్థాంచలమోదరేఖ యెసఁగన్ గన్యాధనంబిచ్చి మై
థిలుఁ డూహల్ పది కోసలావనిశిరోధిప్రాయభూభాగపుం
బాలిమేరం బడి నాగవల్లవనికాపూగద్రుమైలాలకా
సరణిస్వచ్ఛలవంగపట్టతరుభాస్వత్ క్షేత్రవంతంబులన్

క. మగపెండ్లివారి కన్నుం
జిగురుల మెప్పొదలచిన్నెఁ జెందినవగు నే
నుఁగు లశ్వంబులు రత్న
స్థగితసకలవస్తుసమితి జనకుం డిచ్చెఁ

ఉ. ఇచ్చిన రత్నకంబళము లిచ్చిన రత్నవిభూష లెక్కుఁవై
యిచ్చిన గోసమూహములు నిచ్చిన బంగరుపట్టువస్త్రముల్
క్రొచ్చిన పాలవెల్లి నురుగుల్ బడి వచ్చిన లక్ష్మితోడుగా
వచ్చిన కల్పవృక్షముఖవస్తువులంబలె కామదోగ్ధ్రిలై

గీ. ఎంతసాధువుగా నైన నేమి తగవు
సుంతలేకుండఁ బెండ్లికి శోభలేదు
అలుకుగుడ్డకునై కలహంబు జరిగె
జనకదశరథగృహాపరిచారికలకు

చ. దశరథు సాగనంపుటకుఁ దా జనకుండు పుఁగీబహిస్సరఃప్రశేమితవారిదాఁకఁ జని పైనొకతోఁట కెలంకు వాగులో
ని శిలలనీటిదాఁకఁ జని నిల్వఁడటన్న నుదారబంధుతా
వశుఁడయి చాలదవ్వుచనఁ బాదచరుండయి దీనచేతుఁడై

వ. మఱియుఁ గుశధ్వజుండు

ఆ. సీత నెత్తికొనును జేరి యూర్మిళ నెత్తి
కొనును మాండవిఁ గయికొనును గఱి
జతగ నెత్తికొనును శ్రుతకీర్తి వారిని
దించి వీరి వీరి దించి వారి

వ. సీరధ్వజకుశధ్వజులును వారి భార్యలును గన్నులం దుబికిన బాష్పములు కూఁతుండ్రకుఁ గన్పించకుండ దిక్కులు చూచి చూచి

ఆ. ఆగలేక తుదకు నావురు మన రామ
చంద్రునకు నమర్షసరణి కలిగెఁ
దనకు నిచ్చినట్టి తెరుణిని దనవెంట
నేగుపుచ్చ దుఃఖమేల నంచు ౧౧౧

క. మగిడి జనకాదులు రథా
శ్వ గజ వృషభ రాజ చక్రశఫచరణజనా
తిగమనవిధూతధూళి
స్థగితవియద్వీథికానతంబుగ నడచెఁ

గీ. దశరథురథంబులో నున్న శిశువు రాముఁ
డమ్మునిదగ్గరకుం బోదు నంచుఁ జెప్పె
బాలరాముని గౌసల్యబండికడకుఁ
గొంచుఁ జనె సుమంత్రుఁడు పావకోళ్ళిమోద

ఆ. రా నదృష్టవంతురాలైన కౌసల్య
గ్రుచ్చి కొడుకు నందుకొనియెఁ బైకి
నెవరుఁ జూడకుండ నెన్నైన ముద్దులు
పెట్టుకొనియెఁ జిట్టిపొట్టికొడుకు

ఉ. నాయన! నీవు నా కడుపునం బడినప్పటి దాఁక కైకతో
నే యఖలంబుగా మనియె నీ జనకుం డిఁక నిన్నుఁజూచి యే
దో యొకరీతి నన్నుఁ గనునోయి కుమారక! నీకుసైతమున్
నాయెడఁ బ్రేము లేనియెడ నాబతు కేమనవచ్చురా? శిశూ !

గీ. అది మొదటిసారిగా విన్న యమ్మపగపు
రాము నెద గ్రుచ్చుకొన్నట్టి పృథమశరము
అప్రతిక్రియాయోగ్య మైనట్టి శరము
తండ్రి దైవమ్ముగానైన తనయునకును

ఉ. గౌతమమౌనియాశ్రమముగా రథముల్ చనసిం డటంచుఁ దా
నై తనతండ్రితోఁ బలుక నానక ధైర్యము తల్లిచేత నె
ట్లో తనకోర్కిఁ దీర్చికొను నూహను వచ్చిన రామచంద్రుఁ డా
రీతికి ధైర్యభాగవిధురీకృతమానసుఁడై చలించుచున్

శా. అమ్మా! దేహ మనఁ బవిత్రమగు దుఃఖారామ మన్నించు దే
హ మ్మున్నంతన జీవి పొందనగు బాధాసహ్యతల్ చెప్ప శ
క్యమ్మా? యొకొక్కజీవి యొకొక్కవిధంబై పొందుదుఃఖమ్ము రా
జ్యమ్మా? రాణియొ కాననంబొ బుషిభార్యాగర్భమో చెప్పఁగన్

శా. అనినన్ గోసలరాజకన్యకు భయంబై యున్న! యీయీడునం
దున నీ వీ విధురోహ లేటికి వరింతో తండ్రి! నా దుఃఖ మే
మని నీతోఁ బసికందుతోఁ బలకితిన్ హా! హా! యటం చార్తిఁజెం
దిన శ్రీరాముఁడు తల్లి గడ్డమును బూనెన్ గన్నుల ంజూచుచున్

క. పూని జనసీ! యి దేమిటి
యేనుగ మృగయావిహార మేదినయెడఁ
నానాక్రూరతరమృగ
పాణోత్క్రమణములు చిత్రభంగులు కనవే

చ. ఇలపయి రాచబిడ్డ బదుకే యిది వానికి మృత్యుతత్త్వముల్
దెలియఁగఁ దేలికైనపని తెల్లముగాఁగను దాటకావధా
విలగతి నేగ్రహించితిని వెక్కసమై చని జీవి యెంతగా
గిలగిల దన్నుకొన్నయది? కేవల ముప్పుడు చూడఁగావలెన్

చ. ఇదియునుగాక గౌతమబుషీంద్రునిభార్య యహల్య యెంత ప
డ్డది? యలనామె దుఃఖవికటజ్వలితాగ్ని మదంతరంబునం
దొదిగిన కోటిజన్మల మహోగ్రతదుఃఖము ద్రవ్విచూపె; నా
సదమలదుఃఖశీల జీతిజాతను నన్నును నట్లు రమ్మనెఁ

క. మనరథము లిట్లు పోయెడి
నిను నడుగఁగ వచ్చి"నాడనే యనఁ దండ్రీ!
తనపాణములును నీవే
యను తండ్రిని నడుగ భయమురా! యని నవ్వెఁ

క. అరదములనరుస రివ్వునఁ
దిరిగె నహల్యాశిలుపరిదేశమునముగా
నరుదుగ షష్టిసహస్ర
స్ఫురితాబ్దాంతమున రాజ్ఞి ముదల యనంగా

గీ: మొదల నివ్వెఱపోయెను బిదప నవ్వె
దశరథావనినాథుండు తల్లికొడుకు
లేకమైరని కైకేయి యేమొ యంత
లోన లో ముసిముసినవ్వులుగ వెలుంగ 1౭౫

వ. అంత గౌతమూశ్రమంబుఁ జేరిన నేకగ్రస్థితులకు సీతారాములు
కహల్యాదేవి దృష్టికీసి యూరతి యిచ్చి

క. నామాట వ్యర్థమా నని
స్వామీ! నికటంబుగాఁ జనుదెంచితి వే
దో మాటను బిత్రృవాక్య
ప్రామాణ్యంబుగ రచింతు పరిపాలనముఁ

క. అని నారచీర లిచ్చినఁ
దన మధుపర్కములమీఁదఁ దాలిచి రాముం
డును నామేఁ గుశికసుతుతో
నిను గురువుగ స్వీకరింతునే యని మ్రొక్కెఁ

కీ. అంతట నహల్య చూచినయామె చూచి
నల్లి సీతను జూచి యో యయ్మ! దృష్టి
తగులునేమో! యటంచును దలనుదిప్పి
కొనును మతి సీతమీఁదికే చనును గన్ను

చ. తనపతి తాల్చినాఁడనుచుఁ దానును దాల్చెను నారచీరలఁ
జనకతనూజ బాలబుషిజంపతు లంచు గిలాకిలా హసిం
చిన ముని యాశ్రమస్థతరుశేఖరశారికలుఁ బికంబులుఁ
గనుకని ముద్దు వచ్చి మతి కైకయు నవ్విన నవ్వులుం దగెఁ

వ. అంతఁ దమ్ముఁ గౌగిలించుకొనుట కలవిగాక యెత్తుకొని చిబుకంబు
ముద్దాడిన యహల్యాగౌతములకు సీతారాములు నమస్కరిం
సెలవుగైకొని తల్లులుఁ దారును బోయి తోఁటవెలుపల నున్న
రథంబులం గలిసికొనఁగ

క. మగుడ నడకయంది రథా
శ్వగజవృషభరాజచక్రశఫచరణజవా
తిగమనవిధూతధూళి
స్థగితవియద్వీథికానతంబుగ నడిచెఁ

వ. అట్లు మూన్నాళ్ళు పయాణించి యయోధ్య యదిగో యిదిగో యని

మధురగతి.

అచ్చట రథములు నాగిన నాలుగు
వచ్చిన కుచ్చులపల్లకు లందున
గచ్చుఱి గొడుకులఁ గన్నుల నల్వార
వెచ్చినముదమున నెక్కఁగఁజేయుచు

విజయమంగళము.

వేణునాదములును దివ్యభేరికానినాదములును
బూని వాగకానినీవిముగ్ధనాట్యచారుగతులు
వెండ్లినడకసిరియుఁ దమ్మి వే వరించినట్లు నడచు
వెండ్లిపెద్దలుగఁ బురోహితవేశముం బూనర్చినారు

ముహూర్తకర.

ఓసి ఓసి యయోధ్యరామయ్య తానొక్కవిల్లిఱిచిచంపిరపుబొమ్మ
కోసముతెమ్మఁ గొనితెచ్చినాడంట! కోడ లొక్కేసారి నల్వరును
రాసులైపున్నెములు గుంపులై మూగిరాజగారివరించెనటవెఱొమ్మ
ఓసి రావె రావే యంచు మూగినా రూరిముత్తైదువ లెల్లరును

క. కనులకుఁ బసిరాముండును
మనసుల కాకాశమంత మహనీయుండుఁ
మనసో కనులో వచిం
చిన దేదో తెలియరాని స్థితియై పోరుల్

సీ. పసుపుబట్టలతోడి బాలుండు రాముండు
గరుడిపచ్చలబొమ్మ కాదె యంచు
గాధేయయాగరక్షామూర్తి రాముండు
నఖిలలోకత్రాతి యగునటంచు
బుగ్గకాటుకతోడి సిగ్గరి రాముండు
జొత్తుకాన్గుచివుళ్ళ జొంపమంచు
శైవశరాసనజ్యాభేది రాముండు
దైత్యసంహననావతారుఁ డంచు

ప్రక్కనున్న సీతవంక జూచిచూడ
నట్టి రాము డుగ్గడ ముత్తెపు యంచు
ధృతి నసాల్య పడిన తీర్చు దీర్చినరాముఁ
డాత్మగతి యనుచు నాడుకొనిరి .

క. కమలాక్షు డైన రాముఁడు
తమవంక నె చూచునంచుఁ దలతు రహో! చి
త్రముగా నెల్లరు శశిబిం
బముఁబోలిన రాముమొగముపంకం గనుచున్

సీ. వందలొ లజ్జాకవాటముల్ భేదించి
యొక సీతచూపు తా నుండియుండి
రామచంద్రుని ముఖారామమ్మునై బ్రాఁకు
బెఱుకుఁబొందిన తేఁటికరణి వచ్చి
తరుణవాంఛామధుద్రవసమృద్ధిఁబైన
రాముచెక్కిళ్ళ పత్రిములపైని
గాల్వారినట్లు త్రిక్కక జాఱిపడి నిగ్గు
బురదలోఁ దికమక పొందుచుండు

సీతచూపు తన్నుఁ జెంచవచ్చిన వంద
సార్లలోన రామచంద్రు నేర్తి
మొక్కసారి కలియు నొకసారి యాసారి
తానుగూడ లజ్జ తరకకట్టు

సీ. వజ్రాలతమ్మంట్లు నరిమొక్కజొన్నపే
లాలు సౌధాగ్రభాగాళి కుదియ
లజ్జాధదేవతాలలితాయణకపోల
ములు మంగళారాత్రికలు వెలుంగ
కువలయకింజల్కకోమలాంశులు ప్రౌఢ
కాంతాకనీనికాగ్రములు విగుడ
జిలుఁగు సీతాకోకచిల్కలు పరిమళ
పటవాసధూపికాభ్రములు క్రమ్మ

వేణువీణామనోజ్ఞనిస్వానములును
భసలనవవధూళుంకారవిసరములును
ననుసరింపగ నాలుపల్లంకికలును
రాజగృహ మేగె గతోత్సంతరములు దాటి

వ. అంత నయోధ్యలో రెన్నాళ్ళు తక్కిన వివాహకాండమ్ము జరిపి యుత్సవానుగతములైన యనేకసంతోషమ్ములు చేసిరి

క. వీరి గృహములకు బంధులు
వారును వా రరుగ, దాను వల్లభమతియై
శ్రీరామచంద్రు డారూ
ఢారూఢాత్మాభికాముడై చెలు వొలికెఁ

ఉ. ఆయన యాత్మలో మతియు నాయనకే కడు నబ్బుమయ్యె లీ
లాయుతబుద్ధి తాను మిథిలాముఖమై బుషిరాజు వెంబడిఁ
బోయినవేళ శౌర్యరసు పొందిన స్వీయమనోదంతరంబునఁ
దోయజనేత్ర జానకియ తోఁచె నెఱుంగరాని మాటుపై

ఉ. తా నెటకేఁ జనుఁ దిరిగి తానును స్వీయగృహంబు లేకుచో
జానకిగాని కన్నడదొ సారసనేత్రమభీరాముఁడై
తానుఁగ నేగుచుఁ ముగుతల్లులసౌఖము లేగి చూచుచుఁ
జానకి కోసమై యడుగఁజాలని లజ్జను హజ్జ కొత్తుచుఁ

మ. తలుపోరఁ నిలుచుండి చూడఁగ నయోధ్యావృద్ధరాజస్త్రీకాం
తలు శ్రీకంఠధనుర్విభంగకలనాదంపత్యసంపాదనో
జ్జ్వలునిం గనొబ్బమవిండ్లు వంచక పరీక్షోన్నిశ్చలాపాంగకూ
ణలసద్దీప్త నారి లాగని విధానఁ రాముఁ డొప్పారెడుఁ

చ. ప్రగమవిరోధియైన పురవైరిధనుస్సును రెండుచేసి సు
స్థిమగు వైరివీథిని ప్రతిక్రియ తానుగఁ జేసిపెట్టి నా
విరిగిన ముక్కలే యదనుఁ బెట్టెను నా విలుదంటు లస్తో
త్తరపథమై కృపాజ్ఞుఁడొ? కృతఘ్నుఁడొ? పూల్పిడికిళ్ళదూసెడఁ

సీ. ఈ నెలబాలుఁడు నిఁగఁగో నిఁత మొ
న్నటిదాఁక బాలు నన్నమును బెడి
వెండిగిన్నెలలోనఁ బెట్టి తా వచ్చెడుఁ
దినిపింప నట్టిచందిరుఁడు నేఁడు
వాఁడెంతవాఁడయ్యో? బరశివదేవు మా
లిపయిఁ జిన్నారిబాళెలును గొన్న
సుపవిత్రమూ ర్తియై చూడ గారవభాజ
నుండయి బాలమనోజ్ఞ రాము
నల యెదో తెలిపీతెలియని యెడంద
నైన సుఖమైనబాధిగా నలయఁజేయు
స్నేహితుఁడో కాదో! యితఁడు నూనె యని తలఁచు
బోసికొన నేయి యని త్రాన బొగుకయగుచు

మ. తననోలెఁ నుతి లక్ష్మణుఁ రాను పుగూ తాత్పర్యలీలానినూ
తనరేఖామధురాక్షుఁడో యరుపు నరాంగం బోక్కింప జ
కఁగన హేత్యంతకల్పనాకృతిఁ బ్రతీయోగాధఁ దీప్తాస్యుఁ డ
య్యును గాధాభినయప్రతారణసముద్యోగాత్మునిం జూచుచున్

క. తన మేనమామ భరతుని
గొనిచనె శత్రుఘ్నుతోడఁ గోరిక వారున్
దనవలె సోదరియువలె
గనుగురో భార్యలను దొంగకన్నులతుదలన్

ఉ. రాముని మేనిలోని ప్రసి కప్పుచిందుపు జానకీమనో
జ్ఞామృతభావనాసుసురాంచితకోమలపారిజాతమా
లామధువాసనాభరవిలాసముగా నయిదింద్రియంబులన్
బ్రేమినదో నవాచ్యమధురం బనుభూతి యొకండు పొల్చుచున్

క. తన కాలిబ్రేలిచుమ్మున
మునికాసునిపంక మెల్ల ముప్పిరిగొన నాఁడున్
దనకంటికోసలను దో
చిన యానందంబు రామచంద్రుఁడు వెలుచున్ ౧౫౨

క. ఒక కారణమ్ము లేకయ
చికిలిమెఱుఁగుదంతకాంతి చిందిన కొవ్వా
లికసన్నని నవ్వుల చా
లిక పెఱ లెవ్వరును జూడలేదని తలఁచుఁ

ఆ. విల్లుపట్టఁ గత్తివిసర నేర్చినదాది
తనదు నొడిని విడి చనిన రామ
చంద్రవిరహదుఃఖసరణి కౌసల్యకు
సాటి చిన్నిసీత లోటు దీర్చె

గీ. ఇంకఁ గోడలువచ్చిన దేమిగాని
యేటి కని హేలఁగా దెప్ప చెసకమెసఁగు
శాంతఁ జూచుఁ గౌసల్య నిశ్చలములైన
కనుల నిందాభిత్తి ప్తిరేఖలు వెలుంగ

గీ. సీతయన్నమ్ము స్నానమ్ము సీత జవము
సీత శ్రీరామచంద్రుఁడు సీతయయ్యెఁ
బట్టమహిషికి లోభికిఁ బరమమైన
ధనమె యైనట్లు సౌఖ్యసాధనము లెల్ల

ఆ. రాని రాము నడుగొ రాముఁ డంచును బలుకఁ
గైక సీత ప్రభ్వాగములు పెట్టు
అడవికోడి కూసినట్లుగా నవ్వును
కైక, సీత తిరిగిరాక కలుగు

చ. మెలఁతను సీతఁ గైక తనమేడలకుం గొనిపోయి మెచ్చుమే
రలుగ నలంకరించి యలరామునకుం బనియున్నయట్లు వా
ర్త లనిచి రామచంద్రుఁడును రా నొక పన్నకమాడి యిద్దఱఁ
గలియగఁద్రోసి నవ్వులునుగా గదితల్పులు మూసి తీసెడుఁ

ఆ. సీతతోడఁ జెప్పఁ జెలఁగి కైకయి యంద
గాఁడు తండ్రి నీవు కాదటంచు
రాముతోడఁ జెప్పు రమణఁ గైకయి యంద
కత్తె సీత నీవు కాదటంచు ౧౫౯

సీ. అడుగో రాముఁడు వచ్చు నన్నంతిలో దూసి
కోలు వెట్టును చున్వవోలె సీత
యా రామచంద్రుఁడే యరుగుదెంచిన లేచి
నిలుచుండుఁ బ్రతికవలెను సీత
యెదురైన నతఁడు తా నెచటేఁ ద్రపాహత
యగు వార్షకసరస్సు నట్లు సీత
ఉల్ల పోయెడు రాము మొల్లంపుఁ జూపుల
గాంచు జాబిలివెల్గుకరణి సీత

కడుసమీపంబుగా సాగి కడచురాము
నింతదగ్గరతనము సహించు సీత
యిట్టులే పోనుపోను తా నెదురుచూచు
వంచి తల సీత పతి పలకరించు నంచు

ఉ. పూవులు తాకనీ రెదురుపోవరు చల్లనిపిల్లగాలికిఁ
రేవెలుఁ గింతసోఁకిన భరింపరు భోజనవేళఁ జూడరుఁ
గోవులకన్నులం దెవరికోసము చూతురు నేకతంబు వాం
ఛావధియూదు రేకతమునందున నేకతముం భరింపరుఁ

వ. ఇట్లున కొడుకుకోడండ్రఁ గాంచి దశరథుం డేతత్సర్వపుష్పధను
ర్దోషనిపాతనహేతూత్సవంబులు జరిపించిన

ఉ. వచ్చి వసంతకాలము నవర్తువు సన్నచివుళ్ళు లొత్తి లేఁ
బచ్చనియాకు తుట్టతుదఁ బల్లని మొగ్గలు సాగులార్చి రే
విచ్చినరేకలఁ ద్రనుపువెట్టి పరీమళమాధురీధురీ
భృచ్చణుఁ డైన మాధవుఁడు ప్రేమపొలాలను గుత్తగైకొనెఁ

ఆ. పలుకుపంచదార చిలుకలు పూగుత్తు
లంబుజాస్యమధుకృదమృతగీతు
లలరుఁబొడులసెజ్జ లొలయు పన్నీరులు
సూపె మధువనంబు శోభ గుబు

ఉ. బంధురలజ్జ వాలిటకు వచ్చును దవ్వుచనుఁ గుమారపు
మ్మంధయచక్రవర్తి పయి వాలఁగ వచ్చిన లేతగాలి యఁ
మంథరమా తృప్తఁ దొలఁగు మల్లడికోరికచే నపత్రపా
గంధిలయై ప్రసూననవకాంతివధూటిక క్రొత్తకూటమిఁ

గీ. పూవుఁదేనియ తావిఁగాఁ బోయినట్టి
పేర్మిగల క్రొత్త యొక తేటిపెండ్లికొడుకు
పసిమిదారాల రంగులు పబ్బికొన్న
తెకక్‌లను సిగ్గుచే సవరించికొనియె

చ. లలితవిదేహకోసలములఁ బూలిమేరల నంటుమావితోఁ
టల ననుగున్నలం జివురుటాకుల తెకక్‌ల రాచి ముకుక్‌లం
గలఁచి కుహూకుహూనినదక్రమవికస్వరమాధురీఝరీ
కలితతరంగమగ్న ములుగా నొనరించెను జంటకోకిలల్

మ. పువుదొన్నెఁ దొలిజాతిమావియివురుల్ పొన్నారిపన్నీరునం
దివతాళించి గరుద్విలాసచలనం బేపారఁ బుంస్కోకిలం
బివురుంబోడికిఁ బ్రేమ నామెతెల నందీయంగ మందాక్షమి
శ్రవిసంవాదమనోజ్ఞనూత్నసధు వర్ధస్వీకృతిం జేసెడుఁ

మ. కనరాకఁ జివురామొంపముల తెకక్‌ల్ తెకక్‌లఁ రాచి ము
కుక్‌న ముకుక్‌ఁ గదియించి యెట్టినికనుల్ కోసల్ పిసాళింపులై
తనుకౌ చొకుక్‌న మన్మథాగమశిఖాతాత్పర్యమీమాంస లే
లిన కోడీండ్రగు జంటకోకిలలు పాలించెఁ వసీవీథులఁ

సీ. తొలకరిసంజవేళలఁ బశ్చిమాకాశి
మావరించిన మేఘునట్టివాఁడు
గిర్యుపత్యకల సాగించు సన్ననియేళ్ళ
యాషాఢనూసంబు నట్టివాఁడు
వైజయంతీపుష్పవాసనాధరితమా
వైకుంఠ వక్షంబువంటివాఁడు
మఖిల సృష్టిని జేయు మహితపాతర్వేళ
బ్రహ్మదేవుని యూహవంటివాఁడు

మహితుఁ డొక్కఁడు పంగనామాలచెఱకు
విల్లుగాఁ దుమ్మెదలనారి పెల్లుగాఁ బి
సూనములు నంపజల్లుగా సురభిమాస
పుష్పవనవీథుల విహారముం బొనర్చె

సీ. నొసలులో మొదలిడి యెసలారు సీమంత
మృదుపథంబున శిరఃపదముదాఁక
బునుగులో నరుగఁదీసిన డాగురేకుల
పొడితోడఁ దీర్చినబొట్లువోలె
పరిమచేలాంచలస్పర్శవేళాభయా
పనయనాంతరనర్మభాషణముల
సిగ్గుచే నదిమి హెచ్చినఁ బట్టుకోరాక
రువ్వుగా వెలలిన నవ్వువోలె

రా మనోహరదీర్ఘదర్శనము సంకు
చన్మనఃపాణిపదవికసనము గాఁగఁ
గులవధూసంగమానంద మెలుకఁబోసెఁ
బుష్పవని సన్నగా సాఁగి పూలతావి

సీ. ఐరావణాభ్రము వ్యాభుక్త శేషముల్
నందనసల్లకుల్ కిందరాలె
బ్రహ్మతర్పణనటద్వాహమరాళజం
పతుల తెక్కీఁకలు మహికి జాఱె
వెన్నెలపులు లావిషఁ్కృతపేమపా
థోరాశి పోఁటి త్తి పాఱుదెంచె
నైహికానందబ్రహ్మనందముల రెంటి
పొలిమేరలఁ గేళకులులు తిరిగె

నవఁగఁ గాసెఁ గర్పూరసీహారదివిజ
వాహినీతీరడిండీరపరిసవభరతు
పారహారసన్నిభము కల్హారహితుని
మధునిశాక్రమశేస్సీమమ్ము వెలుఁగు

సీ. శారద వల్లకి జంటతంత్రులు మీటి
కేవలామృతము లొలికించినట్లు
కడ కొక్క వాఁగుఁగా గాబోవు సెలయేళ్ళు
రెండు జోడుగఁ బ్రసరించినట్లు
మనసిజరథము పోయునమేరఁ గొత్తరో
జాలకిట్లు వివాది సాగినట్లు
ప్రణయభరద్విజిహ్వకులాంగనాకాకు
కాకలీగీతిక కదలినట్లు

చారుచూతకిసాలకషాయగంధ
బంధురము జీరసాగిన పాటపాడె
గున్నజొంపంబులం దాగియున్న మ్రోల్లి
మదిరకన్నుల కోకిలకొదమజంట

ఉ. ఆ సమయంబునఁ విచలితాత్ములు నిత్యపరస్పరాభిలా
షాసముదీర్ణమానసులు సర్వతనూపరివాంఛితప్రియా
భ్యాససమాగముల్ రఘువరాన్వయరత్నకిశోరదంపతుల్
మానసరమైనయట్టి మధుమానసదినంబులకుఁ వశంవదుల్

చ. ఒక పరిగూఢమైన మధురోహ జనించినఁ జెప్పికోఁ దీపా
చకితులు చేయఁగా మధురసాధ్వసులై మృదుసాహసంబునఁ
బ్రకటితమై త్రపాహసనభాసి కపోలము లూఁది చూచుకో
రొకరిముగంబు నొక్కరు రహోబహుభావగతత్రపాహతుల్

చ. అలయకయే పరస్పరహృదంతరనాథమనస్కు లిద్దఱుఁ
దెలియకయే సుఖాతిపరిధీకృతధీపరిణాము లిద్దఱుఁ
గలయకయే సమాగమసుఖప్రవిభాగకృదాత్మ లిద్దఱుఁ
సలలితమూర్తులౌ జనకజారఘురాములు దివ్యకాములై

ఉ. సీతయు రామచంద్రుఁడును జేతములందు యుగాలుఁ గల్పముల్
నాతియుఁ బూరుషుండుగ ననంతరదంపతిభావయాపనా
వ్యాతతసంస్మృతిప్రథము లైనటు లాత్మఁ దలంచుచుండు రా
సీతకు రామచంద్రునకుఁ జేతము లందలి ప్రేమ యెట్టిదో! ౧౨౭

చ. ఒలయు దివావియోగభర మోపరు మేనుల దూరసంస్థితిఁ
గలిసి నిశార్ధభాగమునఁ గాంచినయంత నొక ళ్లొకళ్ళ మే
నులఁదకు దూరసంస్థితిని నూలొక్కను నయ్యెడఁబాటుకాఁక మే
నుల దని విస్మరింతురు కనుంగొను చొక్కరి నొక్క రట్లలే

చ. కలయికయుఁ బియోగము జగజ్జనులఁదు సుఖంపు దుఃఖపుం
బొలములలో వికృష్టముగఁ బూన్చు నొకానొక దూరసంస్కృతిఁ
ఛల మతి తోఁచెడుఁ జనకజాఘురాములకుఁ బియోగసం
చలనము సంగమం బసహజస్థితియుఁ సహజస్థితింబలెఁ

ఉ. ఏపున మంటినుండి యుదయించిన మైథిలి మింటినుండి యా
వాపముఁ గన్న రాఘవుఁడు వచ్చి ముగధ్వములంచునుండి ద్యా
వాపృథువుల్ సమాహరణభావము పొందినరీతి సంగను
వ్యాపృతిఁ బండువెన్నెలయుఁబుగఁ జేయును రాత్మరోదసిఁ

చ. అనితరదృష్టిఁ గాంచి మిథిలాత్మజమోమును గన్నుముకుఁటీ
రును మిథిలాపతిప్రణుతరూపము తోఁచ నమస్క్రియావినూ
తనపరిచర్య రాముఁ గని తా హసియించును సీత; సీత తో
చును వెనువెంట నవ్వుకొనుచుఁ రఘుపేరుఁడు నీవు కావనుఁ

ఉ. ఆహిత రామపుష్కరద యాహతలక్ష్మణ సీత కోటివ
ర్షాహతసర్వసాగరసరస్సరిదానవభావ మంగుచో
సేహనిరీహమాఁ బ్రథమసృష్టివికస్వరసూక్ష్మదేవతా
దేహసముజ్జ్వలద్వరుణదేవునిఁబోలిక రాముఁ డొప్పెడుఁ

ఉ. పాలితరాత్రులై కలశవార్ధిసిత దవసద్మమం దుషో
వేళ వినిర్గమింతు రరవిందదళాయతుఁడు రాజనేత్రియుఁ
వాలి జలంబు లగ్నులు తపస్సులు వేళలు లోకవృత్తముల్
బాలసరోజబంధునృపవంశజకుర్దనముల్ గమించెడుఁ

వ. ఇట్లాకయేఁడాది జరిగిన తరువాత

ఉ. రామున కంతలో నొక విరాగము మైథిలిమీఁద నంతలోఁ
గామము కామమెంతయు నికామము సాఁగి విరాగముఁ హృదా
రామవిహారకేసుసుపరాగము సీతకుఁ దోఁచసీని ని
ష్కామము పట్టుకో ననువుచాలనికామమువెంటవెంటరాఁగాఁ

వ. ఇట్లున్నంత గ్రీష్మర్తు వేతెంచిన

సీ. పలుచచివ ళ్లెఱ్ఱవడిన వృక్షాగ్రములో
కాషాయశాటికాకార మొప్పఁ
బచ్చాకు డుల్లి లోఁబచ్చి యెండిన చెట్ల
మోళ్లు దండాకారమును వహింపఁ
బంగలలో నేరుపడి యంచులఁ బెర
ళ్లవు దొట్లులు కమండలువుగఁ దోఁప
బరిశోషితాంబులా బాలవృక్షంబులు
మాడి నారాయణస్మరణ చూప
గూఢగంధబలంబునఁ గుండలిన్యు
దితసముత్థానగతభయాధీనమా ప
లాయమానదంపతిశుకాలాపములుగ
గ్రీష్మవని యొక్క వైరాగ్యకేళి నెఱపె

సీ. లోనిగుంజును గింజ నాని కాకము వేఁప
పండుడొల్లను వీడు భావ మరసి
సరయూతటీపుష్ప-సస్యభూముల నత్త
గుల్లలలోఁ దత్త్వగుప్తిఁ దెలిసి
ముదిసంజ ముకుళితచ్ఛదగుచ్ఛ మగు శిరీ
షమునిబోధామృతస్నాన మెఱిఁగి
యుగపత్సమాగతు లుడురాజు వడగాలి
బోధించు ద్వంద్వపరిబోధ మూని
రాఘవకులేశుఁ డొక్క-వైరాగ్యభావ
తాడితంబైనయట్టి చిత్తంబుతోడ
వృద్ధకృశకాన మట్లు నిర్వేదమందె
బద్ధసామజ మట్లు క్షోభము వహించె

సీ. నిలచి తపించు మానిజటావలింబోలె
గలఁచే బెడదాటిమొవ్వులను గాలి
తపదిలాదేవతాతనుసర్వరోమాంధు
నిర్గతస్నాయునా నెగడి పమ్మి

మార్తండదేవు భ్రూమధ్యదీప్తజ్యోతి
యెగచినట్లుగ మండె నెండవెలుగు
ప్రకృతియోగాభ్యాసపరత నిశాముఖం
బులఁ బూనుకుంభకముఁ దగె గాలి

చరమయామినీదేవి శీర్వాసనంబు
పట్టినప్పటి యసృగధఃప్రసరణంబు
వోలె దొలిసంజ యెఱ్ఱనిబాలసూర్య
వెలుఁగు మిన్నంటి నిలువుగా నిలకు డిగ్గె

సీ. లేని వున్నట్లుగాఁ గానిపించుట కెండ
మావులు తారాక్రాణ మలయఁ జేసె
తెలివివెల్లున మాయ తోలఁగు నంటకు నెండ
కొండుసరస్సు సాన్నిధ్య మిచ్చె
పైనిపటారమ్ము లోనిలోటారమ్ము
మేనంచు రూపించె మేడిపండు
ప్రాణానికి విరోధి ప్రాణమ్మె యని వడ
గాలిఁ గీడ్వడిన జనాళి తెలిపె

నటఁ దదంతర్ప్రతిపత్తియందు జీవుఁ
డట్లె సంపరిష్కర్తుఁడై యరుగునంచు
ధరణినెఱియలు సేద్యావిసులు భావి
సస్యసంసారగూఢబీజములు నెఱపె

గీ. అగ్నిహోత్రకుండంబులు నారిపోవు
నేమొ యని వానరోజుల నెంతయత్న
పడిరొ యీనాళ్ళ నగ్నులు పర్ణశాల
లంటుకొనకుండ బుసు లంత యత్నపడిరి

చ. అరుణశిఖాలి భగ్నమననట్టి మహాగ్నులు భూమిదేవి కూఁ
తురును నరుంధతీసతియుఁ దోరపువేసఁగిమంటగాలి త
త్పరిణతకేతకీదళవిభాసికపోలములందు గాళ్ళుగాఁ
దిరుగఁగ శకి చేసికొనఁ ద్రిమ్మరికాలపు బల్మి యండఁగాఁ 17.3

మ. పరితఃకోమలకాంతిమంజులతరప్రాభాతనీరేరుహా
దరభాగచ్ఛవిచక్రటాక్షవిలసత్తారుణ్యరేఖోదరం
భరి భూమీతనయాకపోలపదవీమాంజిష్ఠకాంతిచ్ఛటా
పరమోదారమృగీమదంబులు ద్రవింపంజేసె గ్రీష్మ మ్మొగిన్

మ. తతవార్తుల్ సరయూజలంబులె యయోధ్యావప్రసంపర్కవి
చ్యుతిసైరాగ్యము చూపె సైకతమిషన్ శుద్ధాంతసౌధాంతని
ర్గతసోపానపరంపరాపరిచయభ్రష్టంబులై పంకసం
గతి నెండించుకొనెన్ లసత్కువలయగ్లానిన్ విడంబించుచున్

శా. మాయామానుషవిగ్రహుం డయిన రామస్వామి వైరాగ్యరే
ఖాయుక్తిన్ దనయాత్మ దీర్చికొనెఁగాకన్ సంభవిష్యన్మహా
త్మ్యోమాతనయావియోగదహనజ్వాలల్ సహింపంగ నె
ల్లయుండున్ మతి కేవలత్వపు మనుష్యత్వంబె సంధించినన్

క. నట్టనడిగ్రీష్మమందు
బట్టతెరువు నానజల్లు పడి యార్ద్రితలో
బుట్టని యచ్చనివెట్ట యి
ట్టటనక పొసఁగుట దుర్ఘటం బని తోఁచెన్

శా. ఏస్వామిన్ భజియించి యా కృతముగా నిశ్వాకువంశోద్భవ
శ్రీస్వామ్యస్వాములో శ్రీభాసనాంతమున రాజర్షిత్వముల్ తాల్చిరో
యా స్వామిన్ ప్రభువున్ వశిష్ఠమునిఁ బాదాంభోరుహంచత్సప
ర్యాస్వీకారము చేసి రాఘవుఁడు శిష్యత్వంబు సేవించుచున్

శా. స్వామీ! పాణిముకంటఁ బాణిము ధరాజాతాముఖాంభోజమే
యేమోగాఁ గనిపించు లోయెడఁదలో నింకన్ సమస్తావనీ
స్వామిత్వాదికభాసనావిషయవాంఛాపూర్ణలేశంతముల్
తా మండించెను గ్రీష్మ మెచ్చటిది! తాతా! నన్ను మన్నింపవే?

ఉ. చూచినదానికై కనులు చూడవు; నాలుక తిన్నదానికై
చాచదు; విన్నదానికయి సాగవు వీనులు; లోయెడందలోఁ
దోచియుఁ దోచనట్టిదయి దూరము దగ్గరకాని సందడిన్
రాచినరాపిడై యెఱుఁగరానిది తాత! యనుగ్రహింపవే! ౧౯

ఉ. నిద్దురపోయి మేలుకని నిద్దురపోయితి నంచు నెంచెదఁ
నిద్దురపోవు వేళఁ బ్రభు! నిద్దురపోవుచు నుంటినం చెదఁ
దద్ద యెఱుంగఁజాలను దదాత్వవివేకము లేక మోగసం
పద్ధతిఁ గాంచుఁడా! యనుభవస్మృతి యెట్లో? యనుగ్రహింపవే!

ఉ. ఎందును నేనుగానివగు నింద్రియసంతతియందు నేను మే
లందును నిద్రపోవుదును గాలువ పల్లపుతూము లట్లుగా
బిందువుకూడ నోడ్చెడిని బెట్టుగ న న్నివి యోగిరాజ! నా
యందున నేను మేలుకొను టన్నది యున్నె? యనుగ్రహింపవే!

ఉ. నాటినకంబ మే నెవరు? నాయది యున్న విచిత్రభావ మే
చోటిది? యస్మదీయ మను చోద్యపుభానము పాయు టున్నె? యే
పాటిది యప్డు నే ననెడు వస్తువు? దానిస్వరూప మెద్ది? యీ
గాటపుసందియంబు నవుగాములు చెప్పి యనుగ్రహింపవే!

చ. ఒకపని చేసినప్పుడు మహోఽబ్ధి! యహంకృతి మాలి చేయ నా
నొకొ! యదిచేసినట్లు లగునొకొ? యకర్తృకకార్యమున్నె? క
ర్తకును నకర్త కొకఁముడిఁ దార్చుట యెట్లు? విచిత్రమైన యీ
నికరము తేల్చిపెట్టవె మనీషిశిరఃపరిచలన్మహామణీ!

ఉ. ఇంటికి దివ్వె తెచ్చినటు లెప్పుడు వచ్చితి నిందు? పూర్వ మెం
దుంటిని? నెట్లువచ్చితి నహో! యిలు ను ల్వెలిగించుకొంచు నీ
వెంటనె పోదునొకొ? యొకవెంబడి నాఁగునొ? నిత్యయాత్రయో?
కంటికి సద్రదేని దగు గాఢతరార్థము తేల్చిపెట్టవే!

శా. ఆయాసంపడిపోవుచుంటి గదె తాతా! నన్ను సైరింపవే!
నా యీ పఱ్ఱవదద్రిపాతవికటానంతోహభారాసహం
బై యాకస్మికలిప్తఘట్టనవశం బప్పచ్చియై పోవునో
నా యీ దేహ మదగ్గదగ్గ మగునో నాకుఁ భయం బయ్యెడిఁ

ఉ. మన్నన జేయుచుఁ విషయమాత్రము బోధయొనర్చు నొకఁడా
పన్ను సమాశ్రితుం దెలియఁబట్టు నొకండు తనంతఁ బొల్చు ప
గ్గై న్నిలఁబెట్టి నీవు వెలిఁగింతువు నిన్నడుగంగ నాట నే
తెన్నునసైన రాఘవు సదభీష్టము కాదటవే! సుహృత్ప్రభూ! 202

వ. ఏతాదృశోజ్జ్వలాపథవిహారియైన శ్రీరామచంద్రునకు నొకయేఁడాది తిరిగి నవ్వర్షర్తువు ప్రాప్తించిన

సీ. గోదుకస్తురితోడఁ జాదిన తిలకమై
నిక్కు తుమ్మెద సాచు తెక్కయగుచుఁ
జెదరినకానుగు ముదురాకు కదలికై
తూఁగాడు మదకేకితోఁక యగుచుఁ
దానమాడినపైని దడియూఁబిని జాఱి
పదలిన స్త్రీకేశపాశ మగుచుఁ
దొలిచిల్వానజల్లులచేత జల ముబ్బి
యడుగు నాఁ చగుపించు పడియ యగుచుఁ

జంటఁబిల్ల పిల్లసందడిసేయఁగాఁ
బండియున్న యడవిపంది యగుచుఁ
నంబుదం బొకండు నాపాఢమాసంబు
మొదలిదినమునందుఁ జదల దోఁచె

చ. చెదరిన సంజలం బగటిఁ జీకటి జేయురుకాంతి వాసకా
ళ్ళు దిగిన గోడలా దిశలలోఁ బరదాలును దీర్చు బందుగై
ముదిరినకారుమోఁ దడిసిపోయిన కట్టుడుచీర లెండఁగి
ముదితలు తాల్పునైనది విముగ్ధలు దాపుడు చీర లెత్తుచుఁ

గీ. మసక మస్తైన చీఁకటి మలసయాడి
నాల్గు వై పుల జల్లులు నాట్య మాడి
యుల గవాక్షంబులను మాయనైనవేళఁ
బగటి దివ్వెలు రాజవైభవముఁ దెచ్చె

క. ఒకతాటిమొవ్వుపైఁబడు
నొకబంగరుబయలుమీఁద నుఱుకును బర్జ
న్యు కరుణ యెంత చలువయో?
యొకపిడుగును బడదు గ్రామ ముండినచోటఁ

చ. ముసరుల నాళ్ళలో నిరులు మూయు నిశార్ధమునందు భేక రా
వసముదయంబు ధారలగు వానల ప్రోతలు గాలిహోరు వె
క్క-సముగ మధ్య మధ్య నవికంపితమంధర మేఘగర్జలుక
ముసుఁగులలోన మేలొక్కనిన ముద్దియలక బతి కంటరాచెడుక

మ. సరయూవాహిని వేడివెలుకుఁ బిపాసాగ్లానికల్పాల్పశీ
కగముల్ మున్నుఁగ నప్పవెట్టి యతడుంగా వెల్లువల్ తీర్ప ను
ద్ధరమై వార్షికపుజీవన మయోధ్యాసాధుమండపు ముం
దరి శ్రావంతెన కత్తుకొం చొదిగె మందాకోటినీరేజయై

గీ. సూక్ష్మలక్ష్యంబు లంచు వార్షకపృషత్తు
లూరకుండెనే? మెత్తని నీరజములు
ముకుళశేఖరముల బల్లెములుగఁ బొడుచు
మృదుత కఠినత సందర్భమిశ్రితములు

ఉ. వావిలిపూవుదొన్నెపయి వ్రాలును వాలినయంతఁ దేటి ధా
రావిధురంబు వానజడి రాపిడివెట్టిన లేచిపోవ్రఁ దా
నై పరుసంపుచినుకగము లాడిన సందుల వ్రాలు వెండియుక
వావిలిపై ని; నంత జడివానలు కుమ్మిన లేచిపోయెడుక

శా. సంధ్యావేళలఁ బ్రాచి నిగ్గలదమై సాఁగక బ్రతీచీదిశా
వంధ్యప్రక్రియ మేఘముల్ మెఱపులున్ వాల్లభ్యకాంతిప్రభా
కంధ్యుల్లోలతరంగభాగ్ఘ రి ధనుఃకాండంబులై యోఁచగా
నాంధ్యం బొక్కదెసక మఱొక్కదెస మార్తాండప్రభాముద్రలై

సీ. ఎలయించి కికురించి వలపులు పాఁకించి
దొంగయా కన్నెసంపంగిచేత
వెలయించి మలయించి తలఁపులుపాకించి
ముంగియా పోడగేడంగిచేత
సులభసంగ్రహమునై వలవు దుర్గ్రాహమై
చెల్లు మంకెనకాంతి వెల్లివలన
తెలివి దురూహమై వలపు నిరీహమై
యల్లు వావిలితేనె వెల్లువలన

సర్వవిధనాయికా సమాస్వాదసాధు
ఋతుమహాసభాశిశిరపారిషదసంచ
యప్రథమమూర్తి వర్షామహాధినేత
లఁచి వలపించెడుఁ గాఱుసలుపువాఁడు

సీ. ఒకనైగనిగ్యంబు నురలు పచ్చదనంబు
లేని సౌదామనివోని కనుల
నార్ద్రతలేని నీలాంబుదాంచలయుగ
పరిసరణంబును వోని బాహులతల
గుమియైన తడి దమ్ముకొను గాలియుండలఁ
ద్రెవ్వు వెన్నెలవోని నవ్వుపెఱల
యుగపదాశనిమాలనోన్మీలకము నల్ల
కలువను బోని మొగంబుఁ జిగులఁ

జానకీ రహస్సంయోగసమయవిసృత
సంవృతాత్ముండు శ్రీరామచంద్రునందు
తొక్కఁ చాచిన యంజనాద్రివలె నైన
వర్షఋతు వందు భేద మేర్పఱుపరాక

గీ. స్త్రీ స్వభావంబుతోపాటు చెలఁగు సంస్మృ
తిప్రథమదశామందాక్షతీవ్రరేఖ
ననుభవింపంగఁ బడ నిగ్గుకొనెడు సీత
యనుభవప్రార్థనామూర్తి యయ్యెఁ గనుల

ఉ. ఉఱుమఁడు చానఁకొమ్మొగిలు నొత్తఁగనీఁడు వియత్ప్రథావృతిఁ
దఱుగఁడు వర్షతీవ్రతను దాల్పఁడు చినుకుట మానఁ డానతిఁ
మొఱఁగడు సుంత సంజయెఱుపుం జొరనీయఁడు నాశలందునఁ
జెఱుగఁడు తత్తథాగతవిశేషగుణుం డభిరామమేఘుఁడుఁ

సీ. తొలుత శ్రీరామచంద్రుని దర్శనమువేళ
నొక స్వర్గసౌధవీథిక స్ఫురించి
శివశరాసనపణస్మృతి గల్గి సందిగ్ధ
మైన తత్ప్రాప్తిపణంబై కలంగి

శైవకార్ముకనికర్షణవార్త వినినంత
సౌధప్రవేశనిశ్చయము కలిగి
పెద్దయంగలతోడి భృగురాముఁ డదుదెంచె
నని విని సర్వనాశార్తిఁ బొరసి

యాది నొక యేఁడు పెరిగి యేఁడాది తిరిగి
నంత విరిగిన సౌధసౌఖ్యప్రచార
విధృతి పర్యాయసుఖరతావిధురతాస
మావృతక్లిశ్యమానాత్మ యగుచు సీత

గీ. వింటిచ న్వానుకొన వేయివిండ్లదవ్వు
వెడకికొని వచ్చె ననఁ దానె వెడుకనగుట
ప్రభుని రాముని యాత్మత త్వంబు నెదకు
నంది యందక జానకి యటమటించి

గీ. అలకు మలికల్ నుందారములును సంపె
గలును కేతకుల్ శామంతికలును మావి
చివుళులును వడక త్రియామశేషమైన
యాఁటుబుతురాత్రులను దూరుపారఁబట్ట

గీ. సీత తాను దలంటిపోసికొని వార్చు
కములు మలుసంజలక్ గైశికమ్ము జాఱు
ముడి ఘటించి మందారము పొదివి పైని
సరిగతోగరద్దుచీరతోఁ దిరుగఁజూచి

గీ. అప్రతీక్షోపతీక్షలదైన నడిమి
బిరుసుగల జాగరపుఁ బెట్టిసెగలకనుల
నుషసుజలమాడి దోసజారుచున్న ధాతు
శిఖరి పార్శ్వంబు వెడుదైన సీతఁగాంచి

గీ. తాను దా గాఢమోహావితర్కమందు
వేళఁ గాదు కాదని కొన్నవేళ్ళు సాచి
దక్షిణకరాంబుజాత మెత్తంగ గోళ్ళు
చిమ్మ గోరంట యెఱ్ఱదనమ్ము చూచి

గీ. నడుమ విడలని మొగ్గకు విడలిన వెలి
పసరు రేకులకుఁ మధ్య వానచినుకు
నిలుచుఁ దమ్మినా గ్రుడ్డుతెప్పలకు నడుమ
కనులసి ర్నించు సతివ యేకాంతముఁ గని

వ. సిగ్గిలి వార్షుకంబులు మొగుడు సంజలు వెనుకఁబట్టిన

గీ. సకలబుధరాజపరిషదాచార్యమూర్తి
మహితుఁ డాతప్తచంద్రికామధ్యుఁ డచ్చ
మైన సరసుండు శరదృతు వరుగుదెంచె
నబుజాతాంగనల కనుంగన్నగారు

చ. చిటుతుకలాటఁ బెన్నెఱుకచేయని వెన్నెలపుల్లు లచ్చపుఁ
బుటములుగాఁగ వెన్నెలలు వచ్చిన ముక్కిడుమఁ బిసన్నమై
పఱిగెడు స్వాదుగర్భనిధవీచిక లంచవి నేర కూరకే
తెఱచిన చిట్టికన్నులుగ తెల్లనిచూపుల వెల్లిఁ గొల్వెడిఁ

చ. ఒకచిటుకాపినడ్డ సరయూనది వార్షుకమైన యొయ్యొఁ క్రిం
దికి దిగి పేరుకొన్నదని తీరము జాఱిన నీటిపాయచేఁ
బ్రకటితమూచు సీర్వటుపు పద్మతి మోఁచెడు వెన్నలోని పూఁ
తకుఁ బయిదోఁచినట్టివగు దారపుకోతల సన్న నెత్తెలఁ

శా. అంతిం గాసెను వెన్నెలల్ పియసఖూహాసాభముల్ లోచనో
పాంతానంగరితాంతశాంతసుషమాప్రాంతమ్ము లారామసీ
మాంతవ్యాపృతకేతకీకుసుమపతాగ్రిగాజహచ్ఛ్వామికా
సంతాపాగతబాష్పవన్నతతుషారాసారికాంత్యధ్వముల్

చ. బురదలయొండు వేల్పునది ముద్దుల చెల్లెలిపాయలోపలఁ
సరయువు లోపలఁ వితీగె జాతెడు సంజల పుక్కిలింతలై
ధరణిసుగుండు కుంభజుఁడు దాల్చిన పండిన నీరుకావిరం
గురలిన యుత్తరీయయుగమో! యనఁ గుచ్చెల ట్టి వీచులై

ఉ. త్రచ్చినపాలవెల్లి నరుదార జనించు సుధాప్రవాహముల్
వచ్చినయట్లు భాగదికబాలనవాత్రపముల్ చలించినఁ
గ్రొచ్చిన వీనముద్దెలయి కొట్టులుందలి వెల్ల గుట్టముల్
రచ్చిన పౌగుమాన సకిల్బుచెఱు వార్షుకమేఘగర్జగాఁ

చ. నిడివిగ ముల్లుసాగకొను నివ్వరిగింజ లధస్సరోజంబులఁ
బడి యుపయోగభాజనతఁ బాయకమున్న ఋషీంద్రపత్నులఁ
నడుములు మున్నఁగా జలమునఁ నిలుచుండి వెదుళ్ళకుంచెలఁ
దుడిచిరహో! తలల్ పెడకుఁ గ్రోయుచు నెత్తిన గంపలంబునఁ

గీ. సాగరసమాగమములేని శైవలినియు
నవనిభృత్సంగములేని మేఘాంగనయును
వలపుమై నెట్టివాఁడైన నలుపు నితిగి
పతివియోగవ్యధాక్రాంతల్ పాలిపోరె?

గీ. శారదశ్రీకి నది సితచ్ఛత్ర మిద్ద
చామరము మేఘ మంచుఁ గాశపరిసూన
మంచు నేటికో? పరిశోషితాంబుసంధువు
లార్ద్రితకు వీని కామడ లంత దవ్వు

గీ. యామినీదేవి సాజనార్ద్రాక్షిరేఖ
వోని నల్ల మొగిల్ కడుపున మొలంగు
సితనిరంజనశుషద్విజ్ఞతపయోద
మలమి తెలతెల్ల వోవు శీతాంశురేఖ

మ. ఎపుడే వచ్చినచో నరుంధతియుఁ దా నీక్షింపఁగా నైధిలీ
వపురాకుంచనఖన్నయై యుపచరింపఁ దొట్రుపాటుచుఁ జొ
క్కపుఁజూపుల్ పరిసరింప హార్మ్యలతరేఖావీథి యూచుఁ లనం
గపుమొగ్గల్ వలె నైన తారకలుగాఁ గన్పించు సీతాదృతిఁ

శా. శుక్లాపాపగముండు రాముఁడు వశిష్ఠుల్ సేవకుఁ రాఁగఁ ద
ద్విశ్రాంతిపరిభ్రమానవేళలఁ గృపావిర్భూతచేతస్కతా
నై శ్రేయోఽవధి కర్మయోగి జనకుండోఁగాని సంసారశే
ఖాశ్రాంతుల్ చిలుకావిశాటులజనుల్ కారంచు మన్నించుచున్

మ. మిథిలాజాత యయోనిజాత పసిసామీ! సీదు పుణ్యోత్తమో
యి! భురాసంగతి నీనభాగ్యము కదోయీ! యంచు నిధాత్రి నీ
పృథుబాహాపరిరక్షితంబయినఁగానీ లేదు నిషాకర మం
చధమాసేకనిశాచరప్రళయ మేలాగాయనం చూర్ధ్వులై ౨౯౧

శా. రామా! మేలగు నెద్ది యంచడుగఁ గర్మజ్ఞానయోగోజ్జ్వల
స్థీమాంసాపథిఁ గర్మయోగమవుఁబో మేలందు నీ రెండునుఁ
శ్రీమంతంబులె బ్రహ్మ మెప్పు డవికారిత్వంబెయూ లోకయా
త్రామిశ్రాత్ములఁ గర్మయోగులచరిత్రల్ బిట్టు పాలించెడిఁ

ఉ. కాదని నిన్నుఁబోలిన జగత్ప్రీతిహేతువు తన్నుఁదాన సం
పాదనచేయఁ జొచ్చినఁ గృపాపరిహితాత్మక! లోకశాంతిసం
పాదనసేఁత యెవ్వనికిఁ బట్టెనుఁ? బట్టదు పట్టు; నాకు నే
లాఁ? దయపేర్మి సీవ్యవహారము పట్టెనుగాక కుట్టఁడా!

చ. వెనుకటి కొక్క-సారి యరవిందదళాతుఁడు యోగనిద్రలో
మునిఁగి యనేకకల్పములు మూసిన మూసినఁదై యకల్పచే
తనతను సంతరించినవిధాన సనాతని తోఁచ యోగపుం
గనులను ద్రవ్వి యెచ్చటనొగాని కనంగను లేఁడ యిందిరఁ

మ. తనకుంజాలదొ సీత? నీ విభవసౌందర్యంబులఁ జిక్కి ని
న్ననె మన్నించునుగాక యెల్లపుడు తన్నుం జూచుకోలేదొ? చూ
డిను వాంఛించదు వాంఛరాద; యదికూడన్ నీ ప్రభాముద్రయే
కనఁగా బిడ్డలకై యరుంధతిక శోకం బేల నోయీ శిశూ!

చ. అనిన యరుంధతీసతిముఖాంతము దుఃఖముకాని దుఃఖమై
కన నొకసారిగా నలము కమ్మనితేజము శోకభావముఁ
బెనఁగొన రామచంద్రునకు భీతియు నచ్చెరువుఁ మజ్జెదొ
ధనకలిమిఁ వివేకమును దారొక్కనె నంతఁ బ్రసన్నవాంఛమై

చ. వలసినఁ ద్రప్పుకోనయిన వాటము నక్క-ఆ లేదయేని నా
తలపును గూడలేక చనుదారిగఁ బెన్నిధి యొండు రామచం
ద్రులకును మానసంబునను దోఁచెను దోఁచినయంత సీతపై
మలఁగిన మానసంబునెడ మన్ననయుఁ ఘటియిల్లె లీలఁగా

మ. తనలో శ్రీరఘురామచంద్రునకు మార్తాండాభమా జ్యోతి తో
డన ధారాహిమపాతసన్నిభము ప్రీడామూర్తి సీతాసనా
తనసౌందర్యగతాభిలాష యుగపత్సంస్థానముల్ తోఁచె న
య్యినవంశ్యుం డొకనాఁటి ప్రొద్దునఁ గనెఁ హేమంతసంపాతముఁ

గీ. ఒడలినల్లతనంబు రేఁబడిన మంచు
వలని నిగనిగచేఁ బరస్పరము కోర్కి
హెచ్చు సామాభిరామబృంహితము చేసె
సామజయుగంబు రాఘువేశ్వరులయిండ్లన

గీ. తా ననంతతారాస్నిగ్ధదారగణము
పెలువఱుచు ప్రేమవాహినుల్ వెక్కసమయి
చూఱ వదలెనేమొ యన్మృతాంశుం డనఁగఁ జి
వుళ్ళపైఁ బూలపై హిమాంబువులు కురిసె

ఉ. దు మ్మడఁగించి ముంగిళులు తోఁగఁగఁజేసి కలాపి జల్లి ము
త్తెమ్ముల సన్నముగ్గులను దీరిచి బాల లుపోఽధిదేవతల్
పమ్మిన యందగింపు హిమపాతము వేళల రాఘువేంద్రగే
హమ్ములఁ జేసిపోయెద రహో! జనకాత్మజమీఁది మన్ననన

శా. హైమాసారవిదూషితాబ్జముఖియై సాద్యంతవేళాత్రియా
మాముగ్ధాభినిపాతబాష్పఝరయై మందీకృతాశాంతయై
శ్యామంతీసితకుట్మలాగ్రరుచియై సంఛన్నరాజాస్యయై
హేమంతేందిర జానకీసదృశయై యేపారె గ్లాపండువై

శా. పూవుంబూవున వేలువందలు హిమాంబుశ్రీలు శ్రీ శ్రీని వే
లా వేల్యార్యమయూఖమాలలును మాలన్ మాల వేల్లఱు లై
యావిర్భూతములైన వేల్పునెకిమానందపుఁజిర్విండ్లు విం
డ్లై విండ్లై నెడలందు వేలు మతి కోట్లై నందపున్ రేకలున

ఉ. సూర్యునితో సమస్థితియుఁ జొప్పడనేవలె మంచుబిందులున్
ధుర్యములైన యందములు దోపిడివెట్టును వంపులౌ సునా
సీర్యములైన విండ్లు ననుసిబ్బితికత్తెల వాలుచూపులై
పర్యయకోటిమన్మథనిపాతములంబలె నెత్తివచ్చెడున

మ. తెరలై సుగ్గడతంబులై గగనవీథీమధ్యభాగంబున
దొరలం జొచ్చెడి మంచుబిందువుల సందుల్ సందులం జొచ్చి చం
దురులే వెన్నెలకాంతిపుంజములు చెందున్ జెందొగన్ గోర్కిమీఁ
దిరమౌకోర్కియె యున్నవేవిధము లిందిం జెందు కాంతాధ్వముల్

శా. ఆ కెల్లంబడి సన్నసన్నవగు ముత్యాలట్లుగాఁ జిన్నిబొ
ట్టై కూడంబడి యంతటఁ దొడిమవట్టె బర్వుచే నాకుఁగై
కో కించించుక వ్రాలజాఱుటను జేకొన్నట్టి తుషారాంబు వ
ర్యాకుం దుట్టతుదఁ ద్యజించెను ప్రియాప్రావారలగ్నుంబలెఁ

శా. ఆయెంబో! తొలిసంజలో సహజమోహావేశముం దెచ్చి ప్రా
లేయవ్యాజవిరాగభావపథిఁ దూల్చెఁ బైని మధ్యాహ్నవే
ళాయోసాభిముఖత్వ మేమి ఫలమో మ్లానాంగలావణ్యరే
ఖాయుక్తిఁ నవసైోజాతసతివాఁకంపంబులఁ గుందగాఁ

ఉ. అద్దిర ! మంచుచేఁ దడిసి యన్నియుఁ బుప్పొడితిన్నె లందముల్
నిద్దపు నైగనిగ్యములు నెకొ్కని కొంచెపుఁజెండ సాఁగినన్
ప్రొద్దుటిమాటపోయి వలపుల్ నునుపుల్ చెడి ఱాతిపెంకులై
యుద్దపడిన్ సుతీక్ష్ణకిరణోగ్రతరోష్మలు వెల్లడించెడున్

సీ. ఒకనాఁడు తనమగరాకకు సీత యెదుగుచూ
చు నటన్న ధైర్యంబు చూఱవోయి
ఒకనాఁడు గాధసుఖోల్బణంబున సీత
మాఁగిపోవుటఁజూచి మమతఁ బెంచి
ఒకనాఁడు బతిమాలి యొకవేయి బాసలు
చేసి నవ్వించి మచ్చికలు తెచ్చి
ఒకనాఁ డభినయించి యొక్కకోపము బతి
మాలించికొని రహోమధువు లాని

ఒక్కదినమున నాలస్య మొప్పవచ్చి
యొక్కదినమున ముంగుగా నొప్ప నేగి
రామచంద్రుఁడు జానకీ ప్రేమ మఱల
వేయివిధములుగాఁగ నావిష్కరించె

ఉ. ఎన్నివిధాలఁ గూర్మివెలయించిన నైనను జానకీమనః
ఖిన్నత పాయకే మొగముఁ గేవలఁ గన్నులకోసలఁ సమా
సన్నతఁ బొందఁ జూచి రఘునత్తముఁ డే గతినామెదుఃఖపుఁ
జిన్నెలుపాయఁ జేయుటయొ చిత్తమునం దెలియంగలేకయున్ 3౬0

సీ. తనవంకఁ జూచుచుండిన సీత నావంక
నేలఁ జూతు వటంచు గోలఁజేసి
తనవంకఁజూడకుండిన సీత నావంకఁ
జూడవులే! యంచుఁ గోడువెంచి
తన పరిచర్యఁజేసిన సీత నాకు న
క్కఁ-ఆలేదులే యంచుఁ గలఁతవెట్టి
తనసేవసేయ జంకిన సీత నాకేలఁ
జేసెదవంచును జివ్వఁబెంచి

యైనదానికి మఱియును గానిదాని
కేలికతనానఁ జిల్లికజ్జాలు పెంచ
సీత కేడ్పులు బాష్పముల్ చివరికైనఁ
బ్రభువు ప్రకటించు గాఢానురాగ మవధ

ఉ. అంతట నొక్కనాఁడు జనకాత్మజ రామునిజూచి యోయివే
దాంతి! నిజంబుగాని జనకాత్మజ యిష్టముకాదయేని వ
ర్తింతువ యున్మనీపదధురీణుఁడ వీ గతి నన్ను నేల బా
ధింతువు నీవు క్రమ్మి కడుదెప్పరమై చను నాదుగుండియ౬

మ. అనుకూలుండవ యేని గమ్ము; మఱితావా? చన్నమూఁడేండ్లవో
లెను నా గుండియ ఛిన్నధూర్జటిధనుర్భీలాకరుఁ౬ నిఁ జిరం
తను మన్నించుచు జీవితాంతము నితాంతంబైన సంమోగభా
వన దీర్ఘవ్రతమై చరింతుఁ గరుణింపంజాడు మిట్లెనన౬

మ. అని బాష్పస్నపితాఙ్గయష్టియును గాంతాకారదుఃఖంబునై
చనుసీతం గని రామచంద్రుఁడును బాష్పంబుల్ సుధారమ్యవా
హినిగా మిశ్రితశోకమోదవినయహ్రీరుద్ధకంఠుండు చా
చిన బాహాజటలఁ గ్రహించికొనియెఁ౬ సీతావియద్వాహినిఁ౬

శా. పెల్చఁ౬ రాఘవజానకీహృదయగాంభీర్యంపు రాపిళ్ళహొం
గు ల్చల్లారిన రాఘవుం డనియె నాకుం గుండెలో సీతయై
తా ల్చెన్ బాణము ఛిన్నధూర్జటిధనుర్దర్పంబు లేదింత నీ
నిల్చున్ నీడలు తాల్చునూహలు హిమాసీగేహకల్పంబులై౬౫

ఉ. అల్పమొ ప్రేగొ బ్రహ్మ మను నాంతరవస్తువు వీడి నాదుసం
కల్పమునందు సర్వమును గామిని! నీవుగ నిండియుంటి వీ
కల్పితమైన మోహ మను కాటుకచీకటిఁ జిన్నిదివ్వెవై
శిల్పపువెల్గుగాఁగ విరచింతువు నా హృదయాంతరంబునన్

గీ. శ్రీనశిష్ఠసాక్షిగాఁ జెప్పుచుంటి
నస్వతంత్రమ్మయైన దేహమ్మునందు
నానొ కాదొ వచింపఁగ లేనుగాని
యాత్మ నిన్ను నిత్యంబుగా హత్తుకొందు

చ. అలుపపుటూహలఁ గలఁచి యాడి నిజంబుగ నొవ్వఁజేసితిఁ
దలఁగఁగరాక నీదునెడఁదం గల సందియ మార్పు కోర్కి న
ట్లులు పొనరించితిఁ ననుఁ గడుఁ సయిరింపవె యోసి యోసి మై
థిలి! యని జాలిగాఁ గనెడు దేవుని జానకి యోర్చెఁ బ్రీతయై

ఉ. హత్తినప్రీతి యిర్వురకు నాత్మలయం దెడబాటుభీతికిఁ
గత్తళమై భజించియు నొకానొక దూరవియోగరేఖలో
నొత్తినయట్లు తోఁచిన ముహుర్ముహు రావృతగాఢకాములై
చిత్తములం దొకళ్ళొకరు చేరగనీరు విరామభావమున్

వ. ఈలోన నేఁడాది తిరిగి మరల శిశిరము ప్రాప్తించిన

గీ. అగ్నికార్యంబు సేయుటయయ్యుఁ గూడ
సోమయాజియు నెదురుగా సోమిదమ్మ
యగ్ని కిఱుపక్కఁ గూర్చుండి యర్ధరాత్రి
మైనదాఁక లేవరు చలి యపుడు తోఁచి

గీ. పరమసుకుమారమైన జీవంబులఁ ద
దాత్వకోరకభావ సుందరములఁ స
మాననూత్నరేఖాపరిమళములఁ శి
శిరము మాఘ్యమ్ములన్ వికసించనీదు

గీ. ఆకు లురలిన రెమ్మల యంతములను
జివురు తొలిరూప మెట్టినిజీగట్టె
బాకు మండింప గలుగు నేర్పాటుకొఱకు
మన్మథుఁడు నిప్పు లుంచినమాడ్రి గాఁగ

గీ. ఆకు సర్వము రాలి క్రమోడ్డైనచెట్లు
పైనిపంగలలో గూటిలోన నుషసు
చలికి నొక్కొకదాని తొక్కలను దూరి
బాలకలవింకజంపతుల్ పవ్వళించె

గీ. సరయువునఁ బూసకట్టుల జలము వాఱె
నల్ల శిశిరర్తురాజజలాధిదేవ
తారహఃపరిభోగ సంచారగుంజ
ల్లశ్రమస్వేదబిందుమాలాభసుషము

గీ. కుందురుమ్మంబు ధాతకీకుసుమ మగరు
పుండరీకంబు హ్రీబేరమును మొదలగు
మొగుడుకొను సుగంధద్రవ్యముల మనోజ్ఞ
తమములగు ధూపములు గవాక్షముల మసలె

గీ. దశరథేశు కుమారసౌధంబులందు
నడికి రే వినిపింపఁగాఁ దొడఁగె మధుర
వేణు వీణామృదంగ నిస్వానకములు
పరిసవబాణుని గీతాప్రబంధములును

గీ. పైకిఁ దోఁచని యూర్ద్రిత పరికటితముగ
శిశిరఋతురాజు పాలించెఁ జివరిదాఁకఁ
బలకపై గంద మారులోపలను దిరిగి
వత్తు నని చన్న ధృష్టుని వాక్యసరణి

గీ. గందపూఁతకు నగురుపొగల్ ఘటించి
పేరు నూనె ధూపంబుల వెచ్చపెట్టి
విరవిరలు కొఁగిలింతల విరియఁబాఁచి
భోగు లెడమీరు చలికారు పూనికలకు

శా. నవనవపౌఢతరయూవనపరిఘూర్ణ
రత్నమాణిక్యకలితసీరాజనంబు
చెలువ యధరంబు పగిలించి శిశిరరాజు
కృపణమౌ రతిసర్వస్వ మపహరించె

మ. మదిలో దూరవియోగభీతి రఘురామక్ష్మాసుతల్ దూరముల్
కదియం జొచ్చినయట్లు తోఁచి యెడఁదల్ కంపింపఁగా సన్నిధుల్
వదలంజాలక ప్రేమవాక్యరచనావాల్లభ్యసంధానసం
పద సర్వస్వము గాఁగనై మసలి రౌర్వక్లాంతపాథోధులై

ఉ. రాజితమైన మోహము నిరంకుశమై రఘురామమూర్తి సం
ధ్యాజపమంత్రహోమనిశితాదరసూత్కృతిరశ్లథాత్కుడై
శ్రీజనకాత్మజాప్రణయజీవన మోహనకారి ప్రేమసం
డాజగలాయమానధిషణాస్ఫురణంబులఁ జెంగలించుచున్

సీ. కనకపాత్రికల నింపిన యిరారసములఁ
దెచ్చి మైథిలికి నందిచ్చి యిచి
జిలుఁగు కుంకుమల మంజిమాహారిద్రల
లలితాస్య పదము లలంకరించి
కర్పూరము స్రక్కాలాగురుద్రవ్య
ములు ధూపములు వేసి వెలిచి వెలిచి
గ్రథితమాలామాఘ్యుత్కహ్లారమాలలు
హస్తకైశికకంఠమందుఁ జేరివి

మెడమలుపు నోరచూపుల నిలచి చూచి
యందముగ నున్నదో లేదో యంచు నాడి
యంద మురలెడుఁగాదే? యటంచు నాడి
మూలల నిల్చి యొయ్యారములుగఁ జూచి

శా. ఆడంజూడగఁ జూడనాడగను వా రన్యోన్యనేత్రాంతర
క్రీడాదర్పణదృశ్యమానము లసంఖ్యాయాత్మరూపంబులన్
వ్రీడాముగ్ధములన్ వినిశ్చలదృగావిర్భూత రోచిస్సులన్
గూడన్ దోరణబద్ధమాలఁ గన గూలంకషప్రేములై తిర

సీ. కోకిల దూరానఁ గూసిన నీ వచేఁ?
నన్నుఁ బిల్చితి వంచు నవ్వు సామి
తుమ్మెద గూటిలో ఝుమ్మన నిది యే ర
హస్య మూదునొ యంచు నాడు సామి
గృహశిఖావళము తీర్చినఁ బించమును నీదు
కేశకచ్ఛవి నెఱుఁగ దను సామి
పెంపుడు లేడి ద్వారంపుకోసలఁ జూడ
నవనిజాతులఁ బోల్చియాడు సామి

సీత చెఱఁగు గాలిచేఁ జిందులాడిన
దాని నిగుడు వాలులోన నిలచి
పడవలోన నేను బయనించు చుంటి నం
చేలొ భయము నభినయించు సామి

సీ. తనపాద మామె పాదము జతగాఁ బెట్టి
యస్మత్పదంబు మోటని వచించు
తనహస్త మామెహస్తము తోన జతఁజేసి
ముగురాకు చివురాకుపదను లనును
ఆమెప్రక్కన నిల్చి యానుకొమ్మని నన్ను
విడిపోకవే యని విరిసిపోవు
చెక్కిలిఁ జెక్కిలిఁ జేర్చి యాప్రాతస్సు
లేవో రహస్యంబు లెత్తిపోయు

తరుగుకొనిపోవుఁ బ్రేమ సంతానహేతు
వంచుఁ దనప్రేమబరువుఁ జూపించి పలుకు
నొక్కసమయాన మనకు వియోగమైనఁ
బ్రేమ యే మగునంచు వారింపఁబడును

గీ. శ్రీమనోనాథు లీలావిశేష మరసి
సీత యో స్వామి! యెంచు నేర్చి తని యడుగ
నేను నేర్చిన దే మున్నదే? నతాంగి
కౌశికుం డుపదేష్టయుఁగాని దనును

క. ఒకకొంత భోగవేళకు
నికామకామమ్ము తగ్గు నిండుప్రకృతులం
డొక ముసరుకొనెడు పెనుకో
రికయు శమించును హృషీకతృప్తి సహజమై

గీ. అంత జానకీరాముల కా భయమ్ము
సర్దుకొని పునశ్చింతపరిచారవిషయ
నిభృతవిషయేంద్రియములుగాఁ బ్రభువులై వి
కుంఠపరిపూర్ణయోగమ్ము కొల్లగొనుచు

గీ. పూని వైదేహి! మైథిలీ! జానకీ! యం
టంచు శ్రీరామమూర్తి నోరారఁ బిలుచు
నా పిలుపుసవ్వడితరంగ లమ్మువారు
వాణిమూలమ్ములందున వాత్సుకొనఁగ

గీ. సీత శ్రీరామచంద్రుని చిత్తపద్మ
రామచంద్రుఁడు జానకీపాదపద్మ
రామసద్గుణామణి గమణి సీత
ధరణిజాజీవితాతపతరణి స్వామి

వ. ఇట్లు వైరాగ్యసంసారభావంబులుప్రయాగక్షేత్రగంగాయమునల
వలె సీమపరిసారరమ్యంబులైన శ్రీరామచంద్రుండు

ఉష్ట్రాహారము.

ఆనందాస్యుఁడు పరుషంబొ నే మాట యనఁడు తోనాడున్
దానే ముందుగ నవరైనన్ గానీ యితరుల పారుష్య
స్థానోక్తుల్ తలఁపఁ డొగిన్ దానై సర్వశరసువిద్యాపా
రీణుండయ్యు నిగఢశస్త్రవాతంబు కృతికి నగ్గించున్

సానూత్సాహుఁడు మధురస్వాద్వాభాషి సకలవేదార్థా
హీనపరోక్షుఁడు ధిషణాహేలాలోకహితసదాజీవుం
డేనోదూరుఁడు తరుణుం డీహాదూరుఁ డితిహాశిబార్థ
జ్ఞానాస్థానము నిరతస్వాహాభర్తృచరణశీలుండున్ ౩౯౮

ప్రాణం బిచ్చినవగిదిం బలుక్రన్ దీనపటలబాధా త్త
గ్లానివ్యాధుఁడు పృథుశిల్పజ్ఞానాధికమతి దేళానే
హోనిప్పావుఁ డసలసుం డుర్వీరతి కొదిగి శ్రీరాముఁ
నానాసద్గుణసమితుల్ నారాచీవినతము లేలించుఁ

భూతగ్రామ మవమతిం బూనంబోఁడు పురుషసారజ్ఞుం
డేతామెత్తిన జల; నీకేతౌబావి కృపకు; భూదేవ
వ్రాతార్చకుఁడు నృపశాస్త్రప్రౌఢుండు బహులసేనాగ్ర
స్థానాగ్నేయుఁడు పృతనాపాట్ శ్రీగోపచణుఁడు వర్ణించుఁ గా.

ఖండాంతము

గీ. భాసిగంగాన్నపూర్ణాంబికాసమేత!
స్వామి! విశ్వేశ్వరా! యిద్ది సాకుమయ్యా!
చంద్రమౌళిభూపగోత్రసత్యసుకవి
కల్పనావధి కళ్యాణఖండమధువు

మ. అమరీకైశికపారిజాతకుసుమోహాస్వాదు వీ బాలకాం
డము నీ భక్తుఁడు శోభనాద్రి దగు సంతానంబు జన్మాద్యపా
యముఁ దప్పించుత! యెన్ని పుట్టువుల పెట్టితిన్ శివా! యేమి కా
మము? కోపంబదియేమి? యేమియగునీమాత్సర్యమోహాళి! ప్రభూ!

క. ఇది మెచ్చెదరో మెచ్చరొ?
యిదియునుఁ జదివెదరుఁ జదువ రేలా నాకయ్యదిగా?
నాయెద మీతో రా
చెద నద్దానికి ఫలంబుఁ జెందించు శివా!

ఉ. హళిఁ జరించుఁ గావ్యరచనాత్తయశఃకృతినాకసౌఖ్యవాం
ఛాలులితంపుటాత్మయె పొసంగదు నా దెసఁ బొందుఁగాక ము
క్తాలధరాధినాయకుఁ డదంతయు; నా తపమిల్లఁ బండి యు
ద్వేలజనూదుజావితతి విచ్చెడునట్లు లనుగ్రహింపవే!

పంచచామరము.

అపారసత్కృపాపయోధి ! యాత్మవస్తుసారథీ!
యుపాసనాసమస్తసత్ఫలోపజీవనాకృతీ !
తపద్విషచ్ఛటాశిరోధి! తప్తలోకనేవధీ!
కృపాపణీతభక్తపాపకీలికానిరాకృతీ !

శిఖరిణి.

ధృతాంభఃపూతాకృత్యమరతటినీతీరసుగృహా!
నితాంతవ్యావల్గన్నిజభజనకృన్నిత్యవిరహా!
కృతాంతపోధ్వాజ్ఞానిరసనకళాకేళిజటిలా
శ్రుతిప్రామాణ్యాత్తప్రకటతరతేజోచ్ఛపటలా!

ఒంతస్సత్.